శ్రీ గురుభ్యో నమః.

మాండూక్యోపనిషత్తు

అథర్వవేదాంతర్గతము

గౌడపాదీయ కారికాసహితము

శ్రీమచ్ఛంకరభగవత్పాదభాష్యమును ననుసరించి

ప్రాయఁబడిన

అంధ్రటీకాతాత్పర్యవివరణములుగలది.



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్వారిచే

ప్రకటితము.

All Rights Reserved]

[3—0—0

C I.

శ్రీ గురుభ్యో నమః.

మాండూక్యోపనిషత్తు

అథర్వవేదాంతర్గతము

గౌడపాదీయకారికాసహితము

శ్రీమచ్ఛంకరభగవత్పాదభాష్యము ననుసరించి

వ్రాయఁబడిన

ఆంధ్రటీకాతాత్పర్యవివరణములుగలది.



చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్వారిచే

ప్రకటితము.

All Rights Reserved.

PRINTED BY

V. VENKATESWARA SASTRULU

of V. RAMASWAMY SASTRULU & SONS

AT THE VAVILLA PRESS

Madras.

ఉపోద్ఘాతము.

భారతీయులకు ప్రధానప్రమాణభూతములగు వేదములు కర్మ జ్ఞానకాండాత్మకములయి వెలయుచున్నవి. అందు జ్ఞానకాండనుగూర్చి వివరించువేదభాగము ఉపనిషత్తని వ్యవహరింపఁబడుచున్నది. వేదములు ఋగ్యజుస్సామాథర్వములని నాల్గువిధములుగా నున్నవి. ఈనాల్గు వేదములకు సంబంధించిన ఉపనిషత్తులు ౧౦౮ అని ముక్తికోపనిషత్తు నందు చెప్పఁబడియున్నది. ఏయే వేదమునకు ఎన్నియుపనిషత్తు లను విషయ మిట్లు క్రిందిరీతిగా ముక్తికోపనిషత్తునందే చెప్పఁబడినది:—

ఋగ్వేదోపనిషత్తులు		౧౦
యజుర్వేదోపనిషత్తులు:—		
శుక్లయజుర్వేదము ౧౯	}	౫౧
కృష్ణయజుర్వేదము ౩౨		
సామవేదోపనిషత్తులు		౧౬
అథర్వవేదోపనిషత్తులు		౩౧
మొత్తము.	౧౦౮	ఉపనిషత్తులు.

అథర్వవేదీయములగు ౩౧ ఉపనిషత్తులయొక్క నామములు:— ప్రశ్న, ముండక, మాండూక్య, అథర్వశిరః, అథర్వశిఖా, బృహజ్జాబాల, నృసింహతాపినీ, నారదపరివ్రాజక, సీతా, శరభ, మహానారాయణ, రామరహస్య, రామతాపినీ, శాండిల్య, పరమహంసపరివ్రాజక, అన్న

పూర్ణ, సూర్య, ఆత్మ, పాశుపత, పరబ్రహ్మ, త్రిపురాతాపిని, దేవీ, భావనా, బ్రహ్మ, జాబాల, గణపతి, మహావాక్య, గోపాలతాపిని, కృష్ణ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడములు. (అని) అథర్వవేదాంతర్గతములగు 30 ఉపనిషత్తులలో నీమాండూక్యోపనిషత్తు ఒక్కటియని తెలియ వచ్చుచున్నది. ఉపనిషత్తులలో సుప్రసిద్ధములగు దశోపనిషత్తులలో ప్రశ్న, ముండక, మాండూక్యోపనిషత్తులు మూఁడున్నూ అథర్వవేద మునకు సంబంధించియున్నవి.

పరమేశ్వరుని యనుగ్రహాతిశయమువలన కారికాసహితమగు నీ మాండూక్యోపనిషత్తును ఆంధ్రటీకాతాత్పర్యవివరణసహితముగ ఆంధ్రమహాశయుల కందఁజేయఁగలిగితిమి.

ఈమాండూక్యోపనిషత్తును గ్రంథముయొక్క మంత్రసంఖ్యతో చూచినయెడల గ్రంథము ౧౭ మంత్రములు మాత్రమే కలిగియుండుట చేత సుప్రసిద్ధములగు దశోపనిషత్తులలో నీయుపనిషత్తు చాల చిన్న దనియే చెప్పితీరవలయును. విషయగౌరవముతోఁ జూచినయెడల నీమాండూక్యోపనిషత్తు ప్రథానతమమయినదని యంగీకరించి తీర వలయును.

ఈ విషయమే ముక్తికోపనిషత్తునం దిట్లు చెప్పఁబడియున్నది:—

మాండూక్యమేకమేవాలం ముముక్షూణాం విముక్తయే.
తథాఽప్యసిద్ధం చేజ్జ్ఞానం దశోపనిషదం పఠ,
జ్ఞానం లబ్ధ్వాఽచిరాదేవ మామకం ధామ యాస్యసి. ౨౮
తథాఽపి దృఢతా నోచేత్ విజ్ఞానస్యాంజనాసుత,
ద్వాత్రింశాఖ్యోపనిషదం సమభ్యస్య నివర్తయ. ౨౯
విదేహముక్తావిచ్ఛా చేదష్టోత్తరశతం పఠ. ముక్తికోపనిషత్తు.

ఈమాండూక్యోపనిషత్తు ౧౨ మంత్రములు మాత్రమే గల లఘుగ్రంథమైనను దీనియందు వ్యష్ట, సమష్టభేదములతో ప్రణవోపాసనము చక్కగ ప్రతిపాదింపఁబడియున్నది. వ్యాసభగవానుని పుత్త్రుఁడగు శుకాచార్యునకు శిష్యుఁడును, శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యునకు పరమగురువును, గోవిందభగవత్పాదాచార్యునకు గురువును అగు శ్రీగౌడపాదాచార్యునిచేత ఉపనిషద్వివరణరూపముగ ౨౧౫ కారికలు రచియింపఁబడినవి. ఆకారికలకు "గౌడపాదీయకారికలు" అని ప్రసిద్ధిగలదు. దీనియందు—

౧	ఆగమప్రకరణము	౪౯ కారికలు
౨	వైతథ్యప్రకరణము	౩౮ ,,
౩	అద్వైతప్రకరణము	౪౮ ,,
౪	అలాతశాంతిప్రకరణము	౧౦౦ ,,
౪	ప్రకరణములుచేరి	౨౧౫ కారికలు అగుచున్నవి.

శ్రీ గౌడపాదాచార్యులవారి కారికలు "మాండూక్యకారిక" లని పిలువఁబడుచున్నను ఒక మాండూక్యోపనిషత్తును వివరించుటకే ఇవి యేర్పడియుండలేదు. ఇయ్యవి అద్వైతసిద్ధాంతమే ఉపనిషత్ప్రతిపాదిత మను విషయమును లోకమునందు చాటుటకయి రచింపఁబడినను విషయము కారికలనుగాంచిన సువ్యక్తమగును. మొదటిదగు ఆగమప్రకరణమునందుమాత్రమే మాండూక్యోపనిషద్వివరణము ౪౯ కారికలతో నొనర్పఁబడినది. మిగిలిన వైతథ్య, అద్వైత, అలాతశాంతిప్రకరణములందు స్వతంత్రముగ సకలోపనిషత్సిద్ధాంతము దృష్టాంతపురస్సరముగ వివరింపఁబడినది.

మహావాక్యచతుష్టయము.

౧ ప్రజ్ఞానం బ్రహ్మ; ఋగ్వేద 'సాక్షాత్కార' మహావాక్యము.
౨ అహం బ్రహ్మాస్మి; యజుర్వేద (అనుభవ) మహావాక్యము.
3 తత్త్వమసి; సామవేద (ఉపదేశ) మహావాక్యము.
౪ అయమాత్మా బ్రహ్మ; అథర్వణ (సమాప్తి) మహావాక్యము.

అను నీమహావాక్య చతుష్టయమునందుఁ గల "అయమాత్మా బ్రహ్మ" యను ఆథర్వణమహావాక్య మీమాండూక్యోపనిషత్తుయొక్క ఆ-వ మంత్రమునందుఁ గలదు:—

మంత్రము:—సర్వగ్ హ్యేతత్ బ్రహ్మ, 'అయమాత్మా బ్రహ్మ' సోఽయమాత్మా చతుష్పాత్.

మాండూక్యము ఆ-వ మంత్రము.

మాండూక్యోపనిషత్తు—నృసింహ, పూర్వోత్తరతాపిన్యుపనిషత్తులు.

ఈ మాండూక్యోపనిషత్తునందుఁ గల ౧౨ మంత్రములలో మొదటి ౭ మంత్రములు నృసింహ, పూర్వతాపిన్యుపనిషత్తునందును ఇట్లే సమామ్నాతములయియున్నవి. ఉత్తరతాపిన్యుపనిషత్తునందు మాత్రము ప్రణవమాత్రాదికమును గూర్చి మాండూక్యమునందు చెప్పఁబడిన ౮, ౯, ౧౦, ౧౧, ౧౨ మంత్రములయొక్క వివరణముకూడ మొదటి ౫ ది ఖండములందు విపులముగ వివరింపఁబడియున్నది.

ఆత్మపురాణ, అనుభూతిప్రకాశగ్రంథములు.

ఉపనిషద్వ్యాఖ్యానరూపముగ శ్రీశంకరానంద భగవత్పాదుల వారిచేత రచింపఁబడిన ఆత్మపురాణమునందును, విద్యారణ్యులవారి చేత రచింపఁబడిన అనుభూతి ప్రకాశగ్రంథమునందును మాండూక్యో

పనిషత్తు వివరింపఁబడకపోయినను మాండూక్యోపనిషత్తునకు వివరణ ప్రాయ మనందగు నృసింహతాపిన్యుపనిషత్తుమాత్రము పైగ్రంథద్వయ మునందును విపులముగ వ్యాఖ్యాతమై యున్నది.

౧. ఆత్మపురాణము ౧౮-వ అధ్యాయమునందు దాదాపు ౬౦౦ శ్లోకములతో నృసింహతాపిన్యుపనిషత్తు వ్యాఖ్యాతమయియున్నది. ఈయధ్యాయాంత్యభాగమునందు కొలదిశ్లోకములతో ఈశావాస్యోపనిషత్తుకూడ వ్యాఖ్యాతమయియున్నది.

౨. అనుభూతిప్రకాశికయందు ౨౦ - వ అధ్యాయమునందు 'దేవవిద్య' యనుపేరుతో ౧౫౬ శ్లోకములతో (మాండూక్యోపనిషత్తునకు వివరణప్రాయమగు) నృసింహతాపిన్యుపనిషత్తు చక్కఁగ వివరింపఁబడియున్నది.

పైగ్రంథద్వయమునందుగల అధ్యాయద్వయమునుకూడ నీగ్రంథమునందుచేర్చి ముద్రించినయెడల పాఠకులగు వారలకు నెక్కుడు సౌకర్యముగ నుండునుకాని ఇదివఱకే గ్రంథము విశేషించి పెఱిగియుండుటచేతను, ఆంధ్రతాత్పర్యసహితముగ నృసింహతాపిన్యుపనిషత్తును శ్రీవావిళ్లవారు ప్రత్యేకముగ ముద్రింపఁ దలఁచి యుండుటచేతను ఈగ్రంథమునందు పైయధ్యాయద్వయమునుచేర్చి ముద్రింప లేదు.

గౌడపాదీయ (మాండూక్య) కారికలు—వానిప్రాశస్త్యము.

ఈమాండూక్యకారికలు అచ్చటచ్చట వేదాంతగ్రంథములందు వ్యాఖ్యాతలచేత ప్రమాణార్థము గైకొనఁబడినవి. శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవారు బ్రహ్మసూత్రభాష్యమునందును, సురేశ్వరాచా

ర్యులవారు తానొనర్చిన వార్తిక గ్రంథమునందును, నీగౌడపాదీయ కారికలను ప్రమాణార్థ ముదాహరించియున్నారు. ఈగౌడపాదకారికలు ర ప్రకరణములుగా నున్నవని వెనుక చెప్పియుంటిమి. తద్విషయమును సంగ్రహముగ తెలుపుచున్నారము.

౧. ఆగమప్రకరణము:—మాండూక్యోపనిషన్మంత్రములకు స్పష్టీకరణార్థము చెప్పఁబడిన ఈ కారికలకు ఆగమప్రకరణమని వ్యవహారము. ఈ ఆగమప్రకరణస్థకారికలు మంత్రయము వారిచేతను తమతమ సిద్ధాంతము ననుసరించురీతిగ వేఱువేఱుభాష్యములు వ్రాయఁబడినవి. తక్కిన ప్రకరణత్రయమునకు అద్వైతసంప్రదాయానుసారమయిన వ్యాఖ్యానములు గనంబడుచున్నవి కాని ఇతరమతములవారి వ్యాఖ్యానములు లభించుట లేదు.

౨. వైతథ్యప్రకరణము:—అగమప్రకరణమునందు అద్వయమగు ఆత్మయే సత్యమని నిర్ణయించిన పిదప శ్రీమద్గౌడపాదాచార్యుల వారు బ్రహ్మావ్యతిరిక్తమయినవస్తువు పరమార్థముగా లేదనియు, ఉన్నదానివలె ఆభాసముగాఁ దోఁచుచున్నపదార్థజాతమంతయు వితథము-అనఁగా అసత్యమనియు శ్రుత్యనుకూలతర్కము నాధారముగాఁ గైకొని ప్రథమమున నిర్ణయించిరి. తరువాత స్వప్నదృష్టాంతమును గైకొని స్వప్నమునందలి విషయము లేరీతిగా అసత్యములో అట్లే జాగరితమునందలి సర్వవిషయములును అసత్యములని నిర్ణయింపఁబడినది. మానవబుద్ధితో బ్రహ్మతత్త్వమును నిర్ణయించుట అశక్యమని తెలుపుటకుగాను శ్రుతిప్రామాణ్యము నంగీకరించనట్టి వివిధవాదులయొక్క సిద్ధాంతములను తెలిపి ఆసిద్ధాంతములన్నియు అసద్వాదములనియు

నిరూపించిరి. పిదప దృశ్యమంతయు కల్పితమేకావున వస్తుత్వసామాన్యముచేతనే అది అసత్తగుననియు నిర్ణయించబడినది. ద్వైతము వితథము-అసత్యమని నిర్ణయింపఁబడినది. కావున ఈ ప్రకరణమునకు వైతథ్యప్రకరణమను వ్యవహారము కలిగెను.

3. అద్వైతప్రకరణము:—రెండవ ప్రకరణమునందు సర్వదృశ్యములు అసత్తులు అని నిర్ణయించినతరువాత మూఁడవదియగు అద్వైత ప్రకరణము ఆరంభింపఁబడినది. ఈ ప్రకరణమునందు ఆకాశదృష్టాంతముచేత జీవాత్మయనునది వేఱుగా లేదనియు, పరమాత్మయే పామరులచేత భ్రాంతిచేత జీవాత్మయని వ్యవహారింపఁబడు చున్నదనియు, నామరూప, కార్య, వికార, అవయవిత్వాదులు కల్పితోపాధులు కావున ఆత్మ స్వరూపమునకు బాధలేదనియు, నానావిధప్రమాణములతో నిరూపింపఁబడినది. తరువాత సృష్టిశ్రుతి ననుసరించి అద్వైతము శ్రుతివిరుద్ధమని భావింపఁజనదనియు, ఆసృష్టిశ్రుతి ఆత్మస్వరూపప్రాప్తికి ఉపాయభూతముగా సృష్టి మున్నగువిషయములను ప్రతిపాదించుచున్నదిగాని సృష్టి పరమార్థభూతమని నిర్ణయించుటకుగాను చెప్పఁబడలేదనియు వ్యవస్థ చేయఁబడినది. సృష్టి మాయాకల్పితమనియు, జీవపరమాత్మలకు కార్యకారణభావము శ్రుతిసమ్మతము కాదనియు, కల్పితమయిన చిత్తముచేత కల్పింపఁబడిన సృష్టివ్యవహారము సైతము కల్పితమే యనియు ప్రతిపాదించుచు 'అస్పృష్టయోగ' మను సిద్ధాంతమును నీప్రకరణమునందు నిరూపించిరి. జీవునకు-అనఁగా ప్రపంచమునకు ఉత్పత్తి యనునది పరమార్థముగా నుండుటకు వీలులేదని ప్రకరణాంతమునందు ప్రతిపాదింపఁబడినది. ఇందు అద్వైతమును నిర్ణయించుటచేత నీప్రకరణము 'అద్వైత ప్రకరణము' అని వ్యవహారింపఁబడుచున్నది.

౪. అలాతశాంతిప్రకరణము:—ఈప్రకారము ఆగమ, వైతథ్య, అద్వైతప్రకరణములందు బ్రహ్మైకాద్వైతమే సత్యమని స్థాపించి మూఁడవప్రకరణముయొక్క చివర ఉత్పత్తివాదము భ్రమమూలకమని నిర్ణయించిన సిద్ధాంతమును బలపఱుచుటకు 'అలాతశాంతి' యను నాల్గవప్రకరణము ప్రారంభింపఁబడినది. ఈప్రకరణమునందు సాంఖ్య, వైశేషిక, బౌద్ధ, జైనాది ద్వైతవాదులు వారిలోవారు తమతమసిద్ధాంతమే ప్రామాణికమనియు, ఇతరులసిద్ధాంతములు అప్రామాణికములనియు ప్రతిపాదించుచు ఇతరుల సిద్ధాంతములందు పరస్పరముచేసికొనిదొడి ఆక్షేపములను ప్రదర్శించుచున్నారు కావున అనుమానముచేత అద్వైతసమ్మతమగు అజాతవాదమే పరమార్థమని సిద్ధించుచున్నదని నిరూపింపఁబడినది. తరువాత అలాతము (= మండుచున్న కొరివికట్టె)ను దృష్టాంతముగా గ్రహించి మనఃకల్పితమగు ప్రపంచసృష్టి యథార్థము కాదు. మాయాకల్పితము అనుట వివిధరీతుల హృదయంగమముగ నిరూపింపఁబడినది. తరువాత బ్రహ్మాద్వైతసిద్ధాంత మిట్లు శ్రుతిస్మృతి న్యాయసమ్మతమయి యుండఁగా అందఱు దీని నేల నామోదించుటలేదు? అనుటకు ఉపపత్తి చెప్పఁబడినది. ఈప్రకరణమునందు 'అలాతదృష్టాంతముతో ప్రపంచము మాయావికల్పితమే కాని పారమార్థికము కాదని తెలుపఁబడుటచేత నియ్యది 'అలాతశాంతిప్రకరణ' మని వ్యవహరింపఁబడినది. ఈప్రకారము ప్రకరణచతుష్టయముయొక్క సారము సంగ్రహింపఁబడినది.

మాండూక్యకారికల యర్థగాంభీర్యము.

మాండూక్యకారికలు సులభశైలితో నున్నటుల సకృద్దర్శనమునందుఁ గనంబడుచున్నను వానియందు ప్రతిపాదింపఁబడియున్న వివిధ

వాదులయొక్క సిద్ధాంతములు, తత్ఖండనములు మున్నగునవి తర్క జటిలములయి శాస్త్రీయ పరిభాష నెఱుంగనివారికి దుర్విజ్ఞేయములయి వెలయుచున్నవను విషయమును పాఠకు లెఱుంగఁగలరు. తర్క జటిలములయియున్న గ్రంథభాగములను ఆంధ్రభాషయందు భాషాంతరీకరించునపుడు శాస్త్రీయపరిభాషాపదములను సంస్కృతభాషాపదములనే వ్రాయకతప్పినదికాదు. విషయము సులభముగ తెలియగలదను తలంపుతో పునరుక్తిని పాటింపక చెప్పినవిషయమునే మఱల మఱల వివరించుచు వచ్చితిని. ముముక్షువులగు పాఠకులకు సాధ్యమయినంత సులభముగ గ్రంథస్థవిషయమును తెలుపవలయునను తలంపుతో నాశక్తి కొలఁది ప్రయత్నించియున్నాను.

చిరకాలమునుండి సంస్కృతాంధ్రగ్రంథములను ముద్రించి ప్రకటించుచున్న వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ కంపెనీకి ఆధ్యక్షులగు శ్రీయుత వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులవా రిదేవిధముగ ౧౦౮ ఉపనిషత్తులను టీకాతాత్పర్యసహితముగ ముద్రింప నిశ్చయించి దాదాపు ౪౦ ఉపనిషత్తుల నీవిధముగ ప్రకటించియున్నారు. తక్కిన యుపనిషత్తులుకూడ త్వరలో ప్రకటింపఁబడగలవు.

నాయల్పజ్ఞతవల్లను, ప్రమాదమువల్లను గ్రంథలేఖనమునందు సంభవించిన లోపములను పాఠకులు విద్వాంసులు తెలిపినయెడల కృతజ్ఞతాపూర్వకముగ వానిని స్వీకరించి గ్రంథమునందు చేర్చి ప్రకటింపఁగలము.

—

విషయసూచిక.

విషయము.	పుట.
గౌడపాదకారికలు, ౧-ఆగమప్రకరణము,	
(33 మొదలు, 76 పుటలవఱకు)	
పూర్వశాంతిపాఠమంత్రములు.	1—3
శాంతిపాఠమంత్రవిచారము.	3—5
భాష్యోపోద్ఘాత మంగళశ్లోకములు.	6—11
మాండూక్యోపనిషద్భాష్యపీఠిక.	12—14
౧-వ మంత్రము—'ఓమిత్యేతదక్షరమిదగ్ం సర్వం' అను ప్రథమమంత్రము యొక్క వివరణము.	15, 16
౨-వ మంత్రము—"సర్వగ్ం హ్యేతద్బ్రహ్మ, అయమాత్మాబ్రహ్మ" యను రెండవ మంత్రముయొక్క వివరణము.	17, 18
3-వ మంత్రము—'జాగరితస్థానో బహిష్ప్రజ్ఞః' అను 3-వ మంత్రముతో ఆత్మయొక్క ప్రథమపాదమగు విశ్వనివర్ణనము, వైశ్వానరశబ్దనిర్వచనము, వైశ్వానర విద్యావిషయక మగు ఆఖ్యాయికయొక్క వర్ణనాదికము.	18—27
౪-వ మంత్రము—'స్వప్నస్థానోఽంతఃప్రజ్ఞః' అను ౪-వ మంత్రముతో ఆత్మయొక్క ద్వితీయపాదమగు తైజసునివర్ణనము.	27—29
౫-వ మంత్రము—'యత్ర సుప్తోనకంచన కామం కామయతే' అను ౫-వ మంత్రముతో ఆత్మయొక్కతృతీయపాదమగు ప్రాజ్ఞుని వర్ణనము.	29—31
౬-వ మంత్రము—'ఏషసర్వేశ్వర' యను ౬-వ మంత్రముతో ప్రాజ్ఞుఁడే సర్వేశ్వరుఁ డనువర్ణనము.	31, 32

విషయము.	పుట.
౧—౫ గౌడపాదీయకారికలు—ఈ చెప్పఁబడిన ౧—౬ ఉపనిషణ్మంత్ర ములయొక్క అర్థమును వివరించునవి.	33—40
౬—౯ గౌ. కా—సృష్టినిగుఱించి ఆయావాదులనిర్ణయము, తన్నిరసనమును ప్రతిపాదించునట్టివి.	40—46
౭-వ మంత్రము—సర్వవిశేషప్రతిషేధపూర్వకముగ తురీయుని ప్రతిపాదించిన "నాంతఃప్రజ్ఞం" అను ౭-వ మంత్రముయొక్క వివరణము.	46—50
౧౦ గౌ. కా—పూర్వోక్తమంత్రవివరణరూపము.	50—51
౧౧ గౌ. కా—తురీయునియొక్క యథార్థస్వరూపమును నిశ్చయించుటకు గాను విశ్వ తైజస ప్రాజ్ఞులయొక్క సామాన్య విశేషభావముల నిరూపించును.	52, 53
౧౨, ౧౩ గౌ. కా—ప్రాజ్ఞ, తురీయులయందుఁ గలసామాన్యవిశేష భావ నిరూపణము.	53, 55
౧౪, ౧౫ గౌ. కా—అన్యథాగ్రహణము స్వప్నమనియుఁ, తత్త్వాగ్రహణము నిద్రయనియుఁ, విశ్వతైజసులు స్వప్ననిద్రాయుక్తులనియుఁ, ప్రాజ్ఞుఁడు కేవలనిద్రాయుక్తుఁడనియుఁ, తురీయుఁడు స్వప్ననిద్రారహితుఁడనియు ప్రతిపాదింపఁబడినది.	55—56
౧౬ గౌ. కా—అనాది మాయామయనిద్రనుండి జీవుఁడు ప్రబుద్ధుఁడయిన యెడల అద్వైతమును గ్రహించును.	56, 57
౧౭, ౧౮ గౌ. కా—ఏతద్విషయకసంశయ నిరాకరణములు.	57, 59
౮, ౧౦, ౧౧ మంత్రములు—ఆత్మయొక్క పాదములకును, ఓంకారముయొక్క మాత్రలకును తాదాత్మ్యమును, దాని నెఱింగిన వాఁడు పొందెడిఫలము మున్నగునవి "సోఽయమాత్మా; జాగరితస్థానో వైశ్వానరః; స్వప్నస్థాన స్తైజస ఉకారః, సుషుప్తి-స్థానః ప్రాజ్ఞః" అను ౮, ౧౦, ౧౧ మంత్రములందు వివరింపఁబడినవి.	59—64

విషయము. పుట.

౧౯—౨౩ గౌడపాదకారికలు—౯, ౧౦, ౧౧-వ మంత్రములకు వివరణ రూపములు ఆత్మపాద, ఓంకారమాత్రం, ఫలశ్రుతి షట్కము. 64—69

౧౨-వ మంత్రము—"అమాత్ర శ్చతుర్థః" అను ౧౨-వ మంత్ర వివరణాదికము. 69, 70

౨౪—౨౯ గౌ. కా—౧౨-వ మంత్రవివరణరూపములు. 71—76

గౌడపాదకారికలు, ౨-వైతథ్యప్రకరణము.

(77 మొదలు, 120 పుటలవఱకు.)

౧—3 గౌ. కా—స్వప్నపదార్థములు మిథ్యలను విషయమును శాస్త్రీయముగ చర్చించుట. 77—81

౪—౧౦ గౌ. కా—స్వప్నపదార్థములవలెనే జాగరితములును మిథ్యలను నిర్ణయము. 81—87

౧౧—౧౪ గౌ. కా—స్వప్న, జాగరితపదార్థములను కల్పించు వాఁడు, తెలిసి కొనువాఁ డెవఁడను ప్రశ్నము - తత్సమాధానము. 87—91

౧౫—౧౮ గౌ. కా—బాహ్య, ఆధ్యాత్మిక, పదార్థముల కల్పనము, జీవ కల్పనము. 91—96

౧౯—౨౯ గౌ. కా—అద్వైతాత్మకు ప్రాణాద్యనంతభావకల్పనము. 96—109

30—3౨ గౌ. కా—యుక్తితో చెప్పిన ద్వైతమిథ్యాత్వమునకు ఉప నిషత్ప్రమాణములు. 109—113

33—3౮ గౌ. కా—అద్వైతమే సమీచీనమయినదనియు, అదియే సమీ చీనమని యెఱింగినపిదప అట్టివాఁ డవలంబించవలసినవిధము మున్నగునవి తెలుపుట. 113—120

గౌడపాదకారికలు, 3-అద్వైతప్రకరణము.

(121 మొదలు, 185 పుటవఱకు)

౧, ౨ కారికలు. భేదదర్శి కృపణుఁడనిపలికి - అకృపణుఁడనగా నెట్టివాఁడో తెలుపుట: 121—125

విషయము.	పుట.
3-వ కా—ఆత్మజీవాకారమున నెట్లగుననుటకు సదృష్టాంతముగ వర్ణనము.	125—126
౪-వ కా—జీవప్రళయ విషయకదృష్టాంతము.	126, 127
౫, ౬-వ కా—అద్వైతసిద్ధాంతానుసారము జగత్తునందుఁగల సుఖదుఃఖాది వైచిత్ర్యమునకు వ్యవస్థ.	127—131
౭-వ కా—జీవుఁడు ఆత్మకు వికారముగాని అవయవముగాని కాదు.	131—132
౮-వ కా—ఆత్మనుగూర్చి పామరులతలంపు.	132—133
౯-వ కా—స్వర్గనరకాది గమనాగమనవ్యవస్థ.	133—134
౧౧, ౧౨, ౧౩, ౧౪. కా—తైత్తిరీయ, బృహదారణ్యకశ్రుతుల ననుసరించి అద్వైతసిద్ధి.	135—141
౧౫ కా—దృష్టాంతపూర్వకముగ ఉత్పత్తియొక్క వ్యవస్థ, ప్రాణసంవాద శ్రుత్యాదివివరణము.	141—149
౧౬ కా—త్రివిధాధికారులు వారికి తగిన ఉపాసనలవిధి.	149—150
౧౭ కా—ద్వైతదర్శనము మిథ్యయనుటకు హేతువు.	150—151
౧౮, ౧౯ కా—అద్వైతము-ద్వైతమునకు విరుద్ధముకాదు.	151—153
౨౦ కా—ద్వైతమతానువాదము, తద్దోషప్రతిపాదనము.	153—154
౨౧, ౨౨ కా—ప్రకృతికి అన్యథాభావము శక్యముకాదు.	154—156
౨౩ కా—సృష్టిశ్రుతి, అజాతివాదవిషయక శంకాసమాధానములు.	156—157
౨౪ కారిక—సృష్టివిషయక శ్రుత్యర్థనిర్ణయము.	157, 158
౨౫ కారిక—భేదదృష్టి మిథ్యయనుటకు హేతువు.	159, 160
౨౬ కారిక—ఆత్మతత్త్వము, అజము, అద్వయము అనుటకు హేతువు.	160, 161
౨౭ కారిక—సత్పదార్థమునుండి మాయఁగా సృష్టి సంభవించునని తెలుపుట.	161—162
౨౮ కారిక—అసత్పదార్థమునుండి మాయగాగాని పరమార్థముగా గాని సృష్టి సంభవింపదు.	162, 163

విషయము.	పుట.
౨౯, 30 కారిక—ద్వైతము మనోమాత్ర విలసితము.	163, 164
3౧ కారిక—మనోనిరోధసమయమునందు ద్వైతము లేదు.	164 165
3౨, 33 కారిక—మనస్సుయొక్క అమనీభావముయొక్క స్థితి.	165, 167
3౪, 3౫ కా—మనోనిగ్రహమువలన ఆత్మప్రాప్తి, సుషుప్తికిని మనోనిగ్రహమునకుఁ గలభేదము.	167—170
3౬, 3౭ కా—బ్రహ్మముయొక్క నిరూపణము.	170—172
3౮ కా—అవిక్రియబ్రహ్మమునందు హానోపాదేయములు లేవు.	173—174
3౯ కా—అద్వైతముయొక్క శ్రేష్ఠత.	174, 175
౪౦ కా—నుందాధికారులకు మనోనిగ్రహముపలన కలిగెడిలాభము.	175, 176
౪౧ కా—ఓపికతో మనోనిగ్రహార్థము ప్రయత్నించవలయును.	176—178
౪౨, ౪3 కా—మనోనిగ్రహోపాయ, జ్ఞానవైరాగ్యములు.	178—180
౪౪, ౪౫ కా—లయ, విక్షేపాది ప్రతిబంధనివారణోపాయము.	180—181
౪౬ కా—చిత్తము బ్రహ్మభావమును యెపుడుపొందును.	182
౪౭ కా—బ్రహ్మస్వరూప సృష్టీకరణము.	183
౪౮ కా—జ్ఞానసాధనోపాయములన్నియు వ్యావహారికములేగాని పారమార్థికములుగావని ఉపసంహారము.	184, 185

గౌడపాదకారికలు, ౪ అలాతశాంతిప్రకరణము కారికలు ౧౦౦.

(186-285 పుటలవఱకు.)

౧ కారిక—అద్వైతదర్శనమునకు మూలపురుషుఁడగు శ్రీమన్నారాయణుని మంగళార్థము స్మరించుట.	186—188
౨ కా—అద్వైతదర్శనము, అవివాదమని ప్రతిపాదించుట.	188—189
3, ౪ కా—సాంఖ్య, వైశేషికాదిద్వైతమతస్థులసిద్ధాంతము.	190—191
౫—౯ కా—అజాతివాదానుమోదనము.	191—195
౧౦—౧3 కా—అద్వైత భిన్నపక్షములవారి సిద్ధాంతములందు గల అసంగతములు.	195—200

విషయము. పుట.

౧౪—౧౯ కా—హేతుఫలభావాసిద్ధివలన అజాతివాదము సిద్ధించుచున్నదని నిర్ణయించుట. 200—207

౨౦—౨౧ కా—బీజాంకురదృష్టాంతమునందుఁగల అనుపపత్తి. 207—210

౨౨—కా అద్వైతభిన్నులగు వాదులయొక్క పరస్పరవిభిన్న వాదములవలననే అజాతివాదము సిద్ధించుచున్నదని నిరూపించుట. 210—211

౨౩ కా—ఆత్మవస్తువునకు జన్మములేదనుటకు హేతువు. 211, 212

౨౪ కా—బౌద్ధులయొక్క బాహ్యార్థవాదము. 212, 214

౨౫-౨౭ కా—విజ్ఞానవాదముచేత బాహ్యార్థవాదఖండనము. 215—217

౨౮ కా—విజ్ఞానవాదమునుగూడ నిషేధించుట. 217—218

౨౯-౩౨ కా—బ్రహ్మము అజమని ఉపసంహరించుట. 218—221

౩౩-౪౧ కా—స్వప్నజాగరితములకు కార్యకారణభావము న్యావహారిక మేగాని పరమార్థము కాదు. 221—231

౪౨-౪౪ కా—శ్రుతిస్మృతులం దచ్చటచ్చట చెప్పఁబడిన సృష్టి విషయమునకు ఉపపత్తి. 231—234

౪౫, ౪౬ కా—బ్రహ్మతత్త్వముయొక్క పరిజ్ఞానము గలవారికి సంసారబాధ లేదు. 234—237

౪౭-౫౨ కా—అజము, అచలము అగు ఆత్మతత్త్వము విషయేంద్రియరూపములతో ఆభాసించుచున్నటుల తోఁచుచున్నదనుటకు అలాత (=కొరివికట్టె) దృష్టాంతముతో అలాతము యొక్క బుజువక్రాద్యాకారములెటుల మిథ్యాభూతములో అట్లే విషయములు మిథ్యాభూతములని నిరూపించుట. 237—241

౫౩, ౫౪ కా—ఆత్మకు కార్యకారణభావము లేదని నిర్ణయించుట. 243—244

౫౫, ౫౬ కా—హేతుఫల విషయకాభినివేశమే సంసారకారణమనియుం, తదభినివేశనాశమే సంసారోపశమనమనియు నిరూపించుట. 245—246

విషయము. పుట.

౫౭, ౬౫ కా—జీవులయొక్క జన్మము పరమార్థముగాదు మాయామయము. 246—250

౬3-౭౦ కా—ద్వైతము—వ్యావహారికము, మిథ్యాభూతమేగాని పరమార్థ ముగాదని నిరూపించుట. 251—256

౭౨ కా—చైతన్యము నిర్విషయము కావున అసంగము. 257

౭3, ౭౪ కా—శాస్త్రము, అత్మ అజమనియెడి ఉపదేశము కల్పితమే గాని పరమార్థము గాదు. 257, 259

౭౫, ౭౬ కా—మిథ్యోపాయజన్యజ్ఞానము మిథ్యాభూతద్వైత భ్రమను నివారించును. 259—261

౭౭-౭౯ కా—హేత్వభావమువలన ఫలాభావము, అసత్ప్రవృత్త్యభావము వలన నివృత్తి - అనఁగా పరమార్థప్రాప్తియని నిరూపించుట. 261—263

౮౦, ౮౧ కా—విద్వద్విషయకమగు మోక్షముయొక్క విశిష్టత్వము. 263, 265

౮౨ కా—శాస్త్ర, యుక్త్యనుభవసిద్ధమగు ఆత్మను అందఱుగ్రహింప లేకపోవుటకు కారణము. 265, 266

౮3 కా—అద్వైతానభిజ్ఞులు అస్తి, నాస్తిత్యాది కోటిచతుష్టయముతో ఆత్మను ఆవరించుచున్నారు. 266—268

౮౪ కా—అస్తి, నాస్తిత్యాది కోటిచతుష్టయాస్పృష్టుఁడగు ఆత్మ నెఱింగిన వాఁడే సర్వజ్ఞుఁడు. 268, 269

౮౫ కా—ఆత్మ నెఱింగినవానికి కర్తవ్యాంతరమేమియుం లేదు. 269, 270

౮౬ కా—బ్రహ్మవేత్తకు వినయాదిగుణములు స్వాభావికములే. 270, 271

౮౭, ౮౮ కా—స్వప్రక్రియానుసారము జాగ్రత్స్వప్న, సుషుప్త్యవస్థాత్రయ నిరూపణము. 271—274

౮౯ కా—ఆత్మ నెఱింగిన సర్వము విదితమయినట్లే. 274—275

౯౦, ౯౧ కా—ముముక్షువగువాఁ డెఱుంగఁదగినవిషయములు. 275—277

విషయము.	పుట.
౯౨ కా—ఆత్మవిజ్ఞేయ మనుట వ్యవహారము ననుసరించియేగాని పరమార్థముగా కాదు.	277
౯౩ కా—ఆత్మ నిత్యముక్తస్వభావము.	278
౯౪ కా—భేదవాదులగు ద్వైతులు కృపణులు.	278, 279
౯౫-౯౬ కా—ఆత్మజ్ఞానులే మహాజ్ఞానులు, ఆత్మ అసంగము.	279—281
౯౭ కా—ద్వైతబుద్ధిగలవారికి ఆవరణచ్యుతి లేదు, వారిదృష్టిలో బంధనాశములు కలవు.	281, 282
౯౮-కా—అవిద్వాంసులకుఁగల ఆవరణము అవిద్వద్దృష్టియొక్క అనువాదము కాని పరమార్థము కాదు.	282, 283
౯౯ కా—ఆత్మవేత్తయొక్క జ్ఞానము విషయాంతరములందు ప్రవేశింపదు.	283—284
౧౦౦ కా—ప్రకరణాంతమందు పరమాత్మయొక్క నమస్కార పూర్వకమగు మంగళము.	284, 285
భాష్యకారకృతప్రకరణాంతమంగళశ్లోకములు.	1-2-3.
	286—283

శ్రీగురుభ్యో నమః హరిః ఓమ్.

మాండూక్యోపనిషత్తు

అథర్వవేదాంతర్గతము

గౌడపాదీయకారికాసహితము

ఆంధ్రటీకాతాత్పర్యవివరణసమన్వితము

పూర్వశాంతిపాఠమంత్రములు

ఓం భద్రం కర్ణేభి శ్శృణుయామ దేవాః,
భద్రం పశ్యేమాక్షభి ర్యజత్రాః,
స్థిరై రంగై స్తుష్టువాగ్ంస స్తనూభిః,
వ్యశేమ దేవహితం యదాయుః. ౧

స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః,
స్వస్తి నః పూషా విశ్వవేదాః,
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః,
స్వస్తి నో బృహస్పతి ర్దధాతు. ౨

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

పద. భద్రం కర్ణేభిః శ్రుణుయామ దేవాః, భద్రం పశ్యేమ అక్షభిర్యజత్రాః,
స్థిరైః అంగైః తుష్టువాంసః తనూభిః, వ్యశేమ దేవహితం యత్ ఆయుః.
పద. స్వస్తి నః ఇంద్రో వృద్ధశ్రవాః, స్వస్తి నః పూషా విశ్వవేదాః,

స్వస్తి నః తార్క్ష్యో అరిష్టనేమిః, స్వస్తి నః బృహస్పతిః దధాతు.

ఓం శాంతిః శాంతిః శాంతిః.

టీ. దేవాః = ఓయింద్రాదిదేవతలారా (వయం = శిష్యాచార్యుల మగు మేము) కర్ణేభిః = మా శ్రోత్రేంద్రియముల చేత, భద్రం=(శ్రుతిస్మృతివాక్యరూప మగు) మంగళ కర శబ్దజాతమును, శ్రుణుయామ = విందుముగాక, (మీ యనుగ్రహమువలన నెల్ల ప్పుడు మేము వేదాంతగ్రంథసముదాయమునే పరిశీలించుచుందుము గాక. ఇటుల వేదాంతశాస్త్రసచ్ఛ్రవణము చేసి) యజత్రాః = పూజనీయుల మయిన మేము, అక్షభిః = మానేత్రముల చేత, భద్రం=మంగళప్రదములగు కృత్యములను, పశ్యేమ=చూచెదము గాక, స్థిరైః=చక్కగానున్న, అంగైః=చక్షురాదులును హస్తపాదాదికములును అగు అవయవముల చేతను, తనూభిః = అవికలములగు శరీరముల చేతను (కూడుకొనియున్న మేము) తుష్టువాంసః=మీసంబంధమయిన స్తుతిని చేయుచున్నవారమై, దేవహితం=భగవంతుని చేత మాకొసంగబడిన, యత్=ఏ, ఆయుః = ఆయుస్సుకలదో (తత్ = సమగ్రమయిన ఆయుస్సునంతయు) వ్యశేమ = చక్కగా పొందుదుము గాక, (అకాలమృత్యు రోగాది భయములు లేక యుందుముగాక.)

వృద్ధశ్రవాః = మహత్తుల చేత శ్రుతిస్మృతిపురాణములందు కొనియాడబడిన మహిమ గల యింద్రుడు, నః = (శిష్యాచార్యుల మగు) మాకు, స్వస్తి = (వేదాంతాధ్యయనశ్రవణాదికములకొఱకు) క్షేమమును, దధాతు = కలుగజేయుఁ గాక. విశ్వవేదాః = సర్వము నెఱింగిన, పూషా = పూషుఁడు, నః = (శిష్యాచార్యుల మగు) మాకు, స్వస్తి = క్షేమమును, దధాతు = కలుగఁజేయుఁ గాక, అరిష్టనేమిః = అహింసను కాపాడునట్టి తార్క్ష్యో = గరుడుఁడు, నః = (శిష్యాచార్యుల మగు) మాకు, స్వస్తి = క్షేమమును, దధాతు=కలుగఁజేయుఁగాక, బృహస్పతి, స్వస్తి = క్షేమమును, దధాతు = కలుగఁజేయుఁ గాక.

శాంతిః = ఆధ్యాత్మికతాపశాంతి, (అస్తు = అగుఁగాక), శాంతిః = ఆధిభౌతికతాపశాంతి, (అస్తు=అగుఁగాక.), శాంతిః = ఆధిదైవికతాపశాంతి, (అస్తు = అగుఁగాక.)

తా. ఓయింద్రాదిదేవతలారా ! మీ యనుగ్రహమువలన నెల్లప్పుడు మా చెవులతో శ్రుతి స్మృతి పురాణ ప్రతిపాదితమయిన సత్యసిద్ధాంతమునే శిష్యాచార్యుల

మగుమేము వినుచుందుము గాక. అట్టి సచ్ఛాస్త్రశ్రవణముచేత పవిత్రులమయిన మేము సర్వకాలములందు సత్కృత్యములనే చూచుచుందుము గాక, భగవంతుఁడు మాయందనుగ్రహించి మాకిచ్చియున్న కరచరణాద్యఖిలావయవములు చక్కఁగా ఆమోకర్తలను నిర్వహించుకొనుటకు సమర్థము లయియుండి అతఁడు మా కొసంగిన సంపూర్ణాయుస్సును అనఁగా నూటపదియారు (౧౧౬) సంవత్సరములలో లేక నూటయిరువది (౧౨౦) సంవత్సరములలో అకాలమరణాది దురవస్థలు లేక మేము జీవించియుందుముగాక

శ్రుతిస్మృతి పురాణములందు మిగుల కొనియాడఁబడిన మహిమ గల యింద్రుడు. శిష్యాచార్యుల మగు మాకు క్షేమమును కలుగఁజేయుఁగాక. సకలము నెఱింగిన పూష (సూర్యుఁడు) శిష్యాచార్యుల మగు మాకు క్షేమమును కలుగఁజేయుఁగాక. అహింసను సర్వదా కాపాడుటయందు సనుర్ధుఁడగు గరుడుఁడు శిష్యాచార్యుల మగు మాకు క్షేమమును కలుగఁజేయుఁగాక. బృహస్పతి శిష్యాచార్యుల మగు మాకు క్షేమమును కలుగఁజేయుఁగాక.

శిష్యాచార్యుల మగు మాకు ఆధ్యాత్మిక, ఆధిభౌతిక, ఆధిదైవిక తాపత్రయము శాంతించుఁగాక.

వివరణము:—ఈశాంతిపాఠమంత్రములు ఋగ్వేద, సామవేద, శుక్ల యజుర్వేద సంహితలందును, కృష్ణయజుర్వేద తైత్తిరీయారణ్యకమునందును గలవు. అథర్వవేదమునందు మాత్రము గనంబడవు.

ఋగ్వేదభాష్యమునందు "దేవహితం యత్ ఆయుః" అనుపద త్రయయుంత వాక్యమునకు "యత్ ఆయుః షోడశాధికశతప్రమాణం వింశత్యధికశత ప్రమాణం వా దేవహితం = దేవేన ప్రజాపతినా స్థాపితం." అని వ్యాఖ్యాత మయియున్నది.

శాంతిపాఠమంత్రవిచారము

౧. కొందఱు అథర్వణోపనిషత్తులకు పఠింపవలసినదని ముక్తికోపనిషత్తునందు చెప్పఁబడిన 'భద్రం కర్ణేభిః' అను నీశాంతిపాఠమంత్రములను:—

మం. భద్రం కర్ణేభిశృణుయామ దేవాః, భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః,

స్థిరై రంగైస్తుష్టువాగ్ంస స్తనూభిః, వ్యశేమ దేవహితం యదాయుః. ౮
స్వస్తిన ఇంద్రో వృద్ధశ్రవాః, స్వస్తినః పూషా విశ్వవేదాః,
స్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తినో బృహస్పతిర్దధాతు. ౯

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

అను 'తైత్తిరీయారణ్యక పాఠము ననుసరించి చెప్పుట న్యాయ్యము కాదనియు, ఏయుపనిషత్తును పఠింపఁబోవుచున్నాఁడో ఆయుపనిషత్తు ఏవేదమునకు చెందియున్నదో ఆవేదమునం దీశాంతి పాఠమంత్రములు ఎట్లుపఠింపఁబడియున్నవో ఆప్రకారముగానే శాంతిపాఠమంత్రముల పఠించుట యుక్త మనియు ఒక నిర్ణయముచేయుచు ఇప్పుడు మే మీ గ్రంథాదియందు "పూర్వశాంతిపాఠమంత్రములు" అను శీర్షికతో ముద్రించి తైత్తిరీయారణ్యక పాఠము ననుసరించి పఠించుట యుక్తముకా దని చెప్పుచు:—

మం. భద్రం కర్ణేభి శ్శృణుయామదేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః,
స్థిరైరంగైస్తుష్టువాంస స్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః. ౮
స్వస్తిన ఇంద్రో వృద్ధశ్రవా స్స్వస్తినః పూషా విశ్వవేదాః,
స్వస్తినస్తార్క్ష్యో అరిష్టనేమి స్స్వస్తినో బృహస్పతి ర్ద ధాతు. ౯

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

అని చెప్పుట యుక్త మనియు ఒకసిద్ధాంతమును తేల్చుచున్నారు.

అనఁగా వారిసిద్ధాంతమునకు ఉపపత్తి యేమనఁగా ఉపనిషత్తు అథర్వణవేదమునకు చెందినది కాబట్టి శాంతిపాఠమంత్రములను, కూడ అథర్వణవేదమునందున్నట్లే పఠించవలయును, అథర్వణవేదమునఁ దీమంత్రములు లేనియెడల ఆదివేదమయిన ఋగ్వేదము నందున్నట్లు పఠించవలయును. (ఇది వారి మనస్సునందు స్ఫురించిన సిద్ధాంతమని తలంచుచున్నాము. వచనప్రమాణమును వారేమియుం గనంబఱిచియుండలేదు.)

తత్సమాధానము:—ఈవిషయమును నిర్ణయించుటయం దొకచిక్కు గలదు. ఈ 'భద్రం కర్ణేభిః' అను శాంతిపాఠమంత్రములు అథర్వణవేదమునందు లేవు. ఋగ్వేదమునందు మాత్రము పైమంత్రనులుగలవు గాని అయిన ఆమంత్రములు అచట మనము శాంతిపాఠముచెప్పుచున్న క్రమము ననుసరించి లేవు.

ఋగ్వేదమునం దీక్రమముగా నున్నవి:—

౧. స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవా స్వస్తినః పూషా విశ్వవేదాః,
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిస్స్వస్తినో బృహస్పతిర్దధాతు.

ఋ. సం. 1. 89. 6

౨. పృషదశ్వామరుతః పృశ్నిమాతరశ్శుభంయావానో విదథేషుజగ్మయః,
అగ్నిజిహ్వా మనవస్సూరచక్షసోవిశ్వేనో దేవాఅవసాఽఽగమన్నిహ.

ఋ. సం. 1. 89. 7.

3. భద్రం కర్ణేభిశ్శృణుయామ దేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః,
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః.

ఋ. సం. 1. 89. 8.

ఇటుల గలవు. మఱియు అచట వినియోగవాక్యము శాంతిపాఠముగా లేదు. తైత్తిరీయారణ్యక పాఠమునందు శాంతిపాఠముగ నీమంత్రములు వ్యాఖ్యాతములయియున్నవి. ఆంధ్రదేశమునందు పలువురుశిష్టులు చిరకాలమునుండి తైత్తిరీయారణ్యక పాఠము ననుసరించియే 'భద్రం కర్ణేభిః' ఆను నీశాంతిపాఠమంత్రములను పఠించుచున్నారు.

3. పూనా, ఆనందాశ్రమముద్రితమగు మాండూక్యోపనిషద్భాష్య గ్రంథమునందు మాత్రము.

౧. భద్రం కర్ణేభిశ్శృణుయామ దేవా భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః,
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః.
భద్రంనో అపివాతయ మనః.
ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

అని ముద్రితమయియున్నది. "భ[illegible]పివాతయ మనః" అనుమంత్రము ఒకేపాదముగల బుక్కు. ఋగ్వేదమునం[illegible] గలదు.

[illegible]కావున విజ్ఞులగు పాఠకులు [illegible] ప్రాప్తమయిన స్వస్వసంప్రదాయము ననుసరించి శాంతిపాఠమంత్రముల పఠించుట యుక్తమని సూచించుటకంటె మేము విశేషించి ఏమియు వ్రాయఁజాలము.

మాండూక్యోపనిషత్తునకు

శ్రీమచ్ఛంకరభగవత్పాదభాష్యోపోద్ఘాతమంగళశ్లోకములు

శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవారు గౌడపాదకారికలతోడ గలసియున్న ఈమాండూక్యోపనిషద్ర్పత్నమునకు వ్యాఖ్యానమొనర్పఁదలఁచిన వారయి ప్రప్రథమమున మంగళార్థము ఈశ్లోకద్వయమును రచించిరి. ఈశ్లోకద్వయము మాండూక్యోపనిషత్తు యొక్క అర్థమునంతయు సంగ్రహముగ తెలుపుచుండుటచేత నిట టీకాతాత్పర్యసమన్వితముగ వ్రాయుచున్నారము.

౧. మంగళశ్లోకము

శ్లో. ప్రజ్ఞానాంశుప్రతానైః స్థిరచరనికరవ్యాపిభి ర్వ్యశ్యలోకాన్,
భుక్త్వా భోగాన్ స్థవిష్ఠాన్ పునరపిధిషణోద్భాసితాన్కా-మజన్యాన్
పీత్వా సర్వాన్విశేషాన్ స్వపితి మధురభుగ్ జాయయా భోజయన్నో
మాయాసంఖ్యాతురీయం పరమమృతమజం బ్రహ్మయత్తన్నతోఽస్మి.

టీ. స్థిరచరనికరవ్యాపిభిః-స్థిర = వృక్షాదిస్థావరములయొక్కయు, చర=మనుష్యాది జంగమములయొక్కయు, నికర = సమూహమును, వ్యాపిభిః = వ్యాపించుటయే స్వభావముగాఁగల, ప్రజ్ఞానాంశుప్రతానైః - ప్రజ్ఞాన=ప్రజ్ఞానమయొక్క, అంశు = కిరణభూతులగు (జీవులయొక్క) ప్రతానైః = సమూహములచేత, లోకాన్ విషయములను, వ్యాప్య = వ్యాపించి, స్థవిష్ఠాన్ = స్థూలతమములగు, భోగాన్ = సుఖదుఃఖాది భోగములను, భుక్త్వా = అనుభవించి (ఇంతవఱకు జాగ్రదవస్థావిషయము).

పునః అపి జాగ్రద్ధేతు ధర్తా[illegible]యానంతరము (స్వప్నహేతుభూత మగు కర్మము కలుగఁగా) ధిషణోద్భా[illegible] బుద్ధిచేతనే ప్రకాశించునట్టియు, కామజన్యాన్ = అవిద్యాకామకర్మ[illegible] భోగాన్ = భోగములను, భుక్త్వా=అనుభవించి (ఇంతవఱకు స్వప్నావస్థావిషయము).

సర్వాన్ = స్థూలసూక్ష్మరూపములగు, విశేషాన్ = విశేషములను, పీత్వా = తనయందైక్యముచేసికొని, స్వపితి = నిద్రించుచున్నాఁడో, మధురభుక్ = ఆనందపూర్ణుఁ

డయి, నః = మమ్ములను, మాయయా = మాయచేత, భోజయన్ = అనుభవింపఁ జేయించుచున్నట్టియు, మాయాసంఖ్యాతురీయం = (కల్పితములగు జాగ్రత్ స్వప్న, సుషుప్త్యవస్థలయొక్క. ఎన్నికచేత) నాల్గవది ఐనట్టియు, పరం=శ్రేష్ఠమయినట్టియు, అమృతం = నాశములేనట్టియు, అజం=పుట్టుకలేనట్టియు, యత్ =ఏ, బ్రహ్మ=బ్రహ్మము గలదో, తత్ = ఆబ్రహ్మమునుగూర్చి, నతః = నమస్కరించినవాఁడను, అస్మి = అగుచున్నాఁడను.

తా. పరమాత్మ ప్రజ్ఞానసూర్యాంశుభూతులు చిదాభాసులు స్థావరజంగమములందు వ్యాపించుస్వభావములుగల జీవరూపములతో విషయములందు వ్యాపించి స్థూలము అగు సుఖదుఃఖాదిభోగజాతమును దేవతానుగృహీత బాహ్యేంద్రియముల ద్వారా అనుభవించుచు నిద్రించుచున్నాఁడు. (ఇయ్యది బ్రహ్మమునందు కల్పితమగు జాగరితరూపము) జాగ్రద్ధేతుధర్మాధర్మక్షయానంతరము స్వప్నహేతుభూతకర్మము ప్రాదుర్భవింపఁగా ఆస్వప్నమునందు బాహ్యేంద్రియములును, స్థూలవిషయములును లేవు కావున ధిషణ మనఁగా బుద్ధ్యాత్మకములును వాసనాత్మకములును అగు విషయముల ననుభవించి నిద్రించుచున్నాఁడు. ఈస్వప్నావస్థయందు అనుభూయమానము లగు విషయములు అవిద్యాకామకర్మజన్యము లని ఎఱుంగునది. ఇది బ్రహ్మమునందు కల్పితమగు స్వప్నరూపము.)

పిదప బాహ్యేంద్రియగ్రాహ్యములగు స్థూలవిషయములను, వాసనామాత్రము లగు సూక్ష్మవిషయములను అవ్యాకృతుఁడగు తనయందు లయమొనర్చుకొని ఆనంద ప్రధానుఁడయి కారణభావముచేత నుంటున్నాఁడు.

(ఇది బ్రహ్మమునందు కల్పితమగు సుషుప్తిరూపము.)

అవిద్యాకృతమును మిథ్యాభూతమును అగు ఈజాగ్రత్స్వప్నసుషుప్తి రూపావస్థాత్రయమును ప్రతిబింబభూతులగు మనయందు సంబంధముగల దానివలెనొనర్చి బ్రహ్మము మనల ననుభవింపఁజేయించున్న దానివలె నున్నది. కావున ఈయవస్థాత్రయము బ్రహ్మమునందే.

ఈయవస్థాత్రయ విశిష్టులగు జీవులును, మాయావి యగు బ్రహ్మయును పరిశుద్ధమగు బ్రహ్మమునందే కల్పింపఁబడిరి కావున కల్పితులగు జాగ్రత్స్వప్నసుషుప్తి స్థాన

మూలమొక్క సంఖ్యానముచేత తురీయమును (నాల్గవదియు) పరమును అమృతమును అజమును అగు బ్రహ్మమునకు నమస్కరించుచున్నాఁడను.

బ్రహ్మము అద్వితీయ మగుటచేత జననమరణకారణరహితమని స్పష్టీకరించుటకయి 'అమృతం, అజం, అనువిశేషణద్వయము ప్రయోగింపఁబడినది. "బ్రహ్మ యత్ తత్ నతః అస్మి" అనువాక్యముచేత తత్త్వంపదైక్యము సూచితమయినది. దీనివలన ఈయుపనిషద్విషయము ధ్వనితమగుచున్నది. 'యద్బ్రహ్మ' అని ప్రసిద్ధార్థవాచకమగు యచ్ఛబ్దమును విశేషముగా పరిగ్రహించి చెప్పుటచేత మంగళాచరణముకూడ చేసినటు లగుచున్నది.

పరబ్రహ్మము జననమరణరహితమని నిషేధించి చెప్పుటచేత బ్రహ్మము స్వయముగా అసంసారి యనియు చెప్పుటచేత సంసారనివృత్తియే ఈయుపనిషత్తునకు ప్రయోజన మనియు సిద్ధించుచున్నది.

ఇటుల అనుబంధచతుష్టయము సమకూరినది.

ఇది విధిముఖముగా వస్తుప్రతిపాదనారూప మగు ప్రక్రియ.

అ. మంగళశ్లోకము

శ్లో. యో విశ్వాత్మా విధిజవిషయాన్ప్రాశ్య భోగాఁ స్థవిష్ఠాఁ
పశ్చాచ్చాన్యాఁ స్వమతివిభవాఁ జ్యోతిషా స్వేన సూక్ష్మాఁ
సర్వానేతా న్పునరపి శనైస్సాత్మనిస్థాపయిత్వా
హిత్వా సర్వాన్విశేషాన్విగతగుణగణఃపాత్వసౌ నస్తురీయఃఁ.

టీ. యఃఁ=ఏచిత్స్వరూపుఁడు, విశ్వాత్మా = వైరాజశరీరము గలవాఁడయి, విధిజ విషయాఁ = ధర్మాధర్మములవలన పుట్టినవిషయములు కలిగినట్టియు, స్థవిష్ఠాఁ = స్థూలతమములయిన, భోగాఁ = భోగములను, ప్రాశ్య = అనుభవించి, పశ్చాత్ =జాగ్రదనుభవహేతు భూతకర్మక్షయానంతరము, అన్యాఁ = (సూలవిషయములకంటె) వేఱయినట్టియు, సూక్ష్మాఁ = సూక్ష్మములయినట్టియు, స్వమతి విభవాఁ = స్వకీయమనోవాసనామయములయినట్టియు, (భోగములను) స్వేనజ్యోతిషా = స్వకీయమయిన జ్యోతిస్సుచేతనే (అనుభవించి), పునఃఅపి = మఱల, ఏతాఁ సర్వాఁ = ఈజాగ్రత్

స్వప్నవిషయముల నన్నింటిని, శనైః = మెల్లగా, స్వాత్మని = కారణాత్మకుఁడగు అవ్యాకృతాత్మయందు, స్థాపయిత్వా = ఉంచి, (పిదప) సర్వాన్ = సకలవిధములయిన, విశేషాన్ = విశేషములను, హిత్వా = వదలి, విగతగుణగణః = పోయిన సకలగుణసమూహము కలిగినట్టి, అసౌ = ఈ, తురీయః = తురీయుఁడు, నః = మమ్ములను, పాతు = సంరక్షించుఁగాక.

తా. వెనుకటి శ్లోకమునందు "యత్ బ్రహ్మ తత్ నతః అస్మి" అని విధిముఖముగా వస్తుప్రతిపాదన మొనర్పఁబడినది. ఈరెండవశ్లోకమునందు వెనుకటి శ్లోకము యొక్క తాత్పర్యమే "విగతగుణగణః అసౌ తురీయః నః పాతు" అని నిషేధముఖముగా చెప్పఁబడినది.

ఈరెండవ శ్లోకముయొక్క ప్రథమద్వితీయ చతుర్థపాదములందు క్రమముగా విశ్వ, తైజస, ప్రాజ్ఞ, తురీయులను బోధించియున్నారు.

విశ్వమనఁగా పంచీకృతపంచమహాభూతములు, తత్కార్యాత్మక మగు స్థూలమగు జగత్తు. ఇదియే విరాట్శరీరము. ఇట్టి శరీరమునందు జాగ్రదవస్థయందు 'నేను ఇది నాది' అనియెడి అభిమానము గలవాఁడు విశ్వాత్ముఁడనంబడును. ఏవిశ్వాత్ముఁడు ధర్మాధర్మముల వలనను అవిద్యాకామములవల్లను పుట్టినట్టియు స్థూలవిషయములను ఆదిత్యాదిదేవతానుగృహీతములగు బాహ్యేంద్రియముల మార్గమున అనుభవించుచున్నాఁడో,

జాగ్రద్ధేతుభూతకర్మక్షయానంతరము, స్వప్నహేతుభూతకర్మోద్భవము కలుగఁగా స్థూలవిషయములకంటె వేఱయినట్టియు కావునసే సూక్ష్మములయినట్టియు, బాహ్యేంద్రియములు ఉపరతిని చెందియున్నవి కావున, అవిద్యా కామకర్మ ప్రేరిత మగు తన మనఃప్రభావముచేతనే పుట్టినట్టియు అంతఃకరణాత్మకములును వాసనామయములును అగు ఆదిత్యాదిజ్యోతిస్సులు అస్తమించుటచేత అ[illegible]తిస్సుచేతనే గనంబడుచున్నట్టియు, విషయములను అనుభవించి అపంచీకృతపం[illegible]ాత తత్కార్యాత్మకమును సూక్ష్మప్రపంచమును హైరణ్యగర్భశరీరమును స[illegible]ను అభిమానించుచున్నవాఁడయి తైజసుఁడగుచున్నాఁడో.

ఎవ్వఁడు స్థూలసూక్ష్మవిభాగముచే[illegible]ప్న స్థానద్వయమునందు ప్రవిభక్తములయినట్టియు, ఉపాధిద్వయము [illegible]ద్వయమునందు చరించుటచేత

కలిగిన శ్రమను పోఁగొట్టఁదలఁచినవాఁడయి మెల్లగా జాగ్రద్దశనుండి స్వప్నమును పొంది పిదపఁగాని లేక జాగ్రద్దశనుండియే గాని కారణాత్మకమును అజ్ఞాతమును అగు తనయందు లీనమొనర్చుకొని అవ్యాకృతప్రధానుఁడయి ప్రాజ్ఞుఁడగుచున్నాఁడో !

ఇటుల స్థానత్రయవిశిష్టుఁడయిన పరమాత్మయే కార్యకారణరూపము లగు సర్వానర్థవిశేషములను ప్రమాణజ్ఞానముఖలన వదలి నిరూపాధికుఁడగుటచేత నిషేధింపఁబడిన గుణగణములు కలిగియున్నాఁడు. అట్టి పరమాత్మయే పోఁగొట్టఁబడిన సకలకల్పనలు కలిగి నిత్యజ్ఞప్తిమాత్రస్వరూపుఁడగుటవలన ఉపనిషచ్ఛాస్త్రశ్రవణార్థము ఉద్యుక్తులమగు మమ్ములను మాకు కలుగఁబోవు పురుషార్థమునకు విఘాతుకములగు కారణములను నశింపఁజేసి మోక్షహేతు భూతజ్ఞాన ప్రదానపూర్వకముగ (మోక్షమునొసంగి) సంరక్షించుగాక !

మంగళశ్లోకవిచారము

౧. ప్రకరణచతుష్టయాత్మకమగు ఈమాండూక్యోపనిషద్రత్నమునందు ఉపనిషచ్ఛాస్త్రమునందు ప్రతిపాదింపఁబడిన పరబ్రహ్మవిషయిక జ్ఞానమునందు నిర్గుణబ్రహ్మవిషయము చెప్పఁబడియున్న దని సూచించుటకుఁగాను నిష్ప్రపంచ వాక్యప్రతిపాదితమగు బ్రహ్మము ప్రథమశ్లోకమునందు సూచితమైనది.

ద్వితీయశ్లోకమునందు ప్రణవమాత్రలకును ఆత్మపాదములకును ఏకీకరణమొనర్చి ప్రతిపాద్యమగు బ్రహ్మము సూచింపఁబడినది.

అని కొందఱి యభిప్రాయము. ఇదియే యుక్త మని తోఁచెడిని.

ద్వితీయశ్లోకచతుర్థ పాదమునందు 'స్రగ్ధరావృత్తమునకు ఉండవలసిన లక్షణము లేక భిన్నముగా నున్నందువలన ఈది[illegible]శ్లోకము శ్రీమచ్ఛంకరాచార్యకృతము గా దని కొందఱు తలంచుచున్నారు. కాని [illegible]ప్ప వలనుపడదు. స్రగ్ధరావృత్తవిరుద్ధలక్షణ[illegible]న్నది.

౨. కొందఱు "ప్రజ్ఞాన[illegible]నైః" అను ప్రథమశ్లోకము గౌడపాదీయ[illegible]ము మాత్రమే శ్రీమచ్ఛంకర భగవత్పాద[illegible]చున్నారు.

కాని ఇటుల తలంచుట యుక్తము కాదు. ఏల యందురా ! ప్రథమశ్లోకము గౌడపాదాచార్యకృతమే అయియున్నచో శ్రీమచ్ఛంకరభగవత్పాదులవారు గౌడపాద కారికలకుగూడ భాష్యమును గచించియే యున్నారు. కావున ఆశ్లోకమునకుఁ గూడ భాష్యమును రచించియే యుందురు. వారు భాష్యము నొనర్పకపోవుటచేతనే ఆప్రథమ శ్లోకము గౌడపాదీయము కాదని మనము తెలిసికొనవచ్చును. భాష్యప్రారంభమునందు "వేదాంతార్థసారసంగ్రహ భూతమిదు ప్రకరణచతుష్టయం "ఓమిత్యేత దక్షరమిత్యా ద్యారభ్యతే" అని చెప్పఁబడియున్నది. కావున పైశ్లోకము గౌడపాదీయముకాదు.

3. మఱికొందఱు ప్రథమశ్లోకమునందు ప్రకరణప్రారంభమునందు పరదేవతా తత్త్వము ననుస్మరించి నమస్కారమొనర్పఁబడినదనియు,

ద్వితీయశ్లోకమునందు పరదేవతాభక్తివలెనే అపరదేవతాభక్తియు విద్యాప్రాప్తి యందు అంతరంగసాధన మని శిష్యుల కుపదేశింపఁ దలఁచి "ఆచార్యవాన్పురుషో వేద నేతరః" అను శ్రుత్యనుసారము మోక్షమున కుపకరించుజ్ఞానము ఆచార్యోపదేశముచేతనే సిద్ధించు నని తెలుపుటకయి అట్టిజ్ఞానమును తన కొసంగు మని పరమేశ్వరుని ముముక్షువు ప్రార్థించుచున్నాఁడనియు పలుకుచున్నారు.

కావున ఈశ్లోకద్వయము శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యవిరచితమే యని నిశ్చితము.

మాండూక్యోపనిషద్భాష్యోపోద్ఘాతిక

"ఓమిత్యేతదక్షరమిదం సర్వం తస్యోపవ్యాఖ్యానం" అని ఉపక్రమమునందుఁ గలిగినట్టియు వేదాంతశాస్త్రార్థసారసంగ్రహరూపమయిన ఈ ప్రకరణచతుష్టయముఁగల మాండూక్యోపనిషత్తు ప్రారంభింపఁబడుచున్నది. ఇయ్యది శాస్త్రముగాక ప్రకరణమగుట చేత నిచ్చట వేఱుగ సంబంధము, విషయము, ప్రయోజనము, అధికారియను అనుబంధ చతుష్టయమును చెప్పలేదు. వేదాంతశాస్త్రమునకుఁగల అనుబంధచతుష్టయమే ఇచట సైతము గ్రహింపఁబడియుండును. ఐనను ప్రకరణగ్రంథమును వ్యాఖ్యానమొనర్చువారలు ప్రథమమున అనుబంధాదికమును సంక్షేపముగాఁ జెప్పుట యుక్తము కావున నే నిచట వివరించుచున్నాఁడను.

మోక్షరూపమగు ఫలము నొసంగునది బ్రహ్మైకత్వపరిజ్ఞానముగాని శాస్త్రమాత్రము కాఁజాల దనువిషయము వాస్తవమయినను అట్టిబ్రహ్మైకత్వపరిజ్ఞానమును కలుగఁజేయుటకు శాస్త్రము సాధనభూతమనువిషయము అనుభవసిద్ధము కావున శాస్త్రము కూడ జ్ఞానవ్యవధానముగా మోక్షఫలప్రదరూప ప్రయోజనము నొసంగుచునే యున్నది. అప్రయోజన మేమనఁగా చెప్పెదను:—

రోగార్తునకు రోగనివృత్తియయినపిదప స్వస్థత ఎటుల కలుగుచున్నదో అట్లే దుఃఖాత్మకుఁడగు ఆత్మకు ద్వైతప్రపంచము నశింపఁగా స్వస్థత వీర్పడును. అద్వైత భావమే ప్రయోజనము.

ద్వైతప్రపంచము అవిద్యాకృత మగుటచేత విద్యోపదేశమువలన తచ్ఛాంతికలుగు నని బ్రహ్మవిద్యాప్రకాశనార్థము ఈమాండూక్యోపనిషత్తు ఆరంభింపఁ బడుచున్నది. ఇందులకు శ్రుతి ప్రమాణములు:—

౧. యత్ర హి ద్వైతమివ భవతి.

౨. యత్రత్వా ఒన్యదివ స్యాత్తత్రాన్యోఒన్యత్పశ్యేదన్యోఒన్యద్విజా నీయాత్.

3. యత్రత్వస్య సర్వమాత్మైవాభూత్తేన కం పశ్యేత్తేన కం విజానీయాత్.

బృ. ఆ. 3. (బృహ. ర. ర. 14.)

అర్థ. ఎచ్చట ద్వైతమువలె నుండునో ఎచ్చట మఱొకటి యున్న దానివలె గనం బడునో అచ్చట ఒకఁడు ఒకదానిని చూచును. ఒకఁడు మఱొకదానిని తెలిసికొనును.

ఎచ్చట అంతయు ఆత్మమే యగుచున్నదో అచట ఎవఁడు ఎవనిని గాంచును? ఎవ్వఁడు ఎవ్వని తెలిసికొనును? (ఎవ్వని చూడఁడు ఎవ్వని తెలిసికొనఁడని యభిప్రాయము.)

1. ఈయంపనిషత్తునందు ప్రథమప్రకరణము ఆగమప్రకరణము. (ఈప్రకరణము నందు) ఓంకారనిర్ణయార్థము ఆత్మతత్త్వ ప్రతిపత్తికి ఉపాయము చెప్పఁబడినది. ఈప్రథమప్రకరణము కేవలము ఆగమప్రధానము.

2. రజ్జువునందు కలిగిన సర్పాదివికల్పములు నశించినపిదప రజ్జుతత్త్వ ప్రతిపత్తి ఎటుల కలుగునో అట్లైద్వైతప్రపంచము నశించినపిదప అద్వైతము సిద్ధించును అనుటకు ద్వైత్వము మిథ్యయని కేవలము యుక్తులచేత చెప్పుటకు గాను రెండవది యగు వైతథ్య ప్రకరణము (చెప్పఁబడినది.)

అదేవిధముగా అద్వైతమునైతము మిథ్యయే యని సిద్ధించుచుండఁగా యుక్తుల చేతనే (అద్వైతము) సత్య మనుటకుఁగాను తృతీయప్రకరణము (అద్వైతప్రకరణము) చెప్పఁబడినది.

అద్వైతము సత్యము కాదని చెప్పునట్టి ఏ యవైదికములగు వాదములు గలవో ఆవాదములు అన్యోన్యవిరుద్ధములుగా నున్నవి కావున ఆవాదములు సత్యములుకా వని యుక్తులచేతనే నిర్ణయించి (అద్వైతమే సత్య మనియం) తద్విరుద్ధదర్శనములు అసత్యము లనియు నిర్ణయించుటకు నాల్గవప్రకరణము (అలాతశాంతిప్రకరణము) చెప్పఁబడినది.

పూర్వ:—ఓంకారనిర్ణయము ఆత్మతత్త్వప్రతిపత్తికి ఉపాయ మెట్లగును?.

సమా:—చెప్పుచున్నాఁడను.

1. ఓ మిత్యేతత్	ఛాందో 1-1-1.
2. ఏతదాలంబనం	కఠ 2-16
3. ఏతద్వైసత్యకామ	మైత్ర్యు 6-4

౪. ఓమిత్యాత్మానమయుంజీత మహా ౨౪-౧
౫. ఓమితిబ్రహ్మ తైత్తి ౧-౮-౧
౬. ఓంకార ఏవేదం సర్వం ఛాందో ౨-౨౩-౪

మున్నగు శ్రుతులు సర్వము, వెండి మున్నగు వికల్పమునకు రజ్జువు, ముత్తెపుచిప్ప అధిష్ఠానమయినవిధముగా పరమార్థరూపుఁడును అద్వయుఁడును అగు ఆత్మయే ప్రాణాది వికల్పమునకు ఆస్పదుఁ డగుచున్నాఁడు. అట్లే ప్రాణాద్యాత్మ వికల్పవిషయమగు వాక్పంచమంతయు ఓంకారమే యగుచున్నది. అని చెప్పుచున్నవి.

ఆయోంకారము పరమాత్మవాచక మగుటవలన ఆత్మస్వరూపమే. ఓంకారవికార ములగు శబ్దములచేత అభిధేయమగు ప్రాణాదికమగు ఆత్మ వికల్పమంతయు అభిధాన మునకు వ్యతిరేకముగ (నేమియు) లేదు. ఇందులకు శ్రుతి ప్రమాణములు:—

౧. వాచారంభణం వికారో నామధేయం (ఛాందో ౬-౧-౪)
(అర్థ. వికారము నామధేయము ఇది వాగారంభకమాత్రమే.)
౨. తదస్యేదం వాచా తన్త్ర్యా నామభి ర్దామభి స్సర్వం సితం.
(అర్థ. ఈవికారజాతము బ్రహ్మసంబంధమయినది. వాగాత్మకరజ్జువుచేత నామాత్మకము లగు దారములచేతను ఈఅర్థజాత మంతయు వ్యాప్తమయి యున్నది.)
3. సర్వం హీదం నామని.

(అర్థ. సామాన్యవిశేషరూపమగు అర్థజాతమంతయు నామధేయముచేతనే వ్యవహారమునకు వచ్చుచున్నది.)

కావున "ఓమిత్యేతదక్షరమిదం" అను మాండుక్యోపనిషత్తు చెప్పుచున్నది.

ఇది భాష్యోపోద్ఘాతము.

— — —

శ్రీగురుభ్యోనమః హరిః ఓమ్.

అథ మాండూక్యోపనిషత్ప్రారంభః

౧-వ మంత్రము.

* హరిః ఓం॥ ఓమిత్యేత దక్షర మిదగ్ం సర్వం తస్యోప వ్యాఖ్యానం భూతం భవ ద్భవిష్య దితి సర్వమోంకారఏవ, యచ్చాన్య త్త్రికాలాతీతం తదప్యోంకార ఏవ. ౧

పద. ఓం ఇతి ఏతత్ అక్షరం ఇదం సర్వం తస్య ఉపవ్యాఖ్యానం భూతం భవత్ భవిష్యత్ ఇతి సర్వం ఓంకారః ఏవ, యత్ చ అన్యత్ త్రికాలాతీతం తత్ అపి ఓంకారః ఏవ.

టీ. ఓం ఇతి ఏతత్ = ఈ ఓంకారమే, అక్షరం = అక్షరము, బ్రహ్మము లేక వర్ణాత్మకము, ఇదం సర్వం = ఈ (అభిధేయరూప మగు పదార్థజాతము) అంతయు, తస్య = ఆ ఓంకారముయొక్క, ఉపవ్యాఖ్యానం = స్పష్టీకరణము, (ప్రస్తుతం=ప్రారంభింపఁబడుచున్నది.)

భూతం=గతించినదియు, భవత్ = జరుగుచున్నదియు, భవిష్యత్ = జరుగఁబోవునదియు, ఇతి = ఈ, సర్వం = అంతయు, ఓంకారః ఏవ = ఓంకారమే.

త్రికాలాతీతం = భూత వర్తమాన భవిష్యత్కాలత్రయము నతిక్రమించినట్టి, అన్యత్ = వేఱయినది, యచ్చ = అవ్యాకృతాదికము ఏయదిగలదో, తత్ అపి = అదియు, ఓంకారఃఏవ=ఓంకారమే.

తా. అభిధేయభూతమగు అర్థజాతమంతయు అభిధానముకంటె భిన్నము కాక పోవుటవలనను, అభిధానమంతయు ఓంకారముకంటె భిన్నము కాకపోవుటవలనను ఈప్రపంచమంతయు ఓంకారమే.

పరమగు బ్రహ్మము అభిధానాభిధేయోపాయపూర్వకముగనే పొందఁబడుటచేత ఓంకారమే పరాపరబ్రహ్మస్వరూపమయినట్టియు అక్షర మగునట్టియు ఆ ఓంకారము

యొక్క ఉపవ్యాఖ్యానము. ఉపవ్యాఖ్యాన మనఁగా బ్రహ్మప్రాప్తికి ఉపాయమగుటవలన బ్రహ్మసమీపముగా స్పష్టముగా చెప్పుట ఉపక్రమింపఁబడుచున్నది. భూతము (జరిగినది) వర్తమానము (జరుగుచున్నది) భవిష్యత్తు (జరుగఁబోవునది) అనెడి కాలత్రయపరిచ్ఛేద్య మేయది గలదో అదియం ఓంకారమే యని వెనుక చెప్పఁబడిన న్యాయమువలన అగు చున్నది.

కాలత్రయాతీతమయి కాలముచేత పరిచ్ఛేద్యముగాక కార్యమాత్రముచేతనే తెలిసికొనఁబడెడి అవ్యాకృతాదికము ఏయదిగలదో అదియం ఓంకారమే.

వివరణము:—అభిధాన మనఁగా పేరు, అభిధేయ మనఁగా ఆపేరుచేత చెప్పఁ బడెడి వస్తువు. ఘట మనఁగా నామము ఇది యభిధానము. ఆనామముచేత చెప్పఁబడెడి మృద్వికారపదార్థము అభిధేయము. లోకమునందుగల వస్తుసమూహమంతయు అభిధా నాభిధేయరూపమున నున్నది. వాచ్యవాచకము లనినను ఇంతియే. అభిధానాభిధేయ ములకు భేదము లేదు. అభిధానమును విడిచి వేరుగా అభిధేయముగాని, అభిధేయ మును విడచి వేరుగా అభిధానము గాని ఉండదు. కావున వీని కభేదము శ్రుతియుక్తి సిద్ధము. శబ్దప్రపంచమంతయు ఓంకారాభిధానరూప మని శ్రుతి యుపదేశించుచున్నది. ఈ ఓంకారాభిధానమునకు అభిధేయము బ్రహ్మము.

ఓంకారశబ్దనిర్వచనము.

అవంతి బ్రహ్మబుద్ధ్యా దృష్టిం ద్రష్ట్రానితి 'ఓమ్'

బ్రహ్మబుద్ధితో తన్ను తెలిసికొన్నవారిని జన్మజరామృత్యురూపమగు భయంకర సంసారమునుండి సంరక్షించునది కావున 'ఓమ్' అని శ్రీశంకరానంద భగవత్పాదుల వారు (ఆత్మపురాణకర్తలు) నిర్వచనమొనర్చిరి.

౨-వ మంత్రము

అవ. అభిధాన మనఁగా పేరు. అభిధేయ మనఁగా ఆపేరుచేత చెప్పఁబడునట్టి వస్తువు. ఈయభిధానము అభిధేయముఁరెండును ఒకటియే. అయినను ప్రథమమంత్రము నందు అభిధానమునే ప్రధానముగ గ్రహించి (ఓంకారమే ఇది యంతయం అనిచెప్పుట అభిధాన ప్రధాన నిర్దేశము) నిర్దిష్టమయినది. (వెనుకటి మంత్రమునందు "ఓమిత్యేత

దఓర మిదం సర్వం" - ఓంకారమే ఇదియంతయు) అని అభిధానప్రధానముగ చెప్పఁ బడినవిషయమే, మఱిల అభిధేయప్రధానముగ నీరెండవమంత్రమునందు చెప్పఁబడు చున్నది. ఇటుల చెప్పుట అభిధానము అభిధేయము అనెడి ఈరెండును ఒకటియే అని తెలుపుటకే. లేనియెడల అభిధేయప్రతిపత్తి అభిధానాధీనము కావున అభిధేయ మునకు అభిధానము గౌణము అను సంశయము కలుగును: అభిధానాభిధేయము లొక్కటియే యనుటవలన కలుగునట్టి లాభ మేమనఁగా అభిధానాభిధేయములను ఒకే ప్రయత్నముచేత ఒక్కపర్యాయమే నశింపఁజేసి తదుభయవిలక్షణ మగు బ్రహ్మమును పొందుటయే. మఱ్ఱుందు ఈవిషయమే "పాదామాత్రామాత్రాశ్చపాదాః (మాండూక్యోపనిషత్ ౮ వ మంత్రము) అని ముందు చెప్పఁబడఁగలదు కావున అభిధానము అభిధేయాభిన్నమను తలంపుతో ఈ మంత్రము చెప్పఁబడుచున్నది:—

మం. సర్వఁగ్ంహ్యేత దబ్రహ్మాయ మాత్మా బ్రహ్మ సోఽయ మాత్మా
చతుష్పాత్.

పద. సర్వం హి ఏతత్ బ్రహ్మ అయం ఆత్మా బ్రహ్మ సః అయం ఆత్మా చతుష్పాత్.

టీ. ఏతత్ -ఈ, సర్వం హి = అంతయు, బ్రహ్మ = పరబ్రహ్మము, అయం=ఈ, ఆత్మా=జీవాత్మయే, బ్రహ్మ = పరబ్రహ్మము, సః = ఆఓంకారాభిధేయుఁడగు, అయం ఆత్మా = పరాపరస్వరూపుఁడగు ఈయాత్మ, చతుష్పాత్ నాలుగు పాదములుగలవాఁడు.

తా. ఏసమస్తము ఓంకారమాత్రమే యని చెప్పఁబడినదో అసమస్తము పర బ్రహ్మమే. బ్రహ్మమని పరోక్షముగాఁ జెప్పఁబడినదానినే మఱిల ప్రత్యక్షముగా 'అయం ఆత్మా బ్రహ్మ' అని విశేషించి (శ్రుతి) నిర్దేశించుచున్నది. ఈ యాత్మ యని సౌకర్యార్థము చతుష్పాత్తుగ విభజించి చెప్పబోవు దానినే ప్రత్యగాత్మగా అభినయపూర్వకముగ శ్రుతి చెప్పినది. ఓంకారవాచ్యుఁడును పరాపరస్వరూపుఁడును అగు ఆయాత్మ కార్షాపణము వలె నాల్గుపాదములు గలవాఁడు. గోవువలె నాల్గుపాదములు గలవాఁడుకాఁడు.

విశ్వతైజసప్రాజ్ఞులను మగ్గురను పూర్వపూర్వముగ లోపింపఁజేయుటచేత తురీయమగు పరబ్రహ్మమును పొందుట యగును కావున ఇచట పాదశబ్దము ప్రథమ ద్వితీయ

తృతీయములందు కరణసాధనము అనియు; తురీయమునందు కర్మసాధన మనియు గ్రహింపవలయును.

వివరణము. అభినయపూర్వకముగ నిర్దేశించి చెప్పుట యనఁగా ఈ యాత్మయే బ్రహ్మము అని తన హృదయమునందు చేతిని ఉంచి చెప్పుట.

పరుఁడనఁగా సర్వాధిష్ఠానరూపమున పరోక్షముగ నుండువాఁడు.

అపరుఁడనఁగా ప్రత్యగాత్మరూపమున నుండువాఁడు.

పరాపరస్వరూపుఁడని చెప్పుటచేత కార్యకారణాత్మకము సర్వాత్మకుఁడయి యుండువాఁడని గ్రహింపవలయును.

పరమాత్మ చతుష్పాత్తని శ్రుతి పలుకుచున్నది. చతుష్పాత్తనఁగా నాలుగుపాదములు గలవాఁడు నాలుగు పాదములును పరమార్థములుకావు. సుబోధార్థము కల్పింపఁబడినవియే.

పాదశబ్దమునకు ప్రథమ ద్వితీయములందు వ్యుత్పత్తి.

పద్యతే అనేనేతి పాదఃదీనిచేత పొందఁబడును కనుక పాదము. బ్రహ్మమును పొందుటకు విశ్వాదులు సాధనభూతులు కావున కరణవ్యుత్పత్తి ప్రథమ ద్వితీయ తృతీయపాదములందు యుక్తము. (కరణవ్యుత్పత్తి యనఁగా తృతీయావిభక్తితో విగ్రహమును చెప్పుట.)

తురీయపాదవ్యుత్పత్తి.—

పద్యత ఇతి పాదఃపొందఁబడువాఁడు. అని కర్మవ్యుత్పత్తి. కార్ష్ణాపణమనఁగా ఒకానొకనాణెము; ఇట్లు మాషముల యెత్తు వెండిగలది.

3-వ మంత్రము

అవ. వెనుకటి మంత్రమునందు ఆత్మ నాలుగుపాదములు గలవాఁడని చెప్పఁబడియున్నది కావున ఆనాల్గుపాదములు కలిగియుండునట్టి విధము చెప్పఁబడుచున్నది.

మం. జాగరితస్థానో బహిష్ప్రజ్ఞ స్సప్తాఙ్గ ఏకోనవింశతిముఖః స్థూలభు
గ్వైశ్వానరః ప్రథమఃపాదః. 3

పద. జాగరితస్థానః బహిష్ప్రజ్ఞః సప్తాఙ్గః ఏకోనవింశతిముఖః స్థూలభుక్ వైశ్వానరః ప్రథమః పాదః. 3.

టీ. జాగరితస్థానః = జాగరితమే స్థానముగాఁ గలిగినటువంటియు, బహిష్ప్రజ్ఞః= అవిద్యాకృతమయినట్టియు స్వాత్మవ్యతిరిక్తమయినట్టియు బాహ్యావిషయమునందు జ్ఞానము కలిగినట్టియు, సప్తాఙ్గః = ఏడు అవయవములు కలిగినట్టియు (౧. శిరస్సు ద్యులోకము) ౨. నేత్రము సూర్యుఁడు. 3. ప్రాణము వాయువు. ౪. సందేహము (దేహమధ్యభాగము. ఆకాశము. ౫. పొత్తికడుపు అన్నము. ౬. పాదములు భూమి. ౭. ముఖము ఆహవనీయాగ్ని, ఇవి సప్తాంగములు.) ఏకోనవింశతిముఖః=పందొమ్మిది ముఖములు కలిగినట్టియు, (పందొమ్మిది ముఖము లనఁగా, త్వక్కు, చక్షుస్సు, శ్రోత్రము, జిహ్వా, ఘ్రాణము; వాక్కు, పాణి, పాదము, పాయువు, ఉపస్థ; ప్రాణము, అపానము, వ్యానము, ఉదానము, సమానము; మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము. అనునివియే ౧౯ ముఖములు.) వైశ్వానరః = వైశ్వానరుఁడు, స్థూలభుక్ = స్థూలము లగు శబ్దాదివిషయముల ననుభవించుచున్నాఁడు (ఈవైశ్వానరుఁడు) ప్రథమః పాదః=ప్రథమపాదము.

తా. జాగరితమే స్థానముగాఁ గలవాఁడు జాగరితస్థానుఁ డనంబడును. అత్మవ్యతిరిక్తమయిన బాహ్యావిషయమునందు ఎవనియొక్క ప్రజ్ఞ యుండునో వాఁడు బహిష్ప్రజ్ఞుఁడు (వాస్తవముగ బాహ్యావిషయ మనునది లేకపోయినను) అవిద్యాకృతమయిన ప్రజ్ఞ బాహ్యావిషయము గలదానివలె తోఁచుచున్న దని యర్థము.

ఇట్లే సప్తాంగములు గలవాఁడు సప్తాంగుఁ డనంబడుచున్నాడు. సప్తాంగముల యొక్క వివరమును తెలిపెడి శ్రుతి యుదాహరింపఁబడుచున్నది:—

శ్రు. తస్య హ వా ఏతస్యాత్మనో వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాశ్చక్షుర్విశ్వరూపః ప్రాణః పృథగ్వర్త్మాఽఽత్మా సందేహో బహులో బస్తిరేవరయిః పృథివ్యేవ పాదౌ ఉరవీవవేదిర్లోమాని బర్హిర్హృదయం గార్హపత్యో మనోఽన్వాహార్యపచన మాస్యమాహవనీయః. (ఛాందోగ్య. ౫. ౧౮. ౨)

అని అగ్నిహోత్ర కల్పమున చెప్పఁబడినది.

(అర్థ. ఆ ఈ వైశ్వానరాత్మ కుఁడగు పురుషునకు

౧. తేజస్సుగల ద్యులోకము శిరస్సు;
౨. నానావిధ శ్వేతపీతాదికిరణాత్మకుఁడగు సూర్యుఁడు నేత్రములు;
౩. నానావిధసంచరణములు గల వాయువు ప్రాణము;
౪. విస్తీర్ణగుణముగల ఆకాశము దేహమధ్యభాగము;
౫. అన్నము అనఁగా తద్ధేతుభూత మగు జలము బస్తి అనఁగా మూత్రస్థానము;
౬. సకలమునకు ఆధారభూత మగు పృథివి పాదములు;
౭. ఆహవనీయాగ్ని ముఖము.

(అని అర్థము.)

అట్లే పఁదొమ్మిదిముఖములు గలవాఁడు ఏకోనవింశతిముఖుఁడనంబడును.

జ్ఞానేంద్రియములు	౫
కర్మేంద్రియములు	౫
ప్రాణాదివాయువులు	౫
మనోబుద్ధ్యహంకార చిత్తములు.	౪
అంతు	౧౯

ఈ పఁదొమ్మిది ముఖములవంటివి. ముఖము లనఁగా ఉపలబ్ధిద్వారము లని యర్థము. ఆ (ఈ సంప్తాంగములు, ఏకోనవింశతిముఖములు గల) వైశ్వానరుఁడు బుద్ధీంద్రియాది ౧౯ ద్వారములచేత శబ్దాదికములకు స్థూలవిషయముల నసుభవించు చున్నాఁడు. కావున స్థూలభుక్కు (అనంబడును). జనుల నందఱను అనేకవిధములుగా (ఆయాసుఖదుఃఖాదికమును) పొందింపఁజేయుటవలన వైశ్వానరుఁడు (అనంబడును); (లేక) విశ్వుఁడగు నరుఁడు వైశ్వానరుఁడు (అనంబడును); సమష్టిరూప సకలపిండాత్మ కంటె (విరాట్టుకంటె) ఇతరుఁడు కాఁడు కావున అతఁడు ప్రథమపాదము. ఉత్తర పాదమునొయొక్కప్రాప్తి ఈ (వైశ్వానరరూప) ప్రథమపాదమునపొందినగాని కలుగదు. కావున ఈవైశ్వానరుఁడు ప్రథమపాదము.

(పూర్వపక్షము)

"అయ మాత్మా బ్రహ్మ" యని ఉపనిషత్తునందు ప్రత్యగాత్మకు నాల్గుపాదములని చెప్పియుండఁగా ఇచ్చట 'ద్యులోకము మూర్ధ' అను వాక్యము మొదలుగాఁ గల సప్తాంగములనుచెప్పిన ఛాందోగ్యశ్రుతి పొసగదు.

(సమాధానము)

ఇందేమియు దోషములేదు. ఆధిదైవికముతోఁ గూడిన సకలాధ్యాత్మిక ప్రపంచమునకు ఈ ఆత్మతోడ చతుష్పాత్త్వ మని చెప్పుటయే శ్రుత్యభిప్రాయము.

ఈవిధముగా సర్వప్రపంచము (తురీయుఁడగు సచ్చిదానందపరబ్రహ్మమునందు) లయింపఁగా అద్వైతము సిద్ధించును.

సర్వభూతస్థుఁడగు ఆత్మ ఒకఁడే చూడఁబడును.

(ఇట్లగునెడల) "సర్వభూతాని చాత్మని" అను (స్మృత్యర్థము) "యస్తు సర్వాణి భూతాని" అను శ్రుత్యర్థము గ్రహింపఁబడిన ట్లగును. లేనియెడల 'స్వదేహాపరిచ్ఛిన్నుఁడగు ఆత్మనే సాంఖ్యాదిమతములవారివలె ఉపనిషత్తులుకూడ చెప్పినట్లు సిద్ధించును. అ ట్లయినయెడల ఉపనిషత్తులు 'అద్వైత' మని విశేషించి చెప్పినవిషయమే లేకపోవును. సాంఖ్యాదిదర్శనములకంటె ఉపనిషత్తులం దేమియు విశేషించి చెప్పినవిషయమే యుండఁ జాలదు.

ఉపనిషత్తుల కన్నింటికి సర్వాత్మైక్య ప్రతిపాదకత్వము ఇష్టము గావున ఆధ్యాత్మికుఁడగు పిండాత్మకు, ద్యులోకాది సప్తాంగములుగల ఆధిదైవిక విరాడాత్మతోడ ఏకత్వము నంగీకరించి ఈవైశ్వానరుని సప్తాంగుఁడనుట యుక్తమే యగుచున్నది.

వ్యస్తోపాసనమును నిందించి సమస్తోపాసనమును బోధించునట్టి 'మూర్ధా తేవ్యపతిష్యత్' మున్నగు మంత్రలింగములవల్ల నుండియు (ఈయర్థమే సిద్ధించుచున్నది.)

(మూలగ్రంథమగు ఉపనిషత్తునందు వైశ్వానరునకు) విరాట్టుతోడ ఏకత్వమును చెప్పుట ఉపలక్షణార్థము గావున (తైజసునకు) హిరణ్యగర్భునితోడను, అవ్యాకృతునకు ప్రాజ్ఞునితోడనుఁ (ఏకత్వము నంగీకరింపవలయును.)

మధుబ్రాహ్మణమునం దిటుల చెప్పఁబడియున్నది:—

శ్రు. యశ్చాయ మస్యాం పృథివ్యాం [illegible]జోమయో ఽమృతమయఃపురుషో యశ్చాయ మధ్యాత్మం. బృహ. ౪ అధ్యా.

విశేషము లేకపోవుట ప్రాజ్ఞునకున [illegible]కృతునకును ఏకత్వము సిద్ధమే.

ఈవిధముగా అయినయెడల (అనఁగా అధ్యా[illegible]ములకు ఏకత్వము సిద్ధమగునెడల) ద్వైత మంతయుం నశింపఁగా అద్వైతము సిద్ధి

వివరణము:——పరమాత్మ అవయవహీనుఁడు గదా, కావున పాదద్వయము నైతము అతనికి ఉండఁజాలదుగదా? ఇట్లుండ పాదచతుష్టయముగలవాఁడనుట యుక్తమెట్లగును? అను సంశయమునకు ఉపాయోపేయభూతముగ ఈపాదచతుష్టయము కల్పిత మనియుఁ, పరమార్థముకా దనియుం సమాధానము చెప్పఁబడినది.

ఏకోనవింశతిముఖుఁడు విశ్వుఁ డని చెప్పఁబడియున్నది. ముఖ మనఁగా విషయ గ్రహణమునకు సాధనభూత మయిన దని భావము.

౭ జ్ఞానేంద్రియము లయిదును, మనస్సు, బుద్ధియు విషయగ్రహణమునకు సాధన భూతము లనుట సుప్రసిద్ధము.

౫ కర్మేంద్రియలును పలుకుట మున్నగుకర్మలకు సాధనభూతములు.

౫ ప్రాణాది వాయువులు పలుకుట మున్నగు కర్మేంద్రియ కర్మలకును, విషయ ములగ్రహించు జ్ఞానేంద్రియ మనోబుద్ధులకును ఈరెంటికిని పారంపర్య ముగా కరణభూతములగుచున్నవి. ఈప్రాణపంచకము ఉన్నప్పుడు అవి ఆయా విషయముల నాచరించును. లేనియెడల ఆచరింపవుగదా? మనోబుద్ధులకు సాధా రణముగా కరణత్వమును ఇదివఱకే చెప్పియున్నారము.

౧ అహంకారము సైతము ప్రాణాదిపంచకమువలె కరణము.

౧ చిత్తము చైతన్యాభాసమును కలుగఁజేయుచున్నదికావున కరణము.

౧౯ కావున ఈ ౧౯ ముఖము లనంబడును.

వైశ్వానరశబ్దనిర్వచనము

విశ్వే చ తే నరాశ్చ విశ్వానరాః. విశ్వాన్ నరాన్ భోక్తృత్వేన వ్యవ స్థితాన్ ప్రతి అనేకధా ధర్మాధర్మకర్మానుసారేణ సుఖదుఃఖాది ప్రాపణాదయం కర్మఫల దాతా వైశ్వానరశబ్దితో భవతీతి.

అర్థ. సుఖదుఃఖాదిము నను ..టకుఁగాను భోక్తలుగావచ్చిన సకలజీవులను పలువిధములగు ధర్మకర్మల ననుసరిం ..ఃఖాదికమును పొందించుటచేత ఈకర్మఫల దాత యగు వాఁడు వైశ్వానరుఁ ..ను.

రెండవవ్యుత్పత్తి:——విశ్వే ..శ్చ విశ్వానరాః, స ఏవ, వైశ్వానరాః, సర్వ

పిండాత్మా. నరసమూహమంతయు విశ్వానర మనంబడును, విశ్వానరుఁడే వైశ్వానరుఁడు; సర్వపిండాత్మా సమష్టిరూపుఁ డగు విరాట్టు.

విశ్వుఁడు తైజసునియొక్క కార్యమేయైనను తైజసుని ఎఱుంగుటకు విశ్వుఁడే మనకు ద్వారభూతుఁడుకావున ఇతనిని ప్రథమపాదముగా చెప్పి రని గ్రహింపవలయును. అధ్యాత్మాధిదైవములకు అభేద మనఁగా:—

౧. స్థూలప్రపంచాభిమాని యగు విశ్వునకును, పంచీకృత పంచమహాభూత తత్కార్యాభిమానియగు విరాట్టునకును ఈ ఇరువురకు అభేదము (ప్రథమపాదము.)

౨. సూక్ష్మప్రపంచాభిమాని యగు తైజసునకును అపంచీకృత పంచమహాభూత తత్కార్యాభిమానియగు హిరణ్యగర్భునకును ఈఇరువురకు అభేదము(ద్వితీయపాదము.)

3. కార్యరూపము లేక కారణరూప విశిష్టుఁడగు ప్రాజ్ఞునకును, అవ్యాకృతున కును ఈయిరుపురకు అభేదము (తృతీయపాదను.)

౪. కార్యకారణ రూపమును వదలి సర్వకల్పనాధిష్ఠానుఁ డయి సత్యజ్ఞానానంద స్వరూపుఁ డయి యున్నవాఁడు (చతుర్థపాదము.)

అధ్యాత్మాధి దైవాభేదమ మటకయి మధుబ్రాహ్మణశ్రుతి యుపన్యసింపఁ బడినది.

"మూర్ధా తే వ్యపతిష్యత్" ఇత్యుపనిషద్వాక్యము బృహదారణ్యకోపనిషత్తునఁదున్నా ఛాందోగ్యోపనిషత్తైతే పలుతావుల గలదు. అయివను ఇచట భాష్యకారులవారు ప్రమాణముగ కొనిన శ్రుతివాక్యము ప్రకరణము ననుసరించి ఛాందోగ్యోపనిషత్తునందు ౫-వ ప్రపా[illegible] ౧౧-మొదలు ౧౫ ఖండములవఱకు ఉపదేశించిన వైశ్వానర విద్యోపాసన ప్రకరణమునకు సంబంధించినదని ఎఱుంగవలయును. ఆవైశ్వానర విద్యోపాసనముయొక్క ఉపోద్ఘాతశ్రుతివాక్యములలో కొన్నింటి నిట ఉదాహరించుచున్నాఁడను:—

ఉపనిషన్మంత్రము:—ప్రాచీనశాల ఔపమన్యవ సత్యయజ్ఞ పౌలుషి రింద్ర ద్యుమ్న భాల్లవేయో జనశ్శార్కరాక్ష్యో బుడిల ఆశ్వతరాశ్విస్తేహ్యైతే మహాశాలా మహాశ్రోత్రియా స్సమేత్య మిమాగ్ంసాంచక్రు కోన ఆత్మా? కిం బ్రహ్మేతి!

తేహ సంపాదయాంచక్ర రుద్దాలకో వై భగవంతోఽయ మారుణి స్సంప్రతీమ మాత్మానం వైశ్వానర మధ్యేతి తగ్ంహాంతాభ్యాగచ్ఛామేతి తగ్ంహాభ్యాజగ్ముఃం.

సహసంపాదయాంచకార ప్రష్యంతి మామిమే మహాశాలామహాశ్రోత్రియా స్తేభ్యో న సర్వమివ ప్రతిపత్స్యే హన్తాహ మన్య మధ్యనుశాసానీతి.

తాగ్ హోవాచాశ్వపతి ర్వై భగవంతోఽయం కైకయ స్సంప్రతీయ మాత్మా నంవైశ్వానరమధ్యేతి తగ్ంహాంతాభ్యాగచ్ఛామేతితగ్ంహాభ్యాజగ్ముఃం.

తేభ్యోహ ప్రాత్తేభ్యఃం పృథగర్హాణి కారయాంచకార సహప్రాతస్సంజిహాన ఉవాచ న మే స్తేనో జనపదే నకదర్యో నమద్యపో నానాహితాగ్నిర్నావిద్వాన్నైవ రీస్వైరిణీకుతో యఙ్ఞ్యమాణోవై భగవంతోఽహమస్మి యావదేకైకస్మై ఋత్విజే ధనం దాస్యామి తావ దృగవదోభ్య దాస్యామి వసస్తు భగవంత ఇతి.

తేహోచు ర్యేనహైవార్థేన పురుషశ్చరేత్తగ్ం హైవవదేదాత్మానమేవేమం వైశ్వానరం సంప్రత్యధ్యేషి తమేవ నో బ్రూహీతి. ౬

తాగ్ హోవాచ ప్రాత ర్వః ప్రతివక్తాఽస్మీతి తేహ సమిత్పాణయఃం పూర్వా హ్ణే ప్రతిచక్రమిరే తాగ్ హానుపనీయైవేతదువాచ. ౭

(తా. ఉపమన్యునిపుత్రుఁడగు ప్రాచీనశాలుఁడును, ఆ పులుషుని పుత్రుఁడగు సత్య యజ్ఞుఁడును, ఇ. భల్లని మనుమఁడును భాల్లవిపుత్రుఁడును అగు ఇంద్రద్యుమ్నుఁడును, ఈ. శర్కరాక్షునిపుత్రుఁడగుజనుఁడును, ఉ. అశ్వతరాశ్వునిపుత్రుఁడగు బుడిలుఁడును, అను ఉ ఋ మహర్షులు వేదశాస్త్రాధ్యయన మొనర్చినవారును, సదాచారవంతులును అయియుండిరి. ఈయైదుగురుమహర్షు లొక్కచోటచేరి ఆత్మయన నేమి? బ్రహ్మ మన నేమి? యని మీమాంసచేయ మొదలిడిరి. ఈయైదుగురు చేరి విమర్శ ప్రారంభించినను నిశ్చయముగ ఆత్మ యన నేమో బ్రహ్మమన నేమో దృఢముగా నిర్ణయించుకొనఁజాలకపోయిరి. వీరందఱు బ్రహ్మజిజ్ఞాసార్థము దృఢాభినివేశము కలవారు కావున తత్కాలమునందు అరుణునిపుత్రుఁడగు ఉద్దాలకుఁడు వైశ్వానరవిద్యను చక్కఁగా నెఱిఁగినవాఁడను ప్రసిద్ధిని తా మెఱిఁగియుండుటచేత వానిదగ్గఱఁ బోయి యీవిషయమును తెలిసికొనవలయునని తలంపుగలవారలయి సమిత్పాణులయి ఉద్దాలకమహర్షి వీరినిచూచిన

తోడనే ఈశ్రోత్రియోత్తములగు బ్రహ్మర్షులు నన్ను వైశ్వానరవిద్యనుగూర్చి యడుగు టకు వచ్చియున్నా రని తెలిసికొన్నవాఁడయి తనకు చక్కఁగా వైశ్వానరవిద్య తెలియదు కావున నీవిద్యను చక్కఁగా తెలిసినవారికడకు వీరినిపంపుట యుక్త మని తలంచి "ఓశ్రోత్రియోత్తములారా! ఈకాలమునం దీవైశ్వానర విద్యను కేకయ దేశాధిపతియగు అశ్వపతిరాజు చక్కఁగా నెఱుంగును; మన మందఱుము అతనికడకుపోదము రండని వారిని పిలుచుకొని అశ్వపతిదగ్గఱకుఁ బోయెను. ఆయశ్వపతి వీరందఱకు ప్రత్యేకముగ అర్ఘ్య పాద్యాదిసత్కారముల నొనర్చి సముచితముగ ధనమునొసంగెను. కాని ఆమహర్షు లాధనమును నిరాకరించిరి. తనరాజ్యమునందు దుర్మార్గులగుజనులున్నారు. కావున అట్టి దుష్టులనుండి పన్నులరూపముగ వసూలుకాబడినధనముగా తలంచి వీరు తనధనమును గైకొనుటలేదని కేకయరాజు తలంచినవాఁడయి ఆమహర్షులతో తనదేశమునందు దొంగ గాని, లోభిగాని, మద్యపుఁడుగాని, అనాహితాగ్నిగాని, అవిద్వాంసుఁడుగాని, పరదార గమనముచేయువాఁడుగాని, వ్యభిచారిణి యగు స్త్రీగానిలేరనియు, కనుక యీధనమును మీరుగ్రహింపవచ్చుననియు, ఇదియునుగాక కొద్దిరోజులలో నేను ఒకయాగము చేయఁ బోవుచున్నాను. అంత వఱకు మీరిచ్చటనుండి యాగమును చూచిపోవలయును. మీరు ఋత్విక్కులు కాకపోయినను ఋత్విక్కుల కిచ్చినంతధనమును మీకుకూడ ప్రత్యేక ప్రత్యేకముగ నిచ్చెదననియు కేకయరాజు వారితో విన్నవించెను. అందులకా మహ ర్షులు కేకయరాజుతో "ఎవరు ఏదికావలయునని కోరెదరో దానిని వారి కొసంగుట యుక్తము. కనుక మేము ధనార్థులమయి నీసమీపమునకు రాలేదు. నీవిప్పుడు వైశ్వానర విద్యను చక్కఁగానెఱింగియున్నాఁడవుకాన తద్విద్యార్థులమయి మేము నీకడకువచ్చితిమి. మాకావిద్య నుపదేశింపుము."అనిపలికిరి. అట్లయినయెడల రేపుప్రాతఃకాలమునందు మీకా విద్యనుగూర్చి చెప్పెదను. అని కేకయిరాజు పలికెను. ఆమహర్షులు మరునాఁడుదయమున తాముమహాశ్రోత్రియులగు బ్రాహ్మణులమనియు, కేకయరాజు తమజాతికంటె తక్కువజాతి యగు క్షత్రియజాతికి చేరినవాఁడనియు, అభిమానము లేనివారలయి సమిత్పాణులయి రాజుదగ్గఱకువచ్చిరి. ఆశ్వపతి తనకడకువచ్చిన మహర్షులకు ఉపనయనములేకయే యీవి ధముగా పలికెను. (ఉపనయన మన్నగా శిష్యుఁడు గురుసమీపమునకుఁబోయి గురువు యొక్క పాదములకు సాష్టాంగదండవత్ప్రణామ మొనర్చుట.)

ఉ. ఔపమన్యవ కం త్వ మాత్మాన ముపాస్స ఇతి? దివమేవ భగవోరాజ న్నితి హోవాచైషవై సుతేజా ఆత్మా వైశ్వానరో యం త్వ మాత్మాన ముపాస్సే తస్మాత్తవ సుతం ప్రస్తుత మాసుతం కులే దృశ్యతే. ౧

అత్యన్నం పశ్యసి ప్రియమత్త్యన్నం పశ్యతి ప్రియం భవత్యస్య బ్రహ్మవర్చసం కులే య ఏతమేవ మాత్మానాం వైశ్వానర ముపాస్తే మూర్ధాత్వేష ఆత్మన ఇతి హోవాచ మూర్ధా తే వ్యపతిష్య ద్యన్మాంనాగమిష్య ఇతి.

ఛాందోగ్యోపనిషత్ ౫ ప్రపాఠకము ౧౧ ఖండము.

అశ్వపతిప్రశ్న:—ఓ ఔపమన్యవమహర్షీ నీవు ఎవరిని ఆత్మనుగా ఉపాసించుచున్నావు?

ఔపమన్యునిఉత్తరము :—ఓరాజా నేను ద్యులోకమును వైశ్వానరాత్మనుగా ఉపాసించుచున్నాఁడను.

అశ్వపతిరాజు;—ఈద్యులోకము తేజోవంతమగుటచేత వైశ్వానరునిగా నీవుపాసించుచున్నావు. కనుకనీవంశమునందు యజ్ఞాదిసత్క్రియ లవిచ్ఛిన్నముగ జరుగుచున్నవి. ఆరోగ్యవంతుఁడ వయి ఇహలోకసుఖనులను పుత్రపౌత్రాదులనుకూడ బొందియున్నాఁడవు. ఇట్టి యుపాసనమువలన ఇతరులుకూడ ఇట్టి ఫలము నవశ్యము పొందఁగలరు. ఈయుపాసనము చేయువారివంశము బ్రహ్మవర్చస్సమన్విత మయి యుండును. కాని నీవు పాసించు ద్యులోకము వైశ్వానరాత్మయొక్క "మూర్ధము" గాని సంపూర్ణుఁడగు వైశ్వానరుఁడుమాత్రముకాఁడు. ఇటుల విపరీతముగా వైశ్వానరుని భావించి యుపాసించుచున్నందులకు చివరకు నీమూర్ధము పడిపోయియుండును. నీవు వైశ్వానరుని స్వరూపము నెఱుంగుటకయి నాసమీపమునకు వచ్చితివికనుక నీకట్టిదురవస్థ తప్పిపోయినది. నాదగ్గఱకు వచ్చుట మంచి దాయెను.)

ఇదేవిధముగా

ఉ. అథ హోవాచ సత్యయజ్ఞం పౌలుషిం ప్రాచీనయోగ్య కం త్వమాత్మాన ముపాస్స ఇత్యాదిత్యమేవ భగవోరాజన్నితిహోవాచ.....ఏతమేవ మాత్మానం వైశ్వానర ముపాస్తే చక్షుష్వేతదాత్మన ఇతిహోవాచాగ్నోఽభవిష్య ద్యన్మాం నాగమిష్య ఇతి.

ఆథహోవాచేంద్రద్యుమ్నం భాల్లవేయం వైయాఘ్రపద్య కం త్వమాత్మాన ముపాస్స ఇతివాయుమేవ భగవోరాజన్నితిహోవాచ.....వీతమేవ మాత్మానం వైశ్వానర ముపాస్తే ప్రాణస్త్వేషఆత్మన ఇతిహోవాచ ప్రాణస్తఉదక్రమివ్య ద్యాస్మాం నాగమిష్యఇతి.

ఇటులనే తక్కినఅయిదుగురిని ప్రశ్నింపఁగా వారు తాముపాసించురీతిని రాజుతో చెప్పిరి. కేకయరాజు వారి యుపాసనావిధమును తెలిసికొని మీరు చేయునది వైశ్వానరుని అవయవభూతములగు ద్యులోక, ఆదిత్య, వాయు, ఆకాశ, జల, భూతముల యుపాసనముగాని సమస్త వైశ్వానరరూపమును మీరుపాసించుటలేదు. దీనివలన మీకు ప్రథమమున కొంతమేలు కలిగినను చివరకు మీకు కీడే కలిగితీరును. నాదగ్గఱకువచ్చి చక్కఁగా వైశ్వానరస్వరూపము నెఱింగితిరికావున మీకట్టికీడు తొలఁగిపోయినది. అని కేకయరాజగు అశ్వపతి మహర్షులతో చెప్పెను.

ఈయాఖ్యాయికార్థమును ఛాందోగ్య. ఖ. ౧౧-౨౪ నందు గాంచునది.

౪-వ మంత్రము

మూ. ఉ. స్వప్నస్థానోఽంతఃప్రజ్ఞ స్సప్తాంగ ఏకోనవింశతిముఖః
ప్రవివిక్తభుక్తైజసో ద్వితీయః పాదః. ౪

పద. స్వప్నస్థానః అంతఃప్రజ్ఞః సప్తాంగః ఏకోనవింశతిముఖః ప్రవివిక్తభుక్ తైజసః ద్వితీయః పాదః.

టీ. స్వప్నస్థానః = స్వప్నమే స్థానముగాఁ గలవాఁడును, అంతఃప్రజ్ఞః = అంతఃప్రజ్ఞగలవాఁడును, సప్తాంగః = సప్తాంగములు గలవాఁడును, ఏకోనవింశతి ముఖః = పందొమ్మిది ముఖములుగలవాఁడును, ప్రవివిక్తభుక్ = వాసనామాత్ర సూక్ష్మప్రజ్ఞయే భోగముగాఁగలవాఁడును, (అగు), తైజసః = తైజసుఁడు, ద్వితీయః పాదః = ద్వితీయపాదము.

తా. ఈతైజసుఁడు స్వప్నమే స్థానముగాఁగలవాఁడు కావున స్వప్నస్థానుఁడనం బడును. (ఇంద్రియాది) అనేకసాధనములుగల జగత్ప్రజ్ఞ (అవిద్యావశమువలన) బహిర్వి

షయములుగలదానివలె గనంబడుచు మనస్సనందనమాత్ర మయి అట్టిసంస్కారమును మనస్సునందు ధరించుచునది. అట్టిమనస్సు అటుల సంస్కృతమై చిత్రితమయినవస్త్రము వలె బాహ్యసాధనములయొక్క అపేక్షలేకయే అవిద్యాకామకర్మముల చేత ప్రేరితమయి జాగ్రత్తువలెనే ప్రకాశించును. ఇందులకు శ్రుతిప్రమాణము:—అస్యలోకస్యసర్వా వతోమాత్రా మపాదాయ. బృహ. ౪. 3. ౯.)

అట్లే ప్రశ్నోపనిషత్తునందు 'పరేదేవేమనస్యేకీభవతి' అనియుపక్రమించి "అత్రైష దేవ స్స్వప్నే మహిమానమనుభవతి" (ప్రశ్న. ౪. ౪. ౫.) అనియు చెప్పఁబడినది.

ఇంద్రియములకంటె మనస్సు అంతస్థానము గలది. ఆమనోవాసనరూపమయిన ప్రజ్ఞగలవాఁడు అంతఃప్రజ్ఞుఁడు. విషయశూన్యమయినట్టియు కేవలప్రకాశస్వరూప మయినట్టియు ప్రజ్ఞయందు ఆశ్రయుఁడయియుండువాఁడు కావున తైజసుఁడనంబడును.

విశ్వుఁడు స్థవిషయుఁడు కావున అతనికి స్థూలప్రజ్ఞయే భోజ్యము. తైజసునకు వాసనామాత్రప్రజ్ఞయే భోజ్యము. కావున సూక్ష్మభోగము. తక్కినది (అనఁగా, సప్తాం గత్వము, ఏకోనవింశతిముఖత్వము) సమానమే. ద్వితీయపాదము తైజసుఁడు.

వివరణము:—జాగ్రత్ప్రజ్ఞకు అనేకవిధసాధనములుగలవు. అనఁగా విషయములను గ్రహించుటకు కరచరణాద్యనేకేంద్రియములుగలవు. ఇది సాధనసంపత్తి. సాధనములు మాత్రమే గాక అవిద్యావివర్తములగు శబ్దాద్యనేక బాహ్యవిషయములును గలవు.

ఇఁక జాగ్రద్దశకును స్వప్నదశకును భేదము తెలుపఁబడుచున్నది:—స్వప్నము నందు అనేకవిధకరచరణాదిసాధనములుగాని శబ్దాదిబాహ్యవిషయములుగాని అచటలేవు. చిత్రింపఁబడినపటము ఆచిత్రితపదార్థమువలెనే ఎటులు గనంబడునో అట్లే జాగ్రద్వాస నావాసిత మగుమనస్సు బాహ్యసాధనముల సహాయములేకయే జాగ్రత్తువలె ప్రకాశించు చుండును.

వాసనాసంస్కృతమగుమనస్సు ఇటుల అనేకవిధభేదజాతముతో గనంబడుటకు హేతువు అవిద్యాకామకర్మములే.

ఉదాహృతశ్రుతులకు అర్థము.

౧. అస్య = ఈ, సర్వావతః = సర్వసాధనసంపత్తిగల, లోకస్య = జాగరిత లోకముయొక్క, మాత్రాం = వాసనను, అపాదాయ గ్రహించి, స్వపితి = వాసనా ప్రధానమగు స్వప్నము ననుభవించుచున్నాఁడు. (అని యీబృహదారణ్యకశ్రుత్యర్థము.)

ఎ. (ఈ ఇంద్రియజాతమంతయు) పరే=శ్రేష్ఠమయినట్టియు, దేవే = ప్రకాశ స్వరూపమయినట్టియు, మనసి = మనస్సునందు, ఏకీభవతి = ఐక్యమగుచున్నది.

(శ్రోత్రాదీంద్రియములు ఉపరతములయి ప్రాణాదివాయువులు దేహసంరక్షణము నందు జాగరూకములయియుండగా సుషుప్తివచ్చుటకంటెముందు అనఁగా ఈజాగ్రత్సుషుప్తులయొక్క మధ్యావస్థయందు) ఏషదేవః = మన ఉపాధివిశిష్టుఁడగు జీవుఁడు, స్వప్నే= స్వప్నమునందు, మహిమానం = విషయవిషయిభావగమనరూప మగు విభూతిని, అనుభవతి = అనుభవించుచున్నాఁడు.

ఇఁకమీఁదట ఆయాశ్రుతులకు టీకను వివరణమునందు తఱుచుగ వ్రాయక క్లిష్టార్థముగనున్నయెడల తాత్పర్యమున అర్థమును వ్రాసెదము. లేనియెడల మూలమును మాత్రమే ఉదాహరించెదము.

౫-వ మంత్రము

మం. యత్ర సుప్తో న కంచన కామం కామయతే న కంచన స్వప్నం పశ్యతితత్సుషుప్తం,సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞానఘన ఏవానందమయో హ్యానందభుక్చేతోముఖః ప్రాజ్ఞస్తృతీయః పాదః.

పద. యత్ర సుప్తః న కం చన కామం కామయతే న కం చన స్వప్నం పశ్యతి తత్ సుషుప్తం; సుషుప్తస్థానః ఏకీభూతః ప్రజ్ఞానఘనః ఏవ ఆనందమయః హి ఆనంద భుక్ చేతోముఖః ప్రాజ్ఞః తృతీయః పాదః.

టీ. యత్ర = ఏస్థానమునందు, సుప్తః = సుషుప్తిని పొందినవాఁడయి, కంచన= ఒకానొక, కామం=కోరికను (గాని) న కామయతే=కోరఁడో, కంచన = ఒకానొక, స్వప్నం = స్వప్నమునుగాని, నపశ్యతి = చూడఁడో, తత్ =అది, సుషుప్తం=సుషుప్తము, సుషుప్తస్థానః = సుషుప్తియే స్థానముగాఁ గలవాఁడును, ఏకీభూతః = ఏకరూపముగల వాఁడును, ప్రజ్ఞానఘనః=ఘనీభవించిన ప్రజ్ఞానముగలవాఁడును, ఆనందమయః ఏవ = ఆనందమయుఁడే, ఆనందభుక్ హి = ఆనందము ననుభవించువాఁడును, చేతోముఖః = చేతోముఖుఁడు నగు, ప్రాజ్ఞః = ప్రాజ్ఞుఁడు, తృతీయఃపాదః=మూఁడవపాదము.

తా. బాహ్యవిషయగ్రహణరూపదర్శనవృత్తిగల జాగ్రదవస్థయందును, వాసనామూలకగ్రహణరూప అదర్శనవృత్తిగల స్వప్నమునందును వరమార్థవస్త్వగ్రహ

ణము తుల్యమే, నిద్రయందును పరమార్థవస్త్వగ్రహణము సమానమే. (జాగ్ర త్స్వప్నములకంటె విలక్షణ మగు) సుషుప్తిగ్రహణార్థము 'యత్ర సుప్తః' మున్నగు విశేషణములు చెప్పఁబడినవి. లేక జాగ్రత్స్వప్నసుషుప్తిస్థానములు మూఁడింటియందును పరమార్థవస్త్వగ్రహణము తుల్యమే కావున జాగ్రత్స్వప్నములకంటె సుషుప్తిని విభజించు చున్నాఁడు:—ఏకాలమునందుఁగాని స్థానమునందుగాని నిద్రించినవాఁడయి ఒక్కస్వప్న మునుగాని గాంచఁడో, ఒక్కకోరికనుగాని కోరఁడో (అదిసుషుప్తి) అసుషుప్తియందు స్వప్న జాగ్రద్దశలయందువలె అన్యథాగ్రహణరూపమగు స్వప్నదర్శనముగాని కామముగాని ఒక్కటియుఁ ఉండుటలేదు. అట్టి సుషుప్తియే స్థానముగాఁగలవాఁడు సుషుప్తిస్థానుఁడు. జాగ్రత్స్వప్నస్థాన ప్రవిభక్తమయిన మనస్సైందితమే స్థూలసూక్ష్మైక్యితజాతము, అదే విధముగ (ఇది సూక్ష్మము ఇది స్థూలము అనెడిభేదములేక) అవ్యాకృతమై గాఢాంధ కారమగ్నమగు ప్రపంచసమన్వితమగు అహస్సు (గాఢాంధకారమని వ్యవహరింపఁబడినట్లే స్వకీయరూపమగు మనోబుద్ధ్యాదిసాధనములను వదలకి కారణరూపమును (అజ్ఞానావస్థను పొందినజీవుఁడు) ఏకీభూతుఁ డనంబడును.

స్వప్న జాగ్రన్మనస్సైందనరూపము లగు ప్రజ్ఞానములు ఘనీభూతము లయినవాని వలె నుండునట్టి యవస్థ. అవివేకరూపమగుటవలన (తదవస్థాభిమానుఁడు) ప్రజ్ఞాన ఘనుఁడే యనంబడును.. ఏవశబ్దము చేత ప్రజ్ఞానఘనత్వముకంటె మఱేమియుఁ లేదని భావము.

(ఆ సుషుప్త్యవస్థయందు) మనస్సునకు విషయవిషయి పరిస్పందన రూపాయాస దుఃఖము లేకపోవుటవలన ఆనందప్రాయుఁ డగుటవలన ఆనందమయుఁ డనంబడు చున్నాఁడుగాని కేవలానందస్వరూపుఁడుమాత్రముకాఁడు.

లోకమునందు ఆయాసములేక యుండువానిని సుఖియనియు, ఆనందభుక్కు అనియు చెప్పెదరు. అనఁగా ఆయాసములేని సుషుప్తిస్థితి ఇతనిచేత (ప్రాజ్ఞునిచేత) అనుభవింపఁబడుచున్నది కావున నితఁడు ఆనందభుక్కు. శ్రుతిప్రమాణము:—ఏషోఽస్య పరమానందః.

స్వప్నజాగ్రత్ప్రతిబోధరూప చైతన్యమే ముఖముగాఁగలవాఁడు కావున చేతో ముఖుఁ డనంబడును. లేక స్వప్నజాగ్రదవస్థలనుగూర్చి వచ్చుటకు బోధలక్షణమగు చైతన్యమే ద్వారముగాఁగలవాఁడు కావున 'చేతోముఖుఁ' డనంబడును.

భూతభవిష్యద్విషయజ్ఞాతృత్వము, సర్వవిషయజ్ఞాతృత్వముగలవాఁడు ప్రాజ్ఞుఁడనంబడును. సుప్తుఁడయినవాఁడు ఇదివఱకు గతించిన జాగ్రత్స్వప్నములందుగల సకల విషయముల నెఱింగియుండుటచేత ప్రాజ్ఞుఁడని చెప్పఁబడును. లేక ప్రజ్ఞప్తియే ఇతనికి అసాధారణమగు రూపము కావున ప్రాజ్ఞుఁడనంబడును. అనఁగా విశ్వతైజసులకంటె విశిష్టమయిన విజ్ఞానముగలవాఁడనుట. ఇట్టి ప్రాజ్ఞుఁడు మూఁడవపాదము.

వివరణము:—సుషుప్త్యవస్థయందు జీవుఁడు కారణోపహితుఁడయియుండును కావున అతనిని ప్రజ్ఞానఘనుఁడనుట అయుక్తము. నిరుపాధికుఁడగు వానినిమాత్రమే ప్రజ్ఞానఘనుఁడని చెప్పుట యుక్తమని తలంచియే ఇచట ప్రజ్ఞానఘనత్వము గౌణమని సూచించునట్టి 'ఇవ శబ్దము' ఘనీభూతములయినవానివలె అనునర్థముగలది ప్రయుక్తము.

ఆనందమయుఁడను శబ్దమునందు 'మయట్' ప్రత్యయము ప్రాచుర్యార్థకము. ఇచట ఆనందమయశబ్దమునకు ప్రాచుర్యార్థమును స్వీకరింపనియెడల ఆనందమయుఁడు ముక్తుఁడు కావున మఱల నిద్రితుఁడగువాఁడు నిద్రనుండిలేచి లోకవ్యవహారమును చేయ కూడదుగదా. ముక్తునకును నిద్రితునకువలెనే పునరుత్థానము కలిగితీరవలయునుగదా. తద్దోషనిరాసార్థము ప్రాచుర్యార్థము గ్రహింపఁబడినది.

ప్రాజ్ఞశబ్దమునకు వ్యుత్పత్తిత్రయము చెప్పఁబడినది:—

౧. సుషుప్తికాలమునం దేమియు తెలియకపోయినను అంతకుముందు జరిగినవానిని జరుగఁబోవువానిని తెలిసికొనెడివాఁడితఁడే కావున ప్రాజ్ఞుఁడనఁబడుచున్నాఁడు.

౨. జాగ్రత్స్వప్నావస్థలందు విశేషవిజ్ఞానము కలిగియుండును. సుషుప్తియందు అట్టి విజ్ఞానములేక కేవల అజ్ఞానావస్థయందుండును కావున 'ప్ర+అజ్ఞ' ప్రాజ్ఞ. ప్రాజ్ఞుఁడనంబడును.

౩. జాగ్రత్స్వప్నములందు బాహ్యవస్తుజ్ఞానము, తద్వాసనాజన్య జ్ఞానము కలిగియుండుట గలదు. సుషుప్తియందు కేవలప్రజ్ఞప్తియే కలవాఁడు కావున తదవస్థాభిమానియగు జీవుఁడు ప్రాజ్ఞుఁడనంబడును.

ఓ-వ మం

మం. ఏష సర్వేశ్వర ఏష సర్వ[illegible]ఽన్తర్యా మ్యేషయోని
స్సర్వస్య ప్రభవాప్యయౌ [illegible]తానామ్.

పద. ఏషః సర్వేశ్వరః ఏషః సర్వజ్ఞః ఏషః అన్తర్యామీ ఏషః యోనిః సర్వస్య ప్రభవాప్యయౌ హి భూతానామ్.

టీ. ఏషః = ఈప్రాజ్ఞుఁడు, సర్వేశ్వరః = సాధిదైవిక మగు భేదజాతమునకు అంతయు ఈశ్వరుఁడు, ఏషః = ఈప్రాజ్ఞుఁడు, సర్వజ్ఞః = సర్వజ్ఞుఁడు, ఏషః = ఈప్రాజ్ఞుఁడు, అంతర్యామీ = (భూతములయొక్క లోపలప్రవేశించి ఆభూతజాతమును) నియమించువాఁడు, ఏషః = ఈప్రాజ్ఞుఁడు, సర్వస్య = సమస్తమునకు, యోనిః = కారణము, (ఏషః = ఈప్రాజ్ఞుఁడు) భూతానాం = సకలప్రాణులకు, ప్రభవాప్యయౌహి = ఉత్పత్తిలయములు (అనఁగా ఉత్పత్తికిని లయమునకును స్థానభూతుఁడని భావము.)

తా. చైతన్యైకప్రధానుఁడయి స్వరూపమునం దున్న ఈప్రాజ్ఞుఁడే సర్వేశ్వరుఁడు. ఇతఁడే ఆధిదైవికముతోఁగూడిన సకలాధ్యాత్మిక ప్రపంచమునకును భేదపూర్ణమయిన ప్రపంచమునకును అధిపతి.

ఇందులకు శ్రుతిప్రమాణము:—ప్రాణబంధనం హి సోమ్య మనః.

ఇతఁడే అంతర్యామి. అంతర్యామి యనఁగా సకలభూతములయొక్క అంతఃకరణమునందును ప్రవేశించి (సకలభూతములను) నియమించువాఁడు. కావున నే స్వప్నజాగరిత స్థానద్వయప్రవిభక్తమై ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతిక భేదవిశిష్టమయిన జగమును సృజించుచున్నాడు. కనుక సర్వయోని యనంబడును. కావున నే సకలప్రాణులకు పుట్టుకయు, ప్రళయము నితఁడే.

వివరణము. 3 వ మంత్ర మగు "జాగరితస్థానః" అను మంత్రమునందు ఆధ్యాత్మికుఁడగు విశ్వునియొక్కయు, ఆధిదైవికుఁడగు విరాట్పురుషునియొక్కయు, ర వ మంత్రమగు "స్వప్నస్థానః" అను మంత్రమునందు ఆధ్యాత్మికుఁడగు తైజసునియొక్కయు హిరణ్యగర్భునియొక్కయు వర్ణనమ[illegible]. 'యత్రసుప్తః' అను ౫ వ మంత్రమునందు, ఆధ్యాత్మికుఁడగు ప్రాజ్ఞునిమాత్ర[illegible]ంచి ౬ వ మంత్రమగు 'ఏషసర్వేశ్వరః' అనెడి ఈమంత్రమునందు ఆధిదైవి[illegible]ప ఆవ్యాకృతుని వర్ణనము చేయఁబడినది.

గౌడపాదీయకారికలు

అత్రైతే శ్లోకాభవంతి:—

అథగౌడపాదీయకారికాః

మా. బహిష్ప్రజ్ఞో విభు ర్విశ్వో హ్యన్తఃప్రజ్ఞస్తు తైజసః,
ఘనప్రజ్ఞ స్తథా ప్రాజ్ఞ ఏక ఏవత్రిధా స్మృతః. ౧

పద. బహిః ప్రజ్ఞః విభుః విశ్వః అంతఃప్రజ్ఞః తు తైజసః, ఘనప్రజ్ఞ తథా ప్రాజ్ఞః ఏకః ఏవ త్రిధా స్మృతః. ౧

టీ. బహిష్ప్రజ్ఞః = బహిఃప్రజ్ఞ గల, విభుః = ఆత్మ, విశ్వః హి = విశ్వుఁడు గదా. అన్తఃప్రజ్ఞః తు = అంతఃప్రజ్ఞ గల ఆత్మమాత్రము, తైజసః = తైజసుఁ డనం జడును. తథా = అట్లే, ఘనప్రజ్ఞః = ఘనప్రజ్ఞగల (ఆత్మ), ప్రాజ్ఞః = ప్రాజ్ఞుఁ డనం బడును. ఏకః ఏవ = ఒక్కఁడే, త్రిధా = (విశ్వ, తైజస, ప్రాజ్ఞభేదములచేత) త్రివిధ ముగా, స్మృతః = చెప్పఁబడుచున్నాఁడు.

తా. బహిఃప్రజ్ఞకలిగి వ్యాపకుఁడయియుండువాఁడు, విశ్వుఁ డనంబడును. అంతఃప్రజ్ఞగలవాఁడు, తైజసుఁ డనంబడును. ఘనీభూతప్రజ్ఞగలవాఁడు ప్రాజ్ఞుఁ డనం బడును. ఆత్మ ఒక్కఁడే అయినను ఇటుల ముగ్గురుగా చెప్పఁబడుచున్నాఁడు. ఆత్మ క్రమముగా జాగ్రదాదిస్థానత్రయమునం దుండుటచేతను, స్వప్నాదిదృష్ట యగునట్టి వాఁడే తా నసి స్మృతి కలిగియుండుట చేతను, ఈస్థానత్రయముకంటె వేఱుగా నుండు వాఁడనియు, ఒక్కఁడే యనియు, పరిశుద్ధుఁ డనియు అసంగుఁ డనియు సిద్ధించుచున్నదని యభిప్రాయము. ఇందులకు శ్రుతి మహామత్స్యాదిదృష్టాంతమును గనంబఱుచుచున్నది:

శ్రుతి:—తద్యథా మహామత్స్య ఉభే కూలే అనుసంచరతి పూర్వం చాపరం చైవమేవాయం పురుష ఏతా వుభా వన్తా వనుసంచరతి స్వప్నాంతంచ బుద్ధాంతంచ.

బృహ. ౪-౩-౧౮.

తద్యథాఒస్మిన్నాకాశే శ్యేనోవా సుపర్ణోవా విపరిపత్య శ్రాంతః సంహత్య పక్షౌ సంలయాయైవ్రియత ఏవమేవాయం పురుష ఏతస్మా అంతాయ ధావతి యత్ర సుప్తో న కంచన కామం కామయతే న కంచన స్వప్నం పశ్యతి.

బృహ. ౪-౩-౧౯.

వివరణము:—విశ్వుఁ డనఁగా స్థూలశరీరాభిమాని యగు జీవుఁడు. వృష్టి దేహాభిమానియగు విశ్వునకు విభుత్వము అధ్యాత్మాధిదైవాభేదత్వమును గ్రహించి చెప్పఁబడినది. అధ్యాత్మాధిదైవాభేదము శ్రుత్యభిప్రాయమని 3-వ మంత్రమును వ్యాఖ్యాన మొనర్చునప్పుడు శ్రుతిని ఉదాహరించి వివరించియే యున్నారము. (చూ. ౨౧, ౨౨, ౨౩ పుటలు.)

ధర్మాధర్మరాగద్వేషాదిమలములు అవస్థాధర్మములుగాని ఆత్మధర్మములు కావు. కనుక ఆత్మపరిశుద్ధుఁ డగుచున్నాఁడు.

మహామత్స్యాది దృష్టాంతశ్రుత్యర్థము:—అతిబలీయ మగు తిమింగిలము నదీ ప్రవాహవేగమును లెక్కచేయక నదియొక్క ఇద్దరియందును అద్దరియందును తన యిష్టానుసారము సంచరించును. ఆతిమింగిలము ఆనదీతటములకంటె భిన్నముగానే తాను ఉండునుగదా? ఆనదీతీరములందుఁ గల గుణదోషము లేవియు ఈమహామత్స్యము నంటఁ జాలవుగదా? దానికి ఏతీరమునందును సంబంధ మేమియులేదు.

అట్లే డేగగాని గరుత్మంతుఁడుగాని ఆకాశమునందు సంచరించునప్పుడు ప్రతిహత మొనర్పఁబడుట లేదు. అదేవిధముగా ఈయాత్మయు క్రమముగాఁ గాని అక్రమముగాఁగాని జాగ్రత్, స్వప్న, సుషుప్తులను స్థానత్రయములందు సంచరించుచున్నను తద్గతదోషాదికము లితని నంటఁజాలవు.

☞ బృహదారణ్యకోపనిషత్తు ౪-వ అధ్యాయము 3-వ బ్రాహ్మణమునందు, ౯-౨౦ వాక్యములవఱకు ఈవిషయము చక్కఁగా వివరింపఁబడియున్నది.

☞ అంతఃప్రజ్ఞ, బహిఃప్రజ్ఞ, ఘనప్రజ్ఞాదిపదవివరణము 3-వ ౪-వ ౫-వ మంత్రములందు వివరింపఁబడినది.

గౌడపాదకారిక ౨.

మూ. దక్షిణాక్షిముఖే విశ్వో మనస్యంతస్తు తైజసః,

ఆకాశేచ హృది ప్రాజ్ఞ స్త్రిధా దేహే వ్యవస్థితః. ౩

పద. దక్షిణాక్షిముఖే విశ్వః మనసి అంతః తు తైజసః,

ఆకాశే చ హృది ప్రాజ్ఞః త్రిధా దేహే వ్యవస్థితః. ౩

టీ. విశ్వః = విశ్వుఁడు, దక్షిణాక్షిముఖే = కుడికంటియొక్కద్వారమునందు, తైజసః తు = తైజసుఁడు, మనసి అంతః = మనస్సుయొక్కలోపలనున్నూ, ప్రాజ్ఞః = ప్రాజ్ఞుఁడు, ఆకాశేచహృది = హృదయాకాశమునందునూన్నా (ఈవిధముగా) త్రిధా = మూడువిధములుగా, దేహే = దేహమునందు, వ్యవస్థితః = ఉన్నాఁడు.

తా. జాగరితావస్థయందే విశ్వాదిత్రయముయొక్క అనుభవమును ప్రదర్శించు నిమిత్త మీకారికచెప్పఁబడినది. కుడికన్ను అనే ద్వారమునందు ప్రధానముగా బాహ్య స్థూలపదార్థములను ద్రష్టయగు విశ్వుఁడనుభవించును. ఇందులకు శ్రుతిప్రమాణము:— ఇంద్రోహవై నామైషయోఽయం దక్షిణేఽక్షన్పురుషః. (బృహ. ర. అ. అ.) దీప్తి గుణవిశిష్టుఁడగు వైశ్వానరుఁడునూన్నా, ఆసిత్యాంతర్గతుఁడగు వైరాజఆత్మయం నేత్రము నందుఁగలద్రష్టయం ఒక్కఁడే.

పూర్వ:—(సమష్టిసూక్ష్మప్రపంచాభిమాని యగు) హిరణ్యగర్భుఁడు వేఱు, (సమష్టిస్థూలప్రపంచాభిమానియయి సూర్యమండలాత్మకుఁడయి) చక్షుర్గోళకద్వయానుగ్రాహకుఁడగు విరాడాత్మవేఱు, వ్యష్టిదేహమునందు కుడికంటియందుండి నేత్రములకు ద్రష్టయయి (ఇంద్రియములకు) ప్రేరకుఁడయి యుండెడి క్షేత్రజ్ఞుఁడు వేఱునూన్నాగదా (ఈవిధముగా వ్యష్టిసమష్టిభేదములచేత భిన్నులగు హిరణ్యగర్భాదులొక్కరేయనుట యుక్తము కాదు.

సమా:—౧ శ్రు. ఏకో దేవ స్సర్వభూతేషు గూఢః.

౨. స్మృ. క్షేత్రజ్ఞం చాపిమాం విద్ధి సర్వక్షేత్రేషు భారత, అవిభక్తంచ భూతేషు విభక్తమివ చ స్థితమ్. భగవద్గీత. ౧౩. ౨.

(అర్థ ౧ శ్రు. ఒకదేవుఁడే సమస్తభూతములందు గూఢముగా నున్నాఁడు. అర్థము సులభము.

౨ స్మృ. విశ్వుఁడు అన్నిఇంద్రియములందునూన్నా అవిశేషముగా నున్నను కుడి

కంటియందు జ్ఞానాధిక్యతయుండుటచేత అచ్చటనే విశ్వుఁడుండునటుల విశేషించిచెప్పఁ బడినది. (విశ్వుఁడు) దక్షిణనేత్రగతుఁడయి రూపమును గాంచి నిమీలితనేత్రుఁడై మన స్సునందు దానినే స్మరించుచు స్వప్నమునందు వాసనాత్మకము లగువానివలె చూచు చున్నాఁడు. జాగ్రదవస్థయందు (వస్తువును గాంచిన పిదప హృదయమునందు తద్వా సనము ఎటుల కలుగుచున్నదో) అట్లే స్వప్నమునం దనియు తెలిసికొనవలయును. కావున మనస్సునందు లోపల ఉండెడి తైజసుఁడున్నా విశ్వుఁడే. స్మరణవ్యాపారము నశించిన పిదప హృదయాకాశమునందు మనోవ్యాపారము లేకపోవుటవలన ప్రాజ్ఞుఁడు ఏకీభూ తుఁడు—అనఁగా ఘనీభూతప్రజ్ఞ గలవాఁడగుచున్నాఁడు.

దర్శనస్మరణములే మనోవ్యాపారము లగుచున్నవి. అవి లేనియెడల మనస్సు హృదయాకాశమునందు ప్రాణాత్మకముగనే ఉండును.

ఇందులకు శ్రుతిప్రమాణము॥—ప్రాణోహ్యేవై తాఁ సంవృక్తే.

ఛాందో. ౪-3-3.

(అర్థ. ఈ శరీరమునందు ఏయది ప్రాణ మని ప్రసిద్ధిగా నున్నదో ఆ ప్రాణము వాగాదీంద్రియములను తనయం దుపసంహరించుకొనును.)

(ఆధిదైవికుఁడగు సూత్రాత్మకుఁడు అనఁగా వాయువు అగ్న్యాదికములను తనయం దుపసంహరించుకొనుచున్నాఁడు.)

కావున అవ్యాకృత ప్రాణాత్మకముగ సుషుప్తియందు ప్రాజ్ఞుఁడుండుట యుక్తమే యగుచున్నది.)

లింగ మనఁగా మనస్సు, హిరణ్యగర్భుఁడు (సమష్టి) మనోనిష్ఠుఁడు. ఇందులకు శ్రుతిప్రమాణము:—మనోమయోఽయం పురుషః, మున్నగునవి. (కావున) తైజసుఁ డునూ హిరణ్యగర్భుఁడునూ ఒక్కటియే.

పూర్వ:—సుషుప్తియందు (నామరూపముల చేత) ప్రాణము వ్యాకృత మయి యుండునుగదా ఇట్టి ప్రాణమును అవ్యాకృత మనుట తగునా?

సమా:—సుషుప్తియందు ప్రాణము అవ్యాకృతమనుట దోషముకాదు. అవ్యాకృత మనఁగా దేశకాలవస్తుపరిచ్ఛేదశూన్య మని యర్థము. (సుషుప్తియందు ద్రష్ట యగు వానికి ఆసుషుప్తియందలి ప్రాణమునకు దేశకాలవస్తుపరిచ్ఛేదము గనంబడుట లేదు

కావున లక్షణము తుల్య మగుటచేత అవ్యాకృత ప్రాణులకు ఏకత్వము అవిరుద్ధ మని భావము.)

(వానియొక్కప్రాణము, నాయొక్కప్రాణము అని) ప్రాణాభిమానము కలిగినపుడు (దేశపరిచ్ఛేదము కలుగుచున్నది. కావున) ప్రాణము వ్యాకృతమే యగుచున్నది. ఐనను సుషుప్త్యవస్థయందు పిండమునందు పరిచ్ఛిన్న మగు విశేషాభిమానము కలుగఁజాలదు కావున అవ్యాకృతమే యగుచున్నది.

మరణకాలమునందు ప్రతివానికి నాప్రాణము అనెడి అభిమాన ముండును. మరణించిన పిదప అట్టి యభిమానముపోవుచున్నది కావున అప్పుడు ప్రాణము అవ్యాకృత మగుచున్నది. అదేవిధముగా సుషుప్త్యభిమానియు అవ్యాకృతుఁడే యగును.

ప్రసవబీజాత్మకత్వమున్నూ ఉభయత్రసమానమే. (అనఁగా అధిదైవికుఁ డగు అవ్యాకృతుఁడు జగత్ప్రసవబీజభూతుఁడు.

పూర్వ:—అవ్యాకృతుని ప్రాణుఁ డని చెప్పుటకు ప్రమాణ మేమి ?

సమా:—శ్రు. ప్రాణబంధనం హి సౌమ్య మనః.

అర్థ. 'ఓసౌమ్యుఁడా మనస్సుప్రాణమే బంధనముగాఁగలది' అని శ్రుతి ప్రమాణము గలదు.

పూర్వ:—నీవు గనంబఱిచిన శ్రుతిప్రమాణమునందు ఆప్రకరణాదియందు "సదేవసౌమ్య" అని యుపక్రమింపఁబడియున్నది కావున అచ్చటగల ప్రాణశబ్దవాచ్య మగు బ్రహ్మము సద్రూపముగదా?

సమా:—అచ్చట సద్బ్రహ్మమునకు బీజాత్మకత్వము అంగీకరింపఁబడియున్నది కావున ఇదొకదోషము గాదు. ప్రకరణము ననుసరించి ప్రాణశబ్దవాచ్యమగు బ్రహ్మమును సద్రూప మనుటయే యుక్తము. అయినను ప్రాణశబ్దమునకు జీవప్రణవబీజాత్మకత్వమును అంగీకరించియే, సద్రూపత్వమున్నూ అచ్చట అంగీకరింపఁబడియున్నది.

నిర్బీజరూప మగు బ్రహ్మమునే చెప్పుట ప్రకరణాభిప్రేత మయినయెడల "నసత్ తన్నాస దుచ్యతే" అని స్మృతియున్నది కావున

౧, శ్రుతి నేతినేతి బృహ. ౪. ౩. ౧౧.

౨. " యతోవాచో నివర్తంతే. కేన. ౧, ౪. ౯.

3. శ్రు. అన్యదేవ తద్విదితా దథో అవిదితాత్. ఇ. 3.

అనియే చెప్పియుండును.

మఱియు నిర్బీజబ్రహ్మమును చెప్పుటయే ప్రకరణాభిప్రాయ మయినయెడల అట్టి బ్రహ్మమునందు సుషుప్తి ప్రళయములందు లీనులయినవారలు మఱల లేచుటయే సంభవింపఁగూడదుగదా (లోకమునందు తద్భిన్నముగ నిద్రితులగువారలు మఱలలేచి తిరుగుచునే యున్నారు.) ఇదేవిధముగా ముక్తులయినవారలునూన్న బీజభావ ముభయత్ర సమానమే కావున మఱల పుట్టవలసివచ్చును.

జ్ఞానదాహ్య మగు బీజమే లేనియెడల జ్ఞాన మనర్థకము కావలసివచ్చును కావున సకలోపనిషత్తులందు సబీజత్వమును అంగీకరించియే సబ్రహ్మమునకు ప్రాణపదము ప్రయుక్తము. (అదియే ఈజగంబునకు) కారణభూతము.

కావుననే

1. శ్రు. అక్షరాత్పరతః పరః. ముండక ఎ. ఇ. ఎ.

ఎ. ,, సబాహ్యాభ్యంతరో హ్యజః, ,, ,,

3. ,, యతో వాచో నివర్తంతే, కేన. ఎ. ర. ఈ.

ర. ,, నేతి నేతి. బృహ ఓ. ఎ. ఇఇ.

మున్నగు శ్రుతులు బీజవత్త్వమును తీసివైచియే నిర్బీజబ్రహ్మమును బోధించుచున్నవి.

(సబీజుఁడగు) అట్టిప్రాజ్ఞునకే దేహాదిసంబంధరహిత మయినట్టియు పారమార్థిక మయినట్టియు అనిర్బీజావస్థ ముందు చెప్పఁబడఁగలదు.

నిద్రితుఁడగువాఁడు మేల్కొనినప్పుడు వానికి ఏమియు తెలియలేదు అనియెడి జ్ఞానము కలుగుచున్నదికావున ఆకాలమునందును దేహమునందున్నాఁడనియే సిద్ధించును. (కావుననే) "త్రిధాదేహే వ్యవస్థితః" అనిచెప్పఁబడినది.

గౌ. కా. 3, ర

మూ. విశ్వోహి స్థూలభుజ్ నిత్యం తైజసః ప్రవివిక్తభుక్,
ఆనందభుక్తథా ప్రాజ్ఞ స్త్రిధా భోగం నిబోధత. 3

స్థూలం తర్పయతే విశ్వం ప్రవివిక్తంతు తైజసం,
ఆనందశ్చ తథా ప్రాజ్ఞం త్రిధా తృప్తిం నిబోధత. ౪౨

పద. విశ్వః హి స్థూలభుక్ నిత్యం తైజసః ప్రవివిక్తభుక్, ఆనందభుక్ తథా ౩
ప్రాజ్ఞః త్రిధా భోగం నిబోధత.

పద. స్థూలం తర్పయతే విశ్వం ప్రవివిక్తం తు తైజసం, ఆనందః చ తథా ౪
ప్రాజ్ఞం త్రిధా తృప్తిం నిబోధత.

టీ. విశ్వః = విశ్వుఁడు, నిత్యం=ఎల్లప్పుడు, స్థూలభుక్ = స్థూలములగు శబ్దాది విషయముల ననుభవించువాఁడు, తైజసః = తైజసుఁడు, ప్రవివిక్తభుక్ = వాసనామయములగు సూక్ష్మభోగముల ననుభవించువాఁడు, తథా = అట్లే, ప్రాజ్ఞః = ప్రాజ్ఞుఁడు, ఆనందభుక్ = ఆనందము ననుభవించువాఁడు (ఇటుల) త్రిధా = త్రివిధముగా, భోగం = భోగమును, నిబోధత = (మీరు) తెలుసుకొనుఁడు. ౩

టీ. స్థూలం = స్థూలమగుశబ్దాదిజాతము, విశ్వం = విశ్వుని, తర్పయతే = తృప్తిని పొందించుచున్నది. ప్రవివిక్తంతు = సూక్ష్మమగు వాసనాసమూహము, తైజసం = తైజసుని, (తృప్తిని పొందించును.) ఆనందః చ = ఆనందము, ప్రాజ్ఞం = ప్రాజ్ఞుని, తథా = అట్లే (తృప్తిని పొందించును. ఇటుల) త్రిధా = త్రివిధముగా, తృప్తిం = తృప్తిని, నిబోధత = గ్రహింపుఁడు. ౪

తా. విశ్వుఁడు స్థూలవిషయముల ననుభవించును. తైజసుఁడు సూక్ష్మవిషయముల ననుభవించును. ప్రాజ్ఞుఁడు ఆనందైకవిషయమును ఆనుభవించును. ఈవిధముగా విశ్వ తైజస ప్రాజ్ఞులు భోగము ననుభవించుచున్నారు. ౩

తా. స్థూలవిషయజాతము విశ్వుని సంతోషపెట్టును. సూక్ష్మవిషయజాతము తైజసుని సంతోషపెట్టును. స్థూలసూక్ష్మశూన్యమగు కేవల ఆనందము, ప్రాజ్ఞుని సంతోషపెట్టును. ఇటుల త్రివిధముగా తృప్తి చెఱుంగవలయును. ౪

వివరణము:—శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యులవా రీకారికాద్వయమునకు ప్రత్యేకముగా భాష్యమొనర్పక "ఉక్తార్థశ్లోకా" ఆని మాత్రము సూచించిరి. "బహిష్ప్రజ్ఞో విభు ర్విశ్వః, దక్షిణాక్షిముఖే విశ్వః, అను ౧. ౨, కారికలయం దీయర్థమే వెనుక ప్రతిపాదింపబడియున్నది.

గౌ. కా. ౫.

మూ. త్రిషు ధామసు యదోభ్యం భోక్తా యశ్చప్రకీర్తితః,
వేదైత దుభయం యస్తు సభుంజానో న లిప్యతే. ౫

పద. త్రిషు ధామసు యత్ భోజ్యం భోక్తా యః చ ప్రకీర్తితః, వేద ఏతత్ ఉభయం యః తు సః భుంజానః న లిప్యతే. ౫

టీ. యత్ = ఏయది, త్రిషు ధామసు = మూఁడయిన జాగ్రత్స్వప్న సుషుప్తి స్థానములందు, భోజ్యం = అనుభవింపఁదగినదో, యః చ = (విశ్వతైజస ప్రాజ్ఞులను నామముగల) ఎవ్వఁడు, భోక్తా = భోక్తయని, ప్రకీర్తితః = చెప్పబడినాఁడో, యః= ఎవ్వఁడు, ఏతదుభయ = ఈభోజ్యభోక్తృద్వయమును, వేద = తెలిసికొనుచున్నాఁడో, సః = వాఁడు, భుంజానః = అనుభవించుచున్నను, న లిప్యతే = దానిచేత అంటఁ బడఁడు.

తా. జాగ్రత్ స్వప్న సుషుప్తు లను స్థానత్రయమునందు ఒకభోజ్యమే స్థూల, ప్రవివిక్త, ఆనందములను పేరులతో త్రివిధముగా అయినది. అట్లేవిశ్వుఁడు తైజసుఁడు, ప్రాజ్ఞుఁడు అనెడి భోక్తయొక్కఁడే. ఆ నేను అనెడిజ్ఞాన ముండుటచేతను, అవస్థా త్రయ మునందున్నా ద్రష్టయగుటచేతను ఒక్కఁడే యనుటయు (అనుభవప్రసిద్ధము.)

ఎవ్వఁడీయంభయమును—(అనఁగా భోజ్యమొకటియే త్రివిధముగా భిన్నమయిన దనియు, భోక్తయొకఁడే త్రివిధముగా భిన్నమయినవాఁడుగా నున్నాఁడని) ఎఱుం గునో వాఁడు (ఆయీభోజ్యజాతమును) అనుభవించుచున్నను దానిచేత లిప్తుఁడు కాఁజాలఁడు.

అగ్ని స్వవిషయమగు కాష్ఠాదికమును దహించుటచేత నశించదు, వృద్ధినిపొందదు. ఎవ్వనికి ఏయదివిషయమో అది దానిచేత నశింపదు, పెఱుగఁజాలదు. అదెవిధముగా భోజ్యమంతయు భోక్తకు భోజ్యమగుటచేత భోగప్రయుక్తమగు దోషము వాని నంట జాలదు.

గౌ. కా. ౬.

మూ. ప్రభవస్సర్వభావానాం సతామితి వినిశ్చయః,

సర్వం జనయతి ప్రాణ శ్చేతోఽంశూన్పురుషః పృథక్. ౬

పద. ప్రభవః సర్వభావానాం సతాం ఇతి వినిశ్చయః, సర్వం జనయతి ప్రాణః చేతోఽంశూక్ పురుషః పృథక్. ౬

టీ. సర్వభావానాం = విశ్వతైజసప్రాజ్ఞభేదములగు, సతాం=సదూపములకే, ప్రభవః = ఉత్పత్తి, ఇతి ఇట్లు, వినిశ్చయః = నిశ్చయము, ప్రాణః=ప్రాణము, సర్వం= సకలమును, జనయతి=సృజించుచున్నది. పురుషః=పురుషుఁడు, చేతోఽంశూక్ =చైత న్యాంశురూపులగు జీవులను; పృథక్ =వేఱువేఱుగా, జనయతి=సృజించుచున్నాఁడు.

తా. అవిద్యాకృత నామరూప మాయాస్వరూపముచేత విశ్వ, తైజస, ప్రాజ్ఞభేద ములుగల సదాత్మకములగు పదార్థములకే పుట్టుక కలుగుచున్నది.ఈవిషయమే మున్ముందు "వంధ్యాపుత్రో న తత్త్వేన మాయయాపా ఽపిజాయతే" అని చెప్పఁబడుచున్నది.

అసత్పదార్థములకే జన్మ యని గ్రహించునెడల అవ్యవహారుఁడగు పరమాత్మను గ్రహించుటకు ద్వారమే లేక పోవుటవలన! బ్రహ్మమే లేకపోవును.

(అనఁగా; కార్యమగు ప్రపంచమే లేనియెడల తత్కారణభూత మగు బ్రహ్మమును గ్రహించుటకు అవకాశమే లేకపోవును. బ్రహ్మము అదృష్టమయినను తత్కార్యరూప మగు జగల్లింగముచేత జగత్కారణ మగు బ్రహ్మను ఉన్నటుల మనము తెలిసికొనుచు న్నారము.)

లోకమునందు అవిద్యాకృత మాయాబీజముచేత పుట్టిన రజ్జు సర్పాదికము రజ్జు రూపముచేత ఉండుట మనకు అనుభవసిద్ధమే గదా?

అధిష్ఠానమగు రజ్జువు లేక సర్పము, ఊషరక్షేత్రము లేక మరుమరీచికలు ఎవ్వ నికిఁ గనంబడుటయేలేదు.

రజ్జువునందుసర్పము (భ్రాంతిచేత) పుట్టుటకంటెముందు ఆసర్పము రజ్జురూపముగా ఉండియే యున్నది. అదేవిధముగా విశ్వతైజసప్రాజ్ఞాది సకలభావములు ఉత్పత్తికంటె ముందు ప్రాణబీజాత్మకముగ నుండియే యున్నవి. ఈవిషయమునే శ్రుతి ఇటులచెప్పు చున్నది:—

౧. శ్రు. బ్రహ్మవేదం
౨. „ ఆత్మవేద మగ్రఆసీత్.

చిదాత్మకుఁడగు పురుషుఁడు తనయొక్క కిరణభూతులును చైతన్యరూపులును, దేవతిర్యగాది దేహభేదములందు ప్రాజ్ఞతైజస విశ్వభేదములతో వెలసెడి చిదాభాసులు నగుజీవులను అనఁగా తదుపలక్షణ మయిన సర్వజగత్తును అగ్ని విస్ఫులింగములను పుట్టించి నట్లున్నూ సూర్యుఁడు వాపీకూపతటాకపాత్రాదిస్థజలములందు వేఱువేఱుగ ప్రతిబింబించి నట్లుగను, సాలీడు తానే నిమిత్తోపాదాన కారణమయి తంతువును పుట్టించినట్లుగను వేఱువేఱుగా పుట్టించుచున్నాఁడు.

గౌ. కా. ౭.

మూ. విభూతిం ప్రసవం త్వన్యే మన్యంతే సృష్టిచింతకాః,
స్వప్నమాయాసరూపేతి సృష్టిరన్యై ర్వికల్పితా. ౭

పద. విభూతిం ప్రసవం తు అన్యే మన్యంతే సృష్టిచింతకాః, స్వప్నమాయాస రూపా ఇతి సృష్టిః అన్యైః వికల్పితా.

టీ. సృష్టిచింతకాః = సృష్టిచింతకు లగు, అన్యే=కొందఱు, ప్రసవం = సృష్టిని, విభూతిం = ఈశ్వరునియొక్క ఐశ్వర్యవిస్తారమునుగా, మన్యంతే = తలంచుచున్నారు. అన్యైఃమఱికొందఱిచేత, సృష్టిః = సృష్టి, స్వప్నమాయాసరూపాఇతి=స్వప్నముతోడి మాయతోడి సమానరూపము గలది అసి, వికల్పితా=వికల్పింపఁబడినది.

తా. కొందఱు సృష్టిచింతకులు సృష్టిపరమేశ్వరునియొక్క ఐశ్వర్యవిస్తార మని భావించుచున్నారు. పరమార్థచింతకులకు సృష్టియందు ఆదరము లేదని అర్థము. ఇందులకు శ్రుతిప్రమాణము:—ఇంద్రోమాయాభిః పురురూపఈయతే.

పరమేశ్వరుఁడు మాయావశముచేత అనేకరూపముల ధరించినవానివలె గనంబడు చున్నాఁడు.

ఇందులకు దృష్టాంతము.

ఇంద్రజాలికుఁడు మనయెదుట ఆకాశమునకు దారము నెగురవైచి నిలిచియున్న ఆదారమును పట్టుకొని ఖడ్గహస్తుఁడయి ఆదారముపెట పైకి యెక్కిపోయి కన్నులకు గనంబడనివాఁడయి అచట యుద్ధమునర్చను ఆ యుద్ధమునందు ముక్కలు ముక్కలుగా తాను తెగఁగొట్టఁబడి క్రిందఁబడిన వాఁడయి మఱల (వెనుకటివలె అక్షతగాత్రుఁడయి)

మన సమీపమునకువచ్చును. వానిని గాంచుచున్నవారలమగుమనకు వాఁడుచేసిన మాయ యొక్క యథార్థమును కనుగొనుటయందు ఆదర ముండదుగదా?

అట్లే ఈజాగ్రత్స్వప్నసుషుప్త్యాదివికాసము ఇంద్రజాలికుఁడు దారమును ఎగుర వైచుటతో సమానము. ఆయవస్థాభిమానులగు విశ్వతైజసప్రాజ్ఞాదులు ఆదారము నెక్కిన ఇంద్రజాలకునితో సమానులు. పరమార్థ మాయావి సూత్రముకంటెను ఆసూత్రము నధిష్ఠించినవానికంటెను అన్యుఁడయి భూమియందే యున్నవాఁడయి మాయాచ్ఛన్నుఁడయి మనకన్నులకు గనంబడక ఎటులనున్నాఁడో అట్లే తురీయమునెడి పరమార్థతత్త్వము ఉన్నది. కావున పూజ్యులగు ముముక్షువులకు ఆపరమార్థతత్త్వమునందే ఆదరముగాని నిష్ప్రయోజనమగు నీసృష్టిచింతనమునందు ఆదరములేదు. కావున ఈవికల్పములన్నియు సృష్టిచింతకులకేగాని ముముక్షువులకు లేవు.

(మఱికొందఱు సృష్టిచింతకులు ఈసృష్టి స్వప్నముతో సమానమయిన దనియు మాయతో సమానమయినదనియుం (తలంచుచున్నారు.)

వివరణము:—చేతనాచేతనాత్మకమగు జగత్తుయొక్క సృష్టివిషయమునందుఁగల మతాంతరము లిచట క్రమముగ నేర్కొనఁబడుచున్నవి. ఈకారిక యందు భేదద్వయము చెప్పఁబడినది.

౧. కొందఱు సృష్టి యనఁగా పరమేశ్వరుని మాహాత్మ్యవిస్తార మని తలంచుచున్నారు.

౨. కొందఱు సృష్టి యనఁగా స్వప్నముతో సమాన మయినదనియుఁ, ఇంద్రజాలమువంటిదనియు తలంచుచున్నారు.

గౌ. కా. ౮.

మూ. ఇచ్ఛామాత్రం ప్రభో స్సృష్టి రితి సృష్టా వినిశ్చితాఃా,
కాలా త్ప్రసూతిం భూతానాం మన్యంతే కాలచింతకాఃా. ౮

పద. ఇచ్ఛామాత్రం ప్రభోఃా సృష్టిఃా ఇతి సృష్టా వినిశ్చితాఃా, కాలాత్ ప్రసూతిం భూతానాం మన్యంతే కాలచింతకాఃా. ౮

టీ. (కొందఱు) సృష్టిఃసృష్టి, ప్రభోఃపరమేశ్వరునియొక్క, ఇచ్ఛామాత్రం ఇతి = ఇచ్ఛామాత్రమే యని, సృష్టా = సృష్టివిషయమయి, వినిశ్చితాఃనిశ్చయము కలిగియున్నారు. కాలచింతకాఃజ్యోతిశ్శాస్త్రవేత్తలు, కాలాత్ = కాలమునుండి, భూతానాం = భూతములయొక్క, ప్రసూతిం=పుట్టుకను, మన్యంతే=తలంచుచున్నారు.

తా. పరమేశ్వరుఁడు సత్యసంకల్పాది గుణవిశిష్టుఁడు కావున ఈసృష్టి యంతయు అతని సంకల్పమాత్రమే, ఆసంకల్పముకంటె వేఱేమియు లేదు. అని కొందఱు పల్కుదరు. జ్యోతిశ్శాస్త్రవేత్తలు కొందఱు ఈ సృష్టి కాలమువల్లనుండి కలుగుచున్న దని తలంచుచున్నారు.

వివరణము:—3. పరమేశ్వరుఁడు తలంచినంతమాత్రముచేతనే సాధనాద్యపేక్ష లేకయే ఈసృష్టి పుట్టుచున్నదని కొందఱిమతము.

4. జ్యోతిశ్శాస్త్రవేత్తలు కాలమునుండియే ఈసృష్టి ఏర్పడుచున్నదని తలంచుచున్నారు.

ఈవిధముగా 2, 4. కారికలందు సృష్టినిగుఱించి వారువారు తలంచెడి అభిప్రాయములు నాలుగు విశదీకరింపఁబడినవి.

గౌ. కా. 8.

మూ. భోగార్థం సృష్టి రిత్యన్యే క్రీడార్థమితి చాపరే,
దేవస్యైషస్వభావోఽయ మాప్తకామస్యకాస్పృహా ఇతి. 8

పద. భోగార్థం సృష్టిఃఇతి అన్యే క్రీడార్థం ఇతి చ అపరే, దేవస్య ఏషఃస్వభావఃఅయం ఆప్తకామస్య కా స్పృహా.

టీ. అన్యే=కొందఱు, సృష్టిఃసృష్టి, భోగార్థం=భోగము నిమిత్తము, ఇతి=అని (తలంచుచున్నారు.) అపరే=కొందఱు, క్రీడార్థం ఇతీచ=విలాసార్థము అని తలంచుచున్నారు. దేవస్య=పరమేశ్వరునకు, ఏషఃఈ, అయం=ఈసృజించుట, స్వభావఃస్వభావము. ఆప్తకామస్య=ఆప్తకాముఁడగు పరమేశ్వరునకు, కా స్పృహా=ఇచ్ఛ ఏమియున్నది? ఇతి=అని (సిద్ధాంతము.)

తా. (2, 6. కారికలందు సృష్టిచింతకులగువారలు సృష్టినిగుఱించి చెప్పెడి వికల్పములను వివరించి ఇప్పుడు ఎట్టిప్రయోజనము నిమిత్తము నిర్మింపఁబడినది అను విషయమునుగుఱించి వారివారికిగల అభిప్రాయములను తెలుపుచున్నాఁడు.) కొందఱీ సృష్టి భగవంతునకు భోగార్థము (ఏర్పడినదనియు) మఱికొందఱు విలాసార్థము (ఏర్పడినదనియు) తలంచుచున్నారు. కాని ఇయ్యది (అనఁగా సృష్టినొనర్చుట) దేవునియొక్క స్వభావము. (ఇది వెనుకఁ జెప్పఁబడిన పక్షద్వయమును నిరసించుటకుఁగాను చెప్పఁబడినది.)

ఆప్తకాముఁడగు పరమాత్మకు ఇచ్ఛ ఎక్కడిది? ఇది ఇదివఱకుఁజెప్పఁ బడిన సకలపక్షములకు దూషణ మని ఎఱుంగునది.

లోకమునందు రజ్జువునందు సర్పభ్రాంతి కలుగుటకు భ్రాంతితప్ప మఱొకకారణ మెటుల లేదో అదేవిధముగా ఈసృష్టియంతయు మాయామయ మని భావము.

అవ. ఇఁక క్రమప్తాప్త ఉపనిషత్-2-వ మంత్ర మగు చతుర్థపాద వివరణము చెప్పఁబడును:—

తురీయుఁడు శబ్దములచేత చెప్పఁబడఁదగిన లక్షణములు లేనివాఁడు కావున (అతనిని) శబ్దముచేత బోధించుట అశక్యముకావున ("ఇదిగాదు, ఇదిగాదు")అనెడి విశేషనిషేధముచేతనే తురీయుఁని (శ్రుతి) నిర్దేశింపఁదలఁచు చున్నది.

పూర్వ:—(తురీయుఁడు శబ్దముచేత చెప్పవీలులేనివాడంటివే) అట్లయిన శూన్యుఁడా యేమి?

సమా:—కాదు! మిథ్యావికల్పము [illegible]త్తము లేక కలుగదు. లోకమునందు, శుక్తి (ముత్యపుచిప్ప) లేక వెండిని, త్రాఁడు [illegible]ామును, స్థాణువు లేక పురుషుని, చవిటిపఱ్ఱలేక ఎండమావులను నిరాస్పదము[illegible]ము చూడఁజాలము.

ఈవిధముగా తురీయుఁడు అవా[illegible]కలవికల్పములకు ఆస్పదుఁడగును కావున శబ్దముచేత వాచ్యుఁడగును. బ్ర[illegible]కములకు ఆధారమగు ఘటాదిక మునువలె నిషేధముచేత గ్రహింపవీలులేదు. [illegible]యందు శబ్దప్రవృత్తికి నిమిత్త భూతములగు సంబంధభావము, ఉపాధిభ[illegible]మత్త్వము, క్రియాత్మకత్వము, గుణవత్త్వము మున్నగునవి ఏమియులేవు. [illegible]ముచేత బ్రహ్మమును నిర్దేశించి చెప్పుటకు వీలులేదు.

పూర్వ:—అట్లయిన బ్రహ్మము శశవిషాణము (కుందేటికొమ్ము)తో సమమగుటవలన ద్వివిచారణము నిరర్థకముగదా?

సమా:—(ఆ బ్రహ్మము నిరర్థకము) కాదు. శుక్తి యని తెలిసికొనిన పిదప రజత తృష్ణ ఎటుల నశించునో ఆదేవిధముగా తురీయము ఆత్మతత్త్వ మని ఎఱుంగుట అనాత్మ తృష్ణావినాశార్థము.

తురీయమే ఆత్మతత్త్వ మని తెలిసికొనినయెడల అవిద్యాతృష్ణాదిదోషములకు అవకాశమే లేదు.

౧. తత్త్వ మసి
౨. అయ మాత్మా బ్రహ్మ
౩. తత్సత్యం స ఆత్మా
౪. యత్సాక్షాదపరోక్షాద్బ్రహ్మ
౫. స బాహ్యాభ్యంతరో హ్యజః
౬. ఆత్మైవేదం సర్వం

మున్నగు శ్రుతులన్నియు తురీయమే ఆత్మతత్త్వ మని చెప్పుటకే ప్రవర్తించినవికావున అట్టిమాత్మ తత్త్వము తప్పక తెలిసికొనఁదగియున్నది.

అట్టిపరమాత్మ పరమార్థ అపరమార్థరూప పాదచతుష్టయము గలవాఁడు, అందు బీజాంకురస్థానీయమును, రజ్జుసర్పాదిసమమును, అవిద్యాకృతమును అపరమార్థమును అగు పాదత్రయలక్షణమిదివఱకు చెప్పఁబడి[illegible] ఇఁక నిప్పుఁడు అబీజాత్మకమును పరమార్థ స్వరూపమును రజ్జుస్థానీయమును [illegible]పాదము సర్పాదిస్థానీయ మగు స్థానత్రయ నిరాకరణపూర్వకముగ చెప్పఁబడ[illegible]

మూ. ఉ. నాన్తఃప్రజ్ఞం న[illegible]ఘనం న ప్రజ్ఞం న[illegible]మలక్షణ మచింత్య[illegible]చోపశమం శాన్త[illegible]విజ్ఞేయః

[illegible]జ్ఞం నోభయతఃప్రజ్ఞం న ప్రజ్ఞాన అదృష్ట మవ్యవహార్య మగ్రాహ్య కేశ్యమేకాత్మ ప్రత్యయసారం ప్రపం [illegible]తం చతుర్థం మన్యంతే స ఆత్మా స ౭

పద. న అంతఃప్రజ్ఞం న బహిష్ప్రజ్ఞం న ఉభయతఃప్రజ్ఞం న ప్రజ్ఞానఘనం న ప్రజ్ఞం న అప్రజ్ఞం అదృష్టం అవ్యవహార్యం అగ్రాహ్యం అలక్షణం అచింత్యం అవ్యపదేశ్యం ఏకాత్మప్రత్యయసారం ప్రపంచోపశమం శాంతం శివం అద్వైతం చతుర్థం మన్యంతే సఃఆత్మా సఃవిజ్ఞేయః. ౭

టీ. చతుర్థ=తురీయుఁడగు ఆత్మను, అంతఃప్రజ్ఞం=అంతఃప్రజ్ఞగలవాఁడు, న=కాఁడనియు, బహిష్ప్రజ్ఞం=బాహ్యప్రజ్ఞగలవాఁడు, న=కాఁడనియు, ఉభయతఃప్రజ్ఞం=జాగ్రత్ స్వప్నావస్థలకు మధ్యభాగావస్థయందుండు ప్రజ్ఞగలవాఁడు, న=కాఁడనియు, ప్రజ్ఞానఘనం=ప్రజ్ఞానఘనమయినవాఁడు న=కాఁడనియు, ప్రజ్ఞం=ఒకేపర్యాయము సర్వవిషయ ప్రజ్ఞగలవాఁడు, న = కాఁడనియు, అప్రజ్ఞం=చైతన్యరహితమయినవాఁడు, న = కాఁడనియు, (తలచుచున్నారు).

(తురీయుని) అదృష్టం=జ్ఞానేంద్రియములకు గోచరింపనివానిగను,అవ్యవహార్యం= వ్యవహారమునకు యోగ్యముకానివానిగను, అగ్రాహ్యం=కర్మేంద్రియములచేత గ్రహింప వీలులేనివానిగను, అలక్షణం=గుఱుతులులేనివానిగను, (అనఁగా ఊహింప నలవిగానివాని గను),అచింత్యం=(కావున నే) చింతింప నలవిగానివానిగను, అవ్యపదేశ్యం = శబ్దములచేత చెప్పవీలులేనివానిగను, ఏకాత్మప్రత్యయసారం=జాగ్రత్ స్వప్నాదిస్థానములం దీయాత్మ యొక్కఁడే యనెడి యచంచలజ్ఞానముచేత అనుసరింపఁదగినవానిగను, ప్రపంచోప శమం=జాగ్రదాదిరూప ప్రపంచవిరహితమయినవాసిగను, శాన్తం=(కావునే) శాంత మైనవానిగను, శివం = కల్యాణస్వరూపునిగను, అద్వైతం = భేదవికల్పరహితునిగను, మన్యంతే=తలంచుచున్నారు.

సఃఆతురీయుఁడే, ఆత్మా=ఆత్మ, సఃఆయాత్మయే, విజ్ఞేయఃతెలిసికొనఁ దగినవాఁడు.

తా. పూర్వ:—ఆత్మ నాలుగు పాదములు గలది అని ప్రథమమున వచించి మూఁడుపాదములను గుఱించిచెప్పినయెడల నాల్గవపాదము ఇదివఱకు వివరించిన అంతఃప్రజ్ఞాదిగుణములుగలపాదత్రయముకంటె విలక్షణమయినది. అనిసిద్ధించుచుండఁగా(మఱల) 'నాన్తఃప్రజ్ఞం న బహిఃప్రజ్ఞం, అని నిషేధించి చెప్పుట అనర్థకముగదా?

సమా:—సర్పాదివికల్పముల నిషేధించుటచేతనే రజ్జుస్వరూపము చక్కఁగా తెలియఁబడునటుల జాగ్రదాద్యవస్థాత్రయముగల జీవాత్మయే "తత్త్వమస" యనుటవలె తురీయుఁడని ప్రతిపాదింపఁదలఁచియుండుటవలన "నాంతఃప్రజ్ఞం"మున్నగు ప్రతిషేధము అనర్థకము కాదు.

తురీయుఁడు జాగ్రదాద్యవస్థాత్రయ విశిష్టాత్మకంటె విలక్షణుఁడే యగునెడల ఆతురీయుని పొందుటకు ద్వారమే లేకపోవుటవలన శాస్త్రోపదేశానర్థక్యముకాని (లేక ఆత్మయనఁగా) శూన్యమనిగాని యగును.

రజ్జువే సర్పాది వికల్పములచేత వికల్పింపఁబడుచున్నరీతిగా ఒక్కఆత్మయే జాగ్రదాదిస్థానత్రయమునందు అంతఃప్రజ్ఞత్వాదిధర్మముచేత ఎప్పుడు వికల్పింపఁబడునో అప్పుడు (ఆత్మ) అంతఃప్రజ్ఞత్వాదిగుణవిశిష్టుఁడు కాఁడనెడి (నిషేధరూప) విజ్ఞాన ప్రమాణము (పుట్టిన) తోడనే ఆత్మయందుగల అనర్థనివృత్తి లక్షణరూపఫలము పరిసమాప్తమగుచున్నది. (వేఱుగా) తురీయాధిగమవిషయమై (అనఁగా ఆత్మను పొందుటకయి) ప్రమాణాంతరమునుగాని మఱొకసాధనమునుగాని విచారింప నక్కఱలేదు. (ఇందులకుదృష్టాంతము:—) సర్పముకాదు రజ్జువు అనితెలిసిన క్షణమునందే రజ్జువునందు సర్పత్వము నశించి వెంటనే రజ్జువు పొందఁబడుచున్నది గాని తదర్థము ప్రమాణాంతర మావశ్యకమగుటలేదు కావున నిషేధముఖముగా ఆత్మనుపదేశించుచున్నారు.:-

౧. ఆత్మ అంతఃప్రజ్ఞగలవాఁడుకాఁడు అని చెప్పుటచేత తైజసుఁడు కాఁడని నిషేధింపఁబడినది.

౨. బహిఃప్రజ్ఞగలవాఁడుకాఁడు అనిచెప్పుటచేత విశ్వుఁడుకాఁడనినిషేధింపఁబడినది,

3. ఉభయతఃప్రజ్ఞగలవాఁడు కాఁడు, అనిచెప్పుటచేత జాగ్రత్స్వప్నావస్థలకు మధ్యభాగమునందుఁ గల అవస్థయొక్క ప్రతిషేధము చేయఁబడినది.

౪. ప్రజ్ఞానఘనుఁడు కాఁడని చెప్పుటచేత సుషుప్త్యవస్థాభిమాని కాఁడని నిషేధింపఁబడినది.

౫. ప్రజ్ఞుఁడుకాఁడని నిషేధించుటచేత సర్వవిషయ ప్రజ్ఞాత కాఁడని నిషేధింపఁబడినది.

౬. అప్రజ్ఞుఁడు కాఁడని నిషేధించుటచేత చైతన్య రహితుఁ డనుట నిషేధింపఁ బడినది.

౭. అదృష్టుఁడు అని చెప్పుటచేత జ్ఞానేంద్రియములకు గోచరింపనివాఁ డని తెలు పఁబడినది.

౮. జ్ఞానేంద్రియములకు గోచరింపనివాఁడును, క్రియారహితుఁడు నగుటచేత 'అవ్యవహార్యుఁడు' అని చెప్పఁబడినది.

౯. అగ్రాహ్యుఁ డని చెప్పుటచేత కర్మేంద్రియములచేతకూడ గ్రహింపశక్యము కానివాఁ డని తెలుపఁబడినది.

౧౦. అలక్షణమని చెప్పుటచేత ఇట్టివాఁడని అనుమానాదికముచేత ఊహించుటకు శక్యమయిన గుఱుతులుగలవాఁడు కాఁడని భావము. మంత్రమునందు 'అలక్షణ' మని చెప్పఁబడియున్నది. బ్రహ్మమునకు "సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ"యని లక్షణము శ్రుతి యందు చెప్పఁబడియున్నది. కావున లక్షణములేనివాఁడని చెప్పవీలుకాదు అని సందేహముకలుగునని శంకించి 'లక్షణ' శబ్దమునకు ఇచట అనుమానమొనర్చుటకు తగిన లింగములు లేనివాఁడని మాత్రమే గ్రహింపవలయునని భాష్యమునందు వ్యాఖ్యాత మయినది.

౧౧. కనుకనే అచింత్యుఁడు.

౧౨. అచింత్యుఁడు కావున ఇట్టివాఁడని శబ్దములచేత వ్యపదేశింపఁదగినవాఁడు (చెప్పుటకు వీలయినవాఁడు) కాఁడు కావున అవ్యపదేశ్యుఁడు.

౧౩. ఏకాత్మప్రత్యయసారుఁడు = జాగ్రత్, స్వప్న, సుషుప్తులను మూఁడు స్థానములందు ఉండునట్టి యాత్మయొక్కఁడే యనెడి దృఢవిశ్వాసముతో పొందఁదగిన వాఁడు. లేక "ఏకః ఆత్మప్రత్యయః సారం ప్రమాణం యస్య తురీయస్య అధిగమే తత్ తురీయం ఏకాత్మప్రత్యయసారం: (అర్థ. ఆత్మయొక్కఁడే యను ప్రమాణమునందు దృఢమయిన బోధ కలుగుటచేత తురీయుఁడగు పురుషుఁడు పొందఁబడును కావున 'ఏకాత్మప్రత్యయసారుఁ డనంబడును) 'ఆత్మేత్యేవోపాసీత, అను బృహదారణ్యక శ్రుతి యు సైయర్థమునే దృఢపఱచుచున్నది.

౧౪. ప్రపంచోపశమముఁడు అని చెప్పుటచేత జాగ్రత్ స్వప్న, సుషుప్తులను స్థాన ధర్మములు లేనివాఁడని తెలియవచ్చుచున్నది.

౧౫. స్థానిధర్మములును, స్థానధర్మములును లేనివాఁడగుటచేత "శాంతుఁడు, అని చెప్పఁబడుచున్నాఁడు. అనఁగా రాగద్వేషాది రహితుఁడును, అవిక్రియుఁడును, కూట స్థుఁడు నని భావము,

౧౬. రాగద్వేషాదిరహితుఁడు కావున శివుఁడు మంగళస్వరూపుఁడు.

౧౭. అద్వైతుఁడు అనఁగా భేదవికల్పరహితుఁడు.

పైనఁజెప్పిన విశేషణములకు తగినవానినిఁగా తురీయుని తలంచుచున్నారు. కల్పిత మగు ప్రథమ, ద్వితీయ, తృతీయ పాదత్రయమునకు విలక్షణముగాఁ దోఁచువాఁడగు అతురీయుఁడే ఆత్మ, అతఁడే చూడఁదగినవాఁడు. అవిద్యావశముచేత రజ్జువునందు తోఁచుచున్న సర్పాదికముకంటె భిన్నముగా రజ్జు వెట్లున్నదో అట్లే 'తత్త్వమసి' మున్నగు మహావాక్యములందు ఆత్మపదార్థము చూడఁదగినది. తెలిసికొనఁదగినది అని చెప్పునప్పుడు ద్వైతమున్నటుల తోఁచుటలేదా యని సంశయించి అవిద్యావస్థయందు ద్వైత ముండుట సహజమేయనియు, విద్యావస్థయందు ద్వైత ముండఁజాలదనియు చెప్పఁ బడినది. ఇందులకు "జ్ఞాతే ద్వైతం న విద్యతే" యను శ్రుతి ప్రమాణము.

గౌడపాదకారిక ౧౦.

మూ. నివృత్తేస్సర్వదుఃఖానా మీశానః ప్రభు రవ్యయః,
అద్వైత స్సర్వభావానాం దేవస్తుర్యో విభుస్స్మృతః. ౧౦

పద. నివృత్తేః సర్వదుఃఖానాం ఈశానః ప్రభుః అవ్యయః,
అద్వైతః సర్వభావానాం దేవః తుర్యో విభుః స్మృతః. ౧౦

టీ. సర్వదుఃఖానాం = ప్రాజ్ఞతైజస విశ్వలక్షణములగు సకలదుఃఖములయొక్క, నివృత్తేః = నివృత్తికి, తుర్యః=తురీయుఁడగు ఆత్మయే, ఈశానః=సమర్థుఁడు, ప్రభువు, అవ్యయః=అవ్యయుఁడును, సర్వభావానాం=సర్వవ్యావహారిక భావములకు, అద్వైతః= అద్వైతమును కలుఁగఁజేయువాఁడును, దేవః = స్వయంప్రకాశుఁడును, విభుః =

వ్యాపకుఁడును (అని) స్మృతిః=విద్వాంసులచేత అనుభవపూర్వకముగాఁ జెప్పఁబడినాఁడు.

తా. విశ్వతైజసప్రాజ్ఞ లక్షణములగు సకలదుఃఖములను నశింపఁ జేయుంటకు తురీయుండగు ఆత్మయే ఈశానుఁడు. ఈశానుఁడను పదమునకు వ్యాఖ్యానమే 'ప్రభు'వను పదము (మూలమునందు ప్రయోగింపఁబడినది.) ఆతురీయుని తెలిసికొనుటచేతనే సకల దుఃఖ నివృత్తి కలుగుచున్నది. కావున దుఃఖనివృత్తికి (తురీయుఁడే) సమర్థుఁడగు చున్నాఁడని భావము. అవ్యయుఁడనఁగా తనయొక్క స్వరూపమునుండి వ్యభిచరింపని వాఁడని యర్థము. వ్యావహారికములగు సర్వభావములు రజ్జువునందు ఆరోపింపఁబడిన సర్పమువలె అసత్యములైనవి కావున అద్వైతుఁడనంబడును. దేవుఁడనఁగా స్వయం ప్రకాశుఁడు, తురీయుఁడనఁగా నాల్గవవాఁడు. కల్పిత విశ్వాదిత్రయాపేక్షచేత నాల్గవవాఁడు. విభు వనఁగా సర్వవ్యాపి యని (విద్వాంసుల) యభిప్రాయము.

వివరణము.—"నివృత్తే స్సర్వదుఃఖానాం" అను నీ ౧౦-వ కారికమొదలు, వికల్పోవినివర్తేత, అను ౧౮-వకారిక వఱకుగల తొమ్మిది కారికలు "నాంతఃప్రజ్ఞం న బహిఃప్రజ్ఞం" అను మాండూక్యశ్రుతియొక్క వాఖ్యానరూపమయినవని ఎఱుఁగునది.

విభుశబ్దవ్యుత్పత్తిః—విధం స్థానత్రయం అస్యాత్ భవతీతి విభుః = తురీయః-విశ్వతైజస ప్రాజ్ఞరూప స్థానత్రయ మిథ్యానివల్లనే పుట్టుచున్నది. కావున తురీయుఁడు విభు వనంబడుచున్నాఁడు.

ఈశానపదమునకు సమానార్థక మగు 'ప్రభు' పదమును ప్రయోగించుట పునరుక్తి యని ఇచట చెప్ప వలనుపడదు. గౌడపాదకారికలు భాష్యరూపము కావున అయ్యది భాష్యలక్షణానుసారి యని ఎఱుఁగునది.

అవ్యయశబ్దవివరణము:—నవ్యేతి స్వరూపాత్ న వ్యభిచరతీతి, అవ్యయః = "నాంతఃప్రజ్ఞం న బహిఃప్రజ్ఞం" మున్నగు శ్రుతివాక్యముల చేత నిషేధముఖముగను, 'సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ' మున్నగు శ్రుతివాక్యముల చేత విధిముఖముగను బోధింపఁబడిన స్వస్వరూపమునుండి వ్యభిచరింపనివాఁడు కావున "అవ్యయుఁడు" డనంబడును. ఇట్టిదే యర్థము చెప్పక "న విద్యతే వ్యయః యస్య సః అవ్యయః" అని చెప్పుట ఇచట ఉపపన్నముకాదు. రెండవదియగు వ్యయ హేతువే లేదు గదా.

గౌ. కా. ౧౧.

మూ. కార్యకారణబద్ధౌ తా విష్యేతే విశ్వతైజసౌ,
ప్రాజ్ఞః కారణబద్ధస్తు ద్వౌ తా తుర్యే న సిధ్యతః. ౧౧

ప. కార్యకారణబద్ధౌ తౌ ఇష్యేతే విశ్వతైజసౌ,
ప్రాజ్ఞః కారణబద్ధః తు ద్వౌ తు తుర్యే న సిధ్యతః.

టీ. తౌ=ఆ, విశ్వతైజసౌ = విశ్వతైజసులు, కార్యకారణబద్ధౌ = కార్య కారణ బద్ధులని, ఇష్యేతే = అభిప్రాయము. ప్రాజ్ఞఃతు = ప్రాజ్ఞుఁడుమాత్రము, కారణబద్ధః = కారణబద్ధుఁడు, తుర్యే = తురీయునియందు, తౌ = ఆ, ద్వౌ= రెండునూ్న, న సిధ్యతః= సిద్ధింపవు.

తా. తురీయుఁ డిట్టివాఁడని యథార్థముగ నిశ్చయించుటకుఁగాను, విశ్వ తైజస ప్రాజ్ఞ తురీయులకుఁ గల సామాన్యవిశేషభావము నిరూపింపఁబడుచున్నది:—కార్య మనఁగా చేయఁబడుచున్నది. ఫలభావము అన్యథా గ్రహణరూపమయినది. కారణ మనఁగా చేయునది. బీజభావము. తత్త్వాగ్రహణరూపమయినది. (ఈతత్త్వాగ్రహణఁ అన్యథాగ్రహణరూప కార్యకారణములచేత) విశ్వతైజసులు బద్ధులయి యున్నారు. ప్రాజ్ఞుఁడుమాత్రము బీజభావముచేతనే బద్ధుఁడు. ప్రాజ్ఞునకు తత్త్వాప్రతిబోధమాత్ర మయిన బీజమే (అజ్ఞానమే)నిమిత్తము. కావున తురీయునియందు ఆరెండునూ్న (అనఁగా తత్త్వాగ్రహణరూప మగు బీజభావమును, అన్యథాగ్రహణరూప మగు ఫలభావ మును) ఉండుటలేదు.

వివరణము:—జాగ్రదవస్థయందు ద్రష్ట యగు విశ్వుఁడును, స్వప్నావస్థ యందు ద్రష్టయగు తైజసుఁడును తత్త్వజ్ఞానముయొక్క అగ్రహణరూప మగు బీజ భావముచేతను (దీనికే కారణ మనియు, అజ్ఞాన మనియు నామాంతరములు) అజ్ఞానజన్య విపరీతజ్ఞానమురూపమగు ఫలభావముచేతను (దీనికే కార్యమనియు) దూషితులగుచున్నారు.

జాగ్రత్సమయమునందును, స్వప్నసమయమునందును అన్యథాజ్ఞానముచేత వస్తు యాథార్థ్యము నెఱుంగుట లేదు.

అ. సుషుప్తిద్రష్టయగు ప్రాజ్ఞుఁడు తత్త్వాగ్రహణరూపకారణముచేతనే బద్ధుఁడగుచున్నాఁడు. అనఁగా నిద్రయందు అన్యథాజ్ఞానము లే దనుట.

3. తురీయుఁడు కేవలము జ్ఞానస్వరూపుఁ డగుటచేత అతనియందు అజ్ఞానము గాని తజ్జన్యవిపరీతజ్ఞానముగాని లేదు.

కారణ మనఁగా బీజభావము, అజ్ఞానము, తత్త్వాగ్రహణమాత్రరూపము. కార్య మనఁగా ఫలభావము, అజ్ఞానజన్యము, తత్త్వాగ్రహణరూపము. అన్యథాజ్ఞాన రూపము లేక విపరీతజ్ఞానరూపము.

గౌ. కా. ౧౨.

మూ. నాత్మానం నపరాంశ్చైవ న సత్యం నాపిచానృతం,
ప్రాజ్ఞః కించ న సంవేత్తి తుర్యం తత్సర్వదృ క్సదా. ౧౨

పద. న ఆత్మానం న పరాఞ్ చ ఏవ న సత్యం న అపి చ అనృతం, ప్రాజ్ఞః కించ న సంవేత్తి తుర్యం తత్ సర్వదృక్ సదా.

టీ. ప్రాజ్ఞః = ప్రాజ్ఞుఁడు, ఆత్మానం = తనను, నసంవేత్తి=ఎఱుంగఁడు, పరాఞ్ చ ఏవ = విశ్వతైజసతురీయులనుగాని, న = ఎఱుంగఁడు. సత్యం = సత్యమును, న = ఎఱుంగఁడు, న అపిచ అనృతం = అనృతమునుగాని ఎఱుఁగఁడు, కించ = కొంచెమైనను, నసంవేత్తి = ఎఱుంగఁడు, తత్ = ఆ, తుర్యం = తురీయము, సదా = ఎల్లప్పుడు, సర్వదృక్ = సర్వదృక్కు.

తా. ప్రాజ్ఞుఁడుమాత్రము కారణబద్ధుఁ డెట్లగును? తురీయునియందు తత్త్వాగ్రహణ, అన్యథాగ్రహణ లక్షణములగు బంధములు ఏల గనంబడుట లేదు? అనుటకు సమాధానము చెప్పఁబడుచున్నది.

ప్రాజ్ఞుఁడు ఆత్మవిలక్షణ మయినట్టియు, అవిద్యాబీజమువలన జన్మించి నట్టియు బాహ్యాద్వైతమును విశ్వతైజసు లెఱిఁగినటుల ఎఱుంగఁడు.

కావున ప్రాజ్ఞుఁడు అన్యథాగ్రహణమునకు బీజభూతమయినట్టియు, తత్త్వాగ్రహణ రూపమయినట్టియు అజ్ఞానముచేత బద్ధుఁ డగుచున్నాఁడు.

తురీయుఁడుమాత్రము ఎల్లప్పుడు సర్వదృక్కే. సర్వదృక్కు అనునది కర్మధారయసమాసముగాని తత్పురుషసమాసముకాదు. (సర్వమునూ దృక్స్వరూపమునూ అని భావము. తురీయము సర్వదృక్కగుటచేత అతురీయమునందు తత్త్వాగ్రహణలక్షణమగు బీజముకాని అతత్త్వాగ్రహణముచేత పుట్టెడి అన్యథాగ్రహణముకాని సర్వదా ప్రకాశాత్మకుఁడగు సూర్యునియందు తద్విరుద్ధమగు అప్రకాశముగాని అన్యథా ప్రకాశముగాని సంభవింపనివిధముగా కలుగనే కలుగదు. ఇందులకు శ్రుతిప్రమాణము:—

న హి ద్రష్టుర్దృష్టేర్విపరిలోపో విద్యతే.

లేకజాగ్రత్ స్వప్నావస్థలందు సర్వభూతావస్థుఁడయి తురీయుఁడే సర్వవస్తువులను ఆభాసముగా చూచుచున్నాఁడు కావున ఎల్లప్పుడు "సర్వదృక్కు" అనంబడుచున్నాఁడు. ఇందులకు "నాన్యదతోఽస్తిద్రష్ట" అను శ్రుతియే ప్రమాణము.

గౌ. కా. ౧౩.

మూ. వైతస్యాగ్రహణంతుల్యముభయోఃప్రాజ్ఞతుర్యయోఃన,
బీజనిద్రాయుతఃప్రాజ్ఞఃసా చ తుర్యే న విద్యతే. ౧౩

పద. వైతస్య అగ్రహణం తుల్యం ఉభయోఃప్రాజ్ఞతుర్యయోఃన,బీజనిద్రాయుతఃప్రాజ్ఞఃసా చ తుర్యే న విద్యతే.

టీ. ఉభయోఃన = ఇద్దఱగు, ప్రాజ్ఞతుర్యయోఃన = ప్రాజ్ఞతురీయులకు, వైతస్య = వైతమునొయొక్క, అగ్రహణం = గ్రహింపకపోవుట, తుల్యం = సమానమే, ప్రాజ్ఞఃన = ప్రాజ్ఞుఁడు, బీజనిద్రాయుతఃన = బీజనిద్రావిశిష్టుఁడు సాచ=ఆబీజనిద్ర, తుర్యే=తురీయమునియందు, నవిద్యతే=లేదు.

తా. (తురీయుఁడును కారణబద్ధుఁడే అనియెడి సంశయమును నివారించుటకయి ఈకారిక చెప్పఁబడినది.

సంశయము:—ప్రాజ్ఞునకును తురీయమునకును వైతాగ్రహణము సమానమేగదా? అట్లయిన ప్రాజ్ఞుఁడుమాత్రమే కారణబద్ధుఁడెట్లగును? తురీయుఁడేల కారణబద్ధుఁడుకాఁడు?

నిరాకరణము:—ప్రాజ్ఞుఁడు బీజనిద్రాయుతుఁడు. నిద్ర యనఁగా యథార్థము నెఱుంగకపోవుట. అదియే అన్యథాగ్రహణము కలుగుటకు బీజభూతము. కావున బీజ నిద్ర యనంబడుచున్నది. అట్టి బీజనిద్రకలవాఁడు ప్రాజ్ఞుఁడు. తురీయుఁడు సర్వదా జ్ఞానస్వరూపుఁ డగుటచేత తత్త్వాప్రతిబోధలక్షణ మగు బీజనిద్ర తురీయునియం దుండదు. కావున తురీయునియందు కారణబద్ధత్వము లేదని యభిప్రాయము.

గౌ. కా. ౧౪.

మూ. స్వప్ననిద్రాయుతావాద్యౌ ప్రాజ్ఞస్త్వస్వప్ననిద్రయా,
న నిద్రాం నైవచ స్వప్నం తుర్యేపశ్యంతి నిశ్చితాః. ౧౪

పద. స్వప్ననిద్రాయుతౌ ఆద్యౌ ప్రాజ్ఞః తు అస్వప్ననిద్రయా, న నిద్రాం న ఏవ చ స్వప్నం తుర్యే పశ్యంతి నిశ్చితాః.

టీ. ఆద్యౌ = విశ్వతైజసులిద్దఱు, స్వప్ననిద్రాయుతౌ = అన్యథాగ్రహణరూప స్వప్నముచేతను, తత్త్వాప్రతిబోధరూప మగు నిద్రచేతను, బద్ధులయియున్నారు. ప్రాజ్ఞః తు = ప్రాజ్ఞుఁడుమాత్రము, అస్వప్ననిద్రయా = స్వప్నవర్జిత మగు కేవలనిద్ర చేతనే, బద్ధుఁడయియున్నాఁడు. నిశ్చితాః = బ్రహ్మవేత్తలు, తుర్యే=తురీయునియందు, నిద్రాం=నిద్రను, నపశ్యంతి = చూడరు, స్వప్నం=స్వప్నమునుగాని, నఏవచ=చూడరు.

తా. స్వప్నమనఁగా రజ్జువునందు సర్పముపలె అన్యథాగ్రహణము, నిద్రయనఁగా తత్త్వాప్రతిబోధలక్షణ మగు అజ్ఞానము. ఇట్టి స్వప్ననిద్రలచేతను విశ్వతైజసులు యుక్తులయియున్నారు. కావున అవిశ్వతైజసులు కార్యకారణబద్ధులు. ప్రాజ్ఞుఁడుమాత్రము స్వప్నవిహీన మగు కేవలనిద్రచేతనే కూడుకొనఁబడినవాఁడు కావున కారణబద్ధుఁ డనం బడును. తురీయునియందు సూర్యునియందు అంధకారమునుపలె స్వప్నమునుగాని నిద్రను గాని బ్రహ్మవేత్తలు చూచుట లేదు కావున [illegible]ఁడు కార్యకారణబద్ధుఁడుకాఁడు.

వివరణము:—ఇచట స్వప్నమును [illegible]వస్థాభిమానియగు విశునకు చెప్పుట అసంగతము కాదు. ఇచట స్వప్నశబ్దమునకు [illegible]గ్రహణము మాత్రమే అభిమతము

గౌ.

మూ. అన్యథా గృహ్ణాత స్స్వప్నో [illegible] తత్త్వ మజానతః,

విపర్యాసే తయోఃక్షీణే తురీయం పద మశ్నుతే. ౧౫

పద అన్యథా గృహ్ణతః స్వప్నః నిద్రా తత్త్వం అజానతః, విపర్యాసే తయోఃక్షీణే తురీయం పదం అశ్నుతే.

టీ. తత్త్వం = పరమార్థమును, అన్యథా = వేఱుగా, గృహ్ణతః = గ్రహించు నట్టివానికి, స్వప్నః = స్వప్నము, భవతి = అగుచున్నది. తత్త్వం = పరమార్థమును, అజానతః = ఎఱుంగనివానికి, నిద్రా=నిద్ర (కలుగుచున్నది.) తయోఃక్షీణే = ఆరెంటియొక్క, విపర్యాసే = విపర్యాసము, క్షీణే = క్షీణింపఁగా, తురీయం = తురీయ మగు, పదం = స్థానమును, అశ్నుతే=పొందుచున్నాఁడు.

తా. తురీయంనియందు ఎప్పుడు నిశ్చతుఁ డగుచున్నాఁ డను విషయము చెప్పఁ బడుచున్నది. స్వప్నజాగ్రద్దశలందు పరమార్థతత్త్వమును రజ్జువునందు సర్పముమాడ్కి వేఱుగా తలంచుచున్నాఁడు కావున స్వప్నము అనిచెప్పఁబడుచున్నది. జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలందు తత్త్వము నెఱుంగకపోవుట సమానముకాదు. ఇయ్యది నిద్ర యనం బడును.

విశ్వునకు తైజసునకు స్వప్నము నిద్రయు సమానమే కావున వారిద్దఱు ఒకరాశి. అవిశ్వతైజసులందు అన్యథాగ్రహణరూపమగు స్వప్నము ప్రధానము. తత్త్వాగ్రహణ రూప మగు నిద్ర గౌణము. వీరిద్దరు ఒకరాశి. వీరికిగల స్వప్నము ఒకవిపర్యాసము.

సుషుప్తిస్థానమందు తత్త్వాజ్ఞానలక్షణమగు కేవలనిద్రయే ఒకవిపర్యాసము కావున అతనికి పరమార్థతత్త్వావబోధమువలన కార్యకారణబంధరూపమగు అన్యథాగ్రహణరూప విపర్యాసద్వయము నశించినతోడనే తురీయస్థితిని పొందుచున్నాఁడు. అనఁగా తత్త్వ ప్రబోధమువలన విపర్యాసము నశింపఁగా కార్యకారణరూప మగు బంధమును అచ్చట గాంచక తురీయమునియందే నిశ్చతుఁ డ[illegible]ఁ డని భావము.

. ౧౬.

మూ. అనాదిమాయయా సు[illegible]దా జీవః ప్రబుధ్యతే,
అజ మనిద్ర మస్వప్న [illegible]తం బుధ్యతే తదా. ౧౬

పద. అనాదిమాయయా సుప్తః యదా జీవః ప్రబుధ్యతే, అజం అనిద్రం అస్వప్నం అద్వైతం బుధ్యతే తదా.

టీ. అనాదిమాయయా = అనాదిమాయచేత, సుప్తఃనిద్రితుఁడగు, జీవః = జీవుఁడు, యదా=ఎప్పుడు, ప్రబుధ్యతే=ప్రబోధమును పొందు చున్నాఁడో, తదా= అప్పుడు, అజం=అజమనఁగానట్టియు, (అజ మనఁగా పుట్టుకలేనిది), అనిద్రం=తమోబీజరూప మగు నిద్ర లేనట్టియు, అస్వప్నం=అన్యథాగ్రహణరూప స్వప్నము విరహితమయినట్టియు, అద్వైతం=అద్వైత మగు ఆత్మతత్త్వమును, బుధ్యతే = తెలిసికొనుచున్నాఁడు.

తా. సంసారి యగు జీవుఁడు బీజాత్మరూపమున తత్త్వము నెఱుఁగక పోవుటయే రూపముగాఁ గలిగినట్టియు, అన్యథాగ్రహణరూపమయినట్టియు, అనాదికాలమునుండి ఉన్నదియును అగు మాయారూపస్వప్నముచేత "నాకు ఇతఁడు తండ్రి,వీఁడు పుత్రుఁడు, వీఁడు మనుమఁడు, ఇవి నాయిల్లు, ఇవి నాపశువులు, నేను వీనికి అధిపతిని, నేను సుఖిని, నేను దుఃఖిని, చిక్కిపోవు చున్నాను. నేను వీనిచేత పెంపఁబడితిని. అని స్వప్నములను స్వప్నజాగర స్థానములందు గాంచుచు ఎప్పుడు నిద్రించునో అప్పుడు వేదాంతార్థతత్త్వా భిజ్ఞుఁడును పరమదయాళువు అగు గురువుచేత ని వీవిధముగా హేతుఫలాత్మకుఁడవు కావు ఇఁక నేమనఁగా 'ఆబ్రహ్మమే నీవు అగుచున్నాఁడవు', అని బోధింపఁబడిన పిదప తన్ను తురీయమయిన ఆత్మతత్త్వమునుగా నెఱుంగుచున్నాఁడు. ఎట్లనఁగా:—ఈయాత్మ తత్త్వస్వరూపుఁ డగు తురీయునియందు బాహ్యముగాఁగాని ఆభ్యంతరముగాగాని జన్మాది భావవికారములు లేవు. కావున అజుఁ డనంబడును. అనఁగా సబాహ్యాభ్యంతరముగ సర్వ భావవికార వర్జితుఁ డని భావము.

జన్మాదికారణభూతమును అవిద్యాతమోబీజభూతమును అగు నిద్ర లేనివాఁడు కావున అనిద్రుఁ డనంబడును.

అట్లే యీతురీయుఁడు అనిద్రుఁడు కావుననే అస్వప్నుఁడనంబడును.

అనిద్రమును అస్వప్నమును కావుననే అజమును అద్వైతమును తురీయమును అగు ఆత్మతత్త్వమును తెలిసికొనుచున్నాఁడు.

గౌ. కా. ౧౭.

మూ. ప్రపంచో యది విద్యేత నివర్తేత న సంశయః,

మాయామాత్ర మిదం ద్వైత మద్వైతం పరమార్థతః. ౧౭

పద. ప్రపంచః = యది విద్యేత నివర్తేత న సంశయః, మాయామాత్రం ఇదం ద్వైతం అద్వైతం పరమార్థతః.

టీక. ప్రపంచః=ప్రపంచము, విద్యేత యది = ఉన్నయెడల, నివర్తేత=నివర్తించును, న సంశయః=సంశయములేదు. ఇదం ద్వైతం=ఈద్వైతము, మాయామాత్రం=మాయామాత్రమే, పరమార్థతః = వాస్తవముగా, అద్వైతం = అద్వైతమే.

తా. పూర్వ:—ప్రపంచనివృత్తిచేతగదా తురీయప్రబోధము కలుగును? ప్రపంచము నశించినప్పుడు ద్వితీయ ముండితీరునుగదా? అప్పుడు అద్వైత మనుట తగదుగదా?

సమా:—నీవు చెప్పినమాట ప్రపంచ మనునది ఒకటి యున్నప్పుడు సత్యము కావచ్చును. ఆప్రపంచము రజ్జువునందు సర్పమువలె కల్పితమే కావున లేనే లేదు. ఉన్నయెడల నివర్తించును. 'ఆ విషయమయి సంశయమే లేదు. రజ్జువునందు భ్రాంతిబుద్ధిచేత కల్పిత మగు సర్పము వాస్తవముగా ఉండి వివేకమువలన నశించుటలేదు. మాయావిచేత కల్పింపఁబడిన ఇంద్రజాలవిద్య యందలి రథగజాందోళికాదులు వాస్తవముగా ఉండి నేత్రప్రతిరోధము తొలఁగిన పిదప నశించుటలేదు. అదే విధముగా ఈప్రపంచ మనునది ఇంద్రజాలవిద్యయందలి రథాదికమువలె మాయామాత్రమగు ద్వైతము, రజ్జువు వలెను మాయావివలెను, అద్వైతమే పరమార్థము.

కావున ప్రపంచము ఒకపర్యాయము ప్రవర్తింపనూలేదు; ఒకపర్యాయము నివర్తింపనూలేదు అని యభిప్రాయము.

గౌ. కా. ౧౮.

మూ. వికల్పో వినివర్తేత కల్పితో యది కేనచిత్,
ఉపదేశాదయం వాదో జ్ఞాతే ద్వైతం న విద్యతే. ౧౮

పద. వికల్పః వినివర్తేత కల్పితః యది కేనచిత్, ఉపదేశాత్ అయం వాదః జ్ఞాతే ద్వైతం న విద్యతే.

టీ. వికల్పః=వికల్పము, కేనచిత్=ఒకానొకనిచేత, కల్పితః యది=కల్పితమయిన యెడల, వినివర్తేత = నివర్తించును.

అయం=ఈ, వాదః=(శాస్త్రము, శిష్యుఁడు, ఆచార్యుఁడు అనెడి) వాదము, ఉపదేశాత్ = ఉపదేశమువలననే, జ్ఞాతే = పరమార్థతత్త్వము తెలిసినపిదప, ద్వైతం=ద్వైతను, న విద్యతే=ఉండఁజాలదు.

తా. పూర్వ:—ఆచార్యుఁడు శిష్యుఁడు అనియెడి వికల్పము ఎటుల నివర్తించును?

సమా:—ఈవికల్పము ఒకనిచేత కల్పిత మగునెడల నివర్తించును. (కల్పితము కాదు కావునసే నివర్తించుటయం లే దని భావము) ఈప్రపంచము ఏవిధముగా మాయతోడను రజ్జుసర్పముతోడను సమానమో అదేవిధముగా ఈశిష్యాదిభేదవికల్పముసైతము తత్త్వప్రబోధముకంటె ముందు ఉపదేశము నిమిత్తము గ్రహింపఁబడినది. ఆచార్యుఁడు శిష్యుఁడు శాస్త్రము అనెడి వ్యవహారమంతయు ఉపదేశార్థ మని ఎఱుంగునది.

ఉపదేశకార్యమగు జ్ఞానము సంపూర్ణమునందగా—అనఁగా పరమార్థతత్త్వము తెలిసిన పిదప ద్వైత మనునది ఉండఁజాలదు.

ద్వితీయఖండము సమాప్తము.

తృతీయఃఖండఃఓ - వ మంత్రము

ఓమం. సో ఒయ మాత్మా ఒధ్యక్షర మోంకారో ఒధిమాత్రం పాదా మాత్రా మాత్రా శ్చ పాదా అకార ఉకారో మకార ఇతి.

పద. సఃఅయం ఆత్మా అధ్యక్షరం ఓంకారఃఅధిమాత్రం పాదాఃమాత్రాఃమాత్రాఃచ పాదాఃఅకారఃఉకారఃమకారఃఇతి. ఓ

టీక. సఃఆ, అయం = ఈ, ఆత్మా=ఆత్మ, అధ్యక్షరం = అక్షరమునుగూర్చి (వర్ణింపఁబడుచున్నది) ఆయక్షరము, ఓంకారఃఓంకారము. (ఆయోంకారము పాద ములుగా విభజింపఁబడి) అధిమాత్రం = మాత్రలను (పొందియున్నది), పాదాఃపాదములే, మాత్రాఃమాత్రలు, మాత్రాఃచ = మాత్రలే, పాదాఃపాదములు, అకారఃఅకారము, ఉకారఃఉకారము, మకారఃమకారము. ఇతి=అని, (ఇవియే మాత్రలు).

తా. (తత్త్వజ్ఞానగ్రహణమునకు సమర్థులగు ఉత్తమమధ్యమాధికారులకు ఉపదేశింపవలసినరీతి ననుసరించి అధ్యారోపాపవాదములచేత పారమార్థికమగు తత్త్వ మిదివఱకుపదేశింపబడినది. ఇఁక తత్వమును గ్రహింపఁజాలని అధమాధికారులకు భగవతియగు శ్రుతి ఆత్మజ్ఞానమునుపదేశింపఁదలఁచి ఆరోపదృష్టి నవలంబించుచున్నది.) అభిధేయప్రధానమగు ఓంకారమే పాదచతుష్టయముగల ఆత్మయని ఇదివఱకుచెప్పఁబడెను. ఆఈయాత్మ అక్షరము నాలంబనముగా గ్రహించి చెప్పఁబడుచున్నది. ఆయక్షర మేమి యనఁగా ఓంకారమే. ఆ ఓంకారము నాల్గుపాదములుగా మాత్రల ననుసరించి విభజింపఁ బడుచున్నది. ఆత్మకు పాదము లెట్టివో ఓంకారమునకు మాత్రలు అట్టివి. ఆమాత్ర లేవియనఁగా అకారము, ఉకారము, మకారము (అనునవి).

౯-వ మంత్రము

మం. జాగరితస్థానో వైశ్వానరోఽకారః ప్రథమామాత్రాఽఽప్తే
రాదిమత్త్వా ద్వాఽఽప్నోతి హ వై సర్వాన్కామానాదిశ్చ
భవతి య ఏవం వేద. ౯

పద. జాగరితస్థానః వైశ్వానరః అకారః ప్రథమా మాత్రా ఆప్తేః ఆదిమత్త్వాత్ వా ఆప్నోతి హ వై సర్వాన్ కామాన్ ఆదిః చ భవతి యః ఏవం వేద.

టీ. జాగరితస్థానః = జాగరితమే స్థానముగాఁగల, వైశ్వానరః = వైశ్వానరుఁడే, ఆప్తేః = అంతట వ్యాపించియున్నందువల్లను, ఆదిమత్త్వాత్ వా = ఆది కలిగియుండుట వలనఁగాని, అకారః = (ఓంకారాక్షరములోని) అకారమనెడి, ప్రథమామాత్రా = ప్రథమమాత్ర; యః=ఎవ్వఁడు, ఏవం=ఈవిధముగా, వేద=ఎఱుంగునో (సః=వాఁడు) సర్వాన్ =సమస్తములయిన, కామాన్ = అభిలాషలను, ఆప్నోతి హ వై = పొందుచున్నాఁడు గదా, ఆదిః చ=గొప్పవారిలోపల ప్రథముఁడును, భవతి=అగుచున్నాఁడు.

తా. వెనుకటి మంత్రమునందు ఓంకారము ఆత్మస్వరూప మని మొత్తముమీఁదఁ జెప్పఁబడినవిషయమే ఈమంత్రమునందు విశ్వ తైజస ప్రాజ్ఞాది ఆత్మపాదములకు అకార ఉకార మకారాదిమాత్రలకుగల విశేషవిభేద మీమంత్రమునఁ జేయఁబడుచున్నది.— జాగరితమే స్థానముగాఁ గల వైశ్వానరుఁ డెవ్వఁడు గలఁడో అతఁడు ఓంకారము

యొక్క అకారము (అనఁగా) ప్రథమమాత్ర. (వైశ్వానరుఁడు అకారమనుట) ఏసామ్యముచేత ననఁగా:—ఆప్తివలన. ఆప్తియనఁగా వ్యాపించుట. అకారముచేత వాక్ప్రపంచమంతయు వ్యాపింపఁబడియున్నది. (ఇందులకు శ్రుతిప్రమాణము) అకారో వై సర్వా వాక్; (అకారముచేత వాక్ప్రపంచ మేవిధముగా వ్యాపింపఁబడియున్నదో) అట్లే వైశ్వానరునిచేత జగమంతయు (వ్యాప్తమయియున్నది) ఇందులకు శ్రుతిప్రమాణము- "తస్యహ వై తస్యాత్మనో వైశ్వానరస్య మూర్ధైవ సుతేజాఃʼʼ ఇత్యాది ఛాందోగ్యశ్రుతి. అభిధానమునకు అభిధేయమునకు అభేదము అను విషయము నిదివఱకే చెప్పియుంటిమి గదా!

ఆదిగలది ఆదిమత్తనంబడును. అకారమనెడి అక్షరము అక్షరములలో నెటుల మొదటిదో అట్లే వైశ్వానరుఁడును మొదటివాఁడే. (ఈవెనుక జెప్పఁబడిన అకారము వాక్ప్రపంచము నంతయు వ్యాపించియున్నది అనెడి సామ్యముపలనఁగాని లేక ఈ ఆదిమత్త్వసామ్యముపలనఁగాని వైశ్వానరుఁడు అకార మగుచున్నాఁడు. (ఈ వైశ్వానరుఁడును అకారమును ఒక్కటే యని ఎఱింగినవానికిఁ గలుగునట్టి ఫల మేమనఁగా.

౧. సకలమనోరథములను పొందుచున్నాఁడు.

౨. పూజ్యులలో మొదటివాఁ డగుచున్నాఁడు.

ఎవ్వఁ డీవిధముగా నెఱుంగునో అనెడి పదమునకు ఆర్థ మేమనఁగా ఈ అకార వైశ్వానరు లిరువురు నొక్కటియే యని ఎఱుంగుటయే.

వివరణము:—'తస్యహ వై తస్య' అనెడి శ్రుతియొక్కవివరణము 3-వ మంత్ర తాత్పర్య వివరణములందు (పుటలు ౨౦-౨౭) గాంచునది:

అ, ఉ, మ, అను అక్షరములలో అకారము వర్ణసమామ్నాయము నందు ప్రథమమున పఠింపఁబడుటచేత 'ఆదిమత్' అనుట యుక్తమేకదా!

అట్లే విశ్వుఁడు తైజసప్రాజ్ఞులకంటె ప్రథమమున జాగ్రదవస్థయం దుండును కావున ఆద్యుఁ డగుచున్నాఁడు.

అంతట వ్యాపించియుండుటచేతను, ఆద్యక్షరమగుటచేతను అని సాదృశ్యద్వయము చెప్పఁబడియున్నది కావున ఫలద్వయము చెప్పఁబడినది.

౧౦ - వ మంత్రము

మం. స్వప్నస్థాన స్తైజస ఉకారో ద్వితీయా మాత్రోత్కర్షాదుభ
యత్వా ద్వోత్కర్షతి హవై జ్ఞానసంతతిం సమానశ్చ భవతి నా
స్యాబ్రహ్మవి త్కులే భవతి య ఏవం వేద. ౧౦

పద. స్వప్నస్థానః తైజసః ఉకారః ద్వితీయా మాత్రా ఉత్కర్షాత్ ఉభయ
త్వాత్ వా ఉత్కర్షతి హ వై జ్ఞానసంతతిం సమానః చ భవతి న అస్య అబ్రహ్మవిత్
కులే భవతి యః ఏవం వేద. ౧౦

టీ. స్వప్నస్థానః = స్వప్న మే స్థానముగాఁగల, తైజసః=తైజసుఁడు, ఉకారః =
(ఓంకారములోని) ఉకారము అనెడి, ద్వితీయామాత్రా=ద్వితీయమాత్ర, ఉత్కర్షాత్ =
ఉత్కర్షమువల్లనుగాని, ఉభయత్వాత్ వా = మధ్యయందుండుటవలనఁగాని; యః=
ఎవ్వఁడు, ఏవం=ఈవిధముగా, వేద=ఎఱుంగునో, (సః=వాఁడు) జ్ఞానసంతతిం=విజ్ఞానస
మూహమును, ఉత్కర్షతిహవై=వృద్ధిని పొందింపఁజేయుచున్నాఁడు. సమానః చ =
శత్రువులకును మిత్రులకును సమానుఁడు, భవతిహవై=అగుచున్నాఁడుగదా, అస్య =
వీనియొక్క, కులే= వంశమునందు, అబ్రహ్మవిత్ బ్రహ్మవేత్తకానివాఁడు, న భవతి=
పుట్టఁడు.

తా. స్వప్న మే స్థానముగాఁగల ఏతైజసుఁడు గలఁడో అతఁడే ఓంకారముయొక్క
ఉకార మనెడి ద్వితీయమాత్ర. ఉకారము తైజసుఁడనుటకు సామ్య మే మనఁగా:—

౧. ఉత్కర్షమువలన, అకారముకంటె ఉకారము పైభాగమునందున్న దానివలె
ఉండును. అట్లే విశ్వునికంటె తైజసుఁడు (పైభాగమున నుండును.)

౨. ఉభయ మగుటవలన—అనఁగా అకార మకారములకు మధ్యస్థమయియుండు
టవలన, అట్లె విశ్వప్రాజ్ఞులకు మధ్యస్థుఁడయి తైజసుఁడుండుటవలన (ఉభయంఁ డనం
బడును.)

ఈవిషయము నెఱింగినవానికిఁ గల ఫలము చెప్పఁబడుచున్నది:—

౧. విజ్ఞానసంతతిని వృద్ధినిపొందింపఁ జేసికొనుచున్నాఁడు.

౨. మిత్రులగు వారలెట్లుందురో అట్లే శత్రుపక్షమువారికిని ఇతఁడు ద్వేష్యుఁడు
కాఁడు.

3. ఇతనివంశమునందు బ్రహ్మవేత్తకానివాఁడు జన్మింపఁడు.

వివరణము:—వెనుకటి మంత్రమునందు అకారమే అంతట వ్యాపించియున్నది కావున ఉత్కర్ష గలది యని చెప్పఁబడినదిగదా! మఱల నీమంత్రమునందు అకారము కంటె ఉకారము ఉత్కర్ష గలది యనుట న్యాయమేనా? అని సంశయము కలుగుట సహజమే. తత్సమాధానము చెప్పఁబడుచున్నది:—వర్ణసమామ్నాయమునందు మొదట అకారమును చెప్పి తరువాత ఉకారము చెప్పఁబడియున్నది కావున పాఠక్రమము ననుసరించి ఉకారమునకు ఉత్కర్ష గౌణముగ నిచట గ్రహింపఁబడినది.

౧౧-వ మంత్రము

ము. సుషుప్తిస్థానః ప్రాజ్ఞో మకారస్తృతీయా మాత్రా మితే రపీ
తేర్వా మినోతి హవై ఇదగ్ం సర్వమపీతి శ్చ భవతి య ఏనం
వేద. ౧౧

పద. సుషుప్తిస్థానః ప్రాజ్ఞః మకారః తృతీయా మాత్రా మితేః అపీతేః వా మినోతి హ వై ఇదం సర్వం అపీతిః చ భవతి యః ఏవం వేద.

టీ. సుషుప్తిస్థానః = సుషుప్తియే స్థానముగాఁ గలిగినట్టి ప్రాజ్ఞః = ప్రాజ్ఞుఁడు, మితేః = పరిమాణమువల్లను, అపీతేః వా = లయమువలనఁగాని, మకారః=ఓంకారములోని మకారమనెడి, తృతీయామాత్రా=తృతీయమాత్ర, యః=ఎవ్వఁడు, ఏవం=ఈవిధముగా, వేద = ఎఱుంగునో (సః=వాఁడు) ఇదంసర్వం = ఈజగమునంతయు, మినోతి హవై = లెక్కించుచున్నాఁడు, అపీతిః చ = లయమును అనఁగా జగత్కారణమందును, భవతి=అగుచున్నాఁడు:

తా. స్వప్నమే స్థానముగాఁగల ఏప్రాజ్ఞుఁడు గలఁడో అతఁడే ఓంకారమునొక్క మకారము అనెడి తృతీయమాత్ర.

ఏసామ్యముచేత మకారమును ప్రాజ్ఞుఁడని శ్రుతి పలుకుచున్న దనఁగా:—

౧. మితివలన—మితి యనఁగా మానము, కొలుచుట. విశ్వతైజసులు ప్రాజ్ఞునిచేత ప్రళయోత్పత్తి సమయములందు ప్రళయనిర్గమములచేత తవ్వ, మానికె మున్నగు కొలత పాత్రలతో ధాన్యమును కొలిచినటుల కొలువఁబడుచున్నారు. అట్లే ఓంకారమును

(ఒకపర్యాయము) ఉచ్చరించి మఱల నుచ్చరించి మఱల నుచ్చరించునప్పుడు అకార ఉకారములు మకారమునందు ప్రవేశించి బయలువెడలుచున్నవానివలె గనంబడును.

౩. అపీతివలన—అపీతి యనఁగా ప్రళయము, ఏకీభావము. ఓంకారము నుచ్చరించునప్పుడు అంత్యాక్షరము (అగు మకారము) నందు అకార, ఉకారములు ఏకీభావమును పొందుచున్నవానివలె ఉండును. అట్లే విశ్వతైజసులు సుషుప్తికాలమునందు ప్రాజ్ఞునియందు ఏకీభావమును పొందుదురు. ఈసాదృశ్యముచేత ప్రాజ్ఞమకారములకు ఏకత్వము (యుక్తమే).

ఎవ్వఁడీవిషయము నెఱుంగునో అట్టి విద్వాంసుఁడు పొందెడిఫల మేమనఁగా:—

౧. ఈజగము నంతయు కొలుచుచున్నాఁడు అనఁగా జగద్ధాత్మ్యము నెఱుంగుచున్నాఁడని యర్థము.

౨. అపీతి యనఁగా జగత్కారణాత్మకుఁడు అగుచున్నాఁడని యర్థము.

ఈమంత్రత్రయమునందు అవాంతరఫలవచనము (అనఁగా విశ్వుఁడు అకారమని ఎఱింగిన ఇట్టి ఫలము కలుగు ననియు, తైజసుఁడు ఉకార మని ఎఱింగిన ఇట్టిఫలము కలుగు ననియు, ప్రాజ్ఞుఁడు మకార మని ఎఱింగిన ఇట్టి ఫలము కలుగు ననియు విడివిడి గా ఫలమును బోధించుట) ప్రథానసాధన మగు ఓంకారముయొక్క స్తుతి నిమిత్తమే యని గ్రహింప వలయును.

వివరణము:—విశ్వుని అకారముగా నెఱింగిన ఇట్టి ఫలము కలుగు ననియు, తైజసుని ఉకారముగా నెఱింగిన ఇట్టి ఫలము కలుగు ననియు, ప్రాజ్ఞుని మకారముగా నెఱింగిన ఇట్టి ఫలము కలుగు ననియు వేర్వేఱుగాఁ జెప్పఁబడినను వేర్వేఱు ఉపాసనలు మాత్రము కావు. బ్రహ్మధ్యానసాధనభూత మగు ఓంకారముయొక్క స్తుతియందే వానికి తాత్పర్యము కాని ఉపాసనాభేదములుగాఁ జెప్పుటయందు మాత్రము తాత్పర్యము కాదు.

గౌడపాదకారికాః ౧౯.

అత్రైతే శ్లోకా భవంతి:—

మూ. విశ్వస్యాత్మత్వవివక్షాయామాదిసామాన్యముత్కటమ్,

మాత్రాసంప్రతిపత్తౌ స్యాదాప్తిసామాన్యమేవ చ.

పద. విశ్వస్య అత్యవివక్షాయాం ఆప్తిసామాన్యం ఉత్కటమ్, మాత్రాసంప్రతిపత్తౌ స్యాత్ ఆప్తిసామాన్యం ఏవ చ. ౯౯

టీ. విశ్వస్య=వైశ్వానరునకు, అత్యవివక్షాయాం = మాత్రాసంప్రతి పత్తౌ స్యాత్ = అకారమాత్రాత్వమును చెప్పుచుండఁగా, ఆప్తిసామాన్యం=ఆప్తిత్వసామాన్యము, ఉత్కటం= స్పష్టము, ఆప్తిసామాన్యం ఏవ చ=ఆప్తిసామాన్యమున్నూ స్పష్టమే.

తా. విశ్వఁడనఁగా వైశ్వానరుఁడు. అకారమాత్ర అని ఎప్పుడు చెప్పఁబడునో అప్పుడు ఆప్తిత్వసామాన్యము సుస్పష్టముగఁ గనంబడుచున్నది.(కారికయందుగల "అత్యవివక్షాయాం"అను పదమునకు వ్యాఖ్యానమే'మాత్రా సంప్రతిపత్తౌ స్యాత్' అనుపదము. వైశ్వానరుఁడు అకారమాత్రుఁడు అని చెప్పఁబడినప్పుడే ఆప్తిసామాన్యమున్నూ స్పష్టమే యని చకారమువలన గ్రహించునది.

వివరణము:—ఈకారిక "జాగరితస్థానఃవ" అను ౯ వ మంత్రమునకు (చూ౦౭ వ పుట) వివరణరూపము. ఈశ్రుతియందు చెప్పఁబడినవిషయమే మఱల భాష్యరూప కారికలందు సైతము చెప్పఁబడుచున్నది. భాష్యశైలి ననుసరించియే "అత్యవివక్షాయాం" అను పదమునకు వ్యాఖ్యానప్రాయముగ 'మాత్రా సంప్రతిపత్తౌస్యాత్' అని ఈకారిక యందు ప్రయోగింపఁబడినది.

గౌ. కారికా ౨౦

మూ. తైజసస్యోత్కర్షవిజ్ఞాన ఉత్కర్షో దృశ్యతే స్ఫుటమ్,
మాత్రాసంప్రతిపత్తౌ స్యా దుభయత్వం తథావిధమ్. ౨౦

పద. తైజసస్య ఉత్కర్షవిజ్ఞానే ఉత్కర్షః దృశ్యతే స్ఫుటమ్, మాత్రా సంప్రతిపత్తౌ స్యాత్, ఉభయత్వం తథావిధమ్. ౨౦

టీ. తైజసస్య = తైజసునకు, ఉత్కర్షవిజ్ఞానే మాత్రాసంప్రతిపత్తౌ = ఉకార మాత్రత్వమును చెప్పుచుండఁగా, ఉత్కర్షః = అతిశయము, స్ఫుటం దృశ్యతే = స్ఫుటముగాఁ గనంబడుచున్నది. ఉభయత్వం చ = ఉభయత్వమును, తథావిధం = అట్టిదే.

తా. తైజసుఁడు ఉకారమాత్ర అనిచెప్పుటచేత అతిశయము స్ఫుటముగాఁ గనం బడుచున్నది. అట్లే ఉభయత్వమును సుస్పష్టమే. తక్కినదంతయు మొదటివలెనే.

వివరణము:—'ఉత్వవిజ్ఞానే' అనుపదమునకు వ్యాఖ్యానమే 'మాత్రా సంప్రతిపత్తౌ' అని భాష్యశైలిననుసరించి చెప్పఁబడినది.

గౌ. కారికా ౧౦

మూ. మకారభావే ప్రాజ్ఞస్య మానసామాన్యముత్కటమ్,
మాత్రాసంప్రతిపత్తౌ తు లయసామాన్యమేవచ. ౧౦

పద. మకారభావే ప్రాజ్ఞస్య మానసామాన్యం ఉత్కటమ్, మాత్రా సంప్రతిపత్తౌ తు లయసామాన్యం ఏవ చ. ౧౦

టీ. ప్రాజ్ఞస్య = ప్రాజ్ఞునియొక్క, మకారభావే మాత్రాసంప్రతిపత్తౌ తు=మకార మాత్రవిజ్ఞానమునందు, మానసామాన్యం = మానసామాన్యము, ఉత్కటం = స్పష్టము, లయసామాన్యం ఏవచ = లయసామాన్యమును, (స్పష్టమే.)

తా. ప్రాజ్ఞుఁడు మకారమాత్ర కావున మితియు లయమును ఈరెండును మకార ప్రాజ్ఞులకు సమానమే.

గౌ ౧౦, ౧౧ మంత్రములయొక్క వివరణమే ౧౦, ౧౧ కారికలు. కావున వీనికి ప్రత్యేకవివరణమును అమంత్రములకడనే (మాపుట ౬౨—౬౪ లందు చూడ వలయును.

గౌ. కారికా. ౧౨

మూ. త్రిషు ధామసు యత్తుల్యం సామాన్యం వేత్తి నిశ్చితః,
సపూజ్యశ్చ సర్వభూతానాం వంద్యశ్చైవ మహామునిః. ౧౨

పద. త్రిషు ధామసు యత్ తుల్యం సామాన్యం వేత్తి నిశ్చితః, సః పూజ్యః సర్వభూతానాం వంద్యః చ ఏవ మహామునిః.

టీ. త్రిషు = జాగ్రత్, స్వప్న, సుషుప్తులనెడి మూఁడయిన, ధామసు = స్థానము లందుగల, యత్ = ఏ, తుల్యం = (పాదములకు అకార ఉకార మకారమాత్రలకు గల)

సమానత్వమును, సామాన్యం = ఆప్తి, ఉత్కర్ష, మితి యనెడి సామాన్యమును, యః = ఎవ్వఁడు, వేత్తి = తెలిసికొనుచున్నాఁడో, నిశ్చితః = నిశ్చయజ్ఞానముగల, సః = వాఁడే, మహామునిః = మహాముని, సర్వభూతానాం = సర్వభూతములకు, పూజ్యః = పూజ్యుఁడును, వంద్యః చ ఏవ చ = వంద్యుఁడును, (అగుచున్నాఁడు.)

తా. జాగ్రత్ స్వప్న సుషుప్తి లను స్థానత్రయమునందు విశ్వతైజస ప్రాజ్ఞరూప పాదములకును అకార ఉకార మకారములకును గల తుల్యత్వమును, ఆప్తి, ఉత్కర్ష, మితులనెడి సామాన్యమును ఎఱింగి ఇది ఇట్టిదని నిశ్చితజ్ఞానము గలవాఁడెవఁడో వాఁడే సర్వభూతములకు పూజ్యుఁడు, వాఁడే వంద్యుఁడు అతఁడే లోకమునందు మహాముని, అనఁగా బ్రహ్మవేత్త.

ఆత్మపాద, ఓంకారమాత్రా వివరణ పథకము.

ఆత్మ పాదములు	ఓంకార మాత్రలు	సామాన్యగుణము	తత్ఫల శ్రుతి
విశ్వుఁడు	అ	౧. ప్రథమత ౨. సర్వవ్యాపకత్వము	౧. ప్రాథమ్యత్వము ౨. సర్వకామావాప్తి
తైజసుఁడు	ఉ	౧. ఉత్కృష్టత ౨. మధ్యస్థత్వము	౧. జ్ఞానవిస్తారప్రాప్తి ౨. శత్రుమిత్రసమభావము ఇతనివంశమునందు బ్రహ్మవేత్త కానివాఁడు జనింపఁడు
ప్రాజ్ఞుఁడు	మ	౧ మాపకత్వము ౨. లయకారణత్వము	౧. సర్వజ్ఞత్వము ౨. సర్వకారణత్వము

గౌ. కారికా. ౨౩

మా. అకారో నయతే విశ్వమూకారశ్చాపి తైజసం,
మకారశ్చ పునః ప్రాజ్ఞం నామాత్రే విద్యతే గతిః. ౨౩

పద. అకారః నయతే విశ్వం ఉకారః చ అపి తైజసం, మకారః చ పునః ప్రాజ్ఞం న అమాత్రే విద్యతే గతిః.

టీ. అకారః = అకారము, విశ్వం = విశ్వుని, నయతే = పొందించుచున్నది, ఉకారః చ = ఉకారము, తైజసంఆపి (నయతే) = తైజసుని పొందించుచున్నది. మకారః పునః = మకారము, ప్రాజ్ఞం (నయతే) = ప్రాజ్ఞుని పొందించుచున్నది, అమాత్రే = మాత్రారహితమగు, ఓంకారమునందు. గతిః = గమనము, నవిద్యతే = లేదు.

తా. పెనుకచెప్పఁబడిన (ఉభయగత) సామాన్య (ధర్మ) ములచేత ఆత్మపాదములగు వైశ్వానర తైజస ప్రాజ్ఞులకు ప్రణవమాత్రలగు అకార ఉకారములతోడను ఏకత్వమును భావించి ఆయోంకారము నెవ్వఁడు ధ్యానించుచుండునో ఆట్టివానిని అకారము విశ్వుని పొందించును, అనఁగా అకారప్రధానమగు ఓంకారమును ధ్యానించునట్టి విద్వాంసుఁడు వైశ్వానరుఁ డగునని అర్థము. అట్లే ఉకారము తైజసుని పొందించును. మకారము ప్రాజ్ఞుని పొందించును. (అనఁగా ఉకారప్రధానమగు ఓంకారమును ధ్యానించునట్టి వాఁడు తైజసుని, హిరణ్యగర్భుని పొందును. మకారప్రధానమగు ఓంకారమును ధ్యానించునట్టివాఁడు ప్రాజ్ఞుని, అవ్యాకృతుని పొందును. తత్తద్రూపుఁడగును.) మకారము క్షీణమయినపిదప బీజభావము నశించినందువలన అమాత్ర మగు ఓంకారమునందుగతియే ఎచ్చటను లేదని భావము.

వివరణము:—మకారము క్షీణించుట యనఁగా:—

౧. స్థూలప్రపంచము, జాగరితవిశ్వుఁడు, అకారమాత్ర;

౨. సూక్ష్మప్రపంచము, స్వప్నము, తైజసుఁడు, ఉకారమాత్ర;

౩. స్థూలసూక్ష్మప్రపంచకారణము, సుషుప్తి, ప్రాజ్ఞుఁడు మకారమాత్ర;

అకారమాత్రను ఉకారమునందును, ఉకారమాత్రను మకారమునందును, లయమొనర్పవలయును. పిదప మకారమాత్రను సైతము అమాత్ర మగు ఓంకారమునందు

లయ మొనర్చి సర్వ మోంకారమే యని ధ్యానించు వానికి ఆఓంకారమే పరిశుద్ధ బ్రహ్మమని ఆచార్యుఁడుపదేశింపగా పూర్వోక్త సర్వవిభాగమునకు నిమిత్తభూతమగు అజ్ఞానమే మకారము కావున అట్టి మకారము నశించిన పిదప తానే పరిశుద్ధబ్రహ్మ మగుచున్నాఁడు కావున మఱొక్కచోటికి గమనము లేదని భావము.

భాష్యవ్యాఖ్యానములందు వ్యష్ట్యభిమానులగు విశ్వ, తైజస, ప్రాజ్ఞులనే చెప్పియున్నారు. అయినను సమష్ట్యభిమానులగు విరాట్టు, హిరణ్యగర్భ, అవ్యాకృతు లనుగూడ గ్రహించి విశ్వునకు తైజసునియందును, తైజసునకు ప్రాజ్ఞునియందునువలెనే విరాట్టునకు హిరణ్యగర్భునియందును, హిరణ్యగర్భునకు అవ్యాకృతునియందును లయ మును చెప్పుటయే తదభిప్రాయము.

ఉపనిషన్మంత్రము. ౧౨

మూ. అమాత్రశ్చతుర్థోఽవ్యవహార్యః ప్రపంచోపశమ శ్శివో ఒద్వైత ఏవ మోంకార ఆత్మైవ సంవిశత్యాత్మనాఽఽత్మానం య ఏవం వేద. ౧౨

మాండూక్యోపనిషత్ సమాప్తా.

పద. అమాత్రశ్ చతుర్థః అవ్యవహార్యః ప్రపంచోపశమః శివః అద్వైతః ఏవం ఓంకారః ఆత్మా ఏవ సంవిశతి ఆత్మనా ఆత్మానం యః ఏవం వేద. ౧౨

టీ. అమాత్రశ్ = మాత్రారహిత మగు, ఓంకారః = ఓంకారము, చతుర్థః = తురీయమగు, ఆత్మాఏవ = ఆత్మయే, అవ్యవహార్యః = వ్యవహరింపశక్యముకానిది. ప్రపంచోపశమః = సర్వానర్థమూలభూత మగు ప్రపంచముయొక్క ఉపశమముగలది. శివః = పరమానందస్వరూప మైనది. అద్వైతః ఏవ = ద్వైతవిరహిత మైనది. యః = ఎవ్వఁడు, ఏవం = ఈవిధముగా, వేద = ఎఱుఁగునో (సః = వాఁడు) ఆత్మనా = ఆత్మచేత ఆత్మానం = ఆత్మస్వరూపమును, సంవిశతి = పొందుచున్నాఁడు.

తా. అమాత్ర మనఁగా (అకారాది) మాత్రలు లేనిది ఓంకారము (అనఁగా చతుర్థము—అనఁగా తురీయ మగు ఆత్మమాత్ర మే.

అభిధానాభిధేయ రూపము లగు వాక్కు మనస్సులు తీర్ణించుటచేత అవ్యవహార్య మగుచున్నది. ప్రపంచోపశమమును, మంగళస్వరూపమును, అద్వైతమును ఓంకారమే యగుచున్నది.

ఈవిధముగా ఓంకారమాత్రలు ఆత్మపాదములు ఒక్కటియే అని ఎఱింగినవాని చేత ప్రయుక్తమగు త్రిమాత్రమగు ఓంకారము మాత్రలను పాదములను తనయందు లీనమొనర్చుకొని స్వరూపముచేతనే పారమార్థికమగు ఆత్మస్వరూపమును పొందుచున్నాఁడు.

పరమార్థవిదు లగు బ్రహ్మవేత్తలు మూఁడవదియగు బీజభావమును దహించి ఆత్మయందు ప్రవిష్టులయినవారు కావునను, తురీయంనియందు బీజభావము లేకపోవుటవలనను వారికి పుట్టుకయే లేదు.

ఇది రజ్జువేగాని సర్పముకాదు అని తెలిసినపిదప రజ్జువునం దైక్యమైన సర్పము తద్వివేకులకు మఱల బుద్ధిసంస్కారమువలన పుట్టఁజాలదుగదా.

ఉత్తమాధికారులుకాక మందమధ్యమాధికారులయి బ్రహ్మప్రాప్తి మార్గగాములయి ఆత్మప్రాప్తికి సాధనభూతముగా ఓంకారమాత్రలు ఆత్మపాదములు సమానములే యని ఎఱింగి ఉపాసించువారలకు ఓంకారము బ్రహ్మప్రాప్తికి ఆలంబన మగుచున్నది. ఈవిషయము శ్రీగౌడపాదాచార్యుల వారిచేత "అశ్రమా స్త్రివిధా హీనా" (అద్వైతప్రకరణము ౧౬ కారిక) అనుచోట మున్ముందు చెప్పఁబడఁబోవుచున్నది.

గౌడపాదకారికలు

అత్రైతే శ్లోకా భవంతి:—

గౌ. కా. ౨౮.

మూ. ఓంకారం పాదశో విద్యా త్పాదా మాత్రా న సంశయః,
ఓంకారం పాదశో జ్ఞాత్వా న కించిదపి చింతయేత్.

పద. ఓంకారం పాదశః విద్యాత్ పాదాః మాత్రాః న సంశయః, ఓంకారం పాదశః జ్ఞాత్వా న కిం చిత్ అపి చింతయేత్.

టీ. ఓంకారం = ఓంకారమును, పాదశః = పాదములుగా, విద్యాత్ = తెలిసి కొనవలయును, పాదాః=పాదములే, మాత్రాః = మాత్రలు, న సంశయః=సందేహము లేదు. ఓంకారం=ఓంకారమును, పాదశః = పాదములుగా, జ్ఞాత్వా= తెలిసికొని, కించిత్ అపి = కించిత్పదయోజనమును, న చింతయేత్ = చింతింపనక్కఱలేదు.

తా. వెనుకచెప్పఁబడిన "అమాత్ర శ్చతుర్థో ఽవ్యవహార్యః" (మాండూ ౧౨-వ మంత్రము ౬౯-వ పుట) అనెడి శ్రుత్యర్థవ్యాఖ్యానప్రాయములగు నీకారికలు (శ్రీగౌడ పాదాచార్యకృత మాండూక్యమంత్ర వ్యాఖ్యాన రూపములు) వెనుక మాండూక్యశ్రుతి ౯. ౧౦. ౧౧. శ్రుతులందు చెప్పఁబడిన సామాన్యధర్మములచేత పాదములే మాత్రలనియు, మాత్రలే పాదములనియు (తెలిసికొనియున్నారము కావున) ఓంకారమును పాదములుగా తెలిసికొనవలయును. ఈవిధముగా ఓంకారమును తెలిసికొన్నయెడల తాను కృతార్థుఁడగుచున్నాడు కావున దృష్టార్థమయినట్టిగాని అదృష్టార్థమయినట్టిగాని ప్రయోజనమును కొంచెమైనను అతఁడు తలపెట్టఁగూడదు.

గౌ. కా. ౨౯.

మూ. యుంజీత ప్రణవే చేతః ప్రణవో బ్రహ్మ నిర్భయం,
ప్రణవే నిత్యయుక్తస్య న భయం విద్యతే క్వచిత్. ౨౯

పద. యుంజీత ప్రణవే చేతః ప్రణవః బ్రహ్మ నిర్భయం, ప్రణవే నిత్యయుక్తస్య న భయం విద్యతే క్వచిత్.

టీ. ప్రణవే=ప్రణవమునందు, చేతః=మనస్సును, యుంజీత=చేర్పవలయును. ప్రణవః=ప్రణవమే, నిర్భయం=భయరహితమగు, బ్రహ్మ = బ్రహ్మము, ప్రణవే = ప్రణవమునందు, నిత్యయుక్తస్య = ఎల్లప్పుడు యుక్తుఁడయియుండువానికి, క్వచిత్ = ఒకానొక చోటను, భయం=భయము, న విద్యతే = ఉండదు.

తా. ఈవెనుకటిమంత్రములచేత వ్యాఖ్యాతమయినట్టియు, పరమార్థమయినట్టియు ప్రణవమునందు (సాధకుఁడు) మనస్సును పొందింపవలయును. ప్రణవమే నిర్భయమగు బ్రహ్మము, అట్టిప్రణవమునందు ఎల్లప్పుడు యుక్తుఁడయి యుండువానికి దేనివల్లనుండియుం భయములేదు. ఇందులకు శ్రుతిప్రమాణము;—'విద్వాన్న బిభేతి కుతశ్చన' (అర్థ. విద్వాంసుఁడగువాఁడు దేనివల్లనుండియు భయపడఁడు.)

గౌ. కా. ౨౬.

మూ. ప్రణవోఽహ్యాపరం బ్రహ్మ ప్రణవశ్చ పర స్మృతః.
అపూర్వోఽనంతరోఽబాహ్యోఽనపరః ప్రణవోఽవ్యయః. ౨౬

పద. ప్రణవః హి అపరం బ్రహ్మ ప్రణవః చ పరః స్మృతః, అపూర్వః అనంతరః అబాహ్యః అపరః ప్రణవః అవ్యయః.

టీ. ప్రణవః హి=ప్రణవమే, అపరంబ్రహ్మ = అపరబ్రహ్మము, ప్రణవః చ = ప్రణవమే, పరః=పరబ్రహ్మమనియు, స్మృతః = చెప్పఁబడుచున్నది. ప్రణవః=ప్రణవమే అపూర్వః = అపూర్వమును, ప్రణవః=ప్రణవమే, అనన్తరః = అనంతరమును, అబాహ్యః= అబాహ్యమును, అనపరః = అనపరమును, అవ్యయః = అవ్యయమును, (అని) స్మృతః= చెప్పఁబడుచున్నది.

తా. ప్రణవమే పరాపరబ్రహ్మస్వరూపము. పరమార్థముగా ఓంకారమాత్రలు అత్మపాదములు తీసిపఁగా పరుఁడగు ఆత్మయే బ్రహ్మ మగును.

అపూర్వ మనఁగా:—పూర్వము—కారణము లేనిదనుట.

అనంతర మనఁగా:—భిన్నజాతీయ మగునది మఱొకటి లేని దనుట.

అబాహ్య మనఁగా:— వేఱగు బాహ్యపదార్థము లేనిదనుట.

అనపర మనఁగా:—మఱొక కార్యము దీనికి లే దనుట.

ఉప్పుగల్లునకు లోపల వెలుపల నంతట ఉప్పునిరస మెటుల నుండునో అదేవిధముగా ఆత్మస్వరూప మగుప్రణవము బాహ్యాభ్యంతరములందు అజ మని యభిప్రాయము.

ఇందులకు శ్రుతిప్రమాణము:—సబాహ్యాభ్యంతరో హ్యజఃి.

వివరణము:—బ్రహ్మమునకున్ను ప్రణవమునకున్ను అభేద మిచట గ్రహింపఁ బడినది. మంద మధ్యమాధికారులకు పరాపర బ్రహ్మోపాసకముగ ప్రణవము ధ్యేయ మగు ననియు, ఉత్తమాధికారులకు,సర్వవిశేషశూన్యమును ఏకరసమును అగు ఏబ్రహ్మము గలదో అట్టి బ్రహ్మముగనే ప్రణవము జ్ఞానగమ్య మగుచున్న దని అభిప్రాయము.

గౌ. కా. —౭౭

మూ. సర్వస్య ప్రణవోహ్యాది ర్మధ్య మన్తస్తథైవచ,
ఏవం హి ప్రణవం జ్ఞాత్వా వ్యశ్నుతే తదనన్తరమ్, ౭౭

పద. సర్వస్య ప్రణవఃి హి ఆదిఃి మధ్యం అన్తఃి తథా ఏవ చ, ఏవం హి ప్రణవం జ్ఞాత్వా వ్యశ్నుతే తదనన్తరమ్.

టీ. ప్రణవఃి = ప్రణవము, సర్వస్య = సకలప్రపంచమునకు, ఆదిఃి = ఆది, తథైవ = అదేవిధముగా, మధ్యం అంతఃిచ=స్థితియు లయమును (ప్రణవమే), ప్రణవం= ప్రణవమును, ఏవంహి = ఈవిధముగా, జ్ఞాత్వా = ఎఱింగి, తదనన్తరం = ఆప్రణవతాదాత్మ్యభావమును, వ్యశ్నుతే = పొందుచున్నాఁడు.

తా. అది, మధ్య, అంతము లనఁగా ఉత్పత్తి స్థితి ప్రళయములు. మాయా గజము, రజ్జుసర్పము, ఎండమావులనీరు, స్వప్నమువలె పుట్టుచున్న ఆకాశాదిప్రపంచమున కంతయుం ఇంద్రజాలకుఁడు మున్నగువారలే ఉత్పత్తిస్థితి లయములకు కారణభూతు లెట్లగుచున్నారో అట్లే ప్రపంచమునకు ప్రణవము మాయాని మున్నగువారివలె కారణభూత మగుచున్నది. ఇటుల నెఱింగినవాఁడు వెంటనే ఆయాతభావమును పొందుచున్నాఁడు.

వివరణము:—రజ్జువు, ఊషరక్షేత్రము మున్నగునవి స్వయముగా వికారవిరహితము లయియున్నను చూచువారు తమ యజ్ఞానముచేతనే అచ్చట సర్పము జలప్రవాహము మున్నగువానిని కల్పించుకొనినను జ్ఞానముచేత మఱల ఆభ్రాంతి తొలఁగిపోఁగా స్వస్వరూపముతో రజ్జువు మున్నగునవిగా వారికిఁ గనంబడును. అయినను ఈసర్వాదికముయొక్క ఉత్పత్తిస్థితి లయములకు రజ్జువే యధిష్ఠాన మగుచున్నది. అదేవిధముగా బ్రహ్మస్వరూప మగు ప్రణవమే సకలజగత్తునకు అధిష్ఠానమగుటచేతను అజ్ఞానవశముచేత జగదుత్పత్తి స్థితి లయములు కలుగుచున్నటుల తోఁచుచుండుటచేతను, ఆప్రణవము నీవిధముగా నెఱింగినవాఁడు బ్రహ్మత్వభావమును పొందును.

గౌ. కా. 3ర

మూ. ప్రణవం హీశ్వరం విద్యాత్సర్వస్య హృది సంస్థితం,
సర్వవ్యాపినమోంకారం మత్వా ధీరో న శోచతి. 3ర

పద. ప్రణవం హి ఈశ్వరం విద్యాత్ సర్వస్య హృది సంస్థితం, సర్వవ్యాపినం ఓంకారం మత్వా ధీరః న శోచతి.

టీ. ప్రణవం = ప్రణవమును, సర్వస్య = అందఱియొక్క, హృది=హృదయము నందు, సంస్థితం = ఉన్న, ఈశ్వరం = ఈశ్వరునిగా, విద్యాత్ = తెలిసికొనవలయును. ధీరః=బుద్ధిమంతుఁడు, ఓంకారం=ఓంకారమును, సర్వవ్యాపినం = అంతట వ్యాపించినదానినిగా, మత్వా = తలంచి, న శోచతి = దుఃఖింపఁడు.

తా. సకలప్రాణిజాతముయొక్క స్మృతిప్రత్యయాస్పద మగు హృదయమునందున్న ఈశ్వరునిఁగానే ప్రణవము నుపాసింపవలయును. ఆకాశమువలె అంతట వ్యాపించియున్నట్టి ఓంకారమును అసంసారియగు ఆత్మగా నెఱింగిన బుద్ధిమంతునకు శోకింపఁదగిన నిమిత్తమే లేదు కావున (అతఁడు) శోకింపఁడు. ఇందులకు శ్రుతిప్రమాణములు:—'తరతి శోకమాత్మవిత్' మున్నగునవి.

వివరణము:—బ్రహ్మదేవుఁడు మొదలుకొని అత్యంతసూక్ష్మాకారముగల పిపీలికవఱకుఁగల జంతుజాలమునకుఁగల సుఖదుఃఖాదులకు సాక్షాత్కారస్థానము హృదయము. ఈశ్వరుని అట్టి హృదయమునందున్నవానినిగా ధ్యానించుట మందమధ్యమాధికారులకు

విధింపఁబడినది. ఉత్తమాధికారియగువాఁడు దేశకాలాద్యవచ్ఛిన్నవస్తుదర్శి కావున అతని కెట్టి శోకములేదని బోధించునట్టి శ్రుతులగు 'తత్ర కో మోహ: క శోక ఏకత్వ మనుపశ్యత:' మున్నగు వాని యర్థమే 'సర్వవ్యాపినమాశానం మత్వా ధీరో న శోచతి' అను శ్లోకార్థమునందు చెప్పఁబడినది. ఇది శిష్యు త్తమాధికారినిఁగూర్చి చెప్పఁబడినది. భాష్యమునందు 'తరతి శోకమాత్మవిత్' అనెడి శ్రుతిని ఉదహరించి ఆదిశబ్దమును ప్రయోగించియున్నారు కావున అట్టి యర్థమునే బోధించెడి

శ్రు. భిద్యతే హృదయగ్రంథి శ్ఛిద్యంతే సర్వసంశయా:,
క్షీయంతే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే.

మున్నగు శ్రుతులును అనుగృహీతములు.

గౌ. కా. ౭౯

మూ. అమాత్రోఽనన్తమాత్రశ్చ ద్వైతస్యోపశమశ్శివ:,
ఓంకారో విదితో యేన స మునిర్నేతరో జనః ౭౯

పద. అమాత్ర: అనంతమాత్ర: చ ద్వైతస్య ఉపశమ: శివ:, ఓంకార: విదిత: యేన స ముని: న ఇతర: జన:.

ఇతి శ్రీమాండూక్యోపనిషదర్థపరాయాం గౌడపాదీయ
కారికాయాం ప్రథమమాగమప్రకరణమ్.

ఓం తత్సత్.

టీ. అమాత్ర: = మాత్రావిరహితమయినట్టియు, అనంతమాత్ర:చ = అంతము లేని పరిచ్ఛిత్తి కలిగినట్టియు, ద్వైతస్య = ద్వైతమునొక్క, ఉపశమ: = ఉపశమమయినట్టియు, (కావుననే) శివ: = కల్యాణస్వరూపమయినట్టియుం, ఓంకార:=ఓంకారము, యేన = ఎవ్వనిచేత, విదిత: = తెలిసికొనఁబడినదో, స:=వాఁడే, మున:=ముని, ఇతర: = వేఱయిన, జన:=జనుఁడు (శాస్త్రవేత్తయయినను,) న=(ముని) కాఁడు.

తా. మాత్రారహితమయినట్టియు, తురీయమైనట్టియు ఓంకారము అనంత మాత్రము. మాత్ర యనఁగా ఇంతమాత్రమయినదని పరిచ్ఛేదము. అట్టి పరిచ్ఛేదము లేనిది.

అనంతమాత్రము = ఇంతమాత్రమైనది యిది యని నిర్ణయించి చెప్పుటకు వీలులే దని భావము. అనర్థాత్మకములగు సర్వవిధద్వైతములు లేక పరమానందాత్మకస్వరూపము కలిగి యుండుటచేత శివ మనంబడుచున్నది. ఇట్టి యోంకారమును ఈ మాండూక్యశ్రుతికారి కలందు వివరింపఁబడినదానిని ఎవ్వఁ డెఱుంగునో అట్టివాఁ డాపరమార్థతత్త్వమును సర్వదా స్మరించుచుండును కావున అతఁడే ముని యని చెప్పఁబడును. ఈ యోంకార తత్త్వము నెఱుంగనివాఁడు శాస్త్రవేత్తయైనను 'ముని' యని చెప్పుటకు అర్హుఁడు కాఁడాలఁడు.

వివరణము:—ప్రణవార్థతత్త్వమును ఎఱింగినవానికే జననమరణరహిత మగు పరమపురుషార్థము సిద్ధించును కాని తద్విద్యావిరహితులకు పరమపురుషార్థసిద్ధి లేదు. యథోక్త బ్రహ్మవిద్యావిరహితులగువారలు శాస్త్రజ్ఞు లయినప్పటికిని వారు బహిర్ముఖు లగుటచేత పరమపురుషార్థమును పొందఁజాలరు. ఈకారికయందు ప్రణవవేత్తయొక్క స్తుతియు తెలియనివాని నిందయు చెప్పఁబడినది.

గౌడపాదకారికాయుత మగు మాండూక్యోపనిషత్తునందు

ఆగమ మనుపేరుగల ప్రథమప్రకరణము సమాప్తము.

గౌడపాదకారికాసు, వైతథ్యప్రకరణమ్.

ద్వితీయ ప్రకరణము

మూ. వైతథ్యం సర్వభావానాం స్వప్న ఆహుర్మనీషిణః,
అంతస్థానాత్తు భావానాం సంవృతత్వేన హేతునా. ౧

పద. వైతథ్యం సర్వభావానాం స్వప్నే ఆహుః మనీషిణః, అంతస్థానాత్ తు భావానాం సంవృతత్వేన హేతునా.

టీ. స్వప్నే = స్వప్నావస్థయందు (గల),, సర్వభావానాం = బాహ్యములును ఆధ్యాత్మికములును అగు సర్వపదార్థములకు, మనీషిణః=విద్వాంసులు, భావానాం=పదార్థములు, అంతఃస్థానాత్ = శరీరాంతర్భాగమునందుండుటవలనను, సంవృతత్వేన = సంకుచితమయిన, హేతునా = హేతువుచేతను, వైతథ్యం = అసత్యత్వమును, ఆహుః= పలుకుచున్నారు.

తా. వెనుకటి ప్రకరణమునందు "ఏకమేవాద్వితీయంబ్రహ్మ" మున్నగు శ్రుతి ప్రమాణములవలన (బ్రహ్మము అద్వితీయమనువిషయము స్పష్టీకరింపఁబడినది.) అట్టిబ్రహ్మ పరిజ్ఞానము కలిగినపిదప ద్వైతము నిలువఁ జాల దను విషయము చెప్పఁబడినది. (కాని) ఈచెప్పుట కేవలము శాస్త్రప్రమాణము ననుసరించి మాత్రమే ఆగమమను ప్రథమ ప్రకరణమునందు చెప్పఁబడినది.

(బ్రహ్మము అద్వితీయమనియు ద్వైతము మిథ్య యనియు అనెడి) విషయము యుక్తిచేతసైతము నిర్ణయింపవచ్చు ననువిషయమును బోధించుటకుఁగాను ద్వితీయ ప్రకరణము ఆరంభింపఁబడుచున్నది. వైతథ్యము = వితథముయొక్కభావము వైతథ్యము, అనిత్యమనియర్థము. దేనికి ? స్వప్నమునందుఁ గనంబడునట్టి సర్వ=అనఁగా బాహ్యాధ్యాత్మికములగు సకలభావములకు పదార్థములకువిద్వాంసులు (అసత్యత్వమును) చెప్పుచున్నారు.

అసత్యత్వమును చెప్పుటకు హేతువు ఏమనఁగా:—

స్వప్నమునందు తోఁచునట్టిపర్వతములు, ఏనుఁగులు, మున్నగుపదార్థములు శరీరాంతర్భాగమునందు గదా గనంబడును. కావున ఆపదార్థములు అసత్యములే యగును.

(శరీరాంతర్భాగమునం దున్నంత మాత్రముచేతనే పదార్థములకు అసత్యత్వమును చెప్పనెడల) గృహాదికమునొక్కలోపల నుండెడి ఘటాదికము సైతము అసత్యమగును గదా యని సంశయించి హేత్వంతరమునుచెప్పుచున్నాఁడు. శరీరాంతర్భాగము (మిక్కిలి) సంకుచితము కావున (అచట ఏమియుం నుండఁజాలదు.) మిక్కిలి సంకుచితమగు ప్రదేశమునందుఁగల దేహాంతర్నాడులందు పర్వతము ఏనుఁగు మున్నగునవి యుండఁ జాలవుగదా! దేహమునందు పర్వతముండదుగదా!

వివరణము:—మనదేహమునందు పర్వతము రథము మున్నగునవి లేనప్పుడు తదంతర్గతములును అతిసూక్ష్ములును అగు దేహనాడులందు రథాదికనులుండనే యుండఁజాల వనుట వేఱుగా చెప్పనే అక్కఱలేదు గదా?

మూ. అదీర్ఘత్వాచ్చ కాలస్య గత్వా దేశాన్న పశ్యతి,
ప్రతిబుద్ధశ్చ వై సర్వాన్తస్మిన్దేశే న విద్యతే. ౫

టీ. కాలస్య = కాలము, అదీర్ఘత్వాత్ చ = అల్పమగుటవలన, గత్వా = (అచటికి) పోయి, దేశాన్ = ప్రాగాదిదేశములను, నపశ్యతి = చూడఁడు. ప్రతిబుద్ధః = మేల్కొనిన, సర్వాన్=అందఱు, తస్మిన్=ఆ, దేశే=స్థానమునందు, నవిద్యతేచవై = ఉండుటలేదు గదా.

తా. (మొకటి కారికయందు) దేహాంతర్భాగము మిక్కిలి అల్పావకాశముగలది యగుటచేత అచట రథములు పర్వతములును ఉండుట అసంభవమగు కావున స్వప్నగత పదార్థములు అసత్యములని భావించుట యుక్తము కావచ్చును. కాని స్వప్నమునందు దేహమునకు వెలుపలనే దేశదేశాంతరములకుఁబోయి అచ్చటి పదార్థములను గాంచుచున్నాఁడు. కావున తత్పదార్థములు సత్యములే యనెడి సంశయమును డోహించి తత్పరిహారము ఈకారికయందు చెప్పఁబడుచున్నది.)

స్వప్నమునందుఁ గనంబడుచున్న పదార్థములకు శరీరాంతర్భాగమునందుఁగల అతిసంకుచితప్రదేశము స్థాన మనుట తగదు. ఏల యనఁగా ప్రాగ్దేశమునందు నిద్రిం

చినవాఁడు ఉత్తరదేశములందు స్వప్నముల గాంచుచున్నటుల గనంబడుచున్నదిగదా యని ఆశంకించి (సమాధానము) చెప్పఁబడుచున్నది:—

దేహమునుండి (బయలువెడలి) దేశాంతరమునకుఁ జని స్వప్నములఁ గాంచుట లేదు. ఏల యనఁగా నిద్రించినవెంటనే తన శరీర మున్న ప్రదేశమునకు నూరామడ దూరమునందుండి ఒకనెల నడచినగాని పొందఁజాలని ప్రదేశమునందు స్వప్నములఁ జూచుచున్నవానివలె గనంబడును. అంతదూరమునందుఁగల ప్రదేశమునకు పోవుటకుఁగాని వచ్చుటకుఁగాని అవకాశమే లేదు. ఈ వున స్వప్నమునందు కాలము అత్యల్పమగుటచేత దేశాంతరమునకు పోవుటయే లేదు. మఱియుం స్వప్నమును గాంచినవారలు మేల్కాంచిన వెంటనే తాము స్వప్నము గాంచినచోట నుండుటలేదు. స్వప్నమునందు దేశాంతర మునకు తానుపోవుటయే నిజమగునేని తా నెచ్చట స్వప్నము గాంచునో అచ్చటివారలు సైత మితఁడచటికి వచ్చినటుల గుర్తు పట్టవలయును. ఇటుల గుర్తుపట్టుటలేదు. రాత్రి నిద్రించినవాఁడు స్వప్నమునందు పగటియందు సూర్యుఁడు మున్నగుపదార్థములను గాంచుచున్నాఁడు. తాను కలయందెవ్వరితోడ కలసిమెలసియున్నటుల కల గనునో వారు సైత మితనితోడ కలసిమెలసి యున్నటుల గ్రహించి తీరవలయును. కాని అటుల గ్రహింపఁబడుట లేదు. అట్లే వా రితనితోడ కలసియే యుందురేని నిన్నప్పుడు అచటఁ గాంచితి మని చెప్పియుందురు. ఇటుల చెప్పుటలేదు. కనుక స్వప్నమునందు దేశాంతర మునకుఁ బోవుటయే లేదు.

వివరణము:—రాత్రి తాను నిద్రించియున్న సమయమునందు కలను గాంచును. ఆకలయందు సూర్యుని చూచును. నిద్రించునప్పుడు తన జ్ఞానకర్మేంద్రియములు ముకుళిత ములయియున్నను కలలో వస్తువులను చూచును, శబ్దములను వినును, పదార్థముల నాఘ్రా ణించును, రసముల నాస్వాదించును, పరుండియేయున్నను పాదములచేత నడచును, ఒంట రియై నిద్రించియున్నను పలువురితోడ కలసిమెలసియున్నటుల కలగాంచును. కావున అట్టిపనులను సలుపుటకు తగినకాలము, ప్రదేశము, సహాయులు, లేకపోయినను అట్టి పను లను స్వప్నమునందు అందఱు అనుభవించుచునే యున్నారు. అయినను అవి మిథ్య లనియే భావము.

మూ. అభావశ్చ రథాదీనాం శ్రూయతే న్యాయపూర్వకమ్,
వైతథ్యం తేన వై ప్రాప్తం స్వప్న ఆహుః ప్రకాశితమ్. 3

పద. అభావః చ రథాదీనాం శ్రూయతే న్యాయపూర్వకమ్, వైతథ్యం తేన వై ప్రాప్తం స్వప్నే ఆహుః ప్రకాశితమ్. 3

టీ. స్వప్నే = స్వప్నమునందు (గనంబడుచున్న) రథాదీనాం = రథము మున్నగు పదార్థములకు, అభావః = అభావము, న్యాయపూర్వకం = యుక్తిపూర్వకముగ, శ్రూయతే = శ్రుతి చెప్పుచున్నది. తేన = ఆహేతువుచేత, వైథ్యం = (పదార్థములకు) అసత్యత్వము, ప్రాప్తం, వై=పొందఁబడినది (అని), ప్రకాశితం=ప్రకాశముగా, ఆహుః = (బ్రహ్మవేత్తలు) చెప్పుచున్నారు.

తా. మఱియు స్వప్నదృశ్యములగు పదార్థము లీచెప్పఁబోవు హేతువుచేత సైతము అసత్యములే (యగుచున్నవి) ఏల యనఁగా:—స్వప్నమునందు గనంబడుచున్న రథాది పదార్థములకు అభావమును యుక్త్యనుసారము శ్రుతియే స్వయముగ బోధించుచున్నది:—న తత్ర రథా న రథయోగాః నపన్థానోభవంత్యథరథాన్ రథయోగాన్ పథ స్సృజతే, నతత్రాఽఽనందాముదః ప్రముదో భవంత్యథా ఽఽనందా న్ముదః ప్రముద స్సృజతే నతత్ర వేశాంతాః పుష్కరిణ్యాః స్రవంత్యో భవంత్యథవేశాంతా న్పుష్కరిణీ స్సృవంతీ స్సృజతే సహికర్తా. (బృహ. ర. 3. ౧౦.)

శరీరాంతర్భాగము అతిసంకుచితము మున్నగు యుక్తులచేతనే ప్రాప్తమయిన అభావమును స్వప్నమునందు ఆత్మ స్వయంజ్యోతిస్స్వరూపము గలది యని పూర్వోక్త విషయానువాదిని యగు శ్రుతి స్పష్టీకరించుచున్న దని బ్రహ్మవేత్తలు పలుకుచున్నారు.

వివరణము:—జాగ్రదవస్థయందు ఆదిత్యాదిప్రకాశములు వాగాది జ్యోతిస్సులు వేర్వేఱుగ నుండుటచేత తత్కాలమునందు జరుగుచున్న సకలవ్యవహారములు వాని సహాయముచేతనే ఏర్పడుచున్నవనియు తోఁచవచ్చును కావున ఆత్మచైతన్యబలముచేతనే ఈవ్యవహారమంతయు జరుగుచున్నదని నిర్ణయించుట అందఱికు శక్యముకాదు. స్వప్నమునందు సూర్యాదిజ్యోతిస్సులు లేకపోయినను సకలవ్యవహారములు జరుగుచున్నవి కావున అటుల జరుగుటకు ఆత్మచైతన్యమే నిమిత్తముకాని నిమిత్తాంతర మేదియు లేదు కావున

'ఆత్మ స్వయంజ్యోతిస్స్వరూపము' అని తెలుపుటకే 'నతత్ర రథా' ఇత్యాది బృహదారణ్యక శ్రుతి ఉదహరింపఁబడినది. ఈ శ్రుతిమాత్రము న్యాయసిద్ధమయిన స్వప్నమిథ్యాత్వమునే అనువాదించుచున్నను, ఆవాక్యమునకు వెనుకటివాక్యమునందును ముందును ఆత్మ "స్వయంజ్యోతి స్స్వరూపము" అను విషయమే గలదు:—

శ్రుతి:—అస్య లోకస్య సర్వావతో మాత్రా మపాదాయ స్వయం విహత్య స్వయం నిర్హాయ స్వేన భాసా స్వేన జ్యోతిషా ప్రస్వపిత్యత్రాయం పురుషస్స్వయం జ్యోతిర్భవతి. బృహ. ౪. 3. ౯.

మా అంతస్థానా త్తు భేదానాం తస్తా జ్జాగరితే స్మృతమ్,
యథా తత్ర తథా స్వప్నే సంవృతత్వేన భిద్యతే. ౪

పద. అంతస్థానాత్ తు భేదానాం తస్తాత్ జాగరితే స్మృతం, యథా తత్ర తథా స్వప్నే సంవృతత్వేన భిద్యతే. ౪

టీ. యథా = ఏవిధముగా, తత్ర = ఆ, స్వప్నే = స్వప్నమునందు, (దృశ్యానాం=కనంబడుచున్న) భావానాం = పదార్థములకు, వైతథ్యం = మిథ్యాత్వము (కలుగుచున్నదో), తథా = అదేప్రకారము. జాగరితేఽపి=జాగ్రత్తునందును, దృశ్యత్వం = దృశ్యత్వము, భవతి = (పదార్థములకు) అగుచున్నది. తస్మాత్ = అందువలన, జాగరితేఽపి=జాగ్రత్తునందుఁ, భేదానాం = పదార్థములకు (వైతథ్యం = మిథ్యాత్వము) స్మృతం = (ఉపనిషదాది ప్రమాణములవలన) (తెలియఁబడుచున్నది) తు = అయితే, భేదానాం = పదార్థములకు, అంతస్థానాత్ = శరీరమునకు లోపలఁయుండుటవలనను, సంవృతత్వేనచ = సంవృతత్వముచేతనున్ను, భిద్యతే = భేదముమాత్రము గలదు.

తా. (ఇదివఱకు స్వప్నదృశ్యములు మిథ్యాభూతములని నిర్ణయింపఁబడినది. ఇఁక జాగ్రత్పదార్థములు కూడ మిథ్యాభూతము లని నిర్ణయింపఁబడుచున్నది.):—

౧. జాగ్రద్దృశ్యమానములు అనఁగా జాగ్రదవస్థయందుఁ దోఁచుచున్న పదార్థములు మిథ్యాభూతము లని } ప్రతిజ్ఞ. ౧

౨. దృశ్యములగుటచేత నని — హేతువు. ౨

౩. స్వప్నదృశ్యములవలె అని — దృష్టాంతము. ౩

౪. స్వప్నమునందు గనంబడుచున్న పదార్థము లెటుల మిథ్యాభూతములో అట్లే జాగ్రద్దృశ్యములుకూడా మిథ్యాభూతములు అని } హేతూపనయనము ౪

౫. కనుక జాగ్రత్పదార్థములుకూడ మిథ్యాభూతము లని నిగమనము ౫

స్వప్నదృశ్యపదార్థములకును జాగ్రద్దృశ్యపదార్థములకును భేద మేమనఁగా స్వప్న దృశ్యపదార్థములు అంతస్థితములగుటచేతను జాగ్రద్దృశ్యపదార్థములు సంవృతత్వములగుట చేతను భేదము.

దృశ్యత్వమును అనిత్యత్వమును రెంటికిన్నీ సమానమే.

మూ. స్వప్నజాగరితే స్థానే హ్యేక మాహుర్మనీషిణః,
భేదానాం హి సమత్వేన ప్రసిద్ధేనైవ హేతునా. ౫

పద. స్వప్నజాగరితే స్థానే హి ఏకం ఆహుః మనీషిణః, భేదానాం హి సమత్వేన ప్రసిద్ధేన ఏవ హేతునా. ౫

టీ. భేదానాం = భావములు, ప్రసిద్ధేన = ప్రసిద్ధమయిన, సమత్వేన = సమానమయిన, హేతునా ఏవహి = హేతువుచేతనే, స్వప్నజాగరితే స్థానే = స్వప్నజాగరిత స్థానములు, (రెండును) ఏకం = ఒక్కటియే, హి=అని, మనీషిణః = విద్వాంసులు, ఆహుః = చెప్పుచున్నారు.

తా. స్వప్నజాగ్రవస్థలందుఁ గలపదార్థములు రెండును దృశ్యములుగా నున్నవను సుప్రసిద్ధమయిన హేతువుచేతనే మిథ్యాభూతము లను విషయమును విద్వాంసులంద ఱంగీకరించుచున్నారు. ప్రథమప్రకరణమునందు "స్వప్ననిద్రాయుతావాద్యౌ" (ఆగమ ప్రకరణం. ౧౮. కారిక చూ. పుట ౫౫) అనిచెప్పఁబడిన కారికయం దీయర్థము కొంత సూచితమయి యున్నది.

మూ. ఆదావన్తే చ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా,
వితథైస్సదృశాస్సన్తోఽవితథా ఇవ లక్షితాః. ౬

పద. ఆదౌ అంతే చ యత్ న అస్తి వర్తమానే అపి తత్ తథా, వితథైః సదృశాః సంతః అవితథాః ఇవ లక్షితాః.

టీ. యత్ = ఎయ్యది, ఆదౌ = ఆదియందును, అంతేచ = అంతమునందును, న అస్తి = లేదో, తత్ = అది, వర్తమానే అపి = వర్తమానకాలమునందును, తథా = అట్లే (లేదనుట) వితథైః = అసత్యములతో, సదృశాః సంతః = సమానముగా నున్నవి అయి, అవితథాఇవ = అసత్యములుగా ఉన్నవానివలె, లక్షితాః = చూడఁబడుచున్నవి.

తా. జాగ్రద్దృశ్యము లగుపదార్థములు మిథ్యాభూతము లనుటకు యుక్త్యంతరము చెప్పఁబడుచున్నది.—జాగ్రత్సమయమునందు దృశ్యములగు పదార్థములు అసత్యములు. (ఏల యనఁగా) ఏవస్తువునకు ఆదియందును అంతమునందును ఏమియుం నుండదో అట్టి ఎండమావులు మున్నగునవి మధ్యకాలమునందును లేవనియే నిశ్చితము. అట్లే ఈజాగ్రద్దృశ్యము లగు పదార్థములును ఆద్యంతములందు ఏమియు లేనివే కావున మిథ్యాభూతములగు ఎండమావులతోడ పోల్చదగియున్నవియే అయినను ఆత్మవేత్తలు కాని మూఢులచేత మాత్రము ఆపదార్థములు సత్యములుగాఁ జూడఁబడుచున్నవి.

వివరణము:—స్వప్నకల్పితము లగు పదార్థములవలె జాగ్రత్పదార్థములుకూడ కల్పితములే యనుట యుక్తియుక్తము కాదు. ఏలయనఁగా ఇది ఘటము ఇది పటము అను ప్రతీతివ్యవహారమునందు సత్యముగాఁ దోఁచుచున్నదే అని సంశయమేర్పడగా 'గంధర్వనగర మున్నది' అని చెప్పినప్పుడు ఆవాక్యము పామరజనులచేత పలుకఁబడుచున్నవిధముగా జగత్సత్యత్వము సైతము మూఢులచేతనే చూడఁబడునుగాని ఆత్మవేత్తలచేత గ్రహింపఁబడ దని తెలిసికొనవలయును.

మూ సప్రయోజనతా తేషాం స్వప్నే విప్రతిపద్యతే,
తస్తా దాద్యంతవత్త్వేన మిథ్యైవ ఖలు తే స్మృతాః. 2

పద. సప్రయోజనతా తేషాం స్వప్నే విప్రతిపద్యతే, తస్మాత్ ఆద్యంతవత్త్వేన మిథ్యా ఏవ ఖలు తే స్మృతాః.

టీ. తేషాం = ఆజాగ్రద్దృశ్యములకు, సప్రయోజనతా = ప్రయోజనము కలిగియుండుట, స్వప్నే = స్వప్నమునందు, విప్రతిపద్యతే = విరుద్ధముగానుండును. తస్మాత్ = అందువలన, ఆద్యంతవత్త్వేన = ఆద్యంతములు కలిగియుండుటచేత, తే = ఆపదార్థములు, మిథ్యాఏవ = మిథ్యాభూతములనియే, స్మృతాః ఖలు = చెప్పఁబడినవి గదా.

తా. పూర్వ:—స్వప్నదృశ్యము లగు పదార్థములవలెనే జాగ్రద్దృశ్యము లగు పదార్థములును మిథ్యాభూతములని చెప్పినమాట న్యాయముకాదు. ఏలయనఁగా జాగ్రద్దృశ్యములగు అన్న, పాన, వాహనాదులు క్షుత్పిపాసాదినివారకములయి గమనాగమనాదికార్యములకు సహాయభూతములయి ప్రయోజనసమన్వితము లయియున్నవి. స్వప్నపదార్థములకు మాత్రము ఇట్టిప్రయోజనములేదు కావున స్వప్నదృశ్యములవలెనే జాగరిత దృశ్యములును అసత్యము లనుకొనుట మిాయూహామాత్రమేగాని యథార్థముమాత్రము కాఁజాలదు.

సమా:—అట్లనుట తగదు. ఏలయనఁగా జాగ్రద్దశయందొనర్చిన అన్నపానాదికమునకు కలిగిన సప్రయోజనవత్త్వము స్వప్నమునందు విరోధించుచున్నది. జాగ్రత్సమయమునందు కడుపార భుజించి జలపానమొనర్చి తృప్తుఁడయి దప్పికలేక నిద్రించినవాఁడు తాను క్షుత్పిపాసాపరవశుఁడయి అహోరాత్రమంతయు ఉపవసించియున్నటుల కల గనుచున్నాఁడు. అట్లే కలయందు భుజించి జలము ద్రావి మేల్కాంచినవాఁడు క్షుధాతురుఁడును పిపాసాతురుఁడును అగుచున్నాఁడు కావున జాగ్రద్దృశ్యములకుకూడ స్వప్నమునందు ప్రయోజనము గనంబడుటలేదు. కావున స్వప్నదృశ్యములకువలెనే జాగ్రద్దృశ్యములకును మిథ్యాత్వవిషయమై సంశయ మక్కఱలేదు. ఈస్వప్నజాగ్రద్దృశ్యములు రెంటియందును ఆద్యంతము సమానమే కావున ఆరెండును మిథ్యాభూతములే యని చెప్పఁబడినవి.

వివరణము:—ఈకారికయందు జాగ్రద్దశయందు పదార్థములకు సప్రయోజనత్వము కలదనియుఁ స్వప్నపదార్థముల కట్టి సప్రయోజనత్వము లేదనియు చెప్పఁబడిన విరోధమునకు తగిన సమాధానము చెప్పఁబడినది.

స్వప్నపదార్థములు జాగ్రద్దశయందు మనకు గోచరింపనంతమాత్రముచేత మనము వానిని మిథ్యలనుగా భావించితిమేని అదేవిధముగా జాగ్రత్పదార్థములు సైతము స్వప్నమునందు గోచరించుటలేదు కావున వైవానివలెనే ఇవియు మిథ్యాభూతములే యని గ్రహించితీరవలయును.

మూ. అపూర్వాం స్థానిధర్మో హి యథా స్వర్గనివాసినాం,

తా నయం ప్రేక్షతే గత్వా యత్థైవేహ సుశిక్షితః. ౮

పద. అపూర్వం స్థానిధర్మ్మ హి యథా స్వర్గనివాసినాం, తాఁ అయం ప్ర ఈక్షతే గత్వా యథా ఏవ ఇహ సుశిక్షితః.

టీ. అపూర్వం=(స్వప్నమునందు) అపూర్వదర్శనము, స్వర్గనివాసినాం యథా= స్వర్గమునందు నివసించువారలకు వలె, అపూర్వం హి=అపూర్వముగదా, ఇహ=ఇచ్చట, సుశిక్షితః=సుశిక్షితుఁడగువాఁడు, యథా=ఏవిధముగా, గత్వా = (ఆయాప్రదేశములకు) పోయి, తాఁ = (అచ్చటి)పదార్థములను, ప్రేక్షతే = చూచుచున్నాఁడో, (తథాఏవ= అట్లే) అయం=ఈస్వప్నద్రష్ట, (తాఁ = ఆస్వప్నస్థపదార్థములను) గత్వా = (ఆస్వప్న ప్రదేశమునకుఁ) బోయి, ప్రేక్షతే = చూచుచున్నాఁడు.

తా. పూర్వ:—స్వప్నజాగ్రత్పదార్థములు సమానములే యగుటవలన స్వప్నపదా ర్థములవలెనే జాగ్రత్పదార్థములును అసత్యములే యనుట దృష్టాంతవిరోధము, ఎట్లనఁగా జాగ్రద్దశయందు గనంబడుపదార్థములే స్వప్నమునందు గనంబడుటలేదు. ఇఁక నేమన తత్సమయమునందు అపూర్వములు, అసంభవములుగావానిని కూడఁ గాంచుచున్నాఁడు. శానును నాల్గుపంతములుగల తెల్లయేనుఁగునందు ఎనిమిదిభుజములుగలవాఁడయి కూర్చుండి యున్నటుల కలగాంచును, మఱియు నిదేవిధముగా అపూర్వములగు వానిని స్వప్నము లందుఁ గాంచుచున్నాఁడు. కావున (అసంభవములగు వస్తువులు గలిగియుండుటచేత స్వప్నపదార్థములు అసత్యములు) అట్టి స్వప్నపదార్థములవలె జాగ్రత్పదార్థములు అసత్య ములుకావు; సత్యములేను. కావున స్వప్నపదార్థములవలె జాగరితపదార్థములును అసత్య ములనుట అయుక్తము.

సమా:—స్వప్నస్థానమునందుండి అపూర్వములనుగాంచుట ఆస్వప్నద్రష్టయొక్క స్వతస్సిద్ధమగు ధర్మముకాదు తత్ స్థానమునందుఁ గలధర్మము స్వర్గనివాసులగు ఇంద్రాది దేవతలకు సహస్రాక్షత్వాదిధర్మములు తత్స్థానిధర్మము లెట్లో అట్లే స్వప్నద్రష్టకు మాత్రమే అపూర్వదర్శనము స్థానిధర్మముకాని చైతన్యమువలె స్వతస్సిద్ధమయిన ధర్మము మాత్రము కాదు. ఈవిధములయినట్టియు, అపూర్వములయినట్టియు, స్వచిత్తవికల్పములను ఈస్థానియయిన స్వప్నద్రష్ట స్వప్నస్థానమును పొంది నేర్పరియగువాఁడు మంచిమా

ర్గము ననుసరించి దేశాంతరమునకుఁ బోయి అచటివిశేషముల నెటుగాంచునో అటులఁ
జూచుచున్నాఁడు. కావున స్థానిధర్మము లగు రజ్జు సర్ప మృగతృష్ణికాదు లెటుల
అసత్యముఁగో అట్లే స్వప్నదృశ్యములగు అపూర్వములును స్థానిధర్మములే కావునఅసత్య
ములే యగుచున్నవి.

కనుక స్వప్నదృష్టాంతము యక్తమే యగుచున్నది.

వివరణము:—జాగ్రద్దశ స్వప్నదశతో సమానము కాదనుటకుఁగాను అపూర్వ
ములును అసంగతములును అగు విషయములు ఆస్వప్నదశయందు తోఁచుచున్నవను
ఆక్షేపము చెప్పఁబడినదికాని అట్టి యపూర్వదర్శనము స్వప్నద్రష్టయొక్క ధర్మము
కాదనియు, స్వప్నస్థానమునందుఁ గలధర్మమనియు సమాధానము జెప్పఁబడినది. స్వప్న
దృశ్యములవలెనే జాగ్రద్దృశ్యములును అసత్పదార్థములే యని నిరూపింపఁబడినవి.

మూ. స్వప్నవృత్తా వపి త్వంతశ్చేతసా కల్పితం త్వసత్,
బహిశ్చేతో గృహీతం స ద్దృష్టం వైతథ్యమేతయోఃం. ౯

పద. స్వప్నవృత్తౌ అపి తు అంతఃచేతసా కల్పితం తు అసత్, బహిఃచేతో
గృహీతం సత్ దృష్టం వైతథ్యం ఏతయోఃం.

టీ. స్వప్నవృత్తౌ అపితు=స్వప్నవృత్తియందును, అతఃం = లోపల, చేతసా=చిత్త
ముచేత, కల్పితం=కల్పితమయినది, అసత్ = అసత్తనియు, బహిఃం చేతోగృహీతం =
బాహ్యేంద్రియ సమన్వితచిత్తముచేత గ్రహింపఁబడినది, సత్ =సత్యమనియు(చెప్పఁబడు
చున్నదిగదా) ఏతయోఃం=ఈరెండింటికిని వైతథ్యం= అసత్యము, దృష్టం=గనంబడు
చున్నది.

తా. అపూర్వపదార్థసందర్శనము కలుగుటచేత స్వప్నముకంటె జాగ్రద్దశ విలక్షణ
మయినదను పూర్వపక్షమునకు తగిన సమాధానము వెనుకటి కారికయందు చెప్పబడినది.
మఱల నీకారికయందు జాగ్రత్పదార్థములు స్వప్నపదార్థతుల్యములే యను విషయమే
వివరింపఁబడుచున్నది.

స్వప్నసమయమునందు ఆస్వప్నములో మనస్సునందు సంకల్పించుకొనినది
క్షంకల్పానంతరక్షణమునందే నశించుచున్నది కావున అసత్యమనియు, బాహ్యేంద్రియ

సమన్వితచేతోగృహీతమగు ఘటాదికము సత్యమనియు మనము అసత్యమని భావించెడి స్వప్నమందును సత్యాసత్యవిభాగము ఏర్పఱుపఁబడియున్నది. కావున అంతర్బహిశ్చేతఃకల్పితములగు స్వప్నజాగ్రత్పదార్థములకు అసత్యత్వము దృష్టమే యగుచున్నది.

మూ. జాగ్రద్వృత్తావపి త్వంత శ్చేతసా కల్పితం త్వసత్,
బహి శ్చేతోగృహీతం సమ్యక్తం వైతథ్యమేతయోఃం. ౧౦

పద. జాగ్రద్వృత్తే ఆపి తు అంతఃచేతసా కల్పింత తు అసత్, బహ్యా చేతో గృహీతం సత్ యుక్తం వైతథ్యం ఏతయోఃం. ౧౦

టీ. జాగ్రద్వృత్తే అపి = జాగ్రద్వృత్తియందును, అంతఃచేతసా కల్పితంతు = లోపలమనస్సు చేత కల్పించినదిమాత్రము, అసత్ =అసత్యము. బహిఃచేతోగృహీతం తు = బాహ్యమునందు చిత్తముచేత గ్రహింపఁబడినదిమాత్రము, సత్ = సత్యము. ఏతయోఃం= ఈరెండింటికి, వైతథ్యం = అసత్యము, యుక్తం = న్యాయము.

తా. జగద్వృత్తియందు మనోరథరూపముగా కల్పించుకొనినది అసత్యమనియు, బాహ్యవిషయమునందు గ్రహించుచున్నవి సత్యములనియు ఇటుల వ్యవహరించుకొను చున్నారు కాని ఈసత్యాసత్యములు రెండును అసత్యములే యనుట న్యాయము. ఏల యనఁగా అంతశ్చిత్తమునందుగాని బహిశ్చిత్తమునందుగాని రెండును కల్పితములే కావున. రెండును అసత్యములే.

మూ. ఉభయోరపి వైతథ్యం భేదానాం స్థానయో ర్యది,
క ఏతాన్ బుధ్యతే భేదాన్ కోవై తేషాం వికల్పకఃం. ౧౧

పద. ఉభయోఃం అపి వైతథ్యం భేదానాం స్థానయోఃం యది, కఃఏతాన్ బుధ్యతే భేదాన్ కఃం వా తేషాం వికల్పకఃం.

టీ. ఉభయోఃం = స్వప్నజాగ్రత్తులనురెండైన, స్థానయోఃం = స్థానములయందుగల, భేదానాం = పదార్థములకు, వైతథ్యంయది = అసత్యత్వమును చెప్పినయెడల, ఏతాన్ భేదాన్ =ఈభేదములను, కఃబుధ్యతే=ఎవ్వఁడు తెలిసికొనుచున్నాఁడు? తేషాం=ఆపదార్థములకు, కఃం=ఎవ్వఁడు, వికల్పకఃవై = వికల్పకుఁడు?

తా. పూర్వపక్షి యడుగుచున్నాఁడు:-స్వప్నజాగ్రత్స్థానములందుఁ గల పదార్థములు అసత్యములే యగునెడల అంతశ్చిత్తకల్పితములును, బహిశ్చిత్తకల్పితములును అగు ఈపదార్థముల నెవ్వఁడు తెలిసికొనుచున్నాఁడు? వానికిఁ వికల్పకుఁ డెవ్వఁడు? స్మృతిజ్ఞానములకు ఎవ్వఁడు ఆలంబనము? అని యభిప్రాయము. ఎవ్వఁడు లేదందువా? నిరాత్మవాదము సిద్ధించునుగదా!

మూ. కల్పయత్యాత్మనాఽఽత్మానమాత్మా దేవ స్స్వమాయయా,
స ఏవ బుధ్యతే భేదా నితి వేదాన్తనిశ్చయః. ౧౩

పద. కల్పయతి ఆత్మనా ఆత్మానం ఆత్మా దేవః స్వమాయయా, సః ఏవ బుధ్యతే భేదాన్ ఇతి వేదాంతనిశ్చయః. ౧౩

టీ. దేవః = స్వయంప్రకాశుఁడగు, ఆత్మా=ఆత్మ, స్వమాయయా = స్వకీయ మాయాసాహాయ్యముచేత, ఆత్మనా = తనచేతనే, ఆత్మానం = ఆత్మను, కల్పయతి = కల్పించుకొనుచున్నాఁడు. సఃఏవ=వాఁడే, భేదాన్ = భేదములను, బుధ్యతే = తెలిసికొనుచున్నాఁడు. ఇతి=ఇట్లని, వేదాంతనిశ్చయఃవేదాంతసిద్ధాంతము.

తా. సమాధానము:—స్వయంప్రకాశమానస్వరూపుఁడగు ఆత్మస్వమాయచేతనే తనయందే రజ్జువునందు సర్పాదికమునువలె వక్ష్యమాణములగు విశ్వతైజస ప్రాజ్ఞాది భేదములను కల్పించుకొనుచున్నాఁడు. స్వయముగా తానే వానిని తెలిసికొనుచున్నాఁడు. ఇది ఉపనిషద్రహస్యము. జ్ఞానస్మృతులకు ఆశ్రయభూతమయినది మఱియొక్కటిలేదు. జ్ఞానస్మృతులురెండును వైనాశికులు తలఁచునట్లు నిరాశ్రయములుగా నుండఁజాలవు. వైనాశికు లనఁగా బౌద్ధులు.

వివరణము:—వెనుకటి "ఉభయోరపి వైతథ్యం" అను ౧౧ వ కారిక పూర్వపక్ష రూపము. ఆపూర్వపక్షమునకు ఈకారిక సమాధానరూపమని ఎఱుఁగవలయును.

మూ. వికరోత్యపరాన్ భావా నన్తశ్చిత్తే వ్యవస్థితాన్,
నియతాంశ్చ బహిశ్చిత్త ఏవం కల్పయతే ప్రభుః. ౧౩

పద. వికరోతి అపరాన్ భావాన్ అంతః చిత్తే వ్యవస్థితాన్, నియతాన్ చ బహిః చిత్తః ఏవం కల్పయతే ప్రభుః. ౧౩

టీ. ప్రభుఃపరమాత్మ, అంతఃచిత్తే = చిత్తమునందు, వ్యవస్థితాన్ = (వాసనా రూపముచేత) ఉన్నట్టియు, అపరాన్‌భావాన్ = లౌకికములగు శబ్దాదిపదార్థములను, నియతాన్ చ=నియతములగు పృథివ్యాదిపదార్థములను, అనియతములగు విద్యుదాదిపదార్థములను, బహిఃచిత్తఃన్ (సన్)=బహిశ్చిత్తుఁడయి, వికరోతి=నానాప్రకారముగా సృజించుచున్నాఁడు. ఏవం=ఈవిధముగా, కల్పయతే=సృజించుచున్నాఁడు.

తా. పరమేశ్వరుఁడు ఏవిధముగా సంకల్పించి సృజించుచున్నాఁడను విషయము చెప్పఁబడుచున్నది.—ప్రభువయిన పరమాత్మ తన హృదయమునందు వాసనారూపముచేత అవ్యాకృతము లయియున్నట్టియు లౌకికములగు శబ్దాదిపదార్థములను, మఱియు శాస్త్రీయములగు ధర్మాధర్మపాపపుణ్యాది పదార్థములను, నియతములయిన పృథివ్యాది పదార్థములను, అనియతములు అనఁగా కల్పనాకాలమాత్రస్థాయులగు విద్యుదాదిపదార్థములను బహిశ్చిత్తుఁడయి నానాప్రకారములుగ సృజించుచున్నాఁడు. అట్లే అంతశ్చిత్తుఁడయి మనోరథాదిలక్షణములగు పదార్థములను కల్పించుచున్నాఁడు.

వివరణము:—లోకమునఁదు కుంభకారుఁడు తా నొకకుండను చేయఁదలంచునెడల ప్రథమమున తాను నిర్మింపఁదలఁచిన కుండయొక్క యాకారమును తన హృదయమునందు నిశ్చయించుకొని పిదప ఆహృదయమునందు తలంచినదానినే వెలుపల నామరూపములతోడ నిర్మించును. అట్లే పరమేశ్వరుఁడును మాయాలక్షణమగు తన చిత్తమునందు నామరూపముల చేత అవ్యక్తమయియున్న స్రష్టవ్యపదార్థములను ప్రథమమున తానెట్టి యాకారముతో సృజింపఁదలఁచియున్నాఁడో ఆయాకారమును తన మనస్సునందు ఆలోచించుకొని పిదప అందఱకు తెలియునట్టి సాధారణరూపముతోడ సృజించుచున్నాఁడు. ఇది సృష్టియొక్కక్రమము.

మూ. చిత్తకాలా హి యేఽన్తస్తు ద్వ్యయకాలాశ్చ యే బహిఃs,
కల్పితా ఏవ తే సర్వే విశేషో నాన్యహేతుకఃs. ౧౪

పద. చిత్తకాలాఃs హి యే అంతఃs తు ద్వ్యయకాలాఃs చ యే బహిఃs, కల్పితాఃs ఏవ తే సర్వే విశేషఃs న అన్యహేతుకఃs. ౧౪

టీ. అంతఃశబ్దలోపల, యేతు=ఏయవి, చిత్తకాలాఃచిత్తకాలములో, యే=ఏయవి, బహిఃశబ్దవెలుపల, ద్వయకాలాఃచ=ద్వయకాలములో, తేసర్వే=అవియన్నియు, కల్పితాఃఏవ=కల్పితములే, విశేషఃశబ్దకాలవిశేషము, అన్యహేతుకఃశబ్దకల్పితముగాదని నిరూపించుహేతువుగలది, నశబ్దకాదు.

తా. ఇదివఱకు స్వప్నమునందు గనంబడునది ఎటులమిథ్యయో అట్లే జాగరిత చిత్తస్పందనముచేత పరికల్పితమయినదియు, అసత్యమే యని నిర్ణయించిన నిర్ణయము యింకను నిర్ధారితముకాలేదని ఆశంకించుచున్నాఁడు.

పూర్వ:—బాహ్యపదార్థములు అన్యోన్యపరిచ్ఛేద్యములయి (కల్పనాకాలమునందే గాక తదుత్తరకాలమునందును) గనంబడుచున్నవి. ఇట్టి బాహ్యపదార్థములు కేవలచిత్త పరిచ్ఛేద్యములయి చిత్తపరికల్పిత కల్పనాకాలమునందే తోఁచెడి స్వప్నపదార్థములకంటె విలక్షణము లయియున్నవి. కావున (చిత్తకాలములకంటె ద్వయకాలములు విలక్షణము లగును. సమానములుకావు.)

సమా:—ఇట్టి యభిప్రాయము సరికాదు. ఏయవి కేవలము లోపలనే చిత్తపరిచ్ఛేద్యములో అవి చిత్తకాలము లగును. చిత్తపరికల్పితకాలముదక్కఁ పరిచ్ఛేదకమగు ఇతరకాలము వేనికి లేదో అవియే చిత్తకాలములు. కల్పనాకాలమునందే లభించునవి (తరువాత ఉండనివి) యని భావము.

ద్వయకాలములనఁగా భేదకాలములు. (మనస్సుయొక్కఁ) వెలుపల ఏయవిగనంబడునో ఆవి భేదకాలములు) అన్యోన్యపరిచ్ఛేద్యములు. ఎట్లనఁగా:—ఁ. పాలు పిండునంతవఱకు దేవదత్తుఁడచటనున్నాఁడు.—అతఁడెంతకాలమున్నాఁడో అంతవఱకు పాలుపితుకుచున్నాఁడు; ఎంతవఱకు పాలు పిండుచున్నాఁడో అంతవఱకు దేవదత్తుఁడున్నాఁడు. ఇటుల పరస్పర పరిచ్ఛేద్యపరిచ్ఛేదకభావము బాహ్యపదార్థములకుఁ గలదు. కావున అవి ద్వయకాలములు.

లోపలచిత్తకాలములు, వెలుపల ద్వయకాలములు ఇవియన్నియుం కల్పితములే. బాహ్యపదార్థములు ద్వయకాలము లను విశేషము కలిగియున్నంతమాత్రముచేత కల్పితత్వములు కావని చెప్పవలనుపడదు. కావున ఇచ్చటసైతము స్వప్నదృష్టాంతము సిద్ధించుచునే యున్నది.

వివరణము:—చిత్తకాలములు:—యే మనస్యంత ర్హనోరథమాత్రరూపా భావాస్తే చిత్తకాలాఃభవంతి=ఏయవికేవలము మనస్సులోపల మనోరథమాత్రములే అగు భావములో అవి చిత్తకాలములు, కల్పనాకాలమునందే మనస్సునందు తోచునవియై వెలుపల గనంబడుటలేదు. కావున చిత్తకాలము లనంబడును.

ద్వ్యయకాలములు:—యే మనసో బహి రుపలభ్యంతే తే భేదకాలాఃకాలస్య భేదో భేదకాలఃస యేషాం తే తథోక్తాఃమనస్సునకు వెలుపల గనంబడు పదార్థములు భేదకాలములు. భేదకాలములే 'ద్వ్యయకాలములు' అనంబడును. ఉదాహరణమునందు 'గోదోహనపర్యంతము దేవదత్తుఁడుండును' అని చెప్పునప్పుడు ఎంతవఱకు ఆవును పాలుపితుకుచున్నారో అంతవఱకు దేవదత్తుఁడుండుననియు, దేవదత్తుఁడుండునంతవఱకు పాలును పితుకుదు రనియు అన్యోన్యపరిచ్ఛేదకత్వము బాహ్యపదార్థములకు ప్రస్ఫుటముగా నున్నది. బాహ్యవస్తువులు మనఃకల్పితములయి వెలుపలకూడ గనంబడుచున్నవి. కావున 'ద్వ్యయకాలములు' అనంబడును. కాలభేదము అన్యోన్య పరిచ్ఛేదకత్వమున్నను దృశత్వ, కల్పితత్వములు గలవియగుటచేత మిథ్యాభూతము లేయని భావము.

మూ. అవ్యక్తా ఏవ యేఽంతస్తు స్ఫుటా ఏవ చ యే బహిఃకల్పితా ఏవ తే సర్వే విశేషస్త్విన్ద్రియాంతరే. ౧౬

పద అవ్యక్తాఃఏవ యే అంతఃతు స్ఫుటాఃఏవ చ యే బహిఃకల్పితాఃఏవ తే సర్వే విశేషఃతు ఇంద్రియాంతరే. ౧౭

టీ. యేతు=ఏయవి, అంతఃలోపల, అవ్యక్తాఃఏవతు=అవ్యక్తములయిన (వస్తువులో), యేచ=ఏయవి, బహిఃవెలుపల, స్ఫుటాఃఏవతు=వ్యక్తములయిన (వస్తువులో), తేసర్వే=ఆవస్తువులన్నియు, కల్పితాఃఏవ=కల్పితములే. విశేషఃతు= విశేషమాత్రము, ఇంద్రియాంతరే = ఇంద్రియములును మనస్సును (అగుచున్నవి.)

తా. మనోవాసనామాత్రరూపములయియుండు భావములు లోపల అవ్యక్తములనియు, వెలుపల నేత్రములు మున్నగు ఇంద్రియములద్వారా కల్పితములగు భావములు స్ఫుటములనియు ప్రసిద్ధియున్నను ఇట్టి విశేషము మాత్రము భావములు సత్యములనిచెప్పుటకు మాత్రము తగియుండదు. స్వప్నమునందును ఇటుల గనంబడుచునే యున్నది.

ఈభేదము ఇంద్రియాంతరకృతమే (అనఁగా అంతర్భావములు మనోమాత్రసంబంధములయి వాసనామాత్రరూపములు కావున అవ్యక్తము లనంబడుచున్నవి. బాహ్యభావములు చక్షురాదిబహిరింద్రియ సంబంధములుగలవి కావున స్ఫుటము లనంబడుచున్నవి యని భావము.) కావున జాగ్రద్భావములు సైతము కల్పితములే యని సిద్ధించుచున్నది. (అందఱు మిథ్య యని యంగీకరించిన స్వప్నమునందుసైతము అవ్యక్తస్ఫుటత్వములు ఉన్నటులతోఁచుచున్నను వానిని మనము మిథ్యగానే ఎటుల భావించుచున్నారమో అట్లే జాగ్రద్భావములు సైతము స్ఫుటములుగా మనకుఁ గనంబడుచున్నను స్వప్నపదార్థములతోపాటు మిథ్య లసియే భావించుట యుక్తమే గదా.

మూ. జీవం కల్పయతే పూర్వం తతో భావాన్ పృథగ్విధాన్,
బాహ్యానాధ్యాత్మికాం శ్చైవ యథావిద్యస్తథాస్మృతిః. ౧౬

పద. జీవం కల్పయతే పూర్వం తతః భావాన్ పృథగ్విధాన్, బాహ్యాన్ ఆధ్యాత్మికాన్ చ ఏవ యథా విద్యుః తథా స్మృతిః. ౧౬

టీ. (ఆత్మా=ఆత్మ) పూర్వం = మొదట, జీవం=జీవుని, కల్పయతే = కల్పించుచున్నాఁడు, తతః=పిదప, యథావిద్యుః=వానివాని విజ్ఞానముననుసరించి, తథాస్మృతిః = అట్టిస్మరణముగలవాఁడై, బాహ్యాన్ = బాహ్యములయినట్టియు, ఆధ్యాత్మికాన్ చ ఏవ =ఆధ్యాత్మికములును అగు, పృథగ్విధాన్ = వేఱువేఱగు, భావాన్ = పదార్థములను, కల్పయతే=కల్పించుచున్నాఁడు.

తా. సంశయము:—బాహ్యములును, ఆధ్యాత్మికములును అగు భావములు (అనఁగా పదార్థములు) ఒకటి కొకటి నిమిత్తములు నైమిత్తికములును అగునటుల కల్పనముచేయుటకు హేతు వేమి?

సమాధానము:—ప్రప్రథమమునందు నేను చేయుచున్నాను, నేను సుఖించుచున్నాను. అనురీతిగ హేతుఫలాత్మకుఁడగు జీవుని రజ్జువునందు సర్పమును అజ్ఞానవశమున కల్పించుచున్నటుల అనేవంలక్షణుఁడును పరిశుద్ధుఁడునుఅగు ఆత్మయందుకల్పించుచున్నాఁడు. (అనేవం లక్షణుఁ డనఁగా సుఖదుఃఖములు మున్నగు లక్షణములును, భోక్తృత్వాదిలక్షణములును ఆత్మకు లేవనిభావము) తాను శుద్ధాత్మస్వరూపుడయినను

తనమాయచేత జీవభావమును పొందినవానివలె గనంబడుచున్నాఁడు. "తత్సృష్ట్వా తదే వాను ప్రావిశత్" అనుశ్రుతి ప్రమాణము ననుసరించి స్వయముగానే జీవభావమును పొందుచున్నాఁడు. పిమ్మట ఆజీవునికొఱకు క్రియాకారకఫలభేదముచేత నానావిధము లయినట్టియుయు బాహ్యములయినట్టియు ఆధ్యాత్మికములయినట్టియు ప్రాణాదినానావిధ పదార్థములనుకూడ కల్పించుకొనుచున్నాఁడు.

సంశయము:—ఇటుల కల్పించుకొనుటకు హేతుభూతుఁ డెవఁడు?

సమాధానము:—స్వయంకల్పితుఁడగు జీవుఁడే ఈకల్పనల కన్నిటికి హేతు భూతుఁ డగుచున్నాఁడు. ఈజీవుఁడే ఆయావిజ్ఞానమును స్మృతిని అనుసరించి ఆయా భావములను అనఁగా పదార్థములను కల్పించుచున్నాఁడు.

హేతుకల్పనావిజ్ఞానమువలన ఫలవిజ్ఞానమును
ఆఫలవిజ్ఞానము ననుసరించి హేతుఫలస్మృతియు
ఆహేతుఫలస్మృతివలన తత్స్మృతియు
ఆస్మృతివలన తదర్థక్రియాకారకఫలవిజ్ఞానభేదములను
ఆవిజ్ఞానమువలన తత్స్మృతియు
తత్స్మృతివలన మఱల తద్విజ్ఞానమును

ఇటుల ఇతరేతర నిమిత్తనైమిత్తకములగు పదార్థములను పలువిధములుగా కల్పించు కొనుచున్నాఁడు.

వివరణము:—జీవుఁడుకల్పించే కల్పనలయొక్క వివరము చెప్పఁబడుచున్నది:—అన్నపానాదులను స్వీకరించుటవలన తృప్తికలుగుచున్నది. అన్నపానాదులను స్వీకరింపని యెడల తృప్తి కలుగఁజాలదు. అనువిషయము అన్వయ వ్యతిరేకములచేత సుస్పష్టముగా తెలియవచ్చుచుండుటచేత భోజనాదికము తృప్తికి హేతుభూతమనెడి కల్పనావిజ్ఞానము ప్రథమమున కలుగుచున్నది. తరువాత మరునాడు ఆహేతుఫలములయొక్క స్మృతి కలుగుచున్నది. తత్స్మృతి ననుసరించి మఱల అన్నాదిపదార్థముల నొనర్చుకొని భుజిం చుట దానివలనతృప్తి ఇటుల అన్నాదికమునకు వలయు తండులాదికము పుట్టునట్టి ప్రయత్నవిశేషములు, దానియందుఁగల వైచిత్ర్యములు ఇటుల అనేకవిధములుగ పర

స్వరము కార్యకారణరూపములుగ నుండు ప్రపంచవిషయ మంతయు నేర్పడుచున్నది. సృష్టియొక్క వైషమ్యమునకు హేతువుగా "యథావిద్యస్తథాస్మృతిః" అను కారణ సద్భావము తెలుపఁబడినది, 'యథాకర్మ యథా శ్రుతం' అను శ్రుతి నైత మీవిషయ మును పోషించుచున్నది. ఇచట 'జీవం కల్పయతే పూర్వం' అను శ్లోకపాదమునందుఁగల 'జీవం' అను పదము పిపీలికాది హిరణ్యగర్భపర్యంతముగల జీవుల కందఱికు వర్తించు చున్నది.

మూ. అనిశ్చితా యథా రజ్జురంధకారే వికల్పితా,
సర్పధారాదిభి ర్భావై స్తద్వ దాత్మా వికల్పితః. ౧౭

పద. అనిశ్చితా యథా రజ్జుః అంధకారే వికల్పితా, సర్పధారాదిభిః భావైః తత్ వత్ ఆత్మా వికల్పితః. ౧౭

టీ: యథా=ఏవిధముగా, అంధకారే = చీఁకటియందు, అనిశ్చితా = స్వరూప నిశ్చయము కాని, రజ్జుః = త్రాఁడు, సర్పధారాదిభిః = సర్పము ఉదకధార, దండము. మున్నగు, భావైః = భావములచేత, వికల్పితా = వికల్పింపఁబడుచున్నదో, తద్వత్ = అదేవిధముగా, ఆత్మా = ఆత్మ, వికల్పితః = (ప్రాణాద్యనన్తభావభేదములచేత) వికల్పింపఁబడెను.

తా. వెనుకటి కారికయందు జీవకల్పనమే సర్వకల్పనామూల మని చెప్పఁబడెను. అట్టి జీవకల్పనము ఏనిమిత్తముచేత కల్పింపఁబడినది అనువిషయము దృష్టాంతపూర్వకముగ ప్రతిపాదింపఁబడుచున్నది:—

లోకమునందు గాఢాంధకారములో (దారియందు పడియుండి) త్రాఁడు ఇది త్రాఁడు అని స్వరూపముచేత తెలియఁబడనప్పుడు (ఆ త్రాఁడే) సర్పమా? లేక జల ధారయా? లేక కట్టా? అని పలువిధములుగా స్వరూపమిది యని తెలియని నిమిత్తము చేత వికల్పింపఁబడుచున్నది.

ఈగనంబడుచున్నది త్రాఁడే యని తత్స్వరూపమును పూర్వమే ఎఱింగి యున్న యెడల సర్ప మనియు, జలధార యనియు, దండ మనియు వికల్పము కలుగనే కలుగదు.

తనచేతిప్రేక్ష మున్నగునవి పాము అని సంశయించుటకు అవకాశమున్నను స్వరూపపరిజ్ఞాన ముండుటచేత అట్టి సంశయమే కలుగుట లేదుగదా.

అట్లే తాను హేతుఫలాది సంసార ధర్మానర్థపరంపరలకు విలక్షణుండ ననియు, విశుద్ధ, విజ్ఞప్తిమాత్ర, సత్తాద్వయరూపుండ ననియు తెలిసికొనకపోవుటచేత జీవప్రాణాద్యనాత్మభావభేదములచేత ఆత్మయే వికల్పింపబడుచున్నాడని సర్వోపనిషత్సిద్ధాంతము.

వివరణము:—సర్వానర్థమూలభూతములయిన జీవకల్పన వస్తుయాథార్థ్యపరిజ్ఞానాభావమువలన కలిగినదని అన్వయముఖముగ ఈకారికయందు నిరూపింపబడినది.

మూ. నిశ్చితాయాం యథా రజ్జ్వాం వికల్పో వినివర్తతే,
రజ్జురేవేతి చాద్వైతం తద్వదాత్మవినిశ్చయః. ౧౮

పద. నిశ్చితాయాం యథా రజ్జ్వాం వికల్పః వినివర్తతే రజ్జుః ఏవ చ అద్వైతం తత్ వత్ ఆత్మ వినిశ్చయః. ౧౮

టీ. రజ్జుఃఏవఇతి = రజ్జువే అని, నిశ్చితాయాం = నిశ్చయింపబడిన, రజ్జ్వాం= రజ్జువునందు, యథా = ఏవిధముగా, వికల్పః = (సర్పమా? జలధారయా? దండమా? అనెడి) వికల్పము. వినివర్తతే = నివర్తించుచున్నదో, తద్వత్ = అదేవిధముగా, ఆత్మ వినిశ్చయః = ఆత్మ వినిశ్చయమును, అద్వైతంచ = అద్వైతమును (నిశ్చితమగును.)

తా. (ఇదివఱకు జీవకల్పనము అవిద్యాకృతమని అన్వయముఖమున చెప్పబడెను. ఇప్పుడు వ్యతిరేకముఖముగ చెప్పబడుచున్నది:—)

(ఈ గనంబడుచున్నది) రజ్జువేయని నిశ్చయింపబడినప్పుడు (సర్ప, జలధార, దండాది) సకల వికల్పములు నశించును. రజ్జువేయనెడి అద్వైతము సిద్ధించును. అదేవిధముగా సర్వసంసార ధర్మశూన్యుండు ఆత్మయని ప్రతిపాదించునట్టి "నేతినేతి" యనెడి శాస్త్రవాక్యవర్ణనమువలన కలిగిన జ్ఞానసూర్యప్రకాశమువలన ఆత్మవినిశ్చయము నెఱింగినవాడయినప్పుడు

౧. "ఆత్మైవేదగ్ం సర్వం" ఛాందో ౭-౨౫-౨
(అర్థ. ఇదియంతయు ఆత్మయే.)
౨. "అపూర్వోఽనపరోఽనన్తరోఽబాహ్యః"

(అర్థ. ఆత్మ అపూర్వుఁడు. (కారణశూన్యుఁడని భావము.) అనపరుఁడు. (కార్య శూన్యుఁడని భావము.) అన న్తరుఁడు. (చిదేకరసుఁడని భావము.) అబాహ్యుఁడు. (కార్య కారణశూన్యుఁడని భావము.)

3. సబాహ్యాభ్యంతరోవ్యజఃి. (ముండకోపనిషత్తు)

(అర్థ. ఆత్మ బాహ్యాభ్యంతరములందు అజుఁడని యర్థము.)

ర. అజరోఽమరోఽమృతోఽభయ ఏకఏవాద్వయఃి. బృహ. ఉ. ర. బ్రా.

(అర్థ. అజరుఁడు, అమరుఁడు, అమృతుఁడు, (ఈ విశేషణత్రయము కూటస్థుఁడని తెలుపుటకు ప్రయోగింపఁబడినది.) అభయుఁడు (ఇది అవిద్యా సంబంధహీనుఁడను టకు ప్రయోగింపఁబడినది.) ఒక్కఁడును, అద్వితీయుఁడును ఆత్మ యగుచున్నాఁడు.

అను శ్రుతులచేత కూడ అద్వైతమే సిద్ధించును.

మూ. ప్రాణాదిభిరనన్తైశ్చ భావై రేతై ర్వికల్పితఃి,
మాయైషా తస్య దేవస్య యయా సమ్మోహితస్స్వయమ్ ౧౯

పద. ప్రాణాదిభిఃి అనన్తైఃి చ భావైఃి ఏతైఃి వికల్పితఃి; మాయా ఏషా తస్య యయా సమ్మోహితఃి స్వయమ్. ౧౯

టీ. (ఆయాత్మ) ప్రాణాదిభిఃి = ప్రాణము మున్నగు, ఏతైఃి = ఈ, అనంతైఃి = అనంతములగు. భావైఃి = భావములచేత, వికల్పితఃి = వికల్పితుఁడయినాఁడు. ఏషా=ఇది, తస్య = ఆ, దేవస్య = దేవునియొక్క, మాయా = మాయ, యయా = ఏమాయచేత, స్వయం = తాను, సమ్మోహితఃి = సమ్మోహితుఁడయినవానివలెఁ గనంబడుచున్నాఁడు.

తా. ఆత్మ యద్వితీయుఁడే అయినయెడల అనేకవిధములుగా ఏల గనంబడు చున్నాఁడనెడి సంశయము కలుగునుకావున తత్సమాధానము చెప్పఁబడుచున్నది:—

పూర్వ:—ఆత్మ ఒక్కఁడేఅనుట నిశ్చయమే అయినచో సంసార లక్షణములగు ప్రాణాద్యనేకభావములతో నేల వికల్పితుఁడయి గనంబడుచున్నాఁడు ?

సమా:—ఇటుల గనంబడుట ఆపరమేశ్వరునియొక్క మాయయే. లోకమునందు ఇంద్రజాలికుఁడు మాయచేత నిర్మలమగు ఆకాశమునందు వికసించినపుష్పములు, పండిన ఫలములు గలవృక్షములుగల ఉద్యానవనమును నిర్మించుచున్నాఁడుగదా. అట్లే

అద్వయుఁడగు దేవునియొక్క మాయయు (ఇటుల ప్రాణాద్యనంతభావములను) గల్పించు చున్నది. ఆమాయచేత తానుఁగూడ మోహితుఁ డయినవానివలె గనంబడుచున్నాఁడు. (భగవన్మాయ అతిక్రమింప వీలులేనిదని శ్రీకృష్ణభగవానుఁడు గీతలయందు తానే) 'మమ మాయా దురత్యయా' అని చెప్పియున్నాఁడు.

మూ. ప్రాణా ఇతి ప్రాణవిదో భూతానీతి చ తద్విదః,
గుణా ఇతి గుణవిదస్తత్త్వానీతి చ తద్విదః. ౨౦

పద. ప్రాణాః ఇతి ప్రాణవిదః భూతాని ఇతి చ తద్విదః, గుణాః ఇతి గుణవిదః తత్త్వాని ఇతి చ తద్విదః. ౨౦

టీ. ౧. ప్రాణవిదః=ప్రాణవేత్తలు, ప్రాణాః ఇతి=హిరణ్యగర్భుఁడు లేక తటస్థేశ్వరుఁడు (జగత్తునకు హేతుభూతుఁడని పలుకుచున్నారు.)

౨. తద్విదః=భూతవిదులగు లోకాయతికాదులు, భూతాని ఇతిచ=పృథివి, జలము, అగ్ని, వాయువు, అనుభూతములు (జగత్తునకు హేతుభూతములని పలుకుచున్నాఁరు.)

3. గుణవిదః = గుణవిదులగు సాంఖ్యులు, గుణాః ఇతి = సత్వరజస్తమోగుణములు (జగత్తునకు హేతుభూతములని పలుకుచున్నారు.)

౪. తద్విదః=తత్త్వవేత్తలగు శైవులు, తత్త్వాని ఇతిచ=ఆత్మ, అవిద్య,శివుఁడు అనెడి తత్త్వత్రయము (జగత్తునకు హేతుభూత మని పలుకుచున్నారు.)

తా. ప్రాణాద్యనేకభావములుగా ఆత్మ వికల్పింపఁబడుచున్న దని వెనుకటి కారిక యందు చెప్పఁబడినవిషయమే ఇచట వివరింపఁబడుచున్నది:—

౧. ప్రాణుఁడనఁగా హిరణ్యగర్భుఁడు, లేక తటస్థేశ్వరుఁడు, అతఁడే జగత్తునకు హేతుభూతుఁడు అని వైశేషికాదులు హైరణ్యగర్భులు పలుకుచున్నారు.

కాని ఇది యూహామాత్రమే స్వతంత్రుఁడగు హిరణ్యగర్భుఁడు సర్వజగత్తునకు హేతుభూతుఁడనుటకు శ్రుతిప్రమాణమేమియులేదు. పౌరుషేయమగు ఆగమమునం దొకచోట హిరణ్యగర్భుఁడే జగద్ధేతుభూతుఁ డని జెప్పఁ బడియున్నను అదిశ్రుతి ప్రతిపాదితార్థమునకు విరుద్ధమగునెడల ప్రమాణము కాఁజాలదు.

తటస్థేశ్వరవాదము ప్రమాణయుక్తి విహీనము కావున అంగీకరింపవలనుపడదు.

౨. లోకాయతికులనఁగా చార్వాకులనువారు, పృథివి, జలము, అగ్ని, వాయువు, అనెడి భూతచతుష్టయమే జగత్కారణ మని పలుకుచున్నారు.

కాని ఇదియు కల్పనామాత్రమే; భూతములు జడములుకావున స్వతస్సిద్ధములు కాఁజాలవు.

3. సత్త్వరజస్తమస్సులనెడి మూఁడుగుణములు సామ్యముగా నున్నవయి మహదాదిలక్షణమగు జగత్తునకు కారణము లగుచున్నవని సాంఖ్యులు పలుకుచున్నారు.

కాని ఇదియు కల్పనామాత్రమే, ఏలయనఁగా:—సామ్యముగా ఉన్నగుణములే జగత్తునకు కారణము లగునెడల ఎప్పటికిన్నీ ప్రళయమే లేక పోవలసివచ్చును. గుణత్రయమునకు విషమత్వము నిర్హేతుకముగ సంభవించి ప్రళయము కలుగవచ్చుననునెడల ఆప్రళయమే ఎల్లప్పు డుండవలసివచ్చును. లేక సహేతుకముగనే విషమత్వము సంభవించునెడల హేతువు నిత్యము కావున ప్రళయమే లేకపోవలసివచ్చును.

౪. ఆత్మ, అవిద్య, శివుఁడు అనెడి మూఁడుతత్త్వములు జగత్కారణభూతములు అని శైవులు పలుకుచువ్వారు.

కాని ఇదియు కల్పనామాత్ర మనవలయును. శివుఁడు ఆత్మభిన్నుఁడగునెడల ఘటాదికముతో సమానుఁడగును. అభిన్నుఁడగునెడల తత్త్వత్రయమని పరిగణనమొనర్చిన సంఖ్యకు విరోధము వచ్చును.

మా. పాదా ఇతి పాదవిదో విషయా ఇతి తద్విదః,
లోకా ఇతి లోకవిదో దేవా ఇతి చ తద్విదః. ౨౧

పద. పాదాః ఇతి పాదవిదః విషయాః ఇతి తద్విదః, లోకాః ఇతి లోకవిదః దేవాః ఇతి చ తద్విదః.

టీ. ౫. పాదవిదః = విశ్వతైజసప్రాజ్ఞాదిపాదవేత్తలు, పాదాః ఇతి = విశ్వతైజసప్రాజ్ఞులు (సర్వవ్యవహారహేతుభూతు లని పలుకుచున్నారు.)

౬. తద్విదః=విషయవేత్తలగు వాత్స్యాయనాదులు, విషయాః, ఇతి=శబ్దాదివిషయములు పారమార్థికతత్త్వము లని పలుకుచున్నారు.

౭. లోకవిదః = లోకవేత్తలగు పౌరాణికులు, లోకాఃఇతి = భూర్భువస్సువర్లోకములు (వస్తుభూతము లని పలుకుచున్నారు.)

౮. తద్విదః=దేవతాకాండీయులు, దేవాఃఇతి = అగ్నీంద్రాదిదేవతలే తత్తత్ఫల ప్రదాత లని పలుకుచున్నారు.

తా. ౫. ఆద్వితీయుండగు ఆత్మకు విశ్వతైజసప్రాజ్ఞులను అంశత్రయము సవ్యవహారయోగ్యమగుచున్నదని కొందఱు పలుకుచున్నారు.

కాని ఇది యుక్తముగా లేదు. ఆత్మ నిరంకుశుండగుటచేత అంశభేదమును కల్పించుట ప్రమాణవిరుద్ధము కావున ఇది యసంగతము.

౬. వాత్స్యాయనాదులు శబ్దాదివిషయములను మాటిమాటికి అనుభవించుచుండుటయే తత్త్వమని పలుకుచున్నారు.

కాని ఇది వట్టిభ్రమ-విషయానుసంధానము నింద్యమనియు, అది పారమార్థికతత్త్వముకాదనియు సుప్రసిద్ధము. విషయనిందారూపమగు నీప్రమాణశ్లోకమును గాంచుడు:

శ్లో. విషస్య విషయాణాం చ దూరమత్యంతమంతరం,
ఉపభుక్తం విషం హంతి విషయా స్మ్మరణా దపి.

అర్థ. విషమునకు విషయములకును భేదము చాలగలదు. తిన్నవానినే విషము చంపును. ఇక విషయములో స్మరించినంతమాత్రముచేతనే చంపుచున్నవి. అనగా విషముకంటె విషయములే ఘాతుకము లని భావము. ఇట్టిఘోరములగు వానిని పారమార్థికతత్త్వము లనుట తగదుగదా.

౭. భూర్భువస్సువర్లోకత్రయమే వస్తుభూత మని పౌరాణికులు పలుకుచున్నారు.

౮. దేవతాకాండీయులు అనగా దేవతాకాండను అభ్యాసమొనర్చు నట్టి వైదికులు అగ్నీంద్రాదిదేవతలే తత్తత్కర్మఫలప్రదాతలు కాని ఈశ్వరుండు కర్మఫలప్రదాత కాడు అని పలుకుచున్నారు.

కాని ఇదియు కల్పనామాత్రమే. మనప్రయత్నము ననుసరించియే వారలు ఫలము నొసంగెదరేని వారలు భృత్యులతో సమానులే కావలసివచ్చును. మనప్రయ

త్నము సపేక్షింపకయే వారలు స్వతంత్రముగనే ఫలము నొసంగువార లగునెడల వారి నారాధించుటయే వ్యర్థము కావలసివచ్చును గదా. వారిభక్తులకే పలుతావుల చాలకష్టములు వాటిల్లినటుల' గ్రంథములందు చూచుచున్నారము. కావున ఈవిషయము ప్రమాణము కాదు.

గా. కా. ౨౨.

మూ. వేదా ఇతి వేదవిదో యజ్ఞా ఇతి చ తద్విదః,
భోక్తేతి చ భోక్తృవిదో భోజ్యమితి చ తద్విదః. ౨౨

పద. వేదాః ఇతి వేదవిదః యజ్ఞాః ఇతి చ తద్విదః, భోక్తా ఇతి చ భోక్తృవిదః భోజ్యం ఇతి చ తద్విదః.

టీ. ౯. వేదవిదః = వేదవేత్తలు, వేదాః=నాల్గువేదములే పరమార్థములని పలుకు చున్నారు.

౧౦. తద్విదః = యజ్ఞవేత్తలగు ఆపస్తంబాదియాజ్ఞికులు, యజ్ఞాః ఇతి=జ్యోతిష్టోమాదియజ్ఞములే (వస్తుభూతములని పలుకుచున్నారు.)

౧౧. భోక్తృవిదః=భోక్తృవిదులగు సాంఖ్యులు, భోక్తా ఇతి = ఆత్మ భోక్తయే గాని కర్తగాడని పలుకుచున్నారు.

౧౨. తద్విదః = భోజ్యపదార్థనిర్ణాతలగు సూపకారులు, భోజ్యం = భోజ్యమే వస్తువని పలుకుచున్నారు.

తా. ౯. వేదపాఠకులగు వారలు ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము అనెడి వేదచతుష్టయమే తత్త్వ మని పలుకుచున్నారు. కాని ఇదియు కల్పనామాత్రమే. వేదములనఁగా లౌకికవర్ణసముదాయరూపములు. ఒకవిధమగు క్రమము గల వర్ణములకే వేదశబ్దము వాచ్యమగుచున్నది.

౧౦. జ్యోతిష్టోమాదియజ్ఞములు వస్తుభూతము లని ఆపస్తంబబోధాయనాదియనాదియాజ్ఞికవర్యులు తలంచుచువ్వారు.

కాని ఇదియు కల్పనామాత్రమే.

౧౨. భోజ్యమే వస్తు వని సూపకారులు పలుకుచున్నారు.

కాని ఇది యుక్తము కాదు. ఏల యనఁగా:మధుర క్షౌరాదిరస సమన్విత మగు భోజ్యము అప్పుడే రూపాంతరమును పొందుచున్నది. ఏకరూపముగా నుండుటయుం అసంభవమగుచున్నది.

గౌ. కా. ౨౩.

మూ. సూక్ష్మ ఇతి సూక్ష్మవిదః స్థూల ఇతి చ తద్విదః,
మూర్త ఇతి మూర్తవిదోఽమూర్త ఇతి చ తద్విదః. ౨౩

పద. సూక్ష్మఃఇతి సూక్ష్మవిదఃస్థూలఃఇతి చ తద్విదఃమూర్తఃఇతి మూర్తవిదఃఅమూర్తఃఇతి చ తద్విదః.

టీ. ౧౩. సూక్ష్మవిదః = అణుపరిమాణవాదులగు కొందఱు, సూక్ష్మ ఇతి=ఆత్మ అణుపరిమాణముగలవాఁడని (పలుకుచున్నారు.)

౧౪. తద్విదః = లోకాయతమతవిశేషులగు కొందఱు, స్థూలఇతి = స్థూలదేహమే ఆత్మ యని పలుకుచున్నారు.

౧౫. మూర్తవిదః = ఆగమికులు కొందఱు, మూర్తఃఇతి=త్రిశూలధారియగు మహేశ్వరుఁడుగాని, చక్రహస్తుఁడగు శ్రీమహావిష్ణువుగాని పరమాత్మ యని పలుకుచున్నారు.

౧౬. తద్విదః = శూన్యవాదులు, అమూర్తఃఇతి = సర్వాకారశూన్యుఁడును, నిస్స్వభావుఁడును అగువాఁడు పరమాత్మయని పలుకుచున్నారు.

తా. ౧౩. అణుపరిమాణవాదులగు కొందఱు ఆత్మ అణుపరిమాణము గలవాఁడని పలుకుచున్నారు.

౧౪. లోకాయతమతవిశేషులగు కొందఱు ఈస్థూలశరీరమునందే నేననెడిజ్ఞానము కలుగుచున్నదికావున ఈస్థూలశరీరమే యాత్మ యని పలుకుచున్నారు.

౧౫. అ. ఆగమికులుకొందఱు త్రిశూలధారియై వృషభవాహనారూఢుఁడయి కైలాసమునందుండి భక్తులను సంరక్షించు పరమశివుఁడే యాత్మ యనియుఁ;

ఆ. మఱికొందఱు శంఖచక్రగదాద్యాయుధధారియై గరుడవాహనారూఢుఁ

డయి వైకుంఠమునందుండి భక్తులను కాపాడుచుండు శ్రీమహావిష్ణువే యాత్మ యనియు పలుకుచున్నారు.

౧౬. మఱికొందఱు శూన్యవాదులు సర్వాకారశూన్యమును, నిస్స్వభావమును అగునదియే పరమార్థ మని పలుకుచున్నారు.

గౌ. కా. ౨౪.

మూ. కాల ఇతి కాలవిదో దిశ ఇతి చ తద్విదః,
వాదా ఇతి వాదవిదో భువనానీతి తద్విదః. ౨౪

పద. కాలః ఇతి కాలవిదః దిశః ఇతి చ తద్విదః, వాదాః ఇతి వాదవిదః భువనాని ఇతి తద్విదః.

టీ. ౧౭. కాలవిదః = జ్యోతిర్విదులు, కాలః ఇతి = కాలమే పరమార్థ మని పలుకుచున్నారు.

౧౮. తద్విదః = స్వరోదయవిదులు, దిశః ఇతి = దిక్కులేపరమార్థములని పలుకుచున్నారు.

౧౯. వాదవిదః = ధాతువాదమంత్రవాదపరిజ్ఞాతలగు కొందఱు, వాదా ఇతి = ధాతువాదమంత్రవాదములే పరమార్థము లని పలుకుచున్నారు.

౨౦. తద్విదః=భువనకోశవేత్తలు, భువనాని=చతుర్దశభువనములే వస్తుభూతము అని పలుకుచున్నారు.

తా. ౧౭. జ్యోతిర్విదులు కాలమే పరమార్థమని పలుకుచున్నారు కాని ఇది సరికాదు.

౧౮. స్వరోదయవేత్తలు దిక్కులే పరమార్థములని పలుకుచున్నారు. కాని ఇదియు సరికాదు.

౧౯. ధాతువాదులు కొందఱు ధాతువాదమే వస్తుభూతమని పలుకుచున్నారు. కాని ఇదియం వట్టిభ్రాంతియే.

౨౦. భువనకోశవేత్తలు చతుర్దశభువనములే పరమార్థములని పలుకుచున్నారు. కాని ఇదియు యుక్తముకాదు.

గౌ. కా. అగ.

మూ. మన ఇతి మనోవిదో బుద్ధిరితిచ తద్విదః,
చిత్తమితి చిత్తవిదో ధర్త్తాధర్త్తాచ తద్విదః. ౬౫

పద. మనః ఇతి మనోవిదః బుద్ధిః ఇతి చ తద్విదః చిత్తం ఇతి చిత్త విదః ధర్త్తా ధర్త్తా చ తద్విదః.

టీ. ౨౧. మనోవిదః = మనోవేత్తలగు కొందఱు, మనః ఇతి = మనస్సే పరమార్థ మని పలుకుచున్నారు.

౨౨. బుద్ధివిదః = బౌద్ధులు, బుద్ధిః ఇతి చ = బుద్ధియే ఆత్త యని పలుకు చున్నారు.

౨౩. చిత్తవిదః = చిత్తవేత్తలగు కొందఱు, చిత్తంఇతి = బాహ్యాకార శూన్య విజ్ఞానముగల చిత్తమే యాత్మయని పలుకుచున్నారు.

౨౪. తద్విదః = ధర్మవేత్తలగు మీమాంసకులు, ధర్త్తాధర్త్తాచ=విధి నిషేధచోద నాగమ్యములగు ధర్త్తాధర్మములే పరమార్థములని పలుకుచున్నారు.

తా. ౨౧. లోకాయత మతవిశేషులగు కొందఱు మనోవిదులు, మనస్సే యాత్మ యని పలుకుచున్నారు.

కాని ఇది సరికాదు. మనస్సే స్వతంత్రమగునెడల దుఃఖముకావలయునని ఎవ్వ డును తలంపడు కావున దుఃఖమే రాకూడదు. మనస్సు అస్వతంత్ర మనునెడల ఆత్మయేకాదు. కరణము అగును.

౨౨. బుద్ధివిదులగు కొందఱు బౌద్ధులు బుద్ధియే ఆత్మయని పలుకుచున్నారు. ఇట్లనుట భ్రాంతిమాత్రమే.

౨౩. బాహ్యాకారశూన్య విజ్ఞానరూపమగుచిత్తమే ఆత్మ యని కొందఱు చిత్త వేత్తలు పలుకుచున్నారు.

కాని ఇదియు సరికాదు.

౨౪. మీమాంసకులు విధినిషేధచోదనావాక్యగమ్యములగు ధర్త్తాధర్మములే పర మార్థములని పలుకుచున్నారు.

ఇదియం భ్రాంతిమాత్రమే దేశకాలముల ననుసరించి ధర్మాధర్మములకు విరోధము గోచరించుచుండుటచేత వీనిని ఆత్మయనుట పొసగదు.

గౌ. కా. ౨౬.

మూ. పంచవింశక ఇత్యేకే షడ్వింశ ఇతి చాపరే,
ఏకత్రింశక ఇత్యాహురనన్త ఇతి చాపరే. ౨౬

పద. పంచవింశకః ఇతి ఏకే షడ్వింశః ఇతి చ అపరే, ఏకత్రింశకః ఇతి ఆహుః అనంతః ఇతి చ అపరే.

టీ. ౨౫. ఏకే = కొందఱు (సాంఖ్యులు), పంచవింశకః ఇతి = పంచవింశతి వస్త్వాత్మకమగు (ప్రపంచమే వస్తువని పలుకుచున్నారు.)

౨౬. అపరే = మఱి కొందఱగు పాతంజలులు షడ్వింశఇతిచ = షడ్వింశతి వస్త్వాత్మకమగు (ప్రపంచమే వస్తువని పలుకుచున్నారు.)

౨౭. (మఱికొందఱు పాశుపతులు) ఏకత్రింశకః ఇతి = ఏకత్రింశతివస్త్వాత్మక మగు ప్రపంచమే వస్తువని, ఆహుః = పలుకుచున్నారు.

౨౮. అపరే = మఱికొందఱు, అనన్తఃఇతి = అనంతవస్త్వాత్మకమగు ప్రపంచమే వస్తుభూతమని పలుకుచున్నారు.

తా. ౨౫. సాంఖ్యులు ౨౫ తత్త్వసమన్వితమగు ప్రపంచమే వస్తువని పలుకుచున్నారు.

౨౫ తత్త్వముల వివరణము:—

౧. ప్రధానము, (మూలప్రకృతి.)
౭. మహత్తు, అహంకారము, పంచతన్మాత్రలు, (ఈ ఏడును ప్రకృతియొక్క వికృతులు.)

౫. పంచజ్ఞానేంద్రియములు
౫. పంచకర్మేంద్రియములు
౫. పంచవిషయములు
౧ మనస్సు
} ఈ ౧౬ కి షోడశవికారము లని పేరు.

౧. జ్ఞానస్వభావుండగు పురుషుండు (జీవుండు.)

౨౬. యోగపాతంజలులు ఆ తత్త్వములే పరమార్థభూతములని పలుకుచున్నారు.

వారికి పైనఁజెప్పఁబడిన ఆగి తత్త్వములతో పాటు 'ఈశ్వరుఁడు ఒక్కఁడు కలిసిన ఆ తత్త్వములగును.

కాని ఇదియు సరికాదు. ఈశ్వరుఁడు పురుషునియందే చేర్పఁదగియుండును. ఆ అనుటకు వలనుపడదు. చేర్పక పోయినయెడల వారిసిద్ధాంతమునకు భంగము.

౨౭. పాశుపతులు 3౧ తత్త్వములే పరమార్థభూతములని పలుకుచున్నారు.

ఆ 3౧ సంఖ్యయొక్క వివరణము:—ఇదివఱకు సాంఖ్యమతమువారి

౨౫. తత్త్వములు.

౧. ఈశ్వరుఁడు.

౫ రాగము, అవిద్య, నియతి, కాలము, మాయ.

3౧

కాని ఇదియు యుక్తముకాదు.

౨౮. మఱికొందఱు పదార్థము లనంతములు, ఇన్నియని నియమము లేదు అని పలుకుచున్నారు.

కాని ఇదియు సరికాదు. పదార్థము లనంతములను విషయమయి వివాదముగానున్నది కనుక అటుల చెప్పుట అయుక్తము.

గౌ. కా. ౨౭.

మూ. లోకా లోకవిదః ప్రాహురాశ్రమా ఇతి తద్విదః,
స్త్రీపుంనపుంసకం లైంగాః పరాపరమథాపరే. ౨౭

పద. లోకా లోకవిదః ప్రాహుః ఆశ్రమాః ఇతి తద్విదః, స్త్రీపుంనపుంసకం లైంగాః పరాపరం అథ అపరే.

టీ. ౨౯. లోకవిదః=లౌకికులు, లోకా = జనులను (అనురంజింపఁజేయుంటయే పరమార్థమని) ప్రాహుః = పలుకుచున్నారు.

౩౦. తద్విదః = దక్షప్రభృతులగు ఆశ్రమవేత్తలు, ఆశ్రమాఃఇతి=ఆశ్రమములే పరమార్థములని, పలుకుచున్నారు.

౩౧. వైంగాః = వైయాకరణులగువారు, స్త్రీపుం నపుంసకం=స్త్రీ పుం న పుంసక లింగవిశిష్టమగు శబ్దజాతమే (పరమార్థమని పలుకుచున్నారు.)

౩౨. అపరే = మఱికొందఱు, పరాపరే = పరబ్రహ్మము, అపరబ్రహ్మము తెలిసికొనఁదగినవని పలుకుచున్నారు.

లౌ. ౩౩. లోకమునందలి జనసముదాయమును రంజింపఁజేయుటయే పరమార్థమని లౌకికులు కొందఱు పలుకుచున్నారు.

కాని ఇది విలాసమాత్రమే. జనులు వివిధాభిప్రాయములుగలవారలు ఒకనికి సరిపడినది ఇంకొకనికి విరోధముగ నుండును. ఇట్టిస్థితిలో అందఱను సంతోషపెట్టుటకు ఈశ్వరుఁడయినను సమర్థుఁడుకాఁడు. కావున లోకానురంజనమే పరమార్థమనుట యుక్తము కాదు.

౩౦. దక్షుఁడు మున్నగుమహాత్ములు బ్రహ్మచర్యాద్యాశ్రమములే పరమార్థములని పలుకుచున్నారు.

కాని ఇదియు న్యాయముకాదు. ఏల యనఁగా:—

౧. దండకమండల్వాదివేషమే ఆశ్రమశబ్దార్థమగునెడల చండాలాది జాతులందును ఆశ్రమధర్మముల నంగీకరింపవలసివచ్చును.

జాతియే ఆశ్రమశబ్దార్థ మనునెడల జాతి ఇట్టిదని నిరూపించుట అశక్యము. జాతియే నిరూపింప శక్యముకానియపుడు తన్మూలమగు ఆశ్రమమును నిరూపించుటకు వేఱుగా చెప్పనక్కరలేదుగదా.

సంస్కారము దేహసంబంధమయిన దగుటచేత పరలోకసంబంధమని చెప్పుటకు వలనుపడదు. ఆత్మ అసంగుఁడగుటచేత ఆతనియందు దేహసమవాయసంబంధమును చెప్పుట అసంగత మగును.

౩౧. వైయాకరణులు స్త్రీ పుం నపుంసక లింగ విశిష్ట శబ్దసమూహమే పరమార్థమని పలుకుచున్నారు.

కాని అట్లనుట యుక్తముకాదు. ఏల యనఁగా:—

స్త్రీ, పుం, నపుంసక, లింగత్వమే శబ్దస్వభావమగునెడల సర్వాది శబ్దములకు మూడులింగము లుండుట అసంగత మగును. స్వభావ మెప్పుడు ఏకవిధ మగుటవలన ఒక్కదానికి అనేకస్వభావమూ లుండవు కావునను, ఉపాధిధర్మమని యనునెడల ఆది వస్తువు కాకపోవుటచేతను స్త్రీ పుం నపుంసక లింగవిశిష్ట శబ్దజాతమే పరమార్థవస్తువనుట యుక్తముకాదు.

3ఎ. కొందఱు పరబ్రహ్మము, అపరబ్రహ్మయు తెలిసికొనఁదగిన వని పలుకు చున్నారు. ఇటుల పరిచ్ఛేదముగనున్నది బ్రహ్మ మెన్నటికిని కాఁజాలదు కావున ఇట్లనుట తగదు.

గౌ. కా. ఎఴ.

మూ. సృష్టిరితి సృష్టివిదో లయ ఇతి చ తద్విదః,
స్థితిరితి స్థితివిద స్సర్వే చేహ తు సర్వదా. ఎఴ

పద. సృష్టిః ఇతి సృష్టివిదః లయః ఇతి చ తద్విదః, స్థితిః ఇతి స్థితివిదః సర్వే చ ఇహ తు సర్వదా.

టీ. సృష్టివిదః = సృష్టివేత్తలు, సృష్టిః ఇతి = సృష్టియే తత్త్వ మనియుం, తద్విదః = లయవేత్తలు, లయఃఇతిచ = లయమే తత్త్వ మనియుం, స్థితివిదః = స్థితి వేత్తలు, స్థితిః ఇతి=స్థితియే తత్త్వ మనియుం పలుకుచున్నారు.

ఇహతు = ఈవిషయమై, సర్వేచ = అందఱు, సర్వదా = ఎల్లప్పుడు, (ప్రత్యేక ప్రత్యేకకల్పనల కల్పించుచున్నారు.)

తా. 33. కొందఱు పౌరాణికులగు సృష్టివేత్తలు సృష్టియే మూలతత్త్వ మని పలుకుచున్నారు.

3ఠ. కొందఱు పౌరాణికులగు లయవేత్తలు లయమే మూలతత్త్వ మని పలుకు చున్నారు.

3౫. పౌరాణికులగు స్థితివేత్తలుకొందఱు స్థితియే మూలతత్త్వ మని పలుకు చున్నారు.

ఇదివఱకు వివరింపఁబడినట్టియు, వివరింపఁబడనట్టియు సకలభేదములు ప్రకృతాత్మ యందే కల్పనావస్థయందు కల్పితము లగుచున్నవి.

ఆత్మ మాత్రము కల్పితుఁడుకాఁడు. అత్మయు కల్పితుఁడు అగునెడల సద్వస్తువు లేనిది కల్పనము కల్పింపఁబడదు. కావున ఆత్మ కల్పితము కాదు.

గౌ. కా. ౨౯.

మూ. యం భావం దర్శయే ద్యస్య తం భావం స తు పశ్యతి,
తం చావతి స భూత్వా ఒసౌ తద్గ్రహ స్సముపైతి తమ్.

పద. యం భావం దర్శయేత్ యస్య తం భావం సః తు పశ్యతి, తం చ అవతి సః భూత్వా అసౌ తద్గ్రహః సం ఉప ఏతి తమ్.

టీ. యస్య=ఎవ్వనికి, యం భావం = ఏతత్త్వమును, దర్శయేత్ = ఆచార్యుఁడు ఉపదేశించునో, తంభావం = ఆభావమును (అనఁగా ఆతత్త్వమునే) సః తు=వాఁడు, పశ్యతి = చూచుచున్నాఁడు, అసౌ=ఈభావము, సః భూత్వా = ఆసాధకపురుషతాదాత్మ్యమును పొంది, తంచ=వానిని, అవతిచ = సంరక్షించుచున్నది. తద్గ్రహః = తదభినివేశము, తం=వానిని, సముపైతి=పొందుచున్నది.

తా. వేయిమాటలె ందుకు? ఇదివఱకు వికల్పముగాఁ జెప్పఁబడినప్రాణాదికములను గాని లేక చెప్పఁబడని మఱొకపదార్థమును గాని ఆచార్యపురుషుఁడో లేక మఱొక మిత్రుఁడో ఇదియే పరమార్థమని దేనిని ఎవనికి ఉదేశించునో ఆశిష్యుఁడు దానినే పరమార్థమగు ఆత్మతత్త్వమునుగా భావించి 'ఈతత్త్వము, నే నగుచున్నాఁడను. నేనే ఆతత్త్వము, (అని నిశ్చయించుకొనును.) అటుల భావించు శిష్యుని ఆభావము సాధకపురుషతాదాత్మ్యమును పొందినచై సాక్షాత్తుగ అసాధారణరూపముచేత నిష్ఠనుపొంది తదితరమునుండి నిరోధించు చున్నది. (అనఁగా ఈపదార్థమునకంటె ఇతరస్థలములందు ఉపాసకుఁ డగు వానికి ప్రవృత్తియే లేకుండునటుల నివారించునని భావము) తద్గ్రహమనఁగా "ఇదియే తత్త్వము, దీనికంటె భిన్నమయినది తత్త్వముకాదు" అనెడిపట్టుదల ఆయుపాసకునకు ఏర్పడు నని భావము.

వివరణము:—౨౦ వ కారిక మొదలుకొని ౨౯ వ కారికవఱకు చెప్పిన కల్పనా భేదములే లోకమునందుఁ కలవు. ఇంతకంటె భిన్నములయినవిలేవు అని నిర్ణయించుటకయి ఈభేదము లిచ్చట చెప్పఁబడలేదు. ఇట్టి కల్పనములు అనంతములుగా నున్న వనియుం వాని నశేషముగ చెప్పుట అశక్యమనియు ఇట్టివియుం, వీనితో సమానములయినవియు అన్నియు ఆయా పరీక్షకులగు వారలు ఉపదేశించెద రనియుం దానినే నమ్మి తదితరము పరమార్థము కాదని ఆయామార్గముల ననుసరించువారలు వాదింతు రనియు భావము.

గౌ. కా. ౩౦.

మూ. ఏతైర్యోఽపృథగ్భావైః పృథగేవేతి లక్షితః
ఏవం యో వేద తత్త్వేన కల్పయేతోఽవిశంకితః.

పదః ఏతైః ఏషఃఅపృథగ్భావైః పృథక్ ఏవ ఇతి లక్షితః ఏవం యః వేద తత్త్వేన కల్పయేత్ సః అవిశంకితః.

టీ. అపృథగ్భావైః = ఆత్మకంటె వేఱుగాని, ఏతైః = ఈ ప్రాణాదిభావములచేత, ఏషః=ఈఆత్మ, పృథక్ ఏవఇతి = వేఱని, లక్షితః = మూఢులచేత చూడఁబడుచున్నది. ఏవం = ఈవిధముగా, యః=ఎవ్వఁడు, తత్త్వేన = యథార్థముగా, వేద = ఎఱుంగునో, సః=వాఁడు, అవిశంకితః = సంశయము లేనివాఁడయి, కల్పయేత్ = (వేదార్థనిర్ణయము నకు) సమర్థుఁడగును.

తా. ఈప్రాణాదిపదార్థములు ఆత్మకంటె వేఱయినవి కాకపోయినను ఆత్మ వీని కంటె వేఱుగా సర్పాదివికల్పనములచేత రజ్జువువలె అజ్ఞానులచేత చూడఁబడుచున్నాఁడు.

వివేకవంతులుమాత్రము రజ్జువునందు కల్పింపఁబడిన సర్పాదులు సర్పముకంటె భిన్నములు ఎట్లు కావో అట్లే ఆత్మవ్యతిరేకముగా ప్రాణాదులులేవని భావించుచున్నారు. ఇందులకు శ్రుతిప్రమాణము:—ఇదం సర్వం యదయమాత్మా.

ఇట్లే ఆత్మయందు కల్పితములయిన ప్రాణాదులు రజ్జువునందు కల్పింపఁబడిన సర్పమువలె వేఱుగా లేవనియు, ఆత్మమాత్రము కేవలము నిర్వికల్పుఁడనియు అని ఎవ్వఁడు శ్రుతిచేతను యుక్తిచేతను చక్కఁగా నెఱుంగునో వాఁడు సంశయములేక వేదార్థమును విభాగముగ నిర్ణయింపఁగలఁడని యర్థము. అనఁగా ఈవాక్యము జ్ఞానకాండ

పరము; ఈవాక్యము కర్మకాండపరము; అని నిర్ణయించును. అధ్యాత్మవేత్త కానివాఁడు వేదార్థమును చక్కఁగా నెఱుంగఁజాలఁడు. ఇందులకు మానవస్మృతిప్రమాణము:—

శ్లో. న హ్యనధ్యాత్మవిద్వేదాన్ జ్ఞాతుం శక్నోతి తత్త్వతః,
న హ్యనధ్యాత్మవిత్కశ్చి త్క్రియాఫలము పాశ్నుతే.

అర్థ. ఆత్మవేత్తకానివాఁడు వేదార్థమును చక్కఁగా నెఱుంగఁజాలఁడు. అధ్యాత్మవేత్తకానివాఁడు అగ్నిహోత్రాదిసత్క్రియలకు ఫల భూత మగు తత్త్వజ్ఞానమును పొందఁజాలఁడు.

గౌ. కా. 30.

మూ. స్వప్నమాయే యథాదృష్టే గంధర్వ నగరం యథా,
తథా విశ్వమిదం దృష్టం వేదాంతేషు విచక్షణైః. 30

పద. స్వప్నమాయే యథా దృష్టే గంధర్వనగరం యథా, తథా విశ్వం ఇదం దృష్టం వేదాంతేషు విచక్షణైః. 30.

టీ. యథా = ఏవిధముగా, స్వప్నమాయే = స్వప్నము మాఁయయు, దృష్టే = చూడఁబడినవో. యథా=ఏవిధముగా, గంధర్వనగరం = గంధర్వనగరము (దృష్టం = చూడఁబడినదో) తథా = అదేవిధముగా, వేదాంతేషు=వేదాంతములందు, విచక్షణైః = విద్వాంసులచేత, ఇదం విశ్వం = ఈప్రపంచము, దృష్టం=చూడఁబడినది.

తా. (ఈ ప్రకరణారంభమునుండి) ద్వైతము అసత్య మని యుక్తిబలముచేత చెప్పఁబడినవిషయము వేదాంతశాస్త్రసమ్మతమే యని చెప్పఁబడుచున్నది:—

స్వప్నమును మాయయుం సద్వస్తురూపములు కాకపోయినను సద్వస్తుస్వరూపములు గలవానివలెనే అవివేకులచేఁ ఎటుల చూడఁబడుచున్నవో నిమిషములోన బట్టబయలు నందు 'అంగడివీథులు గుడులు గోపురములు రాజభవనములు మేడలు స్త్రీపురుషులు విహరించు ఉద్యానవనములు, వ్యవహార సంయుంతమును అగు గంధర్వనగరము కనులకు గనంబడుచు మఱుల నొకక్షణములోపల అభావము నెటుల పొందుచున్నదో స్వప్నమును మాయయు ఎటుల అసద్రూపములో అట్లే ఈవిశ్వమంతయు అసత్తని వేదాంతములందు నిపుణతరవస్తుదర్శులగు పండితులచేత చెప్పఁబడినది.

ప్రమాణశ్రుతులు:—

౧. నేహ నానాఽస్తి కించన బృహ ౪-౪-౧౯

౨. ఇంద్రోమాయాభిః

౩. ఆత్మైవేదమగ్ర ఆసీత్

౪. బ్రహ్మైవేదమగ్ర ఆసీత్ ముండ. ౩-౩-౧౧

౫. ద్వితీయాద్వై భయం భవతి. బృహ. ౧-౪-౩

౬. నతు తద్ద్వితీయమస్తి. బృహ. ౪-౩-౨౩

౭. యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్. బృహ. ౬-౫-౧౫

స్మృతిప్రమాణము

౮. తమశ్శ్వభ్రనిభం దృష్ట్వా వర్షబుర్బుదసన్నిభం,
నాశప్రాయం సుఖార్ధీనం నాన్యోత్తరమభావగమ్. వ్యాసస్మృతి.

అర్థ. ౧. ఇతసియందు అనేకత్వము లేదు.

౨. పరమేశ్వరుఁడు మాయచేత అనేకరూపములు గలవాఁడుగ తోఁచు చున్నాఁడు.

౩. ఇది ప్రథమమున ఆత్మ స్వరూపముగనే యుండెను.

౪. ఇది మొట్టమొదట బ్రహ్మముగనే ఉండెను.

౫. ద్వైతమువలన భయము కలుగుచున్నది.

౬. ఇచట ద్వైతము లేదు.

౭. ఎచ్చట అంతయు ఆత్మయే యగునప్పుడు.

౮. మందాంధకారమందు రజ్జువునందు భ్రాంతిచేత తోఁచునట్టి గుంటవలెను సేటిబుడగలవలెను అతిచంచలముగా నీప్రపంచము చూపట్టుచుండును. తోఁచుచున్న కాల మందును నాశప్రాయముగ నుండి సుఖవిహీనమయి నాశానంతరమునకూడ పరమార్థ ముగా నదిగా నుండును.

గౌ. కా. ౩-౨౮.

మా. న నిరోధో నచోత్పత్తిర్నబద్ధో న చ సాధకః,

న ముముక్షుర్నవై ముక్త ఇత్యేషా పరమార్థతా. 3వ

పద. న నిరోధః న చ ఉత్పత్తిః న బద్ధః న చ సాధకః, న ముముక్షుః న వై ముక్తః ఇతి ఏషా పరమార్థతా.

టీ. నిరోధః = ప్రళయమూ, న = లేదు. ఉత్పత్తిః = పుట్టుక, నచ = లేదు. బద్ధః = బద్ధుఁడయిన జీవుఁడు, న = లేదు, సాధకః = సాధకుఁడు, న చ = లేదు, ముముక్షుః = మోక్షేచ్ఛగలవాఁడు, న = లేదు, ముక్తః = ముక్తుఁడయినవాఁడు, న = లేదు, ఇతి = ఈవిధముగా, ఏషా = ఇదియే, పరమార్థతా = సత్యము.

తా. ఈ శ్లోకము ఈవైతథ్యప్రకరణోపసంహారపరమయినది:—

ద్వైతము అసత్యమనియు, ఆత్మ ఒక్కఁడే పరమార్థమనియు నిర్ణీతమయినప్పుడు లౌకికమును వైదికమును అగు సకలవ్యవహారము అవిద్యావిషయమే యని యేర్పడును. ఆప్పుడు విరోధ మేమియుంలేదు.

నిరోధము—అనఁగా ప్రళయము, ఉత్పత్తి—అనగా పుట్టుక, బద్ధుఁడనఁగా సంసారియగు జీవుఁడు; సాధకుఁడు—అనఁగా మోక్షముయొక్క సాధనముగలవాఁడు; ముముక్షువు—అనఁగా మోక్షేచ్ఛగలవాఁడు; ముక్తుఁడు—అనఁగా వదలినబంధములు గలవాఁడు, ఉత్పత్తిప్రలయములే లేకపోవుటచేత బద్ధ, సాధక, ముముక్షు, ముక్తులే లేరనుట పరమార్థము.

పూర్వ:—ఉత్పత్తిప్రళయము లెట్లు లేవు ?

సమా:—చెప్పెదను (ఆలకింపుము.)

ద్వైత మనఁగా అసత్యము. ఇందులకు శ్రుతి ప్రమాణములు:—

౧.	యత్ర హి ద్వైతమివ భవతి	బృహ. ౪-౪-౧౪
౨.	య ఇహ నానేవ పశ్యతి	బృహ. ౪-౪-౧౯
౩.	ఆత్మైవేదం సర్వం	ఛాందో. ౭-౨౫-౨
౪.	బ్రహ్మైవేదం సర్వం	నృసింహ. ఉ-తా ౭
౫.	ఏకమేవాద్వితీయం	ఛాందో. ౬-౨-౧
౬.	ఇదం సర్వం యదయమాత్మా	బృహ. ౪-౪-౫

మున్నగు శ్రుతులవలన ద్వైతము అసత్య మని సిధమగుచున్నది.

ఉన్నదానికి (సత్పదార్థమునకు) ఉత్పత్తిగాని ప్రళయముగాని సంభవించునుగాని లేని శశవిషాణాదికమునకు సిద్ధింపదు.

అద్వైతము జనింపదు నశింపదు.

అద్వైతము ఉత్పత్తిప్రళయములు కలిగియుండుట అనునవి పరస్పరవిరోధము గలవి.

ప్రాణాదిలక్షణ మగు ద్వైతవ్యవహార మనునది రజ్జువునందు సర్పమువలె ఆత్మ యందు కల్పింపఁబడినదని ఇనివఱకే చెప్పఁబడినది.

గౌ. కా. 33.

మూ. భావైరసద్భిరేవాయ మద్వయేన చ కల్పితః,
భావా అప్యద్వయేనైవ తస్తా దద్వయతా శివా. 33

పద. భావైః ఆసద్భిః ఏవ అయం అద్వయేన చ కల్పితః, భావాః అపి అద్వయేన ఏవ తస్తాత్ అద్వయతా శివా.

టీ. అద్వయేన = అద్వయుఁడగు పరమాత్మచేత, అసద్భిః = లేనట్టి, భావైః = ప్రాణాదిభావములచేత, అయం = ఈపరమాత్మయే, కల్పితః = స్వయముగా కల్పితుఁడయినాఁడు. భావాః అపి = ప్రాణాదిభావములును, అద్వయేన = అద్వయుఁడయిన ఆత్మచేతనే, (కల్పితాః=కల్పింపఁబడినవి) తస్తాత్ =అందువలన, అద్వయతా=అద్వయత్వము, (అనఁగా అద్వైతము) శివా = మంగళమయినది.

తా. పూర్వశ్లోకార్థమునకు హేతువు చెప్పఁబడుచున్నది:—

రజ్జువునందు లేనట్టి సర్పధారాదిభావములచేత అద్వయమగు రజ్జువే సర్పమనియు, ధారయనియు దండమనియు కల్పింపఁబడుచున్నది. ఇట్లే పరమార్థమును సద్రూపమును రజ్జువువలె సర్వవికల్పాస్పదభూతమును అగు ఆత్మయందు ఈయాత్మ స్వయముగా ఎల్లప్పుడు ఏకస్వభావుఁడయినప్పటికిని ప్రాణాదికములును అనంతములును పరమార్థముగా లేనట్టివియు అగు భావములు కల్పితములగుచున్నవి.

మనశ్చలనములేక ఒకభావము గనంబడదు. ఆత్మకు చలనము లేదు.

ప్రచలితుసకు గనంబడునట్టి భావములు వాస్తవముగా ఉన్న వని కల్పించుటకు తగవు (కావున ప్రాణాదిభావములు అసద్రూపము లని భావము.)

ఆప్రాణాద్యనంతభావములు అద్వయుఁడును సద్రూపుఁడును అగు ఆత్మచేతనే వికల్పితము లగుచున్నవి. లోకమునందు ఆస్పదములేక కల్పనము కల్పింపఁబడుట లేదు. కావున ఆత్మ సర్వకల్పనాస్పదుఁడగుటవలనను, స్వస్వరూపముచేత అద్వయత్వమునకు భంగము లేకపోవుటవల్లను కల్పనావస్థయందును, అద్వయత్వమే మంగళమయినది.

కల్పనములుమాత్రమే అమంగళములు. ఆకల్పనములు రజ్జుసర్పమువలె భయకారణము లగుచున్నవి. అద్వయత్వమే భయరహితమయినది. అయ్యదియే మంగళకరము.

వివరణము:—వెనుకటి శ్లోకమునందు, ఉత్పత్తి ప్రళయము మున్నగునవి పరమార్థముగా లేవని మాత్రమే చెప్పఁబడినది.

గౌ. కా. 3౪.

మా. నాత్మభావేన నానేదం న స్వేనాపి కథంచన,
న పృథఙ్నాపృథక్కించిదితి తత్త్వవిదో విదుః. 3౪

పద. న ఆత్మభావేన నానా ఇదం న స్వేన అపి కథంచన, న పృథక్ న అపృథక్ కించిత్ ఇతి తత్త్వవిదః విదుః.

టీ. ఇదం = ఈప్రపంచము, ఆత్మభావేన=ఆత్మభావముచేత, నానా=నానావిధము, న=కాదు, స్వేన అపి = ప్రాణాదిరూపముచేత సైతము, కథం చన=ఎట్లయినను, న=కాదు. పృథక్=వేఱయినది, న=కాదు. కించిత్=కొంచెమైనను, అపృథక్=వేఱు గానిది, న=కాదు. ఇతి=ఇట్లని, తత్త్వవిదః=తత్త్వ వేత్తలు, విదుః=తెలిసికొనుచున్నారు.

తా. అద్వయత్వము మంగళకర మనుట ఏల యనఁగా:—

నానాభూతమనఁగా పృథగ్భావము. ఒకదానికంటె ఒకటి వేఱు అనుట. అయ్యది ఎచ్చట గనంబడునో అచ్చట అమంగళము సంభవించును.

కాని పరమార్థసత్యస్వరూపుఁడును అద్వయుఁడును అగు ఆత్మయందు ప్రాణాదిసంసారరూపమగు ఈజగత్తు పరమార్థస్వరూపమగు ఆత్మభావముచేత నిరూపింపఁబడినప్పుడు

రజ్జుస్వరూపము ప్రకాశముచేత నిరూపింపఁ బడినప్పుడు కల్పితమును నానాభూతమును ఆగు సర్పము ఎటుల నుండఁజాలదో అట్లే నానాత్వరూపమగు వస్తువును ఉండఁజాలదు.

రజ్జువునందు సర్పమువలె కల్పితమగుటచేత ప్రాణాద్యాత్మకముగ నైనను ఒకప్పుడును ఈజగత్తు (పరమార్థముగ) ఉండఁజాలదు. అదేవిధముగ పరస్పరము భిన్నధర్మములు గల అశ్వమహిషములు అశ్వముకంటె భిన్నముగ మహిషమున్నటుల జగత్తు పరమార్థతత్త్వముకంటె భిన్నముగ నెప్పుడునులేదు. పరమార్థతత్త్వ మిట్టిదని ఆత్మవేత్తలగు బ్రాహ్మణులు తెలిసికొనుచున్నారు. అందువలన అమంగళహేతువు (అద్వైతము) లేక పోవుటవలన అద్వయత్వమే మంగళకరమని భావము.

వివరణము:—

గౌ. కా. 3౫.

మూ. వీతరాగభయక్రోధైర్మునిభిః వేదపారగైః,
నిర్వికల్పోహ్యయం దృష్టః ప్రపంచోపశమోఽద్వయః. 3౫

పద. వీతరాగభయక్రోధైః మునిభిః వేదపారగైః నిర్వికల్పః హి అయం దృష్టః ప్రపంచోపశమః అద్వయః.

టీ. వీతరాగభయక్రోధైః = నశించినరాగము, భయము, క్రోధము కలిగినట్టియుం, వేదపారగైః = వేదాంతతత్త్వార్థమునెఱిఁగినట్టియు, మునిభిః=మననశీలురగు జ్ఞానులచేత, నిర్వికల్పః=వికల్పనాశూన్యమయినట్టియుం, ప్రపంచోపశమః = సంసారవినాశకరమయినట్టియుం, అద్వయః=ద్వయరహితమగు, అయం = ఈయాత్మ, దృష్టః హి = చూడఁబడినాఁడుగదా.

తా. ఈకారికయందు సమ్యగ్దర్శనము కొనియాడఁబడుచున్నది:—

నశించిన రాగ భయక్రోధాది సర్వదోషములు కలిగినట్టియుం, సర్వదా వేదాంతార్థమును మననముచేయుచున్నట్టియు, తెలిసికొనఁబడిన వేదాంత శాస్త్రతత్త్వముగల జ్ఞానులచేత సర్వవికల్పశూన్యుఁడు ఆత్మ యని తెలిసికొనఁబడినది.

ప్రపంచోపశమము:—ప్రపంచ మనఁగా ద్వైతభేదవిస్తారము. దానియొక్క అభావము ఏయాత్మయందో అట్టియాత్మ ప్రపంచోపశమ మనంబడును. కావున నే

అద్వయము. ద్వేషశూన్యులును వేదాంతార్థతత్పరులును అగుజ్ఞానులచేతనే పరమాత్మ చూడఁదగినవాఁడుగాని రాగద్వేషాది కలుషితచిత్తులును పక్షపాత విశిష్టులును అగు తార్కిక (వైశేషిక, వైనాశి) కాదులచేత తెలిసికొనుటకు అశక్యమయినవాఁడని యభిప్రాయము.

వివరణము:—సర్వవికల్పశూన్యుఁడగు పరమాత్మ రాగద్వేషాది విహీనులగు మునిశ్వరులచేత చూడఁబడినాఁడని చెప్పఁబడుటచేత రాగాదిదోష ప్రతిబంధములేనివారలకే ఆత్మతత్త్వము తెలిసికొన శక్య మగుననియు తదితరులకు ఆత్మతత్త్వము తెలియఁబడఁజాలదనియు భావము. తార్కికాదులు రాగద్వేషాదిసంయుతులు కావున వారాత్మతత్త్వము నెఱుంగలేకపోయిరి.

గౌ. కా. 3౬.

మూ. తస్మాదేవం విదిత్వైన మద్వైతేయోజయేత్స్మృతిం,
అద్వైతం సమనుప్రాప్య జడవల్లోకమాచరేత్. 3౬

పద. తస్మాత్ ఏవ విదిత్వా ఏనం అద్వైతే యోజయేత్ స్మృతిం, అద్వైతం సం అనుప్రాప్య జడవత్ లోకం ఆచరేత్. 3౬

టీ. తస్మాత్=అందువలన, ఏనం=ఈయాత్మను, ఏవం=ఈవిధముగా, విదిత్వా=తెలిసికొని, అద్వైతే=అద్వైతమనండే, స్మృతిం = స్మరణమును, యోజయేత్=చేర్పవలయును, అద్వైతం = అద్వైతమును, సమనుప్రాప్య=పొంది, జడవత్ = జడునివలె, లోకం = లోకమునుగూర్చి, ఆచరేత్ = చరింపవలయును.

తా. ఆత్మతత్త్వము (సంసారరూప) సర్వానర్థప్రశమరూపమగుటవలన అద్వయమనియు, శివమనియు, అభయమనియు భావము. ఇటుల ఆత్మతత్త్వము నెఱింగి అయద్వైతమునండే సర్వదా స్మృతి నుంచవలయును—అనఁగా అద్వైతము నెఱుంగుటకొఱకే స్మృతి నుపయోగించవలయునని భావము. అయద్వైతము నెఱింగి—అనఁగా నేనే పరబ్రహ్మము నగుచున్నాఁడను అని ఎఱింగి (నేను బ్రహ్మస్వరూపము కావున) భోజనాచ్ఛాదనాదికమునకు అతీతుఁడును, సాక్షాత్తుగ జన్మమరణశూన్యుఁడను, సర్వలోక వ్యవహారాతీతుఁడను అని ఎఱింగినవాఁడయి లోకమునందు మాత్రము జడునివలె చరింపవల

యను.—అనఁగా నేనిట్టివాఁడను (ఇట్టివంశమునందు జన్మించినవాఁడను. ఇట్టి ఆత్మైకత్వ విజ్ఞానముగలవాఁడను) అని లోకులకు తెలుపకమే చరింపవలయునని యభిప్రాయము.

గా. కా. 32.

మూ. నిస్తుతిర్నిర్నమస్కారః నిస్స్వధాకార ఏవ చ,
చలాచలనికేతశ్చ యతిర్యాదృచ్ఛికో భవేత్. 32

పద. నిస్తుతిః నిర్నమస్కారః నిస్స్వధాకారః ఏవ చ, చలాచలనికేతః, చ యతిః యాదృచ్ఛికః భవేత్. 32

టీ. యతిః=ఆత్మజ్ఞాని, నిస్తుతిః=దేవతాంతరస్తుతిలేనివాఁడును, నిర్నమస్కారః= దేవతాంతర నమస్కారము లేనివాఁడును, నిస్స్వధాకారః ఏవచ = స్వధాకార విరహితుఁడును, చలాచలనికేతః చ=చలాచలనికేతుఁడును, యాదృచ్ఛికః = యాదృచ్ఛికుఁడును, భవేత్ కావలయును.

తా. ఎట్టిచర్యతో ఆత్మజ్ఞాని లోకమునందుండవలయు నను విషయము చెప్పఁబడుచున్నది:—

స్తుతి, నమస్కారము, స్వధాకారము మున్నగుసర్వకర్మలను వదలిన వాఁడయి సకలబాహ్యాభిలాషలను వదలినవాఁడయి పరమహంసాశ్రమమును స్వీకరించినవాఁడని యభిప్రాయము.

ఇందులకు శ్రుతిస్మృతి ప్రమాణములు:—

౧. ఏవం వైతమాత్మానం విదిత్వా...చరంతి. (బృ)కా. ౪-౪-౧.)

అర్థ. బ్రాహ్మణులు ఈవిధముగా ఆత్మనెఱింగి పుత్రైషణ, దారేషణ, ధనేషణలను వదలి భిక్షాచర్యము చరింపవలయును.

౨. తదుబ్ధయస్తదాత్మాన స్తన్నిష్ఠాస్తత్పరాయణాః.

అర్థ. విషయాంతరములనుండి మరలి కేవలమాత్మతత్త్వమునందే లగ్నమయిన బుద్ధిగలవార లయు తదేకనిష్ఠులయి తత్పరాయణులయి యున్నవారలు.

ప్రతిక్షణమునందును మార్పును పొందుచుండుస్వభావముగలది కావున శరీరము, చల మనంబడును. సర్వదా ఎల్లప్పుడు ఒకేవిధముగనుండునట్టి ఆత్మతత్త్వము అచల మనంబడును. ఇట్టి చలాచలములే ఆశ్రయముగాఁగలవాఁడు చలాచలనికేతుఁ డనం బడును. అనఁగా ఆత్మవేత్తయగువాఁడు ప్రారబ్ధాధీనమయి తనకు సంభవించియున్న శరీరధారణార్థము యెప్పుడయినను భోజనాది వ్యవహారనిర్వహణార్థము ఆకాశమువలె నిశ్చలమగు తనయొక్క ఆత్మతత్త్వ స్వరూపస్థితిని మఱచియున్నయెడల ఆభోజనాది కృత్యముల నొనర్చునప్పుడు ఆభాసముగనైనను చలమగు దేహము తా ననియం తనది యనియు తలంచును గావున ఆసమయమునందు చలనికేతుఁ డనంబడును. తదితర సర్వకాలసర్వావస్థలయందును అచలమగు ఆత్మతత్త్వస్వరూపుఁడే తానను దృఢభావము గలవాఁడు కావున అచలనికేతనుఁ డనంబడును. కావున మొత్తముమీద పైరీతిననుసరించి చలాచలనికేతనుఁ డని చెప్పఁబడును. విద్వాంసుఁడగువాఁ డీవిధముగా చలాచల నికేత నుఁడు కావలయునుకాని బాహ్యవిషయాశ్రయుఁడు మాత్రము కాఁగూడదు. ఆబాహ్యవిషయములందు వ్యాపృతమయిన మనస్సుగలవాఁడు ఆత్మజ్ఞుఁ డెన్నఁటికిని కాఁజాలఁడు. దేహధారణామాత్రోపయోగియగునట్టి స్థితికిఁగూడ తానేమియు విశేషించి ప్రయత్నము చేయఁగూడదు. యదృచ్ఛాప్రాప్తములయిన అన్నపానములను కౌపీనాచ్ఛా దనములను మాత్రము పరిగ్రహించు వాఁడు కావలయును. యదృచ్ఛగా ఎవరో తెచ్చి తన కిచ్చిన వానితో కాలము గడుపుకొనును కావున యాదృచ్ఛికుఁ డనంబడును.)

వివరణము:—స్తుతినమస్కారముల నొనర్పకూడదనుటచేత ప్రయత్నపూర్వక ముగ పరాపరదేవోపాసనవ్రతాదులను ఆచరింపకూడదని భావము. నిస్వధాకారుఁడనగా పిత్రాదులనుగూర్చి శ్రాద్ధాదిక్రియల నాచరింపనక్కరలేదని భావము. స్వధాకార ముపల క్షణము కావున దేవతల నుద్దేశించి చేయునట్టిస్వాహాకారాదికర్మలను కూడ పరమహంస యగువాఁడు వర్జింపవలయునని భావము.

గౌ. కా. 3౮.

మూ. తత్త్వమాథాత్మ్యకం దృష్ట్వా తత్త్వం దృష్ట్వాతు బాహ్యతః,
తత్త్వీభూతస్తదారామస్తత్కాదప్రచ్యుతో భవేత్. 3౮

పద. తత్త్వం ఆధ్యాత్మికం దృష్ట్వా తత్త్వం దృష్ట్వా తు బాహ్యతః, తత్త్వీ భూతః తదారామః తత్త్వాత్ అప్రచ్యుతః భవేత్.

ఇతి శ్రీగౌడపాదీయ కారికాయాం

ద్వితీయం వైతథ్యప్రకరణమ్.

టీ. ఆధ్యాత్మికం = దేహలక్షణమయిన, తత్త్వం = తత్త్వమును, దృష్ట్వా=చూచి, బాహ్యతః = వెలుపలనుండెడి, తత్త్వం = తత్త్వమును, దృష్ట్వా = చూచి, తత్త్వీ భూతః = తత్త్వస్వరూపుఁడయి, తదారామః = ఆత్మక్రీడగలవాఁడయి, తత్త్వాత్ = తత్త్వమునుండి, అప్రచ్యుతః=తొలఁగనివాఁడు, భవేత్ =కావలయును.

తా. పృథివ్యాది బాహ్యదృశ్యతత్త్వములును, దేహ మనో బుద్ధ్యాది మానసిక—(అనఁగా ఆధ్యాత్మిక) తత్త్వములును రజ్జుసర్పమువలెను స్వప్నమాయలవలెను అసత్పదార్థములు. ఇందులకు శ్రుతిప్రమాణము:—వాచారంభణం వికారో నామధేయమ్.

ఆత్మస్వరూపమును మాత్రము.

సబాహ్యాంతరము=లోపల వెలుపలసమానమైనది. ఏకరసము.

అజము=ఉత్పత్తిలేనిది.

అపూర్వము=కారణశూన్యము.

అనపరము=కార్యశూన్యము

అనంతరము=భేదశూన్యము.

అబాహ్యము అదృశ్యము. (ఇంద్రియగోచరము కానిది.)

కృత్స్నము (సర్వపూర్ణము)

ఆకాశమువలె సర్వవ్యాపి.

సూక్ష్మము=సూక్ష్మమైనది.

అచలము=చలనము లేనిది.

నిర్గుణము=గుణరహితమయినది.

నిష్కలము=అవయవరహితము.

నిష్క్రియము=క్రియాశూన్యము.

సత్యస్వరూపము=కాలత్రయాబాధ్యమయినది.

ఇట్టి ఏయాత్మగలదో ఆయాత్మయే నీవని 'తత్త్వమసి' యను శ్రుతి బోధించు చున్నది.

ఈవిధముగా పరమార్థతత్త్వము నెఱింగినవాఁడయి బాహ్యములును ఆధ్యాత్మకములును అగు సకలవిషయములందు అధిష్ఠానతత్త్వమాత్రదృష్టిచేత తానుకూడ తత్త్వభూతుఁడయి ఆత్మారాముఁడై — అనఁగా బాహ్యవిషయాసక్తినివదలి ప్రత్యగాత్మయందే పరితృప్తుఁడయియుండవలయును. ఆత్మవేత్త కానివాఁడు చిత్తమునే ఆత్మగా భావించినవాఁడయి చిత్తము చలించినప్పుడు తానుకూడ చలించుచు ట్టెంచుచు తత్త్వమునుండి చలించినట్టియు దేహాది భూతుఁడగువానినే ఆత్మగా భావించి నేనిప్పుడు ఆత్మతత్త్వమునుండి చలించి లౌకికవిషయములందు ప్రవర్తించుచున్నాఁడని తలంచును. తనమనస్సు సంచలములేక నిశ్చలముగా ఉన్నయెడల తానప్పుడు ఆత్మస్వరూపుఁడుగా నున్నాఁడనియం తలంచును. ఆత్మవేత్తయగువాఁడుమాత్ర మిట్లు తలంపఁడు. ఆత్మసర్వదా యేకరూపుఁడగుటవలన అతనికి స్వరూపప్రచ్యుతి యెన్నఁడును సంభవింపనేరదు. ఆత్మవేత్తయగువాఁడు సర్వకాలసర్వావస్థలందును బ్రహ్మమే తానను దృఢాభినివేశము కలిగియుండును కావున తత్త్వమునుండి ప్రచ్యుతి నెప్పుడును అతఁడు పొందఁజాలఁడు.

"శుని చైవ శ్వపాకేచ" "సమం సర్వేషు భూతేషు" మున్నగుస్మృతి వాక్యము లీవిషయమునే పోషించుచున్నవి.

గౌడపాదకారికలయందు వైతథ్యప్రకరణ మను

రెండవప్రకరణము సమాప్తము.

గౌడపాదకారికా

అద్వైతప్రకరణమ్

3. మూఁడవప్రకరణము

మూ. ఉపాసనాశ్రితో ధర్మో జాతే బ్రహ్మణి వర్తతే,
ప్రాగుత్పత్తే రజం సర్వం తేనాసౌ కృపణ స్స్మృతః. ౧

పద. ఉపాసనాశ్రితః ధర్మః జాతే బ్రహ్మణి వర్తతే, ప్రాక్ ఉత్పత్తేః అజం సర్వం తేన అసౌ కృపణః స్మృతః.

టీ. ఉపాసనాశ్రితః = ఉపాసకుఁ డగు, ధర్మః = జీవుఁడు, జాతే బ్రహ్మణి = కార్యబ్రహ్మమునందు, వర్తతే = ఉంటున్నాఁడు. ఉత్పత్తేః ప్రాక్ = ఉత్పత్తికంటె ముందు, సర్వం = అంతయు, అజం = జన్మశూన్యము, తేన = అందుచేత, అసౌ = ఈయుపాసకుఁడు, కృపణః = అల్పుఁడని, స్మృతః = చెప్పఁబడుచున్నాఁడు.

తా. ఆగమప్రకరణమునందు ఓంకారనిర్ణయము చెప్పఁబడెను. అచ్చట ఆత్మ ప్రపంచోపశమము, శివస్వరూపము, అద్వైతము, అని శ్రుతి యుపదేశించినది. (ఇది ప్రథమప్రకరణార్థసంగ్రహము.)

రెండవది యగు వైతథ్యప్రకరణమునందు బ్రహ్మము తెలియఁబడిన యెడల ద్వైతము ఉండదని చెప్పఁబడినది. స్వప్నము, మాయ, గంధర్వనగరము మున్నగు దృష్టాంతముల చేతను, దృశ్యత్వము, ఆద్యంతవత్త్వము, మున్నగు హేతువుల చేతను, తర్కముచేతను ద్వైతము మిథ్య యని చెప్పఁబడినది. (ఇది ద్వితీయప్రకరణార్థ సంగ్రహము.)

అద్వైతము కేవలము శ్రుతిచేతనే ప్రతిపాదింపఁబడఁడగినదా? లేక తర్కముచేత సైతము ప్రతిపాదింపశక్యమేనా? అనెడి ప్రశ్నమునకు (కేవలము శ్రుతిమాత్రముచేతనే గాదు) తర్కముచేత సైతము తెలిసికొనవచ్చును, అని తెలుపుటకయి మూఁడవది యగు

ఈయద్వైతప్రకరణము ఆరంభింపఁ బడుచున్నది:—ఉపాసింపఁదగినవాఁడు, ఉపాసనము మున్నగు భేదసమూహమంతయుం మిథ్య యనియు, అద్వయుఁడగు ఆత్మయే పరమార్థ మనియుం వెనుకటి ప్రకరణమునందు చెప్పఁబడినది. (చూ. వైతథ్య. 3-అ. కారిక.) ఉపాసకుఁడగు వాఁడు ఉపాసనము తనకు మోక్షసాధనముగా భావించి,

౧. తాను ఉపాసకుఁడ ననియు

౨. తనకు బ్రహ్మము ఉపాస్య మనియు

౩. కార్య బ్రహ్మమునందు ఉన్నట్టి తాను ఆబ్రహ్మము నుపాసించి ఈదేహపాతానంతరము అజము (పుట్టుక లేనట్టిది) అగు ఆబ్రహ్మమును పొందెదను; అనియు

౪. ఉత్పత్తికంటె ముందు ఇవి అంతయుం నేనును పుట్టుకలేనివారమే అనియుం

౫. ఉత్పత్తికంటె ముందు నేనును ఇట్టిపుట్టుకలేనివాఁడనే అనియుం

౬. ఇప్పుడు ఉత్పన్ననివలెతోఁచెడి నేను కార్యబ్రహ్మమునం దున్నవాఁడనయి ఉపాసనముచేత పుట్టుకలేని ఆబ్రహ్మమునే పొందఁగలననియుం.

ఈవిధముగా ఉపాసనాశ్రితుఁడును సాధకుఁడును అగుజీవుఁడు ఇటుల అల్పమగు బ్రహ్మము నుపాసించువాఁడు కావున కృపణుఁడు—అనఁగా అల్పుఁ డని నిత్యుఁడును అజుఁడును అగు ఆత్మ నెఱింగిన బ్రహ్మవేత్తల యభిప్రాయము. ఇందులకు ప్రమాణము తలవకారశ్రుతి:—

శ్రు. యదా్వచాఽనభ్యుదితం యేన వాగభ్యుద్యతే,
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిద ముపాసతే. కేన. ౧. ౪.

(అర్థ. ఏయది వాక్కుచేత ప్రకాశింపఁజేయఁబడఁబాలదో, దేనిచేత వాక్కు ప్రకాశింపఁ జేయఁబడుచున్నదో, అదియే బ్రహ్మ మని ఎఱుంగుము. ఏయది ఉపాసింపఁ బడుచున్నదో అది బ్రహ్మముకాదు)

(వివరణము:—ధర్మ్యః = అనఁగా జీవుఁడు, శబ్దవ్యుత్పత్తి:—దేహస్య ధారణాత్ ధర్మ్యః. దేహమును ధరించుటవలన ధర్ముఁడు అనంబడును.

ఈయద్వైతప్రకరణమునందు "అద్వైతము" తర్కముచేత నిరూపింపఁబడుచున్నది. 'నైషా తర్కేణ మతి రాపనేయా' అను శ్రుతిచేత బ్రహ్మవిద్యయందు

తర్కము అకించిత్కర మయినను శ్రుత్యనుకూలతర్కము మనస్సమాధానమున కుపక రించునుకావున అట్టితర్కమే ఇచట గ్రహింపఁబడుచున్నదని తెలిసికొనవలయును.

అద్వైతము నుపదేశింపఁదలఁచి ప్రథమమున 'ఉపాసకుని నిందించుట ఎందులకు? అని అడిగిన అద్వైతమునందు ఉపాస్యోపాసక భేదము పారమార్థికము కాదని వైతథ్య ప్రకరణాంతమున

'న నిరోధో న చోత్పత్తిః న బద్ధో న చ సాధకః,
న ముముక్షుర్న వైముక్త ఇత్యేషా పరమార్థతా.' వైతథ్య. 3-అ. కారిక.

చెప్పఁబడియుండుటచేతను, ఈ ప్రకరణమునందుకూడ చెప్పఁబడనున్నది కావునను వానికి విరోధము సంభవింపకుండుటకయి 'ఉద్దేశ్యమగు అద్వైతస్తుతికయి ఇచట ఉపాసకనింద' ప్రకృతమని కనుసరించియే ఆచరింపఁబడినది.

శంకరభాష్యమునందు బ్రహ్మమును నిర్ణయించుటకయి తలవకారీయశాఖయందలి 'యదాచాఽనభ్యుదితం' అనుశ్రుతినే ఉదహరించి 'ఆది' పదమును ప్రయోగించి యున్నారు కావున ఆయుపనిషన్మంత్రానంతరమునఁగల

యన్మనసా న మనుతే కేన. ఁ. ౫
య చ్చక్షుషా న పశ్యతి ,, ఁ. ౬
యచ్ఛ్రోత్రేణ న శ్రుణోతి ,, ఁ. ౭
య త్ప్రాణేన న ప్రాణితి. ,, ఁ. ౮

మున్నగుశ్రుతులు గ్రహింపఁబడును.

గౌ. కా. 3.

మా అతో వక్ష్యామ్యకార్పణ్యా మజాతి సమతాం గతం,
యథా న జాయతే కించి జ్జాయమానం సమంతతః. ౨

పద. అతః వక్ష్యామి అకార్పణ్యం అజాతి సమతాం గతమ్ యథా న జాయతే కించిత్ జాయమానం సమంతతః.

టీ. అతః = అందువలన, అకార్పణ్యం = దీనముకానట్టియు, అజాతి = పుట్టుక లేనట్టియు, సమతాం = సర్వసామ్యమును, గతం = పొందినట్టియు, యథా = ఏవిధ

ముగా సమంతతః = అంతట, జాయమానం = పుట్టుచున్నది, కించిత్ = కొంచెమైనను, నజాయతే = పుట్టదో, (అట్టిదానిని) వక్ష్యామి=చెప్పఁగలను. (ఆకర్ణింపుమని భావము).

తా. సబాహ్యాభ్యంతరముగ అజుఁడగు ఆత్మను అవిద్యచేత పొందుటకు శక్తి చాలనివాఁడయి తనను దీనునిగా భావించుకొనిన వాఁడయి 'నేను పుట్టినాఁడను; కార్య బ్రహ్మమునం దున్నాఁడను; ఆబ్రహ్మము నుపాసించిన వాఁడనయి బ్రహ్మమును పొందెదను" అని భావించువాఁడు దీనుఁడగుచున్నాఁడు కావున అకృపణమును, అజమును అగు బ్రహ్మమును చెప్పఁబోవుచున్నాఁడను.

ఎట్టిది కార్పణ్యాస్పద మనఁగా:—

౧. యత్రాన్యోఽన్యత్పశ్యత్యన్యచ్ఛృణోత్యన్యద్విజానాతి తదల్పం మర్త్య మసత్. ఛాందో. ౭. ౨౪. ౧.

౨. వాచారంభణం వికారోనామధేయం. ఛాందో. ౬. ౧. ౪.

ఈవెనుకఁ జెప్పఁబడినదానికంటె విపరీతమును, సబాహ్యాభ్యంతరముగ అజమును అకార్పణ్యమును భూమాఖ్యమును అగునదియే బ్రహ్మము.

దేనినిపొందినపిదప అవిద్యాకృతమగు దీనత్వమంతయుం నివర్తించుచున్నదో అట్టి ఆదీనమగు దానిని చెప్పఁబోవుచున్నానని యర్థము.

అట్టి బ్రహ్మము అజాతి—అనఁగా జాతిలేనిది; సర్వసామ్యమును పొందినది, ఎందువలన? అవయవవైషమ్యము లేకపోవుటవలన.

ఏవస్తువు అవయవములు కలిగియుండునో అది అవయవముల చేత వైషమ్యమును పొందుటచేత పుట్టుచున్న దని చెప్పఁబడుచున్నది. ఈబ్రహ్మము అవయవవిరహితము కావున సర్వసామ్యమును పొందుచున్నది. కావున ఎట్టి అవయవములతోడను ప్రకాశించుటలేదు కావున అజాతి, అకార్పణ్యము అనంబడును.

రజ్జుసర్పమువలె అవిద్యాదృష్టిచేత అంతట పుట్టినదానివలె గనంబడుచున్నను వాస్తవమునకు ఏయది కొంచెమైనను పుట్టుటయే లేదో ఏయది బాహ్యాభ్యంతరములందు అజమే యగుచున్నదో (అది) బ్రహ్మ మగుచున్నది. ఆవిధమును వినుమని భావము.

వివరణము:—వెనుకటి కారికయందు ఉపాసకనింద చెప్పఁబడినది. ఈకారిక యండు అద్వైతము ప్రతిజ్ఞాతమయినది.

"యథా న జాయతే కించిత్ జాయమానం సమంతతః" అను వాక్యముయొక్క

వివరణము:—

రజ్జువునందు భ్రాంతిచేత సర్పమెటుల పుట్టుచున్నదో అట్లే ఈప్రపంచ మంతయు భ్రాంతిదృష్టితో పుట్టుచున్నదానివలె తోఁచుచున్నను పరమార్థమునకు పుట్టుటయే లేక దేశకాలవస్తుపరిచ్ఛేదశూన్యమయి పూర్ణమును కూటస్థమును అగు వస్తుమాత్రమే ఎట్లగు చున్నదో ఆప్రకారమును చెప్పుచున్నాఁడను వినువని యభిప్రాయము.

గౌ. కా. 3.

మూ. ఆత్మా హ్యాకాశవజ్జీవైర్ఘటాకాశైరివోదితః,
ఘటాదివచ్చ సంఘాతైర్జాతావేతన్నిదర్శనమ్. 3

పద. ఆత్మా హి ఆకాశవత్ జీవైః ఘటాకాశైః ఇవ ఉదితః ఘటాదివత్ చ సంఘాతైః జాతౌ ఏతత్ నిదర్శనమ్.

టీ. ఘటాకాశైః = ఘటాకాశములచేత, ఆకాశవత్ = ఆకాశమువలె, జీవైః= జీవులచేత, ఆత్మా=ఆత్మ, ..ఉదితః ఇవ=ఉత్పన్నుఁడయిన వానివలె నున్నాఁడు. ఘటాది వత్ చ = (మృత్తికవల్లనుండి) ఘటాదికమువలె, సంఘాతైః = పృథివ్యాదిసంఘాతముల చేత (ఉదితః = ఉత్పన్నుఁడగుచున్నాఁడు) జాతౌ =జాతియందు,ఏతత్ =ఇయ్యది, నిదర్శనం=దృష్టాంతము.

తా. వెనుకటి కారికయందు "అజాతి, అకార్పణ్యము, అగుబ్రహ్మమునుగూర్చి చెప్పెద నని ప్రతిజ్ఞచేయఁబడినది. తత్సిద్ధినిమిత్తము హేతువు దృష్టాంతము చెప్పఁబడు చున్నది:—

పరమాత్మ ఆకాశమువలె సూక్ష్మమయినవాఁడు, అవయవశూన్యుఁడు ఆకాశము వలె సర్వగతుఁడు అని చెప్పఁబడుచున్నాఁడు.

మహాకాశమునుండి ఘటాకాశములవలె క్షేత్రజ్ఞులగు జీవులచేత ఉత్పన్నుఁ డయినాఁడని చెప్పఁబడినాఁడు.

(ఆకాశసముఁడగు ఆత్మేశ్వరజ్ఞుఁడే పరమాత్మయు అగును.)

ఇది పూర్వార్ధాభిప్రాయము. ఈపూర్వార్ధమునకు మఱొకవిధముగ తాత్పర్యమును భాష్యకారులవారే చెప్పుచున్నారు.)

లేక ఘటాకాశములచేత ఆకాశమేవిధముగా ఉత్పన్నమైనదో అదేవిధముగా పరమాత్మయు జీవాత్మలచేత ఉత్పన్నుఁడయినాఁడు. (అనఁగా) ఉపనిషత్తులందు అచ్చటచ్చట పరమాత్మవల్లనుండి జీవాత్మలు పుట్టినటుల చెప్పఁబడియున్నదిగదా. అట్టిపుట్టుక మహాకాశమువల్లనుండి ఘటాకాశములు పుట్టినవిధముతో సమానమైనదే గాని పరమార్థము గాదని యభిప్రాయము.

ఆయాకాశమువల్లనుండియే ఘటాదిసమూహము లెటులపుట్టు చున్నవో అదే విధముగా ఆకాశతుల్యుఁడగు పరమాత్మవల్లనుండి పృథివ్యాది భూతసంఘాతములు, కార్యకారణలక్షణములగు ఆధ్యాత్మికసంఘాతములు రజ్జువునందు భ్రాంతిచేత సర్పముపుట్టినట్లు పుట్టుచున్నవి. కనుకనే "ఘటాదికములవలె సంఘాతములచేత" అని చెప్పఁబడినది.

(శ్రుతులందు అచ్చటచ్చట) మందబుద్ధిగలవారలకు ఆత్మతత్త్వమును బోధించుతలంపుతో ఆత్మవల్లనుండి జీవులు మున్నగువారిలు పుట్టినట్లు చెప్పఁబడియున్నది. అట్టి చోట్లపుట్టుకను అంగీకరించినయెడల ఈయాకాశదృష్టాంతమును గ్రహించవలయును.

వివరణము. ఆత్మమహాకాశతుల్యుఁడు.

జీవులు ఘటాకాశతుల్యులు.

పృథివ్యాది సంఘాతము ఘటాదికముతో తుల్యము.

ఘటాదికమునకు ఆకాశము కారణమెటులనఁగా అవకాశప్రదానముచేతనే ఘటాదికమునకు కారణమని ఎఱుంగునది.

భూతసంఘాత మనఁగా:—పృథివి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము.

ఆధ్యాత్మికసంఘాత మనఁగా:—మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము మున్నగునవి.

గౌ. కా. ౪.

మూ. ఘటాదిషు ప్రలీనేషు ఘటాకాశాదయో యథా,

ఆకాశే సంప్రలీయంతే తద్వజ్జీవా ఇహాత్మని. ౪

పద. ఘటాదిషు ప్రలీనేషు ఘటాకాశాదయః యథా ఆకాశే సంప్రలీయంతే తత్ వత్ జీవాః ఇహ ఆత్మని.

టీ. ఘటాదిషు = ఘటములున్నగునవి, ప్రలీనేషు = నశించినవగుచుండఁగా. ఘటాకాశాదయః = ఘటాకాశములున్నగునవి, యథా = ఏవిధముగా, ఆకాశే =ఆకాశమునందు, సంప్రలీయంతే = లీనమగుచున్నవో, తద్వత్ = అదేవిధముగా, జీవాః = జీవులు, ఇహ = ఈ, ఆత్మని = ఆత్మయందు, లీయంతే=లీనులగుచున్నారు.

(వెనుకటికారికయందు జీవసృష్టిని ప్రతిపాదించు నట్టిశ్రుతి అద్వైతమునకు విరుద్ధము అనుఆంశము పరిహరింపఁబడినది. ఈకారికయందు జీవప్రళయప్రతిపాదక శ్రుతి విరోధ పరిహారమొనర్పఁ బడుచున్నది.

తా. ఏవిధముగా ఘటాదికముయొక్క ఉత్పత్తియే ఘటాకాశాదికముయొక్క ఉత్పత్తి అగుచున్నదో ఏవిధముగా ఘటాదికముయొక్క ప్రళయమే ఘటాకాశాదికముయొక్క ప్రళయమగుచున్నదో అట్లే దేహాదిసంఘాతముయొక్క ఉత్పత్తియే జీవులయొక్క ఉత్పత్తియం, ఆదేహాదిసంఘాతముయొక్క ప్రళయమే జీవులకు ఈఆత్మయందు ప్రళయమును, అగుచున్నది గాని మఱేమియంలేదు.

వివరణము:—జీవులకుఁగల ఉత్పత్తిప్రళయములు ఔపాధికములేగాని స్వాభావికములు కావని భావము.

గౌ. కా. ౫.

యథైకస్మిన్ ఘటాకాశే రజోధూమాదిభిర్యుతే,
న సర్వే సంప్రయుజ్యంతే తద్వజ్జీవాస్సుఖాదిభిః. ౫

పద. యథా ఏకస్మిన్ ఘటాకాశే రజోధూమాదిభిః యుతే, న సర్వే సంప్రయుజ్యంతే తత్ వత్ జీవాః సుఖాదిభిః. ౫.

టీ. రజోధూమాదిభిః = దుమ్ము పొగ మున్నగువానితో కూడుకొనియుండున్న, ఏకస్మిన్ = ఒక్కటియగు, ఘటాకాశే = ఘటాకాశమునందు, సర్వే = అన్నిఘటాకాశములు, యథా = ఏవిధముగా, న సంప్రయుజ్యంతే = కలసియుండజాలవో,

తద్వత్ = అదేవిధముగా, జీవాః = జీవులు, సుఖాదిభిః = సుఖాదికముచేత, (న సంప్రయుజ్యంతే = యుక్తులుకారు.)

తా. సం:—సర్వదేహములందును ఆత్మ ఒక్కఁడే ఉన్నయెడల ఒక జీవునకు జనన మరణ సుఖాదికము సంభవించుచెడల జీవులందఱికు అట్టి జనన మరణ సుఖాది సంబంధము క్రియాఫలసాంకర్యము కలిగితీరవలయు! నని వైశ్వతులు చెప్పెదరు కావున వారి నుద్దేశించి ఈక్రిందివిషయము చెప్పఁబడుచున్నది:—

ఒక్క ఘటాకాశమునందు దుమ్ము పొగ మున్నగునవి కూడియుండు నెడల సకల ఘటాకాశాదికమునందును అదుమ్ము పొగ మున్నగునవి ఎటుల కలుగఁజాలవో అట్లే జీవులు (జననమరణ) సుఖాదికముచేత (ఒక్కపర్యాయమే యుక్తులుకారు.)

(ఆత్మ ఒక్కఁడే అయినయెడల అందఱును వికేవిధముగ సుఖదుఃఖాదికము ననుభవించుచుండవలయునుగదా అని అభిప్రాయమును మనస్సునందు పెట్టుకొని పూర్వపక్షి సిద్ధాంతిని ప్రశ్న మొనర్చుచున్నాఁడు.)

పూర్వ:—ఏమీ ఆత్మ ఒకఁడేనా ?

సమా:—అవును.

పూర్వ:—ఆకాశమువలె సర్వభూతసంఘాతమునందు ఆత్మ ఒక్కఁడే యనెడి పక్షమును వింటివిగదా ! అట్లయినయెడల అప్పుడు అంతట సుఖిగను దుఃఖిగను (ఆత్మ) యుండవలయును గదా ?

(పూర్వపక్షి ఆత్మైకత్వమును అంగీకరింపని అనేకాత్మవాది కావున ఆత్మ ఒక్కఁడే అయినయెడల సుఖదుఃఖాద్యనుభోక్త ఆత్మ కావున సుఖముగాని దుఃఖముగాని ఆందఱికు ఒకేపర్యాయము కలిగితీరవలయు నని పూర్వపక్షి ప్రశ్న మొనర్పఁగా సిద్ధాంతవాది యందులకు సమాధానమును సాంఖ్యమత సిద్ధాంతము ననుసరించి ఆత్మానేకత్వమును చెప్పెదవా ? లేక నైయాయిక మతము ననుసరించి చెప్పెదవా ? యని వికల్పించి ఉభయపక్షములందును ఆత్మానేకత్వవాదము అయుక్తమని సమాధానము నిచ్చుచున్నాఁడు.)

సమా:—ఇది సాంఖ్యమతము ననుసరించి చేసిన పూర్వపక్షముకాదు. (ఏల

యనఁగా) సాంఖ్యులు ఆత్మ సుఖదుఃఖాదిసంయుతుఁ డని అంగీకరింపరు. సుఖదుఃఖాది కము బుద్ధిసమవాయ మని వా రంగీకరించియున్నారు.

ఉపలబ్ధిమాత్ర స్వరూపుఁ డగు ఆత్మకు అనేకత్వమును కల్పించుటకు తగిన ప్రమాణ మేమియు లేదు.

పూర్వ:—ఆత్మభేదము నంగీకరింపనియెడల ప్రధానము పరార్థ మని చెప్పుటకు వీలుపడదుగదా.

సమా:—అట్లనరాదు. ప్రధానకృతమగు సుఖదుఃఖాదికము ఆత్మయందు సమవాయ మగుటయే లేదు. ప్రధానమొనర్చెడి బంధముగాని మోక్షముగాని ఆత్మలందు భేదముగా పొందునెడల అప్పుడు ప్రధానము పరార్థముకావున ఆత్మైకత్వమునందు ఇది పొసగదు కావున అప్పుడు ఆత్మభేదకల్పనము యుక్త మయి యుండును. సాంఖ్యులు బంధముగాని మోక్షముగాని ఆత్మకు కలుగు నని అంగీకరించుటయేలేదు. (సాంఖ్యులు) ఆత్మలు చేతనామాత్రులనియు నిర్విశేషులనియు అంగీకరించుచున్నారు. కావున ప్రధానము పరార్థముకావున ఆత్మాస్తిత్వమునుమాత్ర మంగీకరించిన చాలును గాని ఆత్మభేదము నంగీకరింప నక్కరలేదు. కావున ప్రధానము పరార్థ మనుట ఆత్మ భేదకల్పనమునకు హేతువు కాఁజాలదు.

సాంఖ్యులు పురుషభేదమును కల్పించుటకు వేఱొకప్రమాణ మేమియు లేదు. పరుఁ డొకఁడుమాత్ర ముండునేని ప్రధానము స్వయముగ బంధమును పొందును ముక్త మగును.

ఆత్మయు ఉపలబ్ధిమాత్రస్వరూపముచేతనే ప్రధానమును ప్రవర్తింపఁజేయుటకు హేతుభూతమగుచున్నది కాని మఱొకవిశేష మేమియుం అక్కరలేదు. పురుషభేదకల్పనము కేవల మూఢత్వమును వేదసిద్ధాంతవిరుద్ధమును అగుచున్నది.

పూర్వ:—ఇచ్ఛాదిగుణములు ఆత్మసమవాయము లని వైశేషికాయికులు కొంద అనుచున్నారు.

సమా:—కాని అది న్యాయసమ్మతముకాదు. ఏలయనఁగా? స్మృతిహేతు భూతములగు సంస్కారములు ప్రదేశశూన్యుఁడగు ఆత్మయం దుండజాలవుగదా!

ఉత్పత్తివినాశములుగల ఇచ్ఛాదిగుణములు ఆత్మయం దున్నవని యంగీకరించు నెడల దేహాదికమునకువలెనే ఆత్మకును అనిత్యత్వము సంభవించును. ఇచ్ఛాదిగుణములు గలది ఆత్మయనునెడల దేహాదికమువలె ఆత్మకు అవయవ సహితమును, వికారవత్త్వమును కలిగితీరవలయును. దోషములుకూడా తప్పక పరిహరింప శక్యముగాక యేర్పడితీరును.

పూర్వ:—ఆత్మయందు బుద్ధ్యాద్యుపాధులను సుఖదుఃఖాదిదోషములను మనము అనుభవించుచుండలేదా. అప్పుడుమాత్రము మీరుచెప్పెడి దోషములు ఆత్మకునేర్పడవా?

సమా:—ఆకాశమునందు పామరులగువారలు అజ్ఞానవశముచేత దుమ్ము, పొగ, నలుపు మున్నగునవి యన్నవని తలంచునట్లే అవిద్యావశముచేత అజ్ఞానులు ఆత్మను బుద్ధ్యాద్యుపాధివిశిష్టునిగను, సుఖదుఃఖాది సమన్వితునిగను బంధ మోక్షసమన్వితునిగను వ్యవహారమునందు తలంచుటయందు విరుద్ధ మేమియులేదు. సర్వవాదులు వ్యవహారమునందు అవిద్యావశముచేత పరమార్థమునకు భిన్నముగ తలంచుటయు, యథార్థవిషయము తద్భిన్నముగ నుండుటయు అంగీకరించియేయున్నారు. కావున తార్కికులగువారలు చెప్పెడి పరమార్థరూప మయిన ఆత్మభేదసిద్ధాంతము వ్యర్థము అనగా అప్రామాణికము, నిష్ప్రయోజనము, యుక్తివిరుద్ధను అని భావము.

గౌ. కా. ౬.

మూ. రూపకార్యసమాఖ్యాశ్చ భిద్యంతే తత్రతత్ర వై,
ఆకాశస్య న భేదోఽస్తి తద్వజ్జీవేషు నిర్ణయః. ౬

పద. రూపకార్యసమాఖ్యాః చ భిద్యంతే తత్ర తత్ర వై, ఆకాశస్య న భేదః అస్తి తత్ వత్ జీవేషు నిర్ణయః.

టీ. తత్రతత్ర = ఆయావ్యవహారములందు, (ఘటాదికమునొక్క) రూపకార్య సమాఖ్యాఃచ=రూపము, కార్యము, వ్యవహారము (ఇవి) భిద్యంతే = భేదించుచున్నవి. ఆకాశస్య = ఆకాశమునకు, భేదః = భేదము, న అస్తి = లేదు. తద్వత్ = అదేవిధముగా, జీవేషు = జీవులయందు, నిర్ణయః = నిర్ణయము.

తా. సంశ:—ఆత్మ ఒక్కడే అయినయెడల లోకమునందు వ్యవహారము (నేను,

నీవు, వాఁడు, అని భిన్నముగ) ఆత్మభేదముగలదానివలె అవిద్యాకృతము గనంబడుచున్నది గదా? (ఇది ఎట్లు పొసగును?)

సమా:—ఆకాశ మొక్కటే అయినను ఘటాకాశ, కరకాకాశ, గృహాకాశముల యొక్క అల్పత్వ, మహత్త్వాదిరూపములు ఉదకాహరణ, ధారణ, పోషణాదికార్యములు, ఘటాకాశ, కరకాకాశ, గృహాకాశాదినామములును భిన్నములుగా ఆయావ్యవహారము లందుఁ గనంబడుచునే యుండున్నవి. ఈ యాకాశమంతయుం రూప, కార్య, నామముల చేతనే భేదముకాని పరిమార్థముగా మాత్రము భేదము గాదు. వాస్తవముగా ఆకాశము నకు మాత్రము భేదము లేనేలేదు.

ఇటుల భేదముగా వ్యవహరించుటకు ఉపాధిభేదమే కారణముగాని మఱొకటి మాత్రము కారణము గాదు.

అదేవిధముగా బుద్ధిమంతులగువారలు దేహోపాధికృతభేదము గలిగి నట్టియం, ఘటాకాశస్థానీయంలును అగు జీవులందు ఇట్టి నిర్ణయమునే నిశ్చయించిరని భావము.

వివరణము:—కుండలు, చెంబులు, గృహము మున్నగువానియొక్కనామము, ఆకారము అవి చేయంపనులు వేర్వేఱయినను వానియందుఁ గల ఆకాశ మేవిధముగా ఒక్కటే యగుచున్నదో అదేవిధముగా జీవులయొక్కనామములు, ఆకారములు, కృత్యములు వేర్వేఱయినను అందమస్యూతమగు చైతన్యమాత్రము ఒక్కటే యని భావము.

గౌ. కా. 2.

మూ. నాకాశస్య ఘటాకాశో వికారావయవౌ యథా,
నైవాఽఽత్మన స్సదా జీవో వికారావయవౌ తథా. 2

పద. న ఆకాశస్య ఘటాకాశః వికారావయవౌ యథా, న ఏవ ఆత్మనః సదా జీవః వికారావయవౌ తథా. 2.

టీ. యథా=ఏవిధముగా, ఆకాశస్య = ఆకాశమునకు, ఘటాకాశః = ఘటాకాశము, వికారావయవౌ = వికారముగాని అవయవముగాని, న = కాదో, తథా = ఆదేవిధముగా, ఆత్మనః = ఆత్మకు, సదా ఎల్లప్పుడు, జీవః = జీవుఁడు, వికారావయవౌ = వికారముగాని అవయవముగాని, నైవ = కాదు.

తా. పూర్వ:—ఘటాకాశాదికములందు రూపకార్యాదిభేద వ్యవహారము పరమార్థమే.

సమా:—అట్లనరాదు. పరమార్థమగు మహాకాశమునకు ఘటాకాశము బంగారమునకు కంకణాదులవలెను జలమునకు నురుగు బుడగలు మంచు మున్నగునవివలెను వికారముగాదు; వృక్షమునకు శాఖాదికములవలె అవయవమునుకాదు; కావున ఆకాశమునకు ఘటాకాశము వికారముగాని అవయవముగాని ఎటులగాదో అట్లే పరమార్థసద్రూపుఁడును మహాకాశస్థానీయుఁడును అగు పరమాత్మకు ఘటాకాశస్థానీయుఁడగు జీవుఁడు ఎల్లప్పుడు పైనిజెప్పఁబడిన దృష్టాంతమువలె వికారముగాని అవయవముగాని కాఁడు. కావున ఆత్మ భేదకృత మగు వ్యవహారము మిథ్య యని భావము.

వివరణము:—ఆకాశము నిర్వికార మనియు, అవయవశూన్య మనియు లోక ప్రసిద్ధి కావున అట్టిప్రసిద్ధి ననుసరించియే పూర్వపక్షమునకు సమాధానము చెప్పఁబడినది.

గౌ. కా. ౮.

మూ. యథా భవతి బాలానాం గగనం మలినం మలైః
తథా భవత్యబుద్ధానామాత్మాఽపి మలినో మలైః. ౮

పద. యథా భవతి బాలానాం గగనం మలినం మలైః,
తథా భవతి అబుద్ధానాం ఆత్మా అపి మలినః మలైః.

టీ. బాలానాం = బాలురకు, గగనం=ఆకాశము, మలైఃమలములచేత, మలినం=మలినముగలది, యథా భవతి=ఎటుల అగుచున్నదో, తథా = అదేవిధముగా, అబుద్ధానాం=మూఢులకు, ఆత్మా అపి=ఆత్మయు, మలైఃక్లేశ కర్మఫలమలములచేత, మలినఃమలినుఁడు, భవతి=అగుచున్నాఁడు.

తా. ఘటాకాశాది భేదబుద్ధి కలిగియుండుటచేతనే రూపకార్యాది భేదవ్యవహారము సంభవించుచున్నది. అట్లే దేహోపాధి విశిష్ట జీవభేదబుద్ధిచేతనే జన్మమరణాది వ్యవహారము కలిగినది. కావున కృతకముగానే—ఆత్మకు క్లేశకర్మ ఫల మలవత్త్వము ప్రాప్తించుచున్నది గాని వాస్తవముగాలేదని దృష్టాంతపూర్వకముగ ప్రతిపాదింపదలఁచి చెప్పుచున్నాఁడు:—

లోకమునందు మూఢులగువారికి ఆకాశము మేఘము, దుమ్ము, పొగ మున్నగు మలములచేత మలినము గలది యగుచున్నది. వివేకులకు మాత్రము మలినము లేనిదే (ఆకాశము) అగుచున్నది.

అట్లే ప్రత్యగాత్మజ్ఞానశూన్యులగు మూఢులకు విజ్ఞప్తిమాత్ర స్వరూపుఁ డగుపర మాత్మయుఁ ప్రత్యక్కర్మ ఫలరూపమలినములచేత మలినునివలెఁ గనంబడును. ఆత్మజ్ఞులగు వివేకులకుమాత్రము అటుల గనంబడఁడు.

దప్పిగొనినవాఁడు చవిటిపట్టునుచూచి అచట నురుగులు తరంగములుగలమహాజల ప్రవాహము ఉన్నదని భావించినమాత్రముచేతనే (ఆయూషరక్షేత్రము అట్టి జలము గలది) ఎటులగాదో అట్లే మూర్ఖులగువారు క్లేశాదిమలినసంయుతుఁడు ఆత్మ యని ఆరో పించినంతమాత్రమున ఆత్మ మలినుఁడు కాఁడు.

వివరణము:—జీవుఁడు బ్రహ్మమునకు అంశముగాని వికారముగాని కాఁడు. ఉపాధ్యనుప్రవిష్టుఁ డగు పరమాత్మయే జీవశబ్దముచేత పిలువఁబడుచున్నాఁడని వెనుకటి కారికయందు చెప్పఁబడినయంశము యుక్తముకా దనియు బ్రహ్మము పరిశుద్ధస్వరూపుఁ డగుటవలనను, జీవుఁడు రాగాదిమలిన సమన్వితుఁ డగుటవలనను ఇరువురు ఒక్కరనుట తగదనియెడి పూర్వపక్షమునకు సమాధానముగ జీవుఁడును పరమార్థముగా రాగాదిమలిన విహీనుఁడే యనియు, మూఢులగువారలు ఆత్మ క్లేశాదిమలిన సంయుతుఁ డని చెప్పినంత మాత్రమున తద్విషయము సత్యము కాజాలదనియు, ఈకారికయందు చెప్పఁబడిన దని గ్రహించునది.

గౌ. కా. ౯.

మూ. మరణే సంభవే చైవ గత్యాగమనయోరపి,
స్థితౌ సర్వశరీరేషు ఆకాశేనావిలక్షణః. ౯

పద. మరణే సంభవే చ ఏవ గత్యాగమనయోఃఅపి,
స్థితౌ సర్వశరీరేషు ఆకాశేన అవిలక్షణః. ౯

టీ. (ఘటాకాశమయొక్క) మరణే=నాశమునందును, సంభవే చ ఏవ = పుట్టుక యందును, గత్యాగమనయోఃఅపి = గమనాగమనములయందును, ఆకాశేన=ఆకాశ

ములో (యథా=ఏవిధముగా) అవిలక్షణః = విలక్షణముకాదో (తథా=అదేవిధముగా, ఆత్మని=ఆత్మ) (జీవుఁడు) మరణే = మరణించినను, సంభవేచవీవ=పుట్టినను, గత్యాగమన దోఃఆపి=స్వర్గాది పుణ్యలోకములకు పోయినను, అట్టిలోకములనుండి తిరిగివచ్చినను, సర్వశరీరేషు = సకలదేహములందు, స్థితౌ=ఉన్నను, అవిలక్షణుఁడు (వేఱయినవాఁడు) కాఁడు.

తా. వెనుక చెప్పఁబడిన విషయమే మఱల సువిస్పష్టముగ చెప్పఁబడుచున్నది:—

ఘటాకాశము ఘటనాశ సమయమునందును, ఘటప్రాదుర్భావగమనాగమనాది సమయములందును మహాకాశముకంటె వేఱయినది ఎటుల కాదో అట్లే ఆత్మయు జనన మరణగమనాగమనసమయములందును సర్వశరీరములందున్నను వేఱయినవాఁడుకాఁడు.

వివరణము:—జీవుఁడు మరణానంతరము స్వస్వధర్మానుసారము స్వర్గాది పుణ్యలోకములకు పోవును, అధర్మానుసారము నరకమునకు పోవును. ధర్మాధర్మములను పుణ్యలోకమునందును నరకమునందును అనుభవించి తచ్ఛేషానుసారము మఱల మర్త్యలోకమునందు జన్మించును. ఇటుల పుట్టి తగినంతకాలము భోగము ననుభవించి మఱల పరలోకమునకుఁ బోవును. ఇటుల ఇహలోక పరలోక సంచరణరూప వ్యవహారమునకు విరుద్ధముగా 'అవైష్యతము' గనంబడుచున్నదే యని సంశయము రాఁగా ఈవ్యవహారమంతయు ఆత్మయందు అవిద్యచేత కల్పింపఁబడుచున్నదే గాని వాస్తవముగా నేమియు లేదనియుఁ, ఆత్మ ఆకాశతుల్యుఁడు కావున వాస్తవముగా అచట గత్యాదికము సంభవింపఁదనియు ఘటాకాశదృష్టాంతముచేత నిచ్చట తెలుపఁబడినది.

గౌ. కా. ౧౦.

మూ. సంఘాతా స్స్వప్నవత్సర్వే ఆత్మమాయావిసర్జితాఃి,
అధిక్యే సర్వసామ్యే వా నోపపత్తిర్హి విద్యతే. ౧౦

పద. సంఘాతాఃి స్వప్నవత్ సర్వే ఆత్మమాయావిసర్జితాఃి,
అధిక్యే సర్వసామ్యే వా న ఉపపత్తిఃి హి విద్యతే. ౧౦

టీ. సర్వే = సమస్తమయిన, సంఘాతాఃి = దేహాదిసంఘాతములు, స్వప్నవత్ =

స్వప్నమువలె, ఆత్మమాయావిసర్జితాః = పరమేశ్వరుని మాయచేత కల్పింపఁబడినవి. ఆధిక్యే = ఆధిక్యమునందుఁగాని, సర్వసామ్యేవా = సర్వసామ్యమునందుఁ గాని, ఉప పత్తిః = హేతువు, న విద్యతేహి=లేదు గదా.

తా. ఘటము మున్నగువానితో తుల్యము లగు దేహాదిసంఘాతములు స్వప్నము నందుఁ గనంబడు దేహాదికమువలెను ఇంద్రజాలమునందు కల్పింపఁబడెడి దేహాదికము వలెను ఆత్మమాయావిసర్జితములే—అనఁగా పరమాత్మయొక్క మాయ యగుఅవిద్యచేత కల్పింపఁబడినవే గాని పరమార్థముగా లేవు అని తాత్పర్యము.

ఆధిక్య మనఁగా అధికభావము. తిర్యగ్జంతువుల దేహముకంటె దేవాదుల శరీరము ఆధిక్యము (గలది) అని కాని లేక అన్నియు సమానములేయని కాని చెప్పుటకు ఉపపత్తి లేదు. అనఁగా సద్భావ ప్రతిపాదకమగు హేతువులేదు. కావున ఈదేహాది సంఘాతము లన్నియు అవిద్యా పరికల్పితములే గాని వాస్తవముగా లే వని భావము.

వివరణము:—స్వప్నమునందు గనంబడుచున్న పదార్థమంతయు ఉత్తమమధ్య మాధమాదిపరిగణనము లేక అంతయు మిథ్యయే యని మనము ఎటుల తలంచుచున్నారమో అదేవిధముగా తిర్యగాది జంతువుల దేహములు వాస్తవములు కా వనియు, బ్రహ్మాదిదేవ తలదేహములు పరమార్థము లనియు భావించవలసిన నిర్ణయము ఏమియు లేదు. అన్నియు మాయాకల్పితములే కావున మిథ్యాభూతములే యని భావము.

జీవుఁడు అద్వితీయ బ్రహ్మమే యను విషయము ఆకాశదృష్టాంతమును గ్రహించి "ఆత్మా హ్యాకాశవజ్జీవైః" అనెడి 3-వ కారిక మొదలుకొని, ఈ. ౧౦-వకారికవఱకు వివరింపఁబడెను.

గౌ. కా. ౧౧.

మూ. రసాదయో హి యే కోశా వ్యాఖ్యాతాస్తైత్తిరీయకే,
తేషామాత్మా పరో జీవః ఖం యథా సంప్రకాశితః. ౧౧

పద. రసాదయః హి యే కోశాః వ్యాఖ్యాతాః తైత్తిరీయకే, తేషాం ఆత్మా పరః జీవః ఖం యథా సంప్రకాశితః.

టీ. తైత్తిరీయకే=తైత్తిరీయోపనిషత్తునందు, యే హి=ఏ, రసాదయః=అన్న మయాదికములగు, కోశాః=ఐదుకోశములు, వ్యాఖ్యాతాః=చెప్పఁబడియున్నవో, తేషాం=ఆకోశములకు, పరః ఆత్మా=పరుఁడగు ఆత్మయే, జీవః=జీవనభూతము. (ఈవిషయము) ఖం యథా=ఆకాశమువలె (అనఁగా ఆకాశదృష్టాంతపూర్వకముగ) సంప్రకాశితః= విపరింపఁబడినది.

తా. ఉత్పత్తిమున్నగునవి లేనట్టియు, అద్వితీయమును అగు ఆత్మతత్త్వమును గూర్చి శ్రుతిప్రమాణ వాక్యములు చెప్పఁబడుచున్నవి:—

తైత్తిరీయోపనిషత్తునందు అన్నమయము ప్రాణమయము మనోమయము విజ్ఞాన మయము ఆనందమయము అను (ఐదు) కోశములు ఖడ్గము మున్నగువానికి వెలుపల కోశమువలె వైవానికివెనుకటివి బహిర్భూతములనియు స్పష్టముగా చెప్పఁబడియున్నది.

ఈ ఐదుకోశములు ఆంతరుఁడగు ఆత్మ చేత ఆత్మవంతము లగుచున్నవి. అతఁడందఱకు జీవననిమిత్తభూతుఁడగుటచేత జీవుఁడనంబడుచున్నాఁడు. అతఁడెవ్వఁడనఁగా "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" (తై. బ్రహ్మ. ౧. ౧.) అని ప్రకృతమున చెప్పఁబడిన పరమాత్మయే. ఆపరమాత్మవల్లనుండియే స్వప్నమాయవలె ఆకాశాదిక్రమముగా అన్నరస మయాదికములును కోశలక్షణములును అగు సంఘాతములు ఆత్మమాయావిసర్జితములు, అనఁగా సృజింపఁబడినవని చెప్పబడియున్నది. ఆయాత్మనుగూర్చియే "ఆత్మా హ్యాకాశవ జ్జీవైః." (అద్వైత. 3.) మున్నగు కారికలచేత ఆకాశదృష్టాంతపూర్వకముగ ఆచార్యుల వారు వివరించియున్నారు. (ఈయద్వైతదర్శనజ్ఞులు నిర్ణయించిన ఆత్మతత్త్వము) తార్కికులు చెప్పెడి ఆత్మవలె పురుషబుద్ధి ప్రమాణగమ్యము కా దని యభిప్రాయము.

వివరణము:—

౧. అన్నమయకోశమునకు ప్రాణమయకోశము ఆంతరము, ప్రాణమయకోశ మునకు అన్నమయకోశము బాహ్యము.

౨. ఇట్లే ప్రాణమయకోశమునకు ఆంతరము మనోమయకోశము, మనోమయకోశ మునకు ప్రాణమయకోశము బాహ్యము.

ఇట్లే మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయకోశములను గుఱించి యెఱుంగునది.

ఈ అన్నమయాది కోశపంచకము పారమార్థికము గాదనియు అవిద్యాపరికల్పితమనియు

ఘటాకాశ మహాకాశాది దృష్టాంతములతో ఇంతకుపూర్వమే 3—2. కారికలయందు స్పష్టముగ వివరింపఁబడియే యున్నది.

గౌ. కా. ౧౨.

మూ. ద్వయో ర్ద్వయో ర్మధుజ్ఞానే పరంబ్రహ్మ ప్రకాశితం,
పృథివ్యాముదరే చైవ యథాఽఽకాశః ప్రకాశితః. ౧౨

పద. ద్వయోఃద్వయోఃమధుజ్ఞానే పరం బ్రహ్మ ప్రకాశితం, పృథివ్యాం ఉదరే చ ఏవ యథా ఆకాశఃప్రకాశితఃప. ౧౨

టీ. యథా = ఏవిధముగా పృథివ్యాం = పృథివియందును, ఉదరేచ = ఉదరమునందును; ఆకాశః = ఆకాశము, (ఏకః = ఒక్కటియేయని) ప్రకాశితఃప=(లోకమునందు) ప్రకాశితమగుచున్నదో (అట్లే) మధుజ్ఞానే=మధుబ్రాహ్మణమునందు, ద్వయోఃద్వయోఃఅధ్యాత్మాధిదైవములకు, పరంబ్రహ్మ=పరబ్రహ్మత్వము, ప్రకాశితం=ప్రకటింపఁబడినది.

తా. బృహదారణ్యకోపనిషత్తునందుఁగల మధుబ్రాహ్మణమునందు అధ్యాత్మాధిదైవికములనుగూర్చి "తేజోమయుఁడును, అమృతమయుఁడును పురుషుఁడును, పృథివ్యాద్యన్తర్గతుఁడగు ఏవిజ్ఞాతగలఁడో అతఁడే పరమాత్మ. ఆబ్రహ్మమే సర్వమని రెంటికిన్ని దైవ్యతఋషయానంతరము బ్రహ్మత్వము ప్రకాశితమై యున్నది.

(మధుజ్ఞాన శబ్దవ్యుత్పత్తిః) మోదనహేతుభూత మగుటచేత బ్రహ్మవిద్య మధు వనంబడును. అదియే అమృతతత్వము. అట్టిమధువు ఏగ్రంథమునందు తెలిసికొనఁబడునో అయ్యది మధుజ్ఞాన మనంబడును. అదియే మధుబ్రాహ్మణము.

పృథివియందును ఉదరమునందును గల ఆకాశము అనుమానప్రమాణముచేత ఒక్కటియే అని లోకమునందు ఎటుల తలంపఁబడుచున్నదో (అట్లే ఆధ్యాత్మము అధిదైవతము అగు బ్రహ్మము ఏకమే యని భావము.)

వివరణము:—బృహదారణ్యకము చతుర్థాధ్యాయ పంచమ బ్రాహ్మణము మధు బ్రాహ్మణ మనంబడును.

"ఇయం పృథివీ సర్వేషాం భూతానాం మధ్వస్యై పృథివ్యై సర్వాణి భూతాని మధు యశ్చాయమస్యాం పృథివ్యాం తేజోమయోఽమృతమయఃపురుషో యశ్చాయ

మథ్యాత్మగ్ం శరీరస్తేజో మయోఽమృతమయఃి పురుషోఽయమేవ స యోఽయ మాత్తేదమమృత మిదం బ్రహ్మేదగ్ం సర్వమ్. బృహ. ర. ళ. ం.

మొదలుకొని ఇమా ఆపఃి; అయమగ్నిఃి; అయం వాయుఃి; అయమాదిత్యఃి; ఇమాదిశఃి; ఆయం చంద్రఃి; ఇయం విద్యుత్; అయగ్ం స్తనయిత్నుఃి; అయమాకాశఃి; ఆయం ధర్మఃి; ఇదగ్ం సత్యం; ఇదం మానుషం; అయమాత్మా; అని ంర పర్యాయములు అధ్యాత్మాధిదైవముల కభేదము చెప్పఃబడినది.

గౌ. కా. ం3.

మూ. జీవాత్మనోరనన్యత్వమభేదేన ప్రశస్యతే,
నానాత్వం నింద్యతే యచ్చ తదేవహి సమంజసమ్. ం3

పద. జీవాత్మనోఃి అనన్యత్వం అభేదేన ప్రశస్యతే, నానాత్వం నింద్యతే యత్ చ తత్ ఏవ హి సమంజసమ్.

టీ. జీవాత్మనోఃి = జీవపరమాత్మలకు, యత్ = ఏ, అనన్యత్వం = ఐక్యత్వము, అభేదేన = అభేదముగా, ప్రశస్యతే = ప్రశంసింపఃబడుచున్నదో, యత్ = ఏ, నానాత్వం = నానాత్వము, నింద్యతేచ = నిందింపఃబడుచున్నదో, తదేవ=అయ్యదియే, సమంజసగ హి = యుక్తముగదా.

తా. జీవునకును పరమాత్మకును భేదమే లేదని ఏయది యుక్తిచేతను శాస్త్రముచేతను నిశ్చయింపఃబడినది, శాస్త్రీయమగు ఈయభేదమే వ్యాసాదిమునిపుంగవుల చేతను నొనియాడఃబడినది. ప్రాణిసామాన్యమునకు అజ్ఞానవశముచేత ఉన్నదానివలె తోఃచునట్టిదియు శాస్త్రబహిష్కృతులగు కుతార్కికులచేత చెప్పఃబడునదియు అగు ద్వైతముమాత్రము ఈక్రింది శ్రుతివాక్యములచేత నిందింపఃబడుచున్నది:—

ం. న తు తద్ద్వితీయమస్తి. బృహ. ర-3-ఆ3

ఆ. ద్వితీయాద్వై భయం భవతి. బృహ. ం-ర-ఆ

3. ఉదరమంతరం కురుతే, అథ తస్య భయం భవతి. తై. ఉ. ర-ళ

ర. ఇదం పర్వం యదయమాత్మా. బృహ. ర-శ-ళి

౫. మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి. కఠ. ఆ-౧౦.

అద్వైతమే, చక్కనిది అని ఎఱుంగునది అనఁగా న్యాయ్య మని భావము. తార్కికులగు వైశేషికాదులచేత ఏర్పరుపఁబడిన ద్వైతకల్పనలు సరియయినవి కావనియం, న్యాయానుసారము పరిశీలించునెడల అవి పొందికగానుండవనియం భావము.

గౌ. కా. ౧౪.

మూ. జీవాత్మనోఃపృథక్త్వం యత్ప్రాగుత్పత్తేః ప్రకీర్తితం,
భవిష్యద్వ్యావృత్త్యా గౌణం తన్ముఖ్యత్వం హి న యుజ్యతే. ౧౪

పద. జీవాత్మనోఃపృథక్త్వం యత్ ప్రాక్ ఉత్పత్తేః ప్రకీర్తితమ్. భవిష్యద్వ్యావృత్త్యా గౌణం తత్ ముఖ్యత్వం హి న యుజ్యతే. ౧౪

టీ. జీవాత్మనోఃపృథక్త్వం = జీవపరమాత్మలకు, యత్ = ఏ, పృథక్త్వం = పృథక్త్వము, ఉత్పత్తేః = ఉత్పత్తివాక్యములవలన, ప్రాక్ = పూర్వము కర్మకాండయందు, ప్రకీర్తితం = చెప్పఁబడియున్నదో, తత్ = అది, భవిష్యద్వ్యావృత్త్యా = కాఁబోవునట్టి దృష్టిచేత, గౌణం = గౌణవృత్తి, ముఖ్యత్వం = (ఆసృష్టివాక్యములకు) ముఖ్యత్వము, న యుజ్యతే హి = యుక్తము కాదుగదా.

తా. పూర్వ:—వేదమునందు కర్మకాండయందు జీవపరమాత్మలకు భేదమును ఉత్పత్తిబోధక శ్రుతివాక్యములవలన శ్రుతిసైతము స్పష్టముగా చెప్పుచునేయున్నది. పలుతావుల ఇట్టికోరికగలవాఁడు, అట్టికోరికగలవాఁడు (అయాకర్మల నాచరింపవలయు ననుటయు భేదమునే అంగీకరించుచున్నది.)

"పరమాత్మ పృథివిని ఆకాశమును ధరించెను," అనెడి అర్థముగల "స దాధార పృథివీం ద్యా ముతేమాం" (తై. ఆ. ౧౦-౧) మున్నగు మంత్రము లీయర్థమునే బలపఱుచుచున్నవి.

ఈవిధముగా కర్మజ్ఞానకాండ సంబంధవాక్యములకు పరస్పరవిరోధము సంభవించఁగా జ్ఞానకాండవాక్యములందుఁ గల ఏకత్వము మాత్రమే యుక్తము అని ఏల నిర్ణయింపఁబడవలయును?

సమా:—సమాధానమును చెప్పుచున్నాఁడను, ఆలకింపుఁడు:—

౧. యతో వా ఇమాని భూతాని జాయంతే. తై. ఉ. 3-౧-౨

౨. యథాఽగ్నేఃక్షుద్రా విస్ఫులింగాః. బృహ. ౪-౧-౨౦

3. తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశ స్సంభూతః. తై. ఉ. 3-౧-౦

౪. తదైక్షత. ఛాందో. ౬-౨-3

౫. తత్తేజోఽసృజత. ,, ౬-౩-3

ఇవ్విధములగు ఉపనిషద్వాక్యముల చేత కర్మకాండయందు చెప్పఁబడిన భేదము మహాకాశ ఘటాకాశాది భేదమువలె గౌణము గాని ముఖ్యముకాదు.

(జీవపరమాత్మలకు) భేదమును బోధించు వాక్యము లెప్పుడును పరమార్థముగా భేదమునే బోధించుచున్నవని చెప్పుట న్యాయముకాదు. (ఏల యనఁగా) ఆయాత్మ భేద (బోధక) వాక్యములు అవిద్యామోహితులగు సామాన్యజనుల యభిప్రాయమును అనువదించునట్టివి.

ఇచట ఉపనిషత్తులందు మాత్రము ఉత్పత్తి ప్రళయాది వాక్యముల చేత జీవపర మాత్మలకు ఏకత్వమునే ప్రతిపాదించుట ముఖ్యాభిప్రాయము. ఇందులకు ప్రమాణ భూతములగు శ్రుతివాక్యములు:—

౧. తత్త్వమసి. ఛాందో. ౬. ౮. ౭.

౨. అన్యో ఽసావన్యోఽహ మస్మీతి న స వేద. బృహ. ౧. ౪. ౧౦

మున్నగునవి.

కావున ఉపనిషత్తులందు ఏకత్వమునే శ్రుతి ప్రతిపాదింపఁ దలఁచియున్న దని సిద్ధాంతము. భావిని యగు ఏకత్వదృష్టిని పరమార్థముగా గ్రహించి లోకసామాన్య మగు భేదదృష్టిని అనువాదించుట గౌణమని యభిప్రాయము.

(భాష్యకారులవారు మఱొకవిధముగా సమన్వయ మొనర్చిరి.)

(తదైక్షత, ఛాందో. ౬-౨-3 తత్తేజోఽసృజత. ఛాందో. ౬. ౨-3 మున్నగు) ఉత్పత్తివాక్యజాతమువలన, ప్రాక్ = ముందు, ఏకత్వం = ఏకమేవాద్వితీయం ఛాం. ౬-౨-౧ అనెడి శ్రుతిప్రమాణము ననుసరించి) ఏకత్వము, ప్రకీర్తితం=చెప్పఁబడినది.

(అదియే, తత్సత్యం స ఆత్మా తత్త్వమసి. ఛాం. ౬. ౮. ౭. అని ఏకత్వము కాఁగల దని) భవిష్యద్వ్యాకృత్యా = భవిష్యద్వ్యాకృతిచేత, యత్=ఏ, జీవాత్మనోః = జీవ పరమాత్మలకు, పృథక్త్వం=పృథక్త్వము (ఒకానొక వాక్యమునందుఁ గనంబడుచున్నదో) తత్ = అది, గౌణం = (అన్నమును వండుచున్నాఁడు అనువాక్యమువలె) గౌణము.

గా. కా. ౧౫.

మూ. మృల్లోహవిస్ఫులింగాద్యై స్సృష్టిర్యాచోదితాఽన్యథా,
ఉపాయ స్సోఽవతారాయ నాస్తి భేదః కథంచన. ౧౫

పద. మృల్లోహవిస్ఫులింగాద్యైః సృష్టిః యా చోదితా అన్యథా, ఉపాయః సః అవతారాయ న అస్తి భేదః కథంచన. ౧౫

టీ. మృల్లోహవిస్ఫులింగాద్యైః = మృత్తిక, లోహము, అగ్నికణము మున్నగు దృష్టాంతములచేత, యా = ఏ, సృష్టిః=సృష్టి, అన్యథా=వేర్వేఱుగా, చోదితా=చెప్పఁబడియున్నదో, సః = అటులచెప్పుట, అవతారాయ = బుద్ధియందు సులభముగా పొందుటకు, ఉపాయః=ఉపాయముమాత్రమే, భేదః = భేదము, కథంచన=ఏవిధముగా నైనను, న అస్తి=లేదు.

తా. పూర్వ:—ఉత్పత్తికంటె పూర్వమునందు ఆత్మతత్త్వము అజము (పుట్టుక లేనిది) అగుటచేత ఏకము అద్వితీయము అనుట యుక్తమే కాని ఉత్పత్త్యనంతరము మాత్రము ఈప్రపంచమంతయుం పుట్టినది, జీవులును భిన్నులే అని చెప్పుటయే యుక్తము.

సమా:—ఇట్లనరాదు. ఉత్పత్తిని బోధించు శ్రుతివాక్యముల తాత్పర్యము వేఱు. ఈవిషయముసంభూతములు(=పదార్థములు) అన్నియు స్వప్నమువలె ఆత్మమాయావినిర్మితములు. జీవులయొక్క ఉత్పత్తిభేదాదికము ఘటాకాశోత్పత్తి భేదాదికము ఘటాకాశోత్పత్తి భేదాదితుల్యము. అని ఇచటి ఉత్పత్తిభేదప్రతిపాదకశ్రుతులఁ గైకొనియే దోషమునకు తగినసమాధానము చెప్పఁబడినది. (అనఁగా ఆవాక్యములు మిథ్యాసృష్టి ప్రతిపాదకములని భావము.)

మఱిల నిచట ఉత్పత్తిశ్రుతుల నుపన్యసించుట (ఆశ్రుతులతాత్పర్యము) బ్రహ్మైక్యప్రతిపాదకపరమని ప్రతిపాదించుటకే యని ఎఱుంగునది.

మృల్లోహవిస్ఫులింగాదిదృష్టాంతోపన్యాసముల చేత వేర్వేఱుగ సృష్టి చెప్పఁబడి యున్నదో ఆసృష్టిప్రకారమంతయుం మనమా జీవపరమాత్మైకత్వమును గ్రహించుట కుపాయభూత మని ఏఱుంగునది.

ఇందులకుదృష్టాంతము:—ప్రాణసంవాదమునందు వాగాదికమును పాపులగు అసురులు కష్టపెట్టిరి. అనియెడి ఒక ఆఖ్యాయిక గలదు. ఆయాఖ్యాయిక యందుఁగల పరమార్థము గాదు. కేవలము ప్రాణము అన్నిటికంటె శ్రేష్ఠ మని బోధించుటయే తదుద్దేశము.

అటులఁగాదేసి (అనఁగా ఆప్రాణసంవాదము యథార్థమని బోధించుటయే తదాఖ్యాయికయొక్క అభిప్రాయమగునేని)ఆమాశాఖలందు ప్రతిపాదింపఁబడిన ప్రాణసంవాదము అన్నిశాఖలందును ఒకేవిధముగానే చెప్పఁబడియుండును. (కాని) ఆయాశాఖలందు వేర్వేఱుగానే ప్రాణసంవాదము గనంబడుచున్నది. కావున సంవాదశ్రుతుల తాత్పర్యము తదర్థబోధకముకాదు. (అని న్యాయము ననుసరించి ఇనివఱకు మీమాంసయందు నిర్ణయింపఁబడి యున్నది) అదేవిధముగా ఉత్పత్తివాక్యముల యభిప్రాయమును కూడ గ్రహింపవలయును.

పూర్వ:—కల్పసర్గభేదము ననుసరించి సంవాదశ్రుతులును ఉత్పత్తిశ్రుతులును వేర్వేఱుగా సృజింపఁబడిన వనుట యుక్తముగదా.

సమా.—చెప్పఁబడిన బుద్ధ్యవతారప్రయోజనముకంటె ఇతరప్రయోజన మేమియుం గనంబడకపోవుటచేత అట్లని సర్గభేదమును కల్పించుట యుక్తముకాదు. సంవాదోత్పత్తిశ్రుతులకు మఱొకప్రయోజనమును కల్పించుటకే వీలు లేదు.

పూర్వ:—ప్రాణాదిభావమును పొందుటకు ధ్యానార్థము సంవాదము చెప్పఁబడినది. కావున సంవాదశ్రుతి తదర్థప్రతిపాదకమే.

సమా:—ఆసంవాదమునందు కలహోత్పత్తిప్రళయములు చెప్పఁబడి యున్నవి కావున (వానినిపొందుట)అనిష్టము కావున (అట్లని చెప్పవీలు లేదు.)

అందువలన ఉత్పత్తిసంపాదశ్రుతులు ఆత్మైకత్వబుద్ధ్యవతారముకొఱకు చెప్పఁబడిన వేగాని మఱొకప్రయోజనముకొఱకు చెప్పఁబడిన వని చెప్పుట యుక్తముగాదు. కావున ఉత్పత్త్యాదికృతమగుభేదము లేనే లేదు.

వివరణము:—ఉపనిషత్తులందు అచ్చటచ్చట సృష్టిని ప్రతిపాదించునట్టి వాక్యములు గనంబడుచున్నవి. అచటిపదముల అర్థమునను సరించిచూచిన అవి సృష్టిని ప్రతిపాదించుటయందే తాత్పర్యముగలవానివలెఁ గనంబడును. అయినను అవి తదర్థప్రతిపాదకములుకావని భాష్యకారులగు శ్రీమచ్ఛంకరాచార్యులవారు శ్రుతిసమన్వయపూర్వకముగ వివరించియున్నారు. ఆవాక్యములు బుద్ధ్యవతారార్థము చెప్పఁబడినవిగాని పారమార్థికములు కావు. సృష్టివాక్యములు సృష్టిప్రతిపాదకములే అయినయెడల బుగ్యజుస్సామాథర్వశాఖలం దంతట ఒకేవిధముగ నుండును. అటులలేదు.

౧. తైత్తిరీయశాఖయందు పంచభూతసృష్టియు పిదప ఓషధ్యన్న పురుషసృష్టియుం చెప్పఁబడినది.

౨. ఛందోగశాఖయందు తేజోఽబన్నముల సృష్టి చెప్పఁబడినది.

3. మఱొకచోట ప్రాణాదిక్రమముగ సృష్టి చెప్పఁబడినది.

౪. ఇంకొకచోట మఱొకవిధముగ చెప్పఁబడినది.

ఇటుల ఆయాశాఖలందు వేర్వేఱుగ సృష్టినిగుఱించి చెప్పఁబడియున్నది కావున సృష్టిశ్రుతులు తత్పరములు కావని మనము గ్రహించుటయే న్యాయము.

సంవాదశ్రుతులతాత్పర్యమునుగుఱించి మీమాంసయందు ఇట్లే నిర్ణయింపఁబడియున్నది.

ప్రాణసంవాదము:—

బృహదారణ్యకమునందు ౮. ౧. ౭—౧౪
ఛాందోగ్యమునందు ౫. ౧. ౬—౧౫
ప్రశ్నోపనిషత్తునందు ౨ వ ప్రశ్నమునందును
కౌషీతక్యుపనిషత్తునందు ౩—౧౩. } గలదు.

శ్రుతులందు భిన్నభిన్నముగ చెప్పఁబడియున్నది. ఇటుల భిన్నభిన్నముగఁ జెప్పఁబడియున్నదికావున తత్సంవాదము పరమార్థము కాదనియు, తత్సంవాదము ప్రాణశ్రేష్ఠ్యమును బోధించుచున్నదనియు మీమాంసయందు నిర్ణీతమయియున్నది కావున ఆదేవిధముగ నిట గ్రహించునది.

౬. ప్రాణసంవాదవిషయము ఆయాశాఖలయం దొక్కొకవిధముగ చెప్పఁబడి యున్నది. బృహదారణ్యక శ్రుతియందు వాగాదీంద్రియములు మే మెక్కువ, మే మెక్కువ యని పోట్లాడుకొనుచు ఎవరు శ్రేష్ఠులో యని నిర్ణయించుకొనుటకు తమలో తాము అసమర్థము లయినవయి బ్రహ్మదేవునికడకుఁబోయి తమవివాదము నతనితో చెప్పఁగా అతఁడు మీలో ఎవ్వరులేనియెడల శరీరము నిరుపయోగమగునో అతఁడే మీలోశ్రేష్ఠుఁడనిచెప్పినట్లును, తత్పరీక్షార్థము వాక్చక్షుశ్శ్రోత్రమనోరేతస్సులు ఒక్కొకసం వత్సరము శరీరమునుండి లేచిపోయి సంవత్సరానంతరము వచ్చి మీస్థితి ఎట్లున్నదని ప్రశ్నించి నట్లును, వాగింద్రియముఁబోయినప్పుడు మూగిగాను, నేత్రేంద్రియముపోయి నప్పుడు గ్రుడ్డిగను, శ్రోత్రేంద్రియము పోయినప్పుడు చెవిటివాఁడుగను, మనస్సు లేనప్పుడు మూఢునివలెను, రేతస్సులేనప్పుడు క్లీబుఁడుగను ఉన్నటుల తెలియవచ్చెను. తరువాత ప్రాణము శరీరమునుండి లేచిపోవుటకు ప్రయత్నింపగా ఇంద్రియము లన్నియు సమూ లముగ నాశమగునటులతోఁచగా భయఁపడినవై మాఅందఱికంటె నీవేశ్రేష్ఠుఁడవు కనుక మేమందఱము నిన్నే (ప్రాణమును) వరిష్ఠునిగ నంగీకరించితిమనిచెప్పి ఉండవలయునని ప్రార్థించినటుల గలదు.

౭. ఛాందోగ్యశ్రుతియందు కూడ వాక్చక్షుశ్శ్రోత్రమనఃప్రాణములు మే మెక్కువ మే మెక్కువయని పోట్లాడుకొని బ్రహ్మదేవునికడకుపోగా బ్రహ్మదేవుఁడు మీలో ఎవ్వరు లేనియెడల శరీరము నిరుపయోగమగునో అతఁడే మీలోశ్రేష్ఠుఁడని చెప్పినట్లు గలదు. తక్కినదంతయు బృహదారణ్యకశ్రుతితో సమానమే.

3. ప్రశ్నోపనిషత్తునందు దేహధారకులెవ్వరు? వారిలో శ్రేష్ఠుఁడెవ్వఁడు, అను ప్రశ్నమునకు ప్రాణము తానే దేహమును ధరింతు ననియు తానే శ్రేష్ఠుఁడనియు చెప్పి నటుల గలదు.

౪. కౌషీతక్యుపనిషత్తుకూడ చాలవఱకు ఛాందోగ్యోపనిషత్తు ననుసరించుచున్నది.

ప్రాణసంవాదశ్రుతులు.

౧. బృహదారణ్యకశ్రుత్యుక్తము. ౬. ౧. ౭-౧౪.

తే హేమే ప్రాణా అహగ్ం శ్రేయసే వివదమానా బ్రహ్మ జగ్ముస్తద్ధోచుఃకో

నో వసిష్ఠ ఇతి తగ్ంహోవాచ యస్మిన్ వ ఉత్క్రాన్తఇదగ్ం శరీరం పాపీయో మన్య
లే స నో వసిష్ఠ ఇతి. ౭

వాగ్ఘోచ్చక్రామ సా సంవత్సరం ప్రోష్యాఽఽగతోవ్యాచ కథమశకతమదృతే జీవితు
మితి తేహోచు ర్యథా కలా అవదన్తోవాచా ప్రాణన్తః ప్రాణేన పశ్యన్త శ్చక్షుషా
శృణ్వన్తః శ్రోత్రేణ విద్వాగ్ంసో మనసా ప్రజాయమానా రేతసైవ మజీవిష్మేతి ప్రవి
వేశ హ వాక్. ౮

చక్షుర్హోచ్చక్రామతత్సంవత్సరం ప్రోష్యాఽఽగతోవ్యాచ కథమశకత మదృతే
జీవితు మితి తే హోచుర్యథా అన్ధా అపశ్యన్తశ్చక్షుషా ప్రాణన్తః ప్రాణేన వదన్తో
వాచా శృణ్వన్త శ్శ్రోత్రేణ విద్వాంగ్సో మనసా ప్రజాయమానా రేతసైవ మజీవిష్మేతి
ప్రవివేశహ చక్షుః. ౯

శ్రోత్రగ్ం హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్యాఽఽగతోవ్యాచ కథమశకత
మదృతే జీవితుమితి తేహోచు ర్యథా బధిరా అశృణ్వన్త శ్శ్రోత్రేణ ప్రాణన్తః ప్రాణేన
వదంతో వాచా పశ్యన్త శ్చక్షుషా విద్వాగ్ంసో మనసా ప్రజాయమానా రేతసైవ మజీ
విష్మేతి ప్రవివేశ హ శ్రోత్రమ్. ౧౦

మనో హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్యాఽఽగతోవ్యాచ కథమశకత మదృతే
జీవితుమితి తేహోచుర్యథా ముగ్ధా అవిద్వాగ్ంసో మనసా ప్రాణంతః ప్రాణేన వదన్తో
వాచా పశ్యన్తశ్చక్షుషా శృణ్వన్తః శ్రోత్రేణ ప్రజాయమానా రేతసైవ మజీవిష్మేతి
ప్రవివేశహ మనః. ౧౧

రేతో హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్యాఽఽగతోవ్యాచ కథమశకతమదృతే
జీవితుమితి తేహోచుర్యథా క్లీబా అప్రజాయమానా రేత్రసా ప్రాణంతః ప్రాణేన
వదంతో వాచా పశ్యంత శ్చక్షుషా శృణ్వన్తః శ్రోత్రేణ విద్వాగ్ంసో మనసైవ మజీ
విష్మేతి ప్రవివేశ హ రేతః. ౧౨

అథహ ప్రాణ ఉత్క్రామిష్యన్యథా మహాసుహయాః సైన్ధవాః పడ్వీశ శాఙ్క
న్సంవృహా దేవగ్ంహైవే మాన్వాణా న్సంబబర్హా తే హోచుర్హా భగవ ఉత్క్రామా
ర్నైవై శక్ష్యామ స్త్వదృతే జీవితు మితి తస్యో మే బలిం కురుతేతి తథేతి. ౧౩

సోహ వాగువాచ యద్వా అహం వసిష్ఠోఽస్మి త్వం తద్వసిష్ఠోఽసీతి యద్వా అహం ప్రతిష్ఠోఽస్మి త్వం తత్ప్రతిష్ఠోఽసీతి యద్వా అహం ప్రతిష్ఠోఽస్మి త్వం తత్ప్రతిష్ఠోఽసీతి చక్షుర్యద్వా అహగ్ంసమ్పదస్మి త్వం తత్సమ్పదసీతి శ్రోత్రం యద్వా అహ మాయతనమస్మి త్వం తదాయతన మసీతి మనో యద్వా అహం ప్రజాతి రస్మి త్వం తత్ప్రజాతిరసీతి రేత స్తస్యో మే కిమన్నం కిం యే వాస ఇతి యదిదం కించాశ్వభ్య ఆక్రి మిభ్య ఆకీటపతం గే భ్యస్తత్తేఽన్నమాపో వాస ఇతి నహ వా అస్యానన్నం జగ్ధం భవతి నానన్నం ప్రతిగృహీతం యఏవ మేతదనస్యాన్నం వేద తద్వాద్వాగ్ంసః శ్రోత్రియా అశిష్యన్త ఆచామన్త్యశిత్వాచాచామన్త్యేతమేవ తదన మనగ్నం కుర్వంతో మన్యన్తే.

3. ప్రశ్నోపనిషత్ శ్రుత్యుక్తము.

అవ ప్రశ్నము.

అథ హైనం భార్గవో వైదర్భిః పప్రచ్ఛ. భగవన్ కత్యేవదేవాః ప్రజాం విధారయన్తే కతర ఏత త్ప్రకాశయన్తే కః పునరేషాం వరిష్ఠ ఇతి. ౧

తస్మై సహోవాచాకాశో హవా ఏష దేవో వాయు రగ్నిరాపః పృథివీ వాఙ్మనశ్చక్షు శ్శ్రోత్రం చ, తే ప్రకాశ్యాభివదన్తి వయమేతత్ప్రాణ మవష్టభ్య విధారయామః.

తాన్ వరిష్ఠః ప్రాణ ఉవాచ, మా మోహ మాపద్యథాఽహమేవైతత్ పంచ ధాఽఽత్మానం ప్రవిభజ్యైతత్ప్రాణమవష్టభ్య విధారయామీతి. ౩

తేఽశ్రద్ధధానా బభూవుః సోఽభిమానా దూర్ధ్వ ముత్క్రామతఇవ తస్మి న్నుత్క్రామత్యథేతరే సర్వ ఏవోత్క్రామన్తే తస్మిగ్శ్చ ప్రతిష్ఠమానే సర్వ ఏవ ప్రతిష్ఠన్తే, తద్యథా మక్షికా మధుకరరాజానముత్క్రామన్తం సర్వా ఏవోత్క్రామన్తే తస్మిగ్శ్చ ప్రతిష్ఠమానే సర్వా ఏవ ప్రాతిష్ఠన్త ఏవం వాఙ్మనశ్చక్షుః శ్రోత్రం చ తే ప్రీతాః పాణం స్తున్వన్తి. ౪

ఏషోఽగ్నిస్తపత్యేష సూర్య ఏష పర్జన్యో మఘవా నేష వాయుశ్చేష పృథివీ రయిర్దేవః సదసచ్చామృతఞ్చ యత్. ౫

౨. ఛాన్దోగ్యశ్రుత్యుక్తము. ౫. ౧. ౬—౧౫.

అథ హ ప్రాణా అహగ్ం శ్రేయసి వ్యూదిరే ఽహగ్ం శ్రేయానస్మ్యహగ్ం శ్రేయానస్మీతి తేహ ప్రాణాః ప్రజాపతిం పితరమేత్యోచుర్భగవన్నో న శ్శ్రేష్ఠఇతి. ౬

తాగ్ హోవాచ యస్మిన్వ ఉత్క్రాన్తే శరీరం పాపిష్ఠతర మివ దృశ్యేత స వ శ్శ్రేష్ఠ ఇతి. ౭

సాహ వాగుచ్చక్రామ సా సంవత్సరం ప్రోష్య పర్యేత్యోవాచ కథమశకతర్తే మజ్జీవితుమితి యథా కలా అవదన్తఃప్రాణన్తఃప్రాణేన పశ్యన్త శ్చక్షుషా శృణ్వన్త శ్శ్రోత్రేణ ధ్యాయన్తో మనసైవ మితి ప్రవివేశహవాక్. ౮

చక్షుర్హోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్య పర్యేత్యోవాచ కథమశకతర్తే మజ్జీవితుమితి యథాన్ధా అపశ్యన్తఃప్రాణన్తఃప్రాణేన వదన్తో వాచా శృణ్వన్తశ్శ్రోత్రేణ ధ్యాయన్తో మనసైవ మితి ప్రవివేశ హ చక్షుఃి. ౯

శ్రోత్రగ్ంహోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్య పర్యేత్యోవాచ కథ మశకతర్తే మజ్జీవితుమితి యథా బధిరా అశృణ్వన్తఃప్రాణన్తఃప్రాణేన వదన్తో వాచా పశ్యన్త శ్చక్షుషా ధ్యాయన్తో మనసైవ మితి ప్రవివేశహ శ్రోత్రమ్. ౧౦

మనోహోచ్చక్రామ తత్సంవత్సరం ప్రోష్య పర్యేత్యోవాచ కథఎ-శకతర్తే మజ్జీవితుమితి యథా బాలా అమనసఃి ప్రాణన్తఃి ప్రాణేన వదన్తో వాచా పశ్యన్త శ్చక్షుషా శృణ్వన్త శ్శ్రోత్రేణైవ మితి ప్రవివేశహ మనఃి. ౧౧

అథ హ ప్రాణ ఉచ్చిక్రమిష్యన్ స యథా సుహయఃి పడ్వీశశజూర్క్ సఞ్జిదే దేవ మిఃర్ాన్ ప్రాణాన్ సమభిదత్తగ్ంభాభిసమేత్యోచుర్భగవన్నేధిత్వం నశ్శ్రేష్ఠోఽసి మోత్క్రమీరితి. ౧౨

అథ హైనం వాగువాచ యదహం వసిష్ఠోఽస్మి త్వంతద్వసిష్ఠోఽసీత్యథ హైనం చక్షురువాచ యదహం ప్రతిష్ఠోఽస్మి త్వం ప్రత్ప్రతిష్ఠోఽసీతి. ౧౩

అథ హైనగ్ం శ్రోత్రమువాచ యదహగ్ం సంపదస్మి త్వం తత్సమ్పదసీత్యథ హైనం మన ఉవాచ యదహమాయతనమస్మి త్వం తదాయతనమసీతి. ౧౪

న వైవాచో న చక్షూగ్ంషి న శ్రోత్రాణి నమనాగ్ంసీ త్యాచక్షతే ప్రా
ణిత్యేవాచక్షతే ప్రాణో హ్యేవైతాని సర్వాణి భవతి. ౧౫

౪. కౌషీతక్యుపనిషత్తు, ప్రథమాధ్యాయము.

౪. అథాతో నిశ్శ్రేయసాదానాం సర్వాహ వైదేవతా అహం శ్రేయసే వివద
మానా అస్తాచ్ఛరీరాదుచ్చక్రముస్తద్దారయభూతం శిష్య అథ హైనం వాక్ప్రివేశ
తదాచాఽవదచ్ఛిష్య ఏవాథైతచ్చక్షుఃప్రవివేశ తదాచాఽవదచ్చక్షుషాఽపశ్య
చ్ఛిష్య ఏవైతచ్ఛ్రోత్రం ప్రవివేశ తదాచాఽవదచ్చక్షుషాఽపశ్యచ్ఛ్రోత్రేణ శృణ్వ
చ్ఛిష్య ఏవాథైతన్మనఃప్రవివేశ తదాచాఽవదచ్చక్షుషాఽపశ్యచ్ఛ్రోత్రేణ శృణ్వ
న్మనసాధ్యాయచ్ఛిష్య ఏవాథైతత్ప్రాణఃప్రవివేశ తత్తత ఏవ సముత్థాస్తద్దేవాఃప్రాణే
నిశ్శ్రేయసంవిచింత్యప్రాణమేవప్రజ్ఞాత్మానమభిసంస్తూయ సహైతేస్సర్వైరస్తాల్లోకాము
చ్చక్రముస్తే వాయుంప్రతిష్ఠాఆకాశాత్మానఃస్వర్యయుస్తథో ఏవైవంవిద్వాగ్ సర్వేషాం
భూతానాం ప్రాణమేవ ప్రజ్ఞాత్మాన మభిసంస్తూయ సహైతేస్స ర్వైరస్తాచ్ఛరీరాదు
త్క్రామతి సవాయుంప్రతిష్ఠాకాశాత్మానస్వరేతితద్భవతి యత్రైతద్దేవాస్తత్ప్రాప్య తద
మృతోభవతి యదమృతా దేవాఃస.

ఆరా ఇవ రథనాభౌ ప్రాణే సర్వం ప్రతిష్ఠితం, ఋచో య జూగ్ంషిసామాని
యజ్ఞఃక్షత్రం బ్రహ్మచ. ౨

ప్రజాపతి శ్చరసి గర్భే త్వమేవ ప్రతిజాయసే, తుభ్యం ప్రాణ ప్రజాస్త్విమా
బలిం హరన్తి యఃప్రాణైఃప్రతితిష్ఠసి. ౩

దేవానామసి వహ్నితమఃపిత్యాణాం ప్రథమా స్వధా, ఋషీణాం చరితం సత్య
మథర్వాంగిరసామసి. ౪

ఇన్ద్రస్త్వం ప్రాణ తేజసా రుద్రోఽసి పరిరక్షితా, త్వమన్తరిక్షే చరసి సూర్యస్త్వం
జ్యోతిషాం పతిఃస. ౫

యదా త్వమభివర్ష స్యథేమాఃప్రాణతే ప్రజాఃస, ఆనన్దరూపాస్తిష్ఠన్తి కామా
యాన్నం భవిష్యతీతి. ౬

వ్రాత్యస్త్వం ప్రాజాపతికబుషి రత్తావిశ్వస్య సత్పతిః, వయ మాద్యస్య దాతారః పితా త్వం మాతరిశ్వనః. ౧౧

యాతే తనూర్వాచి ప్రతిష్ఠితా యాశ్రోత్రే యా చక్షుషి, యాచ మనసి సన్తతా శివాం తాం కురు మోత్క్రమీః. ౧౨

ప్రాణస్యేదం వశే సర్వం త్రిదివే యత్ప్రతిష్ఠితం, మా తేవ పుత్రాన్ రషస్వ శ్రీశ్చ ప్రజ్ఞాం చ విధేహి న ఇతి. ౧౩

గా. కా. ౧౬.

మూ. ఆశ్రమాస్త్రివిధాహీన మధ్యమోత్కృష్టదృష్టయః,
ఉపాసనోపదిష్టేయం తదర్థమనుకంపయా. ౧౬

పద. ఆశ్రమాః త్రివిధాః హీనమధ్యమోత్కృష్టదృష్టయః, ఉపాసనా ఉపదిష్టా ఇయం తదర్థం అనుకంపయా.

టీ. హీనమధ్యమోత్కృష్టదృష్టయః = మంద మధ్యమ ఉత్తమజ్ఞానము గల, త్రివిధాః=త్రివిధములగు, ఆశ్రమాః=ఆశ్రమములు గలవు, తదర్థం=వారి నిమిత్తమయి. అనుకంపయా=దయచేత, ఇయం=ఈ, ఉపాసనా=ఉపాసనము, ఉపదిష్టా=శ్రుతిచేత ఉపదేశింపఁబడినది.

తా. పూర్వ:—"ఏకమేవాద్వితీయం" ఛాందో ౬. అ. ౧. మున్నగు శ్రుతి ప్రమాణానుసారము నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావుఁడగు ఆత్మ యొకఁడే పరమార్థమయి తదితరము లేనియెడల

౧. శ్రు. "ఆత్మా వా అరే ద్రష్టవ్యః" బృహ ౪. ౫. ౬.

౨. " "య ఆత్మాఽపహతపాప్మా" ఛాందో. ౮. ౭. ౧.

౩. " స క్రతుం కుర్వీత ఛాందో. ౩. ౧౪. ౧.

౪. " ఆత్మేత్యేవోపాసీత బృహ. ౩. ౪. ౭.

మున్నుగాఁ గల శ్రుతులు ఉపాసనము నెందుల కుపదేశించినవి?

అగ్నిహోత్రాదికర్మ లెండులకు విధింపఁబడినవి?

సమా:—ఇందులకు కారణమును (చెప్పెదను) ఆలకింపుము. మంద మధ్యమ ఉత్తమ బుద్ధిసామర్థ్యముగలవారలుగా లోకులు త్రివిధముగా నున్నారు. మందమధ్య మాధికారులకుగాను కర్మలు ఉపాసనములు విధింపఁబడినవి.

ఆత్మ ఒక్కఁడే అని నిశ్చితమగుచిత్తముగల ఉత్తమాధికారుల కొఱకు (ఈకర్మల్ను ఉపాసనములు) విధింపఁబడలేదు.

దయాళువగు శ్రుతి సన్మార్గులయి ఉత్తమమగు ఏకబుద్ధిని పొందుదురుగాక యనెడితలఁపుతో మందమధ్యమాధికారులకొఱకు ఉపాసనాదికమును విధించినది.

శ్రుతిప్రమాణములు:

౧. యస్మనసా న మనుతే యేనాహుర్మనో మతమ్,
తదేవ బ్రహ్మ త్వం విద్ధి నేదం యదిదముపాసతే. కేన. ౧. ౫.

౨. తత్త్వమసి ఛాందో. 3. ౬. ౭.

3. ఆత్మైవేదం సర్వం. ఛాందో. ౭. ౨౫. ౨.

గౌ. కా. ౧౭.

మూ. స్వసిద్ధాంతవ్యవస్థాసు ద్వైతినో నిశ్చితా దృఢం,
పరస్పరం విరుధ్యన్తే తైరయం న విరుధ్యతే. ౧౭

పద. స్వసిద్ధాంతవ్యవస్థాసు ద్వైతినః నిశ్చితాః దృఢం, పరస్పరం విరుధ్యంతే తైః అయం న విరుధ్యతే.

టీ. ద్వైతినః=ద్వైతవాదులు, స్వసిద్ధాంతవ్యవస్థాసు = స్వస్వసిద్ధాంత నిర్ణయము లందు, దృఢం=దృఢముగా, నిశ్చితాః=నిశ్చయాభిప్రాయముగలవారలయి, పరస్పరం= అన్యోన్యము, విరుధ్యంతే=విరోధమును పొందుచున్నారు, తైః=వారితోడ, అయం= వైదికమగు ఈ అద్వైతము, నవిరుధ్యతే=విరోధించుట లేదు.

తా. శాస్త్రముచేతను యుక్తిచేతను 'ఆత్మ ఒక్కఁడే' యనుసిద్ధాంతము నిర్ణయింపఁబడియున్నది కావున ఇదియే "సమ్యగ్దర్శనము."

ఇతరమగు ద్వైతము శాస్త్రమునకును యుక్తికిని బాహ్యమగుటవలన మిథ్యాదర్శనంబను మనదు.

మఱియు ద్వైతదర్శనము రాగద్వేషాదిదోషములకు స్థానమగుచున్నది కావున "మిథ్యాదర్శన" మనంబడుచున్నది. ఎట్లనఁగా:—

కపిల, కణాద, బుద్ధ, అర్హతాది దర్శనానుసారులగు ద్వైతులు స్వస్వసిద్ధాంతరచనానియమములందు ఆసక్తులయి తాము చెప్పునదియే పరమార్థమనియు, తదితరము పరమార్థము కాదనియు తలంచి తమసిద్ధాంతమునం దనురక్తులయి ఎడుటనుండువారి పక్షమును గాంచి ద్వేషించుచు పరస్పరము కలహించుచున్నారు.

వైదికమగునట్టి మా ఈ ఆద్వైతదర్శనపక్షము అన్యోన్యము కలహించునట్టి వారి తోడ వానికంటె వేఱుకాదుకావున స్వకీయములగు హస్తపాదాదికములతోడవలె విరోధింపఁజాలదు.

ఈవిధముగా రాగద్వేషాదిదోషములకు అనాస్పదమగుటవలన ఆద్వైతనిశ్చయ బుద్ధిగల అద్వైతదర్శనమే సమ్యగ్దర్శన మని యభిప్రాయము.

గౌ. కా. ౧౮.

మూ. అద్వైతం పరమార్థో హి ద్వైతం తద్భేద ఉచ్యతే,
తేషా ముభయథాఽద్వైతం తేనాయం న విరుధ్యతే.

పద. అద్వైతం పరమార్థః హి ద్వైతం తద్భేదః ఉచ్యతే, తేషాం ఉభయథా అద్వైతం తేన అయం న విరుధ్యతే.

టీ. అద్వైతం=అద్వైతము, పరమార్థః హి = (కారణరూపనుగు), పరమార్థము (అగుచున్నది), ద్వైతం=ద్వైతము, తద్భేదః=ఆయద్వైతముయొక్క భేదము అని, ఉచ్యతే=చెప్పఁబడుచున్నది.

తేషాం=ఆయద్వైతులకు, ఉభయథా = పరమార్థముగను, అపరమార్థముగను, అద్వైతం=అద్వైతము, తేన=ఆహేతువుచేత, అయం=ఈఆద్వైతబోధక మగు మాయద్వైతపక్షము, నవిరుధ్యతే=విరోధించుటలేదు.

తా. ఏహేతువుచేత ద్వైతులతోడ అద్వైతము విరోధింపదు? అనుటకు (సమాధానము) చెప్పఁబడుచున్నది.

అద్వైతమే పరమార్థము నానాత్మరూపమగు ద్వైతము ఆయద్వైతముయొక్క భేదము. అనఁగా అద్వైతముయొక్క కార్య మని భావము.

ఇందులకు శ్రుతిప్రమాణములు:—

౧. ఏకమేవాద్వితీయమ్. ఛాందో ౬-౨-౧.

౨. తత్తేజోఽసృజత

ఇందులకు ఉపపత్తి:—

స్వచిత్తము చలింపక యున్నప్పుడును, సమాధియందును, మూర్ఛయందును, నిద్రయందును ద్వైతము తోఁచుట లేదు. కావున అద్వైతముయొక్క కార్యమే ద్వైతము.

ద్వైతులకు మాత్రము పరమార్థముగను అపరమార్థముగను ద్వివిధముగా ద్వైతమే యగుచున్నది.

భ్రాంతులగువారికి మాత్రము ద్వైతదృష్టి యున్నయెడల నుండుఁగాక. భ్రాంతి లేని మాకుమాత్రము అద్వైతదృష్టియే యుండును.

ఆహేతువుచేత మాపక్షమువారితోడ విరోధింపదు.

ఇందులకు శ్రుతిప్రమాణములు:—

౧. ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే. బృహ ౪. ౫. ౧౯

౨. న తు తద్ద్వితీయమస్తి. బృహ ౪. 3. ౨౩.

లోకమునందు మదించిన గజము నెక్కిపోవువాఁడు భూమియందుండు పిచ్చివాఁడొకఁడు 'నేనును ఏనుఁగు నెక్కువాఁడనే, నన్నుఁగూడ ఎక్కించుకొనుము' అని పలుకుచున్నను విరోధబుద్ధి లేకపోయినను వానినెటుల తాను కూర్చుండు ఏనుఁగుపై నెక్కించుకొనఁడో అదేవిధముగ పరమార్థముగ బ్రహ్మవేత్తయగువాఁడు ద్వైతులకు ఆత్మయే కావున ఆహేతువుచేత ద్వైతపక్షము వారితోడ ద్వేషింపఁజాలఁడు.

గౌ. కా. ౧౯.

మా. మాయయా భిద్యతే హ్యేతన్నాన్యథాఽజంకథంచన,
తత్త్వతోభిద్యమానేహి మర్త్యతా మమృతంవ్రజేత్.

పద. మాయయా భిద్యతే హి ఏతత్ న అన్యథా అజం కథంచన, తత్త్వతః భిద్యమానే హి మర్త్యతాం అమృతం వ్రజేత్.

టీ. ఏతత్ = ఈ, అజం = అజమగు ఆత్మతత్త్వము, మాయయా = మాయచేత, భిద్యతే = భేదింపఁబడుచున్నది, అన్యథా=మఱొకదానిచేత, కథంచన=ఎట్లయినను, న= భేదించుటయే లేదు. తత్త్వతః=వాస్తవముగా, భిద్యమానేహి=భేదించినయెడల, అమృతం= అమృతమును అజమును అవ్యయమును అగు వస్తువు, మర్త్యతాం = మర్త్యత్వమును, వ్రజేత్ = పొందును.

తా. ద్వైతము అద్వైతముయొక్కకార్యమని చెప్పఁబడినపుడు ద్వైతము సైతము అద్వైతమువలె పరమార్థమనియుం, సద్రూపమనియుం ఒకసంశయము కలుగుట సహజము. కావున తన్నివారణ మిపుడు చెప్పఁబడుచున్నది.

పరమార్థసత్స్వరూపుఁడును, అవ్యయుఁడును అగు ఆత్మ అవయవరహితుఁడు కావున మాయచేత త్రైమిరికానేకచంద్రులవలెను, రజ్జువు సర్పధారాద్యనేకభేదములుగాను గనంబడునటుల భేదముగాఁ గనంబడును.

లోకమునందు ఇందులకు దృష్టాంతము మృత్తిక ఘటశరావాదిభేదములచేత గనంబడుచుండుటయే.

కావున నిరవయవమును అజమును అగు బ్రహ్మము మఱొకవిధముగా ఎట్లయినను భేదింప దని యభిప్రాయము.

పరమార్థముగానే భేదించునెడల స్వభావముగా అమృతమును అజమును అవ్యయమును అగుఆత్మతత్త్వము మరణధర్ముగలది కావలసివచ్చును. (ఇటు లగునెడల) అగ్ని శీతలత్వముపొందినాఁ డనినట్లు స్వభావమునకు విరుద్ధ మగును. సర్వప్రమాణములకు విరోధమగును. కావున అటులచెప్పుట తగదు.

అజమును అవ్యయమును అగు ఆత్మతత్త్వము మాయచేతనే భేదించును కాని వాస్తవముగా భేదింపదు. కావున ద్వైతము పరమార్థసద్రూపము కాఁజాలదు.

గౌ. కా. ౨౦.

మూ. అజాతసై ్యవ భావస్య జాతిమిచ్ఛన్తి వాదినః,
అజాతో హ్యమృతో భావో మర్త్యతాం కథమేష్యతి.

పద. అజాతస్య ఏవ భావస్య జాతిం ఇచ్ఛంతి వాదినః,

అజాతః హి అమృతఃభావః మర్త్యతాం కథం ఏష్యతి.

టీ. వాదినః = కొందఱు బ్రహ్మవేత్తలు, అజాతస్య = పుట్టుకలేని, భావస్య ఏవ= పదార్థమునకే, జాతిం = పుట్టుకను, ఇచ్ఛంతి = అంగీకరించుచున్నారు, అజాతః= పుట్టుకలేకపోవుటయే, అమృతః భావః = అమృతత్వము, (అట్టి అమృతస్వరూపమగుపదార్థము) మర్త్యతాం = మర్త్యత్వమును, కథం = ఏవిధముగా, ఏష్యతి=పొందఁగలదు.

తా. ఉపనిషద్వ్యాఖ్యాతలగు కొందఱు బ్రహ్మవేత్తలు పుట్టుకలేనట్టియు స్వభావముచేతనే అమృతమును అగు ఆత్మతత్త్వమునకు పరమార్థముగానే ఉత్పత్తి నంగీకరించుచున్నారు. కాని అటుల ఉత్పత్తినే అంగీకరించినయెడల మర్త్యత్వమును అవశ్యము పొందఁగలదు. ఆత్మ స్వభావముచేతనే పుట్టుకలేనివాఁడును అమృతస్వరూపుఁడును అయియుండఁగా మర్త్యత్వము నెటుల పొందును? స్వభావమునకు విరుద్ధమగు మర్త్యత్వమును పొందఁ డని భావము.

వివరణము. ఇచివఱకు ఆత్మకు ఉత్పత్తి మున్నగునవి లేవనిచెప్పి స్వపక్షము చెప్పఁబడినది. ఇఁకమీఁదట కొందఱు తలంచునట్టి ఉత్పత్తిగల దనుపక్షమును అనువదించి తత్ఖండనము చేయఁబడుచున్నది. ఈకారికయందు అనువదించినవిషయము ఈప్రకరణాదికారిక యగు.

ఉపాసనాశ్రితో ధర్మో జాతే బ్రహ్మణి వర్తతే,
ప్రాగుత్పత్తే రజం సర్వం తేనాసౌ కృపణ స్మృతః.

అనెడి మొదటి కారికయొక్క అభిప్రాయము ననుసరించినదియే.

"జాతస్య హి ధ్రువోమృత్యు ర్ధ్రువం జన్మ మృతస్యచ" అని న్యాయము గలదు కావున ఉత్పత్తి గలది తప్పక నశించితీరును.

గౌ. కా. ౨౧.

మూ. న భవత్యమృతం మర్త్యం న మర్త్యమమృతం తథా,
ప్రకృతే రన్యథాభావో న కథం చిద్భవిష్యతి. ౨౧

పద. న భవతి అమృతం మర్త్యం న మర్త్యం అమృతం తథా,

ప్రకృతేః అన్యథాభావః న కథంచిత్ భవిష్యతి.

టీ. అమృతం = అమృతము, మర్త్యం = మరణధర్మముగలది, నభవతి = కాదు. తథా = అట్లే, మర్త్యం = మరణధర్మముగలది, అమృతం = అమృతము, న = కాదు. ప్రకృతేః = స్వభావమునకు, అన్యథాభావః = వేఱగుట, కథంచిత్ = ఎట్లయినను, న భవిష్యతి = కాదు.

తా. లోకమునందు అమృతము మరణధర్మముగలదిగాని, మరణధర్మముగలది అమృతముగాగాని ఉండుటలేదు. కావున అగ్నియొక్క ఉష్ణస్వభావమునకు నాశనము ఎటుల కలుగదో అట్లే స్వభావమునకు అన్యథాభావము అనఁగా స్వరూపప్రచ్యుతి ఎట్లయినను కాఁజాలదు.

గౌ. కా. ౩౩.

మూ. స్వభావేనామృతో యస్య భావో గచ్ఛతి మర్త్యతామ్,
కృతకేనామృతస్తస్య కథం స్థాస్యతి నిశ్చలః. ౩౩

పద. స్వభావేన అమృతః యస్య భావః గచ్ఛతి మర్త్యతాం,
కృతకేన అమృతః తస్య కథం స్థాస్యతి నిశ్చలః.

టీ. యస్య = ఎవనికి, స్వభావేన = స్వభావముచేతనే, అమృతః = అమృతమగు, భావః=పదార్థము, మర్త్యతాం = మర్త్యత్వమును, గచ్ఛతి = పొందుచున్నదో, తస్య= వానికి, (ఆపదార్థము) కృతకేన = మాయగా, అమృతః = అమృతము, (అట్టి కృతక పదార్థము) నిశ్చలః = నిశ్చలమయి, కథం = ఏవిధముగా, స్థాస్యతి = నిలువఁగలదు?

తా. (బ్రహ్మము కారణరూపముచేత ఉత్పత్తికంటె ముందు అమృతమయినను కార్యాకారముచేత పుట్టినపిదప మర్త్యత్వమును పొందుచున్నదిగదా. కావున కారణ రూపముచేత అమృతమనియు, కార్యరూపముచేత మర్త్యమనియు ఇటుల రూప ద్వయము అవిరుద్ధమే యను వారివాదము ఖండింపఁబడుచున్నది.)

ఎవనికి స్వభావముచేత అమృతమగుపదార్థము మర్త్యత్వమును పొందుచున్నదో— అనఁగా పరమార్థముగా పుట్టుచున్నదో వానికి ఆపదార్థము ఉత్పత్తికంటె పూర్వము స్వభావముగా అమృతమే యనేడి ప్రతిజ్ఞామాత్రము మిథ్యయే. ఇఁక నేమనఁగా

అమృతస్వభావ మనుట కృతకము. అట్టి కృతకస్వభావముగలది అమృతస్వభావముచేత ఎటుల నిశ్చల మయియుండగలదు? ఎప్పటికినీ నిలువఁజాలదు.

ఆత్మకు పుట్టుకగల దని వాదించువానికి ఎల్లప్పుడు ఆత్మ 'అజుఁడు కానే కాఁడు ఎల్లప్పుడు మర్త్యుఁడే. అందువలన మోక్షమే లేకపోవలసివచ్చు నని యభిప్రాయము.

గౌ. కా. ౨౩.

మూ. భూతతోఽభూతతోవాఽపి సృజ్యమానే సమాశ్రుతిః,
నిశ్చితం యుక్తియుక్తం చ యత్తద్భవతి నేతరత్. ౨౩

పద. భూతతః అభూతతః వా అపి సృజ్యమానే సమా శ్రుతిః,
నిశ్చితం యుక్తియుక్తం చ యత్ తత్ భవతి న ఇతరత్. ౨౩

టీ. శ్రుతిః = సృష్టిప్రతిపాదకమగు శ్రుతి, భూతతః = వాస్తవముగా, సృజ్యమానే అపి = సృజింపఁబడినను, అభూతతః = అవాస్తవముగా, (సృజ్యమానేవా అపి = సృజింపఁబడినను, సమా = సమానమే, యత్ = ఏయది, నిశ్చితం = శ్రుతిచేత నిశ్చయింపఁబడియున్నదో, యుక్తియుక్తంచ = యుక్తియుక్తమో, తత్ = అదియే, భవతి = శ్రుతిసమ్మత మగును, ఇతరత్ = ఇతరమయినది, న = (శ్రుతిసమ్మతము) కాదు.

తా. పూర్వ. ఉత్పత్తిలే దని వాదించువారికి సృష్టిని ప్రతిపాదించునట్టి శ్రుతి విరోధించును కావున (వారివాదము) న్యాయ్యమైనది కాదు.

సమా:—సరి, సృష్టిప్రతిపాదకమగు శ్రుతియున్నమాట నిజమే, కాని ఆ శ్రుతి సృష్టిపరముకాదు. అది జీవపరమాత్మైక్యబుద్ధ్యవతారమున కుపాయభూత మని ఇదివఱకు (చూ. అద్వైతప్రకరణము. ౧౫. కారికయందు) చెప్పియే యున్నారము.

ఇది వఱకే సృష్టిప్రతిపాదకశ్రుతియొక్క తాత్పర్యము చెప్పఁబడియున్నను మఱల నిచ్చట ఆపూర్వపక్షమును ప్రతిపాదించి తత్పరిహారమును చెప్పుట ఎందుల కనఁగా సృష్టిశ్రుతియందుఁగల (అభవత్, అసృజత్ అనెడి) పదాక్షరములు విరోధించునుగదా అనెడిసందేహమును పరిహరించుటకుఁగాను గ్రహింపఁబడినది.

సృష్టి వాస్తవముగా సృజింపఁబడినను లేక ఇంద్రజాలికునిచేత మాయామయమగు సృష్టివలె మాయికముగా సృజింపఁబడినను సృష్టిశ్రుతికి విరోధమే లేదు.

పూర్వ:—గౌణముఖ్యములలో ముఖ్యమునే గ్రహించుట న్యాయము కావున ఇచట సృష్టికి ముఖ్యార్థమే గ్రహించుట న్యాయము.

సమా:—అట్లనరాదు. సృష్టియందు "సత్యసృష్టి" అనెడి ప్రసిద్ధియే లేదు. (లౌకికముగ సత్యసృష్టియనెడి ప్రసిద్ధియున్నను) అది పామరజనవ్యవహారము. అట్టిసృష్టి (నిష్ప)యోజన మగుటచేత) శ్రుత్యభిమతముకాదు.

గౌణమును ముఖ్యమును అగుసృష్టియంతయు అవిద్యాసృష్టి విషయమేగాని పరమార్థముగా లేనే లేదు.

(గౌణసృష్టి యనఁగా స్వప్నమునందు సంభవించెడి రథాదిసృష్టి)

ముఖ్యసృష్టి యనఁగా జాగ్రద్దశయందు గల ఘటాదిసృష్టి)

పుట్టుకయే లేదనుటకు శ్రుతిప్రమాణము:—

"సబాహ్యాభంతరో హ్యజః" ముండక. ౨. ౧. ౨.

కావున శ్రుతిచేత ఏయది 'ఏకము, అజము, అద్వితీయము, అమృతము అని నిశ్చయింపఁబడియున్నదో అదియే యుక్తియుక్తము. అని ఇదివఱకు చెప్పియేయున్నారము.

అదియే శ్రుత్యర్థ మగునుగాని తదితర మెన్నటికిని శ్రుత్యర్థము కాదు.

గౌ. కా. ౨౮.

మా. నేహ నానేతి చామ్నా యాదింద్రో మాయాభిరిత్యపి,
అజాయమానో బహుధా మాయయా జాయతేతు సః.

పద. న ఇహ నానా ఇతి చ ఆమ్నాయాత్ ఇంద్రః మాయాభిః ఇతి అపి.
అజాయమానః బహుధా మాయయా జాయతే తు సః. ౨౮

టీ. 'నేహనానా' ఇతిచ='నేహ నానాస్తి కించన' (బృహ. ౪, ౪. ౧౯. అని, ఆమ్నాయాత్ = శ్రుతియందు చెప్పఁబడియుండుటవలనను, ఇంద్రోమాయాభిః ఇతి అపి='ఇంద్రోమాయాభిః పురురూప ఈయతే' (బృహ. ౪. ౫. ౧౯.) అని శ్రుతియందు చెప్పఁబడియుండుటవలనను, సః=ఆయాత్మ, అజాయమానః = పుట్టనివాఁడయినను; బహుధా = అనేకవిధములుగా, మాయయా తు = మాయచేతనే, జాయతే = పుట్టుచున్నాఁడు.

తా. శ్రుతిసిద్ధాంత మేవిధముగా నున్నది యను విషయము చెప్పఁబడుచున్నది:- సృష్టి యనునది వాస్తవముగానే ఉన్నయెడల నానాత్వము సైతము సత్యమేయగును కావున "నానాత్వములేదని బోధించెడి వేదవాక్యమే యుండఁగూడదుగదా. కాని శ్రుతి మాత్రము ద్వైతభావమును నిషేధించునట్టి "నేహ నానాఽస్తికించన" (బృహ. ౪, ౪. ౧౯.) మున్నగువాక్యములను బోధించుచున్నది. కావున ప్రాణసంవాదమువలె అత్తైకత్వప్రతిపత్తినిమిత్తము అసత్యమగుసృష్టియే కల్పితమయినదని తెలిసికొనవలయును. సృష్టి కల్పితమని సూచించుటకే "ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే" (బృహ. ౪. ౫. ౧౯.) అనుశ్రుతియందు 'మాయాభిః' అనుపదము ప్రయోగింపఁబడియున్నది.

పూర్వ:—మాయాశబ్దము ప్రజ్ఞావాచకముగదా.

సమా:—మాయాశబ్దము ప్రజ్ఞావాచకమే యగుఁగాక, ఇంద్రియ ప్రజ్ఞ అవిద్యామయమగుటచేత మాయ యనుటయం దేమియు బాధకము లేదు. శ్రుతియందుఁగల 'మాయాభిః' అనుపదమున కర్థము "అవిద్యారూపములగు ఇంద్రియప్రజ్ఞలచేత" అని గ్రహించుట యుక్తము.

'అజాయమానః బహుధా విజాయతే' తై. ఆరణ్యక శ్రుతిచెప్పుచున్నది కావున మాయచేతనే ఆత్మ పుట్టుచున్నదని గ్రహించుట యుక్తము. (అటుల ఉత్పత్తి మాయామాత్రమేగాక వాస్తవమే అయినయెడల) పుట్టకపోవుటయు, అనేకవిధములుగా నుండుటయు ఆనెడి (విరుద్ధధర్మము లొకచోట సంభవింపవుగదా. అగ్నియందు చల్లదనము, వేడిమి రెండును ఎటులనుండఁజాలవో అట్లే ఒకదానియందే పుట్టుక లేకపోవుటయం బహువిధములుగా పుట్టుటయం సంభవింపఁజాల దని భావము.

శ్రు. "తత్ర కో మోహః కశ్శోక ఏకత్వమనుపశ్యతః" ఈశా. ౭.

మున్నగు మంత్రములవలన ఆత్తైకత్వదర్శనమే ఫలవత్త్వ మని తెలియ వచ్చుచున్నది కావున అయ్యదియే శ్రుతిసమ్మతమయిన దని భావము.

సృష్టిని నానాత్వమును శ్రు. మృత్యోస్స మృత్యుమాప్నోతి య ఇహ నానేవ పశ్యతి, అనుశ్రుతి నిందించుచున్నదికావున (నానాత్వము) శ్రుతిసమ్మతము కాదు.

గౌ. కా. 8౫.

మూ. సంభూతేరపవాదాచ్చ సంభవః ప్రతిషిధ్యతే,
కోన్వేనం జనయే దితి కారణం ప్రతిషిధ్యతే. 8౫

పద. సంభూతేః అపవాదాత్ చ సంభవః ప్రతిషిధ్యతే, కః ను ఏనం జనయేత్ ఇతి కారణం ప్రతిషిధ్యతే. 8౫

టీ. సంభూతేః = కార్యబ్రహ్మోపాసనముయొక్క, అపవాదాత్ చ=నిషేధము వలన, సంభవః=పుట్టుక, (అనఁగా కార్యరూపము) ప్రతిషిధ్యతే = నిషేధింపఁబడు చున్నది. ఏనం = ఈయాత్మను, కః=ఎవ్వఁడు, జనయేత్ ను=పుట్టించును? ఇతి=అని, కారణం = కారణము, ప్రతిషిధ్యతే=నిషేధింపఁబడుచున్నది.

తా. ఈశావాస్యోపనిషత్తునందు "అంధం తమః ప్రవిశంతి యే సంభూతి ముపాసతే" అను మంత్రముచేత కార్యబ్రహ్మోపాసనము నిషేధింపఁబడి యుండుటచేత సంభూతియే నిషేధింపఁబడియున్నది. పరమార్థముగా కార్యబ్రహ్మమే యున్నయెడల తదుపాసనానిషేధము చెప్పఁబడియుండదుగదా. (కావున కార్యబ్రహ్మ మనునదియే పరమార్థముగా లే దని దీనివలన మన మెఱుంగవలయును.)

పూర్వ:—అంధం ఈశాతమః ప్రవిశంతి యేఽవిద్యాముపాసతే,

అనుచోట కర్మనింద ఉపాసనాసముచ్చయ విధానార్థమెటులఁ జేయఁబడినదో అట్లే కర్మతోడ సంభూత్యుపాసనమును సముచ్చయముగ విధించుటకుఁ గాను సంభూతి నింద చేయఁబడినది. (కావున సంభూతినిందకు స్వార్థమునందు ప్రామాణ్యము లేదు కావున సంభూతిప్రతిషేధమును పైకి)తి బోధింపఁజాలదని భావము.)

సమా:—సంభూత్యపవాదము దేవతోపాసనారూప మగు సంభూతి విషయమున కును వినాశశబ్దవాచ్యమగు కర్మాచరణమునకును సముచ్చయమును విధించుటకయి చెప్పఁబడినమాట సత్యమే. అయినను వినాశశబ్దవాచ్యమగు (అగ్నిహోత్రాదిశాస్త్రీయ) కర్మాచరణము స్వాభావికాజ్ఞాన ప్రవృత్తిరూపమయిన మృత్యువునెటుల తరింపఁజేయునో అట్లే దేవతోపాసనాకర్మ సముచ్చయరూపమగు పురుష సంస్కారము కర్మఫలరాగ

ప్రవృత్తిరూపమయినట్టియు సాధ్యసాధనేషణాద్వయ మనెడి మృత్యువుయొక్క సంతరణార్థ మని ఎఱుంగవలయును.

గౌ. కా. ౨౬.

మూ. స ఏష నేతి నేతీతి వ్యాఖ్యాతం నిహ్నుతే యతః,
సర్వమగ్రాహ్యభావేన హేతునాఽజం ప్రకాశతే. ౨౬

పద. సః ఏషః న ఇతి న ఇతి వ్యాఖ్యాతం నిహ్నుతే యతః, సర్వం అగ్రాహ్యభావేన హేతునా అజం ప్రకాశతే.

టీ. వ్యాఖ్యాతం = వ్యాఖ్యాతమయిన, సర్వం=సకలమును, యతః=ఏ హేతువు వలన, సః=ఆ, ఏషః = ఈయాత్మ, నఇతి నఇతి=కాదుకా దని, అగ్రాహ్యభావేన=గ్రాహ్యము కాదనియెడి, హేతునా = హేతువుచేత, నిహ్నుతే = తీసివేయుచున్నది. అజం = బ్రహ్మము, ప్రకాశతే=ప్రకాశించుచున్నది.

తా. ("ద్వేవావ బ్రహ్మణో రూపే. (బృహ. ౪. 3. ౧) అని ప్రతిపాదింపఁబడిన ఆత్మతత్త్వము దుర్బోధమని శ్రుతి తలంచినదై మఱిల మఱిల వేఱుపాయముచేత ఆయాత్మతత్త్వమునే ప్రతిపాదించు తలంపుతో ఇదివఱకు చెప్పఁబడినదాని నంతయు "అథాత ఆదేశో నేతినేతి (బృహ. ౪. 3. ౬) అని సర్వవిశేష ప్రతిషేధపూర్వకముగా నిషేధించుచున్నది.

శ్రు. సఏష నేతినేతి బృహ. ౪. ౪. ౨౨. అనియెడి శ్రుతి ఆత్మ అదృశ్యుఁడని గనంబఱచుచున్నదయి ఉపాయము ఉపేయమును పొందుటకయి చెప్పఁబడినదని ఎఱుంగక ఉపాయముగా చెప్పఁబడినదానినే ఉపేయముగా గ్రహింపకయుండెడి నిమిత్తము అగ్రాహ్యభావ మనెడి కారణముచేత బుద్ధివిషయమును దృశ్యమును అగు కార్యము నంతయు (బ్రహ్మము) కాదని నిషేధించుచున్నది. అని భావము.

అందువలన ఈవిధముగా ఉపాయము ఉపేయమును పొందుటకయి చెప్పఁబడినది. అనియం, ఉపేయము నితైక్యకస్వరూప మనియం ఎఱింగినవానికి సబాహ్యాభ్యంతరముగ అజమగు ఆత్మతత్త్వము స్వయముగనే ప్రకాశించును.

వివరణము —"ద్వేవావబ్రహ్మణోరూపే" అని రూపప్రపంచము బ్రహ్మాత్మ మాత్రమని ప్రథమమున ఉపన్యసించి పిదప మూర్తామూర్తప్రపంచము వస్తువగుటచేత గ్రాహ్యమగుచున్నదను ఆశంక రాఁగా అట్టి శంకానివారణార్థము నిర్విశేషాద్వితీయ బ్రహ్మస్వరూపనిర్ధారణార్థము ఆరోపితమగు ప్రపంచమును నిషేధించుచున్నది.

ఆరోపితమగు దానిని వఱల నిషేధించుటచేతనే అది స్వతంత్రవస్తువు కాదనియు, అధిష్ఠానమగు రజ్జువునందు కల్పితమగు సర్పాదికము అధిష్ఠానమగు రజ్జువుకంటె భిన్నమెటులకాదో అట్లే బ్రహ్మప్రాప్తికి ఉపాయభూతమగు మూర్తామూర్త ప్రపంచము ఉపేయమగు బ్రహ్మమునకంటె అభిన్నము అనియు తెలిసికొనిన ఉత్తమాధికారికి ఇతరాపేక్ష లేకయే అజమును అద్వితీయమును అగు ఆత్మతత్త్వము ప్రకాశించునని భావము.

గౌ. కా. ౨౭.

మూ. సతో హి మాయయా జన్మ యుజ్యతే న తు తత్త్వతః,
తత్త్వతో జాయతే యస్య జాతం తస్యహి జాయతే. ౨౭

పద. సతఃహి మాయయా జన్మ యుజ్యతే న తు తత్త్వతః, తత్త్వతఃజాయతే యస్య జాతం తస్య హి జాయతే.

టీ. సతఃసత్పదార్థమునుండి, జన్మ=పుట్టుక, మాయయా=మాయచేత, యుజ్యతే=యుక్తముగానుండును, తత్త్వతఃపరమార్థముగా మాత్రము, నహి=కాదు, యస్య=ఎవ్వనికి, తత్త్వతఃవాస్తవముగా, జాయతే=పుట్టుచున్నదో, తస్య=వానికి, జాతం=జాతమే, జాయతే=పుట్టుచున్నది.

తా. ఈవిధముగా అనేక ఉపనిషద్వాక్యములచేత ఆత్మతత్త్వము బాహ్యాభ్యంతరములందు అజమనియు, అద్వయమనియు ఇంతకంటె వేఱుగా ఏమియు లేదనియు ఈవిషయము నిశ్చయింపఁబడినది.

ఇపుడు ఆవిషయమే మఱల యుక్తిచేత నిర్ణయింపఁబడుచున్నది:—

పూర్వ:—ఆత్మతత్త్వము ఎల్లప్పుడు అగ్రాహ్యమే అయినయెడల అసత్తే అగును గదా?

సమా:—కార్యము గ్రహింపఁబడుచున్నది కావున (ఆత్మతత్త్వము అసత్తని) అనరాదు. లోకమునందు సైతము సత్పదార్థమగు మాయావివల్లనుండియే మాయచేత జన్మము అనఁగా కార్యము కలుగుచున్నది. అదేవిధముగా,

మాయానిర్మితనులగు ఏనుఁగులు, గుఱ్ఱములు, రథములు మున్నగు కార్యమునకు సద్రూపుఁడగు మాయావి ఎటుల కారణభూతుఁడగుచున్నాఁడో అట్లే జగజ్జన్మరూప కార్యమునకు సైతము సత్పదార్థమే కారణమనుట యుక్తి ప్రమాణసమ్మత మగుచున్నది.

పరమార్థముగా ఆత్మకు పుట్టుక యనుట యుక్తముకాదు.

(పూర్వార్థమునకే మఱొకవిధమగు అన్వయము.)

లేక సత్పదార్థమగు రజ్జువు మున్నగుపదార్థములకు సర్పాదికమువలె మాయచేతనే జన్మము తగియుండును కాని పరమార్థముగా (సర్పాదికము) పుట్టినదనుట యుక్తము కాదుగదా? అట్లే అగ్రాహ్యుఁడును, సద్రూపుఁడును అగు ఆత్మమునకే రజ్జుసర్పమువలె జగద్రూపముగా మాయచేత జన్మము నంగీకరించుట యుక్తమగును గాని అజుఁడగు ఆత్మమునకు పరమార్థముగా జన్మము నంగీకరించుటమాత్రము యుక్తముకాదు.

అజమగు ఆత్మతత్త్వము జగద్రూపముతో యథార్థముగానే పుట్టుచున్నదని వాదించువారి మతమునందు "అజము పుట్టుచున్నది. అనుట పరస్పరవిరుద్ధధర్మము కలిగియుండుటచేత అట్లు చెప్పుటయే యుక్తముకాదు. (అజమగు ఆత్మతత్త్వము పరమార్థముగా పుట్టుచున్నదని వాదించువారి యభిప్రాయమునందు "జాతమే జాయమానమగుచున్నది" అని ఏర్పడును. జాతమయినదానివల్లనుండి జాయమానమగుటచేత అనవస్థ ఏర్పడును.

కావున ఆత్మతత్త్వము అజమనియు ఏకమనియు సిద్ధించుచున్నది.

గౌ. కా. ౨౮.

మా. అసతో మాయయా జన్మ తత్త్వతో నైవ జాయతే,
వంధ్యాపుత్రోన తత్త్వేన మాయయా వాఽపి జాయతే అ

పద. అసతః మాయయా జన్మ తత్త్వతః న ఏవ జాయతే, వంధ్యాపుత్రః న తత్త్వేన మాయయా వా అపి జాయతే.

టీక. అసతః=అసత్పదార్థమునకు, మాయయా = మాయచేతఁగాని, తత్త్వతః= పరమార్థముగాఁగాని, జన్మ=పుట్టుక, నైవజాయతే=కలుగనే కలుగదు. వంధ్యాపుత్రః = వంధ్యాపుత్రుఁడు, తత్త్వేన = పరమార్థముగాఁగాని, మాయయావా అపి=మాయచేతగాని, న అపిజాయతే = పుట్టనేపుట్టఁడు.

తా. (అసద్వాదనిరసనము) అసత్పదార్థమునకు మాయచేతఁగాని పరమార్థముగాఁగాని ఏవిధముగాఁగాని జన్మము కలుగనే కలుగదు. లోకమునందు అట్టిది గనంబడుటయేలేదు. లోకమునందు వంధ్యాపుత్రుఁడు మాయగాఁగాని పరమార్థముగాఁగాని పుట్టనే పుట్టఁడు. కావున అసద్వాదము దూరముగా పరిత్యజింపఁదగియున్నదని భావము.

గ్రం. కా. 29.

మూ. యథాస్వప్నే ద్వయాభాసం స్పందతే మాయయామనః,
తథా జాగ్రద్ద్వయాభాసం స్పందతే మాయయా మనః. 29

పద. యథా స్వప్నే ద్వయాభాసం స్పందతే మాయయా మనః తథా జాగ్రత్ ద్వయాభాసం స్పందతే మాయయా మనః.

టీ. యథా=ఏవిధముగా, స్వప్నే=స్వప్నమునందు, మనః=మనస్సు, మాయయా= మాయచేత, ద్వయాభాసం = ఆభాసద్వైతమును, స్పందతే=కలిగించుచున్నదో, తథా= అదేవిధముగా, జాగ్రత్ = జాగ్రద్దశయందు, మనః=మనస్సు, ద్వయాభాసం=ద్వైతాభాసమును, మాయయా=మాయచేత, స్పందతే=కలుగఁజేయుచున్నది.

తా. పూర్వ:—సత్పదార్థమునకుమాత్రము మాయచేత జన్మము ఎటుల కలుగును?
సమా:—రజ్జువునందు ఆరోపితమగు సర్పము రజ్జురూపముచేతనే ఉన్నను (భ్రాంతిచేత) రజ్జువు సర్పముగాఁ గనంబడుట (అనుభవసిద్ధము) అట్లే మనస్సు పరమార్థజ్ఞప్తిరూపముచేతను, ఆత్మరూపముచేతను సద్రూపముచేతను ఉన్నను స్వప్నమునందు గ్రాహ్యగ్రాహకరూపముచేత ఆభాసద్వైతమును సృజించుచున్నది. అదేవిధముగా జాగ్రద్దశయందును మనస్సు మాయావశముచేత ద్వయాభాసమును కలుగఁజేయించున్నదని భావము.

గ్రం. కా. 30.

మూ. అద్వయంచ ద్వయాభాసం మనస్స్వప్నే న సంశయః,

అద్వయంచ ద్వయాభాసం తథాజాగ్రన్నసంశయః. 30

పద. అద్వయం చ ద్వయాభాసం మనః స్వప్నే న సంశయః, అద్వయం చ ద్వయాభాసం తథా జాగ్రత్ న సంశయః.

టీ. అద్వయంచ = అద్వయమగు, మనఃమనస్సు, స్వప్నే = స్వప్నమునందు, ద్వయాభాసం=ద్వయాభాసమగుచున్నది. న సంశయః = సంశయము లేదు, తథాచ=అదే విధముగా, అద్వయం = అద్వయమగు, మనఃమనస్సు, జాగ్రత్ =జాగ్రద్దశయందు ద్వయాభాసం = ద్వయాభాసమగుచున్నది. న సంశయఃసందేహము లేదు.

తా. పరమార్థముగా ఆత్మరూపముచేత అద్వయమును సత్స్వరూపమును అగు మనస్సే రజ్జువు సర్పరూపమును (భ్రాంతిచేత) పొందినవిధముగా స్వప్నమునందు ద్వైతాభాసమును పొందుచున్నది. (ఈవిషయమునందు) సందేహములేదు. స్వప్నమునందు ఏనుఁగు మున్నగు గ్రాహ్యముగాని తద్గ్రాహకమగు నేత్రాదీంద్రియ సమూహముగాని ఈరెండును విజ్ఞానముకంటె భిన్నముగా నేమియు లేదుగదా. (మాయాకల్పితమగు మనస్సే గ్రాహ్యగ్రాహకద్వైతా కారముగా తోఁచుచున్నదని భావము.) అదేవిధముగా జాగ్రద్దశయందును (గ్రాహ్యగ్రాహకభేద ద్వైతాకారముగా మనస్సు) తోఁచుచున్నదని భావము. మనస్సునకు పరమార్థ సద్విజ్ఞానమాత్రత్వము స్వప్నజాగ్రద్దశలు రెంటియందును సమానమే కావున (స్వప్నజాగ్రద్దశలయందు) మనస్సే ద్వైతాభాసమును కలుగఁ జేయుచున్న దని భావము.

గౌ. కా. 30.

మూ. మనోదృశ్యమిదం ద్వైతం యత్కించి త్సచరాచరం,
మనసో హ్యమనీభావే ద్వైతం నైవోపలభ్యతే. 31

పద. మనోదృశ్యం ఇదం ద్వైతం యత్ కించిత్ సచరాచరం, మనసఃహి అమనీభావే ద్వైతం న ఏవ ఉపలభ్యతే.

టీ. ఇదం = ఈ, సచరాచరం = చరాచరాత్మకమగు, యత్కించిత్ = ఏ, ఇదంద్వైతం = ఈద్వైతము, మనః = మనస్సే. మనసఃమనస్సుయొక్క, అమ

సీభావే = అమనీభావమునందు, ద్వైతం = ద్వైతము, న ఏవ ఉపలభ్యతే హి = పొందుటలేదుగదా.

తా. రజ్జువు సర్పరూపముచేత వికల్పితమయినవిధముగా మనస్సే ద్వైతరూపము చేత వికల్పితమయ్యెనని ఇదివఱకు చెప్పఁబడినది. అటుల చెప్పుటకు ప్రమాణమేమి? యనుటకు అన్వయవ్యతిరేకరూపముగా అనుమానము చెప్పఁబడుచున్నది:-ఎట్లనఁగా:—

మనస్సు వికల్పించుటచేతనే ఈచరాచరాత్మకమగు దృశ్యమగు ద్వైతము తోఁచుచున్నది. (కావున; ఈద్వైతము సర్వము మనస్సే అని ప్రతిజ్ఞ. మనోవికల్పము ఉన్నప్పుడే (ద్వైతము; ఉండి అమనోవికల్పము లేనప్పుడు (ద్వైతము) లేకపోవుటవలన మనస్సే ద్వైతము.

వివేకదర్శనాభ్యాస వైరాగ్యములచేత రజ్జువునందు సర్పమువలె మనస్సు నిరోధమును పొందినప్పుడుగాని సుషుప్తియందుఁగాని ద్వైతము గనంబడుట లేదు కావున ద్వైతము మిథ్యయే యని సిద్ధించుచున్నది.

వివరణము:—చరాచరాత్మకమగు దృశ్యమగు ద్వైతప్రపంచమంతయు మనస్సు అనిచెప్పుట అన్వయము. మనస్సు లేనప్పుడు ద్వైతప్రపంచమును లేదు అనిచెప్పుట వ్యతిరేకము.

మృత్తిక ఉన్నప్పుడే ఘటాదిక ముండుట. మృత్తిక లేనప్పుడు ఘటాదికము లేకపోవుట అని చెప్పునప్పుడు మృత్తికయే ఘటమనిన విధముగా మనస్సుఉన్నప్పుడే ద్వైతము ఉండి మనస్సులేనప్పుడు ద్వైతము లేకపోవుటచేత మనస్సే ద్వైతమని గ్రహించుట న్యాయమని భావము.

గౌ. కా. 3-వ.

మూ. ఆత్మసత్యానుబోధేన న సంకల్పయతే యదా,
అమనస్తాం తదాయాతి గ్రాహ్యాభావే తదగ్రహమ్. 3వ

పద. ఆత్మసత్యానుబోధేన న సంకల్పయతే యదా, అమనస్తాం తదాయాతి గ్రాహ్యాభావే తత్ అగ్రహమ్.

టీ. ఆత్మసత్యానుబోధేన = ఆత్మయే సత్య మని బోధించునట్టి శాస్త్రాచార్యోపదేశము ననుసరించిన జ్ఞానముచేత. యదా=ఎప్పుడు, న సంకల్పయతే=సంకల్పించఁడో

తదా = అప్పుడు, అమనస్తాం = అమనీభావమును, యాతి = పొందుచున్నాఁడు, తత్ = ఆమనస్సు, గ్రాహ్యాభావే = గ్రాహ్యము లేనప్పుడు, అగ్రహం = అగ్రహము అగుచున్నది. (అగ్రహ మనఁగా విషయగ్రహణము లేనిది.)

తా. అమనీభావ మెటుల సిద్ధించు ననెడి విషయము చెప్పఁబడుచున్నది:—

శ్రు. వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్.

అనెడి శ్రుతివలన (ఘటాదికమునకు) మృత్తికవలె ఆత్మయే సత్యము అనఁట ఆత్మ సత్యము. ఈయాత్మ సత్యమును శాస్త్రముచేతను ఆచార్యోపదేశముచేతను ఎఱుఁగుట ఆత్మసత్యానుబోధము. ఆత్మయే సత్యమని ఎఱుఁగుటచేత సంకల్పించఁ దగినదియే లేక పోవుటచేత దాహ్యమగు కాష్ఠాదికము లేనప్పుడు అగ్నికి జ్వలనమే లేనివిధముగా సంకల్పించుటయే లేకపోవును. ఏకాలమునందు ఇట్టిస్థితి సంభవించునో అప్పుడే మనస్సు అమనీభావమును పొందును. గ్రాహ్యము లేనప్పుడు మనస్సు అగ్రహ మనంబడును. అగ్రహ మనఁగా గ్రహణ వికల్పనారహిత మని భావము.

వివరణము:—ఘటాదికము అనెడి నామధేయము. తద్వికారము ఇవిమాత్రము కేవలవాగారంభకములు. మృత్తికమాత్రమే సత్యము అని శ్రుతితాత్పర్యము.

దాహ్యము లేనప్పుడు అగ్నికి జ్వలనము ఎటుల సంభవింపదో అట్లే సంకల్పించఁ దగినదియే లేనప్పుడు సంకల్పమే కలుగఁజాల దని భావము.

గౌ. కా. 33.

మూ. అకల్పకమజం జ్ఞానం జ్ఞేయాభిన్నం ప్రచక్షతే,
బ్రహ్మ జ్ఞేయమజం నిత్య మజేనాజం విబుధ్యతే. 33

పద. అకల్పకం అజం జ్ఞానం జ్ఞేయాభిన్నం ప్రచక్షతే, బ్రహ్మ జ్ఞేయం అజం నిత్యం అజేన అజం విబుధ్యతే.

టీ. (బ్రహ్మవిదః = బ్రహ్మవేత్తలు), అకల్పకం = కల్పనారహితమయినట్టియు, అజం = అజమయినట్టియు, జ్ఞానం = జ్ఞానమా, జ్ఞేయాభిన్నం = జ్ఞేయముఅగు బ్రహ్మము కంటె అభిన్నమయిన దని, ప్రచక్షతే = పలుకుచున్నారు. బ్రహ్మ = బ్రహ్మమా, జ్ఞేయం = జ్ఞేయము, అజం = అజము, నిత్యం = నిత్యమును (అగుచున్నది) అజం =

అజ మగు బ్రహ్మము, అజేన = అజ మగు జ్ఞానముచేతనే, విబుధ్యతే = తెలిసికొనఁబడుచున్నది.

తా. పూర్వ:—(మనోవ్యాపారమగు) ఈద్వైతము అసత్పదార్థ మయినచో అజమగు ఆత్మతత్త్వమును ఏయుపాయముచేత తెలిసికొనవలయును?

సమా:—అకల్పక మనఁగా సర్వకల్పనావర్జితమును, కావుననే అజమును అగు జ్ఞానము జ్ఞేయము అనఁగా పరమార్థస్వరూపమగు బ్రహ్మముతో అభిన్నమని బ్రహ్మవిదులు పలుకుచున్నారు.

ఇందులకు శ్రుతిప్రమాణములు.

౧. న హి విజ్ఞాతుర్విపరిలోపో విద్యతే ఒగ్న్యష్టవత్. బృహ. ౬-3-30

౨. విజ్ఞానమానందం బ్రహ్మ బృహ. ౩-౯-౨౮

3. సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ తై ఉ. బ్రహ్మ. ౧-౧

ఆత్మస్వరూపమును అజమును అగు జ్ఞానముచేత అట్టి అజము జ్ఞేయము అగు ఆత్మతత్త్వము స్వయముగా తెలిసికొనఁబడుచున్నది.

నిత్యప్రకాశస్వరూపుఁడగు సూర్యునిఁ గాంచుటకు ప్రకాశాంతర మెటుల అనావశ్యక మో అదేవిధముగా బ్రహ్మము నిత్యవిజ్ఞానైకరసఘనమగుటవలన జ్ఞానాంతరము నపేక్షించుట లేదని భావము.

గౌ. కా. 3౪.

మూ. నిగృహీతస్య మనసో నిర్వికల్పస్య ధీమతః,
ప్రచారస్య తు విజ్ఞేయస్సుషుప్తోఽన్యో న తత్సమః 3౪

పద. నిగృహీతస్య మనసః నిర్వికల్పస్య ధీమతః, ప్రచారః సః తు విజ్ఞేయః సుషుప్తః అన్యః న తత్సమః.

టీ. నిగృహీతస్య = నిరుద్ధ మొనర్పఁబడినట్టియు, నిర్వికల్పస్య = సంకల్పశూన్య మయినట్టియు, ధీమతః = వివేకముగల, మనసః = మనస్సుయొక్క, (యః = ఏ) ప్రచారః = ప్రచారముగలదో, సః తు = ఆప్రచారము, విజ్ఞేయః = యోగులచేతనే

విశేషముగా తెలిసికొనఁదగినది. సుషుప్తః = సుషుప్తియందుగల ప్రచారము, అన్యః = వేఱయినది, తత్సమః = దానితో సమానమయినది, న = కాదు.

తా. ఆత్మసత్యానుబోధముచేత మనస్సు బాహ్యవిషయములు లేకపోవుటచేత సంకల్పములను సంకల్పింపక కష్టములులేని అగ్నివలె ప్రశాంతమును నిరుద్ధమును అగునని వెనుక చెప్పఁబడినది. ఇట్లే మనస్సునకు అమనీభావము సిద్ధించినప్పుడు వైతము నశించుననియుఁ చెప్పఁబడినది. ఈవిధముగా నిగృహీతమయినట్టియు—నిరోధమయినట్టియు నిర్వికల్పము—అనఁగా సర్వకల్పనావర్జితమయినట్టియు వివేకముగల మనస్సుయొక్క ఏప్రచారముగలదో అయ్యది యోగులచేతనే విశేషముగా తెలిసికొనఁ దగినది.

పూర్వ:—సకలవిశేష జ్ఞానాభావము సిద్ధించినప్పుడు సుషుప్తియందు మనస్సు యొక్క ప్రచార మేవిధముగా నుండునో అదేవిధముగా నిరోధమగు మనస్సుకుసైతము సకలవిశేష జ్ఞానాభావము సమానముగనే ఉండునుగదా? అచ్చట తెలిసికొనఁదగినది ఏమున్నది?

సమా:—సమాధానమును చెప్పుచున్నాఁడను.

సుషుప్తియందుఁగల మనఃప్రచారము అవిద్యామోహితమోగ్రస్తమును, లోపల దాగియున్నట్టి అనేకానర్థప్రవృత్తులకు బీజభూతములగు వాసనలు కలిగియుండును.

నిరోధమగు మనస్సుయొక్క ప్రచారము ఆత్మసత్యమనిడి జ్ఞానాగ్నిచేత దహింపఁబడిన అవిద్యానర్థ ప్రవృత్తి బీజముకలిగి ప్రశాంతసర్వదుఃఖకల్మషమయి స్వతంత్రమయి యుండును.

కావున సుషుప్తియందుఁగల మనఃప్రచారముతోడ నిరోధమగుమనస్సుయొక్క ప్రచారము సమాధానము కాదు.

కావున ఆనిరోధమయిన మనస్సుయొక్కప్రచారము తెలిసికొనఁదగినదని భావము.

వివరణము:—సుషుప్తియందుఁగల మనఃప్రచారమునకు నిరోధమగు మనఃప్రచారమునకును సకలవిశేషజ్ఞానాభావము సమానమే ఐనను సుషుప్తియందు అవిద్యాతమోగ్రస్తమయి సకలానర్థబీజసంతతిరూపమగు వాసనాసమన్వితముగ నుండును కావున మఱల వైతప్రవృత్తికి బీజభూత మయియుండును.

నిరోధమగు మనస్సునందుమాత్రము సకలానర్థబీజములు అత్మసత్యత్వరూప జ్ఞాన్ని చేత దగ్ధములగుచున్నవి కావున దైవ్యతానర్థజనకములు కాఁజాలవు.

సుషుప్తికిని నిరోధమునకును ఇట్టిభేదము గలదు కావున తప్పక అవిషయము తెలిసికొనఁదగిన దని భావము.

గౌ. కా. 3౫.

మూ. లీయతే హి సుషుప్తే తన్నిగృహీతం న లీయతే,
తదేవ నిర్భయం బ్రహ్మ జ్ఞానాలోకం సమంతతః. 3౫

పద. లీయతే హి సుషుప్తే తత్ నిగృహీతం న లీయతే, తత్ ఏవ నిర్భయం బ్రహ్మ జ్ఞానాలోకం సమంతతః. 3౫

టీ. తత్ = ఆమనస్సు, సుషుప్తే=సుషుప్తియందు, లీయతే హి=లీనమగుచున్నది. నిగృహీతం = వివేకజ్ఞానపూర్వకముగ నిరోధింపఁబడిన మనస్సు, నలీయతే హి = లీనము కాదు. (లీనమగుట యనఁగా తమోరూపముగ బీజభావమును పొందుట. లీనము కాక పోవుట యనఁగా తమోరూపముగ బీజభావమును పొందకపోవుట.) తత్ ఏవ = అట్టి నిరోధమగు మనస్సే, నిర్భయం=నిర్భయమగు, బ్రహ్మ=బ్రహ్మము. జ్ఞానాలోకం = జ్ఞాన ప్రకాశము, సమంతతః=అంతటవ్యాపకము.

తా. (సుషుప్తియందుఁగల మనస్సునకును నిగృహీతమగు మనస్సునకును గల) ప్రచారభేదమునకు హేతువు చెప్పఁబడుచున్నది:—సుషుప్తియందు మనస్సు సకల విధములగు అవిద్య, అస్మిత, రాగద్వేషములుమున్నగువానికి అధీనములయిన బీజరూపము లగు వాసనలతోడ తమోరూపమగుచున్నది. (అట్టి స్థితియందు మనస్సునకు) విశేష జ్ఞానము కలుగదు. (కాని విశేషజ్ఞానముయొక్క బీజము గూఢరూపమున నుండును. అజ్ఞానవృత్తిమునకుఁ బీజభూత మయియుండును.

వివేకవిజ్ఞానపూర్వకముగ నిరుద్ధమగు మనస్సు అజ్ఞానవృత్తిమునకు బీజభావమును పొందదు.

కావున సుషుప్తియందుగల మనస్సునకును, నిరోధింపఁబడిన మనస్సునకును గల ప్రచారభేదము యుక్తమే యగును.

మనస్సు ఎప్పుడు గ్రాహ్యగ్రాహకరూప అవిద్యాకృతమలద్వయవర్జితమగుచున్నదో అప్పుడు పరమును అద్వయమును అగు బ్రహ్మమే అది యగుచున్నది. భయనిమిత్తభూత మగు ద్వైతగ్రహణము లేదు కావున అదియే నిర్భయము.

శాంతమగు బ్రహ్మము అభయ మనుటకు శ్రుతిప్రమాణము:—

"విద్వాన్న బిభేతి కుతశ్చన"

ఆబ్రహ్మమే జ్ఞాన మనఁగా ఆత్మస్వభావచైతన్యము అగు ప్రకాశము. అట్టిప్రకాశముగల బ్రహ్మము జ్ఞానాలోక మనంబడును. విజ్ఞానైకరసఘన మనిభావము. ఆంతట ఆకాశమువలె నిరంతరముగ వ్యాపక మగునది కావున సమంతత మనంబడునని బ్రహ్మమే విశేషింపఁబడినది.

గౌ. కా. 3౬.

మూ. అజమనిద్రమస్వప్నమనామకమరూపకమ్,
సకృద్విభాతం సర్వజ్ఞం నోపచారః కథంచన. 3౬

పద. అజం అనిద్రం అస్వప్నం అనామకం అరూపకం సకృత్ విభాతం సర్వజ్ఞం న ఉపచారః కథంచన.

టీ. (బ్రహ్మ = బ్రహ్మము) అజం = సబాహ్యాభ్యంతరముగ అజము, (అనఁగా పుట్టుక లేనిది) అనిద్రం=నిద్రారహితము, అస్వప్నం=స్వప్నరహితము, అనామకం=నామ విరహితము, అరూపకం = రూపవర్జితము, సకృద్విభాతం=సర్వదా (అగ్రహణ, అన్యథాగ్రహణ, ఆవిర్భావ, తిరోభావములు లేక) ప్రకాశించునది, సర్వజ్ఞం=సర్వజ్ఞము, (అట్టి బ్రహ్మముయొక్క విషయమయి) ఉపచారః=ఉపచరణము (అనఁగా సమాధిమున్నగునవి) కథంచన = ఎట్లయినను, న=లేదు.

తా. బ్రహ్మము జన్మనిమిత్తములేనిది కావున సబాహ్యాభ్యంతరముగ అజము. జన్మము రజ్జుసర్పమువలె అవిద్యానిమిత్త మని ఇదివఱకే (మూ. అద్వైత. కా. ౨౭.) చెప్పఁబడినది. ఆయవిద్య ఆత్మసత్యానుబోధముచేత నాశన మొనర్పఁబడినది గదా. కావుననే అజము.

ఆజము కావుననే అనిద్రము, నిద్ర యనఁగా అవిద్యాలక్షణమగు అనాదిమాయ.

అద్వయమగు ఆత్మరూపముతో స్వాపమునుండి ప్రబుద్ధుఁడయినాఁడు కావున అస్వప్న మనంబడును.

ఈ బ్రహ్మమును తెలిసికొనక పోవుటచేతనే (అజ్ఞానమువలన) నామరూపములు (ద్వైతము) కలుగుచున్నవి. ఆత్మజ్ఞానమువలన ఆనామరూపములు రజ్జుసర్పమువలె నశింపఁగా బ్రహ్మము నామముచేత పిలువఁబడదు. ఏవిధమయిన రూపముచేతఁగాని నిరూపింపఁబడదు.

ఇందులకు శ్రుతిప్రమాణము:—యతో వాచో నివర్తంతే,

మున్నగు శ్రుతివాక్యములు.

మఱియు సకృద్విభావము, సకృద్విభావ మనఁగా ఎల్లప్పుడు ప్రకాశస్వరూపమయినది. అగ్రహణ, అన్యథాగ్రహణ, ఆవిర్భావ, తిరోభావవర్జిత మనుట.

గ్రహణము, అగ్రహణము ఈరెండును రాత్రిం బగళులవంటివి.

ఎల్లప్పుడు ప్రకాశముగ నుండకపోవుటకు కారణము అవిద్యాలక్షణమగు తమస్సు, అట్టి తమస్సు లేక నిత్యచైతన్యప్రకాశరూప మగుటచేతనే సకృద్విభాత మనంబడును.

కావునసే సర్వజ్ఞము. సర్వజ్ఞ మనఁగా సర్వమును జ్ఞస్వరూపమును అయినదనుట.

ఇట్టి బ్రహ్మము విషయమయి ఉపచార మనఁగా ఉపాసనాదికము చేయనక్కఱ లేదు.

బ్రహ్మము నిత్యశుద్ధబుద్ధముక్తస్వభావముగలది కావున ద్వైతులకువలె ఆత్మస్వరూపమునకు వ్యతిరేకముగ సమాధిమున్నగు ఉపచారమే లేదు. అవిద్యానాశ మయిన పిదప కర్తవ్యశేషము అల్పమయినను ఉండఁజాల దని భావము.

గౌ. కా. 38.

మూ. సర్వాభిలాపవిగతస్సర్వచింతాసముత్థితః,
సుప్రశాంత స్సకృజ్జ్యోతి స్సమాధిరచలోఽభయః. 38

పద. సర్వాభిలాపవిగతః సర్వచింతాసముత్థితః, సుప్రశాంతః సకృజ్జ్యోతిః సమాధిః అచలః అభయః.

టీ. (ఆత్మా=ఆత్మ) సర్వాభిలాపవిగతః = సకలవిధవాగ్వ్యవహారశూన్యుఁడు, సర్వచింతాసముత్థితః = అంతఃకరణశూన్యుఁడు, సుప్రశాంతః = సుప్రశాంతుఁడు, సకృజ్జ్యోతిః = చైతన్యరూపముతో సర్వదా ప్రకాశించు వాఁడు, సమాధిః=సమాధిప్రజ్ఞ చేత తెలిసికొనఁబడెడివాఁడు; అచలః=వికారరహితుఁడు, అభయః=భయరహితుఁడు.

తా. వెనుకటి కారికయందు చెప్పఁబడిన "బ్రహ్మము అనామము, అరూపకము." అనుటకుఁగల హేతువు చెప్పఁబడుచున్నది:—

౧. అభిలాపమనఁగా మాట్లాడునట్టి వాగింద్రియము, సకలవిధమగు అభిధానరహితుఁడనుట. ఇచట వాగింద్రియమును మాత్రము చెప్పుట ఉపలక్షణార్థము. సకలవిధ బాహ్యేంద్రియ వర్జితుఁడని భావము.

౨. చింతింపఁబడునది చింత యనంబడును. అనఁగా బుద్ధి, అంతఃకరణము, దాని వల్లనుండి సముత్థితుఁడనఁగా అంతఃకరణవర్జితుఁడని భావము.

ఇందులకు శ్రుతి ప్రమాణములు:—

౧. శ్రు. "అప్రాణో హ్యమనా శ్శుభ్రః" ముండక. ౨. ౧. ౨.

౨. శ్రు. "అక్షరాత్పరతః పరః" " "

3. ఈవిధముగా సర్వవిశేష విరహితుఁడగుటచేత సుప్రశాంతుఁడును, ఆత్మచైతన్య స్వరూపముచేత ఎల్లప్పుడు ప్రకాశించువాఁడగుటచేత సకృజ్జ్యోతియును,

౪. సమాధినిమిత్తమయిన ప్రజ్ఞ చేత తెలిసికొనఁదగినవాఁ డగుటచేతను, లేక (ముముక్షు వగువాఁడు జీవుని తదుపాధిని) ఈపరమాత్మయందే నిక్షేపించుచున్నాఁడు కావునను సమాధిశబ్దవాచ్యుఁడును,

౫. వికారశూన్యుఁ డగుటచేత అచలుఁడు అనఁగా వికారరహితుఁడును,

౬. కావుననే అభయుఁడును పరమాత్మయగుచున్నాఁడు.

వివరణము:—విద్వాంసుఁడే పరబ్రహ్మ మని అంగీకరించి ప్రకృతమునందు బ్రహ్మమునుగూర్చి పుంలింగముతో ఈ కారికయందు చెప్పఁబడినది.

"సర్వాభిలాపవిగతః" అను విశేషణముచేత సర్వబాహ్యకరణవర్జితుఁ డనియు, 'సర్వచింతాసముత్థితః' అను విశేషణముచేత అంతఃకరణవర్జితుఁ డనియు, ఇట్లే సుప్రశాంతాదివిశేషణములు సార్థకములగుచున్నవి.

గా. కా. 3౮.

మూ. గ్రహో న తత్ర నోత్సర్గ శ్చింతా యత్ర న విద్యతే,
ఆత్మసంస్థం తదా జ్ఞాన మజాతి సమతాం గతమ్. 3౮

పద. గ్రహఃన తత్ర న ఉత్సర్గఃచింతా యత్ర న విద్యతే, ఆత్మసంస్థం తదా జ్ఞానం అజాతి సమతాం గతమ్.

టీ. యత్ర=ఏబ్రహ్మమునందు, చింతా = చింత, నవిద్యతే = లేదో, తత్ర=ఆబ్రహ్మమునందు, గ్రహఃగ్రహించుట, న=లేదు, ఉత్సర్గఃవదలుటయం, న = లేదు, తదా = అప్పుడు, ఆత్మసంస్థ = ఆత్మనిష్ఠ మగు, జ్ఞానం = జ్ఞానము, అజాతి = జాతివిరహిత మగుచున్నది, సమతాం = సమత్వమును, గతం = పొందుచున్నది.

తా. బ్రహ్మమే సమాధి యనియు అచల మనియు అభయ మనియు చెప్పఁబడి యుండుటచేత ఆబ్రహ్మమునందు (విధినిషేధరూపము లగు) గ్రహణపరిత్యాగము లేవియు లేవు, ఎచ్చట వికారముగాని వికారమును కలుగఁజేసెడి వస్తువుగాని యుండునో అచట గ్రహణపరిత్యాగము లుండును. ఇచట బ్రహ్మమునందు ఇతర మగు వికార హేతువు లేకపోవుటవలనను బ్రహ్మము అవయవవిరహిత మగుటవలనను వికారముగాని, తద్విషయభూత మగు వస్తువుగాని గ్రహణపరిత్యాగములుగాని సంభవింప నేరవు.

అట్టి బ్రహ్మమునందు ఎట్టివిధమయిన చింతయు లేదు. బ్రహ్మము అమనస్క మగుటచేత ఆబ్రహ్మమునందు గ్రహణముగాని పరిత్యాగముగాని లేవని భావము.

ఎప్పుడు ఆత్మసత్యానుబోధము కలిగినదో అప్పుడే విషయము లేకపోవుటచేత జ్ఞానము అగ్నికి ఉష్ణమువలె ఆత్మసంస్థ మగుచున్నది.

అజాతి యనఁగా జాతివర్జిత మని భావము.

'సమతాం గతం' అనఁగా పరమయినసామ్యమును పొందుచున్నది.

ఈ అద్వైతప్రకరణముయొక్క ఆదియందు ఆ వ కారికయందు

"అతో వక్ష్యామ్యకార్పణ్య మజాతి సమతాం గతమ్".

అని ప్రతిజ్ఞాతమయినవిషయమే యుక్తులచేతను శాస్త్రముచేతను ఈప్రకరణ.

మునం దింతవఱకు క్రమముగ వివరింపఁబడినది. ఆని ఉపసంహార మిచట చేయఁబడు చున్నది.

"అజాతి సమతాం గతం" అనియెడి ఆత్మసత్యానుబోధముకంటె వేఱయిన దంతయు కార్పణ్యవిషయ మని ఎఱుంగునది.

ఇందులకు శ్రుతిప్రమాణము:—

శ్రు. 'యో వా ఏతదక్షరం గార్గ్యవిదిత్వాఽస్మాల్లోకాత్ప్రైతి సకృపణః.'

బృహ. ౪-౮-౧౦.

బ్రాహ్మణుఁ డగువాఁ డిట్టి విషయమును పొందునెడల అతఁడు కృశకృత్యుఁ డగుచున్నాఁ డని యభిప్రాయము.

గౌ. కా. ౩౯.

మూ. అస్పర్శయోగో వై నామ దుర్దర్శ స్సర్వయోగిభిః,
యోగినో బిభ్యతి హ్యస్మా దభయే భయదర్శినః. ౩౯

పద. అస్పర్శయోగః వై నామ దుర్దర్శః సర్వయోగిభిః, యోగినః బిభ్యతి హి అస్మాత్ అభయే భయదర్శినః.

టీ. (ఈ అద్వైతతత్త్వము) సర్వయోగిభిః = సకలవిధయోగులచేఁను, దుర్దర్శః = దుర్దర్శమగు, అస్పర్శయోగః నామవై = అస్పర్శయోగమను పేరుగలదిగదా, యోగినః = సకలయోగులు, అభయే = భయరహితమగు, ఈయద్వైతతత్త్వమునందు, భయదర్శినః = భయమును గాంచుచున్నవారలయి, అస్మాత్ = దీనివల్లనుండి, బిభ్యతిహి = భయంపడు చున్నారుగదా.

తా. ఆత్మతత్త్వము (అనఁగా జీవపరమాత్మలకు ఏకత్వమును గనంబఱుచునట్టి దర్శనము) ఇట్టిదని నిరూపింపఁబడినది. (ఈయాత్మతత్త్వము) సర్వసంబంధములను పేరు గల స్పర్శములచేత వర్జితమగుటచేత అస్పర్శయోగ మను నామముతో ఉపనిషత్తులందు ప్రసిద్ధిని వహించుచున్నది.

వేదాంతవిజ్ఞానవిరహితు లగు సకలవిధయోగులచేత నీయాత్మతత్త్వము దుఃఖము

చేత చూడఁదగినది కావున దర్దర్శ మనంబడుచున్నది. ఆత్మసత్యానుబోధము అయాస లభ్యమే యని భావము.

శ్రోత్రియులగు కర్మఠులు అవివేకముచేత భయరహితమగు ఈయాత్మతత్త్వము నందు భయనిమిత్తమగు ఆత్మనాశనమును గాంచినవారలయి ఈయస్పర్శయోగము సర్వ విధభయవిరహితమయినను ఆత్మనాశనమును (ఈయస్పర్శయోగము) కలుగఁజేయునని భయంపడుచున్నారు.

వివరణము:—అద్వైతదర్శనమే అస్పర్శయోగ మనంబడును. వర్ణాశ్రమాది ధర్మములచేతను పాపాదిమలములచేతను స్పర్శములేనిది అగుటచేత "అస్పర్శయోగము" అని అన్వర్థనామము. ఇందులకు శ్రుతిప్రమాణము:—

శ్రు. న లిప్యతే కర్మణా పాపకేన. బృహ. ౬-ర-౨౩.

"సర్వయోగిభిః" అను పదమునందుఁగల యోగిశబ్దము ఇచట వేదాంతజ్ఞాన విధురులగు కర్మఠులపరముగాని హఠయోగాదికము నభ్యసించువారి పరముగాని అయి యున్నది.

జీవాత్మైకత్వరూపమగు దర్శనము సకలవిధభయవినాశకమయి యుండగా వివేక హీనులగు కర్మఠులు ఈ జీవాత్మైకత్వరూపమగు దర్శనమే ఆత్మనాశక మని భయంపడు చున్నారు.

ఈయాత్మదర్శనము ఆత్మసత్యానుబోధముచేతనే తెలిసికొనఁబడఁదగినది గాని మఱొకవిధముగా దేనిచేతను తెలిసికొనఁబడఁజాల దని భావము.

గౌ. కా. ౪౦.

మూ. మనసో నిగ్రహాయత్త మభయం సర్వయోగినామ్,
దుఃఖక్షయః ప్రబోధశ్చా ప్యక్షయా శాంతిరేవచ. ౪౦

పద. మనసః నిగ్రహాయత్తం అభయం సర్వయోగినామ్, దుఃఖక్షయః ప్రబోధః చ అపి అక్షయా శాంతిః ఏవ చ.

టీ. సర్వయోగినాం = సకలవిధయోగులకు, అభయం = అభయము, మనసః = మనస్సుయొక్క, నిగ్రహాయత్తం = నిగ్రహాధీనమే; దుఃఖక్షయః = దుఃఖక్షయమును,

ప్రబోధః చ అపి = ప్రబోధమును, అక్షయా = అక్షయమగు, శాంతిః ఏవ చ = శాంతియును, (మనసః నిగ్రహాయత్తం ఏవ = మనోనిగ్రహాధీనమే.)

తా. ఏ మహానుభావులకు బ్రహ్మస్వరూపముకంటె భిన్నమగు మనస్సు ఇంద్రియాదికము రజ్జుసర్పమువలె కల్పితములో పరమార్థముగా (ఆయింద్రియాదిజ్ఞానము) లేదో అట్టి బ్రహ్మస్వరూపులకు అభయము, మోక్ష మనుపేరుగల అక్షయ మగు శాంతియు స్వభావముగానే సిద్ధించుచున్నది. అన్యాధీనముగా నేమియులేదు. ఈవిషయమును ఇదివఱకే "నోపచారః కథించన" అద్వైత. కా. 3౬.) అని చెప్పియే యున్నారము.

హీనమధ్యమదృష్టిగల ఏయోగులు ఇంతకంటె భిన్నములయిన మార్గముల ననుసరించుచున్నారో వారు మనస్సు వేఱనియు, ఆత్మకంటె భిన్నమనియు ఆత్మసంబంధమనియు భావించుచుందురు. అట్టి ఆత్మసత్యానుబోధరహితులగు సకలయోగులకు అభయము మనోనిగ్రహాధీనము అగుచున్నది. (ఒక అభయముమాత్రమేగాదు.) దుఃఖక్షయము సైతము (మనోనిగ్రహాధీనమే.) అవివేకులగువారలకు ఆత్మసంబంధమగు మనస్సు చలించుచుండఁగా దుఃఖక్షయము ఉండఁజాల దనుట సుప్రసిద్ధమేగదా.

మఱియు ఆత్మప్రబోధము సైతము మనోనిగ్రహాధీనమే.

మఱియు అక్షయమగు మోక్ష మనుపేరుగల శాంతిసైతము వారలకు మనోనిగ్రహాధీనమే యగుచున్నది.

వివరణము:—అనేకజన్మార్జిత సత్కర్మపరిపాకవశమువలన ప్రపంచమంతయు కల్పిత మనియు, బ్రహ్మమే పరమార్థసత్య మనియు నెఱింగినవార లుత్తమాధికారులు. అట్టి స్వస్వరూపజ్ఞానవిరహితులు సాధారణులు. వారికి సత్కర్మానుష్ఠానమువలన మనోమాలిన్య మపహృతమయినవెంటనే స్వస్వరూపజ్ఞానము కలుగును గావున మందమధ్యమాధికారులకు మనోనిగ్రహమును కలుగజేయును గావున సత్కర్మానుష్ఠానము శ్రేయోదాయక మని భావము.

గౌ. కా. ౪౧.

మూ. ఉత్సేక ఉదధేర్యద్వ త్కూలాగ్రే ణైకబిందునా,

మనసో నిగ్రహస్తద్వ ద్భవే దపరిఖేదతః. ౪౧

పద. ఉత్సేకః ఉదధేః యత్ వత్ కుశాగ్రేణ ఏకబిందునా, మనసః నిగ్రహః తత్ వత్ భవేత్ అపరిఖేదతః.

టీ. యద్వత్ = ఏవిధముగా, కుశాగ్రేణ = కుశాగ్రముతోడి, ఏకబిందునా = ఒక్కొకబిందువుతో, ఉదధేః = సముద్రముయొక్క, ఉత్సేకః = శోషణము అగునో, తద్వత్ = అదేవిధముగా, అపరిఖేదతః = దృఢనిశ్చయమువలన, మనసః = మనస్సు యొక్క, నిగ్రహః = నిగ్రహము, భవేత్, అగును.

తా. (వెనుకటి కారికయందు హీనమధ్యమదృష్టి కలిగినట్టి ముముక్షువులకుసై తము దుఃఖక్షయము మనోనిగ్రహాధీనమే యని చెప్పఁబడినది.) అట్టిమార్గులగు ముముక్షువులకు మనోనిగ్రహముసైతము కుశాగ్రముచేత ఒక్కొకబిందువును తీసి పారవైచుచు సముద్రమును శోషింపఁజేయ నిశ్చయించిన ప్రయత్నమువలె (మనోనిగ్రహార్థము) ప్రయత్నించుచు (కార్యసిద్ధికాలేదనుతలంపుతో) విసుగు కలిగి ప్రయత్నమును విడువక దృఢనిశ్చయము కలిగి చరించువారలకు (మనోనిగ్రహము) సిద్ధించు నని భావము.

వివరణ:—శ్రీమద్విద్యారణ్యస్వాములవారు జీవన్ముక్తిప్రకరణమునం దీకారికను ఉదహరించి సంప్రదాయజ్ఞులు చెప్పెడి ఆఖ్యాయికను సైతము ఈవిధముగా చెప్పి యున్నారు:—"సముద్రతీరమునందున్న వృక్షమునందు గూడు కట్టికొని ఒకపక్షి భార్యతోడ నివసించుచుండెను. ఆపక్షియొక్క గ్రుడ్లను గూటియందున్నవానిని సముద్రుఁడు అలలచేత హరించెను. ఆపక్షి తనకు సముద్రుఁ డొనర్చిన పరాభవమును సహింపలేక కోపముగఁదయి సముద్రమును శోషింపఁజేసెదనని ప్రతిజ్ఞబూని తన ముక్కుతో ఒక్కొక నీటిబిందువును గ్రహించి వెలుపల విడుచుచుండెను. ఆపక్షిబంధువులు దీని ప్రతిజ్ఞను ఆలకించినవయి ఇయ్యది అసాధ్యముకావున విడువు మని బోధించిరికాని పక్షిమాత్రము తన ప్రయత్నమును మానక వారినిగూడ తనకు సహాయము నొనర్పవలసినదిగా ప్రార్థించి వారి నంగీకరింపఁజేసి అందఱు కలసి వెనుకటివలె చేయఁదొడంగిరి. ఇటుల సముద్రమునందుండి జలబిందువులను బయటకుఁ దీసికొనిపోయి విడిచి మఱల సముద్రమునందు ప్రవేశించి బయటకుఁ దీసికొనిపోయి విడుచుచు విసుగువిరామములేక కష్టపడుచున్న

అనేకకోటిసంఖ్యగల పక్షిసమూహమును దయామయుఁడగు నారదమహాముని గాంచిన వాఁడయి గరుఁడున కీసంగతి నెఱింగించెను. తన జాతివారల కిట్టి కష్టమును సముద్రుఁడు కలుగఁజేసినాఁడను తలంపుతో ఆగ్రహముకలిగి ప్రచండవేగమున గరుత్మంతుఁడు సముద్రసమీపమునకు విచ్చేసెను. క్రోధోద్వేగముతో విచ్చేసిన గరుత్మంతుని సముద్రుఁడు గాంచి భయకంపితుఁడయి పక్షియొక్క- యండమ్ములను తెచ్చి పక్షికొసంగెను."

ఇదేవిధముగా విసుగువిరామములేక మనోనిగ్రహరూపమగు పరమధర్మమునందు ప్రయత్నించునట్టి ముముక్షువునందు పరమేశ్వరుఁడు అనుగ్రహముగలిగి వానికి మనోనిగ్రహమును కలుగఁజేయుఁ నని భావము.

గౌ. కా. ౪౨.

మూ. ఉపాయేన నిగృహ్ణీయా ద్విక్షిప్తం కామభోగయోః,
సుప్రసన్నం లయే చైవ యథాకామో లయస్తథా. ౪౨

పద. ఉపాయేన నిగృహ్ణీయాత్ విక్షిప్తం కామభోగయోః, సుప్రసన్నం లయే చ ఏవ యథా కామః లయః తథా.

టీ. కామభోగయోఃకామభోగవిషయములందు,విక్షిప్తం=వ్యాపృతమగు(మనఃమనస్సును) ఉపాయేన=ఉపాయముచేత, నిగృహ్ణీయాత్=నిరోధించవలయును. లయే=సుషుప్తియందు, సుప్రసన్నం=ఆయాసవర్జితమగు మనస్సును, (నిగృహ్ణీయాత్) చ = నిరోధించవలయును. యథా = ఏవిధముగా, కామః = కామము (అనర్థహేతువో) తథా=అదేవిధముగా, లయః = లయమును (అనర్థహేతుభూతమే.)

తా. విసుగు విరామములేక ఎల్లప్పుడు మనోనిగ్రహార్థము ప్రయత్నించుటయే మనోనిగ్రహమునకు ఉపాయమా ? అనిశంకించి కాదని చెప్పఁబడుచున్నది.

పైని చెప్పిన విధముగా విసుగు విరామములేక ప్రయత్నించుచున్నవాఁడయి ముందుచెప్పఁబోయెడు ఉపాయముచేత కామభోగ విషయమునందు వ్యాపృతమగు మనస్సును ఆత్మయందే నిరోధించవలయును.

మఱియు లయ మనఁగా సుషుప్తము. అట్టి సుషుప్తియందు ఆయాసవిరహిత మగుటచేత సుప్రసన్నమగు మనస్సును సైతము నిరోధించవలయును.

పూర్వ—మనస్సు సుషుప్తియందు ప్రసన్నమేగదా. సుప్రసన్నమయినదానిని ఏల నిరోధించవలయును?

సమా:—కామము వివిధముగా అనర్థహేతుభూతమో అదేవిధముగా లయమును అనర్థహేతుభూతమే కావున కామవిషయకమగు మనస్సునొక్క నిగ్రహమువలె లయమునుండియు మనస్సును నిరోధించవలయును. (సుషుప్తియందు మనస్సు అవిద్యాస్మితరాగప్రత్యయబీజవాసనలతో సమ్మిళితమయియుండును. కనుక ఇట్టిస్థితియం అపేక్షణీయము కాదు.)

వివరణము:—సమాధియందుండబోవ్ర సాధకునకు పరమార్థతత్త్వసాక్షాత్కారమునకు అడ్డుతగులునట్టివి లయవిక్షేపసుఖరాగములు. వాని నీక్రిందజెప్పబోవు ఉపాయములతో జయింపవలయును. శ్రవణాద్యుపాయములవలన మనోనిగ్రహముకలిగి సమాధి సిద్ధించు నని భావము.

గౌ. కా. 83.

మూ. దుఃఖం సర్వమనుస్మృత్య కామభోగా న్నివర్తయేత్,
అజం సర్వమనుస్మృత్య జాతం నైవ తు పశ్యతి. 83

పద. దుఃఖం సర్వం అనుస్మృత్య కామభోగాత్ నివర్తయేత్, అజం సర్వం అనుస్మృత్య జాతం న ఏవ తు పశ్యతి.

టీ. సర్వం=అవిద్యావిలసితమగు వైయ్యక్తమంతయు, దుఃఖం=దుఃఖరూపమని, అనుస్మృత్య=అనుస్మరించి, కామభోగాత్ = కామభోగమునుండి, నివర్తయేత్ = వైరాగ్యభావముతో మరలవలయును. అజం=బ్రహ్మమే, సర్వం=సర్వమని, అనుస్మృత్య=తలంచి, జాతం = వైయ్యక్తజాతమును, న ఏవ తు పశ్యతి = చూడనే చూడడు,

తా. ఆయుపాయమేమియో చెప్పబడుచున్నది:—

అవిద్యావిజృంభితమగు వైయ్యక్తమంతయు దుఃఖరూపమే అని భావించి కామనిమిత్తమగు ఇచ్ఛావిషయమునుండి అంతట వ్యాప్తమగు మనస్సును వైరాగ్యభావనతో మరల్చుకొనవలయును. శాస్త్రాచార్యోపదేశమువలన బ్రహ్మమే సర్వమని భావించి తద్విలక్షణముగా నేమియు లేనేలేదు గావున వైయ్యక్తజాతమును చూడనే చూడజాలడు.

వివరణము:—ఆయాద్వైత విషయములందు దోషములున్నవని ఎఱింగి ఆయా విషయములందు ఆసక్తిలేక మెలంగవలయునని పూర్వార్ధాభిప్రాయము. బ్రహ్మమే సర్వమనియు తద్భిన్నముగ నేమియు లే దనియు జ్ఞానాభ్యాసానుసంధానము చేయవలయు నని ఉత్తరార్ధాభిప్రాయము.

గౌ. కా. ౪౪:

మా లయే సంబోధయే చ్చిత్తం విక్షిప్తం శమయే త్పునః,
సకషాయం విజానీయా త్సమప్రాప్తం నచాలయేత్. ౪౪

పద. లయే సంబోధయేత్ చిత్తం విక్షిప్తం శమయేత్ పునః, సకషాయం విజానీయాత్ సమప్రాప్తం న చాలయేత్.

టీ. (ఇటుల జ్ఞానాభ్యాసము, వైరాగ్యము అనెడి ఉపాయద్వయముచేత)లయే= సుషుప్తియందు (లీనమయిన) చిత్తం = మనస్సును, సంబోధయేత్ = ఆత్మదర్శన వివేకముచేత, జాగరూకతకలదానిఁగా నొనర్పవలయును. విక్షిప్తం = కామభోగములందు వ్యాపృతమయిన మనస్సును, పునః = మఱల, శమయేత్ = శమింపఁజేమువలయును. (ఇట్టి మనస్సును) సకషాయం = సరాగము అని, విజానీయాత్ = తెలిసికొనవలయును, సమప్రాప్తం = బ్రహ్మప్రాప్తికి అభిముఖమయినదానిని, న చాలయేత్ = చలింపఁజేయఁ గూడదు.

తా. ఈవిధముగా జ్ఞానాభ్యాసము, వైరాగ్యము, అనెడి ఉపాయద్వయముచేత సుషుప్తియందు లీనమయిన చిత్తమును ఆత్మవివేకదర్శనముతోడ చేర్పవలయును. చిత్తమన్నను మనస్సు అన్నను ఒకటియే. కామభోగములందు విక్షిప్తమగు మనస్సును మఱల శమింపఁజేయవలయును. ఇటుల మాటిమాటికి అభ్యాసమువల్లనుండి సంబోధింపఁజేయుచు విషయభోగములనుండి మఱలింపఁజేయుచు సామ్యావస్థను పొందక మధ్యావస్థయందున్న కాలమునందు చిత్తము 'సకషాయ' మని పిలువఁబడును. అనఁగా సరాగము బీజ సంయుక్తము అని ఎఱుంగునది. అట్టి సకషాయావస్థనుండియు ప్రయత్నపూర్వకముగా సామ్యావస్థను పొందింపఁజేయవలయును. ఎప్పుడయితే సమప్రాప్త్యభిముఖమగునో అటు పిమ్మట విషయాభిముఖమయిన దానినిగ నొనర్పఁగూడదు. అని భావము.

గా. కా. ౪౫.

మూ. నాస్వాదయేత్సుఖం తత్ర నిస్సంగః ప్రజ్ఞయా భవేత్,
నిశ్చలం నిశ్చరచ్చిత్తమేకీకుర్యాత్ప్రయత్నతః. ౪౫

పద. న ఆస్వాదయేత్ సుఖం తత్ర నిస్సంగః ప్రజ్ఞయా భవేత్, నిశ్చలం నిశ్చరత్ చిత్తం ఏకీకుర్యాత్ ప్రయత్నతః.

టీ. తత్ర = ఆసమస్థితియందు, సుఖం = సుఖమును, న ఆస్వాదయేత్ = అనుభవింపఁగూడదు, ప్రజ్ఞయా = వివేకముచేత, నిస్సంగః = ఆసక్తిలేనివాఁడు, భవేత్ = కావలయును. (యదా = ఎప్పుడు), నిశ్చలం = నిశ్చలస్వభావముగల, చిత్తం = చిత్తము, నిశ్చరత్ = వెలుపలకు వెడల ప్రయత్నించునో, (తదా = అప్పుడు), ప్రయత్నతః = ప్రయత్నపూర్వకముగా, ఏకీకుర్యాత్ = ఆత్మయందు ఏకీభావము నొనర్పవలయును.

తా. సమాధిని పొందుటకు ప్రయత్నించునట్టి యోగికి ఏసుఖము ప్రాప్తించునో ఆసుఖము నతఁడభిలషింపకూడదు. ఇఁక నేమి చేయవలయు ననఁగా ఆసుఖమునందు నిస్సఙ్గుఁడయి వివేకబుద్ధితో తనకు సుఖ మని తోఁచుచున్నది (సుఖముగా దనియం) అవిద్యాకల్పితము గావున మిథ్య యనియం తలంపవలయును. అనఁగా ఆసుఖరాగమునుండి మనస్సును మరల్పవలయు నని భావము.

సుఖరాగమునుండి విముఖమయి నిశ్చలమయిన మనస్సు మఱల ఎప్పుడు బహిర్విషయాభిముఖమగునో అట్టి చిత్తమును ఆబహిర్విషయమునుండి నిరోధ మొనర్చి (జ్ఞానాభ్యాస వైరాగ్యములను) ఉపాయముల నేత ప్రయత్నపూర్వకముగ ఆత్మయందు ఐక్యమొనర్పవలయును. అనఁగా చిత్స్వరూపసత్తామాత్రము నొనర్పవలయునని భావము.

వివరణము:—సమాధ్యవస్థయం డేసుఖము గలుగునో ఆసుఖమునం దభిలాషను పొందక ఆయభిలాషనుండి మనస్సును వైరాగ్యాద్యుపాయముచేత మఱలించినయెడల అది సంప్రజ్ఞాతసమాధి యగును. ఆమనస్సు తిరిగి బహిర్గమనమును పొందునప్పు డా సంప్రజ్ఞాతసమాధినుండి అసంప్రజ్ఞాతసమాధి నొందువఱకు ప్రయత్నపూర్వకముగ ఆత్మయందు ఐక్యమును పొందించి పరిశుద్ధ పరిపూర్ణబ్రహ్మస్వరూపుఁ డయియుండవలయును.

గౌ. కా. ౪౬.

మూ. యదా న లీయతే చిత్తం న చ విక్షిప్యతే పునః,
అనింగనమనాభాసం నిష్పన్నం బ్రహ్మ తత్తదా. ౪౬

పద. యదా న లీయతే చిత్తం న చ విక్షిప్యతే పునః, అనింగనం అనాభాసం నిష్పన్నం బ్రహ్మ తత్ తదా.

టీ. (వెనుకఁ జెప్పఁబడిన ఉపాయముచేత నిరోధింపఁబడిన) చిత్తం = చిత్తము, యదా = ఎప్పుడు, నలీయతే = సుషుప్తియందు లీనముగాదో, పునః = తిరిగిన్నీ, న చ విక్షిప్యతే = విక్షేపమును పొందదో, అనింగనం = నివాతప్రదీపమువలె అచలమగునో, అనాభాసం = కల్పితవిషయావభాసము లేనిదియుఁ, (అగునో,) తదా = అప్పుడు, తత్ = ఆచిత్తము, బ్రహ్మ = బ్రహ్మముగా, నిష్పన్నం = అగుచున్నది.

తా. (చిత్తము ఎప్పుడు బ్రహ్మభావమును పొందును అనువిషయము చెప్పఁబడుచున్నది.) వెనుకఁ జెప్పఁబడిన వైరాగ్యజ్ఞానాభ్యాసోపాయముచేత నిరోధింపఁబడిన చిత్తము ఎప్పుడు సుషుప్తియందు (కారణాత్మకముగ) లీనముగాకయుండునో, విషయములందు విక్షేపమును పొందకయుండునో, నివాతప్రదేశమునందున్న దీపమువలె నిశ్చలమయియుండునో, కల్పితమగు ఏవిధమయిన విషయభావముచేతఁగాని ఆభాసము గాకయుండునో అప్పుడే ఇట్టిలక్షణముగలచిత్తము బ్రహ్మ మగుచున్నది. అనఁగా బ్రహ్మస్వరూపమే చిత్తమగు నని భావము.

వివరణము:—చిత్తము ఎప్పుడు త్రివిధప్రతిబంధశూన్యమయి విషయాకార రహిత మయియుండునో అప్పుడే ఆచిత్తము బ్రహ్మాకార మగుచున్న దని భావము.

చిత్తసమాధికి ప్రతిబంధకములు మూఁడు. "న లీయతే చిత్తం" అనుటచేత లయనిషేధము, 'న చ విక్షిప్యతే పునః' అనుటచేత విక్షేపనిషేధము, 'అనింగనం' అను పదమునకు రాగాదివాసనాశూన్య మని అర్థము కావున సుఖరాగనిషేధము, ఇటుల త్రివిధప్రతిబంధరాహిత్యము చెప్పఁబడినది. 'అనాభాసం' అనుటచేత విషయాకార శూన్యత్వము చెప్పఁబడినది.

గా. కా. ౪౭.

మూ. స్వస్థం శాంతం సనిర్వాణమకథ్యం సుఖముత్తమం,
అజ మజేన జ్ఞేయేన సర్వజ్ఞం పరిచక్షతే. ౪౭

పద. స్వస్థం శాంతం స నిర్వాణం అకథ్యం సుఖం ఉత్తమం అజం అజేన జ్ఞేయేన సర్వజ్ఞం పరిచక్షతే. ౪౭

టీ. సుఖం = పరమార్థసుఖము, స్వస్థం = స్వాత్మయం దున్నదియు, శాంతం = సర్వానర్థోపశమరూపమయినదియు, సనిర్వాణం = కైవల్యసమన్వితమయినదియు, అకథ్యం = చెప్పుట కలవికానిదియు, ఉత్తమం = శ్రేష్ఠమయినదియు, అజం = పుట్టుక లేనిదియు, అజేన = అజమగు, జ్ఞేయేన = జ్ఞేయముతోడ, అభిన్నమయినదియు, సర్వజ్ఞం = సర్వజ్ఞమయినదియు (అని) పరిచక్షతే = (బ్రహ్మవేత్తలు) పలుకుచున్నారు.

తా. (అసంప్రజ్ఞాతసమాధియందు చిత్తము ఏబ్రహ్మస్వరూపమును పొందుచున్నదో అట్టి బ్రహ్మస్వరూపము విశేషించి చెప్పఁబడుచున్నది:)

వెనుకఁ జెప్పఁబడిన ఆత్మసత్యానుబోధలక్షణమగు పరమార్థసుఖము స్వస్థము అనంబడును. స్వస్థ మనఁగా స్వాత్మయందున్నది. శాంతము అనంబడును. శాంత మనఁగా సర్వానర్థోపశమ స్వరూపమయినది. మఱియు సనిర్వాణ మనంబడును. నిర్వాణ మనఁగా కైవల్యము, అట్టి కైవల్యముతోడ నుండునది సనిర్వాణము. మఱియు అత్యంతా సాధారణవిషయమగుటవలన అకథ్య మనంబడును. అకథ్య మనఁగా చెప్పుట కలవికానిది. గుడమువొక్క మాధుర్యమువలె స్వానుభవమాత్రముచేతనే గ్రహింపఁదగినదికాని వాక్కుతో చెప్పుటకు వీలు లేని దనుట. మఱియు యోగిజన ప్రత్యక్షమగు నిరతిశయ సుఖస్వరూపము పుట్టనిదగుట చేత అజ మనంబడును.

అజ మగు జ్ఞేయమునకంటె భిన్నముకానిది.

స్వరూపమగు సర్వజ్ఞరూపముతో సర్వజ్ఞమయినది.

ఇట్టి సర్వజ్ఞమగు బ్రహ్మమే సుఖ మని బ్రహ్మవిదులు పలుకుచున్నారు.

వివరణము:—స్వస్థ మనఁగా పరమార్థసుఖ మని చెప్పుట వైషయికసుఖ నిరాసార్థ మని ఎఱుంగవలయును.

గౌ. కా. ౪౮.

మూ. న కశ్చిజ్జాయతే జీవస్సంభవోఽస్య న విద్యతే,
ఏత త్తదు త్తమం సత్యం యత్ర కించిన్న జాయతే. ౪౮

ఇతి శ్రీగౌడపాదీయకారికాసు
అద్వైతాఖ్యం తృతీయప్రకరణమ్.
ఓం తత్సత్.

పద. న కః చిత్ జాయతే జీవః సంభవః అస్య న విద్యతే, ఏతత్ తత్ ఉత్తమం సత్యం యత్ర కిం చిత్ న జాయతే.

టీ. కశ్చిత్ = ఒకానొక, జీవః = జీవుఁడును, న జాయతే = పుట్టుటలేదు. అస్య = ఈజీవునకు, సంభవః = కారణమును, నవిద్యతే = లేదు, యత్ర = సత్య స్వరూపుఁడగు ఏబ్రహ్మమునందు, కించిత్ = కొంచెమైనను. నజాయతే = పుట్టుటలేదో, తత్ = ఆ, ఏతత్ = ఇదియే, ఉత్తమం = ఉత్తమమగు, సత్యం = సత్యము.

తా. (ఈ చెప్పఁబడిన ఉపాయము లన్నియు వాస్తవముగా సత్యములే అయిన యెడల అద్వైతమునకు హాని వచ్చును. వాస్తవములే కానియెడల అవి అప్రమాణము లగునుగదా? అనెడి సంశయము కలుగుట సహజము కావున తత్సమాధానార్థ మీకారిక ప్రకరణాంతమునఁ జెప్పఁబడినది.)

ఈ మనోనిగ్రహాదిక మంతయు మృత్తిక లోహము మున్నగువాని వంటిది. పరమార్థతత్త్వప్రాప్తికి ఉపాయభూతముగా సృష్టియు ఉపాసనము చెప్పఁబడినది కాని పరమార్థసత్యముగా నేమియు చెప్పఁబడలేదు.

పరమార్థసత్య మే మనఁగా కర్తృయు భోక్తయు అగు జీవుఁ డొక్కఁడయి ఏవిధముగానైనను పుట్టుటయే లేనందువలన స్వభావముగా అజుఁడు అద్వితీయుఁడును అగు చున్నాఁడు. ఈయాత్మకు ఎట్టి కారణమునులేదు. ఇతనికి కారణమే లేదు. కావున ఒక్కజీవుఁడును పుట్టుటయే లేదు అనుటయు సంభవించుచున్నది.

ప్రాచీనములగు ఉపనిషదాదిగ్రంథములందు (బ్రహ్మతత్త్వప్రాప్తికి) ఉపాయము లుగా చెప్పఁబడిన సత్యములలోపల ఇదియే ఉత్తమమయిన సత్యము. (ఆసత్యమేది యనఁగా) సత్యస్వరూపమగు బ్రహ్మమునందు అణుమాత్రమైనను ఏమియు పుట్టుట లే దనుటయే.

వివరణము:—అనాదులగు ఉపనిషదాదిగ్రంథములందు తదర్థవివరణభూతములుగ వ్యాసాదులగు పూర్వ లొనర్చిన గ్రంథములందును మనస్సు, సృష్టి, ఉపాసనము, ఉపాసకుఁడు మున్నగువానినిగూర్చి చెప్పఁబడియున్నది. ఇవి పరమార్థసత్యత్వభూతమగు బ్రహ్మమయొక్క ప్రాప్తికి ఉపాయముగా చెప్పఁబడినవి గనుక వీనికి వ్యవహారసత్యత్వమే గాని పారమార్థిక సత్యత్వము లేదు. వ్యావహారికసత్యములగు ప్రతిబింబాదికముచేత పరమార్థసత్యభూతమగు ముఖసూర్యాద్యధిష్ఠానప్రాప్తి కలుగుచుండుట అనుభవసిద్ధమేగదా.

ఆంధ్రటీకాతాత్పర్య వివరణసహితమును మాండూక్యోపనిష
ద్వివరణరూపమును అగు గౌడపాదీయకారికలయందు
అద్వైతప్రకరణ మను నామము గల
మూడవప్రకరణము
సమాప్తము.

గౌడపాదకారికాసు

అలాతశాంతిప్రకరణమ్

చతుర్థప్రకరణము

జ్ఞే. జ్ఞానేనాకాశకల్పేన ధర్మానో్య గగనోపమాన్,
జ్ఞేయాభిన్నేన సంబుద్ధ స్తం వందే ద్విపదాం వరమ్. ౧

పద. జ్ఞానేన ఆకాశకల్పేన ధర్మాన్ యః గగనోపమాన్, జ్ఞేయాభిన్నేన సంబుద్ధః తం వందే ద్విపదాం వరమ్.

టీ. ఆకాశకల్పేన = ఆకాశముతో సమానమయినట్టియం, జ్ఞేయాభిన్నేన = జ్ఞేయముకంటె (తెలిసికొనదగిన ఆత్మకంటె) భిన్నముగానిదియునగు, జ్ఞానేన = జ్ఞానము చేత, గగనోపమాన్ = ఆకాశతుల్యములును (ఆత్మస్వరూపమునకు వేఱుకానివియు నగు), ధర్మాన్ =ఆత్మధర్మములను, సంబుద్ధః=చక్కఁగా నెవ్వఁడెఱుంగునో, తం = అట్టి, ద్విపదాం వరం = పురుషులలో శ్రేష్ఠుని (పురుషోత్తముఁడగు నారాయణునిగూర్చి,) వందే=నమస్కరించుచున్నాను.

తా. ఆగమప్రకరణమునందు ఓంకారనిర్ణయముతో ఆత్మతత్త్వ మద్వైతమను విషయము ప్రతిజ్ఞాతమయినది. బాహ్యావిషయములన్నియు వితథములు = అసత్యము లని ద్వితీయ మగు వైతథ్యప్రకరణమునందు నిరూపించుటచేత అద్వైతము ప్రతిష్ఠితమయి నది. మూఁడవదియగు అద్వైతప్రకరణమునం దాయద్వైత మే(పరమార్థమనువిషయము) శాస్త్రముచేతను యుక్తులచేతను నిర్ణయింపఁబడినది. తృతీయప్రకరణాంతమునందు "ఏత త్తదుత్తమం సత్యం"అని ఉపసంహారము చేయఁబడినది. తృతీయప్రకరణాంతమునందు అద్వైతదర్శనమునకు విరోధులగు ద్వైతులకును వైనాశికులనును వారిలో వారికి పరస్పరము సిద్ధాంతమునం దైకమత్యము లేకపోవుటచేత విరోధము గలదు. మఱియు వారి సిద్ధాంతము రాగద్వేషక్లేశాదిదోషభూయిష్ఠమయియుండుటచేత సమ్యగ్దర్శనము కాద

నియు మిథ్యాదర్శన మనియు సూచింపఁబడినది. అద్వైతదర్శనము అట్టిక్లేశమునకు అవ కాశములేనిదగుటచేత సమ్యగ్దర్శన మని స్తుతింపఁబడినది. ఈప్రకరణమునందు ద్వైత వైనాశికాది దర్శనములు పరస్పరవిరుద్ధములు రాగద్వేషాదిదోషభూయిష్ఠము లనువిష యము స్పష్టముగా నిరూపించి అట్టి ద్వైతమును నిరసించి అద్వైతదర్శనమే వేదాభి మేతము ప్రామాణికము అనువిషయమును ఆవీతన్యాయముచేత ఉపసంహారముచేయుటకు గాను అలాతశాంతి యనునాల్గవప్రకరణము చెప్పబడుచున్నది. (ఆవీతన్యాయ మనఁగా వ్యతిరేకముగా ప్రతిపాదించుట.) అద్వైతదర్శనమును ఆదియందు లోకమునందు ప్రవ ర్తింపఁజేసిన సంప్రదాయప్రవక్తను అద్వైతస్వరూపముగనే ప్రథమశ్లోకమునందు స్తుతిచేయించున్నాఁడు. శాస్త్రప్రారంభమునందు మంగళార్థమయి ఆచార్యుని స్తుతిం చుట శిష్ట సంప్రదాయ మయియున్నది. ఆకాశకల్ప మనఁగా ఆకాశముతో కొంచెము న్యూనమయిన దని శబ్దార్థము. సూర్యకాంతి, అగ్న్యుష్ణమువలె ఆకాశతుల్యమును జ్ఞేయ మగు ఆత్మకంటె అభిన్నమును అగు జ్ఞానముచేత ఆకాశతుల్యములును జ్ఞేయ మగు ఆత్మ స్వరూపముకంటె అభిన్నములును అగు ఆత్మధర్మములను ఎవ్వఁ డెఱుంగునో అట్టి పురు షోత్తముఁడును నారాయణాఖ్యుఁడును అగు పరమేశ్వరునకు నమస్కారము. "ద్విపదాం వరం" అని చెప్పుటచేత పురుషశ్రేష్ఠుఁడగు గురువర్యుఁడని యర్థమును గ్రహించుట యుచితము. (ఆత్మస్వరూపాభిన్నముగ గురువర్యుని నమస్కరించుటచేత) ఈ అలాత శాంతి ప్రకరణమునందు ప్రతిపాదింపఁబోవునట్టి 'జ్ఞానజ్ఞేయజ్ఞాతృభేదరహిత మగు పర మార్థతత్త్వము ప్రతిపక్షనిషేధపూర్వకముగ ప్రతిజ్ఞచేయఁబడినదని గ్రహింపవలయును.

వివరణము:—ఆది మధ్యాంతమంగళములు గల గ్రంథములు ప్రచారముకలవి యగు నని శిష్టులు భావించుచున్నారు. అట్లే ఆదియందు ఓంకారమును అంతమునందు పరదేవతాప్రణామమును చేసి యిచట మధ్యభాగమునందు "యస్య దేవే పరాభక్తిః" మున్నగు శ్రుతులు ఆచార్యుని పరదేవతగా భావించి పూజించుట శ్రేయఃప్రద మని చెప్పు చున్నవికనుక ఆచార్యనమస్కార రూపమగు మంగళశ్లోకముతో నీనాల్గవప్రకరణము ప్రారంభింపఁబడినది. ద్వైతులు అనఁగా భేదవాదులు. వైనాశికు లనఁగా నాస్తికులగు బౌద్ధాదులు. ద్వైతులసిద్ధాంతము వైనాశికులసిద్ధాంతము సమ్యగ్దర్శనములు కావనియు, మిథ్యాదర్శనములనియు ప్రథమమున సిద్ధాంతమొనర్చెదరు. ఆవీతన్యాయ మనఁగా వ్యతి

రేకన్యాయ మని యర్థము. ఏది కృతక మో (కల్పిత మో) అది అనిత్య మని అన్వయము. ఏది అనిత్యముకాదో అది కృతకము కాదని వ్యతిరేకము. ఇట్లు చెప్పిన గాని సిద్ధాంతము నకు సమ్యక్త్వము సిద్ధింపఁజాలదు. అద్వైతదర్శనము శాస్త్రప్రమాణపోషితమును తార్కికయుక్తినిశ్చితమును అయియున్నను ఏతదద్వైతసిద్ధాంతమునకు ప్రతిపక్ష భూతము లగువాదములను నిరాకరింపనియెడల అద్వైత దర్శనముయొక్క శ్రేష్ఠత చక్కఁగా గోచరింపఁజాలదు కావున అద్వైత ప్రతిపక్షభూతములగు వాదాంతరములను ప్రతిషేధించుటకుఁగాను దృష్టాంతసమన్విత మగు అలాతశాంతిప్రకరణము ప్రారంభింపఁ బడినది. జ్ఞానమునకు ఆకాశము సాదృశ్యముగాఁ జెప్పఁబడినది. ఆకాశకల్ప మగుటచేత ఆకాశముతో కొన్నివిషయములందు సమానమయినను తద్విలక్షణమగు ధర్మముకూడ కొంత గల దని సూచితమయినది. జ్ఞానమునకు ఆకాశమునకు విభుత్వము (అనఁగా సర్వ వ్యాపకత్వము) మున్నగువానియందు సాధర్మ్యము గలదు. జ్ఞానము స్వప్రకాశము, ఆకాశము జడము. కనుక దీనియందు సాధర్మ్యము లేదని గ్రహించునది. అత్మధర్మము లని బహువచనమును చెప్పుట కల్పితములగు ఉపాధిభేదముల ననుసరించి చెప్పఁబడిన దని గ్రహించవలయును. ఈమాండూక్యోపనిషద్వివరణభూతములగు కారికల నొనర్చిన గౌడ పాదాచార్యులవారు నరనారాయణులను పురాణమునులకు అధిష్ఠానభూత మగు బదరి కాశ్రమమునందు భగవంతుఁడగు శ్రీమన్నారాయణునిఁగూర్చి ఘోరతపమొనర్చిరి. పిదప కొంతకాలమునకు భక్తిసులభుఁడగు పరమేశ్వరుఁడు గౌడపాదునియందు అనుగ్రహము గలవాఁడయి బ్రహ్మవిద్య ననుగ్రహించె నని ప్రసిద్ధి గలదు. కావున గౌడపాదాచార్యుల వారికి పరమేశ్వరుఁడు పరమగురు వనుటయు ప్రసిద్ధమే.

గౌ. కా. ఎ.

మూ. అస్పర్శయోగో వై నామ సర్వసత్త్వసుఖో హితః,
అవివాదోఽవిరుద్ధశ్చ దేశిత స్తం నమామ్యహమ్. ఎ

పద. అస్పర్శయోగః వై నామ సర్వసత్త్వసుఖః హితః, అవివాదః అవిరుద్ధః చ దేశితః తం నమామి అహమ్. ఎ

టీ. సర్వసత్త్వసుఖః=సర్వప్రాణులకు సుఖకరమును, హితః=హితమును, చేయం

నదియు, అవివాదః=పక్షప్రతిపక్షముల గ్రహించి విరుద్ధముగ పలుకునదియు, అవిరుద్ధం=విరుద్ధముకానిదియు, అస్పర్శయోగః = అస్పర్శయోగ మని, వైనామ=బ్రహ్మవేత్తలలో సుప్రసిద్ధిగల యోగము, దేశితః=ఏశాస్త్రముచేత ఉపదేశింపఁబడినదో, తం=అట్టి శాస్త్రమును, అహం=నేను, నమామి = నమస్కరించుచున్నాఁడను.

తా. ఇప్పుడు అనఁగా ఆచార్యుని నమస్కరించినపిదప అద్వైతదర్శనమును కొనియాడుట అద్వైతశాస్త్రమిట్టి మహిమ గలదని తెలుపుటకని ఎఱుంగునది. స్పర్శ మనఁగా సంబంధము, ఏయోగమునకు ఒక్కఁడానితోడనైనను ఒక్కప్పుడుగాని సంబంధములేదో అది అస్పర్శయోగ మనంబడును. ఆయస్పర్శయోగమే బ్రహ్మస్వభావము. బ్రహ్మవేత్తలు దీనిని అస్పర్శయోగ మని పల్కుదురు.

ఈ యస్పర్శయోగము సకలప్రాణులకు సుఖము నొసంగునట్టిది. లోకమునందు తపస్సు అత్యంతసుఖసాధనరూపమయినను ఆచరించునప్పుడు చాలదుఃఖమును కలిగించుచున్నది. (కావున ఈ యస్పర్శయోగము తపస్సువలె ఆచరించునప్పుడు దుఃఖరూపమయి తరువాత సుఖము నొసంగక సర్వదా సుఖకర మని భావము.)

మఱియు హితమును అగుచున్నది. ఇచట అనుభవకాలమునందు మాత్రమే సుఖకరమయి తరువాత దుఃఖదాయక మగు విషయోపభోగమువలెగాక సర్వదా హితము నొనర్చునది. ఈ యస్పర్శయోగము నిత్యము అవిచలితము కావున సుఖకరమును హితమును అగుచున్నది.

వివాద మనఁగా విరుద్ధముగాఁ బలుకుట పక్షప్రతిపక్షముల వహించి మాట్లాడుట యని భావము. అది లేనిది అవివాదము. ఏల యందురా ? అవిరుద్ధము కాబట్టి.

ఇట్టి యస్పర్శయోగమును ఏశాస్త్రము మాకు బోధించినదో అట్టిశాస్త్రమునకు నమస్కరించుచున్నాఁడను.

వివరణము:—ఇట్టి సుఖకరమును, హితకరమును, నిర్వివాదమును, సర్వసమ్మతమును అగు అస్పర్శయోగమును బోధించినట్టి శాస్త్రమునకు నమస్కరించుట ఎందుల కనఁగాఁ ఇట్టి మహిమ గల విషయమును బోధించినదిగదా ఈశాస్త్రము అని దానియందు శ్రోతలగువారలు శ్రద్ధాభక్తిపురస్సరముగ ప్రవర్తింపఁగల రని తాత్పర్యము.

గౌ. కా. 3.

మూ. భూతస్య జాతి మిచ్ఛంతి వాదినః కేచిదేవహి,
అభూతస్యాపరే ధీరా వివదంతః పరస్పరమ్. 3

పద. భూతస్య జాతిం ఇచ్ఛంతి వాదినః కేచిత్ ఏవ హి, అభూతస్య అపరే ధీరాః వివదంతః పరస్పరమ్.

టీ. కేచిత్ ఏవవాదినః = కొందఱు వైనాశికవాదులు, భూతస్య=ఉన్నట్టి పదార్థమునకే, జాతిం ఇచ్ఛంతి హి = పుట్టుకను అంగీకరించుచున్నారు. అపరే=మఱికొందఱు, ధీరాః=పండితాభిమానులు, అభూతస్య = లేనిదానికి (జాతిం ఇచ్ఛంతిహి = పుట్టుకను అంగీకరించుచున్నారుగదా! ఏవం=ఈవిధముగా,) పరస్పరం=నొకరితోనొకరు, వివదంత్య= వాదించుచున్నారు.

తా. వైనాశికులు ఒకరితో నొకఱు ఎట్టుల తగవులాడుచున్నా రనువిషయము చెప్పఁబడుచున్నది:—వైనాశికవాదులగు వారిలో కొందఱు వైనాశికులు—అనగా సాంఖ్యులు భూతము—అనఁగా ఉన్నట్టిపదార్థమే పుట్టుచున్న దని అంగీకరించుచున్నారు. ఈవిషయమును అంగీకరించి చెప్పువారలు వైనాశికులందఱుకారు. వైనాశికులలో ఒకరగు సాంఖ్యులుమాత్రమేసుమా.

పండితుల మని తలంచు వైశేషికనైయాయికులు నగు మఱికొందఱగు వైనాశికవాదులు అభూతమగుదానికి జాతిని అంగీకరించుచున్నారు.

ఈవిధముగా వైనాశికులగువారలే వారు చెప్పినది సరికాదని వీరును, వీరు చెప్పినది సరికాదని వారును ఎవరికివారు తమకే జయింపవలయుం నని పోట్లాడుచున్నారు.

వివరణము:—పూర్వము ఉన్నపదార్థమే పుట్టుచున్న దని సాంఖ్యులు పలుకుచున్నారు. కావున సాంఖ్యమతస్థులు 'సదాద్వాదులు' అనంబడుచున్నారు.

నైయాయిక వైశేషికవైనాశికులు పూర్వము లేనిదానికి ఇప్పుడు పుట్టుకను అంగీకరించుచున్నారు కావున "అసదాద్వాదులు" అనంబడుచున్నారు.

ఈయిద్దఱును వైనాశికులే, వీరలు అవైదికవైనాశికులు లని భావము.

గా. కా. ౪.

మూ. భూతం న జాయతే కించిదభూతం నైవ జాయతే,
వివదంతో ద్వయా హ్యేతమజాతిం ఖ్యాపయంతి తే. ౪

పద. భూతం న జాయతే కిం చిత్ అభూతం న ఏవ జాయతే, వివదంతః ద్వయాః హి ఏతం అజాతిం ఖ్యాపయంతి తే.

టీ. కించిత్ =కొంచెమైనను, భూతం = ఉన్నట్టివస్తువు, నజాయతే = పుట్టదు, అభూతం=(కుండేటికొమ్మువలె) లేనట్టివస్తువు. నఏవజాయతే=పుట్టనే పుట్టఁజాలదు. తే=ఆ, ద్వయాః=ద్వైతులు, వివదంతః=ఈవిధముగా వాదోపోట్లాడుచున్నవార లయి, అజాతిం = పుట్టుకలేదు అనుదానిని, ఖ్యాపయంతిహి = చాటుచున్నారుగదా!

తా. ఈవిధముగా సాంఖ్యులు వైశేషికులు నైయాయికులు ఒకరివాదము నొకరు ఖండించుకొనుచు తగవులాడుకొనుచుండుటవలన తేలిన పర్యవసాన మేమో చెప్పఁబడు చున్నది

అసద్వాదులగు నైయాయిక వైశేషికులు "ఇదివఱకే ఒకవస్తువు ఉన్నయెడల ఆది మఱల పుట్టుచున్నది" అని చెప్పుట అసంగత మగుచున్నది. ఁటావున సజ్జన్మ మగు సాంఖ్యపక్షము న్యాయవిరుద్ధ మని పలుకుచున్నారు.

సద్వాదులగు సాంఖ్యులు "లేనివస్తువు పుట్టుచున్న దని పలుకునట్టి వైశేషిక నైయాయికుల సిద్ధాంతము అయుక్తము. అవిద్యమాన మగు వంధ్యాపుత్ర శశవిషాణాది కము పుట్టుటలేదుగదా. లేమ కాబట్టియే వుట్టఁజాలదు" అని అసద్వాదులసిద్ధాంతమును నిషేధించుచున్నారు.

ఈవిధముగా ద్వైతులతో ద్వైతులే ఒకరితో నొకరు తగవులాడు కొనుచు సత్పదార్థమునకు జన్మము కలుగఁజాల దని నైయాయికాదులును, అసత్పదార్థమునకు జన్మము కలుగఁజాలదని సాంఖ్యులును పలుకుచున్నవారలయి అజాతిని—అనఁగా పుట్టుక లేదని మాత్రము ప్రకటించుచున్నా రనుట.

గా. కా. ౫.

మూ. ఖ్యాప్యమానామజాతిం తైరనుమోదామహే వయం,

వివదామో న తైస్సార్ధ మవివాదం నిబోధత. ౫

పద. ఖ్యాప్యమానాం అజాతిం తైః అనుమోదామహే వయం, వివదామః న తైః సార్ధం అవివాదం నిబోధత.

టీ. వయం=మేము, తైః = వారిచేత, ఖ్యాప్యమానాం = ప్రకటింపఁబడుచున్న, అజాతిం=అజాతిని, అనుమోదామహే=అంగీకరించుచున్నారము, తైస్సార్ధం = అద్వైతులతోడ, నవివదామః = తగవులాడము, అవివాదం = వివాదవిహీనమగు పరమార్థదర్శనము, (మాచేత యుపదేశింపఁబడినదని) నిబోధత=తెలిసికొనుఁడు.

తా. సాంఖ్యవైశేషికనైయాయికాది ద్వైతమతస్థు లొకరితోనొకరు పోట్లాడుకొనుచు చివరకు తేల్చిన పుట్టుకలేదను సిద్ధాంతమునే మేమును సరియే యని యంగీకరించుచున్నాము కాని వారితో మాత్రము పక్షప్రతిపక్షముల గ్రహించి అద్వైతులొకరితో నొకరు పోట్లాడుకొనినవిధముగా మేము తగవులాడఁజాలము.

కావున ఓశిష్యులారా! మేమిప్పు డుపదేశించిన అద్వైతదర్శనమే పరమార్థదర్శనమనియు వివాదరహిత మనియు మీరు తెలిసికొనుఁడు.

గౌ. కా. ౬.

అజాతస్యైవ ధర్మస్య జాతిమిచ్ఛంతి వాదినః,
అజాతో హ్యమృతో ధర్మో మర్త్యతాం కథమేష్యతి. ౬

పద. అజాతస్య ఏవ ధర్మస్య జాతిం ఇచ్ఛంతి వాదినః, అజాతశ్చి హి అమృతశ్చి ధర్మశ్చి మర్త్యతాం కథం ఏష్యతి.

టీ. వాదినః=సదసద్వాదులు, అజాతస్య=పుట్టనటువంటి, ధర్మస్య ఏవ=వస్తువునకే, జాతిం=పుట్టుకను, ఇచ్ఛంతి = అంగీకరించుచున్నారు. అజాతః = పుట్టుకలేనిది, అమృతః=అమృతమగు, ధర్మశ్చిహి=వస్తువుగదా, (అట్టి యమృతమగువస్తువు), మర్త్యతాం=మర్త్యత్వమును, కథం=ఏవిధముగా, ఏష్యతి=పొందఁగలదు?

తా. సదాద్వాదులనఁగా సాంఖ్యులు: అసద్వాదులనఁగా నైయాయికులు. ఈసదసద్వాదులందఱు అజాతమగువస్తువే పుట్టుచున్నదని పలుకుచున్నారు. (కాని ఇటుల

చెప్పుట న్యాయముకాదు. ఏల యనఁగా అజాతమగువస్తువు స్వభావముగా అమృతమగు చున్నది. అట్టి యమృతవస్తువు మర్త్యత్వమును పొందుట న్యాయముకాఁజాలదుగదా.

వివరణము:—మర్త్యత్వమును పొందుట యనఁగా పుట్టుక నంగీకరించిన వెంటనే మరణమునుసైత మంగీకరించి తీరవలయును. కావున అజాత మనఁగా అమృతము కావున అట్టి అజాతమునకు పుట్టుకనే అంగీకరింపఁదగ దని అద్వైతులసిద్ధాంతము.

☞ అద్వైతప్రకరణమునందు ఆం వ కారికయు ఇట్లే గలదు. "ధర్మస్య ధర్మః" అనుచోటమాత్రము, 'భావస్య భావః' అని చెప్పఁబడినది.

కా. అజాతస్యైవ భావస్య జాతిమిచ్ఛంతి వాదినః,
అజాతో హ్యమృతోభావో మర్త్యతాం కథమేష్యతి. అద్వైత. 3-ఆం.

గౌ. కా. 8, 9

మూ. న భవత్యమృతం మర్త్యం న మర్త్యమమృతం తథా,
ప్రకృతే రన్యథాభావో న కథంచి ద్భవిష్యతి. 8

పద. న భవతి అమృతం మర్త్యం న మర్త్యం అమృతం తథా, ప్రకృతేః అన్యథాభావః న కథం చిత్ భవిష్యతి. 8

మూ. స్వభావేనామృతోయస్య ధర్మో గచ్ఛతి మర్త్యతాం,
కృతకేనా మృతస్తస్య కథం స్థాస్యతి నిశ్చలః. 9

పద. స్వభావేన అమృతః యస్య ధర్మః గచ్ఛతి మర్త్యతాం, కృతకేన అమృతః తస్య కథం స్థాస్యతి నిశ్చలః. 9

టీ. అమృతం=అమృతము, మర్త్యం = మరణధర్మముగలది, నభవతి = కాదు, తథా = అదేవిధముగా, మర్త్యం = మరణధర్మముగలది, అమృతం = అమృతము, న (భవతి)=కాదు, ప్రకృతేః=ప్రకృతికి, అన్యథాభావః = అన్యస్వరూపము, కథంచిత్ = ఎట్లయినను, నభవిష్యతి = కాఁజాలదు. యస్య = ఏవాదికి, స్వభావేన = స్వభావముగా, అమృతః = అమృతమగు, ధర్మః = వస్తువు, మర్త్యతాం=మరణధర్మత్వమును, గచ్ఛతి =

పొందుచున్నదో, తస్య = అట్టివానికి, కృతకేన=కృత్రిమముగా, అమృతః=అమృతమగు వస్తువు, కథం = ఏవిధముగా, నిశ్చలః=చలనములేనిదై, స్థాస్యతి=నిలువఁగలదు?

తా. (అమృతము మరణధర్మముగలది కాదనియు, మరణధర్మముగలది అమృతము కాఁజాలదనియు, ప్రకృతికి అన్యభావము ఏవిధముగానైనను సంభవింపఁజాలదు అని భావము. ఎవనిసిద్ధాంతమునందు అమృతమగు వస్తువు మరణధర్మమును పొందుచున్నదో అట్టి సిద్ధాంతమును నిమ్మువానికి కృత్రిమముగా అమృతమగు వస్తువు చలనము లేనిదై ఎట్లు నిలువగలదు? తృతీయప్రకరణమునం దీయర్థము చక్కఁగా నిరూపింపఁబడినది. ఆయర్థము నీశ్లోకము లనువదించుచున్నవి. గతప్రకరణమునందు ప్రతిపాదింపఁబడిన విషయమునే మఱల నీశ్లోకములందనువదించుట చేత అద్వైతదర్శనమునకు ప్రతిపక్షభూతములగు సిద్ధాంతములు అన్యోన్యవిరుద్ధ సిద్ధాంత ప్రతిపాదకము లని నిరూపించుటకని ఎఱుంగవలయును.

వివరణము:—పరిణామబ్రహ్మవాదమునందు అబ్రహ్మవాదుల చేత ఇట్లు దూషణము చెప్పఁబడుచున్నది.—బ్రహ్మము అమృతముగదా. అది తద్రూపమున నుండఁగా మర్త్య మగుట కర్హము కాఁజాలదు.

గౌ. కా. ౮.

మా. సాంసిద్ధికీ స్వాభావికీ సహజా అకృతా చ యా,
ప్రకృతిస్సేతి విజ్ఞేయా స్వభావం న జహాతి యా. ౮

పద. సాంసిద్ధికీ స్వాభావికీ సహజా అకృతా చ యా, ప్రకృతిః సా ఇతి విజ్ఞేయా స్వభావం న జహాతి యా.

టీ. యా=ఎయ్యది, సాంసిద్ధికీ = (యోగీశ్వరులు మున్నగువారలకు యోగాభ్యాసాదిసిద్ధులవలన పుట్టుట చేత) సాంసిద్ధికి యనఁబడుచున్నదో, స్వాభావికీ=(జలాగ్న్యాదులకు శీతోష్ణాదికమువలె) స్వభావముగాఁగలదియో, సహజా = (పక్ష్యాదులకు ఆకాశగమనాదికమువలె) పుట్టుకతోడనే కలుగుచున్నదో, అకృతాచ = (జలము పల్లమునకు పోవుటయు, అగ్ని యూర్ధ్వముగా ప్రజ్వలించుటయువలె) ఇతరులచేత చేయఁబడనిదియో, యా = ఎయ్యది, స్వభావం = స్వభావమును, నజహాతి = వదలదో, సా=అది, ప్రకృతిః ఇతి = ప్రకృతి యని, విజ్ఞేయా = తెలిసికొనవలయును.

తా. ఈప్రకరణమున 2-వ కారికయందు "ప్రకృతే రన్యథాభావో న కథం చిద్భవిష్యతి" అని నిర్ణయింపఁబడియున్నది. లౌకికయగు ప్రకృతియే విపర్యయము నొందదనిన నిఁక ఆజస్వభావ మగు అలౌకికప్రకృతి విపర్యయము నొందదని వేఱుగఁ జెప్ప నక్కఱలేదుగదా?

లౌకికప్రకృతి వివరింపఁబడుచున్నది:—౧. సాంసిద్ధికి, ౨. స్వాభావికి, 3. సహజ, ౪. అకృత యని ప్రకృతి వివిధముగ నున్నది:—

౧. సాంసిద్ధికీ = సమ్యక్ సిద్ధిః సంసిద్ధిః, సంసిద్ధౌ భవా సాంసిద్ధికీ = తపస్సిద్ధిగల యోగీశ్వరులకు అణిమాద్యష్టసిద్ధులు ప్రాప్తించుట. ఈ సాంసిద్ధికి ప్రకృతిభూతభవిష్య త్కాలములందును యోగీశ్వరులకు మార్పు నొందదు.

౨. స్వాభావికీ = స్వభావే భవా స్వాభావికీ, ద్రవ్యస్వభావమువలన పుట్టినది. జలమునకు శీతలత్వము, అగ్నికి ఉష్ణత్వము ప్రకాశత్వము మున్నగునవి. ఇట్లే ఆయా ద్రవ్యములకుగల స్వభావగుణములు. ఇవి సృష్ట్యాదియం దెట్లున్నవో ఇప్పటికిన్ని అట్లే యున్నవి. ఇఁకమీఁదటికాలమునందుకూడ ఇట్లే యుండును. దేశకాలముల ననుసరించి వానికి మార్పు లేదు.

3. సహజా = సహజాతా సహజా తనతోడఁబుట్టినది. పక్ష్యాదులకు ఆకాశ గమనాదికమువలె పుట్టుకతోడ నేర్పడిన గుణవిశేషము.

౪. అకృతా = నకృతా, అకృతా ఇతరునిచేత చేయఁబడక తనంతట నుండునది. అనఁగా జలము పల్లమునకు ప్రవహించుట మున్నగునవి.

ఈ. ఇదేవిధముగా స్వభావమును వదలనిది ఏయదిగలదో ఇదియంతయుం ప్రకృతి యని లోకమునందు సుప్రసిద్ధనుయి యున్నది.

మిథ్యాకల్పితములగు లౌకికవస్తువులందే ప్రకృతికి అన్యథాభావము లేదనువిష యము సుప్రసిద్ధమయియుండఁగా అజస్వభావములగు పరమార్థవస్తువులందు అమృతత్వ లక్షణ మగు ప్రకృతి అన్యథాభావమును బొందదు అనువిషయమును వేఱుగాఁ జెప్పనక్కరలేదు.

గౌ. కా. ౧౦.

మూ. జరామరణనిర్ముక్తాః సర్వే ధర్మా స్స్వభావతః,

జరామరణమిచ్ఛంతశ్చ్యవంతే తన్మనీషయా. ౧౦

పద. జరామరణనిర్ముక్తాః సర్వే ధర్మాః స్వభావతః, జరామరణం ఇచ్ఛంతః చ్యవంతే తన్మనీషయా. ౧౦

టీ. సర్వేధర్మాః = జీవులందఱు, స్వభావతః = స్వభావమువలన నే, జరామరణ నిర్ముక్తాః = జరామరణాది సర్వవికారవిహీను లయియున్నారు. (తా మిట్టిస్వభావము గలవారయినను రజ్జువునందు సర్పమునువలె) జరామరణం = జరామరణములను, ఇచ్ఛంతః = కోరుచున్నవారివలె, తన్మనీషయా = ఆ జరామరణచింతతో, చ్యవంతే = (జరామరణ రహిత స్వభావమునుండి) తొలఁగుచున్నారు.

తా. అద్వైత ప్రతిపక్షభూతులగు వాదులు దేనికి అన్యథాభావమును కల్పించు చున్నారో ఆప్రకృతికి ఆశ్రయభూత మేది? ఆవిధముగ వారు చెప్పిన నెపెడల సంభవించెడి దోష మేమి? యనువిషయ మిట వివరింపఁబడుచున్నది. జీవులందఱు స్వభావముగా జరామరణాదిసకలవిధవికారవివర్జితు లను విషయము సుప్రసిద్ధము. జీవు లిట్టి స్వభావము గలవార లను విషయము ప్రకృతిసిద్ధమయినను ఆత్మలు అజ్ఞానవశముచేత రజ్జువునందు సర్పమునువలె తమయందు జరామరణము లున్నటుల కల్పించుకొనుచున్న వారలయి తమ జరామరణవర్జితస్వరూపమునుండి తొలఁగుచున్నారు. అనఁగా అజన్య జరామరణచింతనే సర్వథా భావించుచు తద్భావభావితులయి తమకు జరామరణవిక్రియాదులున్నట్లు కష్టపడుచున్నారు.

వివరణము:—ఈశ్లోకమునందు ప్రసంగవశముగ జీవస్వభావవివరణము చెప్పఁబడినది. జీవులు స్వభావముగ తాము జరామరణవర్జితులయినను తమయందు జన్యజరామరణాదివిక్రియలను కల్పించుకొనుటచేత వారికి తద్వాసనా విశేషముచేత స్వభావహాని ప్రాప్తించుచున్నది.

గౌ. కా. ౧౧.

మూ. కారణం యస్య వై కార్యం కారణం తస్య జాయతే,
జాయమానం కథమజం భిన్నం నిత్యం కథం చ తత్. ౧౧

పద. కారణం యస్య వై కార్యం కారణం తస్య జాయతే, జాయమానం కథం అజం భిన్నం నిత్యం కథం చ తత్. ౧౧

టీ. యస్య=ఎవనికి, (ఏ సాంఖ్యమతము వారికి) కారణం = కారణము (ప్రధానము), కార్యం=కార్యమో (అనగా మహదాదికార్యరూపమున పరిణమించుచున్నదో,) తస్య=వానికి, (అనగా సాంఖ్యమతవారికి) కారణం=కారణము, జాయతే=పుట్టుచున్నది. జాయమానం=పుట్టుచున్నది, అజం = అజము (అనగా పుట్టుక లేనిది) కథం=ఎట్లగును? భిన్నం=భిన్నమైన, తత్=అది, కథం నిత్యం=నిత్యమెట్లగును?

తా. సజ్జాతివాదులగు సాంఖ్యులు చెప్పునట్టి ప్రక్రియ వారిసిద్ధాంతమునకును యుక్తికిని విరుద్ధముగనున్నదని వైశేషికుడు చెప్పుచున్నాడు:—అజమును సత్తును అగు ప్రధానమే. ఘటాదికమునకు మృత్తికవలె ఉపాదాన కారణము. అనగా కారణమే కార్యరూపమున పరిణమించుచున్నదని భావము. అప్పుడు అజమును, సత్తును అగు ప్రధానము అనుకారణము మహదాదికార్యరూపమున పరిణమించుచున్నదని వారిసిద్ధాంతముగదా? (కాని యిందు అనుపపత్తి చాలగలదు; ఎట్లనగా) మహదాద్యాకారమున ప్రధానమే జాయమాన మయినయెడల అప్పుడు ప్రధానము అజమనిచెప్పుటకు తగదు. పుట్టునట్టిదానిని అజమని పిలుచుట పరస్పరవిరుద్ధముగదా. మఱియు (సాంఖ్యులు ప్రధానమును) నిత్యమనియు చెప్పెదరు. కాని ప్రధానము భిన్నమై (కార్యాకారమున పరిణమించుచుండగా) అనగా విదీర్ణమయి స్ఫుటితమయి ఏకదేశమునందు నిత్యమగుటయెట్లు తటస్థపడును? సావయవమగు ఘటాదికము ఒక్కచోటున భిన్నమయినయెడల ఆ ఏకదేశమునందు భిన్నధర్మముగలదానిని నిత్యమని వ్యవహరించుట లోకమునం దెచ్చటను ప్రసిద్ధిలేదు. ముక్కలుముక్కలుగా అగును. కొంతభాగము అజము. నిత్యము అనిచెప్పుట పరస్పరవిరుద్ధముగదా.

గౌ. కా. ౧౨.

మూ. కారణా ద్యదనన్యత్వ మతః కార్యమజం యది,
జాయమానాది వై కార్యాత్ కారణం తే కథం ధ్రువమ్. ౧౨

పద. కారణాత్ యది అనన్యత్వం అతః కార్యం అజం యది, జాయమానాత్ హి వై కార్యాత్ కారణం తే కథం ధ్రువమ్. ౧౨

టీ. కారణాత్ =కారణము (అజమగు ప్రధానము) కంటె, అనన్యత్వం యది = (కార్యమగు మహదాదికము) వేఱుగానియెడల, అతః = అందువలన, కార్యం=కార్యమును, అజం = అజము (పుట్టుకలేనిది) కావలయును. (కారణము), జాయమానాత్ = పుట్టుచున్న, కార్యాత్ = కార్యముకంటె, (అనన్యత్వం హి=వేఱుగానియెడల, తే=నీకు, కారణం=కారణము, కథం=ఏవిధముగా, ధ్రువం=నిత్య మగును?

తా. పూర్వశ్లోకమునందు చెప్పినవిషయమే మఱల నిచట స్పష్టీకరింపఁబడు చున్నది:—(ఇది వైశేషికుఁడు సాంఖ్యసిద్ధాంతమును నిరాకరించునట్టిరీతి.) ప్రధానమను నది అజము నిత్య మనియుఁ, ఆప్రధానమునుండి మహదహంకారాదికార్య మగు ప్రపంచ ము నశించునది పుట్టుచున్నదనియు సాంఖ్యుల సిద్ధాంతము. తత్సిద్ధాంతము యుక్తి విరుద్ధమనువిషయ మీకారికయందు నిరూపింపఁబడుచున్నది.) అజమునుకారణమును అగు ప్రధానముకంటె కార్యభూతమగు మహదాదిప్రపంచము భిన్నము కాదనువిషయమును నీవంగీకరించునెడల అప్పుడు కార్యము అజముకావలయును. లోకమునందు కార్యమయిన దానిని అజమని చెప్పుట ప్రత్యక్షవిరుద్ధ మగుచున్నది. మఱియుం నింకొక విరుద్ధముకూడ సంభవించుచున్నది. అలకింపుము. కార్యకారణముల కభేదత్వము నంగీకరించునెడల జాయమానమగు కార్యముకంటె కారణము అనన్యము నిత్యము శాశ్వతమెట్లు కాఁగలదు? దీనినే అర్ధజరతీన్యాయ మందురు. అనఁగా కోడియొక్క ఒకభాగము కూరగా వండుట కును, మఱియొకభాగము గ్రుడ్లు పెట్టుటకును యెటుల శక్యముకాదో అట్లే కారణము కార్యము ఒక్కటి యగుటయుం, కార్యమయినది అజముగా నుండుటయుం సంభవింపఁ జాలదు.

వివరణము:—ఇచట కార్యకారణముల కభేదమును చెప్పినయెడల కార్యము కారణాభిన్నమా? కారణము కార్యాభిన్నమా? యను ప్రశ్న ముదయించును. కార్యము కారణాభిన్నమని యనునెడల కార్యము అజము కావలసివచ్చును. కారణము కార్యాభిన్నమని చెప్పునెడల కారణము నిత్యమని చెప్ప వలనుపడదు. ఇందులకు హేతువు కార్యాభిన్నత్వము, అధ్రువత్వమును అగుచున్నవి. ప్రధానము జాయమానమని చెప్పుచు మఱియు అజమని చెప్పుట పరస్పరము విరుద్ధము. కార్యకారణాభేదము మాయావాద

పక్షమున దోషము కాఁజాలదు. వారు కారణమునకన్న కార్య మనన్య మనరు. కార్య మునకే వారు కారణమాత్రత్వము నంగీకరింతురు.

గా. కా. ౧౩.

మూ. అజాయైవాజాయతే యస్య దృష్టాంత స్తస్య నాస్తి వై,
జాతాచ్చ జాయమానస్య న వ్యవస్థా ప్రసజ్యతే. ౧౩

పద. అజాత్ వై జాయతే యస్య దృష్టాంతః తస్య న అస్తి వై, జాతాత్ చ జాయమానస్య న వ్యవస్థా ప్రసజ్యతే. ౧౩

టీ. యస్య=ఎవనికి (అనఁగా ఏప్రధానవాదియొక్క మతమునందు), అజాత్ = అజమయిన ప్రధానమువల్లనుండి, జాయతే = (అజమునకంటె అభిన్నమయిన మహదాది కార్యము) పుట్టుచున్నదో, తస్య = ఆవిషయమునకు, దృష్టాంతః = దృష్టాంతము, న అస్తి వై = (లోకమునందుఁ గనంబడుట) లేదుగదా. (లేక) జాతాచ్చ = జాతమగు దాని వల్లనుండి, జాయమానస్య = పుట్టుచున్నదానికి, వ్యవస్థా = నిర్ణయము, న ప్రసజ్యతే = కలుగఁజాలదు. (అనఁగా అనవస్థ యేర్పడుచున్న దనుట.)

తా. (సాంఖ్యమతమునందు మఱొకదోషముకూడ కనంబడుచున్నది. అజము అనఁగా ఉత్పత్తిలేని వస్తువగు ప్రధానమునుండి, మహదాదికార్యము పుట్టుచున్నదను విషయమునందు లోకమునందు దృష్టాంతము గనంబడుటలేదు. దృష్టాంతము లోకమునందు గనంబడకపోవుటచేత అజమయిన దానివల్లనుండి ఏమియు పుట్టుటలే దని సిద్ధించుచున్నది. లేక జాతమయిన దానివల్లనుండి కార్యము పుట్టుచున్న దని యంగీకరించునెడల అజాతము మఱొకదానివల్లనుండి పుట్టినది; అది మఱొకదానివలన జనించిన దని యిటుల అనవస్థ ప్రాప్తించును.

వివరణము:—ప్రధానవాదులగు సాంఖ్యులసిద్ధాంతమునందు అజమగు ప్రధానమువల్లనుండి తదభిన్నమగు మహదాదికార్యము పుట్టుచున్న దని యంగీకరించుచున్నారు. అజమగు దానివల్లనుండి తదభిన్నమయినది పుట్టుచున్నదనుటకు లోక దృష్టాంత మేమియుఁ గనంబడుట లేదు. దృష్టాంతములేని విషయము ప్రమాణము కాఁజాలదు. దృష్టాంతపూర్వకముగ అజము నిత్యము నగుదానివల్లనుండి తదభిన్నమగు

కార్యము పుట్టుచున్న దని సాధింప శక్యముగాక జాతమగుదానివల్లనుండియే కార్యము జాయమాన మగుచున్నదని చెప్పనెడల అజాతము మఱొకదానివలన జాయమానము కావలయును. మఱిల అదియు నింకొకదానివల్లనుండి పుట్టవలెను. ఇటుల అనవస్థ యేర్పడును. దృష్టాంతము లేకపోయినను ప్రమాణాంతరముచేత విషయమును గ్రహింప కూడదా యని యందువేని వాదియగు సాంఖ్యునిమతమునందు అర్థపరిజ్ఞానమునకు అనుమానమే శరణము కావున, అట్టి యనుమానప్రమాణము దృష్టాంతాభావమునందు సిద్ధింపఁజాల దని భావము.

గౌ. కా. ౧౪.

మూ. హేతోరాదిః ఫలం యేషామాది ర్హేతుః ఫలస్య చ,
హేతోః ఫలస్య చానాదిః కథం తైరుపవర్ణ్యతే. ౧౪

పద. హేతోః ఆదిః ఫలం యేషాం ఆదిః హేతుః ఫలస్య చ, హేతోః ఫలస్య చ అనాదిః కథం తైః ఉపవర్ణ్యతే. ౧౪

టీ. యేషాం = ఎవ్వరికి, హేతోః = హేతువునకు, (అనఁగా ధర్మాధర్మాదికమునకు) ఆదిః = కారణము, ఫలం = ఫల మనియు, (దేహాదిసంఘాత మనియు) ఫలస్యచ= ఫలమునకు, (దేహాదిసంఘాతమునకు) ఆదిః = కారణము, హేతుః = (ధర్మాధర్మాదికము) హేతువనియు, (గలదో) తైః = అట్టివారిచేత, హేతోః = హేతువునకును, ఫలస్యచ= ఫలమునకును, అనాదిః = ఆదిలేదని, కథం ఉపవర్ణ్యతే = ఏవిధముగా చెప్పఁబడుచున్నది. (చెప్పఁదగ దని భావము.)

తా. "యత్ర త్వస్య సర్వమాత్మైవాభూత్తత్కేన కం పశ్యేత్ కేన కం విజానీయాత్" అనుశ్రుతి పరమార్థముగా ద్వైతాభావమును బోధించుచున్నది, ఆవిషయమే ఇచట అనువదింపఁ బడుచున్నది:—ఏమతమునందు హేతువునకు—అనఁగా ధర్మాధర్మాదికమునకు మూలకారణము ఫలభూత మగు దేహాదిసంఘాతమని చెప్పఁబడుచున్నదో, అదేవిధముగ ఫలభూత మగు దేహాది సంఘాతమునకు హేతువగు ధర్మాధర్మాదికము మూలకారణము అని చెప్పఁబడుచున్నదో అట్టివారలు—అనఁగా హేతుఫలములకు పరస్పరము కార్యకారణభావము నంగీకరించి ఆదిమత్త్వమును చెప్పనట్టివారలు మఱిల స్వయముగ

ఆహేతుఫలము లనాదులని యెట్లు చెప్పుచున్నారో తెలియుట లేదు. ఇట్లు చెప్పుట యుక్తివిరుద్ధము. నిత్యుఁడు కూటస్థుఁడునగు పరమాత్మకు హేతుఫలాత్మకత్వమును చెప్పుట న్యాయము కాదు.

వివరణము:—వైశ్వతవాదులగు సాంఖ్యవైశేషికాదులు పరస్పర మొకరి సిద్ధాంతమునం దొకరొకరు చేసికొనుచున్న ఆక్షేపముల చేతనే వస్తువునకు జాతి పుట్టుక లేదని సిద్ధించుచున్నదను సిద్ధాంతమును అద్వైతవాదుల మగు మేము అంగీకరించుచున్నామని ఇదివఱకు ప్రకరణాదియందు నిరూపించియే యున్నారము. ఇఁకమీఁదట ద్వైతనిషేధము వేదప్రమాణసిద్ధ మనియు విద్వదనుభవానుసారి యనియు ననువిషయము నిరూపిత మగుచున్నది. సంసారము హేతుఫలాత్మక మనియు అనాదియనియు చెప్పునట్టి వారిపక్షమునందు సంసారమునకు అనాదిత్వస్వభావమును సాధించుట యుక్తిప్రమాణవిరుద్ధము. హేతు సంసార మిట్టిదని నిరూపింప శక్యముగాలేదు. కావున అవస్తుభూత మగుచున్నది. హేతు ఫలాత్మకమగు ఫలములకు ఆత్మపరిణామత్వముచే ఆదిమత్త్వమును, ఉపాదానరూపమున అనాదిత్వమును చెప్పెద మని చెప్పునెడల అట్లు చెప్పఁదగ దనియు ఆత్మ నిరంకుశుఁడు కూటస్థుఁడు నిత్యుఁడు కావున పరిణామము అయుక్త మనియు చెప్పఁబడినది.

గౌ. కా. ౧౫.

మూ. హేతోరాదిః ఫలం యేషామాదిర్హేతుః ఫలస్య చ,
తథా జన్మ భవేత్తేషాం పుత్రాజ్జన్మ పితుర్యథా. ౧౫

పద. హేతోఃఆదిఃఫలం యేషాం ఆదిఃహేతుఃఫలస్య చ, తథా జన్మ భవేత్ తేషాం పుత్రాత్ జన్మ పితుఃయథా. ౧౫

టీ. యేషాం=ఎవరికి, హేతోఃఁ=ధర్మాధర్మాదిఫలసంఘాతమునకు, ఫలం = ఫలరూపమగు దేహాదిసంఘాతము, ఆదిఃఁ = మూలకారణమో, ఫలస్య చ=ఫలరూపమగు దేహాదిసంఘాతమునకు, హేతుఃఁ=ధర్మాధర్మాదిఫలసంఘాతము, ఆదిఃఁ=ఆదికారణమో, తేషాం=వారికి, పుత్రాత్ = పుత్రునివల్లకుండి, పితుఃఁ = తండ్రియొక్క, జన్మ=పుట్టుక, యథా=ఏప్రకారమో, (అనఁగా ఏవిధముగా లోకవిరుద్ధమగునో) తథా=ఆప్రకార మగును.

తా. దేహాదిసంఘాతము ధర్మాధర్మాదిఫలములకు ఆదికారణమనియు, దేహాదిసంఘా

తమునకు ధర్మాధర్మములు ఆదికారణమనియు చెప్పినట్టి వారి సిద్ధాంతము పుత్రునివల్లనుండి తండ్రి పుట్టుచున్నాడని చెప్పినయెడల యెంత విరుద్ధముగా నుండునో ఆవిధముగా నుండును.

వివరణము:—వెనుకటి కారికయందు హేతువునకు ఫలము ఆదియనియు, ఫలమునకు హేతువు ఆదియనియు చెప్పుచు మఱల నట్టివారే హేతుఫలాత్మకమగు సంసారమనాది యనిచెప్పుట యుక్తివిరుద్ధ మని ప్రతిపాదింపఁబడెను. ఈకారికయందు హేతుఫలమునకు పరస్పరము కార్యకారణభావమును చెప్పునెడల అట్టిసిద్ధాంతము 'కుమారుని వలన తండ్రి జన్మించును' అను దానివలె ప్రత్యక్షవిరోధ మని చెప్పఁబడినది.

గౌ. కా. ౧౬.

మూ. సంభవే హేతుఫలయోరేషితవ్యః క్రమ స్త్వయా,
యుగపత్సంభవే యస్తా దసంబంధో విషాణవత్. ౧౬

పద. సంభవే హేతుఫలయోఃఏషితవ్యఃక్రమఃత్వయా, యుగపత్ సంభవే యస్మాత్ అసంబంధఃవిషాణవత్. ౧౬

టీ. హేతుఫలయోఃహేతుఫలములయొక్క, సంభవే = పుట్టుకయందు, త్వయా = నీచేత, క్రమఃక్రమము, ఏషితవ్యఃఅన్వేషించవలయును. (అనఁగా యోజించి చెప్పవలయును.) యస్మాత్ = ఎందువల్లననఁగా, యుగపత్సంభవే = (కార్యకారణభూతములగు హేతుఫలములు రెండును) ఒక్కపర్యాయమే, విషాణవత్ =కొమ్ముల వలె (పుట్టినవని చెప్పినయెడల), అసంబంధఃకార్యకారణ సంబంధము) ఉండఁజాలదు.

తా. పైకారికయందు "పుత్రునివలన తండ్రి జన్మించినట్లు ప్రత్యక్ష విరోధముగ నుండునని విరోధము నంగీకరింపనియెడల హేతుఫలములు రెండును పుట్టిన వని చెప్పినట్టి సిద్ధాంతమునందు ముందు హేతువు పుట్టినదనియు తర్వాత ఫలము కలిగినదనియు చెప్పి తీరవలయును. లేక గోవ్రయొక్క శృంగద్వయమువలె హేతుఫలములు రెండును ఒక్కపర్యాయమే సంభవించినవని చెప్పినయెడల అప్పుడు వానికి (అనఁగా హేతుఫలములకు) కార్యకారణత్వసంబంధము చెప్పవలనుపడదు. ఒక్కపర్యాయముగ పుట్టుచున్న గోశృంగ

ద్వయమునం దొకశృంగమునకు మఱొకశృంగము కార్య మనియు ఒక్కటి కారణ మనియు లోకమునం దెవ్వరును చెప్పఁజాలరు గదా.

వివరణము:—'యథోర్యుగపత్సంభవః తయోర్న కార్యకారణత్వం యథా విషాణయోఃʼ అని ప్రసిద్ధివలన కార్యకారణభావము చెప్పెడితావులందు పూర్వపరభావ మవశ్య మని భావము.

గా. క్రా. ౧౭.

మూ. ఫలా దుత్పద్యమానస్య నతే హేతుః ప్రసిద్ధ్యతి,
అప్రసిద్ధః కథం హేతుః ఫలముత్పాదయిష్యతి. ౧౭

పద. ఫలాత్ ఉత్పద్యమానః సన్ నతే హేతుః ప్రసిద్ధ్యతి, అప్రసిద్ధః కథం హేతుః ఫలం ఉత్పాదయిష్యతి. ౧౭

టీ. హేతుః = హేతువు, ఫలాత్ = ఫలమునుండి, ఉత్పద్యమానః సన్ = పుట్టుచున్నదయి, తే = నీకు, నప్రసిద్ధ్యతి=సిద్ధించుట లేదు. అప్రసిద్ధః = శశవిషాణమువంటి, (కుందేటికొమ్ముపలె) ప్రసిద్ధిలేని హేతుః=హేతువు, కథం = ఏవిధముగా, ఫలం= ఫలమును, ఉత్పాదయిష్యతి = పుట్టింపఁగలదు.

తా: హేతుఫలములకు సంబంధము లేకపోవుట యెట్లనువిషయము చెప్పఁబడుచున్నది:—జన్యము అనఁగా పుట్టవలసినదియు తత్కాలమునందు అలబ్ధాత్మకము నప్రసిద్ధము నగు నది సత్తని చెప్పఁబడఁదగదు. అప్పుడు అట్టిహేతువు ఫలము నెట్లు పుట్టింపఁగలఁగును? లోకమునం దెచ్చటను పరస్పరాపేక్ష సిద్ధిగలిగినట్టియు, శశవిషాణ (కుందేటి కొమ్ముతో) సదృశములయినట్టియు వానికి కార్యకారణసంబంధముగాని ఆధారాధేయ భావాదిసంబంధముగాని యెచ్చటను గనంబడదు.

వివరణము:—'యథోర్యుగపత్సంభవస్తయోర్న కార్యకారణత్వం యథా విషాణయోఃʼ అని చెప్పిన దృష్టాంతము ననుసరించి 'అసంబంధోవిషాణవత్ʼ) అను వెను కటికారికయందు సూచింపఁబడినవిషయమే యీకారికయందు వివరింపఁబడుచున్నది:— హేతుఫలములకు పరస్పరము (అనఁగా హేతువునకు ఫలము, ఫలమునకు హేతువు) కారణ మనిచెప్పినట్టి వాదిమతమునందు హేత్వధీనమగుటచేత అలబ్ధాత్మకమయిన (అస

కైనదని భావము.) ఫలమువలన కలుగునట్టిహేతు వెన్నటికిని లబ్ధాత్మకము కాఁజాలదు. (సత్పదార్థము కా దని భావము) అసత్తగుహేతు వెన్నటికిని సత్తగుఫలమును పుట్టింపఁ జాలదు. క్రమవిరహితములగు హేతుఫలములకు కార్యకారణసంబంధమే లేదు.

హేతుస్వరూపమునుండి పుట్టఁదగినది యగుఫలము హేత్వధీనమయి లబ్ధాత్మక మగునుగాని స్వయముగ లబ్ధాత్మకము గాఁజాలదు. స్వయముగ లబ్ధాత్మకముకాని ఫలము వలనపుట్టి సత్తయినట్టి హేతువు లోకప్రసిద్ధముగ లేదు. అసత్తగు శశవిషాణాదికమునుండి లబ్ధాత్మక మగునట్టి సద్వస్తువు పుట్టుట లేదుగదా. హేతువు అప్రసిద్ధ మనియు అలబ్ధాత్మకమనియు నంగీకరించునప్పుడు అట్టిహేతువు అసద్రూపమగుచు ఫలమును కలిగింపఁ జేయ శక్యము కాదు. సదాద్వాదియొక్కమతమునందు ఫల మసత్తునుండి పుట్టెననువిషయ మంగీకరింపఁజాలదు. హేతుఫలములకు సంబంధము లేకపోవుట యెట్లనువిషయమునకు హేతుఫలములు రెంటికిన్నీ ఒకేసమయమునందు ప్రాదుర్భావమని చెప్పునప్పుడు ఆధారాధేయభావమే సిద్ధింపదు. అట్టి అసత్తయిన హేతుఫలములు ఒక్కదానికి మఱొకటి కారణ మనుటయు ప్రత్యక్షవిరుద్ధముగదా.

గౌ. కా. ౧౮.

మూ. యది హేతోః ఫలాత్సిద్ధిః ఫలసిద్ధిశ్చ హేతుతః,
కతరత్పూర్వనిష్పన్నం యస్య సిద్ధిరపేక్షయా. ౧౮

పద. యది హేతోః ఫలాత్ సిద్ధిః ఫలసిద్ధిః చ హేతుతః, కతరత్ పూర్వ నిష్పన్నం యస్య సిద్ధిః అపేక్షయా. ౧౮

టీ. ఫలాత్ =ఫలమునుండి, హేతోః = హేతువుయొక్క, సిద్ధిః=సిద్ధియును, హేతుతః= హేతువువల్లనుండి, ఫలసిద్ధిశ్చయది=ఫలసిద్ధియునని (చెప్పనెడల), కతరత్ = ఆరెంటిలో నెయ్యది, పూర్వనిష్పన్నం = ముందుపుట్టినదో (చెప్పవలయును), యస్య= దేనియొక్క, అపేక్షయా = అపేక్షతో, సిద్ధిః = మఱొకదానియొక్క సిద్ధి యగునో.

తా. హేతుఫలములకు కార్యకారణభావము అసంగత మనువిషయము అసంబద్ధతాదోషముచేత నిరసింపఁబడినప్పటికిన్నీ హేతుఫలములు పరస్పరము ఒకటివలన మఱొ

కటి కలుగుచున్నవని చెప్పునెడల ఆహేతుఫలములలో నెయ్యది ప్రథమమున పుట్టినది? దానినుండి పిదప నెయ్యది పుట్టినది చెప్పవలయును.

వివరణము:—హేతుఫలములు రెండును ఒకేపర్యాయము పుట్టుచున్న వని చెప్పునెడల ఆరెంటికిని ఉత్పత్తికి పూర్వపక్షమున సత్తయే యుండదు. అనఁగా ఆవి శశవిషాణసదృశములు—కుందేటికొమ్ములవంటివి అని తీరవలయును. అప్పుడు ఒక్కదాని నుండి మఱొకటి పుట్టఁజాలదు. 'పుణ్యో వై పుణ్యేన కర్మణా భవతి పాపః పాపేన' (పుణ్యకర్మచేత పుణ్యాత్ముఁడుగను, పాపకర్మచేత పాపాత్ముఁడుగను పుట్టుచున్నాఁడు) అను శ్రుతిప్రమాణముచేత ధర్మాధర్మములు దేహాదిసంఘాతమునకు కారణభూతము లని సంశయించుట యుక్తము కాదు. అసంభావితార్థమునందు శ్రుతికి ప్రమాణము లేదు కావున కార్యకారణములకు (హేతుఫలమునకు) పౌర్వాపర్యనిర్ణయమును చెప్పితీర వలయు నని భావము.

గౌ. కా. ౧౯.

మూ. అశక్తి రపరిజ్ఞానం క్రమకోపోఽథవా పునః,
ఏవం హి సర్వథా బుద్ధై రజాతిః పరిదీపితా. ౧౯

పద. అశక్తిః అపరిజ్ఞానం క్రమకోపః అథ వా పునః, ఏవం హి సర్వథా బుద్ధైః అజాతిః పరిదీపితా. ౧౯

టీ. అశక్తిః = (వెనుకటి కారికయం దడిగినప్రశ్నమునకు సమాధానము చెప్పుటకు) సామర్థ్యము లేకపోవుట, అపరిజ్ఞానం = తెలియకపోవుట, అథవా పునః = లేక, క్రమకోపః = కార్యకారణభావముచేత సంభవించెడి కాలక్రమము తెలియకపోవుటయు (కలుగుచున్నది), ఏవం హి = ఇందువలన, బుద్ధైః = విద్వాంసులచేత, సర్వథా = అన్నివిధముల, అజాతిః = పుట్టుకలేనిది, పరిదీపితా = ప్రకాశింపఁజేయఁబడినది.

తా. (వెనుకటికారికయందు 'కథరత్ పూర్వనిష్పన్నం యస్య సిద్ధి రపేక్షయా' అని పృచ్ఛఁజేయఁబడినది.) అందులకు సమాధానము చెప్పుటకు సామర్థ్యము చాల దని పలికెదవేని, ఆయ్యది అశక్తి యనంబడును. నాకావిషయము తెలియదనునెడల ఆపరి

జ్ఞానము అనఁగా యథార్థావగతి లేదనుట యగును. లేక హేతువువలన ఫలసిద్ధియుం, ఫలమువలన హేతుసిద్ధియు నని నీవు చెప్పుచున్నట్టి (దీనికి తర్వాత అది దానికి తరువాత ఇది యని చెప్పుచున్నట్టి) క్రమమునకు తల్లక్రిందు లగును. హేతుఫలములకు పరస్పరము కార్యకారణభావము అసంభవము కావున ఏవిధముగా ఆలోచించిచూచినను ఉత్పత్తి యనుపపన్న మగుచున్నది. సాంఖ్యాదిశాస్త్రజ్ఞులు ఒకరిసిద్ధాంతమునందు ఇంకొకరు దోషము చూపించుచున్నందువలన వారందఱు అజాతివాదమునే (అనఁగా ఉత్పత్తి యనుపపన్నమను సిద్ధాంతమునే) బలపఱుచుచున్నారు.

వివరణము:—హేతుఫలములు అన్యోన్యాశ్రయము లగుటచేత ఇది ముందుది అనియు, ఇది వెనుకటిది అనియు సిద్ధాంత మొనర్చిచెప్పుటకు సాధ్యముకాదు అని చెప్పవలసివచ్చినది యనుసెడల ఇయ్యది అశక్తియను దోషమగును.

అడిగినప్రశ్నమునకు సమాధానమును చెప్పుటకు తెలియనంతమాత్రమున అశక్తి యగునా యనిన అశక్తికానియెడల అప్రతిభ యగును. ఎట్లయినను దోషమే యగుచున్నది.

హేతుఫలములయొక్క ఉత్పత్తిక్రమము తెలియదనుసెడల క్రమకోప మగును. అనఁగా కారణము కార్యముకంటె పూర్వభావి; కార్యము కారణోత్తరభావి అని చేసినట్టిప్రతిజ్ఞకు హాని. ఇందువలన సిద్ధాంతస్థాపనమునకు భంగకరమును, పరాజయసూచకమును అగు నిగ్రహస్థానమును ఆశ్రయించిన ట్లగుటచేత సిద్ధాంతభంగ మగును.

ద్వైతులగు సాంఖ్యవైశేషికాదిపండితులు ఒకరిసిద్ధాంతమును మఱొకరీవిధముగా ఖండించుచున్నారు.

౧. 'సత్తువల్లనుండి సత్ జన్మించుచున్నది' అను సాంఖ్యపక్షమును వైశేషికులు ఖండించుచున్నారు.

౨. 'అసత్తువల్లనుండి సత్తు ఉత్పత్తి యగుచున్నది' అను వైశేషికమతమును సాంఖ్యులు ఖండించుచున్నారు.

3. సత్తువల్లనుండి అసత్తు జన్మించుచున్నదను వారిసిద్ధాంతమును మఱొకరు ఖండించుచున్నారు. ఇట్లు ద్వైతులందఱు స్వమతభిన్నమగు మతము సుసంగతము కాదని

పరస్పరము నిరూపించుచుండుటచేత వైశ్వతవాదులందఱు పరోక్షముగా, అజాతివాద మునే) (ఉత్పత్తి లేదనువిషయమునే) బలపఱుచుచున్నారు.

గౌ. కా. ౨౦.

మూ. బీజాంకురాఖ్యో దృష్టాంతః సదా సాధ్యసమో హి సః,
న హి సాధ్యసమో హేతుఃసిద్ధౌ సాధ్యస్య యుజ్యతే. ౨౦

పద. బీజాంకురాఖ్యఃదృష్టాంతఃసదా సాధ్యసమఃహి సఃన హి సాధ్యసమఃహేతుఃసిద్ధౌసాధ్యస్య యుజ్యతే. ౨౦

టీ. బీజాంకురాఖ్యఃబీజాంకురములనునట్టి, సఃఆ, దృష్టాంతఃదృష్టాంతము, సదాఎల్లప్పుడు, సాధ్యసమఃహిసాధింపఁదగినదిగదా, సాధ్యస్యసాధింపఁదగిన సిద్ధాంతములయొక్క, సిద్ధౌసిద్ధివిషయమై, సాధ్యసమఃసాధింపఁదగినట్టి, హేతుఃన్యాయము, నయుజ్యతేహితగదుగదా.

తా. వైశ్వతవాదులు చెప్పునట్టి పూర్వపక్షమేమనఁగా 'హేతుఫలములకు కార్యకారణభావ'మని మేమన్నశబ్దమును మాత్రమాశ్రయించి,'పుత్రాజ్జన్మపితుర్యథా'(కొడుకువలన తండ్రిపుట్టినట్లు) 'అసంబంధోవిషాణవత్' (గోశృంగములకువలె అసంబంధము) అని నీవు పలుకుచున్నావు. అట్లనుట అర్థమును గ్రహింపక శబ్దమాత్రమునే గ్రహించుట చేత ఛలమగును. మేమున్న అసిద్ధమగు హేతువునుండి ఫలము సిద్ధించుచున్నది యనిగాని అసిద్ధమగు ఫలమునుండి హేతువు సిద్ధించుచున్నదనిగాని అంగీకరించుటలేదు. మాసిద్ధాంతమే మనఁగా బీజాంకురములకువలె కార్యకారణభావమునుహేతుఫలములకు అంగీకరించుటయే.

ఇందులకు సమాధానము:—బీజాంకురదృష్టాంతము సాధ్యతుల్యమేగాని (అనఁగా అనుమానాదిప్రమాణములచేత సాధింపఁదగినది) సిద్ధమయిన దృష్టాంతము కాదు.

బీజాంకురములకు కార్యకారణభావము లోకసిద్ధమే. అనాదియే సర్వానుభవసిద్ధమే గాని అందు సాధింపఁదగినది ఏమియు లేదని చెప్పఁగూడదు. పూర్వపూర్వమునకు పరమయినది ఆదియని యంగీకృతమయి యున్నది. ఎట్లనఁగా ఇప్పుడుపుట్టిన అపరమగు అంకురమునకు మఱొకబీజము ఆది. బీజమాయంకురముకంటె పూర్వము ఆయంకురోత్పన్నబీజ

మునకు అంకురము పూర్వము. ఇటుల కార్యకారణక్రమము ననుసరించియే బీజాంకురములు పుట్టుచున్నవి. ఇట్లు పూర్వపూర్వాంకురమును బీజమును పూర్వపూర్వముగా ఆదిగలవియే కాని వానియందు దేనికిని అనాదిత్వము ఉపపన్నము కాదు. అదేవిధముగా హేతుఫలములవిషయమునుకూడ గ్రహింపవలయును.

బీజాంకురములసంతతికి మే మనాదిత్వమును అంగీకరించుచున్నా మనునెడల అది యును యుక్తముకాదు. బీజాంకుర వ్యతిరేకముగ బీజాంకుర సంతతియని యొకటియున్న దనియు హేతుఫలవ్యతిరేకముగా హేతుఫల సంతతి యనునది యొకటి యున్నదనియు హేతుఫలము లనాదులని వాదించువారిచేత అంగీకరింపఁబడి యుండ లేదు. కావున 'హేతోఃఫలస్యచానాదిఃకథం తైరుపవర్ణ్యతే' యని మేము చెప్పినవిషయమే న్యాయమై యున్నది. మాసిద్ధాంతము యుక్తిప్రమాణసమన్వితము కావున ఛలము కాదు. ప్రమాణైకశరణు లగు విద్వాంసు లెవ్వరును స్వసిద్ధాంతస్థాపనము చేయునప్పుడు సాధ్యసమ మగు దృష్టాంతమును అనఁగా లోకప్రసిద్ధముగాక సందిగ్ధమయియున్న దృష్టాంతమును చూపించుట లేదుగదా. ఈకారికయందు గల 'హేతు' అను పదమునకు అర్థము 'దృష్టాంతము' అని గ్రహించుటయే ప్రకరణానుసారము. ఇదియే గమకము. ఈ కారికయందు నిర్ణయించుచున్న విషయము సాధ్యసమయను అనునది దృష్టాంతవిషయమే గాని హేతువిషయము కాదుగదా.

వివరణము:—ఆయాశాస్త్రీయవిషయముల చర్చించునప్పుడు వాది ప్రతివాదు లిద్దఱు ప్రతిపక్షముచేసిన అభిప్రాయమును చక్కఁగా గ్రహించి ఆయభిప్రాయము నందుఁగల గుణదోషములనుగూర్చి విమర్శింపవలయునుగాని వక్త యొకయభిప్రాయముతో చెప్పినదానిని మఱొక యభిప్రాయముగాగ్రహించి ఆవాదమును నిరాకరించుట శబ్దచ్ఛల మని చెప్పఁబడును. అట్టివాదము సద్వాదము కాఁజాలదు. ప్రకృతమునందు హేతుఫలము లకు కార్యకారణభావము నంగీకరించుచున్నా మని చెప్పినప్పుడు వక్తయొక్క యభిప్రాయమును పరిగ్రహింపక నీవాదము "పుత్రాజ్జన్మ పితుర్యథా" 'అసంబంధో విషాణవత్' పుత్రునివల్లనుండి తండ్రి పుట్టెననుటవలె, గోశృంగములకువలె అసంబద్ధము అని చెప్పుట శబ్దచ్ఛలమనంబడునని చెప్పి మేము హేతుఫలములకు కార్యకారణభావము చెప్పి

నది బీజాంకురన్యాయము ననుసరించి చెప్పియున్నా మని వాది చెప్పుచున్నాఁడు. బీజము నుండి అంకురము కలుగుచున్నది. అంకురమునుండి బీజము కలుగుచున్నది. ఈబీజాంకు రములకు పరస్పరము కార్యకారణభావ మెటుల యంగీకృత మో అదేవిధముగా హేతుఫల ములకును కార్యకారణభావమంగీకృత మని వాదియొక్క యభిప్రాయమై యున్నది.

అంకురమును పుట్టించినబీజము వేఱు, ఆయంకురమునంచుండి పుట్టెడి బీజము వేఱు. అప్పుడు ప్రత్యేక అంకురమును ప్రత్యేక బీజమును సాదులేగాని అనాదులు కాఁజాలవు. బీజమును పుట్టించిన అంకురము వేఱు. అంకురమును పుట్టించిన బీజము వేఱుగాని రెండును ఒక్కటికావు. కనుక కార్యకారణభావమును చెప్పుటగాని కార్య కారణములురెండును అనాదులనుటగాని అసంగత మగుచున్నది. లోకప్రసిద్ధమయిన దృష్టాంతమును తెలుపుట శిష్టవాదపద్ధతిగాని లోకాసిద్ధ మయి అనుమానసాధ్య మయి సంశయాస్పద మయిన 'బీజాంకుర దృష్టాంతము' నిచ్చుట నిరుపయోగమని భావము.

గౌ. కా. ౨౧.

మూ. పూర్వాపరాపరిజ్ఞానమజాతేః పరిదీపకమ్,
జాయమానాద్ధి వై ధర్మా త్కథంపూర్వం న గృహ్యతే. ౨౧

పద. పూర్వాపరాపరిజ్ఞానం అజాతేః పరిదీపకమ్, జాయమానాత్ హి వై ధర్మాత్ కథం పూర్వం న గృహ్యతే. ౨౧

టీ. పూర్వాపరాపరిజ్ఞానం=ఎయ్యది ముందు జన్మించినదో, ఎయ్యది పిదప పుట్టి నదో అను విషయము తెలియకపోవుట, అజాతేః=ఉత్పత్తి లేక పోవుటకు, పరిదీపకం = ప్రకాశింపఁజేయునట్టిది, జాయమానాత్ = పుట్టుచున్న, ధర్మాత్ = ధర్మమువలన, పూర్వం = తత్పూర్వనియతభావి యగు కారణము, కథం=ఏవిధముగా, న గృహ్యతే హి = గ్రహింపఁబడదు?

తా. 'బుద్ధిరజాతిః పరిదీపితా' (మాండూక్యకారిక ౪ అధ్యా.అలాత. ౧౯. కా.) యని చెప్పినవిషయమే యిచ్చట వివరింపఁబడుచున్నది:— హేతుఫలములు రెంటియందు ఎయ్యది ముందు ఉత్పన్నమైనదో, ఎయ్యది పిదప పుట్టినదో అను విషయము తెలియక పోవుటయే అజాతి (పుట్టుకలేదు) యనుటకు ప్రబలప్రమాణము. ఉత్పన్న మగుచున్న

దని కార్యమగు ధర్మమును గ్రహించునప్పుడు అట్టివారిచేత తత్పూర్వనియతవర్తియగు కారణముకూడ గ్రహింపవలసియున్నది. కాని వా రేలకో కారణము నంగీకరింపరు. జన్యజనకములకు సంబంధ మనేకము కావున ఉత్పత్తిని గ్రహించునప్పుడు తజ్జనకమును కూడ గ్రహించి తీరవలయునుగదా!

గౌ. కా. ౨౨.

మూ. స్వతో వా పరతోవాఽపి న కించి ద్వస్తు జాయతే,
సదసత్సదసద్వా పి న కించి ద్వస్తు జాయతే. ౨౨

పద. స్వతః వా పరతః వా అపి న కించిత్ వస్తు జాయతే, సత్ అసత్ సద సత్ వా అపి న కించిత్ వస్తు జాయతే. ౨౨

టీ. (లోకమునందు) కించిత్ వస్తు = ఎట్టివస్తువుఅయినను, స్వతః వా = స్వయ ముగానైనను, పరతః వా అపి = ఇతరమయినదానివలనఁగాని, నజాయతే = పుట్టుటలేదు. సత్ = సద్రూపమయినట్టిగాని, అసత్ = అసద్రూపమయినట్టిగాని, సదసత్ వా అపి = సదసద్రూపమయినట్టిగాని, కించిత్ వస్తు = ఎట్టివస్తువైనను, నజాయతే = పుట్టుటయే లేదు.

తా. లోకమునం దేదియుం పుట్టుటయే లేదనువిషయము వివరముగఁ జెప్పఁబడు చున్నది.

౧. ఒకానొకవస్తువు తనవలనఁగాని, ౨. లేక ఇతరమువలనఁగాని, 3. తన చేతను ఇతరులచేతనుగాని పుట్టుటయే లేదు. ౪. అట్లే సత్పదార్థముగాని, ౫. అసత్పదార్థము గాని, ౬. సదసత్పదార్థముగాని పుట్టుటయే లేదు. అనఁగా ఏవిధముగా నాలోచించినను పుట్టుటయే లే దనువిషయమే నిర్ణయ మగుచున్నది.

౧. స్వయముగ అపరినిష్పన్న (అనుత్పన్న) మగుఘటము స్వయముగా సిద్ధిగాని తనస్వరూపమునుండి తనంతట తాను పుట్టఁజాలదు. (అనఁగా ఘటమునుండి మఱొక ఘటము పుట్టఁజాల దని భావము.)

౨. అన్యమయినదానివలన తద్భిన్నముగ మఱొకటిగాని పుట్టఁజాలదు. అనఁగా (ఘటనువలన పటము (వస్త్రము) గాని పటమువలన ఘటముగాని పుట్టఁజాలదని భావము.)

3. రెంటివలనఁగాని పుట్టఁజాలదు. అనఁగా ఘటపటములవలన మఱొక ఘటము గాని, మఱొకపటముగాని పుట్టఁజాలదు. ఆట్లు పుట్టునని చెప్పుట లోకవిరుద్ధ మగుచున్నది.

పూర్వ:—మృత్తువలన ఘటము, తండ్రివలన పుత్త్రుఁడును పుట్టుచుండుట లోకప్రసిద్ధముగా నుండలేదా ?

సమా:—నీవు చెప్పినది సత్యమే. పుట్టుచున్నాఁడని అనుభవము తద్వాచకమగు శబ్దము మూఢులకు నిత్యముగానే తోఁచుచున్నది. వివేకులగువార లీశబ్దప్రత్యయములు సత్యములా? లేక మిథ్యాభూతములా? యని విమర్శించుచున్నారు. విమర్శించి చూచిన పిదప మూఢులయొక్క అనుభవమందున్న శబ్దప్రత్యయములకు విషయమగు ఘటపుత్రాది లక్షణ మగువస్తువు శబ్దమాత్రమే యనియు, వాస్తవముగాదనియు, 'వాచారంభణం వికారో నామధేయం' అను శ్రుతివలన సిద్ధించుచున్నది. ఆవస్తువు సత్తు ఐనయెడల మృత్తికవలెను తండ్రివలెను దానికి పుట్టుకయే యుండదు. లేక అసత్తు ఐనయెడల కుండేటికొమ్మువలె పుట్టనే పుట్టఁజాలదు. సత్ అసత్తు అని చెప్పినయెడల పరస్పరవిరుద్ధధర్మములు గల సదసత్తులు రెండును ఒక్కచోటనుండుట యసంగతము కావున అట్టిది పుట్టనే పుట్టఁజాలదు.

ఏవిధముగా విమర్శించిచూచినను ఏవస్తువుగాని వాస్తవముగ పుట్టుటయే లేదని మే మొనర్చిన ప్రతిజ్ఞయే సిద్ధాంతిత మగుచున్నది.

మఱియు పుట్టుటయే పుట్టుచున్నదని క్రియాకారకఫలైకత్వమును వస్తువునకు క్షణికత్వమును అంగీకరించువారిపక్షము (బౌద్ధులసిద్ధాంతము) న్యాయవిరుద్ధము కావున వారిపక్షమును దూరముగా త్రోసివేయవలయును. (వస్తుక్షణికత్వమును చెప్పునట్టి వారి పక్షము న్యాయవిరుద్ధ మెట్లనఁగా) ఈవస్తువు యిట్టిదని తెల్పిన యుత్తరక్షణమునందే ఆవస్తువు నశించుచున్నందువలనను అనుభూతముకాని వస్తువుయొక్కస్మృతి అసంభవ మగుటవలనను క్షణికవాదము న్యాయవిరుద్ధము.

వివరణము:—పదార్థమునకు వాస్తవముగ పుట్టుక లేదనువిషయమునుగూర్చి ఆక్షేపవిధములుగా శంకించి వానికి సమాధానము చెప్పఁబడినది.

గౌ. కా. ౫౩.

మూ. హేతుర్న జాయతేఽనాదేః ఫలం చాపి స్వభావతః,

ఆదిర్నవిద్యతే యస్య తస్య హ్యాదిర్నవిద్యతే. ౩౩

పద. హేతుః న జాయతే అనాదేః ఫలం చ అపి స్వభావతః, ఆదిః న విద్యతే యస్య తస్య హి ఆదిః న విద్యతే. ౩౩

టీ. హేతుః = (ధర్తాధర్తాది) హేతువు, అనాదేః = అనాది యగు ఫలము (దేహాదిసంఘాతము) వలన, నజాయతే=పుట్టుటలేదు. ఫలంచ అపి = ఫలమును: (అనాదేః = అనాదియగు హేతువునుండి) స్వభావతః = స్వభావముగా = స్వయముగా (నజాయతే = పుట్టుటలేదు.) యస్య=దేనికి, ఆదిః = కారణము, నవిద్యతే = లేదో, తస్య = దానికి, ఆదిః హి = ఆదియును, (అనఁగా జన్మమును) నవిద్యతే హి = ఉండదుగదా.

తా. హేతుఫలములకు అనాదిత్వమును అంగీకరించుసట్టి నీసిద్ధాంతమునందు నీవు తప్పక హేతుఫలములకు జన్మము లేదనియే అంగీకరించి తీరవలయును. ఎట్లనఁగా ఆదిరహితమగు ఫలమువలన హేతువు పుట్టఁజాలదు. పుట్టనిదియు, అనాదియు నగు ఫలమునుండి హేతువు పుట్టుచున్నదని నీవు చెప్పుటయే లేదుగదా. అట్లే ఆదిలేనట్టిదియును అనాదియును అజమును అగు హేతువునుండి స్వభావముగ నిర్నిమిత్తముగ ఫలము పుట్టుచున్నదనువిషయమునుకూడ నీ వంగీకరింపవుగదా? కనుక నీవు హేతుఫలములకు అనాదిత్వము నంగీకరించుచున్నావనియే సిద్ధాంతము. అనాదిత్వము నంగీకరించుటయనఁగా హేతుఫలములకు జన్మము (పుట్టుక) లే దని అంగీకరించుటయే. లోకమునందు కూడ దేనికి ఆది యనఁగా కారణములేదో దానికి జన్మమేలేదని ప్రసిద్ధి యున్నది. కారణము గలదానికే అది—అనఁగా జన్మము అంగీకృతముగాని కారణములేనిదానికి జన్మమంగీకృతము గాదు.

గౌ: కా. ౩౪.

మా. ప్రజ్ఞప్తే స్సనిమిత్తత్వమన్యథా ద్వయనాశతః,
సంక్లేశస్యోపలబ్ధేశ్చ పరతంత్రాస్తితా మతా. ౩౪

పద. ప్రజ్ఞప్తేః సనిమిత్తత్వం అన్యథా ద్వయనాశతః, సంక్లేశస్య ఉపలబ్ధేః చ పరతంత్రాస్తితా మతా. ౩౪

టీ ప్రజ్ఞప్తేః = ప్రజ్ఞానము అనఁగా శబ్దాదివిషయప్రతీతి, సనిమిత్తత్వం = సకారణము, అన్యథా = సకారణముకానియెడల, ద్వయనాశతః = ద్వైతదర్శనము నకు నాశనము సంభవించును. సంక్లేశస్య = కష్టము యొక్క, ఉపలబ్ధేఃచ=పొందఁబడుట వలనను, పరతంత్రాస్థితా = (జ్ఞానవ్యతిరేకముగ బాహ్యార్థముగలదను)పరులయొక్క సిద్ధాంతమును అంగీకరించుట, మతా = అభిమత మగుచున్నది.

తా. ఇంతకుముందు చెప్పినవిషయమును స్థిరీకరించుటకుగాను తిరిగి ఆక్షేపించు చున్నారు:—ప్రజ్ఞాన మనఁగా ప్రజ్ఞప్తి - శబ్దాదివిషయపరిజ్ఞానము. ఆవిషయపరి జ్ఞానము సనిమిత్తమే. నిమిత్త మనఁగా కారణము—విషయము. ప్రజ్ఞప్తి స్వాత్మవ్యతి రిక్తవిషయము గలదని మేము ప్రతిజ్ఞచేయుచున్నారము. ప్రజ్ఞప్తి యనఁగా శబ్దాది ప్రతీతి; అది నిర్విషయముగా నెన్నటికి నుండఁజాలదు. ఆప్రజ్ఞప్తి సనిమిత్తమేకాని నిర్విషయ మెన్నటికి కాఁజాలదు. ప్రజ్ఞప్తి సనిమిత్తముకానియెడల శబ్దస్పర్శ నీలపీత లోహితాదిరూపమగు ద్వైతప్రపంచమునకు నాశనము సంభవించును. నీలపీతలోహితాది ద్వైతప్రపంచము ప్రత్యక్షదృష్టమగుచుండుటచేత ఇందులకు అభావము నంగీకరింప వలనుపడదు. ప్రత్యయ వైచిత్ర్యములు రెండును గనంబడుచుండుటవలన—నీల పీత లోహితాది వైచిత్ర్యభేదము సర్వానుభవగమ్యముగ నున్నందువలనను పరతంత్రాస్థి యత్వము నంగీకరించినవార మగుచున్నారము. పరతంత్ర మనఁగా అన్యులసిద్ధాంతము, వారిసిద్ధాంతము నంగీకరించుట పరతంత్రాస్థియము. జ్ఞాన వ్యతిరిక్తముగ—తద్భిన్నముగ బాహ్యపదార్థములున్నవను ఇతరులసిద్ధాంతము నంగీకరించుట యగుచున్నది. ప్రజ్ఞప్తి ప్రకాశమాత్రస్వరూపమే కావున నీలపీతాది బాహ్యపదార్థవైచిత్ర్య సంబంధముచేతనే నానావిధవైచిత్ర్యము సంభవింపవలయును గాని స్వభావముగ నానావిధవైచిత్ర్యము సంభవించుననుట యుక్తము కాఁజాలదు. నీలలోహితాద్యుపాధిసంబంధముచేతనే స్ఫటి కమునకు నీలలోహితాదిమత్త్వము కలుగుట లోకానుభవసిద్ధముకాని స్వయముగా సంభవించుచుండుట యెచ్చటను అనుభవగోచరముగాలేదు. మఱియు జ్ఞానవ్యతిరిక్తముగ బాహ్యార్థము గలదనుటకు మఱొకహేతువును చూపుచున్నారము. సంక్లేశ మనఁగా దుఃఖము, అగ్నిదాహాదినిమిత్తముచేత దుఃఖము కలుగుచుండుట అనుభవసిద్ధముగ నున్నది. అందువలన విజ్ఞాన వ్యతిరేకముగ అగ్న్యాది బాహ్యపదార్థము లున్నట్లే అంగీకరించి

తీరవలయును. విజ్ఞానమే దుఃఖరూప మని చెప్పుటయు యుక్తముకాదు. తద్వ్యతిరిక్తమయిన స్థలములందు—అనఁగా దాహాదినిమిత్తముగాక చందనలేపనాదిస్థలములందు ఆట్టి దుఃఖవిజ్ఞానము గనంబడుటలేదు. కనుక విజ్ఞానభిన్నముగ బాహ్యపదార్థములున్నవని యంగీకరింపవలయును.

గౌ. కా. ౩౫.

మూ. ప్రజ్ఞప్తే స్స నిమిత్తత్వమిష్యతే యుక్తిదర్శనాత్,
నిమిత్తస్యా నిమిత్తత్వమిష్యతే భూతదర్శనాత్. ౩౫

పద. ప్రజ్ఞప్తేః సనిమిత్తత్వం ఇష్యతే యుక్తిదర్శనాత్, నిమిత్తస్య అనిమిత్తత్వం ఇష్యతే భూతదర్శనాత్. ౩౫

టీ. యుక్తిదర్శనాత్ = యుక్తిప్రమాణము గనంబడుచుండుటచేత, ప్రజ్ఞప్తేః= ప్రజ్ఞప్తికి, సనిమిత్తత్వం = నిమిత్తముగలది యనువిషయము, ఇష్యతే = (నీచేత) అంగీకరింపఁబడుచున్నది. భూతదర్శనాత్ = పరమార్థజ్ఞానమువలన, నిమిత్తస్య = నిమిత్తమునకు, అనిమిత్తత్వం=నిమిత్తములేక పోవుట, ఇష్యతే=(మాచేత) అంగీకరింపఁబడుచున్నది.

తా. (బాహ్యార్థవాదియొక్క సిద్ధాంతమును నిషేధించుచున్నారు:-) ప్రజ్ఞప్తి నిమిత్తసహితము: అనువిషయమును ప్రత్యయవైచిత్ర్యదర్శనము, అగ్నిదాహాదికమువలన కష్టానుభవముకలుగుట మున్నగుప్రమాణముల వలన నీవు అంగీకరించుచున్నావు గదా. సరి అట్లయిన అదేమాటమీఁద నుండుము. బాహ్యపదార్థమున్నదని చెప్పుటకు నీకు కారణము యుక్తియే, మేముమాత్రము పరమార్థదర్శనమువలన ఘటాది బాహ్యపదార్థములకు అనాలంబనత్వమును, అనిమిత్తత్వమును వైచిత్ర్యాహేతుత్వమును అంగీకరించెదము. పరమార్థరూపభూతమయిన మృద్రూపదర్శనము కలిగినప్పుడు అశ్వమునకంటె భిన్నముగ మహిషమున్నటుల మృద్భిన్నముగ ఘట మనునది యుండుటలేదుగదా. తంతువ్యతిరేకముగా పటమును, అంశువ్యతిరేకముగాఁ దంతువులను లేనటుల నుత్తరోత్తరముగ పరమార్థభూతమగు వస్తువుయొక్క యథార్థజ్ఞాన ముత్పన్నమైనప్పుడు తద్భిన్నముగ విషయమేమియు లేకపోవును. ("నిమిత్తస్యా నిమిత్తత్వ ముచ్యతే భూతదర్శనాత్" ఉత్తరార్ధమునందున 'భూతదర్శనాత్' అని పదచ్ఛేదమొనర్చి వైయర్థము చెప్పఁబడినది. ఇఁక

'అభూతదర్శనాత్' అని పదచ్ఛేదముచేసి యర్థాంతరము చెప్పఁబడుచున్నది:—) అభూతదర్శనమువలన—అనఁగా రజ్జ్వాదికమునందు సర్పము మున్నగువానివలె భ్రాంతి దర్శనమువలన అనిమిత్తత్వ మేర్పడెను. భ్రాంతిదర్శనముచేత బాహ్యార్థమునకు అనిమిత్తత్వమును అంగీకరించి తీరవలయును. భ్రాంతిలేని కాలమునందు రజ్జు సర్పము లేనటుల విషయములుకూడ నుండఁజాలవు. నిద్రించినవానికి సమాహిత చిత్తునకు ముక్తునకు భ్రాంతిదర్శనము లేదు కావున వానికి అత్మవ్యతిరేకముగ బాహ్య పదార్థములే గనంబడుట లేదు. ఒకానొకవస్తువునుగూర్చి పిచ్చివానికిఁ గలుగునట్టిభావన వలెనే మంచివానికిఁగూడ అదేరీతిగఁ గనంబడజాలవుగదా. ఇందువలన ద్వ్యయదర్శనము సంశ్లేషోపలబ్ధి బాహ్యపదార్థాస్తిత్వమునకు గమక మను విషయము నిరాకరింపఁబడినది.

కా. కా. ౩౬.

మూ. చిత్తం న సంస్పృశత్యర్థం నార్థాభాసం తథైవ చ,
అభూతో హి యతశ్చార్థో నార్థాభాసస్తతః పృథక్. ౩౬

పద. చిత్తం న సంస్పృశతి అర్థం న అర్థాభాసం తథా ఏవ చ, అభూతః హి యతః చ అర్థః న అర్థాభాసః తతః పృథక్. ౩౬

టీ. చిత్తం=చిత్తము, అర్థం = బాహ్యపదార్థమును, న సంస్పృశతి = తాఁకుట లేదు, తథా+ఏవ+చ=అదేవిధముగా, అర్థాభాసం=అర్థాభాసమును గాని, న=స్పృశించుట లేదు. యతః=ఎందువల్లననఁగా, అర్థః=బాహ్యపదార్థము, అభూతః హి=(స్వప్నపదార్థము వలెనే) అభూతము - (లేనిది) గదా, తతః = అందువలన, పృథక్ = చిత్తమునకంటె వేఱుగా అర్థాభాసః = అర్థాభాసమును, న = లేదు.

తా. బాహ్యార్థము లేదుకావున చిత్తము అట్టిబాహ్యార్థమును స్పృశించుటయే లేదు. పదార్థమును తాకకపోవుటయేగాదు, పదార్థాభాసమునుకూడ చిత్తముస్పృశించుట యేలేదు. స్వప్నమునందు చిత్తము బాహ్యపదార్థము వెలుల స్పృశించుటలేదో అదే విధముగ జాగరితదశయందును చిత్తము పదార్థమునుగాని పదార్థాభాసమునుగాని స్పృశించుటయే లేదు. చిత్తమే ఘటపటాది బాహ్యపదార్థరూపమున గనంబడుచున్నది కాని చిత్తముకంటె వేఱుగ నేమియుం లేదు.

గౌ. కా. ౨౭.

మూ. నిమిత్తం న సదా చిత్తం సంస్పృశత్యధ్వసు త్రిషు,
అనిమిత్తో విపర్యాసః కథం తస్య భవిష్యతి. ౨౭

పద. నిమిత్తం న సదా చిత్తం సంస్పృశతి అధ్వసు త్రిషు, అనిమిత్తః విపర్యాసః కథం తస్య భవిష్యతి. ౨౭

టీ. త్రిషు=మూఁడైన, అధ్వసు (భూత. భవిష్యత్, వర్తమానములను) కాలములందును, సదా=ఎల్లప్పుడు, చిత్తం=చిత్తము, నిమిత్తం=విషయమును, న చ సంస్పృశతి=స్పృశించుటయేలేదు, తస్య = ఆచిత్తమునకు, అనిమిత్తః=నిమిత్తములేని - అనఁగా విషయములేని, విపర్యాసః=మార్పు, అనఁగా భ్రాంతి,¡కథం=ఎట్లు? భవిష్యతి=కాఁగలదు?

తా. యథార్థముగా ఘటాదికమే లేకుండఁగా చిత్తమునకు ఘటాద్యాభాసము కలుగునని చెప్పుటయే విపర్యాసముగ (అనఁగా భ్రాంతిరహితముగ) నుండును. ఆవిషయమును చెప్పవలయును.

సమాధానము:—చెప్పెదము! భూతభవిష్యద్వర్తమానము లనుమూఁడుకాలములందును ఎప్పుడును చిత్తము విషయమును స్పృశించుటయే లేదు. ఒకప్పుడైనను స్పృశించుచున్నయెడల అదియే అవిపర్యాసము. అనఁగా భ్రాంతిలేని పరమార్థదృష్టి, అట్టిపరమార్థదృష్టి యొకప్పుడైనను ఉన్నయెడల ఘటాదినిమిత్తములేనిచోట ఘటాద్యాభాసమును చూచుట విపర్యాసమని చెప్పుట యుక్తముగ నుండును. ఇచ్చట అట్టి సంబంధమేలేదు. చిత్తమునకు విషయములతోడి సంబంధమే యొకప్పుడును లేదు. కావున చిత్తమునకు విపర్యాసము అనిమిత్తముగ నెట్లు కాఁగలదు? అట్టివిపర్యాసమే లేదు. చిత్తముయొక్క స్వభావ మేమనఁగా ఘటాదివిషయము లనునవి వాస్తవముగా లేకయుండఁగా ఉన్నటులభ్రాంతితో చూచుటయే.

వివరణము:—జ్ఞానమునకు సాలంబనత్వము. (అనఁగా గ్రహింపఁదగిన పదార్థాంతరము) లేనప్పుడు అట్టిపదార్థమును ఉన్నట్టుగా తలంచుటయేభ్రాంతి. భ్రాంతియను నది అభ్రాంతికి ప్రతియోగిని (భ్రాంతియొక్క లక్షణమేమనఁగా 'పూర్వదృష్టసదృస్తు స్మరణపూర్వికా భ్రాంతిః' అని భ్రాంతిలక్షణము.) అన్యథా ఖ్యాతియందురు. అన్యథా

ఖ్యాతి=కాలత్రయమునందును జ్ఞానమునకు వాస్తవముగా పదార్థసంబంధము లేకపోయి నను తదాసనాభావము స్ఫురించుట అన్యథాఖ్యాతి యగును.

గౌ. కా. ౩౮.

మూ. తస్మా న్న జాయతే చిత్తం చిత్తదృశ్యం న జాయతే,
తస్య పశ్యంతి యే జాతిం ఖే వై పశ్యన్తి తే పదమ్. ౩౮

పద. తస్మాత్ న జాయతే చిత్తం చిత్తదృశ్యం న జాయతే, తస్య పశ్యంతి యే జాతిం ఖే వై పశ్యన్తి తే పదమ్. ౩౮

టీ. తస్మాత్ = ఆహేతువువలన, చిత్తం=చిత్తము, నజాయతే = పుట్టుటలేదు, చిత్తదృశ్యం = చిత్తముచేత చూడదగినదియును, నజాయతే = పుట్టుటయే లేదు. యే = ఎవ్వరు, తస్య = ఆచిత్తునకు, జాతిం=పుట్టుకను, పశ్యంతి = చూచుచున్నారో, తే = వారు, ఖే = ఆకాశమునందు, పదం = (పక్ష్యాదులయొక్క) పాదప్రక్షేపణ మును, పశ్యంతి వై=చూచుచున్నారు గదా.

తా. ప్రజ్ఞప్తేశ్చ సనిమిత్తత్వం (మాండూక్య. అలాత. కారిక ౩౫ మొదలు కొని ౩౭ కారికవఱకుగల శాస్త్రసిద్ధాంతము విజ్ఞానవాది బౌద్ధసిద్ధాంత మయి యున్నది. బాహ్యార్థవాదులు చెప్పునట్టివిషయమును విజ్ఞానవాదు లగు బౌద్ధులు నిరాకరించునట్టిరీతిని అనుసరించియే యిచట ఆచార్యులవారిచేత (గౌడపాదాచార్యులవారిచేత) అనువాదము చేయఁబడినది. (అనఁగా బాహ్యార్థవాదిసిద్ధాంతమును ఖండించుటకుఁగాను చెప్పఁబడిన విజ్ఞానవాది యగుబౌద్ధుని యభిప్రాయమునే ఆచార్యులవారును అనుమోదించియున్నారు. ఇప్పుడు ఆవిజ్ఞానవాదియొక్క సిద్ధాంతమును ఆచార్యులవారు ఈ కారికతో నిరసించుచున్నారు. ఘటాదికములేకపోయినను చిత్తమునకు ఘటాదికమున్న ట్టుల ఆభాసించునను నిర్ణయమును విజ్ఞానవాదు లంగీకరింతురు. దానిని మేమును భూతదర్శనమువలన (అనఁగా ఆఘటాదికమునకు పరమార్థకారణభూత మగు మృత్తుయొక్క దర్శనమువలన) అంగీకరించియుంటిమి. కనుక ఆచిత్తమునకు జాయమానావభాసత వాస్తవముగా జన్మము లేనప్పుడు కలుగు ననుట యుక్తము. చిత్తదృశ్య మెట్లు పుట్టదో అట్లే చిత్తమును పుట్టుటయే లేదు. ఏవిజ్ఞానవాదు లిట్టిచిత్తమునకు జన్మమును చెప్పుచున్నారో,

ఆట్లే ఆచిత్తమునకు క్షణికత్వమును, దుఃఖిత్వమును, అనాత్మత్వ, శూన్యత్వములనుకూడ వారలు చెప్పుచున్నారు. అప్పుడు అట్టిచిత్తముతో చిత్తస్వరూప మిట్టి దని యెఱుఁగుటకు సాధ్యము కాదు. అట్టివారు ఆకాశమున సంచరించుచున్న పక్ష్యాదికముయొక్క పాద ప్రక్షేపచిహ్నమునుకూడ చూడఁగలరు. అనఁగా విజ్ఞానవాదులు ద్వైతవాదులకంటె మిక్కిలి సాహసికులని భావము. విజ్ఞానవాదు లనంబడుశూన్యవాదులు సర్వముశూన్యమే యని సిద్ధాంతీకరించువారలు కావున తమదర్శననునకే వారు శూన్యత్వమును ప్రకటించుచున్నారు. కావున వీరు సాహసికతరులు. ఆకాశమును పిడికిలితో పట్టుకొనఁ బ్రయత్నించువారితోఁ బోల్పనర్హులు.

గౌ. కా. అ.

మూ. అజాతం జాయతే యస్తాదజాతిః ప్రకృతి స్తతః,
ప్రకృతే రన్యథాభావో న కథంచి ద్భవిష్యతి. ౩౯

పద. అజాతం జాయతే యస్తాత్ అజాతిః ప్రకృతిః తతః, ప్రకృతేః అన్యథా భావః న కథం చిత్ భవిష్యతి. ౩౯

టి. యస్తాత్=ఎందువలన, అజాతం = జన్మములేనిచిత్తము, జాయతే=బ్రహ్మముగా అగుచున్నదో, తతః = అందువలన (అచిత్తమునకు), అజాతిః = పుట్టుకలేకపోవుటయే, ప్రకృతిః=స్వభావమయియున్నది. ప్రకృతేః = అజాతి రూపమయిన ఆప్రకృతికి, అన్యథాభావః=మారుదల, (వ్యతిరేకము) (అనఁగా అజాతికి వ్యతిరేకము-జాతి=పుట్టుక) కథంచిత్ = ఏవిధముగానైనను, న భవిష్యతి=కాఁజాలదు.

తా. ఇదివఱకుచెప్పిన హేతువుల ననుసరించి బ్రహ్మము అజ మనియుఁ (పుట్టుక లేనిది) ఏక మనియు సిద్ధించినది. "బ్రహ్మము, అద్వితీయము, కూటస్థము" అని ఆది యందు ప్రతిజ్ఞాత మొనర్చిన యంశమునకు ఉపసంహారముగ నీకారిక చెప్పఁబడినది. అజాత మయిన చిత్తను బ్రహ్మాకారమును పొందుచున్న దనఁగా జన్మము మాయచేతనే గాని యథార్థముగా లేదు. అనఁగా చిత్తము యొక్క ప్రకృతి—స్వభావము అజాతియే. అజాతరూపమయిన అట్టి ప్రకృతికి అన్యథాభావ మగుజన్మము (పరమార్థమయినది) ఏవిధముగా ఆలోచించినను సిద్ధింపఁజాల దని భావము.

గా. కా. 30

మూ. అనాదేరంతవత్త్వం చ సంసారస్య న సేత్స్యతి,
అనంతతా చాదిమతో మోక్షస్య న భవిష్యతి. 30

పద. అనాదేః అంతవత్త్వం చ సంసారస్య న సేత్స్యతి, అనంతతా చ ఆదిమతః మోక్షస్య న భవిష్యతి. 30

టీ. అనాదేః=ఆదిలేని, సంసారస్య = సంసారమునకు, అంతవత్త్వం = అంతము కలుగుట, నసేత్స్యతి=సిద్ధింపఁజాలదు. ఆదిమతః=ఆదిగల, మోక్షస్య = మోక్షమునకు, అనంతతాచ=అంతము లేకపోవుటయు, న సేత్స్యతి=సిద్ధింపఁజాలదు.

తా. ఆత్మకు సంసారము మోక్షము యథార్థముగాఁ గలవని తలంచు వారి పక్షమునందు మఱొక అసంగతముకూడ కలఁగుచున్న దను విషయము చెప్పఁబడు చున్నది:—

అనాది యగుసంసారమునకు అంతము కలుగుట యనునది ప్రమాణ పూర్వకముగ నెచ్చటను సిద్ధింపఁజాలదు. లోకమునం దెచ్చటను ఆదిలేక అంతము గలపదార్థ మొక్కటియు గనంబడుటలేదు. బీజాంకురసంబంధ నైరంతర్యవిచ్ఛేదము లోకమునందు గనంబడుచున్నదిగదా యని పలుకునెడల అట్లనరాదు. అబీజాంకురములు ఒక్కవస్తువుకాదు కావున ఆవాద మిచట అనుపపన్న మని ఎఱుంగవలయును. అదేవిధముగ మోక్షము విజ్ఞానప్రాప్తికాలమునందు పుట్టుచున్నదను నెడల ఆదిమత్తు-ఆదిగలది యగుచున్నది కావున మోక్షము అనంతము కాఁజాలదు.

గా. కా. 31.

మూ. ఆదావంతే చ యన్నాస్తి వర్తమానేఽపి తత్తథా,
వితథై స్సదృశా స్సంతోఽవితథా ఇవ లక్షితాః. 31

పద. ఆదౌ అంతే చ యత్ న అస్తి వర్తమానే అపి తత్ తథా, వితథైః సదృశాః సన్తః అవితథాః ఇవ లక్షితాః. 31

టీ. యత్ = ఎండమావులతో తుల్యమగు వస్తువు, ఆదౌ = ఆది యందును, అంతే చ = అంతమునందును, న అస్తి=లేదో, తత్ =అయ్యది, (అనఁగా అట్టివస్తువు)

వర్తమానే అపి = వర్తమానకాలమునందును, తథా=అట్లే (లేదు). వితథైఃి = అసత్యము లగు మరుమరీచికాడులతోడి, సదృశాఃిసంతఃి=సమానముగా నున్నవి అయి, అవితథా ఇవ = సత్యములుగా నున్నవానివలె, లక్షితాఃి=(పామరులచేత) చూడంబడుచున్నవి.

తా. ఈకారికయు, దీని పైకారికయు వైతథ్యప్రకరణమునందు ౬, ౭-వ కారికలుగాఁ జెప్పఁబడియున్నవి. సంసారముగాని మోక్షముగాని వాస్తవముగా లేదనియు, భ్రాంతిచేత క్రొత్తగా పుట్టుచున్నటులతోఁచుచున్నవను విషయమును నిరూపించుటకుఁ గాను మఱిల నిచట పఠింపఁబడినవి. కావున పునరుక్తి లేదు. నిత్య, శుద్ధ, బుద్ధ, ముక్త స్వరూపుఁడగు ఆత్మ ఒకప్పుడు బద్ధుఁడును, ఒకప్పుడు ముక్తుఁడును అగుట లేనే లేదు. అతఁడు సదా ముక్తుఁడే. అతనికి జన్మము గాని మరణము గాని లేదు.

వివరణము:—మోక్షమునకు ఆద్యంతములను చెప్పనెడల మరు మరీచికాదులకు గల ఆద్యంతములతో సమానమయిన ఆద్యంతముల నేను చెప్పవలయును గాని వాస్తవముగా చెప్పఁదగదు.

గౌ. కా. 3-౪.

మూ. సప్రయోజనతా తేషాం స్వప్నే విప్రతిపద్యతే,
తస్మా చాద్యంతవత్త్వేన మిథ్యైవ ఖలు తే స్మృతాఃి. 3-౪

పద. సప్రయోజనతా తేషాం స్వప్నే విప్రతిపద్యతే, తస్మాత్ ఆద్యన్తవత్త్వేన మిథ్యా ఏవ ఖలు తే స్మృతాఃి. 3-౪

టీ. తేషాం=జాగ్రత్కాలదృశ్యవస్తువులకు, సప్రయోజనతా = ప్రయోజనము కలిగియుండుట. స్వప్నే=స్వప్నమునందు, విప్రతిపద్యతే = విరుద్ధముగా నుండును. తస్మాత్ =అందువలన, తే=ఆజాగ్రత్పదార్థములు, ఆద్యంతవత్త్వేన=ఆద్యంతములు కలిగియుండుటచేత, మిథ్యాఏవ = మిథ్యాభూతములనియే, స్మృతాఃిఖలు=చెప్పఁబడినవి గదా.

తా. పూర్వపక్షము —స్వప్నదృశ్యములవలెనే జాగ్రద్దృశ్యములును మిథ్యా భూతము లని చెప్పుట యుక్తముగాదు. ఏల యనఁగా జాగ్రద్దృశ్యములగు అన్నపాన వాహనాదులు క్షుత్పిపాసానివారకములయి గమనాగమనాది క్రియలకు సహాయ భూతములయి ప్రయోజనము కలిగియున్నవి. స్వప్నపదార్థముల కిట్టిప్రయోజనము లేదు. కావున స్వప్నపదార్థములవలెనే జాగ్రత్పదార్థములుకూడ అసత్యములని చెప్పఁగూడదు.

సమాధానము:—అట్లనుట తగదు. జాగ్రద్దృశ్యములగు అన్నపానీయాదులకు గల సప్రయోజనవత్త్వము స్వప్నమునందు విరోధించుచున్నది. జాగ్రదవస్థయందు కడుపు నిండ తిని త్రాగి నిద్రించినవాడు ఆకలిదప్పికలచేత పీడింపఁబడినవాఁడయి అహోరాత్ర మంతయు ఉపవసించి తూలిపోవుచున్నటుల కలఁ గనుచున్నాఁడు. అట్లే కలయందు కడుపార భుజించి త్రాగి వినోదము లనుభవించినవాఁడు మేల్కొనినవెంటనే ఱుత్పి పాసలచేత పీడింపఁబడుచున్నాఁడు. జాగ్రద్దృశ్యములకుకూడ స్వప్నమునందు నిష్ప్ర యోజనవత్త్వము అనుభూయమానమగుటచేత జాగ్రద్దృశ్యములుకూడ స్వప్నదృశ్యముల వలెనే మిథ్యాభూతము లని భావము.

వివరణము:—స్వప్నదృశ్యములవలె జాగ్రద్దృశ్యములుకూడ మిథ్యాభూతములే గావున ప్రపంచముగాని జన్మమరణములుగాని వాస్తవముగా లే వనియు, సంసారమున్న దని తలంచుట భ్రాంతియనియు సంసారముగాని మోక్షముగాని లేదనియు పరమార్థము.

గౌ. కా. 33.

మూ. సర్వే ధర్తా మృషా స్వప్నే కాయస్యాంతర్నిదర్శనాత్,
సంవృతేఽస్మిన్ ప్రదేశే వై భూతానాం దర్శనం కుతః 33

పద. సర్వే ధర్తాః మృషా స్వప్నే కాయస్య అన్తః నిదర్శనాత్ సంవృతే అస్మిన్ ప్రదేశే వై భూతానాం దర్శనం కుతః. 33

టీ. స్వప్నే = స్వప్నమునందు, సర్వే ధర్తాః=పదార్థము లన్నియు, కాయస్య= దేహముయొక్క, అంతః = లోపల, నిదర్శనాత్ = కనంబడుటవలన, మృషా=మిథ్యా భూతము లగుచున్నవి. సంవృతే = మిక్కిలి సూక్ష్మమయి నిరవకాశమయిన, అస్మిన్ = ఈ, ప్రదేశే=ప్రదేశమునందు, (బ్రహ్మమునందు) భూతానాం = పదార్థములయొక్క, దర్శనం=దర్శనము, కుతః=ఎచ్చట ?

తా. "నిమిత్తస్యానిమిత్తత్వమిష్యతేఽభూతదర్శనాత్." ర. (అలాతశాంతి. అగి-వ కారిక) అనుచోట చెప్పినవిషయము (జాత్యాభాసం క్రియాభాసం అను రగి-వ కారికవఱకు) క్రమముగ ఈక్రిందికారికలయందు విస్తరించి వివరింపఁబడుచున్నది:—

ఏహేతువుచేత స్వప్నమునందు తోఁచుచున్నట్టి పదార్థములు శరీరము యొక్క లోపలిభాగమునందుఁ గనంబడుటవలన మిథ్యాభూతము లని చెప్పఁబడుచున్నవో ఆ హేతువు జాగ్రత్పదార్థవిషయమునందును తుల్యమే యగుటవలన జన్మాదిరహితమును సంవిన్మాత్రమును అగుతత్త్వ మొక్కటే యను విషయము నంగీకరించి తీరవలయును. దేహాంతర్భాగమునందు తోఁచుటచేత స్వప్నదృశ్యపదార్థములు మిథ్యాభూతములగు నెడల వైరాజదేహమునందు జాగరితమయినదంతయుఁ గనంబడుచున్నది. కావున ఆ జాగరితమునకును మిథ్యాత్వము దుర్వారమే. ఆయాప్రదేశములుండవలసినంత యవకాశములేని దేహాంతర్గతనాడులందు స్వప్నపదార్థములు గనంబడుటచేత ఆవి మిథ్యాభూతము లని నీవు తలంచునెడల అఖండైకరసమును నిరవకాశమును ప్రత్యగ్భూతమును అగు బ్రహ్మమునందు పదార్థములను గాంచుటయు అనుపపన్న మగుచున్నది.

వివరణము:—ఈశ్లోకము వైతథ్య మను ద్వితీయప్రకరణమునందుఁగల.—

వైతథ్యం సర్వభావానాం స్వప్న ఆహుర్మనీషిణః.

అంతస్థానాత్తు భావానాం సంవృత్యైవ హేతునా. వైతథ్య. ౧ కారిక, అను దానితో సమానార్థకము.

గౌ. భా. 3౮.

మూ. న యుక్తం దర్శనం గత్వా కాలస్యానియమాద్గతేః,
ప్రతిబుద్ధశ్చ వై సర్వస్తస్మిన్ దేశే న విద్యతే. 3౮

పద. న యుక్తం దర్శనం గత్వా కాలస్య అనియమాత్ గతేః, ప్రతిబుద్ధః చ వై సర్వః తస్మిన్ దేశే న విద్యతే. 3౮

టీ. గతేః = గమనమునందు, కాలస్య = కాలముయొక్క, అనియమాత్ = నియమము లేకపోవుటవలన, గత్వా=పోయి, దర్శనం=చూచుట, నయుక్తం = తగదు, సర్వః=అందఱు, ప్రతిబుద్ధః చ = మేల్కొన్నవారై, తస్మిన్=ఆ, దేశే=స్థానమునందు, నవిద్యతే = ఉండుట లేదు.

తా. జాగరితకాలమునందు గత్యాగమనకాలములు నియతములు, దేశమును ప్రకారమును నియతముగా నుండును. స్వప్నమునం దన్నినో అట్టి దేశకాలనియమములు

నియతముగా లేనందువలన అప్పు డెచ్చటికయినను బోయి ఆయాపదార్థములను చూచు ననుట యుక్తము కాదు. అదేవిధముగ మరణానంతరము అర్చిరాదిమార్గమున నెచ్చటి కోపోయి బ్రహ్మమును చూచు ననుటయు అయుక్తమే. బ్రహ్మము దేశకాలానవచ్ఛిన్న మగుటచేత అట్టిది పొసగనేరదు. మఱియుం నీప్రదేశమునందుండి స్వప్నమును గాంచు చున్నాఁడో అట్టివాఁడు మేల్కొనిచూడఁగా స్వప్నమును గాంచిన ప్రదేశమునం దుండుటలేదు కావున స్వప్నదృశ్యమునకు మిథ్యాత్వము నంగీకరించుచున్నారు. అదే రీతిగ ఏదేహమునం దేదేశమునం దుండి యెవఁడు సంసారము ననుభవించుచున్నాఁడో వాఁడు బ్రహ్మభావమును పొందినప్పుడు ఆదేహమునందును ఆదేశమునందును ఉండుట లేదు. అనఁగా పరిపూర్ణబ్రహ్మరూపమున నుంటున్నాడుగాని ఏకదేశావస్థితమగు దృష్టి వానికి నుండుటయే లేదుగదా?

వివరణము:—ఈకారికవైతథ్యప్రకరణమునందుఁగల అ-వ కారికతో సమా నార్థక మయినది; ఆకారికను చూడుఁడు:—

కారిక:—అదీర్ఘత్వాచ్చ కాలస్య గతా వేకా న్న పశ్యతి,
ప్రతిబుద్ధశ్చ వై సర్వ స్తస్మిన్నేశే న విద్యతే.

గౌ. కా. 3౫.

మూ. మిత్రాద్యైస్సహ సమ్మన్త్ర్య సంబుద్ధో న ప్రపద్యతే,
గృహీతం చాపి యత్కించిత్ ప్రతిబుద్ధో న పశ్యతి.

ప. మిత్రాద్యైఃసహ సమ్మన్త్ర్య సంబుద్ధఃన ప్రపద్యతే, గృహీతం చ అపి యత్ కించిత్ ప్రతిబుద్ధఃన పశ్యతి. 3౫

టీక. మిత్రాద్యైస్సహ = (స్వప్నమునందు) స్నేహితులు బంధువులు మున్నగు వారితో, సమ్మంత్ర్య = ఆలోచించి, సంబుద్ధఃన = మేల్కొన్నవాఁడై, న ప్రపద్యతే= (స్వప్నమునందు ఆలోచించి నిశ్చయించియున్నదానిని) ఏవిధముగా పొందుటలేదో, (ఆదేవిధముగా ఆస్వప్నకాలమునందు,) గృహీతం = గ్రహించిన, యత్ కించిత్ అపి= హిరణ్యము మున్నగు ఏకొంచెమునైనను, ప్రతిబుద్ధఃన= మేల్కొన్నవాఁడై, న పశ్యతి= చూచుటలేదు.

తా. బంధుమిత్రాదులతోడ అత్యావశ్యకవిషయకములనుగూర్చి ఆలోచించి నటుల కలను గాంచినవాఁడు మేల్కొన్నతరువాత ఆమాలోచనమును యథార్థ మని నమ్మఁజాలఁడు. అదేవిధముగా కలలో కొండంత బంగారము నొకరివ్వఁగా తీసికొన్న వాఁడు మేల్కొని చూచినప్పుడు వానిదగ్గఱ కాసంత అయినను ఆబంగార ముండఁ జాలదు. దేశాంతరమునకుఁ బోయినటుల కలగాంచినవాఁడు మేల్కొన్నప్పుడు తాను కలనుగాంచిన చోటును తానప్పుడు చూచుటలేదు.

వివరణము:—స్వప్నమునందు గాంచిన విషయముల నన్నిటిని విమర్శించిచూచినప్పుడు అవి యసంగతముగా తోఁచుటచేత ఆస్వప్నపదార్థములను మన మెటుల అప్రమాణము లని నిరసించుచున్నారమో అట్లే జాగరితవిషయములందును గమనించవలయు నని యిచట సూచింపఁబడుచున్నది:—

౧. అవిద్యావశుఁడయి జన్మాంతరకృత సుకృతపరిపాకమువలన 'పరమశ్రేయస్సు' మనకు సాధింపఁదగినది. అను సదూహ కలిగి శ్రవణమనననిదిధ్యాసనాదివిషయము లెఱిఁగిన వివేకులతోడఁ గలసి విమర్శించినవాఁడయి అవిద్యానిద్రనుండి విముక్తుఁడయినపిదప అందఱును సర్వదా పరమార్థముగా నిత్యముక్తులే కావున తానాదియం దవిద్యాదశయం దున్నప్పుడు ఆలోచించిన శ్రేయస్సాధనసాధ్యత్వాదికములను వాస్తవ మని తలంపఁడు. అట్టివానికి ముముక్షుత్వము, శ్రవణాదికర్తవ్యత్వము ఈరెండును భ్రాంతియే యని భావము.

౨. స్వప్నమునందు తాను గ్రహించిన హిరణ్యాదికమును జాగ్రద్దశయం దెట్లు పరిగ్రహింపఁడో అట్లే గ్రహింపఁబడిన గురూపదేశము మున్నగువానివలన పొందఁదగిన ఫల మేమియు వానికి వాస్తవముగా లేదు. కావున వాఁడు దేనిని పొందఁజాలఁడు. లేక లోకదృష్టిచేత అన్నపానాచ్ఛాదనాదికములను గ్రహించుచున్నటుల ఇతరులకు తోఁచుచున్నను నేనేమియు చేయుటలేదను దృఢవిశ్వాసముగలవాఁడు కావున ఆయన్నపానాచ్ఛాదనాదికమునందు ఇంచుకేనియు తనకర్తృత్వమును తలంపఁడు.

3. ప్రతిబుద్ధుఁడయినవాఁడు అనఁగా మేల్కొన్నవాఁడు - లేక వివేకము గలవాఁడు అన్యప్రత్యయబాధవలనను శాస్త్రవిద్వదనుభవములకు విరోధ మగుటవలనను

నేదియు స్వసంబంధి యని తలంపఁడు. అతనికి తదితరమయినది అంతయు ఆభాసమాత్ర ముగా తోఁచునేగాని వాస్తవముగామాత్రము తోఁపదు.

గౌ. కా. 36.

మూ. స్వప్నే చా వస్తుకః కాయః పృథగన్యస్య దర్శనాత్,
యథా కాయ స్తథా సర్వం చిత్తదృశ్యమవస్తుకమ్. 36

పద. స్వప్నే చ అవస్తుకః కాయః పృథక్ అన్యస్య దర్శనాత్, యథా కాయః తథా సర్వం చిత్తదృశ్యం అవస్తుకమ్.

టీ. అన్యస్య = (స్వప్నమునందు తిరుగుచున్న శరీరముకంటె) వేఱయిన స్థూల శరీరముయొక్క, దర్శనాత్ = గనంబడుచుండుటవలన, స్వప్నేచ = స్వప్నమునందు (దేహాంతర్గతనాడీసమూహమునందు తిరుగుచున్న), కాయః = శరీరము, అవస్తుకః = యథార్థము కాదు. యథా = ఏవిధముగా, కాయః = (స్వప్నదృశ్యమగు) దేహము యథార్థము కాదో, తథా=అదేవిధముగా, సర్వం=సమస్తమయిన, చిత్తదృశ్యం=జాగరిత మునందుఁ గల) చిత్తదృశ్యమును, అవస్తుకం=యథార్థము కాఁజాలదు.

తా. నిద్రించుచున్నప్రదేశమునందు ఒకదేహము వేఱుగాఁ గనంబడుచుండుట చేత స్వప్నమునం దచ్చటచ్చట తిరుగుచున్నస్వప్నశరీరము యథార్థమయినది కాఁజాలదు. స్వప్నదృశ్యమగు శరీరమువలెనే చిత్తదృశ్యమగునది అంతయు మిథ్యాభూతమేగాని వాస్తవము కాదు. జాగరితముకూడ చిత్తదృశ్యమగునది అంతయు మిథ్యయేగాని వాస్తవముకాదు. జాగరితముకూడ చిత్తదృశ్యమగుటచేతస్వప్నమువలె మిథ్యయే యని భావము.

వివరణము:—నిద్రించుచున్న స్థూలశరీరము నిద్రించుచున్న తావునందే పడి యుండుటచేత స్వప్నావస్థయందు దేహాంతర్గతనాడులందు తిరుగుచు సుఖదుఃఖముల ననుభవించుచున్న స్వప్నదేహము మిథ్యయే గాని పరమార్థము కాఁజాలదు. అదేవిధముగ బ్రహ్మచారి, గృహస్థు, పరమహంసాది శరీరలింగములలో లోకమునందు కొందఱకు మిత్రుఁడుగను, కొందఱకు ద్వేష్యుఁడుగను అగుచు కనఁబడుచుండుటయు మిథ్యయే. ఏలయనఁగా వేఱయిన కూటస్థ బ్రహ్మాఖ్యశరీరానుభవము గనంబడుచున్న దని భావము.

గౌ. కా. 32.

మూ. గ్రహణాజ్జాగరితవత్తద్ధేతుస్స్వప్న ఇష్యతే.
తద్ధేతుత్వాత్తు తస్యైవ సజ్జాగరితమిష్యతే. 32

పద. గ్రహణాత్ జాగరితవత్ తత్ హేతుః స్వప్నః ఇష్యతే, తత్ హేతు త్వాత్ తు తస్య ఏవ సత్ జాగరితం ఇష్యతే. 32

టీ. జాగరితవత్ = జాగరితమునందువలెనే (స్వప్నమందును) గ్రహణాత్ = (విషయములను) గ్రహించుటవల్లను, స్వప్నః = స్వప్నము, తద్ధేతుః = ఆజాగరితము హేతువుగాఁ గలదని, ఇష్యతే=తలంపఁబడుచున్నది. తద్ధేతుత్వాత్ = ఆస్వప్నమునకు హేతువు అగుటవలన, (అనఁగా జాగరితమునందలి విషయదర్శనము స్వప్నమునందలి విషయదర్శనమునకు కారణమగుటవలన) తస్యైవ=అతనికే (అనఁగా స్వప్నమునందలి విషయదర్శనమునకు ద్రష్ట యెవ్వఁడో అతనికే; జాగరితం=జాగరితదృశ్యము, సత్ ఇష్యతే=సద్రూపమగుచున్నది.

తా. జాగరితవస్తువ్రకూడ అసత్తు అనుటకు మఱొక కారణము చెప్పఁబడుచున్నది. జాగరితమునకువలెనే స్వప్నమునకును గ్రాహ్యగ్రాహకభావమున గ్రహణము కలుగుచుండుటవలన స్వప్నమునకు జాగరితము హేతువు అగుచున్నది. అనఁగా స్వప్నము జాగరితకార్యము. ఆహేతువువలన—అనఁగా (స్వప్నము) జాగరితకార్య మగుటవలన స్వప్నద్రష్టకే జాగరితము సద్రూపముగాని తదితరులకుఁ గాఁజాలదు. స్వప్నము స్వప్న ద్రష్టకే సాధారణముగ ఉన్నవస్తువువలెఁ గనంబడుచున్నది. పరమార్థముగా చూచిన అందేమియం వాస్తవముగా నుండునది లేనే లేదు. అట్లే జాగరితము స్వప్నమున కారణము కావున ఆజాగరితమునందలి వస్తువులుకూడ ఆభాసమాత్రములేగాని యథార్థము లయినవి మాత్రము కాఁజాల వని అభిప్రాయము.

వివరణము:—స్వప్నద్రష్టకుమాత్రమే సద్రూపము, తదితరులకు కాదను విషయము యొక్కభావ మే మనఁగా దేవదత్తునకు స్వప్నమువచ్చినటుల భావింతము, ఆదేవదత్తునకే ఆస్వప్నగతవిషయములు యథార్థముగా తోఁచునుగాని యజ్ఞదత్తునకు తత్స్వప్నగత విషయములు వాస్తవములుగా తోఁచవు. దేవదత్తునకు స్వప్నమునందు గనంబడిన

యేనుఁగు యజ్ఞదత్తునకు గనంబడదు. ఒకనికి స్వప్నమునందుఁ గనంబడినవస్తువుకు మఱొకఁడు వాస్తవముగా భావింపఁడు. స్వప్నమును బొందినదేవదత్తుఁడుకూడ జాగ్రద్దశయందు స్వప్నదృష్టగజాదివిషయములను వాస్తవముగఁ గాంచుటలేదు. అదేవిధముగ జాగరితముకూడ స్వప్నమువంటిదే. ఏల యనఁగా జాగరితకార్యమేగదా స్వప్నము. అట్టి జాగరితమునందు గనఁబడునట్టి వస్తువులుమాత్రము అభాసమాత్రముగా వాస్తవములుగా గనంబడుచున్నటుల స్ఫురించుచుండును గాని విచారించిచూచిన అవియు సద్రూపములు మాత్రము కాఁజాలవు.

గౌ. కా. 3౮.

మూ. ఉత్పాదస్యాప్రసిద్ధత్వాదజం సర్వముదాహృతం,
న చ భూతాదభూతస్య సమ్భవోఽస్తి కథంచన. 3౮

పద. ఉత్పాదస్య అప్రసిద్ధత్వాత్ అజం సర్వం ఉదాహృతం, న చ భూతాత్ అభూతస్య సమ్భవః అస్తి కథంచన. 3౮

టీ. ఉత్పాదస్య = పుట్టుక, అప్రసిద్ధత్వాత్ = సిద్ధింపకపోవుటవలన, సర్వం= అంతయు, అజం = అజమని, ఉదాహృతం = చెప్పఁబడినది. భూతాత్ = ఉన్నటువంటివస్తువునుండి, అభూతస్య=లేనట్టిదానియొక్క, సంభవః = పుట్టుక, కథంచన= ఏవిధముగానైనను, న చ = కలుగఁజాలదు.

తా. ఆక్షేపము:—జాగరితవస్తువు స్వప్నమునకు కారణమైనను స్వప్నవస్తువువలె మిథ్యామాత్రము కాఁజాలదు. ఏల యనఁగా స్వప్నవస్తువు అత్యంతచంచలము, జాగరితవస్తువన్నో స్థిరముగ గనంబడుచున్నది.

సమాధానము:—నీవు చెప్పినది సత్యమే. ఎవరికి? అవివేకులకు మాత్రమేసుమా! వివేకవంతులకుమాత్రము కాఁజాలదు. వివేకవంతులెన్నఁడును ఎట్టివస్తువునకైనను ఉత్పత్తియున్నటుల గ్రహింపఁజాలరు. వస్తువునకు ఉత్పత్తి అప్రసిద్ధము. కావున ఉపనిషత్తులందంతట అత్మయే సర్వమనియు, అజమనియుం చెప్పఁబడుచున్నది. 'సబాహ్యాభ్యంతరోహ్యజఃి' మున్నగు ఉపనిషద్వాక్యము లీవిషయమునేగదా బోధించుచున్నవి. 'సత్తయిన జాగరితమునుండి అసత్తగుస్వప్నము పుట్టుచున్న దని తలంచునెడల అది యసంగత మగు

చున్నది. లోకమునం దెచ్చటను భూతము—అనఁగా విద్యమాన మయినదాని వల్లనుండి అభూతమయినది—అనఁగా అసత్తయినది పుట్టుటకు దృష్టాంతము గనంబడుట లేదు. అసత్తయిన శశవిషాణము (కుందేటికొమ్ము) నుండి సత్తయిన పదార్థము సంభవించుట యెట్లులేదో అట్లే సత్పదార్థమునుండి అసత్పదార్థ మెన్నటికిని పుట్టఁజాలదు.

గౌ. కా. 3౯.

మూ. అసజ్జాగరితే దృష్ట్వా స్వప్నే పశ్యతి తన్మయః,
అసత్స్వప్నేఽపి దృష్ట్వా చ ప్రతిబుద్ధో న పశ్యతి. 3౯

పద. అసత్ జాగరితే దృష్ట్వా స్వప్నే పశ్యతి తన్మయః, అసత్ స్వప్నే అపి దృష్ట్వా చ ప్రతిబుద్ధః న పశ్యతి. 3౯

టీ. జాగరితే = జాగరితమునందు, అసత్ = కల్పితమగు అసద్వస్తువును, దృష్ట్వా = చూచి, తన్మయః = తన్మయుఁడై, స్వప్నే = స్వప్నమునందు, పశ్యతి = చూచుచున్నాఁడు. అపిచ = మఱియు, స్వప్నే = స్వప్నమునందు, అసత్ =అసత్పదార్థమును, దృష్ట్వా = చూచి, ప్రతిబుద్ధః = మేల్కొన్నవాఁడై, నపశ్యతి = చూచుట లేదు.

తా. ఆక్షేపము:—స్వప్నము జాగరితకార్య మని నీవే చెప్పితివిగదా. ఇట్లుచెప్పిన నీవు పుట్టుక అప్రసిద్ధ మనుట యుక్తముకాదు.

సమాధానము:—మేము కార్యకారణభావము నేరీతిగ అంగీకరించితిమో ఆవిషయమును వివరించుచున్నారము. లేనిదియు, రజ్జుసర్పము (త్రాడును చూచి పాము అని భ్రమించుట) వలె వికల్పితమును అగు వస్తువును జాగరితమునందు గాంచి తద్భావభావితుఁడయి తన్మయుఁడై స్వప్నమునందు జాగ్రద్దశయందువలెనే గ్రాహ్యగ్రాహక రూపముతో వికల్పించుకొని చూచుచున్నాఁడు. అదేవిధముగ స్వప్నమునందు అసత్తును గాంచి మేల్కొని వికల్పించుకొనక చూడఁడు. అదేవిధముగ జాగరితమునందు చూచియు స్వప్నమునందు ఒకప్పుడును చూడఁజాలఁడు. జాగరితము స్వప్నమునకు హేతువని మేము చెప్పినది పరమార్థమయిన సత్తని మేము చెప్పలేదు. ఇఁకనే మనఁగా స్వప్నము జాగ్రద్వాసనాధీనమని మాత్రము నిరూపించుటకే అట్లు చెప్పితిమి.

గౌ. కా. ౪౦.

మూ. నాస్త్యసద్ధేతు కమసత్ సదసద్ధేతుకం తథా,
సచ్చ సద్ధేతుకం నాస్తి సద్ధేతుకమస త్కుతః? ౪౦

పద. న అస్తి అసద్ధేతుకం అసత్ సత్ అసద్ధేతుకం తథా, సత్ చ సద్ధేతుకం న అస్తి సద్ధేతుకం అసత్ కుతః. ౪౧

టీ. అసత్ = అసత్తు, అసద్ధేతుకం = అసత్తు హేతువుగాఁ గలది, న అస్తి=లేదు. తథా = అదేవిధముగా, సత్ = సత్తు, అసద్ధేతుకం = అసత్తు హేతువుగాఁగలది, తథా = అదేవిధముగాఁ గాఁజాలదు. సత్ చ = సద్వస్తువు, సద్ధేతుకం=సద్వస్తువే హేతువుగాఁ గలిగినది, న అస్తి = లేదు. అసత్ = అసత్తు, సద్ధేతుకం = సద్వస్తువు హేతువుగాఁ గలిగినది, కుతః = ఎచ్చట ?

తా. పరమార్థదృష్టితో విమర్శించి చూచినయెడల దేనికిని ఏవిధముగా ఆఁలోచించి చూచినను కార్యకారణభావము కుదురునటుల తోఁచుట లేదు. ఎట్లనఁగా:—

౧. అసద్ధేతుక మగు అసత్తు లేదు. అనఁగా శశవిషాణాదికము (కుందేటికొమ్ము) ఆకాశపుష్పము మున్నగువానికి కారణము కాఁజాలదు. (కుందేటికొమ్ము లేదు కావున అసత్తగుచున్నది.)

౨. అసద్ధేతుకము (అసత్తుకారణముగాఁగల) అగుసత్తులేదు. అనఁగా శశవిషాణాదికము కారణముగాఁగల ఘటపటాదిక (సత్పదార్థ)ము లేదు.

3. సద్ధేతుక మగు సత్తును లేదు. విద్యమాన మగు ఘటాదికము విద్యమాన మగు ఘటాదికముయొక్క కార్యము గాఁజాలదు.

౪. సద్ధేతుకమగు అసత్తును లేదు.

కావున ఏవిధముగా విమర్శించిచూచినను కార్యకారణభావము కల్పించుటకు శక్యమే కాఁజాలదు. వివేకవంతులగువారలకు దేనికిని కార్యకారణ భావము సిద్ధింపఁజాలదని భావము.

వివరణము:—స్వప్నజాగరితములకు కార్యకారణభావము వ్యవహారదృష్టితోఁ జెప్పఁబడినది గాని తత్త్వదృష్టితో చూచినయెడల కార్యకారణ భావము లేదని నాల్గు

విధములుగా విభజించి నిరసించుచున్నారు. కార్యకారణభావమును నిర్ణయించుటకు పైన గనంబఱిచిన నాల్గువిధములుతప్ప తద్భిన్నమగు మఱొకప్రకారము లేదు. పైనఁ జెప్పిన నాల్గువిధములయిన ప్రకారములలో శూన్యము (అసత్తు) నుండి సత్తయిన ప్రపంచరూప కార్యము పుట్టుచున్నదని చెప్పునట్టి శూన్యవాదుల మతము; సత్తువలన సత్తుపుట్టుచున్నదని వాదించునట్టి సాంఖ్యాదుల మతము; సత్తువల్లనుండి అసత్తయిన కార్యము పుట్టుచున్న దనిచెప్పునట్టి ఏకదేశిమతము నిరాకరింపఁబడినది. అజ్ఞులకు తోఁచుచున్న కార్యకారణ భావము అనిర్వాచ్యము - మాయామయ మని భావము.

గౌ. కా. ౪౧.

మూ. విపర్యాసా ద్యథా జాగ్రదచింత్యాద్ భూతవ త్స్పృశేత్,
తథాస్వప్నే విపర్యాసా ద్ధర్తా ంస్తత్రైవ పశ్యతి. ౪౧

పద. విపర్యాసాత్ యథా జాగ్రత్ అచిన్త్యాత్ భూతవత్ స్పృశేత్, తథా స్వప్నే విపర్యాసాత్ ధర్తా తత్ర, ఏవ పశ్యతి. ౪౧

విపర్యాసాత్ =అవివేకము (లేక భ్రాంతి) వలన, యథా=ఏవిధముగా, జాగ్రత్ = జాగ్రత్కాలమునందు, అచింత్యాత్ =ఊహింపశక్యముకాని, ధర్తా =రజ్జుసర్పాదిపదార్థములను, భూతవత్ = పరమార్థముగా ఉన్నవానివలె. స్పృశేత్ = తాఁకుచున్నాఁడో అనఁగా తలంచుచున్నాఁడో, | తథా=అదేవిధముగా, స్వప్నే =స్వప్నమునందు, విపర్యాసాత్ =భ్రాంతివలన, ధర్తా =ఏనుఁగు మున్నగుపదార్థములను, తత్రైవ=ఆస్వప్నమునందే, పశ్యతి=చూచుచున్నాఁడు.

తా. జాగ్రత్స్వప్నములకు వాస్తవమయిన కార్యకారణభావము కలుగఁజాల దని మఱొకపర్యాయము చెప్పుచున్నాఁడు. భ్రాంతివలన జాగ్రద్దశయందున్నవాఁడు లేనట్టి రజ్జుసర్పాదివిషయములను పరమార్థభూతముగనున్నవానివలె తలంచి భ్రమను చెందు చున్నాఁడు. అదేవిధముగా స్వప్నమునందుకూడా భ్రాంతివలన ఆస్వప్నమునందే, విపరీతములగు హస్త్యాదిపదార్థము లున్నటుల భావించి వానిని తాను చూచుచున్నటులు భావించుచుండును.

వివరణము:—జాగ్రద్దశయందు సైతము భ్రాంతితో రజ్జువునుచూచి సర్ప మని భయంపడునట్టి విషయము అందఱికు ఎట్టుల అనుభవముగా నున్నదో అదేవిధముగా

నున్నదో అదేవిధముగా స్వప్నమునందుకూడ విపరీతములయిన ఏనుఁగు మున్నగుపదార్థము లను ఆస్వప్నమునందే గాంచుచున్నాఁడుకాని జాగ్రద్దశయందు చూచినవానినిగాంచి స్వప్నమునం దాపదార్థములను గాంచుటలే దని భావము.

గా. కా. ౪౨,

మూ. ఉపలమ్భాత్సమాచారా దస్తి వస్తుత్వవాదినాం,
జాతిస్తు దేశితా బుద్ధై రజాతే స్త్రసతాం సదా. ౪౨

పద. ఉపలమ్భాత్ సమాచారాత్ అస్తివస్తుత్వవాదినాం, జాతిః తు దేశితా బుద్ధ్యై ఆజాతేః త్రసతాం సదా. ౪౨

పద. ఉపలంభాత్ = (శ్రుతులం దచ్చటచ్చటను, బ్రహ్మసూత్రములం దచ్చటచ్చటను, సృష్టిని గుఱించిన యంల్లేఖనము) కనంబడుచుండుటవల్లను, సమాచారాత్ =వర్ణాశ్రమాది ధర్మముల యాచరణము జరుపఁబడుచుండుటవల్లను, అస్తివస్తుత్వవాదినాం = వస్తుభావముగల దని దృఢాభినివేశము గలవారికిగాను, బుద్ధ్యై=విద్వాంసులచేత, జాతిః = జాతి—అనఁగా ఉత్పత్తి, దేశితా=చెప్పఁబడినది, (వేదాంత సిద్ధాంతానభిజ్ఞులగుటచేత ప్రథమమునే) అజాతేః = ఉత్పత్తిలేదని చెప్పుటవలన, త్రసతాం = భయంపడువారికిగాను, సదా = ఎల్లప్పుడు (జాతిఃదేశితా=ఉత్పత్తి చెప్పఁబడినది).

తా. తత్త్వదృష్టితో చూచినయెడల వస్తువునకు 'కార్యకారణభావము లేనివిషయమే వాస్తవమయినయెడల అద్వైతవాదులగు వ్యాసాదిమహామహులందఱు ఉత్పత్తిని తమతమగ్రంథములం దేల యుపదేశించిరి? అనువిషయమునకు సమాధానము చెప్పఁబడుచున్నది:—అచ్చటచ్చట (శ్రుతిస్మృతులందు) గనంబడుచున్నందువలనను, వర్ణాశ్రమాదిధర్మములను తాము శ్రద్ధాభక్తులతో ఆచరించుచున్నందువలనను ఈ హేతుద్వయమువలన వస్తుభావము గల దని చెప్పెడి విషయమునందు దృఢాభినివేశము గలట్టియు, శ్రద్ధావంతులయినట్టియు మందవివేకముగల అధికారులకు పురుషార్థ సాధనోపాయార్థము 'ఉత్పత్తి' విషయము చెప్పఁబడినది కావున అట్టి మందాధికారులకు ఉత్పత్తిని అంగీకరింతురుగాక. ఉపనిషత్తత్త్వమును సమగ్ర

ముగ పరీశీలించి యభ్యసించుచున్న వేదాంతులకుమాత్రము అజము, అద్వయము, ఆత్మ యనువిషయమే గోచరింపఁగలదుగాని ఉత్పత్తివిషయము పరమార్థ మనువిషయమే వారికి గోచరింపఁజాలదు. స్థూలబుద్ధులగుటచేత మందాధికారులగు శ్రోత్రియులు, ఉత్పత్తిలేదను విషయమును వినుటకే వారు భయంపడుదురు. ఆత్మానాత్మవివేకరహితు లగుటచేత మందబుద్ధిగలవార లీయుత్పత్తి లేదను విషయమును వినుటతోడనే అది ఆత్మనాశకరమని వారు తలంతురు. ఈవిషయ మీగ్రంథమునందే ఇదివఱకు 'ఉపాయస్సోఽవతారాయ (ఆగమప్రకరణము. ౧౫. శ్లో) అనుచోట చెప్పఁబడినది.

వివరణము:—బ్రహ్మమువల్లనుండే సకలప్రపంచము సృజింపఁబడినదని చెప్పఁబడిన యెడల బ్రహ్మముకంటె భిన్నముగ జగత్తు లేదను జ్ఞానము కలిగి బ్రహ్మమే సర్వ మను జ్ఞానము కలుగును. అట్టిజ్ఞానము కలిగినపిదప ఉపనిషదర్థములు విమర్శించుచు దానిని అభ్యసించెడి వివేకులకు తదభ్యాసపాటవమువలన కూటస్థాద్వితీయ వస్తువివేక దార్ఢ్యమే సిద్ధించునుగాని శ్రుతియుక్తి న్యాయవిరుద్ధమయినఉత్పత్తి వాస్తవ మను భావము కలుగఁ జాలదు. అజ్ఞజనులకు జరమార్థవస్తుప్రాప్త్యుపాయార్థమే భగవతియగుశ్రుతి గౌణముగ అచ్చటచ్చట ఉత్పత్తినిగూర్చి చెప్పిన దని వారే గ్రహింతురు.

గౌ. కా. ౪౩.

మూ. అజాతేస్త్రసతాం తేషాముపలమ్భాద్వియన్తి యే,
జాతిదోషా న సేత్స్యన్తి దోషోఽప్యల్పో భవిష్యతి. ౪౩

పద. అజాతేః త్రసతాం తేషాం ఉపలమ్భాత్ వియన్తియే, జాతిదోషాఃన సేత్స్యన్తి దోషఃఅపి అల్పఃభవిష్యతి. ౪౩

టీ. యే=ఎవ్వరు, ఉపలంభాత్ = (శ్రుతిస్మృతులం దచ్చట గౌణముగ ఉత్పత్తినిగూర్చిన వాక్యములు) గనంబడుటవలనను, (వర్ణాశ్రమాచారాదిధర్మముల నాచరించుటవలనను,) వియంతి = (ఉత్పత్తి గలదు, ద్వైతము గలదు అని) విరుద్ధభావమును పొందుచున్నారో, అజాతేః=ఉత్పత్తిలేదను సిద్ధాంతమునుండి, త్రసతాం=భయంపడు నట్టి, తేషాం=అట్టివారికి, జాతిదోషాఃన = ఉత్పత్తివలన కలిగెడిదోషములు, సేత్స్యంతి= సిద్ధింపవు. అల్పఃదోషఃఅపి = అల్పమయిన దోషమాత్రమే, భవిష్యతి=కాఁగలదు.

తా. ఎవ్వరు శ్రుతిస్మృతులం దచ్చట గౌణముగా చెప్పఁబడిన వాక్యములవల వను, వర్ణాశ్రమాదిధర్మాచరణమువలనను అజాతికి (ఉత్పత్తిలేదని చెప్పునెడల నాస్తికత్వము తమకుకలుగఁగలదని) భయంపడుచు అద్వయాత్మకంటె భిన్నమయిన వస్తువు కలదని ద్వైతబుద్ధిని పొందుచున్నారో అట్టివారలకు అనఁగా అజాతికి భయంపడెడి శ్రద్ధావంతులగు వైదికమార్గాభిలాషులగు ఆస్తికులకు జాతిదోషములు—అనఁగా ఉత్పత్తికల దని విశ్వసించుటచేత సంభవించెడి దోషములు వారి నేమియు చెరుపఁజాలవు. వారు వైదికమార్గమునుండి చ్యుతులుకాక తన్మార్గము ననుసరించియే యున్నారుకావున వారికి నష్టమంతగా నుండదు. వాస్తవసిద్ధాంతము నెఱుంగఁజాలక పోవుటయును ఒక స్వల్ప దోషముమాత్రము వారికి సంభవించును గాని అది స్వల్పదోషమే (కాని పురుషార్థవిఘాతుకమగు) గొప్పదోషముమాత్రము కాజాలదు.

వివరణము:—'ఉదరమంతరం కురుతే అథతస్య భయం భవతి' మున్నగు శ్రుతులవలన బ్రహ్మమునందు తద్వ్యతిరిక్తముగ సృష్ట్యాదివికారజాతమును చూచువారికి భయము కలుగుచున్నది. అను విషయము ఉపనిషత్తులందు చెప్పఁబడినను నీదోషము పురుషార్థమును సమూలంచునంత గొప్పదికాదనియు "న హి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి" అను భగవద్గీతావాక్యముకూడ నీవిషయమునే బోధించుచున్న దనియు గ్రహింపవలయును. ఆమందాధికారులగువారలకు భేదభావమువలన మఱల గర్భవాసక్లేశము కలిగి బ్రహ్మవేత్తలగువారి వంశమునందు జన్మించి ఆజన్మమునందు స్వల్పకాలమునకే వాసనావశమువలన వారు సద్గతిని పొందఁగలరుగాని పురుషార్థమాత్రము వారికి నశింపఁజాల దని భావము.

గౌ. కా. ౪౪.

మూ. ఉపలమ్భాత్సమాచారా న్నాయాహాస్తీ యథోచ్యతే,
ఉపలమ్భా త్సమాచారా దస్తి వస్తు తథోచ్యతే. ౪౪

పద. ఉపలమ్భాత్ సమాచారాత్ మాయాహాస్తీ యథా ఉచ్యతే, ఉపలమ్భాత్ సమాచారాత్ అస్తి వస్తు తథా ఉచ్యతే. ౪౪

టీ. ఉపలంభాత్ = ప్రత్యక్షముగాఁ గనంబడుటవలనను, సమాచారాత్ =

(ఏనుఁగుకు చేసినట్లే బంధన ఆరోహణాది) ధర్మములను చేయుటవల్లను, యథా=ఏవిధముగా మాయావా స్తి=మాయాగజము గజ మని వ్యవహరింపఁబడుచున్నదో, తథా=అట్లే, ఉపలంభాత్ =ప్రత్యక్షముగా గనంబడుటవలనను, సమాచారాత్ =ఉన్నటులభావించుచు మనము చేయుంచున్న వ్యవహారమువల్లను, వస్తు=ద్వైతరూపమయిన వస్తువు; ఉచ్యతే = చెప్పఁబడుచున్నది.

తా. లోకమునందు వస్తువు ఉన్న దని నిశ్చయించుటకు ఉపలంభ, సమాచారములు ప్రమాణభూతము లని ప్రమాణజ్ఞులు నిర్ణయించుచున్నారు కావున, అట్టి ఉపలంభసమాచారములు ప్రకృతమునఁ గలవు కావున ద్వైతము (అద్వైతభిన్నమగు వస్తువు) గల దను శంకకు సమాధానము చెప్పఁబడుచున్నది:—ఉపలంభసమాచారములు అయథార్థమయిన దానియందును లోకమునందు వ్యవహారమునందుఁ గలవు. ఎట్లనఁగా, మాయాగజమును చూడుఁడు. వాస్తవమయిన ఏనుఁగును గూర్చివలెనే మాయాగజమును గూర్చియు లోకమునందు వ్యవహారము తుల్యముగాఁ గలదు. బంధన, ఆరోహణాది ధర్మములనుకూడ, యథార్థమయిన గజమునందువలెనే ఆచరించుచున్నారు. కాని వాస్తవముగా అది యథార్థమయిన గజము మాత్రము కాఁజాలదు. యథార్థమయిన గజమునకు గల ఉపలంభసమాచారములు మాయాగజమునం దున్నను అది వాస్తవమయిన గజము మాత్ర మెటులకాఁజాలదో అదేవిధముగ ఉపలంభ సమాచారములున్నంతమాత్రమున భేదరూపమయిన వస్తువుమాత్రము వాస్తవమయినది యెన్నటికిని గాఁజాలదు. కావున ఉపలంభసమాచారములు ద్వైతవస్తుసద్భావమున కెన్నటికిని ప్రమాణభూతములు కాఁజాల వని యభిప్రాయము.

గౌ. కా. ౪౫.

మూ. జాత్యాభాసం చలాభాసం వస్త్వాభాసం తథైవచ,
అజాచల మవస్తుత్వం విజ్ఞానం శాంతమద్వయమ్. ౪౫

పద. జాత్యాభాసం చలాభాసం వస్త్వాభాసం తథా ఏవ చ, అజాచలం అవస్తుత్వం విజ్ఞానం శాన్తం అద్వయమ్. ౪౫

టీ. జాత్యాభాసం=జాత్యాభాసమయినదియు, చలాభాసం=చలాభాసమైనదియు,

తథైవచ=అటేవిధముగా, వస్త్వాభాసం = వస్త్వాభాసమయినదియు, విజ్ఞానం=విజ్ఞానమగు చున్నది. (పరమార్థముగా విచారించిచూచిన) అజాచలం=అజము, అచలము అయినదియు, అవస్తుత్వం=అవస్తువు అయినదియునగు, ఈవిజ్ఞానమే, శాంతం=శాంతమును, అద్వయం=అద్వయమును, అగుచున్నది.

తా. లోకమునందేదో ఒకసద్వస్తువును ఆధారముచేసుకొని అసద్వస్తువులు ఆరోపితము లగుచున్నవి గదా, అట్లే యిచటకూడ ఏపరమార్థసద్వస్తువును ఆధారముచేసుకొని జాత్యాదు లారోపింపఁబడుచున్నవో అట్టి వస్తు విది యని చెప్పఁబడుచున్నది:— జాత్యాభాసమును, చలాభాసమును, వస్త్వాభాసమును అగు విజ్ఞానమే వాస్తవముగా విచారించిన అజము. అచలము, అవస్తువు, శాంతము, అద్వయము నగుచున్నది.

జాత్యాభాసము='అజాతిసత్ జాతివదివ అభాసత ఇతి జాత్యాభాసం' అనఁగా వాస్తవముగ తనకు జాతి = పుట్టుక లేకపోయినను పుట్టుక ఉన్నదానివలె తోఁచునది జాత్యాభాసము. ఉదాహరణము. దేవదత్తుఁడు పుట్టుచున్నాడన్నట్లు.

చలాభాసము = 'అచలం సత్ చలవదివ అభాసత ఇతి చలాభాసం' స్వయముగ తాను అచల మయినను చలించునట్టిదానివలె తోఁచుట చలాభాసము. ఉదాహరణము. దేవదత్తుఁడు నడుచుచున్నాఁడు.

వస్త్వాభాసము = 'అవస్తుసత్ వస్త్వివ అభాసత ఇతి వస్త్వాభాసం' వస్తువు అనఁగా పదార్థముకాకపోయినను వస్తువువలెఁ గనంబడునది వస్త్వాభాసము. ఉదాహరణము. దేవదత్తుఁడు ఎట్టినివాఁడు పొడగరి.

పరమార్థముగా విచారించిన,

అజము = పుట్టుకలేనిది.

అచలము = చలనములేనిది.

అవస్తువు=వస్తువుకానిది.

శాంతము = ఉత్పత్త్యాది వికారములు లేనిది కావున శాంతము.

అద్వయము = శాంతము కావుననే అద్వితీయ మగుచున్నది.

వివరణము:—అజము, అచలము, అవిక్రియము, శాంతము, అద్వితీయము విజ్ఞాన రూపమునగు **ఆత్మతత్త్వమునందే జాత్యాదితత్త్వము** లారోపితములగుచున్నవనిభావము.

నిమిత్తస్యానిమిత్తత్వ మిష్యతే భూతదర్శనాత్ (ఆగమప్రకరణము ౨౪-వ కారిక.) అను కారికయందుగల విషయము అనఁగా భూతదర్శన మీ ౧౯ కారికలచేత వివరింపఁబడి యీకారికయందు ఉపసంహారము—సమాప్తము చేయఁబడినది.

గౌ. కా. ౪౬.

మూ. ఏవం న జాయతే చిత్తమేవం ధర్మా అజాస్మృతాః,
ఏవమేవ విజానంతో న పతంతి విపర్యయే. ౪౬

పద. ఏవం న జాయతే చిత్తం ఏవం ధర్మాః అజాః స్మృతాః, ఏవం ఏవ విజానన్తః న పతన్తి విపర్యయే.

టీ. ఏవం = ఈవినుకఁ జెప్పిన హేతువువలన, చిత్తం = చైతన్యము, నజాయతే= పుట్టుటయే లేదు. ఏవం=ఈవిధముగా, ధర్మాః=చిత్ప్రతిబింబభూతులగు జీవులును, అజాః= పుట్టుకలేనివా రని, స్మృతాః = చెప్పఁబడుచున్నారు, ఏవం ఏవ = ఈప్రకారముగనే (అనఁగా చైతన్యరూపమగు విజ్ఞానము అద్వయము జాత్యాదిరహితము అని) విజానంతః= తెలుసుకొనుచున్నవారలు, విపర్యయే = విపరీతమయిన సంసారమునందు, న పతంతి= పడరు.

తా. ఇదివఱకు వివరించియున్న హేతువువలన చైతన్యము అనఁగా విజ్ఞాన రూపమగు ఆత్మతత్త్వము పుట్టుటయే లేదు. అదేవిధముగా చిత్ప్రతి బింబభూతులగు జీవులును అజులనియే (అనఁగా పుట్టుకలేనివారనియే) బ్రహ్మవేత్తలు భావించుచున్నారు. చిత్ప్రతిబింబభూతజీవులను గూర్చి చెప్పునపుడు "ధర్మాః" అని బహువచనమును చెప్పుట దేహభేదమునఁనుసరించి అద్వయబ్రహ్మమునకే ఔపచారికముగ చెప్పఁబడినది. ఈచెప్పఁబడిన రీతి ననుసరించి విజ్ఞానస్వరూపమగు ఆత్మతత్త్వము జాత్యాదిరహిత మనియు, అద్వయమనియు నెఱింగినమహాత్ములు తద్భిన్నమగు ఈషణాత్రయమును వదలినవారయి అవిద్యాంధకార సముద్రతుల్యమగు సంసారమునందు మగ్నులు కారు. అనఁగా సంసార కూపమునఁ బడఁజాలరు. "తత్ర కో మోహః కఃశోకఃఏకత్వమనుపశ్యతః" అను శ్రుతి యీవిషయమునే తెలుపుచున్నది.

వివరణము:—మూలకారికయందు "ధర్తా అజా స్మృతాః" అని చెప్పినచోట గల "ధర్తాః" అను బహువచనము వ్యవహారమునందుగల జీవదేహానంత్యత్వమూలకమని ఎఱుంగునది. ఆత్మచైతన్యము అజమని చెప్పఁబడిన విషయ ముపసంహరింపఁబడినది, ప్రతి బింబము యెప్పుడును బింబమునకంటె యెటుల అభిన్న మో అట్లే చిత్ప్రతిబింబభూతమగు జీవసముదాయమును బింబభూతచిన్మాత్రబింబముకంటె అన్యము గా దని భావము.

గా. కా. ౪౭.

మూ. ఋజువక్రాదికాభాసమలాతస్పన్దితం యథా,
గ్రహణగ్రాహకాభాసం విజ్ఞానస్పన్దితం తథా. ౪౭

పద. ఋజువక్రాదికాభాసం అలాతస్పన్దితం యథా, గ్రహణగ్రాహకాభాసం విజ్ఞానస్పన్దితం తథా. ౪౭

టీ. అలాతస్పందితం = అలాతమునొక్కచలనము (అలాత మనఁగా మండెడి కొరవి) యథా = ఏవిధముగా, ఋజువక్రాదికాభాసం = (స్వయముగా అలాతమునందు ఋజువక్రాదిగుణములు లేకపోయినను) ఋజువక్రాది గుణములుగలదానివలె తోఁచుచున్నదో, తథా = అదేవిధముగా, విజ్ఞానస్పన్దితం = విజ్ఞానచలనమును, గ్రహణగ్రాహకాభాసం = గ్రహణ గ్రాహ్యగ్రాహకములు మున్నగు రూపములతో ప్రకాశించుచున్న దానివలె తోఁచుచుండును.

తా. ఇదివఱకు ప్రతిపాదింపఁబడిన పరమార్థదర్శనమే విస్తరించి దృష్టాంతపూర్వకముగ నుపదేశింపఁబడుచున్నది:—లోకమునందు అలాతమును కదలించినయెడల అందు గల అగ్ని ఋజువక్రాదిరూపములుగలదానివలె యెటుల గనంబడుచున్నదో అదేవిధముగ అవిద్యావశముచేత గ్రహణగ్రాహకాభాసరూపము గల దానివలె విజ్ఞానముయొక్క చలనమువలన తోఁచెడి వికల్పముకూడ తోఁచుచుండును. విజ్ఞానము యథార్థముగ అజము అచలము అనువిషయము (అజాచల మవస్తుత్వం విజ్ఞానం శాంతమవ్యయమ్. అలాత శాంతి. ౪౫. శ్లోకమునందు) ప్రతిపాదింపఁబడినది.

వివరణము:—విజ్ఞానము అజము అచలము అని చెప్పినవిషయమును దృష్టాంత పూర్వకముగ నిరూపించుచున్నారు:—ఇచట విజ్ఞానచలన మనఁగా విషయరూపమున

గనంబడుట. ఈశబ్దాదివిషయములను నేను గ్రహించుచున్నా ననుభావ మేర్పడఁగనే ద్వైత మేర్పడును. శబ్దాదివిషయములు గ్రాహ్యము లనంబడును. తద్విషయపరిజ్ఞాత గ్రాహకుఁ డనంబడును. ఇచట చలన మనఁగా అవతారముగాదు. అనఁగా విజ్ఞానము గ్రాహకరూపమున అవతరించుట గాదు. పరిణామమును గాదు (పాలు పెరుగుగ అగుట పరిణామ మనంబడును.) అద్వైతశాస్త్రమునం దీవిజ్ఞానచలనమును వివర్త మని చెప్పు చుందురు.

వివర్తలక్షణము.

అప్రచ్యుతపూర్వస్వరూపస్య (అవివేకతః) అసత్య నానాప్రకారావభాసః వివర్తః = అనఁగా తనయొక్క పూర్వస్వరూపమునకు ఏవిధమయిన మార్పుగాని లోపము గాని లేకపోయినను (అజ్ఞానవశమువలన) అసత్య మయిన నానావిధప్రకారములుగ తోఁచుట వివర్త మనంబడును. ఇట్టి వివర్తము అజ్ఞానమువలన కలుగును. అజ్ఞానమన్నను అవిద్యయన్నను మాయయన్నను ఒక్కటియే. ఉన్నదానిని లేనట్లు భావించుట లేనిదానిని ఉన్నట్లు తలంచుట యనెడి భ్రాంతి అవిద్యవలన కలుగును.

అలాతమునం దున్నయగ్నికి వాస్తవముగ బుజువక్రాద్యాకారములు మున్నగు వానిలో ఒక్కటి అయినను లేకపోయినను అలాతచలనమువలన బుజువక్రాద్యాకారము అగ్నియందున్నటుల అజ్ఞు లెట్లుతలంచుచున్నారో అదేవిధముగా అజము అచలము నగు విజ్ఞానమునకు జాత్యాద్యాభాసములు వాస్తవముగా లేకపోయినను అజ్ఞానులగువారలు జాత్యాద్యాభాసములు విజ్ఞానమున కున్నటుల భావించుచుందురు.

గౌ. కా. ౪౮.

మూ. అస్పందమానమలాతమనాభాసమజం యథా,
అస్పందమానం విజ్ఞానమనాభాసమజం తథా. ౪౮

పద. అస్పందమానం అలాతం అనాభాసం అజం యథా, అస్పందమానం విజ్ఞానం అనాభాసం అజం తథా. ౪౮

టీ. యథా=ఏవిధముగా, అస్పందమానం = చలనము లేని, అలాతం=అలాతము, అనాభాసం = ఆభాసములేనిదియు, అజం=అజమును అగుచున్నదో, తథా = అదేవిధ

ముగా, అస్పందమానం = (ఆవిద్యాసం) చలనములేని, విజ్ఞానం = విజ్ఞానమును, అనాభాసం = ఆభాసరహితమును, అజం=అజమును (అగుచున్నది.)

తా. అస్పందమానము — అనఁగా చలనములేనట్టి ఆయలాతమే బుజువక్రాద్యాకారములు గలది గాకపోవుటచేత అభాసవర్జిత మయినదియు అజమును ఎట్లగుచున్నదో అదేవిధముగా అవిద్యచేత చలించి వివర్తరూపమును పొందెడి విజ్ఞానమును ఆవిద్య నశించినప్పుడు జాత్యాద్యాకారములచేత ఆభాసరూపమును పొందక అజము అచలము నగుచున్నది.

వివరణము:—'విజ్ఞానం శాంతమద్వయం' అలాతశాంతి. ర౫-వ కారికయందు చెప్పినవిషయ మిచ్చట ప్రతిపాదింపఁబడినది. విజ్ఞానము శాంత మనుటకు ఉపపత్తి యీ కారికయందు చెప్పఁబడినది. అలాతమునకు చలనములేనప్పుడు ఆయలాతస్థాగ్ని బుజువక్రాద్యాభాసములు లేక యెట్లుండునో అట్లే అవిద్యాసంబంధము లేనప్పుడు విజ్ఞానమును జాత్యాద్యాభాసములు మున్నగునవి లేక అజముగా నుండునని భావము.

గౌ. కా. ౪౯.

మూ. అలాతే స్పందమానే వై నాభాసా అన్యతోభువః,
న తతోఒన్యత్ర నిస్స్పందా న్నాలాతం ప్రవిశంతి తే.

పద. అలాతే స్పన్దమానే వై న ఆభాసాః అన్యతోభువః, న తతః అన్యత్ర నిస్పందాత్ న అలాతం ప్రవిశన్తి తే. ౪౯

టీ. అలాతే = అలాతము, స్పందమానేవై = సంచలించుచుండఁగా, ఆభాసాః= ఆయాభాసములు, అన్యతో భువః=మఱొకదానివల్లనుండి పుట్టినవి, న=కావు. తతః=ఆ, నిస్స్పందాత్ = సంచలనముకంటె, అన్యత్ర=వేఱయినచోట. న=ఉండుటలేదు. తే= ఆభాసములు, అలాతం = అలాతమును, న ప్రవిశంతి=ప్రవేశించుట లేదు.

తా. (ఆలాతదృష్టాంతమును విజ్ఞానమునకు చెప్పుచున్నారు గదా. అలాతమునకుఁగల బుజువక్రాదులకు అసత్త్వము నెట్లు చెప్పెదరు? అను శంకకు ఇట్టిదని నిరూపించుటకు శక్యముకాకపోవుటచేతనే అసత్త్వమును చెప్పుచున్నా మని ప్రతిపాదింపఁబడుచున్నది:—) అలాతము సంచలించుచున్నప్పుడు బుజువక్రాద్యాభాసములు మఱొక

ప్రదేశమునుండి వచ్చి అలాతమును చేరుటలేదు. ఆయలాతము చలనము లేకయున్నపుడు అలాతముకంటె వేఱుగ బయలువెడలి గనంబడుటలేదు. చలనరహితమయిన అలాతమును ఋజువక్రాద్యాభాసములు ప్రవేశించుటయు లేదుగదా.

వివరణము:—దృష్టాంతభూత మగు అలాతమునందుగల ఋజువక్రాద్యాభాస ములకు ఉపపత్తిలేదని త్రివిధముగ నిట్లు చెప్పఁబడినది:—

౧. అలాతము చలించుచుండఁగా మఱొకచోటినుండి ఋజువక్రాద్యాభాసములు వచ్చి అలాతమును చేరుట లేదు.

ఋజువక్రాద్యాభాసములు దేశాంతరమునందుండి వచ్చి అలాతమును చేరుచున్నటుల ప్రతీతి లేకపోవుటవలన అవి లే వనియే చెప్పవలయును.

౨. ఆయలాతమే చలనవర్జిత మయియుండఁగా దానికంటె వేఱుగా ఆభాసములు గనంబడుచున్నవి యని చెప్పుటకూడ యుక్తము కాదు. అట్టివిషయము ప్రత్యక్ష ప్రమాణవిరుద్ధ మగుచున్నది.

3. ఋజువక్రాద్యాభాసములు అలాతమునందు లయమగుటయు లేదు. ఏలయనఁగా ఆయాభాసములు అలాతో పాదానకములు కావు. స్పందన (చలన) నిమిత్త మగు అలాతము ఆభాసముల కుపాదాన మయినయెడల నిమిత్తాభావమాత్రమున నైమిత్తికాభావము గాన్పింపకపోవలయును. అట్లు కాదు. అనఁగా అలాతస్పందనాభావసమయమునందు ఋజువక్రాద్యాభాసములు అలాతమున నుండవలయును.

ఈ ఉపపత్తిత్రయముచేత అలాతదృష్టాంతమునందుఁ గనంబడుచున్న ఋజువక్రాద్యాభాసములకు మిథ్యాత్వమునే ఒప్పుకొనవలయును.

గౌ. కా. ౫౦.

మూ. న నిర్గతా అలాతాత్తే ద్రవ్యత్వాభావయోగతః,
విజ్ఞానే ఒపి తథైవ స్యు రాభాసస్యావిశేషతః. ౫౦

పద. న నిర్గతాః అలాతాత్ తే ద్రవ్యత్వాభావయోగతః, విజ్ఞానే అపి తథా ఏవ స్యుః ఆభాసస్య అవిశేషతః. ౫౦

టీ. ద్రవ్యత్వాభావయోగతః = వస్తుశ్వము కాకపోవుటవలన, తే = అవి, అలాతాత్ = అలాతమువల్లనుండి, ననిర్గతాః=బయలువెడలలేదు. ఆభాసస్య = ఆభాసము, అవిశేషతః = విశేషము లేకపోవుటవలన, విజ్ఞానే అపి = విజ్ఞానమునందును, తథా ఏవ= అదేవిధముగా, స్యుః=అగుచున్నవి.

తా. ఆబుజువక్రాద్యాభాసములు ద్రవ్యములు—వస్తువులు కాకపోవుటచేత గృహమునుండి సామానులు వెలుపలికి పోవునటుల అలాతమునుండి వెలుపలికి వచ్చుట లేదు. ద్రవ్యముయొక్కభావము, ద్రవ్యత్వము. ద్రవ్యత్వముయొక్క అభావము ద్రవ్యత్వాభావము. ద్రవ్యత్వాభావముయొక్కసంబంధ మిచట 'ద్రవ్యత్వాభావయోగతః, అని నిరూపితము. లోకమునందుకూడ ప్రవేశముగాని నిర్గమముగాని వస్తువునకు కలుగునుగాని అవస్తువునకు కలుగఁజాలదు. ఆభాస ముభయత్రసమానమే గాని విజ్ఞానమునందును జాత్యాద్యాభాసములు విజ్ఞానమునుండి వెడలివచ్చుటయే లేదు.

వివరణము:—బుజువక్రాద్యాభాసములకు నిర్గమప్రవేశము లసంభవములను విషయమును దృష్టాంతముచేత సాధించుచున్నారు. దృష్టాంతభూతమగు అలాతమునందు బుజువక్రాద్యాభాసము లెట్లు మిథ్యాభూతములో అట్లే ఆభాసత్వమునకు విశేషము లేదు కావున దార్ష్టాంతికమగు విజ్ఞానమునందును జన్మాద్యాభాసములు మిథ్యాభూతముల నియే యంగీకరింపవలయును.

గౌ. కా. ౪౧, ౪౨.

మూ. విజ్ఞానే స్పందమానే వై నాభాసా అన్యతోభువః,
న తతోఽన్యత్ర నిస్పందా న్న విజ్ఞానం విశంతి తే. ౪౧

పద. విజ్ఞానే స్పందమానే వై న ఆభాసాః అన్యతోభువః, న తతః అన్యత్ర నిస్పందాత్ న విజ్ఞానం విశన్తి తే. ౪౧

మూ. న నిర్గతాస్తే విజ్ఞానా ద్ద్రవ్యత్వాభావయోగతః,
కార్యకారణతాభావా దత్యంతాచింత్యా స్సదైవ తే. ౪౨

పద. న నిర్గతాః తే విజ్ఞానాత్ ద్రవ్యత్వాభావయోగతః, కార్యకారణతాభావాత్ యతః అచింత్యాః సదా ఏవ తే. ౪౨

టీ. విజ్ఞానే=విజ్ఞానము, స్పందమానే వై-చలనము ప్రారంభించిన దగుచుండఁగా, ఆభాసాః = ఆభాసములు, అన్యతోభువః = మఱొకదానివల్లనుండి పుట్టినవి, న=కావు, నిస్పందాత్ = జ్ఞానము స్థిరరూపమును ధరించుటవలన, తతః అన్యత్ర=ఆవిజ్ఞానముకంటె భిన్నముగ, న=లేవు, తే=ఆయాభాసములు, విజ్ఞానం = విజ్ఞానమును, నవిశంతి = ప్రవేశించుట లేదు. ౫౧

టీ. తే=ఆయాభాసములు, ద్రవ్యత్వాభావయోగతః = ద్రవ్యత్వము కానందువలన, విజ్ఞానాత్ =విజ్ఞానమునుండి, న నిర్గతాః=బయలు వెడలలేదు. యతః=ఏహేతువువలన, కార్యకారణతాభావాత్ = కార్యకారణసంబంధత్వము ఆయాభాసములకు కలుగఁజాలకపోవుటవలన, తే = ఆయాభాసములు, సదైవ=ఎల్లప్పుడు. అచింత్యాః=అచింత్యరూపములు. ౫౨

తా. ఆభాసములయొక్క సాదృశ్యమెట్లనువివరము ప్రతిపాదింపఁబడుచున్నది:— అలాతముతో సర్వవిజ్ఞానము సమానముగా గ్రహించవలయునుగాని విజ్ఞానమునందు జాత్యాద్యాభాసములు దేనివలన కలుగుచున్నవనుటకు సమాధాన మేమనఁగా, ఈవిజ్ఞాన జాత్యాద్యాభాసములకు కార్యకారణత్వసంబంధముగాని - జన్యజనకత్వముగాని అనుపపన్నమగుటవలనను జాత్యాద్యాభాసములు ఆభాసరూపములే యగుటవలనను అవి యెల్లప్పుడును అచింత్యములు.—అనఁగా నిట్టి వని నిర్ణయించుటకు సాధ్యము కానివి. అలాతమునందు వాస్తవముగా బుజువ్రక్త్వాద్యాభాసములు లేకపోయినను ఉన్నట్లుగా నెటులతోఁచుచున్నవో అదేవిధముగా జాత్యాద్యాభాసములు అసత్తులయినను విజ్ఞానమాత్రమున గనంబడుచుండును. విజ్ఞానమాత్రమున తోఁచెడి జాత్యాభాసాదిబుద్ధి మిథ్యగాని పరమార్థము కాజాల దని సముదాయార్థము.

౧. విజ్ఞానము చలించుచుండఁగా జాత్యాద్యాభాసములు మఱొకదానివల్లనుండి బయలువెడలి విజ్ఞానమును చేరుచున్న వని చెప్పుటకు అవకాశము లేదు. ఏల యనఁగా అట్లువచ్చి చేరవచ్చు నను ప్రసిద్ధి యెచ్చటను లేదు.

౨. ఆవిజ్ఞానమే చలనరహిత మయి యున్నప్పుడు ఆవిజ్ఞానముకంటె భిన్నముగ

నెచ్చటను జాత్యాద్యాభాసము లుండుటలేదు. అట్టిప్రతీతి వెనుకటి దానివలెనే దీనికిన్ని శూన్యమే.

3. ఆజాత్యాద్యాభాసములు ఆవిజ్ఞానమును ప్రవేశించుటయులేదు. కేవలమగు విజ్ఞానము జాత్యాద్యాభాసముల కుపాదానభూత మని యెవ్వరును అంగీకరించుటయే లేదు. ఆభాసములు వస్తువులగుటచేత విజ్ఞానమునందు ప్రవేశించుటకుఁగాని అందుండి వెడలివచ్చుటకుఁగాని తగవు.

అట్లయినయెడల జాత్యాద్యాభాసములు విజ్ఞానమునం దున్నటుల ప్రతీతి యెట్లు వచ్చిన దనఁగా ఆది మిథ్యయేగాని వాస్తవము కాఁజాలదు. జాత్యాద్యాభాసములకును విజ్ఞానమునకును లోకమునందు పామరులు తలంచునట్టి కార్యకారణభావము మాయా విలసితమే కాని యథార్థము మాత్రము కాదు.

గౌ. కా. ౫3.

మూ. ద్రవ్యం ద్రవ్యస్య హేతుస్స్యా దన్యదన్యస్య నైవ హి,
ద్రవ్యత్వమన్యభావో వా ధర్మాణాం నోపపద్యతే. ౫3

పద. ద్రవ్యం ద్రవ్యస్య హేతుః స్యాత్ అన్యత్ అన్యస్య చ ఏవహి, ద్రవ్యత్వం అన్యభావః వా ధర్మాణాం న ఉపపద్యతే. ౫3

టీ. అన్యత్ = ఇతరమయిన, ద్రవ్యం = ద్రవ్యము, అన్యస్య ద్రవ్యస్య = వేఱయిన మఱొకద్రవ్యమునకు, హేతుః = కారణము, స్యాత్ చ ఏవ హి = అగునుగదా, ధర్మాణాం = ధర్మములకు-జీవులకు, ద్రవ్యత్వం = ద్రవ్యత్వముగాని, అన్యభావః వా = అన్యభావముగాని, న ఉపపద్యతే = సిద్ధింపఁజాలదు.

తా. ఆత్మతత్త్వము అజమనియుం అద్వయము (రెండవదిలేనిది) అనియు నిర్ణీతమైనది. దానియందు కార్యకారణభావమును కల్పించుటకు ఎవ్వరికిని శక్యము కాదు. ఒకద్రవ్యము మఱొకద్రవ్యమునకును, ఒక అద్రవ్యము మఱొక అద్రవ్యమునకును కారణమగునుగాని దాని కదేకారణము మాత్రము కాఁజాలదు. ఆత్మలకు ద్రవ్యత్వమును గాని అద్రవ్యత్వమునుగాని చెప్పుటకు వలనుపడదు. అట్లున్నయెడల అది మఱొకదానికి

కారణమో కార్యమో కావలసివచ్చును. కావున ఆత్మ ద్రవ్యము కాదు; అద్రవ్యమును కాదు. కనుక అది ఒక దానికి కార్యముగాని కారణముగాని కాఁజాలదు.

వివరణము:—గతశ్లోకమునందు "కార్యకారణతాఽభావాద్యతోఽచింత్యాస్సదైవతే" అసి చెప్పిన విషయమే ఇట వివరింపఁబడినది:—

అవయవద్రవ్యము అవయవిద్రవ్యమునకు ఉపాదానము.

అవయవగుణములు సమానజాతీయములగు అవయవిగుణములందు అసమవాయులుగఁ గనంబడుచుండును. ఇందువలన ఆత్మకు ద్రవ్యత్వము లేదు. ద్రవ్యత్వము లేక పోవుటవలన సమవాయత్వమును లేదు.

గౌ. కా. ౫౮.

మూ. ఏవం న చిత్తజా ధర్మా శ్చిత్తం వాఽపి న ధర్మజం,
ఏవం హేతుఫలాజాతిం ప్రవిశన్తి మనీషిణః. ౫౮

పద. ఏవం న చిత్తజాః ధర్మాః చిత్తం వా అపి న ధర్మజం, ఏవం హేతుఫలాజాతిం ప్రవిశన్తి మనీషిణః.

టీ. ఏవం=ఈవిధముగా, ధర్మాః=బాహ్యధర్మములు, చిత్తజాః=జ్ఞానస్వరూపమగు ఆత్మతత్త్వమునుండి, న=పుట్టలేదు, చిత్తంవా అపి = జ్ఞానస్వరూపమగు ఆత్మతత్త్వమును, ధర్మజం = బాహ్యధర్మమువల్లనుండి పుట్టినది, న = కాదు. ఏవం = ఈవిధముగా, మనీషిణః = విద్వాంసులు, హేతుఫలాజాతిం = హేతుఫలములకు ఉత్పత్తిలేకపోవుటనే, ప్రవిశంతి = నిశ్చయించుచున్నారు.

తా. ఈవిధముగా వెనుకచెప్పిన హేతువువలన ఆత్మవిజ్ఞానమే చిత్తమనియు, అట్టిచిత్తమువల్లనుండి బాహ్యధర్మములు పుట్టుట లేదనియు, బాహ్యధర్మములనుండి చిత్తము పుట్టుటలేదనియు నిశ్చితమగుచున్నది. బాహ్యధర్మములన్నియుం విజ్ఞానస్వరూపాభాసములేగాని వస్తుభూతములు కావు. ఈ వెనుకవివరింపఁబడిన కారణమువలన హేతువువలన ఫలమును, ఫలమువలన హేతువును పుట్టుట లేదు కాఁబట్టి విద్వాంసులు హేతుఫలములకు అజాతినే నిశ్చయించుచున్నారు. అనఁగా ఆత్మమునందు హేతుఫలములు లేవనియే బ్రహ్మవేత్తలు నిశ్చయించుచున్నారు.

గా. కా. ౫౫.

మూ. యావద్ధేతుఫలావేశస్తావ ద్ధేతుఫలోద్భవః.
క్షీణే హేతుఫలావేశే నాస్తి హేతుఫలోద్భవః ౫౫

పద. యావత్ హేతుః ఫలావేశః తావత్ హేతుఫలోద్భవః క్షీణే హేతు ఫలావేశే న అస్తి హేతుఫలోద్భవః. ౫౫

టీ. యావత్ = ఎంతదనుక, హేతుఫలావేశః = హేతుఫలములకు సంబంధించిన యభిమానము నిలిచియుండునో, తావత్ = అంతవఱకు, హేతుఫలోద్భవః = హేతువుయొక్కయు, ఫలముయొక్కయు పుట్టుక కలుగును. హేతుఫలావేశే= హేతువునందును ఫలమునందును గల యభిమానము; క్షీణే=నశించిన దగుచుండఁగా హేతుఫలోద్భవః = హేతుఫలములయొక్క పుట్టుక, నాస్తి=లేదుగదా.

తా. (ఫలమువలన హేతువును, హేతువువలన ఫలమును పుట్టఁజాల వని యిది వఱకు పారమార్థికదృష్టితో నిర్ణయింపఁబడినది. ముముక్షువు లగువారికి హేతుఫలముల యం దభినివేశ మున్నయెడల కలిగెడి యనర్థ మిట్టి దని యిటఁ దెలుపఁబడుచున్నది.)

హేతుఫలములయందు సంలగ్నమైన చిత్తము గలవారల కేమగుననఁగా ధర్మాధర్మ రూప మగు హేతువునకు నేను కర్తను, ఈ ధర్మాధర్ములు నా సంబంధమయినవి, ఆధర్మాధర్మఫలములను నేను కాలాంతరమునం దెచ్చటనో ఏ ప్రాణిరూపముననో జన్మించి యనుభవింపఁగలను అనుదృఢచిత్తము గలుగును. అట్టి చిత్తముగలవాఁడు సంసారమునఁ బడి జన్మమరణముల నందుచుండును. హేతుఫలావేశ మనఁగా ఆత్మయందు హేతుఫలముల నారోపించుకొనుట, ఇది గలంతకాలము హేతుఫలముల పుట్టుక కలుగుచుండును. అనఁగా ధర్మాధర్ములు తదనురూపముగ జన్మమరణములు అనిచ్ఛేదముగ ప్రవర్తింపుచుండును. మంత్రౌషధిబలప్రభావముచేత గ్రహావేశము తొలఁగిపోవురీతిగా అద్వైతదర్శనపరిజ్ఞానము చేత అవిద్యాప్రాదుర్భూతమగు హేతుఫలావేశ మెప్పుడునశించునో అప్పుడు హేతుఫలములకు ప్రాదుర్భావమే కలుగఁ జాలదు.

వివరణము:—హేతుఫలములు వాస్తవముగా నున్న వని భావించునెడల అవి ప్రాదుర్భవించి యనర్థము నొనర్చు ననియుం, వానియందు అభినివేశమే లేనియెడల అవి ప్రాదుర్భవింపఁజాల వనియం భావము.

గౌ. కా. ౫౬.

మూ. యావద్ధేతుఫలావేశస్సంసారస్తావదాయతః,
క్షీణే హేతుఫలావేశే సంసారం న ప్రపద్యతే. ౫౬

పద. యావత్ హేతుఫలావేశః సంసారః తావత్ ఆయతః, క్షీణే హేతుఫలావేశే సంసారం న ప్రపద్యతే.

టీ. యావత్ = ఎంతకాలము, హేతుఫలావేశః = హేతుఫలములయం దావేశమో, తావత్ =అంతపర్యంతము, సంసారః = సంసారము, ఆయతః = విస్తారమగుచుండును. హేతుఫలావేశే = హేతుఫలములయందావేశము, క్షీణే=నశించినదగుచుండగా, సంసారం = సంసారమును, న ప్రపద్యతే = పొందజాలదు.

తా. హేతుఫలోద్భవమువలన కలిగెడిదోషమెయ్యదియో చెప్పబడుచున్నది:— యథార్థానుభవజ్ఞానముచేత హేతుఫలావేశ మెంతవఱకు నశింపకుండనుండునో అంతవఱకు జననమరణరూప మగు సంసారము సాగుచునే యుండును. హేతుఫలాభినివేశమెప్పుడు నశించునో అదిమొదలు సంసారమే కలుగజాలదు.

గౌ. కా. ౫౭.

మూ. సంవృత్యా జాయతే సర్వం శాశ్వతం నాస్తి తేన వై,
సదాభవేన హ్యజం సర్వముచ్ఛేద స్తేన నాస్తి వై. ౫౭

పద. సంవృత్యా జాయతే సర్వం శాశ్వతం న అస్తి తేన వై, సదాభవేన హి అజం సర్వం ఉచ్ఛేదః తేన న అస్తి వై. ౫౭

టీ. సర్వం = అంతయు, సంవృత్యా=అజ్ఞానముచేతనే, జాయతే=పుట్టుచున్నది, తేన=అందుచేత, శాశ్వతం=శాశ్వతమైనది, అస్తి వై=లేదుగదా. సర్వం=అంతయు, సత్ భావేన=సత్తు అగుటచేతను, అజం=అజము, తేన=అజమగు హేతువుచేతను, ఉచ్ఛేదః = నాశనము, న అస్తివై=లేదుగదా.

తా. అజమగు ఆత్మకంటె వేఱయినవస్తువు లేనే లేదని చెప్పితివి గదా. అట్లయిన యెడల హేతుఫలములయొక్కయు సంసారమునుయొక్కయు ఉత్పత్తి వినాశములని నీవు చెప్పుచున్నావే? ఇ దెట్లు పొసగును?

ఆలకింపుము. సంవృతియనఁగా సంవరణము—ఇదియే అవిద్యాసంబంధమగు లౌకిక వ్యవహారము. దీనిచేతనే పుట్టుచున్నది. కావున అవిద్యావిషయమై శాశ్వతమైనది—నిత్యమైనది లేనేలేదు. కనుకనే ఉత్పత్తివినాశలక్షణమగు సంసారము అయతము-అనఁగా విస్తార మని చెప్పఁబడుచున్నది. పరమార్థమయిన సద్భావముచేత అంతయు అజమగు ఆత్మయే కావున ఉత్పత్తిలేదు. ఉచ్ఛేదము లేదు. అనఁగా హేతుఫలప్రాదుర్భావముగాని ఉచ్ఛేదముకాని లేదు.

వివరణము:—ఆత్మతత్త్వము కూటస్థము, అద్వితీయము అనుచు చెప్పి మఱల సంసారోత్పత్తివినాశము లని చెప్పుట యసంగతము గదా యను సంశయమునకు సంసారోత్పత్తివినాశములు అవిద్యావిషయకమగు లౌకికవ్యవహారము ననువదించి చెప్పఁబడినవి కాని పరమార్థములుగా చెప్పఁబడలేదని సమాధానము చెప్పఁబడినది.

వివేకవంతుఁడయినవాఁడు తన పురోభాగమునందున్న త్రాడును చూచి నిర్వికారుఁడై యుండును. మూఢుఁడగువాఁ డాత్రాటిని చూచియే భ్రాంతిచేత సర్ప మని తలంచి భయంపడి పారిపోవును. వివేకి యగువాఁడు మూఢుని చూచి నీవేల భయంపడెదవు? పాముగా దిది త్రాఁడు, అని భ్రాంతుఁ డయిన వానితోఁ జెప్పును. భ్రాంతుఁడయినట్టి మూఢునివాక్యము ననుసరించి వివేకి యగువానివాక్యము నిరాకృత మెట్లు కాఁజాలదో అట్లే పరమార్థకూటస్థాత్మదర్శనము భ్రాంతపామరజనగోష్ఠియందుఁ గల వ్యావహారిక సంసారోత్పత్తి వినాశవచనములచేత నిరాకృత మెన్నటికిఁ గాఁజాలదు.

గౌ. కా. ౫౮.

మూ. ధర్మా య ఇతి జాయన్తే జాయన్తే తే న తత్త్వతః,
జన్మమాయోపమం తేషాం సా చ మాయా న విద్యతే. ౫౮

పద. ధర్మాః యే ఇతి జాయన్తే జాయన్తే తే న తత్త్వతః, జన్మమాయోపమం తేషాం సా చ మాయా న విద్యతే. ౫౮

టీ. యే=ఏ, ధర్మాః=ధర్మములు, (ఆత్మలు) జాయంతే=పుట్టుచున్న వని కల్పించుచున్నారో, తే, ఆని. తత్త్వతః=యథార్థముగా, నజాయంతే=పుట్టుట లేదు. తేషాం = ఆధర్మములయొక్క, జన్మ=పుట్టుక, మాయోపమం=మాయతో సమానమైనది, సా చ = ఆ, మాయా = మాయ, నవిద్యతే = లేనే లేదు.

తా. (సంవృతిచేత-అవిద్యచేత సర్వము పుట్టుచున్న దని వెనుక చెప్పఁబడిన విషయమే యిట వివరింపఁబడుచున్నది:) ఏయాత్మలను-అన్యములయిన ధర్మములను పుట్టుచున్న వని కల్పించుచున్నారో అదియే సంవృతి = అవిద్య యనంబడును. సంవృతి చేతనే ధర్మములు పుటుచున్నవిగా తోఁచుచున్నవి కాని యథార్థముగా అవి పుట్టుటయే లేదు. అవిద్యచేతను అయ్యెడి ధర్మములయొక్క పుట్టుకయనునది మాయాజన్మమువంటిది అని యెఱుఁగవలయును. మాయయనునది వస్తువుగాదు. మాయయనఁగా లేనిది. మాయయనునది లేనిదానియొక్క పేరు.

గౌ. కా. ౪౯.

మూ. యథా మాయామయా ద్బీజాజ్జాయతే తన్మయోఽఙ్కురః,

నాసౌ నిత్యో న చోచ్ఛేదీ తద్వద్ధర్మేషు యోజనా. ౪౯

పద. యథా మాయామయాత్ బీజాత్ జాయతే తన్మయః అఙ్కురః, న అసౌ నిత్యః న చ ఉచ్ఛేదీ తద్వత్ ధర్మేషు యోజనా. ౪౯

టీ. మాయామయాత్ = మాయామయమయిన, బీజాత్ =అంకురమువల్లనుండి, యథా = ఏవిధముగా, తన్మయః=ఆమాయారూప మయిన, అంకురః=మొలక, జాయతే= పుట్టుచున్నదో, అసౌ=ఈయంకురము, నిత్యః=నిత్యమయినది, న చ = కాదు, ఉచ్ఛేదీ = నశించుస్వభావముగలదియు, న చ = కాఁజాలదు. ధర్మేషు = ఆత్మధర్మములవిషయమై, తద్వత్ = దానివలె, యోజనా = చేర్చుకొనవలయును.

తా. ధర్మములయొక్క పుట్టుక మాయోపమము అని చెప్పినందులకు దృష్టాంతము చెప్పఁబడుచున్నది.—మాయామయమయిన మామిడివిత్తనమునుండి మాయామయమయిన మామిడిమొలక యెటుల పుట్టుచున్నదో అదేవిధముగ ఆధర్మములయొక్క పుట్టుకయు మాయామూలకమే. మాయామూలకమగు అంకురము నిత్యముగాదు - ఉచ్ఛేదియును - నశించునదియునుగాదు. అదేవిధముగా ధర్మములయొక్క జన్మ నాశములవిషయమై యోజించవలయును. పరమార్థముగా ధర్మములకు జన్మముగాని నాశముగాని ఉండు ననుట అసంగతము.

గౌ. కా. ౬౦.

మూ॥ నాజేషు సర్వధర్మేషు శాశ్వతా శాశ్వతాభిధా,
యత్ర వర్ణా నవర్తంతే వివేక స్తత్ర నోచ్యతే. ౬౦

పద. న అజేషు సర్వధర్మేషు శాశ్వతాశాశ్వతాభిధా, యత్ర వర్ణాః న వర్తన్తే వివేకః తత్ర న ఉచ్యతే.

టీ. సర్వధర్మేషు = అన్నిధర్మములును, అజేషు = అజములయిన వగుచుండఁగా, శాశ్వతా శాశ్వతాభిధా=శాశ్వతములు, అశాశ్వతములును అని భేదముగా చెప్పుట, న= లేదు. యత్ర=ఏదీనియందు, వర్ణాః=వర్ణసముదాయరూపము లగుశబ్దములు, న వర్తంతే= ప్రవర్తించుట లేదో, తత్ర = దానివిషయమై, వివేకః = వివేకము, న ఉచ్యతే=చెప్పఁ బడుటలేదు.

తా. పరమార్థదృష్టితో చూచినయెడల ఆత్మలు అజములును—(జన్మలేనివి) నిత్యైకరసవిజ్ఞప్తిమాత్ర సత్తగలవి. ఇట్టిమాత్మలందు శాశ్వతములని కాని అశాశ్వతము లనికాని భేదముగలపేరు ప్రవర్తింపఁజాలదు. ఆత్మవస్తువు ఇట్టి దని ప్రకాశింపఁజేయుం టకు తగినశబ్దములులేవు. నిత్య మనిగాని అనిత్య మనిగాని నిర్ణయించిచెప్ప శక్యముకాదు. 'యతో వాచో నివర్తంతే' అను శ్రుతి సైనిషయమునే బలపఱుచుచున్నది.

గౌ. కా. ౬౧, ౬౨.

మూ. యథా స్వప్నే ద్వయాభాసం చిత్తం చలతి మాయయా,
తథా జాగ్రద్ద్వయాభాసం చిత్తం చలతి మాయయా. ౬౧

పద. యథా స్వప్నే ద్వయాభాసం చిత్తం చలతి మాయయా, తథా జాగ్రత్ ద్వయాభాసం చిత్తం చలతి మాయయా. ౬౧

మూ. అద్వయం చ ద్వయాభాసం చిత్తం స్వప్నే న సంశయః,
అద్వయం చ ద్వయాభాసం తథా జాగ్రన్న సంశయః. ౬౨

పద. అద్వయం చ ద్వయాభాసం చిత్తం స్వప్నే న సంశయః, అద్వయం చ ద్వయాభాసం తథా జాగ్రత్ న సంశయః. ౬౨

టీ. యథా=ఏవిధముగా, ద్వయాభాసం = ద్వైతాభాసమును గాంచుచున్న, చిత్తం=చిత్తము, స్వప్నే=స్వప్నమునందు, మాయయా=మాయచేత ప్రేరితమై, చలతి=చలించుచున్నదో, తథా = అదేవిధముగా, జాగ్రద్ద్వయా భాసం=జాగరితమునందు ద్వైతాభాసమును గాంచుచున్న, చిత్తం = చిత్తము, మాయయా చలతి=మాయాప్రేరిత మయి చలించుచున్నది. ౬౧

టీ. అద్వయం=స్వభావముగా అద్వయమయిన, చిత్తం చ = చిత్తము, స్వప్నే=స్వప్నమునందు, ద్వయాభాసం = ద్వైతాభాసము (గలదిగాఁ గనంబడుచున్నది) నసంశయః=ఈవిషయమై సందేహము లేదు. తథా = అదేవిధముగా, జాగ్రత్=జాగరితము నందును (చిత్తం = చిత్తము,) అద్వయం = అద్వయమైనను, ద్వయాభాసం=ద్వైతాభాసమును కలుగఁజేయఁచున్నది.

తా. పరమార్థముగా అద్వయ మగు విజ్ఞానము వాగ్గోచరమాత్ర మై ట్లగునని ఆశంకించి అది వ్యాఖ్యాతయగు వానియొక్క వాక్కునకు గోచరమగుచున్న దని తలంచుట మనస్పందితమాత్ర మేగాని వాస్తవమాత్రము కాఁజాలదు అని చెప్పఁబడుచున్నది:—వాస్తవముగాఁ జూచినయెడల స్వప్నమునందు ద్వైతము లేకపోయినను మాయచేతను ఉన్నదానివలె నెట్లు గాంచుచున్నాఁడో అట్లే జాగరితమునందును చిత్తము ద్వైతాభాసమును గాంచుచున్నది.

చిత్తము వాస్తవముగా చూచిన అద్వయమయినదైనను స్వప్నమునందు మాత్రము ఆభాసద్వైతమును గాంచుచున్నది. అట్లే జాగరితమునందును స్వయముగ అద్వయమైనను ఆభాసముగ ద్వైతమును గాంచుచున్నది. ౬౨

వివరణము:—ఈశ్లోకద్వయమే ఈగౌడపాదీయమాండూక్యకారికలలో అద్వైతప్రకరణమునందు కొలది మార్పుతో నిట్లు గలదు:—

శ్లో. యథా స్వప్నే ద్వయాభాసం స్పందతేమాయయా మనః,
తథా జాగ్రద్ద్వయాభాసం స్పందతే మాయయా మనః. ౨౯
అద్వయం చ ద్వయాభాసం మన స్స్వప్నే న సంశయః,
అద్వయం చ ద్వయాభాసం తథా జాగ్రన్న సంశయః. ౩౦

చిత్తం చలతి—అనుటకు 'స్పందతే మనః' అనియు
చిత్తం స్వప్నే—అనుటకు 'మనః స్వప్నే' యనియు మార్పు.

గౌ. కా. ౬౩, ౬౪.

మూ. స్వప్నదృక్ప్రచరత్ స్వప్నే దిక్షు వై దశసు స్థితౌ,
అండజాత్ స్వేదజాత్వాఽపి జీవాన్ పశ్యతి యాత్ సదా. ౬౩

పద. స్వప్నదృక్ ప్రచరత్ స్వప్నే దిక్షు వై దశసు స్థితౌ, అండజాత్ వా అపి జీవాత్ పశ్యతి యాత్ సదా. ౬౩

మూ. స్వప్నదృశ్చిత్తదృశ్యాభ్యాం న విద్యంతే తతః పృథక్,
తథా తద్దృశ్యమేవేదం స్వప్నదృక్చిత్తమిష్యతే. ౬౪

పద. స్వప్న దృశ్చిత్తదృశ్యాభ్యాం లే న విద్యంతే తతః పృథక్, తథా తద్దృశ్యం ఏవ ఇదం స్వప్నదృక్చిత్తం ఇష్యతే. ౬౪

టీ. స్వప్నే=స్వప్నమునందు, ప్రచరత్ = సంచరించుచున్న, స్వప్నదృక్ = స్వప్నద్రష్ట, దశసు=పది అయిన, దిక్షు = దిక్కులయందు, స్థితౌ = ఉన్న, అండజాత్ =అండజములనుగాని, స్వేదజాత్ వా అపి = స్వేదజములనుగాని, యాత్=ఏ, జీవాత్=జీవులను, పశ్యతి=చూచుచున్నాడో. ౬౩

టీ. తే=(స్వప్నమునందు ఆస్వప్నద్రష్ట చూచుచున్న) ఆజీవులందలు, స్వప్న దృక్చిత్తదృశ్యాభ్యాం=ఆస్వప్నద్రష్టయొక్క చిత్తముమాత్రముచేతనే చూడఁబడుచున్నారు, తతః = (అందువలన) ఆస్వప్నద్రష్టకంటె, పృథక్=వేఱుగా, నవిద్యంతే = ఉండుట లేదు, తథా = అదేవిధముగా, ఇదం=ఈచిత్తమును, తద్దృశ్యం=స్వప్నగతసర్వదృశ్యమును గాంచెడి, స్వప్నదృక్చిత్తం = ఆ స్వప్నద్రష్టయొక్క చిత్తమే అని, ఇష్యతే = ఎఱుంగవలయుఁను. ౬౪

తా. వాగ్గోచరమాత్రమే యగు ద్వైతము అసత్య మనుటకు కారణాంతరము చెప్పఁబడుచున్నది:—స్వప్నమునం దాయాపదార్థములను గాంచునట్టి స్వప్నద్రష్ట స్వప్నప్రపంచమునందు సంచరించుచున్నవాఁడయి పదిదిక్కులందున్న అండజములు

స్వేదజములును అగు నేయేజీవులు సర్వదా స్వప్నమునందు జూచుచున్నాఁడో ఆజీవులందఱు స్వప్నదృక్చిత్తమునకే దృశ్యము లగుచున్నారు. ఆస్వప్నదృక్చిత్తముకంటె భిన్నముగ గనంబడుచున్నవారుమాత్రము కాఁజాలరు. ఆస్వప్నద్రష్టయొక్క చిత్తమే అండజస్వేదజాద్యనేకవిధప్రాణిరూపముగ వికల్పితమయి చూడఁబడుచున్నది. అదేవిధముగా స్వప్నదృశ్యమంతయు ఆస్వప్నద్రష్టయొక్క చిత్తమే, అనఁగా స్వప్నదృష్టితో చూచునప్పుడు స్వప్నద్రష్టకంటె భిన్నముగ చిత్త మనియు, లేక స్వప్నవిషయ మనియుం భేదముమాత్రము వేఱుగా లేదు.

వివరణము:—స్వప్నద్రష్ట యొకఁడనియు, వానిచిత్త మొకటి యనియు, నిటుల వేర్వేఱుగా స్వప్నమునందు ఉన్నటుల మీ కంగీకారమా? యని సందేహించుకొని అట్లు భిన్నముగా లేదనియు, స్వప్నద్రష్ట, ఆద్రష్టయొక్క చిత్తము, ఆ చిత్తదృశ్యములు, ఇవన్నియుం మిథ్యాభూతములగు వికల్పితములేగాన పరమార్థభూతములు కావని చెప్పఁబడినవి.

అండజము లనఁగా గ్రుడ్డువలన పుట్టెడి పక్షులు మున్నగునవి.

స్వేదజము లనఁగా చెమటవలన పుట్టెడి పేలు మున్నగునవి.

ఇది ఉపలక్షణము; జరాయుజములగు పశుమనుష్యాదిప్రాణులు, ఉద్భిజ్జములగు వృక్షములుఁ మున్నగునవికూడ గ్రహింపఁబడుచున్నవి.

గౌ. కా. ౬౫, ౬౬.

మూ. చరత జాగరితే జాగ్ర ద్ధితు వై దశసు స్థితాత,
అండజాత స్వేదజా న్వాఽపి జీవాన్పశ్యతి యా న్సదా. ౬౫

పద. చరత జాగరితే జాగ్రత్ ధితు వై దశసు స్థితాత, అండజాత స్వేదజాత వా అపి జీవాత పశ్యతి యాత సదా. ౬౫

మూ. జాగ్రచ్చిత్తేక్షణీయాస్తే న విద్యంతే తతః పృథక్,
తథా తద్దృశ్యమేవేదం జాగ్రత శ్చిత్తమిష్యతే. ౬౬

పద. జాగ్ర చ్చిత్తేక్షణీయాఃతే న విద్యంతే తతఃపృథక్, తథా తద్దృశ్యం ఏవ ఇదం జాగ్రతః చిత్తం ఇష్యతే. ౬౬

టీ. జాగ్రత్=జాగ్రద్దృష్ట, జాగరితే చరక్ = జాగరితస్థానమునందు సంచరించుచున్నవాఁడై, దశసు దిక్షు = పదిదిక్కులందు, స్థితాక్ = ఉన్న, యాక్ = ఏ, అండజాక్ స్వేదజాక్ వా అపి = అండజములు స్వేదజములు మున్నగునట్టి, జీవాక్ = ప్రాణులను, సదా, పశ్యతివై = ఎల్లప్పుడు చూచుచున్నాఁడో, తే=ఆయండజస్వేదజాది సకలప్రాణులు, జాగ్రచ్చిత్తేక్షణీయాఃి = జాగరితము స్థానమునందుఁ గలచిత్తముచేత మాత్రమే చూడఁదగినవి—అనఁగా తచ్చిత్తవికల్పితమే. తతః పృథక్ = ఆచిత్తము కంటె వేఱుగా, న విద్యంతే = ఉండుటలేదు. తథా=అదేవిధముగా, ఇదం చిత్తం = ఈ చిత్తమును, తద్దృశ్యం = ఆచిత్తదృశ్యమును, జాగ్రతః = జాగ్రద్దృష్టయొక్క సంబంధముగల వని ఇష్యతే=ఎఱుంగఁబలయును.

తా. జాగరితమునందు సంచరించుచున్న జాగ్రద్దృష్ట పదిదిక్కులందుఁగల, అండజ స్వేదజ జరాయుజాదిప్రాణులను చిత్తవ్యతిరిక్తములనుగా ఎప్పుడు చూచుచున్నాఁడో అవి జాగరితమునందలి చిత్తముచేత చూడఁబడినవిగావి వాస్తవముగా ఆజాగ్రద్దృష్ట కంటె వేఱయినవిమాత్రము కావు. ఇది జాగరితదృశ్య మనియు, వానిచిత్త మనియు యెప్పుడు అంగీకరించుచున్నామో ఆజాగరితదృశ్యములగు జీవులును ఆజాగరితచిత్తము కంటె భిన్నులు కాఁజాలరు. ఏలయనఁగా నీజాగరితజీవులును చిత్తముచేతనే చూడఁబడుచున్నారు. స్వప్నమునందుఁ గనంబడుచున్న అండజస్వేదజాది జీవజాతము స్వప్నదృశ్యమగుటచేత అవి స్వప్నద్రష్టకంటె విభిన్నములు కావనియు, తచ్చిత్తవికల్పితము లనియు మనము ఇదివఱకు ఎటుల ప్రమాణములచేత నిర్ణయించితిమో అట్లే యీజాగరితదృశ్య విషయమునందును గ్రహించవలయును.

వివరణము:—జాగరితమునందు మనము చూచుచున్న జీవులు అనుచోటగల జీవశబ్దము లౌకికవ్యవహారగోచరమయిన కార్యకారణసంఘాతాత్మక దేహాదిపరముగ గ్రహింపవలయును.

గౌ. కా. ౬౭.

మూ. ఉభే హ్యన్యోన్యదృశ్యే తే కిం తదస్తీతి నోచ్యతే,
లక్షణాశూన్యముభయం తన్న తేనైవ గృహ్యతే. ౬౭

పద. ఉభే హి అన్యోన్యదృశే తే కిం తత్ అస్తి ఇతి న ఉచ్యతే, లక్షణా శూన్యం ఉభయం తన్మ తేన ఏవ గృహ్యతే. ౬౭

టీ. తే=(జీవులు చిత్తము అనెడి) ఆ, ఉభే = రెండును, అన్యోన్యదృశ్యేహి = ఒకదానిచేత యింకొకటి చూడఁదగినవి. తత్ = అందువలన, అస్తి కిం = వాస్తవముగా ఉన్నవా యేమి? (అనివిచారించునెడల) న ఇతి చ ఉచ్యతే=లేదని చెప్పఁబడుచున్నది. ఉభయం=ఆరెండును, లక్షణాశూన్యం=లక్షణము లేనిదిగా, తన్మ తేన ఏవ = ఆమతము చేతనే, గృహ్యతే=గ్రహింపఁబడుచున్నది.

తా. జీవులు చిత్తము అను నీరెండు చిత్తచైత్యములు - అన్యోన్య దృశ్యములు- ఇతరేతరగమ్యములు. ఒకదానిచేత మఱొకటి పొందఁదగినవని భావము. జీవాదివిషయము లున్నప్పుడే చిత్త మనునది యుండును. చిత్త మున్ననే జీవాదిదృశ్య ముండును. కావున నీజీవ చిత్తములు అన్యోన్యదృశ్యము లని చెప్పఁబడినవి. కావున చిత్తముగాని చిత్త దృశ్యముగాని ఏమియు లేదు.

వివేకియగువాఁడు నీరెంటియందును నేదియు పరమార్థముగా నున్న దనిచెప్పఁ జాలఁడు. స్వప్నమునందు ఏనుఁగుగాని ఏనుఁగుయొక్క చిత్తముగానివాస్తవముగా నున్న వని వివేకి యగువాఁ డెట్లు చెప్పఁజాలడో అట్లే వివేకులగువారలకు జాగరితమునందును ఏమియు లేదనియే అని యభిప్రాయము. ఏల యనఁగా చిత్తము చైత్యము అనునట్టి రెండును ప్రమాణశూన్యములు-అనఁగా లేని వని భావము. ఘటబుద్ధినివదలి ఘటమునుగాని ఘటమునువదలి ఘటబుద్ధినిగాని గ్రహించుట యెట్లు శక్యము కాదో అట్లే ప్రమాణ ప్రమేయ భేదమును కల్పించుటయు యుక్తముగాదు.

గౌ. కా. ౬౮, ౬౯, ౭౦.

మూ. యథా స్వప్నమయో జీవో జాయతే మ్రియతేఽపి చ,
తథా జీవా అమీ సర్వే భవన్తి న భవన్తిచ. ౬౮

పద. యథా స్వప్నమయః జీవః జాయతే మ్రియతే అపి చ, తథా జీవాః అమీ సర్వే భవన్తి న భవన్తి చ. ౬౮

మూ. యథా మాయామయో జీవో జాయతే మ్రియతేఽపిచ,
తథా జీవా అమీ సర్వే భవంతి న భవంతి చ. ౬౯

పద. యథా మాయామయః జీవః జాయతే మ్రియతే అపి చ, తథాజీవాః అమీ సర్వే భవంతి న భవంతి చ. ౬౯

మూ. యథా నిర్మితకో జీవో జాయతే మ్రియతేఽపి చ,
తథా జీవా అమీ సర్వే భవంతి న భవంతి చ. ౭౦

పద. యథా నిర్మితకః జీవః జాయతే మ్రియతే అపి చ, తథా జీవాః అమీ సర్వే భవంతి న భవంతి చ. ౭౦

టీ. యథా=ఏవిధముగా, స్వప్నమయః=స్వప్నమయుఁడగు, జీవః = జీవుఁడు, జాయతే=పుట్టుచున్నాఁడో, అపిచ=మఱియు, మ్రియతే=మరణించుచున్నాఁడో, తథా =ఆదేవిధముగా, అమీ సర్వే జీవాః = మనుష్యాదు లగునీజీవులందఱు, భవంతి = పుట్టుచున్నారు, న భవంతి చ=మరణించుచున్నారు.

టీ. మాయామయః=ఇంద్రజాలవినిర్మిత మాయామయుఁ డగు, జీవః=జీవుఁడు, యథా = ఏవిధముగా, జాయతే = పుట్టుచున్నాఁడో, అపిచ = మఱియు, మ్రియతే= మరణించుచున్నాఁడో, తథా=ఆదేవిధముగా, అమీ=ఈ, సర్వేజీవాః = మనుష్యాది జీవులందఱు, భవంతి = పుట్టుచున్నారు. న భవంతి చ=నాశనమును పొందుచున్నారు.

టీ. యథా=ఏవిధముగా, నిర్మితకః = (ఐంద్రజాలికునిచేత) మంత్రౌషధ్యాది ప్రభావముచేత నిర్మింపఁబడిన, జీవః = జీవుఁడు, జాయతే=పుట్టుచున్నాఁడో, అపిచ= మఱియు, మ్రియతేచ=మరణించుచున్నాఁడో, తథా=అదేవిధముగా, అమీ=ఈ, సర్వే జీవాః = మనుష్యాదిప్రాణులందఱు, భవంతి = పుట్టుచున్నారు, నభవంతి చ=మరణించు చున్నారు.

తా. స్వప్నమయులును, ఐంద్రజాలిక మాయాకల్పితులును—మంత్రౌషధిప్రభా వాదులచేత కల్పితులును అగుప్రాణులు వాస్తవమునకు లేకపోయినను వ్యవహారమునందు మాత్రము వారు పుట్టుచున్నారనియుఁ, గిట్టుచున్నారనియు నెట్లు ప్రతీతి గలదో అదే విధముగా మనుష్యాదిలక్షణములుగల ప్రపంచగతజీవులును పుట్టుచు గిట్టుచునున్నారు. స్వప్నమాయావినిర్మితులగు జీవులు వాస్తవముగాఁ జూచిన ఎట్లు లేరో అట్లే ఈమనుష్యాది జీవులును చిత్తవికల్పనామాత్రులే గాని పరమార్థభూతులు కా రని భావము.

గౌ. కా. ౭౧.

మూ. న కశ్చి జ్జాయతే జీవః సంభవో ఒస్య న విద్యతే,
ఏత త్తు దు త్తమం సత్యం యత్ర కించి న్న జాయతే. ౭౧

పద. న కః చిత్ జాయతే జీవః సంభవః అస్య న విద్యతే, ఏతత్ తత్ ఉత్తమం సత్యం యత్ర కించిత్ న జాయతే.

టీ. కశ్చిత్ = ఒక, జీవః = జీవుఁడును, నజాయతే = పుట్టుట లేదు. అస్య=ఈ జీవునియొక్క, సంభవః = పుట్టుకకుకారణమును, నవిద్యతే=లేదు. యత్ర = ఏబ్రహ్మము నందు, కించిత్ =కొంచెమును, నజాయతే=పుట్టుటలేదో, తత్ = ఆ, ఏతత్ =ఈవిషయమే, ఉత్తమం = శ్రేష్ఠమయిన, సత్యం = సత్యమయిన సిద్ధాంతము.

తా. జీవులగువారలకు కలుగుచున్నవని చెప్పఁబడిన జన్మమరణములు మున్నగునవి యన్నియు స్వప్నాదికమునందుఁ గలజీవులకు కలుగుచున్న జన్మమరణాదికమువలెనే వ్యవహారమునందును జరుగుచున్నవిగాని పరమార్థముగా జన్మముగాని మరణముగాని జరుగుటయే లేదు. ఉత్తమమయిన ఉపనిషత్సిద్ధాంత మేమనఁగా, జీవుఁ డెవ్వఁడును పుట్టుటయే లే దనుట. తక్కినవిషయము ఇదివఱకే వివరింపఁబడినది.

వివరణము:—ఈశ్లోకము ఈమాండూక్యకారికలలో అద్వైతప్రకరణాంతమునందుకూడ ఇట్లే చెప్పఁబడినది:—

శ్లో. న కశ్చి జ్జాయతే జీవ స్సంభవోఒస్య న విద్య తే,
ఏత త్తదు త్తమం సత్యం యత్ర కించి న్న జాయతే.

ఆగమప్రకరణము. ౪౮-కారిక. చూ. ౧౮౪, ౧౮౫-పుటలు.

వ్యవహారమును సత్య మని తలంచినయెడల అప్పుడు జీవులకు జన్మమరణాది వికారము లంటునుకాని వ్యవహార మంతయు స్వప్నమువలె మిథ్య యగుటచేత స్వప్న గతజీవ జన్మమరణాదిక మెటుల కాల్పనికమో అట్లే జాగరిత జీవాదివిషయక వ్యవహారము కూడ మిథ్యయేగాని పారమార్థికము—సత్యము మాత్రముకాఁజాలదు. అద్వైతప్రకరణాంతమునఁగల యీకారికయొక్క వివరణమును (చూ. పుట.) గాంచునది.

గౌ. కా. ౭౫.

మూ. చిత్తస్పన్దితమేవేదం గ్రాహ్యగ్రాహకవద్ద్వయం,
చిత్తం నిర్విషయం నిత్య మసంగం తేన కీర్తితమ్. ౭౫

పద. చిత్తస్పన్దితం ఏవ ఇదం గ్రాహ్యగ్రాహకవత్ ద్వయం, చిత్తం నిర్విషయం నిత్యం అసంగం తేన కీర్తితమ్. ౭౫

టీ. గ్రాహ్యగ్రాహకవత్ = గ్రాహ్యగ్రాహకవిషయములుగల, ఇదం = ఈ, ద్వయం = ద్వైతము, చిత్తస్పందితం ఏవ = చిత్తచలనమే, చిత్తం = చిత్తము, నిర్విషయం = విషయరహితము, తేన=ఆహేతువుచేత, నిత్యం=నిత్య మనియు, అసంగం= అసంగ మనియు, కీర్తితం = చెప్పఁబడినది.

తా. గ్రాహ్యగ్రాహకములు గలదానివలె తోఁచునట్టి యీద్వైతమంతయు చిత్తస్పందితమే. వాస్తవముగాఁ జూచిన అచంచలమగుచిత్తము ఆత్మభూతమే కావున అట్టి యాత్మభూతమగుచిత్తము నిర్విషయము. చిత్తము నిర్విషయ మగుటచేతనే నిత్యమనియుం అసంగమనియుం చెప్పఁబడుచున్నది. ఈవిషయమునే 'అసంగో హ్యయం పురుషః' అను శ్రుతి బోధించుచున్నది. లోకమునందుకూడా సవిషయమైనదానికి విషయముతో సంగము గానిచిత్తము నిర్విషయమైన దానికి విషయముతో సంగ మెన్నటికిని లేదు. చిత్తము నిర్విషయము కావున అసంగ మని చెప్పఁబడుచున్నది.

వివరణము:—గ్రాహ్య మనఁగా గ్రహింపఁదగినవిషయము.

గ్రాహకుఁ డనఁగా:—నే నీవిషయమును గ్రహించుచున్నాఁడ నని అభిమానించునట్టి జీవుఁడు.

గౌ. కా. ౭౩.

మూ. యోఽస్తి కల్పితసంవృత్యా పరమార్థేన నాస్త్యసౌ,
పరతంత్రాభిసంవృత్యా స్యాన్నాస్తి పరమార్థతః. ౭౩

పద. యఃఅస్తి కల్పితసంవృత్యా పరమార్థేన నఅస్తి అసౌ, పరతన్త్రాభిసంవృత్యా స్యాత్ నఅస్తి పరమార్థతః. ౭౩

టీ. యః=ఎవ్వఁడు, కల్పితసంవృత్యా = వ్యవహారభూతముగా కల్పితమగుటచేత, అస్తి=ఉన్నాఁడో, అసౌ=ఇతఁడు, పరమార్థేన=పరమార్థముగా, న అస్తి=లేఁడు. పరతంత్రాభిసంవృత్యా=(వైశేషికాది) ఇతరుల సిద్ధాంతము ననుసరించుటచేత, స్యాత్=(ఎయ్యది) గలదో (అది), పరమార్థతః=పరమార్థముగా, న అస్తి=లేదు.

తా. పూర్వః పరిశుద్ధచిత్తము నిర్విషయమగుటచేత ఆసంగమగునని చెప్పఁగూడదు. ఏలయనఁగా శాస్త్రము, శిష్యుఁడు, ఆచార్యుఁడు మున్నగు విషయములన్నియుఁ గనం బడుచున్నవి గదా.

సమా:—ఇదియొక దోషము గాదు. ఏల యనఁగా శాస్త్రము, శిష్యుఁడు, ఆచార్యుఁడు అను ఏవిషయజాతను గలదో అదియంతయుం పరమార్థవస్తుప్రాప్తికి ఉపాయ భూతముగా కల్పింపఁబడినకల్పనమే గాని పరమార్థమయిన విషయముమాత్రము గాదు. 'జ్ఞాతే ద్వైతం న విద్యతే' వస్తుపరిజ్ఞానానంతరము ద్వైతములే దని యిదివఱకే చెప్పఁ బడినది. వైశేషికాదిపరశాస్త్రానుసారము అనఁగా తత్తచ్ఛాస్త్రపరిభాషానుసారము సిద్ధించు నట్టి పదార్థత్వముకూడ వ్యావహారిక కాల్పనికద్రవ్యపదముగానే మన మంగీకరించవల యును; ఏలయనఁగా పరమార్థముగా నిర్ణయించిచూచునెడల ఆపదార్థమే సిద్ధించుటలేను. కావున 'అసంగం తేన కీర్తితం' (అలాత. శ్లో-౭౨. పుట-౨౫౭) అని చెప్పినదే యుక్తము.

గౌ. కా. ౭౪.

మూ. అజః కల్పితసంవృత్యా పరమార్థేన నాప్యజః,
పరతంత్రాభినిష్పత్త్యా సంవృత్యా జాయతే తు సః. ౭౪

పద. అజః కల్పితసంవృత్యా పరమార్థేన న అపి అజః, పరతంత్రాభి నిష్పత్త్యా సంవృత్యా జాయతే తు సః.

టీ కల్పితసంవృత్యా = వ్యవహారార్థము కల్పింపఁబడిన సంవృతిచేతనే, (ఆత్మ) అజః=అజుఁడుగాని, పరమార్థేన=పరమార్థముగా, అజః అపి=అజుఁడును, న=కాదు. పరతంత్రాభినిష్పత్త్యా=శ్రేష్ఠమయిన శాస్త్రార్థమునకు యాథార్థ్యమును ప్రసిద్ధపఱుచుటకయి, అజుఁడని చెప్పఁబడుచున్నాఁడు. సః=ఆయాత్మయే, సంవృత్యా=అవిద్యచేత, జాయతేతు = (వ్యవహారదృష్టితో) పుట్టినవానివలె తోఁచుచున్నాఁడు.

తా. పూర్వ:—శాస్త్రము, శిష్యుఁడు, ఆచార్యుఁడు అనుకల్పనమంతయు అవిద్యామయమే యని చెప్పుచున్నాఁడవే. అట్లయినఁయెడల ఆత్మ అజుఁడు అనెడి కల్పనముకూడ అవిద్య-భ్రాంతియే యేల కాఁజాలదు?

సమా:—నీవు చెప్పినది సత్యమే, శాస్త్రాదికల్పితమయిన సంవృతిచేతనే మేము ఆత్మ అజుఁడని చెప్పితిమిగాని పరమార్థముగాఁ జూచిన అజుఁడుకూడ కాఁజాలఁడు. అద్వైతప్రతిపక్షులగు కపిల సాంఖ్యాది ద్వైతులసిద్ధాంతమును నిరాకరించు తలంపు తోడనే మేము 'అజుఁడని వ్యవహరించితిమి' అదియు సంవృతిచేతనే; ఆత్మ అజుఁడను కల్పనముకూడ పరమార్థవిషయమునందు యుక్తముగా లేదు.

వివరణము:—శాస్త్రాదిభేదకల్పనము అవిద్యాధీనమయినయెడల అట్టిశాస్త్రాధార సిద్ధమగు బ్రహ్మాజత్వకల్పనమును అవిద్యామూలకమే యేలకాను? అని సంశయించి అజుఁడనువ్యవహారము కల్పిత మనియు, కైవల్యావస్థయం దట్టినామాదిక మేమియు లేదు గావున పరమార్థమున అజత్వముకూడ లేదని భావము.

గౌ. కా. ౭౫.

మూ. అభూతాభినివేశో ఽస్తి ద్వయం తత్ర న విద్యతే,
ద్వయాభావం స బుద్ధ్యైవ నిర్నిమిత్తో న జాయతే. ౭౫

పద. అభూతాభినివేశః అస్తి ద్వయం తత్ర న విద్యతే, ద్వయాభావం నః బుద్ధ్యా ఏవ నిర్నిమిత్తః న జాయతే. ౭౫

టీ. (యత్ర=ఎచ్చట,) అభూతాభినివేశః = అసత్తగుటచేత అభూతమగు ద్వైతమునందు అభినివేశము, అస్తి=కలదో, తత్ర=అచ్చట, ద్వయం = ద్వైతము, నవిద్యతే = ఉండుటలేదు. ద్వయాభావం = ద్వైతాభావమును, బుద్ధ్యాఏవ = ఎఱిం గియే, సః=వాఁడు, నిర్నిమిత్తః = కారణశూన్యుఁడగుటచేత, నజాయతే=పుట్టుటలేదు.

తా. ద్వైతవిషయము అసత్తమగుటచేత అసత్యభూతమగుద్వైతమునందు కేవలము అభినివేశముమాత్రమే ఉన్నయెడల అచ్చట ద్వయము—అనఁగా గ్రాహ్యగ్రాహకభావము ఉండుటలేదు. అట్టి మిథ్యాభినివేశము ఉన్నంతమాత్రమునఁనే జన్మ

మునకు కారణము కాఁజాలదు. కనుక ద్వైతాభావము నెఱింగి నివృత్తమిథ్యాద్వయాభినివేశుఁ డయినవానికి జన్మము లేదు.

వివరణము:—జ్ఞానము కల్పితశాస్త్రాదిజన్యమయినయెడల అది మిథ్యయగును. అట్టి మిథ్యయగుజ్ఞానము పునరావృత్తిరహితఫలసాధనము గానేరదను సంశయమును నివారించుటకయి అసత్యమయినదానియం దభినివేశమాత్రమే గలదుగాని గ్రాహ్యగ్రాహక రూప మగుద్వైతము లేదు కావున జన్మకారణము లేదని సమాధానము చెప్పఁబడినది. రెండవదియగు సంసారమ:—ప్రపంచము సత్యమయిన యెడల అప్పుడు తన్నివృత్తి కొఱకు వస్తుభూతమగు సాధనమును చెప్పి తీరవలయును. అట్లు వస్తుభూతముగాక మిథ్యాభినివేశ మాత్రమగుటచేత మిథ్యోపాయజన్యమైన వస్తునిష్ఠమగు జ్ఞానముచేత నివృత్తి సిద్ధించుచున్నది.

గౌ. కా. ౭౬.

మా. యదా న లభతే హేతూ నుత్తమాధమమధ్యమాన్,
తదా న జాయతే చిత్తం హేత్వభావే ఫలం కుతః? ౭౬

పద. యదా న లభతే హేతూన్ ఉత్తమాధమమధ్యమాన్, తదా న జాయతే చిత్తం హేత్వభావే ఫలం కుతః. ౭౬

టీ. యదా = ఎప్పుడు, ఉత్తమాధమమధ్యమాన్ = ఉత్తమ, మధ్యమ, అధమ రూపములగు, హేతూన్ = హేతువులను (ధర్మాధర్మములను), నలభతే = పొందదో, తదా = అప్పుడు, చిత్తం = చిత్తము, న జాయతే = పుట్టుటలేదు. హేత్వభావే = హేతువు లేనియెడల, ఫలం = ఫలము, కుతః = ఎక్కడిది?

తా. హేతువు లనఁగా ధర్మాధర్మాదికములు. అవి ఉత్తమ, మధ్యమ, అధమవిభేదములతో త్రివిధముగా నున్నవి. అందు—

ఉత్తమములు:—ఆయాజాతులకును ఆశ్రమములకును విహితములయి నిష్కామబుద్ధితో అనుష్ఠింపఁబడుచున్నవై దేవత్వాదిప్రాప్తికి హేతుభూతములయిన ధర్మములు. (ఇవి యుత్తమము లనంబడును.)

మధ్యమములు:—అధర్మమిళితములయి మనుష్యత్వాది జన్మప్రాప్తికి హేతుభూతములయిన ధర్మములు. (ఇవి మధ్యమము లనంబడును.)

అధమములు:—తిర్యగాది జన్మప్రాప్తికి హేతుభూతములయిన అధర్మములు (ఇవి అధమము లనంబడును.)

ఈ యుత్తమ, మధ్యమ, అధమ హేతువులు అవిద్యాపరికల్పితములు. ఆత్మ తత్త్వము అద్వితీయ మనియు, ఏక మనియు సర్వకల్పనాసర్జిత మనియు నెప్పుడు వివేకి యగువాఁ డెఱుంగునో అప్పుడు బాలురచే ఆకాశమునందు చూడంబడెడి మలినత్వాది ధర్మములు వివేకు లయినవారిచేత నెటుల చూడంబడవో అదేవిధముగ చిత్తముకూడ ఉత్తమ, మధ్యమ, అధమ హేతువులకు కార్యరూపమగు దేవమనుష్యతిర్యగాద్యాకారము లతోఁ బుట్టదు. హేతువులేనప్పుడు ఫలము పుట్టదుగదా. లోకమునందుకూడ బీజములు లేనప్పుడు సస్యములు పుట్టుట లేదుగదా.

వివరణము.—మహావాక్యార్థపరిజ్ఞానజన్యజ్ఞానమువలన అజ్ఞానము నివర్తించినట్టి విద్వాంసులకు పామరు లయినవారికిఁ గనంబడుచున్నట్టి వివిధజన్మ హేతువులు (ధర్మాధర్మములు) గనంబడ వని భావము.

గౌ. కా. ౭౭.

మూ. అనిమిత్తస్య చిత్తస్య యాఽనుత్పత్తిస్సమాఽద్వయా,
అజాతస్యైవ సర్వస్య చిత్తదృశ్యం హి తదృతః. ౭౭

పద. అనిమిత్తస్య చిత్తస్య యా అనుత్పత్తిః సమా అద్వయా, అజాతస్య ఏవ సర్వస్య చిత్తదృశ్యం హి తత్ యతః. ౭౭

టీ. అనిమిత్తస్య=నిమిత్తశూన్యమయిన, చిత్తస్య = చిత్తముయొక్క., యా=ఏ, అనుత్పత్తిః=ఉత్పత్తిలేకపోవుట (అనఁగా మోక్ష మనునది) గలదో, సా=అది, సమా=సమానమైనది, అద్వయా=అద్వయమయినది. యతః = ఏ హేతువువలన, తత్ =అది, సర్వస్య=సర్వవ్యాపియగు, అజాతస్యైవ=అజాతముయొక్కయే, చిత్తదృశ్యం హి=చిత్త దృశ్యము గదా.

తా. హేత్వభావమునందు చిత్త ముత్పన్నము కాదని యిదివఱకు చెప్పఁబడినది. చిత్తమునకాయనుత్పత్తి యెట్టి దనువిషయ మిప్పుడు చెప్పఁబడుచున్నది:—పరమార్థదర్శనముచేత త్రోసివేయఁబడిన ధర్మాధర్మాభ్యోత్పత్తి నిమిత్తముగల చిత్తముయొక్కస్థితి

ఎయ్యదిగలదో అదియే చిత్తమునకు అనుత్పత్తిస్థితి, దీనినే మోక్షమని యందురు. అట్టి మోక్షము సర్వకాల సర్వావస్థలందును సమము, నిర్విశేషము, అద్వయము; ఈయనుత్పత్తి చిత్తమునకు ఒకప్పుడు సంభవించుటయు ఒకప్పుడు తొలఁగుటయు లేదు. ఎల్లప్పుడు ఏకస్వరూపముగా నుండును.

గౌ. కా. ౭౮.

మూ. బుద్ధ్వా ఽనిమిత్తతాం సత్యాం హేతుం పృథగనాప్నువన్,
వీతశోకం తథాఽకామ మభయం పదమశ్నుతే. ౭౮

పద. బుద్ధ్వా అనిమిత్తతాం సత్యాం హేతుం పృథక్ అనాప్నువన్, వీతశోకం తథా అకామం అభయం పదం అశ్నుతే. ౭౮

టీ. అనిమిత్తతాం=(చిత్తము) నిమిత్తరహితమయినదనియు, సత్యాం=సత్యమయినదనియు, బుద్ధ్వా=ఎఱింగి, హేతుం = ధర్మాధర్మాదికారణమును, పృథక్ = వేఱుగా, అనాప్నువన్ =పొందనివాఁడయి, వీతశోకం=శోకరహితమును, తథా=అదేవిధముగ, అకామం=కామరహితమును అగు, పదం = పదమును, అశ్నుతే=పొందుచున్నాఁడు.

తా. దృశ్యత్వాదిన్యాయముచేత జన్మనిమిత్త మగుద్వైతము అభాస మనియు, అద్వైతమే పరమార్థరూపమనియు ఎఱింగి దేవాదియోనిప్రాప్తికి కారణభూతమగు ధర్మాధర్మాదికారణమును వేఱుగా పొందనివాఁడై ఈషణాత్రయమును వర్జించినవాఁడు కామశోకాదిరహితమును, అవిద్యావిరహితమును అభయమును అగుపదమును పొందుచున్నాఁడు. అట్టివాఁడు మఱల పుట్టఁజాలఁడు.

వివరణము:—'ద్వయాభావం సబుద్ధ్వైవ నిర్నిమిత్తో న జాయతే' అని (పుట-౨౫౯, ఆలాతశాంతి, ౭౫-శ్లోకము) యిదివఱకు ప్రతిపాదించిన విషయమే మఱల నిట వివరింపఁబడినది.

గౌ. కా. ౭౯.

మూ. అభూతాభినివేశాద్ధి సదృశే తత్ప్రవర్తతే,
పశ్త్వభావం స బుద్ధ్వైవ నిస్సంగం వినివర్తతే. ౭౯

పద. అభూతాభినివేశాత్ హి సదృశే తత్ ప్రవర్తతే, వస్త్వభావం సః బుద్ధ్వా ఏవ నిస్సంగం వినివర్తతే. ౭౯

టీ. అభూతాభినివేశాత్ = అభూతాభినివేశమువలన (అభూతమనఁగా లేనట్టిది-ద్వైతము, అట్టి ద్వైతమునందుగల అభినివేశము-వ్యామోహము=అభూతాభినివేశము), సదృశే = స్వవ్యామోహమునకు సమానమయినదానియందు - (అనఁగా స్వవ్యామోహాను సారముగ) తత్ = అచిత్తము, ప్రవర్తతే హి=ప్రవర్తించుచున్నది గదా. సః=అతఁడు, వస్త్వభావం = ద్వైతరూపమగు వస్త్వంతరముయొక్క లేకపోవుటను, బుద్ధ్వా ఏవ = ఎఱింగినవెంటనే, నిస్సంగం = సంగరహితముగ, వినివర్తతే = (విషయములనుండి) విముఖ మగుచున్నాఁడు.

తా. లేనట్టిద్వైతమునందు ద్వైత మున్నటుల నిశ్చయించుకొనుట అభూతాభి నివేశము. అవిద్యావ్యామోహరూప మగు అట్టి యభూతాభినివేశమువలన ఆవ్యా మోహానుసారము చిత్తము ద్వైతమున్నట్లే ప్రవర్తించుచుండును. ఎప్పుడు ద్వైతరూప మగు వస్తువులేదని దృఢముగా నెఱుంగునో అప్పుడు ఆయభూతాభినివేశమునుండి నిస్సంగముగ నిరపేక్షముగ విషయములనుండి చిత్తము మరలును.

వివరణము:—వెనుకటిశ్లోకమునందు 'అభయం పదమశ్నుతే' యని చెప్పఁబడినది. అట్టి నిరతిశయపదప్రాప్తి యెప్పుడును గలదా? లేక ఎప్పుడో ఒకప్పుడు అది లభించునా యని శంకించి అయ్యది సాధ్యసాధనాత్మకరూపమగు ద్వైతజ్ఞానము అద్వయాత్మదర్శన రూపజ్ఞానదార్ఢ్యముచేత నెప్పుడు తొలంగునో అప్పుడే లభించు నని చెప్పఁబడినది.

గౌ. కా. ౮౦.

మూ. నివృత్తస్యా ప్రవృత్తస్య నిశ్చలా హి తదా స్థితిః,
విషయ స్సహి బుద్ధానాం తత్సామ్య మజ మద్వయమ్. ౮౦

పద. నివృత్తస్య అప్రవృత్తస్య నిశ్చలా హి తదా స్థితిః, విషయః సః హి బుద్ధానాం తత్ సామ్యం అజం అద్వయమ్. ౮౦

టీ. నివృత్తస్య=(ద్వైతవిషయములనుండి, మరలినటువంటిన్నీ) అప్రవృత్తస్య = (విషయాంతరములు లేవను దృఢాభినివేశ ముండుటచేత ఇతరవిషయములందు) ప్రవర్తించ

నటువంటిస్థి చిత్తముయొక్క, స్థితిః=స్థితి, తదా=అపుడు, నిశ్చలాహి=నిశ్చలమయినది గదా. సః=అది, బుద్ధానాం=విద్వాంసులయొక్క, విషయః హి = విషయము గదా, తత్=అదియే, సామ్యం=సమమనియు, అజం=అజమనియు, అద్వయం=అద్వయమనియు (చెప్పఁబడుచున్నది.)

తా. ద్వైతరూపమగు విషయాంతరము లేదను పరమార్థదర్శనరూప జ్ఞానమువలన రజ్జుసర్పరూపతుల్యములగు ద్వైతవిషయములనుండి విముఖమైనట్టియు, విషయాంతరములు లేకపోవుటచేత మఱియొకదానియందు ప్రవర్తించనట్టియు ఏచలనరహితమయిన చిత్తస్థితిగలదో అదియే బ్రహ్మస్వరూపావస్థితి. దీనినే అద్వయ విజ్ఞానైకరసఘనలక్షణమనియు నందురు. పరమార్థదర్శనముగల విద్వాంసులయొక్కవిషయమే యిది. దీనినే సామ్యమనియు, అజమనియు, అద్వయమనియు నందురు.

గౌ. కా. ౮౧.

మూ. అజ మనిద్ర మస్వప్నం ప్రభాతం భవతి స్వయమ్,
సకృద్విభాతో హ్యేష ధర్మో ధాతుస్వభావతః. ౮౧

పద. అజం అనిద్రం అస్వప్నం ప్రభాతం భవతి స్వయం, సకృద్విభాతః హి ఏవ ఏషః ధర్మః ధాతుస్వభావతః. ౮౧

టీ. (ఈయాత్మస్వరూపము) అజం = అజమును, అనిద్రం = నిద్రా శూన్యమును, అస్వప్నం = స్వప్నశూన్యమును, స్వయం ప్రభాతం=స్వయం ప్రకాశమానమయినది యును, భవతి = అగుచున్నది. ధాతుస్వభావతః = ఆత్మస్వభావమువలన, ఏషధర్మః = ఈయాత్మధర్మము, (అనఁగా విద్వాంసులయొక్క విషయవిముఖరూపమగు నిశ్చలచిత్తత్వము) సకృద్విభాతః హి = సర్వదా ఏకరూపముగ ప్రకాశించుచుండునది గనా.

తా. బ్రహ్మవేత్తలగువారలకు గోచరమగుచున్న నిశ్చలచిత్తరూపమగు మోక్ష విషయమే మఱల వివరింపఁబడుచున్నది:—ఈమోక్షము, అజము, అనిద్రము, అస్వప్నము, స్వయంప్రభాతము—(అనఁగా ఆదిత్యాది జ్యోతి స్సహాయములేక స్వయముగానే ప్రకాశించుచుండునది.) సకృద్విభాతము—(అనఁగా సర్వధా ప్రకా

శించుచుండునది) అని భావము. ఈ యాత్మలక్షణ మగుధర్మము వస్తుస్వభావముచేతనే ఇట్టిస్థితిగలది యగుచున్నది.

వివరణము.—ఇచట ఆత్మకు ధర్మమని చెప్పఁబడినది. తన్నిర్వచనము.

ధ. కల్పితస్య సర్వస్య ధారణాత్ ధర్మః = (బ్రహ్మము) కల్పిత మయినట్టిదానిని అంతయు ధరించి యుండునది కావున ధర్మము అని చెప్పఁబడుచున్నది.

ఆ. ధాతుః స్వభావతః, అని వ్యస్తపదముగ పాఠాంతరము గలదు. 'ధాతు స్వభావతః, అని ధాతుశబ్ద ముకారాంతముగా సమస్తపదముగ వ్యవహృతమయి యున్నది.

ధాతుశబ్దవ్యుత్పత్తి:—ధీయతే = సర్వం నిధీయతే నిక్షిప్యతే సుషుప్తాదావస్మి న్నితి ధాతుః = ఆత్మా, ఉచ్యతే, సుషుప్త్యాదులందు సర్వమును దీనియం దుంచఁబడు చున్నది కావున ఆత్మ ధాతు వనంబడును.

ఆత్మకు స్వయంజ్యోతిష్ట్వము ఎట్లనఁగా, జ్ఞానసాధనరూపమగు సర్వమును సుషుప్త్యాదులందు ఉపసంహృతమయియున్నప్పటికిని ఆత్మమాత్రము సాక్షిగా అప్పుడును సిద్ధమై యున్నందువలన "స్వయంజ్యోతి" యని గ్రహించితీరవలయును.

గౌ. కా. ౮౫.

మూ. సుఖమాప్రియతే నిత్యం దుఃఖం విప్రియతే సదా,
యస్య కస్య చ ధర్మస్య గ్రహేణ భగవానసౌ. ౮౫

పద. సుఖ ఆప్రియతే నిత్యం దుఃఖం విప్రియతే సదా, యస్య కస్య చ ధర్మస్య గ్రహేణ భగవాన్ అసౌ.

టీ. యస్యకస్యచ = ఎవ్వనికయినను, ధర్మస్య = ద్వైతరూపమగు ధర్మము యొక్క, గ్రహేణ=గ్రహణముచేత, సుఖం=సుఖము, నిత్యం=నిత్యముగా, ఆప్రియతే= ఆవరించఁబడుచున్నది, సదా=ఎల్లప్పుడు, దుఃఖం = దుఃఖము, విప్రియతే=ప్రకటితమగు చున్నది, అసౌ = ఈయాత్మ, భగవాన్ = అద్వయస్వరూపుఁడు.

తా. ఈవిధముగా శాస్త్రీయయుక్త్యనుభవములతో పరమార్థతత్త్వము ప్రకటింపఁబడుచుండఁగా లౌకికులగు వార లేల గ్రహించుటలేదనుటకు సమాధానము: జెప్పఁ

బడుచున్నది:-లోకమనం దెవ్వనికయినను వాస్తవముగా లేనట్టి ద్వైతవస్తువునందు మిథ్యాభినివేశము కలిగినయెడల అనాయాసముగా సుఖము ఆవరింపఁబడుచున్నది. ద్వైత మున్నదనుతలంపు ఎప్పుడు కలుగునో అప్పుడే సుఖమునకు ఆవరణము కలుగును. ఆసుఖావరణమునకు ప్రయత్నాంతర మనావశ్యకము. పరమార్థజ్ఞానము దుర్లభమగుటచేత దుఃఖము ప్రకటీకృతమగుచున్నది. 'ద్వితీయాద్వై భయం భవతి' యనుశ్రుతియం నీయర్థమునే బోధించుచున్నది. ఈయాత్మ యద్వయ స్వరూపుఁడు, దేవుఁడు-భగవత్స్వ రూపుఁడు. ఈయాత్మ విషయ మిట్లు కఠినమయిన దగుటచేతనే ఉపనిషత్తులచేతను, తదర్థ జ్ఞులగు ఆచార్యులచేతను బహువిధముల చెప్పఁబడుచున్నను తెలిసికొనుటకు శక్యముగాక యున్నదని భావము.

'ఆశ్చర్యో వక్తా కుశలోఽస్య లబ్ధా' యని శ్రుతి.

వివరణము:—ఆత్మస్వరూపము సుఖముగదా. ద్వైత మున్నదని తలంచినంత మాత్రనున అట్టిసుఖ మేల తొలఁగిపోయి దుఃఖమువచ్చును అనుటకు సమాధానము:— మిథ్యాభినివేశమువలన స్వభావముగా నున్న సుఖమునకు ఆవరణము—ఆచ్ఛాదనము కలుగుచున్నది. ఎప్పుడు మిథ్యాభినివేశమువలన ద్వైత మున్నటుల అభినివేశము కలు గునో అప్పుడే 'ద్వితీయాద్వై భయం భవతి' అను శ్రుత్యనుసారము కలుగుట సహజము కావున లేనిదుఃఖము ప్రాప్తించును.

ఆత్మతత్త్వ మిట్టిదని వివరించి బోధించునట్టి ఆచార్యుఁడును, దానిని గ్రహించు నట్టి శిష్యుఁడును యిరువురను దుర్లభులే యనువిషయమును 'ఆశ్చర్యో వక్తా కుశలోఽ స్య లబ్ధా' అను శ్రుతి బోధించుచున్నది.

గౌ. కా. ౮౩.

మూ. అస్తి నాస్త్యస్తి నాస్తీతి నాస్తి నాస్తీతి వా పునః,
చలస్థిరోభయాభావైరావృణోత్యేవ బాలిశః ౮౩

పద. అస్తి న అస్తి అస్తి న అస్తి ఇతి న అస్తి న అస్తి ఇతి వా పునః, చలస్థిరో భయాభావైః ఆవృణోతి ఏవ బాలిశః. ౮౩

టీ. అస్తి=పరమాత్ముఁడుగలఁడు, న అస్తి=పరమాత్ముఁడులేఁడు, అస్తినాస్తి ఇతి= ఉన్నాఁడు లేఁడు అని; నాస్తి నాస్తి ఇతివా=లేఁడు లేఁడు అనియు నిటుల, చలస్థిరో భయాభావైః = చలము, స్థిరము, ఉభయము, అత్యంతాభావము అను నీనాల్గింటిచేత, బాలిశః=మూఢుఁడు, ఆవృణోతి ఏవ = ఆవరింపఁబడుచున్నాఁడు.

తా. భగవంతుఁడగు పరమాత్మునియొక్క స్వరూపమును ఆవరించుట యందు అస్తి; నాస్తి; అస్తినాస్తి; నాస్తినాస్తి; అని ఉద్దండులగు పండితులేతమలో తామిట్లు పోట్లాడుకొనుచుండఁగా నీక మూఢజనుల బుద్ధిలక్షణమునుగూర్చి వేఱుగఁ జెప్పుట అనావశ్యక మని చెప్పుచున్నాఁడు:—

౧. ఆత్మఁ డున్నాఁ డని ఒక్కపండితుఁడు పలుకును.

౨. ఆత్ముఁడు లేఁడని వైనాశికుఁడను (విజ్ఞానవాది) మఱొకపండితుఁడు పలుకును.

3. ఆత్ముఁడు ఉన్నాఁడు, లేఁడు అని అర్ధవైనాశికులందురు. వీరినే దిగంబరులని చెప్పుదురు. (వీరు జైనులలో ఒకభేదము).

౪. ఆత్మ లేనే లేఁడు అని అత్యంతశూన్యవాదులగు చార్వాకులందురు.

ఇటుల చల స్థిరోభయాభావములతో వివదించుచున్నారు. వీనిలో

౧. అనిత్యములగు ఘటాదికముకంటె ఆత్మ వేఱయినది యగుటవలన 'అస్తి' యని వాదించువారిభావము చలము అనంబడును.

౨. సదా విశేషము కలిగియుండుటవలన 'లేదు' అను వాదించువారి భావము స్థిరము

౩. ఉన్నది లేదు అని వాదించువారిభావము ఉభయము.

౪. లేనేలేదు అని వాదించువారి భావమే అభావము.

ఇటుల చల, స్థిర, ఉభయ, అభావ వాదములచేత నందఱును అట్టి పరమాత్మను ఆవరించుచున్నారు.

ఇటుల గొప్పగొప్పపండితులే పరమార్థతత్త్వావబోధనమందు బాలిశులు—అనఁగా మూఢులయి పోవుచుండఁగా స్వభావముగా మూఢులయిన వారియొక్కసంగతి యేమి చెప్పవలయును ?

అస్తి, నాస్తి, అస్తినాస్తి, నాస్తినాస్తి; అని యిట్టి ఆభాససిద్ధాంతములతో పరమాత్మనే కప్పివేయుచున్నారు. కావున నైవిధముగా వాదించు వారలందఱు మూఢులని భావము.

గౌ. కా. ౮౪.

మూ. కోట్యశ్చతస్రఏతాస్తు గ్రహైర్యాసాంసదావృతః,
భగవా నాభి రస్పృష్టో యేన దృష్ట స్స సర్వదృక్. ౮౪

పద. కోట్యఃి చతస్రఃి ఏతాఃి తు గ్రహైఃి యాసాం సదా ఆవృతఃి, భగవాన్ ఆభిఃి అస్పృష్టఃి యేన దృష్టఃి సఃి సర్వదృక్. ౮౪

టీ. ఏతాఃి=పూర్వశ్లోకోక్తములగు, చతస్రఃి=నాలుగైన, కోట్యఃి=కోటు (పక్షము)లును (గలవు), యాసాం = ఏసిద్ధాంతములయొక్క, గ్రహైఃి=గ్రహణముచేత, సదా=ఎల్లప్పుడు, ఆవృతఃి = (పరమాత్మ) ఆవరింపఁబడియున్నాఁడు, ఆభిఃి=ఈకోటి చతుష్టయముచేత, అస్పృష్టఃి=తాఁకబడని, భగవాన్=భగవానుఁడు, యేన=ఎవ్వనిచేత, దృష్టఃి=చూడఁబడుచున్నాఁడో, సఃి=అతఁడే, సర్వదృక్ = సర్వద్రష్ట యగుచున్నాఁడు.

తా. ఏది తెలియుటవలన అమూఢుఁడు—అనగా పండితుఁడగుచున్నాఁడో అట్టి పరమార్థతత్త్వ మెట్టిదను విషయము చెప్పఁబడుచున్నది—గతశ్లోకమునందు చెప్పఁబడిన అస్తి; నాస్తి; అస్తి నాస్తి; నాస్తి నాస్తి; అని నాల్గురీతులుగా ప్రావాదుకులు (అనఁగా గొప్పగొప్పశాస్త్రజ్ఞులగువారలు) తమతమ బుద్ధిబలము ననుసరించి పూర్వపక్ష సమాధానములతో తమతమ వాదమును స్థాపించుచున్నారు. ఆయాశాస్త్రజ్ఞుల నిర్ణయముచేతనే వారికి సర్వదా ఈభగవానుఁడు మఱుగుపడి యున్నాఁడు. ఆశాస్త్రజ్ఞులు నిర్ణయించిన చతుర్విధ నిర్ణయములకును పరమాత్ముఁడు భిన్నుఁడే అస్తినాస్తిత్యాది నిర్ణయచతుష్టయమునకు సంబంధము లేనట్టివాఁడును, వేదశిరస్సులగు ఉపనిషత్తులందు ప్రతిపాదితుఁడును అగు పరమపురుషుఁడేమననశీలునిచేత తెలిసికొనఁబడుచున్నాఁడో అతఁడే సర్వజ్ఞుఁడు. అతఁడే పరమార్థ పండితుఁడు.

వివరణము:—ఈశ్లోకమునందు గతశ్లోకమునందు చెప్పఁబడిన అస్తినాస్తిత్యాద్యావరణ చతుష్టయ ముపసంహరింపఁబడినది. అస్తినాస్తిత్యాది నిర్ణయములు ప్రావాదుక

శాస్త్రనిర్ణయములనియు, ఈనిర్ణయచతుష్టయమునకు భిన్నుఁడగు పరమపురుషుఁడు ఔపనిషదుఁడనియు చెప్పుటచేత విమర్శకులగు పండితు లెట్టిసామర్థ్యము గలవారలయినను స్వబుద్ధిమాత్రసహాయముతో పరమాత్మనుగూర్చి చర్చించునెడల వాస్తవస్థితి నెఱుంగఁజాలరనియు, వేదశిరస్సులగు ఉపనిషత్తులయొక్క సహాయముతో విమర్శించిననే ఆత్మస్వరూపము నెఱుంగఁగలరనియు సిద్ధించుచున్నది. ఇఁక సామాన్యజనులకు (అనఁగా ఉపనిషత్సహాయము గ్రహింపనివారును, స్వబుద్ధిమాత్రసహాయముచేతనే ఆత్మస్వరూపము నెఱుంగ ప్రయత్నించువారును అగు ఇరువురికంటె భిన్నులయిన వారలకు) ఆత్మస్వరూప మిట్టిదని తెలియనే తెలియజాల దనుటకు సంగతి చెప్పఁబడినది.

గౌ. కా. లగి.

మూ. ప్రాప్య సర్వజ్ఞతాం కృత్స్నాం బ్రాహ్మణ్యం పద మవ్యయం,
అనాపన్నాదిమధ్యాన్తం కిమతఃపర మీహతే? లగి

పద. ప్రాప్య సర్వజ్ఞతాం కృత్స్నాం బ్రాహ్మణ్యం పదం అవ్యయం, అనాపన్నాదిమధ్యాన్తం కిం అతః పరం ఈహతే. లగి

టీ. కృత్స్నాం = పూర్ణమయిన, సర్వజ్ఞతాం = సర్వజ్ఞత్వమును, అవ్యయం= ద్వైతరహితమును, అనాపన్నాది మధ్యాంతం = ఆదిమధ్యాంతవిరహితమును, అగు, బ్రాహ్మణ్యం పదం=బ్రాహ్మసంబంధమయిన పదవిని, ప్రాప్య = పొంది, అతఃపరం = ఇంక మీఁదట, కిం ఈహతే = ఏమికోరఁబడుచున్నది?

తా. పూర్ణమయిన యీసర్వజ్ఞపదవిని పొందినవాఁడే బ్రాహ్మణుఁడు. శ్రు. 'స బ్రాహ్మణః; ఏష నిత్యో మహిమా బ్రాహ్మణస్య' అను శ్రుతి బ్రాహ్మణపదమున కిట్టి భావమునే బోధించుచున్నది. ఆదిమధ్యాంతములు అనఁగా ఉత్పత్తి, స్థితి, లయములు లేని దియు, అద్వయమును - అనఁగా ద్వైతవర్జితమును అగు బ్రాహ్మణ్యపదమును—అనఁగా బ్రహ్మపదవిని—(ఆత్మస్వరూపము నని భావము) పొందినపిదప ఈయాత్మలాభముకంటె నెక్కువగా నేమి కోరును? తక్కినవన్నియు నిష్ప్రయోజనములు కావున వేనిని కోరఁజాలఁడు.

స్మృతి. 'నైవ తస్య కృతేనార్థః' అనెడి భగవద్గీతాస్మృతి యీ యర్థమునే బోధించుచున్నది.

వివరణము:—కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతగ్ంసమాఃఁ అనిశ్రుతి యావజ్జీవము అగ్నిహోత్రాది శ్రౌతస్మార్తకర్మజాతమును చేయంచుండవలయునని విధించుచున్నది గదా. ఆశ్రుతి ననుసరించి జ్ఞానియయిన వాఁడును యావజ్జీవ మీయగ్నిహోత్రాది కర్మలనుకూడ చేసి తీరవలయునా? అని ఆశంకించి పరిపూర్ణజ్ఞానస్వరూపుఁడయిన వాఁ డిట్టి యగ్నిహోత్రాద్యాచరణమువలన ఫలములేదు కావున పరిపూర్ణజ్ఞానియగు వానికి అజ్ఞాని వలె కర్మాచరణము నియతముగా దని సమాధానము చెప్పఁబడినది.

గౌ. కా. ౮౬.

మూ. విప్రాణాం వినయో హ్యేష శమః ప్రాకృత ఉచ్యతే,
దమఃప్రకృతిదాంతత్వాదేవం విద్వాంచ్ఛమం వ్రజేత్. ౮౬

పద. విప్రాణాం వినయః హి ఏషః శమః ప్రాకృతః ఉచ్యతే, దమః ప్రకృతి దాంతత్వాత్ ఏవం విద్వాన్ శమం వ్రజేత్. ౮౬

టీ. ఏషః=ఈవిధముగా (ఆత్మస్వరూపముతో) నుండుట, విప్రాణాం = బ్రాహ్మణులకు, వినయః=వినీతత్వము. ఏషః=ఈవినయమే, ప్రాకృతః=స్వాభావికమగు—అనఁగా కృత్రిమముకాని, శమః = శమ మని, ఉచ్యతే = చెప్పఁబడుచున్నది. ప్రకృతి దాంతత్వాత్ = స్వభావముచేతనే ఇంద్రియములను నిగ్రహించునది యగుటచేత, దమః= దమ మనియు (చెప్పఁబడును), ఏవం = ఈవిధముగా, విద్వాన్ = జ్ఞానియగువాఁడు, శమం=శమమును—శాంతిని, వ్రజేత్ = పొందవలయును.

తా. విప్రులనఁగా—బ్రాహ్మణులయిన వారికి ఆత్మస్వరూపావస్థానముతో నుండుటయే వినయము. స్వాభావికము. ఈవినయమే అకృత్రిమము. సహజమగు శమమనియుఁ జెప్పఁబడును. ఇంద్రియములను స్వాధీనపఱుచుకొనుటచేత ఇది దమ మనియు చెప్పఁబడును. ఇట్టి స్వభావోపశాంతమగు బ్రహ్మము నెఱింగినవాఁడు స్వాభావికమగు శాంతిని పొందును. అనఁగా బ్రహ్మస్వరూపముతో నుండును.

వివరణము:—'యావజ్జీవమగ్నిహోత్రం జుహోతి; కుర్వన్నేవేహ కర్మాణి జిజీవిషేచ్ఛతగ్ంసమాఃఁ' మున్నగు శ్రుతులు అవిద్వద్విషయము లని నిర్ణయించి బ్రహ్మవేత్తకు కర్మాచరణము అనావశ్యక మని గతశ్లోకమున నిరాకరింపఁబడినది. ఆయగ్ని

హోత్రాదికర్మాచరణము అనావశ్యకమయినను వినయశమదమాదిగుణములు శాస్త్రనియోగములుగా బ్రహ్మవేత్తయగు నతని కుండవలయు ననిశంకించి ఆవినయాదిగుణములు బ్రహ్మవేత్తకు సహజములే యనియు, వాని నతఁడు శాస్త్రనియోగము ననుసరించి యనుష్ఠించుటలేదనియు సమాధానము చెప్పఁబడినది.

గౌ. కా. ౮౭.

మూ. సవస్తు సోపలంభం చ ద్వయం లౌకికమిష్యతే,
అవస్తు సోపలంభం చ శుద్ధం లౌకికమిష్యతే. ౮౭

పద. సవస్తు సోపలమ్భం చ ద్వయం లౌకికం ఇష్యతే, అవస్తు సోపలమ్భం చ శుద్ధం లౌకికం ఇష్యతే. ౮౭

టీ. సవస్తు=వస్తుసహితమును, సోపలంభంచ=ఉపలబ్ధిసహితమును అగు, ద్వయం=ద్వైతము, లౌకికం=లౌకిక మని, ఇష్యతే=(శాస్త్రములు) అంగీకరించుచున్నవి. అవస్తు = వస్తురహితమును, సోపలంభంచ = ఉపలబ్ధిసహితమును అగుదానిని, శుద్ధం లౌకికం=శుద్ధ లౌకిక మని, ఇష్యతే=(శాస్త్రములు) అంగీకరించుచున్నవి.

తా. స్వస్వబుద్ధిబలము ననుసరించి తర్కవితర్కములతో జగత్కారణమును గూర్చి చర్చించి నిర్ణయించిన ప్రాఁదుకులగు వైశేషికాదులయొక్క దర్శనములు పరస్పరము రాగద్వేషాదులకు స్థానభూతములును, అన్యోన్య విరుద్ధములును అను విషయము సుప్రసిద్ధమే కావున వారివారి యుక్తులచేతనే వారిదర్శనములు—సిద్ధాంతములు మిథ్యాదర్శనము లని నిర్ణయించి, ''అస్తి, నాస్తి, అస్తి నాస్తి, నాస్తి నాస్తి, అను చతుష్కోటివర్జితమగుటచేత రాగాదిదోషరహితమును స్వభావశాంతమును అగు అద్వైతదర్శనమే పరమార్థ దర్శన మని ఉపసంహరింపఁబడినది. ఇఁక నిప్పుడు స్వకీయప్రక్రియ ఆరంభింపఁబడుచున్నది:—అవిద్యావలన తోఁచెడి సద్వస్తువుతో కూడినదియు, ఉపలబ్ధిసహితమును, శాస్త్రాదిసర్వవ్యవహారమున కాస్పదమును గ్రాహ్యగ్రాహక లక్షణమును అగు ద్వైతము లౌకికము—అనఁగా జాగరితమనంబడును. పూర్వోక్తలక్షణవిశిష్టమయినది జాగరితమని ఉపనిషత్తులందు చెప్పఁబడుచున్నది. సంవృతి (అవిద్యావ్యామోహము) లేకపోవుటచేత వస్తువిరహితమును, నిజముగా వస్తువు

లేకపోయినను, అవస్తువుయొక్క ఉపలబ్ధిలేకపోయినను ఉపలబ్ధిగలదానివలె తోఁచు చున్నదియు, స్థూలమగు జాగరితముకంటె వేఱయినదియు, సర్వప్రాణి సాధారణమగునది శుద్ధలౌకికము—స్వప్న మనంబడును.

వివరణము:—పరమతనిరాకరణపూర్వకముగా ఆత్మతత్త్వము విశదీకరింపఁబడినది. ఇఁక స్వకీయప్రక్రియ ననుసరించి అవస్థాత్రయోపన్యాసముఖమున ఆత్మతత్త్వమును ప్రతిపాదింపఁ దలఁచి జాగ్రత్స్వప్నములను అవస్థాద్వయమునుగుఱించిమాత్ర మిచట తెలుపఁబడినది.

జాగరితము:—సంవృతిచేత ప్రాతిభాసికమును వ్యావహారికమును స్థూలమును అగు నేయర్థజాతము ఆదిత్యాదిదేవతానుగృహీతము లగు ఇంద్రియములచే గ్రహింపఁబడు చున్నదో అది జాగరితము. సంవృతి యనఁగా బాహ్యేంద్రియప్రయుక్తవ్యవహారము.

స్వప్నము:—సంవృతి లేకపోవుటచేత అచట వస్తువులేదు. సంవృతి యనఁగా బాహ్యేంద్రియ ప్రయుక్తవ్యవహార మని యిదివఱకు చెప్పఁబడినది. ఆసంవృతి జాగరితమునందు గలదుగాని స్వప్నమునందు లేదు. బాహ్యేంద్రియములన్నియు ఉపసంహృతము లయియున్నను జాగరితవాసనానుసారముగా మనస్సునందు ఆయాపదార్థముల యొక్క ఆభాసాకారములు అవభాసించుటయే స్వప్నము. దీనికే శుద్ధలౌకిక మని నామాంతరము చెప్పఁబడినది.

గౌ. కా. ౮౮.

మూ. అవస్త్వనుపలంభం చ లోకోత్తరమితి స్మృతం,
జ్ఞానం జ్ఞేయం చ విజ్ఞేయం సదా బుద్ధైః ప్రకీర్తితమ్. ౮౮

పద. అవస్తు అనుపలంభం చ లోకోత్తరం ఇతి స్మృతం, జ్ఞానం జ్ఞేయం చ విజ్ఞేయం సదా బుద్ధైః ప్రకీర్తితమ్. ౮౮

టీ. (సుషుప్తవ్యవస్థ వివరింపఁబడుచున్నది:—ఈ సుషుప్తవ్యవస్థ) అవస్తు=వస్తురహితమును, అనుపలంభంచ = ఉపలబ్ధివిరహితమును (అనఁగా గ్రాహ్యగ్రాహకవర్జితమును అనుట) లోకోత్తరం ఇతి=లోకోత్తర మని—అనఁగా లోకాతీతమని, స్మృతం = చెప్పఁబడినది. (ఇదివఱకు చెప్పఁబడిన జాగరిత, స్వప్న, సుషుప్తులు, లౌకికము, శుద్ధలౌకికము,

లోకోత్తరము అని సంకేత మొనర్పఁబడినవే) జ్ఞానం = జ్ఞానమనియు, జ్ఞేయంచ = జ్ఞేయ మనియుం చెప్పఁబడుచున్నవి. విజ్ఞేయం = విజ్ఞేయముమాత్రము, (తుర్యమనంబడు పరమార్థసత్యము) (ఈలౌకిక, శుద్ధలౌకిక, లోకోత్తర, తుర్యములు) సదా = ఎల్లప్పుడు, బుద్ధైః - పరమార్థదర్శులగు బ్రహ్మవేత్తలచేత, ప్రకీర్తితం = చెప్పఁబడినవి.

తా. (గతశ్లోకమునందు జాగ్రత్స్వప్నావస్థలు వివరింపఁబడినవి. ఈశ్లోకము నందు సుషుప్త్యవస్థ వివరింపఁబడుచున్నది.) ఈసుషుప్త్యవస్థయందు స్థూలసూక్ష్మప్రవిభిన్న మగు వస్తువు లేదు. అట్టివస్తువును పొందుటయులేదు. సుషుప్తి గ్రాహ్యగ్రాహకవర్జితము కావుననే లోకోత్తరము—లోకాతీతమని భావము. లోక మనఁగా గ్రాహ్య (=అనఁగా గ్రహించునది) గ్రాహక (=అనఁగా గ్రహించువాఁడు)ములనువానితో కలిసియుండునది. సుషుప్తి యందు అట్టి గ్రాహ్యగ్రాహకప్రవృత్తి లేకపోవుటచేత గ్రాహ్యగ్రాహకవర్జితము అగుచున్నది. ఇదియే సర్వప్రవృత్తులకు బీజభూతముగానుండునట్టి సుషుప్త్యవస్థ, లోకోత్తరము అని చెప్పఁబడుచున్నది. ఇటుల ఉపాయసహిత పరమార్థతత్త్వమగు లౌకికము, స్వప్నాఖ్యమగు శుద్ధలౌకికము, లోకోత్తరమగు సుషుప్తి యేజ్ఞానముచేత నెఱుంగఁబడుచున్నదో అది జ్ఞానము. (జ్ఞాన మనఁగా నిచట మనోవృత్తిరూపమని ఎఱుంగునది) ఏతద్వ్యతిరేకముగ జ్ఞేయమనునది ఉండఁజాలదు కావున లౌకికము, శుద్ధలౌకికము, లోకోత్తరము అనునట్టి మూడును జ్ఞేయ మనంబడును. శ్రుతివిరహితముగ యుక్తిప్రయుక్తులతో శుష్కవాదము లొనర్చుచున్న ప్రావాదుకుల—పండితులచేత కల్పితములగు వస్తువులన్నియు నిందే యంతర్భూతము లగుచున్నవి కావున ఇంతకంటె భిన్నమయిన జ్ఞేయము లేనేలేదు. విజ్ఞేయమనునది (ఈలౌకిక, శుద్ధలౌకిక, లోకోత్తరములకంటె విలక్షణమయిన) పరమార్థసత్యము. అదియే తుర్యము, అద్వయము, అజము, ఆత్మతత్త్వము అని చెప్పఁబడును. (ఈవిజ్ఞేయము లౌకికము, శుద్ధలౌకికము, లోకాతీతము అనెడి అవస్థాత్రయమునం దంతర్భూతము కాఁజాలదు) ఈవిధముగా లౌకికాదివిజ్ఞేయాంతమునుగూర్చి పరమార్థద్రష్టలగు బ్రహ్మవేత్తలు పలుకుదురు.

వివరణము:—సుషుప్తియందు విషయభూతమగు వస్తువుగాని, బాహ్యవస్త్వను భవజన్యవాసనాజ్ఞానముగాని ఉండుట లేదు. జాగరితమునందు వస్తుసంబంధమును, స్వప్నమునందు స్థూలార్థానుభవవాసనాత్మకజ్ఞానమును గలదు. కనుక ఇవి లౌకిక, శుద్ధ

లౌకికము లగుచున్నవి. ఈసుషుప్తియందు పైరెండును లేకపోవుటచేత సుషుప్త్యవస్థ లోకాతీత మని చెప్పఁబడుచున్నది.

గౌ. కా. ౮౯.

మూ. జ్ఞానే చ త్రివిధే జ్ఞేయే క్రమేణ విదితే స్వయం,
సర్వజ్ఞతా హి సర్వత్ర భవతీహ మహాధియః. ౮౯

పద. జ్ఞానే చ త్రివిధేజ్ఞేయే క్రమేణ విదితే స్వయం, సర్వజ్ఞతా హి సర్వత్ర భవతి ఇహ మహాధియః.

టీ. త్రివిధే=(లౌకిక, శుద్ధలౌకిక, లోకోత్తరములను) త్రివిధ విషయక మగు, జ్ఞానే = జ్ఞానమును, త్రివిధే = లౌకిక, శుద్ధలౌకిక, లోకోత్తరములను విషయసంబంధ మగు, జ్ఞేయేచ=జ్ఞేయమును, క్రమేణ=క్రమముగ, స్వయంవిదితే=స్వయముగా తెలియఁబడినదగుచుండఁగా, మహాధియః=ఆత్మహాత్మునకు, సర్వత్ర=అంతట, ఇహ హి = ఇచ్చటనే, సర్వజ్ఞతా = సర్వజ్ఞత్వము, భవతి = అగుచున్నది.

తా. లౌకిక, శుద్ధలౌకిక, లోకోత్తరములను విషయత్రయమునకు సంబంధించిన జ్ఞానమును, అదేవిధముగ త్రివిధమయన జ్ఞేయమును ముందుగా స్థూలమగు లౌకికమును, అలౌకికము అభావ మని యెఱింగినపిదప సూక్ష్మమగు శుద్ధలౌకికమును, తదభావమున లోకోత్తరమును ఈవిధముగా నీస్థానత్రయము మిథ్యాభూత మని యెఱింగినపిదప తుర్యమును, అజమును, అద్వయమును, అభయమును అగు పరమార్థసత్యము తెలిసికొనఁబడినదగుచుండఁగా తానే యీలోకమునందే ఆయాత్మస్వరూపుఁడగును. ఇటుల నెఱింగిన వాఁడు సర్వలోకాతిశయమగు వస్తువు నెఱింగినవాఁడు కావున అంతట సర్వదా ప్రకాశించుచుండును. ఆత్మస్వరూప మెఱింగినపిదప మఱల ఆవిజ్ఞానమునకు లోప మెన్నటికిని కలుగఁజాలదు. శుష్కతర్కవిము లగువారల కొకప్పుడు జ్ఞానప్రాదుర్భావము, ఒకప్పుడు జ్ఞానతిరోధానము కలుగునుగాని పరమార్థవిదులకుమాత్రము సర్వదా జ్ఞానప్రకాశమే గాని జ్ఞానతిరోధాన మెప్పుడును కలుగఁజాలదు.

వివరణము:—'ఆత్మని విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి' అని శ్రుతిచేసినట్టి ప్రతిజ్ఞ యీ త్రివిధజ్ఞాన, త్రివిధజ్ఞేయ పరిజ్ఞానముచేత కలుగు నని నిరూపింపఁ

బడినది. జ్ఞానవంతునకు కలుగఁగల దని చెప్పినఫలము అర్చిరాదిమార్గము ననుసరించి ఉపాసించు ఉపాసకులకువలె దేహపాతానంతరమునగాక యా లోకమునందే కలుగునని 'ఇహ' యనుపదమువలన సిద్ధించుచున్నది. ఈత్రివిధజ్ఞానజ్ఞేయములను క్రమముగ నెఱింగినవారలు శ్రుత్యాచార్యప్రసాదము నరసికించువారలు కావున వీరలు శుష్కతార్కికులబుద్ధివలె జ్ఞానాభిభవమును పొందరనియు నెఱుంగునది.

గౌ. కా. ౯౦.

మూ. హేయజ్ఞేయోపాదేయాని విజ్ఞేయాన్యగ్రయాణతః.
తేషామన్యత్ర విజ్ఞేయాదుపలబ్ధిస్త్రిషు స్మృతమ్. ౯౦

పద. హేయజ్ఞేయోపాదేయాని విజ్ఞేయాని అగ్రయాణత్, తేషాం అన్యత్ర విజ్ఞేయాత్ ఉపలబ్ధిః త్రిషు స్మృతమ్. ౯౦

టి. అగ్రయాణతః=ముందుగా, హేయజ్ఞేయోపాదేయాని = హేయములు, జ్ఞేయములు, ఆదేయములు, పాక్యములు, విజ్ఞేయాని = తెలుసుకొనఁదగినవి. తేషాం= వానిలో, విజ్ఞేయాత్ అన్యత్ర = విజ్ఞేయమగు బ్రహ్మముకంటె భిన్నముగ, త్రిషు= మూఁడింటియందు, ఉపలంభః=ఉపలబ్ధి, స్మృతః = చెప్పఁబడినది.

తా. వెనుకటిశ్లోకమునందు లౌకికము, శుద్ధలౌకికము, లోకోత్తరము అని జ్ఞేయత్రయము నిర్దేశింపఁబడియుండుటచేత ఆజ్ఞేయత్రయము పరమార్థమని భావింతురేమో యని సంశయించి ఆసంశయము నిరాకరింపఁబడుచున్నది:—

ప్రప్రథమమున ముముక్షువగువానిచేత హేయ, జ్ఞేయ, ఆదేయ, పాక్యము లెఱుంగఁదగినవి వానిలో,

౧. హేయము లనఁగా రజ్జువునందు సర్పమువలె ఆత్మమునందు భ్రాంతిచేత కల్పించుకొన్న జాగ్రత్, స్వప్న, సుషుప్త్యవస్థలు. వీనికే లౌకికములు, శుద్ధలౌకికములు, లోకోత్తరము లనిపేరు. వీనిని వదలవలయును.

౨. జ్ఞేయ మనఁగా— తెలిసికొనఁదగినది—అనఁగా అస్తినాస్తిత్వాది చతుష్కోటివర్జిత మగు పరమార్థతత్త్వము.

3. ఆప్యములనఁగా—పొందఁదగినవి. బాహ్యాషణాత్రయమును వదలినమఁముక్షువగువానిచేత పాండిత్య, బాల్య, మౌనము లనుసాధనత్రయము పొందఁదగినది.

4. పాక్యములు అనఁగా—పాకముచేయఁదగినవి. కషాయము లనంబడు రాగద్వేష మోహాదిదోషములు.

ముముక్షువగువాఁ డీహేయ, జ్ఞేయ, ఆప్య, పాక్యముల నెఱుంగవలయును. పైనాలుగింటిలో, విజ్ఞేయభిన్నమగు హేయ, ఆప్య, పాక్యములను మూఁటియందు బ్రహ్మవేత్తలకు పరమార్థసత్యత్వము లేదని భావము.

వివరణము:—ఆప్యములగు పాండిత్య, బాల్య, మౌనముల లక్షణము.

1. పాండిత్యము = వేదాంతతాత్పర్యాభిజ్ఞత్వము, అద్వితీయవస్తు విచార చాతుర్యముగల వేదాంతగ్రంథముల శ్రవణము.

2. బాల్యము = దంభ, దర్పాహంకారాదిశూన్యత, యుక్తివలన విన్నయర్థమును అనుసంధానము చేయునేర్పు.

3. మౌనము = జ్ఞానాభ్యాసలక్షణమననకర్మ ; నిదిధ్యాస మను పేరుగలది.

గౌ. కా. 48.

మూ. ప్రకృత్యా ఽఽకాశవద్ జ్ఞేయా స్సర్వే ధర్మా అనాదయః,
విద్యతే న హి నానాత్వం తేషాం క్వచన కించన. 48

పద. ప్రకృత్యా ఆకాశవత్ జ్ఞేయాః సర్వే ధర్మాః అనాదయః, విద్యతే న హి నానాత్వం తేషాం క్వ చన కిం చన. 48

టీ. ఆకాశవత్ = ఆకాశమువలె, సర్వేధర్మాః = ఆత్మలన్నియు, ప్రకృత్యా = స్వభావముచేతనే, అనాదయః = ఆదిలేనివి (అని), జ్ఞేయాః = తెలిసికొనఁదగినవి, తేషాం = ఆయాత్మలకు, నానాత్వం = నానాత్వము, క్వచన = ఒకానొకచోటగాని, కించన = అణుమాత్రముగాఁగాని, నవిద్యతేహి = లేదుగదా.

తా. పరమార్థముగా విచారించి చూచునెడల స్వభావముగానే ధర్మములు—ఆత్మలన్నియు సూక్ష్మ, నిరంజన, సర్వగతత్వాది ధర్మములచేత ఆకాశముతో సమానముగా నున్నవనియు, ఆదివిరహితములు—నిత్యములనియు ముముక్షువులు తెలిసికొన

వలయును. ఇచ్చట 'ధర్మాః' అని బహువచనము చెప్పఁబడినది కావున ఆత్మలు ఆనేకము లనుసంశయము వలదు. ఈయాత్మలకు దేశకాలావస్థలయం దెచ్చటనుగాని కార్యకారణభావమునగాని అంశాంశిభావమునఁగాని నానాత్వ మేమాత్రము లేదు.

వివరణము:—అస్తి నాస్తిత్యాది చతుష్కోటి పరివర్జితము ఆత్మతత్త్వమని ఈశ-వశ్లోకమునందు చెప్పఁబడిన విషయమే యీశ్లోకమునందు మఱల స్ఫుటము చేయఁబడినది.

గౌ. కా. ౯-౩.

మూ. ఆదిబుద్ధాః ప్రకృత్యైవ సర్వే ధర్మాస్సునిశ్చితాః,
యస్యైవం భవతి క్షాంతిః సోఽమృతత్వాయ కల్పతే. ౯-౩

పద. ఆదిబుద్ధాః ప్రకృత్యా ఏవ సర్వే ధర్మాః సునిశ్చితాః, యస్య ఏవం భవతి క్షాన్తిః సః అమృతత్వాయ కల్పతే. ౯-౩

టీ. ప్రకృత్యా ఏవ = స్వభావముచేతనే, సర్వేధర్మాః = ఆత్మలన్నియుం, ఆదిబుద్ధాః = నిత్యబోధస్వరూపములని, సునిశ్చితాః = చక్కఁగా నిశ్చయింపఁబడినవి, యస్య = ఏవ్వనికి, ఏవం = ఈవిధముగా, క్షాంతిః-క్షాంతి. భవతి = అగుచున్నదో, సః = వాఁడు, అమృతత్వాయ = అమృతత్వముకొఱకు, కల్పతే = సమర్థుఁ డగుచున్నాఁడు.

తా. ధర్మములయొక్క—ఆత్మలయొక్క జ్ఞేయత్వముకూడ బాహ్యేంద్రియ ప్రయుక్త వ్యవహారముచేతనేగాని పరమార్థముగా కాదనువిషయము ప్రతిపాదింపఁబడుచున్నది:—స్వభావముచేతనే ఇతరాపేక్షలేకయే సూర్యుఁ డేరీతిగా నిత్యప్రకాశస్వరూపుఁడో అదేవిధముగా సర్వధర్మములు—సర్వాత్మలు స్వభావముచేతనే ఆదిబుద్ధులు—నిత్యబోధస్వరూపులు. మఱియు ఆయాత్మలు నిత్యనిశ్చిత స్వరూపులు కావున వాని నిశ్చయత్వమును మనము చేయవలసిన పనిలేదు. ఇట్టివారా? అట్టివారా? అని సంశయింపఁ దగినస్వరూపము గలవారలు కారు. సూర్యునకు స్వార్థముగాఁగాని పరార్థముగాఁగాని ప్రకాశాంతర మెటుల అనపేక్షితమో అదేవిధముగనే ముముక్షువునకు స్వార్థముగాఁగాని పరార్థముగాఁగాని బోధ నిశ్చయము లనావశ్యకములు; అట్టి క్షాంతి యెవ్వనికిఁ గలుగునో వాఁ డమృతత్వమునకు సమర్థుఁడు.

గౌ. కా. ౯౩.

మూ. ఆదిశాన్తా హ్యనుత్పన్నాః ప్రకృతైవ సునిర్వృతాః,
సర్వే ధర్మాస్సమా భిన్నా అజం సామ్యం విశారదమ్. ౯౩

పద. ఆదిశాన్తాః హి అనుత్పన్నాః ప్రకృత్యా ఏవ సునిర్వృతాః, సర్వే ధర్మాః సమాభిన్నాః అజం సామ్యం విశారదమ్. ౯౩

టీ. సర్వేధర్మాః = ఆత్మలన్నియు, ఆదిశాంతాః = నిత్యశాంతిరూపమును, అనుత్పన్నాః = ఉత్పత్తిరహితములు, ప్రకృత్యాఏవ = స్వభావముచేతనే, సునిర్వృతాః = నిత్యముక్తస్వరూపములు, సమాభిన్నాః = సమములు అభిన్నము లయినవి. (కనుక ఆయాత్మస్వరూపము) అజం = అజ మనియు, సామ్యం=సమ మనియు, విశారదం=నిర్మల మనియు (చెప్పఁబడుచున్నది.)

తా. ఐనను ఆత్మయందు శాంతికర్తవ్యతయులేదని నిరూపింపఁబడుచున్నది:—ఆత్మలన్నియు ఆదిశాంతములు—నిత్యశాంతములు, అనుత్పన్నములు, పుట్టుకలేనివి, స్వభావముచేతనే లెస్సఁగా ఉపరతమైనస్వభావము కలవి—అనఁగా నిత్యముక్తస్వభావములు. ఇవి అనఁగా నీయాత్మలు సమములును అభిన్నములును కావున సమాభిన్నములు. ఇట్టియాత్మతత్త్వముకూడ అజము, సామ్యము, విశుద్ధము. కావున శాంతిగాని మోక్షముగాని అన్యసాధనముచేత కర్తవ్యము గాదని భావము. నిత్యైకస్వభావమగు వస్తువునకు కృతకమైనది ఏదియును అర్థవత్తు కాఁజాలదు.

గౌ. కా. ౯౪.

మూ. వైశారద్యం తు వై నాస్తి భేదే విచరతాం సదా,
భేదనిమ్నాః పృథగ్వాదా స్తస్మా త్తే కృపణా స్మృతాః. ౯౪

పద. వైశారద్యం తు వై న అస్తి భేదే విచరతాం సదా, భేదనిమ్నాః పృథగ్వాదాః తస్మాత్ తే కృపణాః స్మృతాః. ౯౪

టీ. సదా=ఎల్లప్పుడు, భేదే = భేదమునందు, విచరతాం = సంచరించువారలకు, వైశారద్యం = విశారదత్వము, న అస్తి వై=లేదుగదా! భేదనిమ్నాః = భేదమున నసక్త

రించువారు, పృథగ్వాదాః = నానావిధముగా వాదించుచుందురు. తస్మాత్ = అందు వలన, తే = ఆభేదానుమాయులు, కృపణాః = కృపణు లని, స్మృతాః=చెప్పఁబడిరి.

తా. ఇప్పుడు ముముక్షుప్రరోచనార్థము అవిద్వన్నింద చేయఁబడుచున్నది:—

ఎవ్వ రీయథోక్తపరమార్థతత్త్వమును పొందియున్నారో వారే యీలోకము నందు అకృపణులు—అనఁగా ఉత్తములు. తక్కినవారలు కృపణులు—అల్పులు అని చెప్పఁబడుదురు. ఎవ్వరు పృథగ్వాదులో (అనఁగా నానావస్తువు లున్న వని వాదించు స్వభావముగలవారలు పృథగ్వాదులు) వారు భేదనిమ్నులు—అనఁగా భేదము ననుస రించువారలు - సంసారము ననుసరించువా రనుట వారు కృపణులు - అల్పు లని చెప్పఁ బడుదురు. ఏల యనఁగా వా రెప్పుడును అవిద్యాపరికల్పిత మయిన భేదమార్గమునందు సంచరించువా రగుటచేత వారికి విశుద్ధి ఎప్పుడును లేదు. అట్టి కల్మషమార్గాము లయిన వారలను కృపణు లని చెప్పుట యుక్తమే యని యభిప్రాయము.

గొ. కా. ౯౫.

మూ. అజే సామ్యే తు యే కేచిద్భవిష్యన్తి సునిశ్చితాః,
తేహి లోకే మహాజ్ఞానా స్తచ్చ లోకః న గాహతే. ౯౫

పద. అజే సామ్యే తు యే కేచిత్ భవిష్యన్తి సునిశ్చితాః, తే హి లోకే మహా జ్ఞానాః తత్ చ లోకః న గాహతే. ౯౫

టీ. యేకేచిత్ = ఏకొందఱు, అజే = అజ మయినట్టియు, సామ్యేతు = సామ్య మయినట్టియు, ఆత్మయందు, సునిశ్చితాః = మంచినిశ్చయముగలవారలు, భవిష్యంతి= కాఁగలరో, తే=వారు, లోకే = లోకమునందు, మహాజ్ఞానాః హి=మహాజ్ఞానులుగదా, తత్ చ=ఆబ్రహ్మమును, లోకః = సామాన్యజనము, నగాహతే=పొందఁజాలదు.

తా. అట్టి యీపరమార్థతత్త్వము అమహాత్ములును, అపండితులును, వేదాంత బహిష్ఠులును, క్షుద్రులును, అల్పప్రజ్ఞులును అగువారికి తెలియరాని దని చెప్పఁబడు చున్నది:—అజమును సామ్యమును అగు పరమార్థతత్త్వ మిట్టిదని స్త్రీలుగాని పురుషులుగాని సునిశ్చితముగా నెవ్వ రెఱుంగుదురో వారే లోకమునందు మహాజ్ఞానులు—అనఁగా నిరతిశయతత్త్వవిషయకమగు జ్ఞానముగలవారు. వారెఱింగిన యీ పరమార్థతత్త్వావగతిని సామాన్యబుద్ధిగల యితరమానవు లెఱుంగఁజాలరు.

శ్లో. సర్వభూతాత్మ భూతస్య సర్వభూతహితస్య చ,
దేవా మార్గే విముహ్యంతి హ్యపదస్య పదైషిణః.

అర్థ. సర్వభూతములకు ఆత్మభూతుఁడై నట్టియు, సర్వభూతములకు హితుఁ డై నట్టియు, పొందఁదగిన ఇతరపురుషార్థము లేని బ్రహ్మవేత్తయొక్కగతిని దేవతలుకూడ కనుంగొనజాలక విమోహితు లగుచున్నారు.

శ్లో. శకునీనామివాకాశే జలే వారిచరస్య చ,
పదం యథా న దృశ్యేత తథా జ్ఞానవతాం గతిః.

అర్థ. ఆకాశమునందు సంచరించుచున్న పక్షులయొక్కయు, నీటియందు సంచరించెడి జలజంతువులయొక్కయు పాదప్రక్షేపచిహ్నము లెటుల తెలిసికొనుటకు శక్యము కాదో అట్లే జ్ఞానవంతులయొక్క గతియు తెలిసికొనుటకు శక్యముకాదు.

అనుస్మృతివచనము లీయర్థమునే బోధించుచున్నవి.

గౌ. కా. ౯౬.

మూ. అజేష్వజ మసంక్రాంతం ధర్మేషు జ్ఞానమిష్యతే,
యతో న క్రమతే జ్ఞానమసంగం తేన కీర్తితమ్ ౯౬

పద. అజేషు అజం అసంక్రాన్తం ధర్మేషు జ్ఞానం ఇష్యతే, యతః న క్రమతే జ్ఞానం అసంగం తేన కీర్తితమ్. ౯౬

టీ. అజేషు=అజములయిన, ధర్మేషు=ధర్మములందు, అజం=అజమును, అసంక్రాంతము=అసంక్రాంతమయినదియును,(అనఁగా విషయాంతరమునందు కలియనిది) జ్ఞానం=జ్ఞానమని, ఇష్యతే = చెప్పఁబడుచున్నది. యతః=ఏ హేతువువలన, జ్ఞానం = జ్ఞానము, న క్రమతే= గమనాగమనము లొనర్పదో, తేన = ఆ హేతువుచేత, అసంగం=అసంగ మని, కీర్తితం= చెప్పఁబడుచున్నది.

తా. మహాజ్ఞానత్వ మెట్లనువిషయము చెప్పఁబడుచున్నది:—అజములును—ఉత్పత్తిలేనట్టియు, అచలములు అగు ఆత్మలయందు అజమును అచలమును అగు జ్ఞానము సూర్యునియందు వేడిమియుం ప్రకాశమును ఉండునటుల సర్వదా ఉండునను విషయ

మును అంద అంగీకరించుచున్నారుగదా. కావున (ఆత్మరూప) జ్ఞానము అత్తేతరమగు వస్త్వంతరమునందు సంక్రమింపఁజాలదు. కావున అసంక్రాంతమగు జ్ఞానము అజమని చెప్పఁబడును. అజ్ఞానము విషయాంతరమందు సంక్రమింపదు కావున అసంగమనియుం చెప్పఁబడును.

వివరణము:—

౧. అజము, సామ్యము అని చెప్పఁబడినది ప్రమేయము.

౨. అట్టి విషయనిశ్చయము గలవాఁడు ప్రమాత.

3. అట్టి నిశ్చయ జ్ఞానము ప్రమాణము.

ఇటుల వస్తుపరిచ్ఛేదము గనంబడుచున్నపుడు మహాజ్ఞానత్వము కలుగు టెట్లు? అనుటకు సమాధాన మే మనఁగా:—

చిత్ప్రతిబింబంబులగు జీవులు అజు లని చెప్పఁబడుదురు. ఆజీవులందు అజమును కూటస్థదృష్టిరూపమును బింబకల్పమును అగు జ్ఞానము బ్రహ్మము అచలము ఆత్మభూత మని అంగీకరింపఁబడినది. మానమేయాదిభావము కల్పిత మైనను వాస్తవముగా వస్తుపరిచ్ఛేదము లేదు కనుక అట్టి జ్ఞానముగలవారలు మహాజ్ఞానులే యగుచున్నా రని సమాధానము.

గౌ.. కా. ౯౭.

మూ. అణుమాత్రేఽపి వైధర్మ్యే జాయమానేఽవిపశ్చితః,
అసంగతా సదా నాస్తి కిముతావరణచ్యుతిః. ౯౭

పద. అణుమాత్రే అపి వైధర్మ్యే జాయమానే అవిపశ్చితః, అసంగతా సదాన అస్తి కిం ఉత ఆవరణచ్యుతిః. ౯౭

టీ. అణుమాత్రే అపి=అణుమాత్రమయిన, వైధర్మ్యే=విధర్మత్వము, జాయమానే అపి = పుట్టినదగుచుండఁగా, అవిపశ్చితః = అవిద్వాంసునకు, అసంగతా = అసంగత్వము, సదా = ఎల్లప్పుడు, నాస్తి = లేదు. ఆవరణచ్యుతిః = ఆవరణచ్యుతి—బంధనాశము లేదని, కిం ఉత = ఏమి చెప్పవలయును?

తా. అద్వైతభిన్నులగు ఇతరపండితులకు వస్తువునందు వైధర్మ్యము అణుమాత్రముగానైనను వెలుపలఁగాని బయటగాని కలిగినను వారికి అసంగత్వ మెల్లప్పుడును సిద్ధింపదు. అట్టివారికి ఆవరణచ్యుతి—బంధనాశము లేదని వేఱుగాఁ జెప్పనక్కరలేదు.

వివరణము:—కూటస్థమగు బ్రహ్మమే తత్త్వమును స్వమతమున జ్ఞానమసంగమని సిద్ధించును. ఇఁక మతాంతరమునందు జ్ఞానము సవిషయముకావున అసంగము కాఁజాలదు. ఎప్పుడు అసంగముకాదో అప్పుడు బంధనాశనరూపమగు ప్రయోజనము అట్టివారికి కలుఁగజాల దని భావము.

గౌ. కా. ౯౮.

మూ. అలబ్ధావరణా స్సర్వే ధర్తాః ప్రకృతినిర్మలాః,
ఆదౌ బుద్ధా స్తథా ముక్తా బుధ్యన్త ఇతి నాయకాః. ౯౮

పద. అలబ్ధావరణాః సర్వే ధర్తాః ప్రకృతినిర్మలాః, ఆదౌ బుద్ధాః తథా ముక్తాః బుధ్యన్తే ఇతి నాయకాః.

టీ. సర్వే ధర్తాః = జీవులందఱు, అలబ్ధావరణాః = ఆవరణశూన్యులు, ప్రకృతినిర్మలాః = స్వభావశుద్ధులు, ఆదౌ బుద్ధాః = నిత్యబుద్ధస్వభావులు, తథా = అదేవిధముగా, ముక్తాః = నిత్యముక్తులు, నాయకాః ఇతి = ప్రభువు లనియం, బుధ్యంతే = తెలిసికొనఁబడుచున్నారు.

తా. వెనుకటిశ్లోకమునందు 'కిముతావరణచ్యుతిః' అని అవిద్వాంసులకు ఆవరణచ్యుతి లేదని గదా చెప్పఁబడినది. అట్లయినయెడల అప్పుడు జీవులకు ఆవరణ మనునది యున్నటుల అంగీకృతమేగదా యనుటకు సమాధానము చెప్పఁబడుచున్నది:— ధర్మములనఁగా జీవులు అలబ్ధావరణులు—అలబ్ధ మనఁగా పొందఁబడని, ఆవరణము— అవిద్యాది బంధనము గలవారలు, అలబ్ధావరణులు—బంధన రహితు లని భావము. ప్రకృతినిర్మలులును—అనఁగా స్వభావపరిశుద్ధులు, ఆదిబుద్ధులు, ముక్తులు—అనఁగానిత్యశుద్ధ బుద్ధముక్తస్వభావులు. ఇట్లయినయెడల తెలిసికొనఁబడుచున్నారను లోకవ్యవహారము గలదే అందులకుకారణమేమి? నాయకులు—ప్రభువులు తెలిసికొనుటకు సమర్థులు బోధశక్తిగల స్వభావముగలవా రనిభావము. నిత్యప్రకాశస్వరూపుఁడగు సూర్యునిఁగూర్చి

సూర్యుఁడు ప్రకాశించుచున్నాఁడనియు, ఎప్పటికిని గమనము లేక నిలిచియున్న శైల ములనుగూర్చి నిలిచియున్నవనియు లోకమునందు వ్యవహారమెట్లో అట్లే ఆత్మలు తెలిసి కొనుచున్నారనియు వ్యవహారము నెఱుంగునది.

వివరణము:—అవిద్వాంసులకు ఆవరణచ్యుతి లేదని చెప్పినపుడు ఆత్మ కావరణ మున్నటుల అంగీకృతమాయె ననుశంకకు సమాధాన మేమనఁగా, ఆత్మలు సహజముగా ఆవరణశూన్యులు. అవిద్వద్దృష్టిచేత వారికి ఆవరణ మున్నట్లు సిద్ధించుచున్నది. తత్త్వ దృష్టిచేత ఆవరణమే లేదు. ఆవరణము కలుగుచున్నదని చెప్పినది అవిద్వద్దృష్టియొక్క అనువాదరూపముకాని పరమార్థముకాదు.

గౌ. కా. ౯౯.

మూ. క్రమతే న హి బుద్ధస్య జ్ఞానం ధర్మేషు తాయినః,
సర్వే ధర్మాస్తథా జ్ఞానం నైతద్బుద్ధేన భాషితమ్. ౯౯

పద. క్రమతే న హి బుద్ధస్య జ్ఞానం ధర్మేషు తాపినః, సర్వే ధర్మాః తథా జ్ఞానం న ఏతత్ బుద్ధేన భాషితమ్. ౯౯

టీ. తాయినః = ఆకాశమువలె నిరంతరుఁడగు, బుద్ధస్య = బ్రహ్మవేత్తయొక్క, జ్ఞానం = జ్ఞానము, ధర్మేషు = ఆత్మేతరవిషయములందు, న క్రమతేహి = ప్రవేశింపదు గదా. తథా = అదేవిధముగా, సర్వేధర్మాః = ఆత్మభిన్నములగు సకలవిషయములును, జ్ఞానం = జ్ఞానమునుగూర్చి (ప్రవేశింపఁజాలవు), ఏతత్ = ఇది, బుద్ధేన = బుద్ధునిచేత, నభాషితం = చెప్పఁబడలేదు.

తా. పరమార్థదర్శియును, ఆకాశకల్పుఁడును అగు విద్వాంసునియొక్కజ్ఞానము, విషయాంతరములందు ప్రవేశింపదు. సర్వధర్మములును జ్ఞానమువలెనే ఆకాశకల్పము లగుటవలన ఆత్మవిభిన్నమగు అర్థాంతరమునం దెందును సంక్రమింపవు. ఆకాశమువలె అచలమును, అవిక్రియమును, నిరవయవమును, అద్వితీయమును, అసంగమును, అదృశ్యమును, అగ్రాహ్యమును, అశనాయాద్యతీతమును, అగు బ్రహ్మమే ఆత్మతత్త్వము. 'నహి ద్రష్టుర్దృష్టేర్విపరిలోపోవిద్యతే' అని శ్రుతి. పరమార్థతత్త్వము జ్ఞాతృ, జ్ఞాన, జ్ఞేయ భేదరహిత మనియెడి అద్వైతసిద్ధాంతము బుద్ధునిచేత చెప్పఁబడలేదు. ఆ బుద్ధునిచేత

బాహ్యార్థనిరాకరణము, సర్వము బుద్ధినికల్పకల్పితమనియు అద్వయవస్తువునకు సామ్యముగాఁ జెప్పఁబడినదికాని అద్వైతపరమార్థతత్త్వము చెప్పఁబడలేదు. ఈయద్వైతతత్త్వము వేదాంతములందే తెలిసికొనఁదగినది.

వివరణము:—'ధర్మేషు తాపినః' అని మూలమునందు పాఠాంతరము గలదు. అచట "తాపినః = తపోనిష్ఠుఁడగు, బుద్ధస్య = బ్రహ్మవేత్తయొక్క" అని అర్థమును గ్రహించునది. 'తాయినః' అనుపాఠమే సమంజసమని తోఁచెడిని.

బుద్ధునిచేత చెప్పఁబడినది బాహ్యార్థనిరాకరణమును, సర్వచిత్తనికల్పితము ననియు మాత్రమే. ఉపనిషత్తులందు సకల భేదవిరహితమును పరిపూర్ణమును, ఆద్యంతరహితమును, జ్ఞప్తిమాత్రమును అగుతత్త్వము ప్రతిపాదింపఁబడినది కావున మతసాంకర్యశంక కవకాశమిట లేదు.

ఈ అలాతశాంతి ప్రకరణాదియందు "జ్ఞానేనాకాశకల్పేన ధర్మాన్యో గగనోపమాన్, జ్ఞేయాభిన్నేనసంబుద్ధస్తం వందే ద్విపదాం వరమ్" అను ప్రథమశ్లోకమునందు చెప్పఁబడిన విషయమే ప్రకరణాంతమునందు ఉపసంహరింపఁబడినదని ఎఱుంగవలయును.

గౌ, కా. ౧౦౦.

మూ. దుర్దర్శమతిగంభీర మజం సామ్యం విశారదం,
బుద్ధ్వా పద మనానాత్వం నమస్కుర్మో యథాబలమ్. ౧౦౦

ఇతి గౌడపాదాచార్య కృతాసు మాండూక్యోపనిషద్వివరణ
రూపాసు కారికాసు అలాతశాంతిప్రకరణం నామ
చతుర్థప్రకరణం సమాప్తమ్.

సమాప్తాః గౌడపాదీయకారికాః.

పద. దుర్దర్శం అతిగంభీరం అజం సామ్యం విశారదం, బుద్ధ్వా పదం అనానాత్వం నమః కుర్మః యథాబలమ్.

టీ. దుర్దర్శం = తెలిసికొనుటకు అతికఠినమయినదియును, అతిగంభీరం = మిక్కిలి గంభీరమయినదియును, అజం = అజమును, సామ్యం=సమమును, విశారదం = నిర్మల

మును, అనానాత్వం = నానాత్వవర్జితమును, అగు పదం = పదమును, బుద్ధ్వా=ఎఱింగి, యథాబలం=యథాశక్తిగా, నమస్కుర్మః = నమస్కరించెదము.

తా. శాస్త్రసమాప్తియందు పరమార్థతత్త్వస్తుతిరూపమగు నమస్కారరూపమంగళము చెప్పఁబడుచున్నది:—మహాక్లేశముచేత ఎఱుంగ శక్యమగునదియును, అనఁగా, 'అస్తి, నాస్తి, అస్తి నాస్తి, నాస్తి నాస్తి' యను చతుష్కోటివర్జితమగుటచేత దుర్విజ్ఞేయమయినదని భావము. కావుననే మహాసముద్రమువలె అకృతజ్ఞులకు చొరగానిది కావున అతి గంభీరమయినదియును, అజమును, సామ్యమును, నిర్మలమును, నానాత్వరహితమును అగుపదము నెఱింగినవారమై తద్రూపులమయి దానికి నమస్కరింతుము. ఆపదము అవ్యవహార్యమయినను దానిని వ్యవహారగోచరముగా నొనర్చుకొని యథాశక్తిగా నమస్కరించెదము.

శ్రీగౌడపాదీయ మాండూక్యకారికలలో ర-వది యగు అలాతశాంతి
ప్రకరణమునకు గోవింద భగవత్పూజ్యపాదశిష్యులగు
శ్రీశంకరాచార్యులవారిచేత వ్రాయఁబడిన భాష్యమునను సరించి
శ్రీకనుపర్తి మార్కండేయశర్మచేత వ్రాయఁబడిన
ఆంధ్రటీకాతాత్పర్య వివరణములు
సమాప్తములు.

ఈ మాండూక్యోపనిషత్తునకు గౌడపాదీయకారికలకును భాష్యకర్త లగు శ్రీమచ్ఛంకర భగవత్పాదా చార్యులవా రొనర్చిన ప్రకరణాంత మంగళశ్లోకములు.

శ్లో. అజ మపి జనియోగం ప్రాప ఐశ్వర్యయోగా
దగతి చ గతిమత్తాం ప్రాప దేకం హ్యనేకం,
వివిధవిషయధర్మగ్రాహిముగ్ధేక్షణానాం
ప్రణతభయవిహంతృ బ్రహ్మ యత్తన్నతో ఒస్మి. ౧

పద. అజం అపి జనియోగం ప్రాపత్ ఐశ్వర్యయోగాత్ అగతి చ గతిమత్తాం ప్రాపత్ ఏకం హి అనేకం, వివిధవిషయధర్మగ్రాహిముగ్ధేక్షణానాం ప్రణతభయవిహంతృ బ్రహ్మ యత్ తత్ నతః అస్మి. ౧

టీ. వివిధవిషయ ధర్మగ్రాహిముగ్ధేక్షణానాం=నానావిధవిషయములను ధర్మములను గ్రహించునట్టి పామరులయిన వారికి, అజం అపి=(స్వరూపతః తాను) అజము - జన్మ లేనిది అయినప్పటికిని, ఐశ్వర్యయోగాత్ = స్వమాయాధీనమయిన ఐశ్వర్యముచేత, జనియోగం ప్రాపత్ = జన్మించునదిగా తోచునదియును, అగతిచ = స్థిరమయినది అయ్యును, గతిమత్తాం = గతికలిగియుండుటను, ఏకం=ఒక్కటిఅయినను, అనేకం= అనేకత్వమును, ప్రాపత్ = పొందుచున్న దానివలె నుండునదియంను, ప్రణతభయ విహంతృ = శరణుజొచ్చినవారియొక్క భయమును నశింపఁజేయునట్టి, యత్ బ్రహ్మ = ఏబ్రహ్మము గలదో, తత్ = ఆబ్రహ్మమునుగూర్చి, నతః అస్మి=నమస్కరించినవాఁడ నగు చున్నాఁడను.

తా. ఏబ్రహ్మతత్త్వము స్వయముగా జన్మమరణములు గలదిగాక పోయినను లోకమునందు వ్యవహారగోచరములయియున్న నానావిధవిషయములను గ్రహించుచుండు టయే స్వభావముగాఁగల పామరులయొక్క దృష్టిలో పుట్టుకగల దానివలెను, చలనము లేకపోయినను చలనముగలదానివలెను, ఏకమయి అద్వితీయమైనను అనేకముగా ఉన్న దానివలెను గనంబడుచున్నదో, శరణుపొందినవారికి జననమరణరూపమగు భయమును నశింపఁజేయునట్టి పరబ్రహ్మతత్త్వ మెయ్యది గలదో అట్టితత్త్వమునకు నమస్కరించు చున్నాఁడను.

శ్లో. ప్రజ్ఞావైశాఖవేధక్షుభితజలనిధే ర్వేదనామ్నో ఽంతరస్థం
భూతాన్యాలోక్యమగ్నాన్యవిరతజననగ్రాహఘోరే సముద్రే
కారుణ్యాదుద్ధథారామృతమిద మమునైర్దుర్లభం భూతహేతో,
ర్యస్తం పూజ్యాభిపూజ్యం పరమగురుమముంపాదపాతైర్నతోఽస్మి.

పద. ప్రజ్ఞావైశాఖవేధక్షుభితజలనిధేః వేదనామ్నః అంతరస్థం, భూతాని ఆలోక్య మగ్నాని అవిరతజననగ్రాహఘోరే సముద్రే, కారుణ్యాత్ ఉద్ధథార అమృతం ఇదం అమునైః దుర్లభం భూతహేతోః, యః తం పూజ్యాభిపూజ్యం పరమగురుం అముం పాదపాతైః నతః అస్మి.

టీ. అవిరతజననగ్రాహఘోరే = ఎల్లప్పుడు జన్మమరణములను మొసళ్లనేత భయం కరమయిన, సముద్రే = (సంసార) సముద్రమునందు, మగ్నాని = మునిఁగిపోయి (దరి గానక) పరవశులయియున్న, భూతాని = ప్రాణులను, ఆలోక్య = చూచి, భూత హేతోః = ఆప్రాణులను కాపాడవలయుననితలంపువలన, కారుణ్యాత్ = కరుణవలన, వేదనామ్నః = వేదమనుపేరుగల, ప్రజ్ఞావైశాఖవేధక్షుభితజలనిధేః = ప్రజ్ఞయను కవ్వముయొక్క చిలుకుటచేత సంక్షుబ్ధమయిన సముద్రముయొక్క, అంతరస్థం = లోపల నున్నట్టియు, అమునైః = దేవతలచేత, దుర్లభం = దుర్లభమయిన, ఇదం = ఈ, అమృతం = అమృతమును, యః = ఏయాచార్యవర్యుఁడు, ఉద్ధథార = ప్రకటింపఁజేసెనో, తం = అట్టి, పూజ్యాభిపూజ్యం = పూజ్యులలోపల మిక్కిలి పూజింపఁదగినవాఁడును, పరమగురుం = పరమగురువునుఅగు, అముం = ఈగౌడపాదాచార్యులవారిని, పాద

పాత్రైః = పాదపాతములతో, అనఁగా పాదములందు సాష్టాంగపురస్సరముగాపడి, నతోఽస్మి = నమస్కరించినవాఁడను అగుచున్నాఁడను.

తా. సముద్రమువలె దాఁటుటకు శక్యముకానట్టియు, జననమరణములను భయంకరములగు మొసళ్లచేత ఆక్రమింపఁబడియున్న సంసారసముద్రము నందుపడి సరిగానక మునుఁగుచు తేలుచున్న ప్రాణిసమూహమును గాంచి దయగలవాఁడై ఆప్రాణులను వేదాంతసముద్రమును తనబుద్ధి యను కవ్వముచేత బాగుగా చిలికి ఇదివఱకు దేవతలు మందరపర్వతముచేత సముద్రమునుమథించి నప్పుడు దేవతలకుకూడ లభించనట్టి అద్వైత సిద్ధాంతరూపమగు అమృతమును ఏమహానుభావుఁడు లోకమునకు వెలయించెనో అట్టి పూజ్యాభిపూజ్యుఁడును (అనఁగా పూజింపఁదగినవారిచేతకూడ పూజింపఁదగినవాఁడును,) పరమగురువులును అగు వీరిని అనఁగా ఈమాండూక్యకారికాకర్తలగు గౌడపాదులవారిని వారిపాదములందు నాశిరస్సు నుంచి సాష్టాంగనమస్కార మొనర్చుచున్నాఁడను.

వివరణము:—పరమగురువు లనఁగా గురువుయొక్కగురువని యర్థము. భాష్యకర్తయగు శ్రీమచ్ఛంకరాచార్యునకు గురువులు గోవిందభగవత్పాదులవారు. శ్రీగోవింద భగవత్పాదులవారికి గురువులు గౌడపాదులవారు. గురువగు గోవిందభగవత్పాదులవారికి గౌడపాదాచార్యులవారు—ఈమాండూక్యకారికాకర్తలు-గురువులు కావున శ్రీశంకరాచార్యులవారికి గౌడపాదులవారుపరమగురువు లగుచున్నారు.

శ్లో. యత్ప్రజ్ఞాలోకభాసా ప్రతిహతిరుగమ త్స్వాంతమోహాంధకారో
మజ్జోన్మజ్జచ్చ ఘోరే హ్యసకృదుపజనో దన్వతి త్రాసనే మే,
యత్పాదౌ వాశ్రితానాం శ్రుతిశమవినయప్రాప్తిరగ్ర్యాహ్య మోఘా
తత్పాదౌ పావనీయా భవభయవినుదౌ సర్వభావైర్నమస్యే. 3

పద. యత్ ప్రజ్ఞాలోకభాసా, ప్రతిహతిం అగమత్ స్వాంతమోహాంధకారః, మజ్జోన్మజ్జత్ చ ఘోరే హి అసకృత్ ఉపజనోదన్వతి త్రాసనే మే, యత్పాదౌ ఆశ్రితానాం శ్రుతిశమవినయప్రాప్తిః అగ్ర్యా హి అమోఘా, తత్పాదౌ పావనీయా భవభయవినుదౌ సర్వభావైః నమస్యే.

టీ. ఘోరే = అతిక్రూరమయినట్టియు, త్రాసనే = భయావహమయినట్టియు, అసకృత్ = మాటిమాటికి, ఉపజనోదన్వతి = జననమరణరూపమగు సంసారసముద్రమునందు, మజ్జోన్మజ్జత్ చ = మునిఁగి తేలుచున్న, మే = నాయొక్క, స్వాంతమోహాంధకారః = చిత్తమునకు వ్యాకులమును కలుగఁజేయునట్టి అజ్ఞాన మనెడి గాఢాంధకారము, యత్ప్రజ్ఞాలోకభాసా = ఏగురువులయొక్క ప్రజ్ఞయనెడి కాంతిచేత, ప్రతిహతిం = నాశమును, అగమత్ = పొందెనో, యత్పాదౌ = ఏగురువర్యుని యొక్క పాదములను, ఆశ్రితానాం = ఆశ్రయించినవారికి, అగ్ర్యా=శ్రేష్ఠమయినట్టియు, అమోఘా = వ్యర్థముకాని శ్రుతిశమవినయప్రాప్తిః - శ్రుతి = మననినిదిధ్యాసనములతోకూడిన వేదాంతశాస్త్రశ్రవణజ్ఞానము, శమ = శాంతి—అనఁగా ఇంద్రియోపరతి, వినయ = వినయము, (వీనియొక్క) ప్రాప్తిః = ప్రాప్తికలుగునో, పావనీయా = పవిత్రకరము లయినట్టియు, భవభయవినుదౌ = జననమరణరూప సంసార భయమును పోఁగొట్టునట్టియు, తత్పాదౌ = ఆయాచార్యులవారి పాదములను, సర్వభావైఃవాఙ్మనఃకాయములచేత, నమస్యే = నమస్కరించుచున్నాఁడను.

తా. ఆచార్యునియందు భక్తియున్నయెడల ఆయాచార్యభక్తివిద్యాప్రాప్తికి అంతరంగసాధన మగు నను విషయమును శిష్యశిక్షార్థము నిర్దేశించుచున్నారు:—అతిక్రూరమయినట్టియు భయంకరమయినట్టియు, మాటిమాటికి చచ్చుటపుట్టుట యను సంసారసముద్రమునందు మునుఁగుచు తేలుచు నున్నట్టి, నాయొక్క గాఢమయినట్టి అజ్ఞానాంధకారము, ఏయాచార్యవర్యునియొక్క ప్రజ్ఞావిశేషప్రయుక్తమయిన బోధచేత సమూలముగ నశించిపోయినదో, ఏయాచార్యవర్యునియొక్క పాదపద్మములు నాయొక్కనికే గాక తన్నాశ్రయించిన వారి కందఱికు మననినిదిధ్యాసనాసహకృతమగు శ్రవణమును, శమమును, వినయమును కలుగఁజేయుచున్నవో, ఏపాదపద్మములు జన్మమరణరూపమగు భయమును సమూలముగ నశింపఁజేయుచున్నవో, ఏయవి పరమపవిత్రములో అట్టి పాదపద్మములను, సర్వభావములచేతను - అనఁగా మనోవాక్కాయములచేతను నమస్కరించుచున్నాఁడను.

శ్లో. శాకాబ్దే వేదబాణేభచంద్ర (౧౮౫౪ర) సంఖ్యావిరాజితే,
ఆంగీరసే చైత్రకృష్ణ ద్వితీయాభృగువాసరే.

శనుపర్తికులోత్పన్న వేంకట్రామసుధీశితుః,
కైవల్యనవనీతాది గ్రంథకర్తస్తనూభువా.
సుధీజనవినీతేన శ్రీమార్కండేయశర్మణా,
సంప్రేరణాచ్ఛీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిణః.
పూజ్య శ్రీగౌడపాదీయ కారికాభిస్సమన్వితా,
మాండూక్యోపనిషత్సమ్యగ్వివృతా హ్యంధ్రభాషయా.
అనాద్య విద్యావ్యామోహ తమోనిరసనే పటుః,
అనయా వ్యాఖ్యయా ప్రీయాచ్ఛిదానంద సరస్వతిః.

గౌడపాదీయకారికాసహిత మగు

మాండూక్యోపనిషత్తు సమాప్తము.

శ్రీః

మాండూక్యోపనిషన్మంత్రాణాం
గౌడపాదీయమాండూక్యోపనిషత్కారికాణాం చ

అ కా రా ది సూ చి కా

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా.
అ			
అకల్పకమజంజ్ఞానం	౩	౩౩	166
అకారోనయతేవిశ్వం	౧	౨౩	68
అజఃకల్పితసంవృత్యా	౪	౭౪	258
అజమనిద్రమస్వప్నం	౩	౩౬	170
,,	౪	౮౧	264
అజమపిజనియోగం (భాష్యకారకృత మంగళశ్లోకము)		౧	286
అజాతేస్త్రసతాంతేషాం	౪	౪౩	232
అజాతస్యైవధర్మస్య	౪	౬	192
అజాతస్యైవభావస్య	౩	౨౦	153
అజాతంజాయతేయస్తాత్	౪	౭౯	218
అజాద్వైజాయతేయస్య	౪	౧౩	199
అజేష్వజమసంక్రాంతం	౪	౮౬	280
అజేసామ్యేతుయేకేచిత్	౪	౮౫	279
అణుమాత్రేఒపివైధర్మ్యే	౪	౮౭	281
అతోవక్ష్యామ్యకార్పణ్యం	౩	౨	123
అద్వయంచద్వయాభాసం	౩	౩౦	163
,,	౪	౬౨	249
అదీర్ఘత్వాచ్చకాలస్య	౨	౨	78
అద్వైతంపరమార్థోహి	౩	౧౮	151
అనాదిమాయయాసుప్తః	౧	౧౬	56
అనాదేరన్తవత్త్వంచ	౪	౩౦	219

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా
అనిమిత్తస్యచిత్తస్య	౪	౭౭	261
అనిశ్చితాయథారజ్జుః	౨	౧౭	94
అనస్థానాత్తుభేదానాం	౨	౪	81
అన్యథాగృహ్ణతస్స్వప్నః	౧	౧౫	55
అపూర్వంస్థానిధర్మోహి	౨	౯	84
అభావశ్చరథాదీనాం	౩	3	80
అభూతాభినివేశాద్ధి	౪	౭౯	262
అభూతాభినివేశోఽస్తి	౪	౭౫	259
*అమాత్రశ్చతుర్థోఽవ్యవహార్యః	*౧౫ మంత్రము		69
అమాత్రోఽనన్తమాత్రశ్చ	౧	౩౯	75
అలబ్ధావరణాస్సర్వే	౪	౯౮	282
అలాతేస్పందమానేవై	౪	౪౯	239
అవస్త్వనుపలంభంచ	౪	౮౮	272
అవ్యక్తాఖవయేఽస్తస్తి	౨	౧౫	91
అశక్తిరపరిజ్ఞానం	3	౧౯	205
అసజ్జాగరితేదృష్ట్వా	౪	3౯	228
అసతోమాయయాజన్తో	3	౨౮	162
అస్తినాస్త్యస్తినాస్తీతి	౪	౮3	266
అస్పందమానమలాతం	౪౮	౪౮	238
అస్పర్శయోగోవైనామ	3	3౯	174
"	౪	౨	188
ఆ			
ఆదావన్తేచయన్నాస్తి	౨	౬	82
"	౪	3౧	219
ఆబుద్ధాఃప్రకృత్యైవ	౪	౯౨	277
ఆదిశాన్తాహ్యనుత్పన్నాః	౪	౯3	278
ఆత్మసత్యానుబోధేన	3	3౨	165
ఆత్మాహ్యాకాశవజ్జీవైః	3	3	125

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా.
అక్రమాస్త్రివిధాహీన	3	౧౬	149
ఇ			
ఇచ్ఛామాత్రంప్రభోస్సృష్టిః	౧	౯	43
ఉ			
ఉత్సేక ఉదధేర్యద్వత్	3	౪౧	176
ఉత్పాదస్యాప్రసిద్ధత్వాత్	౪	3౮	227
ఉపలంభాత్సమాచారాత్	౪	౪౨	231
,,	౪	౪౪	233
ఉపాయేన నిగృహ్ణీయాత్	3	౪౨	178
ఉపాసనాశ్రితోధర్మో	3	౧	121
ఉభయోరపిదృష్టత్వం	౨	౧౧	87
ఉభేహ్యన్యోన్యదృశ్యేతే	౪	౬౭	253
ఋ			
ఋజువక్రాదికాభాసం	౪	౪౭	237
ఏ			
ఏతైరేవోపపృథగాత్మభిః	౨	3౦	109
ఏవం నచిత్తజా ధర్మాః	౪	౫౪	244
ఏవం న జాయతే చిత్తం	౪	౪౬	236
*ఏషసర్వేశ్వర ఏషసర్వజ్ఞః	* ౬ మంత్రము		31
ఓ			
ఓంకారం పాదశో విద్యాత్	౧	౨౪	71
*ఓమిత్యేదక్షరమిదగ్ంసర్వం	* ౧ మంత్రము		15
క			
కల్పయత్యాత్మనాఽఽత్మానం	౨	౧౨	88
కార్యకారణ బద్ధా తా	౧	౧౧	52
కారణాద్యద్యనంతత్వం	౪	౧౨	197
కారణం యస్యవైకార్యం	౪	౧౧	196

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా.
కాలఇతి కాలవిదో	౨	౨౪	102
కోట్యశ్చతప్రవీతాస్తు	౪	౯౪	268
క్రమతే నహి బుద్ధస్య	౪	౯౯	283
ఖ			
ఖ్యాప్యమానామజాలింత్రైః	౪	౫	191
గ			
గ్రహణాజ్జాగరితవత్	౪	౩౭	226
గ్రహోనతత్రనోత్సర్గః	౩	౩౮	173
ఘ			
ఘటాదిషు ప్రలీనేషు	౩	౪	126
చ			
చరజ్జాగరితేజాగ్రత్	౪	౬౫	252
చిత్తకాలాహియేఽంతస్తు	౨	౧౪	89
చిత్తం న సంస్పృశత్యర్థం	౪	౨౬	215
చిత్త స్పందితమేవేదం	౪	౭౨	257
జ			
జరామరణనిర్ముక్తాః	౪	౧౦	195
* జాగతరిస్థానోవైశ్వానరః	* ౯ మంత్రము		60
* జాగరితస్థానోబహిష్ప్రజ్ఞః	* ౩ మంత్రము		18
జాగ్రచ్చిత్తేఽణీయాస్తే	౪	౬౬	252
జాగ్రద్వృత్తావపిత్వంతః	౨	౧౦	87
జాత్యాభాసంచలాభాసం	౪	౪౫	234
జీవాత్మనోఃపృథక్త్వంయత్	౩	౧౪	139
జీవాత్మనోరనన్యత్వం	౩	౧౩	138
జీవంకల్పయతేపూర్వం	౨	౧౬	92

* ఈగుర్తుగలవి ఉపనిషన్మంత్రములు. తక్కినవి కారికలు.

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా.
త			
తత్తత్క్రమాధ్యాత్మికందృష్ట్వా	౨	౩౮	118
తస్మాదేవం విదిత్వైనం	౨	౩౬	116
తస్మాన్న జాయతే చిత్తం	౪	౨౮	217
తైజసస్యోత్పత్త్వవిజ్ఞానే	౧	౨౦	65
త్రిషుధామసుయత్తుల్యం	౧	౨౨	66
త్రిషుధామసుయదోజ్యం	౧	౫	40
ద			
దక్షిణాక్షిముఖేవిశ్వో	౧	౨	34
దుఃఖఃసర్వమనుస్మృత్య	౩	౪౩	179
దుర్దర్శ మతిగంభీరం	౪	౧౦౦	284
ద్రవ్యంద్రవ్యస్యహేతుస్సాల్	౪	౫౩	243
ద్వయోర్ద్వయోర్మధుజ్ఞానే	౩	౧౨	137
ద్వైతస్యాగ్రహణం తుల్యం	౧	౧౩	54
ధ			
ధర్తాయ ఇతి జాయంతే	౪	౫౮	47
న			
న కశ్చిజ్జాయతే జీవః	౩	౪౮	184
,,	౪	౭౧	256
ననిర్గతా అలాతాత్తే	౪	౫౦	240
ననిర్గతాస్తేవిజ్ఞానాత్	౪	౫౨	241
నయుక్తం దర్శనం గత్వా	౪	౩౪	222
న నిరోధో న చోత్పత్తిః	౨	౩౨	111
నభవత్యమృతం మర్త్యం	౩	౨౧	154
,,	౪	౭	193
నాకాశస్యఘటాకాశో	౩	౭	131
నాజేషుసర్వధక్తేషు	౪	౬౦	243
నాత్మానంనపరాంశ్చైవ	౧	౧౨	59

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా.
*నాన్తగ్రహ్యం నబహిర్గ్రహ్యం		*2 మంత్రము	46
నాస్వాదయేత్సుఖం క్వచ్	3	౪౫	181
నాత్మభావేననానేదం	౨	3౪	114
నాస్త్యసద్ధేతుకమసత్	౪	౪౦	229
నిగృహీతస్యమనసో	3	3౪	167
నిమిత్తానసదాచిత్తం	౪	౨౭	216
నివృత్తస్యాప్రవృత్తస్య	౪	౯౦	263
నివృత్తేస్సర్వదుఃఖానాం	౧	౧౦	50
నిశ్చితాయాం యథారజ్జ్వాం	౨	౧౮	95
నిస్తుతిర్నిర్నమస్కారో	౨	3౭	117
నేహ నానేతిచామ్నాయాత్	3	౨౪	157
ప			
పంచవింశక ఇత్యేకే	౨	౨౬	104
పాదాఇతి పాదవిదో	౨	౨౧	98
పూర్వాపరాపరిజ్ఞానం	౪	౨౧	209
ప్రకృత్యాఽఽకాశవత్ జ్ఞేయాః	౪	౯౧	276
ప్రణవంహీశ్వరం విద్యాత్	౧	౨౪	74
ప్రపంచోయదివిద్యేత	౧	౧౭	57
ప్రభవస్సర్వభావానాం	౧	౬	40
ప్రణవోఽహ్యపరం బ్రహ్మ	౧	౨౬	72
ప్రజ్ఞప్తేస్సనిమిత్తత్వాత్	౪	౨౪	212
,,	౪	౨౫	214
ప్రజ్ఞానాంశుప్రతానైః (భాష్యకారకృత మంగళశ్లోకము ౧.)			6
ప్రజ్ఞావైశాఖవేధ	,,		287
ప్రాణఇతిప్రాణవిదో	౨	౨౦	97
ప్రాణాదిభిరనన్తైశ్చ	౨	౧౯	96
ప్రాప్యసర్వజ్ఞతాం కృత్స్నాం	౪	౯౫	26

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా.
ఫ			
ఫలాదుత్పద్యమానస్య	౪	౧౬	203
బ			
బహిష్ప్రజ్ఞోవిభుర్విశ్వో	౧	౧	33
బీజాఙ్కురాఖ్యో దృష్టాంతః	౪	౬౦	207
బుద్ధ్వా నిమిత్తతాంసత్యాం	౪	౭౯	262
భ			
భద్రంకర్ణేభిః	శాంతిమంత్రము		1
భావైరసద్భిరేవాయం	౨	౩౩	113
భూతతోఽభూతతోవాఽపి	౩	౨౩	156
భూతస్యజాతిమిచ్ఛంతి	౪	౩	190
భూతంనజాయతేకించిత్	౪	౪	191
భోగార్థం సృష్టిరిత్యన్యే	౧	౯	44
మ			
మకారభావేప్రాజ్ఞస్య	౧	౨౧	66
మనఇతి మనోవిదో	౨	౨౫	103
మనసోనిగ్రహాయత్తం	౩	౪౦	175
మనోదృశ్యమిదం ద్వైతం	౩	౩౧	164
మరణేసంభవేచ్చైవ	౩	౯	133
మాయయా భిద్యతేహ్యేతత్	౩	౧౯	152
మిత్రాద్యైస్సహసంమంత్ర్య	౪	౩౫	223
మృల్లోహ విస్ఫులింగాద్యైః	౩	౧౫	141
య			
యత్రసుప్తోనకంచనకామం	* ౫	మంత్రము	29
యత్ప్రజ్ఞాలోకభాసా	భాష్యకారకృత	మంగళశ్లోకము	౩ 288
యథానిర్మితకోజీవో	౪	౭౦	255
యథాభవతిమాలానాం	౩	౮	132
యథామాయామయాద్బీజాత్	౪	౫౯	248

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా.
యథామాయామయోజీవో	౪	౬౯	254
యథాస్వప్నమయోజీవో	౪	౬౮	254
యథాస్వప్నేదయాభాసం	౩	౩౯	163
,,	౪	౬౧	249
యద్యేకస్మిన్ఘటాకాశే	౩	౫౫	127
యదానలభతేహేతూన్	౪	౭౬	260
యదానలీయతేచిత్తం	౩	౪౬	182
యదిహేతోరఫలాత్సిద్ధిః	౪	౧౨	204
యం భావం దర్శయేద్యస్య	౩	౩౯	108
యావద్ధేతుఫలావేశః	౪	౫౫	245
,,	౪	౫౬	246
యుజ్జీతప్రణవేచేతః	౩	౩౫	71
యోవిశ్వాత్మా	(భాష్యకారకృత మంగళశ్లోకము ౩.)		8+
యోఽస్తికల్పితసంవృత్యా	౪	౭౩	257
ర			
రసాదయోహియేర్థాః	౩	౧౧	135
రూపకార్యసమాఖ్యాశ్చ	౩	౬	130
ల			
లయేసంబోధయేచ్చిత్తం	౩	౪౪	180
లీయతే హిసుషుప్తేతత్	౩	౩౫	169
లోకాల్ లోకవిదగ్రాహ్యః	౩	౩౭	105
వ			
వికరోత్యపరాన్ భావాన్	౨	౮౩	88
వికల్పోవినివర్తేత	౧	౧౮	58
విపర్యాసాద్యథాజాగ్రత్	౪	౪౧	230
విప్రాణాం వినయోహ్యేష	౪	౮౬	270
విభూతిం ప్రసవంకవ్వన్యే	౧	౭	42
విశ్వస్యాత్మవివక్షాయాం	౧	౧౯	64

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా.
మోహో హ్యస్థూలభుజ్ నిత్యం	౧	౩	38
విజ్ఞానే స్పందమానేవై	౪	౫౧	241
వీతరాగభయక్రోధాః	౨	౩౫	115
వేదాఇతివేదవిదో	౨	౩౫	100
వైతథ్యం సర్వభావానాం	౨	౧	77
వైశారద్యంతువైనాస్తి	౪	౯౪	278
స			
సఏషనేతినేతీతి	౩	౩౬	160
సతో హిమాయయాజన్త	౩	౩౭	161
సప్రయోజనతా తేషాం	౨	౭	83
,,	౪	౩౨	220
*సర్వగ్రహ్యేతదభ్రాన్త	* ౨ మంత్రము.		17
సర్వస్యప్రణవోహ్యాదిః	౧	౨౭	73
సర్వాభిలాపవిగతః	౩	౩౭	171
సర్వేధర్తామృషాస్వప్నే	౪	౩౩	221
సవస్తుసోపలంభంచ	౪	౮౭	271
సంఘాతాస్స్వప్నవత్స్వే	౩	౧౦	134
సంభవేహేతుఫలయోః	౪	౧౬	202
సంభూతేరపవాదాచ్చ	౩	౨౫	159
సంవృత్యాజాయతేసర్వం	౪	౫౭	246
సాంసిద్ధికీస్వాభావికీ	౪	౯	194
సుఖమావ్రియతే నిత్యం	౪	౮౨	265
*సుషుప్తిస్థానగ ప్రాజ్ఞః	* ౧౧ మంత్రము		63
సూక్ష్మఇతిసూక్ష్మవిదః	౨	౨౩	101
సృష్టిరితిసృష్టివిదో	౨	౨౮	107
స్థూలంకల్పయతేవిశ్వం	౧	౪	39
*సోఽయమాత్మాధ్యక్షరం	* ౮ మంత్రము		59
స్వతోవాపరతోవాఽపి	౩	౨౨	210

ప్రతీకనిర్దేశః	ప్రకరణమ్.	కారికాసంఖ్యా.	పత్రసంఖ్యా.
స్వప్నదృక్చిత్తదృశ్యాస్తే	౪	౬౪	251
స్వప్నదృక్పరచర్యస్వప్నే	౪	౬౩	251
స్వప్నజాగరితస్థానే	౩	౫	82
స్వప్ననిద్రాయుతావాద్యౌ	౧	౧౪	55
స్వప్నమాయేయథాదృష్టే	౩	౩౧	110
స్వప్నవృత్తావపిత్వంతః	౨	౯	86
*స్వప్నస్థానస్తైజసః		* ౧౦ మంత్రము	62
*స్వప్నస్థానోఽంతఃప్రజ్ఞః		* ౪ మంత్రము	27
స్వప్నేచావస్తుకః కాయః	౪	౩౬	225
స్వభావేనామృతోయస్య	౩	౨౨	155
,,	౪	౯	193
స్వసిద్ధాంతవ్యవస్థాసు	౩	౧౭	150
స్వస్థంశాంతంసనిర్వాణం	౩	౪౭	183
హ			
హేతుర్నజాయతేఽనాదేః	౪	౭౩	211
హేతోరాదిఃఫలంయేషాం	౪	౧౪	200
,,	౪	౧౫	201
హేయజ్ఞేయాప్యపాక్యాని	౪	౬౦	275
జ్ఞ			
జ్ఞానేచత్రివిధేజ్ఞేయే	౪	౪౯	274
జ్ఞానేనాకాశకల్పేన	౪	౧	186

అకారాదిసూచిక సమాప్తము.

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1948.

ఉపనిషత్తులు, ఆంధ్ర తాత్పర్యసహితము.

	ప్రతి	1-కి	రూ.	అ.
అథర్వశిరోపనిషత్తు			0	2
ఆత్మబోధోపనిషత్తు			0	2
నిరాలంబోపనిషత్తు			0	2
నీలరుద్రోపనిషత్తు			0	10
పంచబ్రహ్మోపనిషత్తు			0	3
యోగశిఖోపనిషత్తు			0	12
యోగచూడామణ్యుపనిషత్తు			0	3
యోగకుండల్యుపనిషత్తు			0	4
హంసోపనిషత్తు			0	3
బ్రహ్మవిద్యోపనిషత్తు			0	3
స్కందోపనిషత్తు			0	2
తురీయాతీతోపనిషత్తు			0	3
కేనోపనిషత్తు			0	6
కృష్ణోపనిషత్తు			0	3
కఠోపనిషత్తు			0	10
కైవల్యోపనిషత్తు			0	6
మాండూక్యోపనిషత్తు			0	6
క్షురికోపనిషత్తు			1	12
త్రిశిఖిబ్రాహ్మణోపనిషత్తు			0	6
దర్శనోపనిషత్తు			0	6

పదుపనిషద్భాష్యము, ఆనందగిరిటీకాసహిత శ్రీశాంకరభాష్యము సంస్కృతము		8	0
భాష్యేణ చ సంయోజితాని (సంస్కృతము)			
తైత్తిరీయోపనిషద్భాష్యము (సంస్కృతము)		2	8
బృహదారణ్యకోపనిషత్తు, భాష్యము (సంస్కృతము)		3	0

వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్

292, ఎస్ప్లనేడ్, చెన్నపురి